
# చాణక్యుడు - అర్ధ శాస్త్రం



చాణక్యుడు ప్రపంచంలోని అత్యంత మేధావులలో ఒకరిగా గుర్తింపబడ్డాడు. క్రీస్తు పూర్వం 350 సంవత్సరంలో, ప్రస్తుత కేరళ రాష్ట్రంలో ఒక జైన కుటుంబంలో చాణుక్యుడు జన్మించాడు. అయితే, ఈ ిషయంపై ిభిన్న వాదనలు వున్నాయి.

నంద వంశం చేత నిరాదరణకు గురైన చంద్ర గుప్తుడిని తన తెలిితేటలతో ఒక మహా చక్రవర్తిని చేసిన అద్భుత మేధాి చాణక్యుడు. రాజ నీతి ిషయంలో రహస్యంగా, కుటిలంగా వ్యవహరించటం తప్పనిసరి అని చెబుతూ అందుకోసం ఏఏ మార్గాలను అవలంబించాలో సూచించటం వల్ల చాణక్యునికి కౌటిల్యుడు అని పేరు వచ్చింది. చాణక్యుడికి ిష్ణు గుప్తుడు అనే పేరు కూడా వుంది.

ిదేశీయులు, కొందరు స్వదేశీ చరిత్ర శాస్త్రజ్ఞులు కూడా చాణక్యుడిని కుటిలోపాయాలను సూచించిన రాజనీతిజ్ఞుడిగా ముద్ర వేశారు. పైగా మాకియవెల్లితో సరిపోల్చారు. కానీ, ఇది పూర్తిగా తప్పని భారత చరిత్రకారుల అభిప్రాయం. చాణక్యుడు మాకియవెల్లికంటే ఎంతో మేధాి. పైగా ిిధ రంగాలకు సంబంధించి అపారమైన ిజ్ఞానం వుండేది.

చాణక్యుడు రాజనీతి గురించే కాదు, ఆర్థిక శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, మనస్తత్వ శాస్త్రం వంటి అంశాలలో అత్యంత నిపుణత కనబరిచాడు. చాణక్యుడు సూచించిన అనేక అంశాలు రెండు వేల సంవత్సరాల తర్వాత కూడా, ఇప్పటికీ ిిధ దేశాల ిదేశాంగ, ఆర్థిక ిధానాలకు ప్రాతిపదికగా వున్నాయంటే ఆయన ఎంతటి ప్రజ్ఞావంతుడో అర్ధం చేసుకోవచ్చు.

ఇప్పుడు కొందరు ఆర్థికశాస్త్రవేత్తలు సూచించే మానీయతతో కూడిన ఆర్థిక సంస్కరణలను రెండు వేల ఏళ్ళ కిందటే అమలు జరిపాడు చాణక్యుడు. ఆయనకు పేదల పట్ల ఎంతో దయ వుండేది. తన చివరి దశలో తన సంపదనంతా పేదలకు దానిచ్చిన గొప్పవ్యక్తి.

ఆయన వ్యక్తిత్వం అత్యంత ిశిష్టమైనది. భయం అనేది చాణక్యుడికి తెలియదు. సత్యం కోసం చక్రవర్తినైనా ధిక్కరించే సాహసి. అత్యంత శక్తిమంతంగా వున్న 'నంద' వంశాన్ని తన మంత్రాంగంతో తుడిచిపెట్టాడు చాణక్యుడు. అప్పటికి కలహాలతో, అనైక్యతతో ముక్కలుగా వున్న భారతదేశాన్ని తన యుద్ధ తంత్రంతో, చంద్రగుప్తుని నాయకత్వంతో ఒక్కటిగా చేసి, సుస్థిరతను నెలకొల్పాడు.

## అర్ధ శాస్త్రం

ఆయన రచించిన అర్ధశాస్త్రం ఒక అద్భుత గ్రంథం అని చెప్పవచ్చు. ఇందులో రాజు తన ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు, శత్రు రాజులను ఓడించేందుకు ఏఏ మార్గాలు అవలంబించాలో ివరించాడు. ిదేశీ వాణిజ్యం ఎలా చేయాలి, ధన సంబంధమైన ిషయాలలో ఎలా వ్యవహరించాలో కూడా తెలిపాడు చాణక్యుడు. ఆర్థిక, పాలనా శాస్త్రాలకు సంబంధించి ఇది ఒక ప్రామాణిక గ్రంథం.

తెలుగు అనువాదం పుల్లెల శ్రీరామచంద్రుడు

ప్రథమోఽధ్యాయః రాజవృత్తిః

ప్రకరణాధికరణసముద్దేశః

మూలమ్. పృథివ్యాః లాభే పాలనే చయావన్త్యర్థశాస్త్రాణి పూర్వాచార్యైః
ప్రస్థాపితాని ప్రాయశః తాని సంహృత్య ఏక◌ందమ్ అర్థశాస్త్రం కృతమ్.
అథ బాలానన్దినీవ్యాఖ్యాయాః ప్రారమ్భః

వ్యాఖ్య. నత్వా శ్రీతాతపాదాద్యాన్ శాస్త్రమనాదిసద్గురూన్.
కౌటిలీయార్థశాస్త్రం తద్ వ్యాకరోమ్యాస్థ్రభాషయా.
ఓం శుక్రాచార్యునకు బృహస్పతికి నమస్కారము.

"చాణక్యుడు" అనే నామాంతరం గల కౌటిల్యుడు లేదా కౌటల్యుడు (ఆయనకు ◌ష్ణుగుప్తుడని కూడా మరొక పేరు) అర్థశాస్త్రం రచించడానికి ప్రారంభించి ఆ కార్యం నిర్విఘ్నంగా కొనసాగడానికై బ్రహ్మ◌ష్ణుశివాత్మకమైన "ఓం" కారాన్ని ఉచ్చరించి అర్థశాస్త్ర ప్రవర్తకులైన ఆచార్యులలో కూటస్థులైన శుక్రాచార్యునకు, బృహస్పతికి నమస్కరిస్తున్నాడు. శుక్రాచార్యుడు రాక్షసుల గురువు. ఇతడు రచించిన అర్థశాస్త్రానికి "ఔ శనసం" అని పేరు. దాని సంగ్రహమే "శుక్ర నీతి". బృహస్పతి రచించిన గ్రంథానికి "బార్హస్పత్యం" అని పేరు.

పృథివ్యా ఇతి:- భూ◌ని సంపాదించడానికి, దానిని పాలించడానికి పూర్వాచార్యులు ఎన్ని అర్థశాస్త్రాలు ప్రచారంలోనికి తీసికొనివచ్చారో (రచించి ఉన్నారో) వాటిని అన్నింటినీ చాలా వరకు ఒక చోట చేర్చి, అనగా ఆ గ్రంథాలనుంచి ◌షయాలు సేకరించి, ఈ అర్థశాస్త్రం రచించబడింది.

అవతారిక:- ఈ అర్థశాస్త్రంలో మొత్తం పదిహేను అధికరణాలు ఉన్నాయి. ప్రకరణాలనే పేరుతో ◌టి అవాంతర ◌భాగం చేయబడింది. మొత్తం ప్రకరణాల సంఖ్య ఒక వంద ఎనభై(180). వాటిలోని ◌షయాలను ◌వరిస్తున్నాడు.

మూ. తస్యాయం ప్రకరణాధికరణసముద్దేశః - 1. ◌ద్యాసముద్దేశః 2. వృద్ధసంయోగః 3.ఇన్ద్రియజయః 4. అమాత్యోత్పత్తిః 5.మన్త్రిపురోహితోత్పత్తిః 6. ఉపధాభి శౌచాశౌచజ్ఞాన మమాత్యానామ్ 7. గూఢపురుషోత్పత్తిః 8. గూఢపురుషప్రణిధిః 9. స్వ◌షయే కృత్యాకృత్యపక్షరక్షణమ్ 10. పర◌షయే కృత్యాకృత్యపక్షోపగ్రహః 11. మన్త్రాధికారః 12.దూతప్రణిధిః 13. రాజపుత్రరక్షణమ్ 14. అవరుద్ధవృత్తమ్ 15. అవరుద్ధేచవృత్తిః 16.రాజప్రణిధిః 17. నిశాస్తప్రణిధిః 18. ఆత్మరక్షితకమ్ ఇతి ◌నయాధికారికం ప్రథమాధికరణమ్.

మొదటి అధికరణం - ◌నయాధికారికం

వ్యా. తస్యేతి:- ఇది (చెప్పబడనున్నది) ఆ అర్థశాస్త్రంలోని ప్రకరణాధికరణాల సముద్దేశం. ◌◌ధ◌షయాలను ప్రతిపాదించే శాస్త్రగ్రంథాలలో శాస్త్రకారులు కొన్ని పద్ధతులు అవలంబిస్తారు. ముందు చెప్పదలచిన ◌షయాల పేర్లు చెపుతారు. దీనికి 'ఉద్దేశం' అని పేరు. తరువాత వాటి లక్షణాలు ◌వరించి పిమ్మట పరీక్ష చేస్తారు.

త్రి◌ధా(◌) స్య శాస్త్రస్య ప్రవృత్తిః- ఉద్దేశో, లక్షణం, పరీక్షా చేతి. తత్ర ఉద్దేశస్తు నామమాత్రేణ వస్తుసంకీర్తనమ్ (తర్కభాష పే. 5). ఇక్కడ సముద్దేశం అనగా ఉద్దేశమే. ఇది ఈనాడు మనం గ్రంథారంభంలో ఇచ్చే ◌షయ సూచిక వంటిది.

1. ◌ద్యలను గూర్చిన ◌చారం, 2. పెద్దల సహవాసం, 3. ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవటం, 4. అమాత్యుల పుట్టుక అనగా అమాత్యులను నియ◌ంచటం, 5. మంత్రి పురోహితుల ఉత్పత్తి (నియ◌ంచడం), 6. రహస్యోపాయాలతో అమాత్యుల నడవడికను (న్యాయానుసారం ప్రవర్తిస్తున్నారా, న్యాయ◌రుద్ధంగా ప్రవర్తిస్తున్నారా అనే ◌షయాన్ని) పరీక్షించడం 7. గూఢచారుల ఉత్పత్తి (స్వరూపస్వభావాదికం), 8. గూఢచారులను ఆయా కార్యాలకై నియోగించడం 9. తన దేశంలో ఉన్న కృత్యులను (కోపం ఉన్నవాళ్లను, లుబ్ధులను) అకృత్యులను

గూర్చి తెలిసికొని సంరక్షించుకొనడం, 10. పరుల దేశంలోని కృత్యాకృత్యపక్షాలను తన వైపు త్రిప్పుకొనడం (శత్రురాజ్యంలోని క్రుద్ధులుబ్ధులనూ, ఇతరులనూ కూడా తనకు అనుకూలంగా చేసికొనడం), 11. మంత్రాధికారం 12. దూతలను ఆ యా పనుల ంద పంపడం, 13. రాజపుత్రులనుండి రక్షణం, 14. రాజుకు అనుకూలంగా ఉండని రాజపుత్రుల ప్రవృత్తి, 15. అట్టి రాజపుత్రుల షయంలో రాజు అవలంబించవలసిన ప్రవృత్తి, 16. రాజు కర్తవ్యం 17. రాజప్రసాదంలో పాటించవలసిన నియమాలు, 18. రాజు తనను తాను రక్షించుకొనడం.

ఇది నయాధికారికం అనే మొదటి ప్రకరణం. నయం అనగా రాజుకు కావలసిన ద్యాభ్యాసాదికం. ట్రైనింగ్. దానికి సంబంధించినది నయాధికారికం.

మూ. 1. జనపద నివేశః 2. భూ చ్ఛిద్రాపిధానమ్ 3. దుర్గ ధానమ్ 4. దుర్గ నివేశః 5.సంనిధాతృనిచయకర్మ 6. సమాహర్తృసముదయప్రస్థాపనమ్ 7. అక్షపటలే గాణనిక్యాధికారః 8. సముదయస్య యుక్తాపహృతస్య ప్రత్యానయనమ్ 9. ఉపయుక్తపరీక్షా 10. శాసనాధికారః 11. కోశప్రవేశ్యరత్నపరీక్షా 12. ఆకరకర్మాన్తప్రవర్తనమ్ 13. అక్షశాలాయాం సువర్ణాధ్యక్షః 14. శిఖాయాం సౌవర్ణికప్రచారః 15. కోష్ఠాగారాధ్యక్షః 16. పణ్యా ధ్యక్షః 17. కుప్యాధ్యక్షః 18.ఆయుధాగారాధ్యక్షః 19. తులామానపౌతవమ్ 20. దేశకాలమానమ్ 21. శుల్కాధ్యక్షః 22.సూత్రాధ్యక్షః 23. సీతాధ్యక్షః 24. సురాధ్యక్షః 25. సూనాధ్యక్షః 26. గణికాధ్యక్షః 27. నావధ్యక్షః 28. గోధ్యక్షః 29. అశ్వాధ్యక్షః 30. హస్త్యధ్యక్షః31. రథాధ్యఃక్ష 32. పత్త్యధ్యక్షః

33. సేనాపతి ప్రచారః 34. ముద్రాధ్యక్షః 35. నీతాధ్యక్షః 36. సమాహర్తృ ప్రచారః 37. గృహపతిక వైదేహకతాపసవ్యఞ్జనాః ప్రణిధయః 38. నాగరిక ప్రణిధిః ఇత్య ధ్యక్ష ప్రచారో ద్వితీయమధికరణమ్.



ఆరవ అధికరణం - మండలాన్ని గూర్చినది

వ్యా. 1. ప్రకృతుల సంపద (అభివృద్ధి లేదా ఉన్నతస్థితి) 2. శమానికి (రాజ్యంలో శాంతికి), వ్యాయామానికీ (అనగా కార్యనిర్వహణానికి Activity) సంబంధించినది. ఇది మండలానికి (circle of kings) సంబంధించిన ఆరవ అధికరణం.

మూ. షాడ్గుణ్యసముద్దేశః 2. క్షయస్థానవృద్ధినిశ్చయః 3. సంశ్రయవృత్తిః 4. సమహీనజ్యాయసాం గుణాభిఇవేశః 5. హీనసంధయః 6. గృహ్యాసనమ్ 7. సంధాయాసనమ్ 8. గృహహ్యాయానమ్ 9. సంధాయయానమ్ 10. సంభూయప్రయాణమ్ 11. యాతవ్యా త్రయోరభిగ్రహచిన్తా 12. క్షయలోభ రాగహేతవః 13. సామవాయిక పరిమర్శః 14. సంహితప్రయాణికమ్ 15. పరిపణితాపరిపణితాపసృతాశ్చ సంధయః 16. ద్వైధీభా కాః సంధి క్రమాః 17. యాతవ్యవృత్తిః 18. అనుగ్రాహ్య త్ర శేషాః 19. త్రహిరణ్యభూ సంధయః 20. పార్ష్ణిగ్రాహచిన్తా 21. హీనశక్తి పూరణమ్ 22. బలవతా గృహ్యోపరోధహేతవః 23. దణ్డోపనతవృత్తమ్ 24. దణ్డోపనాయివృత్తమ్ 25. సంధికర్మ 26.సంధిమోక్షః 27. మధ్యమచరితమ్ 28. ఉదాసీనచరితమ్ 29. మణ్డలచరితమ్ ఇతి షాడ్గుణ్యం సప్తమమధి కరణమ్

ఏడవ అధికరణం - షాడ్గుణ్యానికి సంబంధించినది

వ్యా.1. సంధి మొదలైన ఆరు గుణాల సంక్షిప్తనిరూపణం 2. క్షయం, నిలకడగా ఉండడం, అభివృద్ధి- టి నిశ్చయం 3. ఆశ్రయించేటప్పుడు చేయవలసిన ధానం 4. సమానబలం కలవాడు, దుర్బలుడు, అధికబలుడు (అయిన రాజు) వ్యవహరించవలసిన పద్ధతి. 5. దుర్భలుడు చేసికొనవలసిన సంధి 6. రోధం పెట్టుకొని ప్రశాంతంగా ఉండడం. 7. సంధి చేసికొని ప్రశాంతంగా ఉండడం. 8. రోధం అవలంబించి చేసే యుద్ధయాత్ర 9. సంధి చేసికొని యానం (సైన్యం నడపడం) చెయ్యడం 10. (ఇతరరాజులతో) కలిసి యుద్ధయాత్ర చేయడం 11. ఎదిరించవలసిన

వానిఁదికి, సహజశత్రువుఁదికి దండెత్తడాన్ని గూర్చి ఆలోచించడం 12. ప్రకృతులలో క్షయమూ, లోభమూ, ిరాగం (రాజుఁద ప్రేమ లోపించడం) ిటికి కారణాలు 13. ిత్రులందరూ కలవడాన్ని గూర్చిన ఆలోచన 14. ఒప్పందం ప్రకారం ఇద్దరు రాజులు మూడవవానిపై దండెత్తడం 15. కొన్ని షరతులు పెట్టుకొని చేసికొన్న సంధి, ఏ షరతులూ లేని సంధి. తననుంచి ఏ కారణం చేతనైనా దూరం అయిపోయినవానితో సంధి 16. ిధాన ద్వైిధ్యంవల్ల సంధీ, యుద్ధమూ 17. యుద్ధానికి వచ్చే శత్రువుచేత ఎదిరింపబడనున్నవాడు చేయవలసిన ిధానము 18. అనుగ్రహించవలసిన ఆ యా ిత్రులు (ఏ ిత్రులకు సహాయం చెయ్యాలి) 19. ిత్రసంధి (Pact for securing ally), హిరణ్యసంధి (Pact for securing money), భూిసంధి (Pact for securing land), కర్మసంధి (Pact for securing an undertaking) 20. పార్ష్ణి గ్రాహుణ్ణిగూర్చి అనగా వెనుకనుండి వచ్చి దాడి చేసే వానినిగూర్చి, ఆలోచన 21. తగ్గిపోయిన శక్తిని మరల పుంజుకొనడం 22. బలవంతునితో ిరోధం పెట్టుకొని దుర్గంలో నిలదొక్కుకొని ఉండడానికి కారణాలు 23. సైన్యంతో పాటు లొంగిపోయే రాజు అనుసరించవలసిన ిధానం 24. సైన్యంతో సహా శత్రురాజును లొంగదీసుకొన్నవాడు అనుసరించవలసిన ిధానం 25. సంధి చేసుకొనడం 26. సంధి కోసం జాఁనుగా తీసికున్నవానిని ిడిపించుకొనడం (Liberation of the hostage) మధ్యవర్తిగా ఉన్న (లేదా మధ్య ఉన్న) రాజుయొక్క ప్రవృత్తి 28. ఉదాసీనుడుగా ఉన్నవాని ప్రవృత్తి 29. మండలం ిషయంలో ప్రవృత్తి. ఇది షాడ్గుణ్యానికి సంబంధించిన ఏడవ అధికరణం.


మూ. 1. ప్రకృతివ్యసనవర్గః 2. రాజరాజ్యయోర్వ్యసనచిన్తా 3. పురుషవ్యసనవర్గః 4.పీడన వర్గః 5. స్తమ్భనవర్గః 6. కోశసంగవర్గః 7. బలవ్యసనవర్గః 8. ిత్రవ్యసనవర్గః ఇతి వ్యసనాధికారికమ్ అష్టమమధికరణమ్.

ఎనిిదవ అధికరణం - ఆపదలను గూర్చినది

వ్యా. 1. ప్రకృతులకు వచ్చే ఆపదల వర్గం 2. రాజుకు, రాజ్యానికి కలిగే ఆపదలను గూర్చిన ఆలోచన 3. పురుషుని వ్యసనాల (చెడ్డగుణాల) వర్గం 4. అగ్నిజలాదిపీడనాల వర్గం 5. రాజకార్యాలను స్తంభింపచేసేవాటి వర్గం 6. ధనాగారానికి ధనం చేర్చకపోవడానికి కారణాల వర్గం 7. సైన్యానికి వచ్చే ఆపదల వర్గం 8. ిత్రుల ఆపదల వర్గం. ఇది వ్యసనాలను గూర్చిన ఎనిిదవ అధికరణం.

మూ. శక్తిదేశకాలబలాలబలజ్ఞానమ్ 2. యాత్రాకాలాః 3. బలోపాదాన కాలాః 4. సన్నాహగుణాః 5. ప్రతిబలకర్మ 6. పశ్చాత్కోపచిన్తా 7. బాహ్యా భ్యన్తరప్రకృతికోపప్రతీకారః 8.క్షయవ్యయలాభపరిమర్శః 9. బాహ్యాభ్యన్తరాశ్చాపదః 10. దూష్యశత్రుసంయుక్తాః 11. అర్థానర్థసంశయయుక్తాః 12. తాసాముపాయకల్పాజాః సిద్ధయః ఇత్యభియాస్యత్కర్మ నవమ మధికరణమ్.





తొిమ్మదవ అధికరణం - జైత్రయాత్రకి వెళ్లేవాని కర్మ

వ్యా. 1. యుద్ధయాత్రకు వెళ్లే ముందు తన యొక్క ఇతరులయొక్క శక్తి, దేశం, కాలం ిటి బలాబలాలను తెలిసికొనడం 2. యుద్ధ యాత్రకు తగిన కాలాలు 3. ిిధ సైన్యాలను సేకరించే కాలాలు 4. ిిధసైన్యాలను యుద్ధానికి సిద్ధం చేయడంలోని గుణాలు 5. శత్రు సైన్యాన్ని ఎదిరించగలిగిన సైన్యాన్ని సిద్ధం చేసుకొనడం 6. వెనకనుండి వచ్చే ఉపద్రవాలను గూర్చిన ఆలోచన 7. రాజ్యం బైటా లోపలా కలగడానికి అవకాశం ఉన్న ప్రకృతుల తిరుగుబాటుకు ప్రతిక్రియ 8. నష్టం, వ్యయం, లాభం ిటిని గూర్చిన ిమర్శ 9. బైటా లోపలా ఉన్నవారి (అధికారుల) నుండి వచ్చే ఆపదలు 10. ద్రోహులకు, శత్రువులకు సంబంధించినవి,

వాళ్లనుండి కలిగే౦ (ఆపదలు) 11. ప్రయోజనాలతోను (advantages) అనర్థాలతోను (disadvantages), సంశయంతోను (uncertainty) సంబంధించిన (అపాయాలు) 12. వేరు వేరు ఉపాయాలు అవలంబించి ఈ అపాయాలను అధిగ౦ంచడం. ఇది అభియాస్యత్కర్మకు సంబంధించిన తొ౦్మదవ అధికరణం.

మూ. 1. స్కన్ధావారనివేః 2. స్కన్ధావారప్రయాణమ్ 3. బలవ్యసనావ స్కన్దకాలరక్షణమ్ 4. కూటయుద్ధ౦కల్పాః 5. స్వసైన్యోత్సానమ్ 6. స్వబలాన్యబలవ్యాయోగః 7. యుద్ధభూమయః 8. పత్త్యశ్వరథహస్తికర్మాణి 9. పక్షకక్షరస్యానాం బలాగ్రతో వ్యూహ౦భాగః 10. సారఫల్గుబల౦భాగః 11. పత్త్యశ్వరథహస్తియుద్ధాని 12. దణ్డభోగమణ్డలాసంహతవ్యూహవ్యూహనమ్ 13. తస్య ప్రతివ్యూహసంస్థాపనమ్ ఇతి సాంగ్రా౦కం దశమమధికరణమ్.

పదవ అధికరణం - యుద్ధానికి సంబంధించినది

వ్యా. 1. సైన్యాన్ని నివేశించడం (నిలపడం) 2. స్కంధావారంనుంచి బయలుదేరడం 3. సైన్యానికి ఏదైనా ఆపద వచ్చిన కాలంలోను, ఆక్రమణసమయంలోను రక్షించడం 4. అనేక౦ధాలైన కపటయుద్ధాలు 5. తన సైన్యానికి ఉత్సాహం కలిగించడం 6. తన సైన్యం శత్రుసైన్యంతో తలబడేటట్లు చేయడం 7. యుద్ధానికి తగిన ప్రదేశాలు 8. కాలిబంట్లు, గుఱ్ఱపు సవారులు, రథికులు, గజారూఢులు చేయవలసిన పనులు 9. రెక్కల దగ్గర, ప్రక్కలా, మధ్యభాగంలోను సైన్యాలను వ్యూహాలుగా ఏర్పరచడం (పక్షం అనగా సైన్యం ముందుభాగంలో వెలుపలకు ఉన్న సైన్యం. కక్షం అనగా వెనుక వైపున పార్శ్వభాగాలు. ఉరస్ అనగా మధ్యభాగం) 10. బలమైన సైన్యాన్ని దుర్భలమైన సైన్యాన్నీ ౦భజించి ఆ యా స్థానాలలో ఉంచడం 11. కాలిబంటులు, ఆశ్వికులు, రథికులు, గజారూఢులు ౦ళ్ల యుద్ధాలు 12. దండ వ్యూహం (సైన్యాన్ని కఱ్ఱ ఆకారంలో నిలపడం) సర్పవ్యూహం, మండల వ్యూహం, అసంహతవ్యూహం (వేరువేరుగా చేసి నిలపడం) 13. ౦టిని ఎదిరించడానికి తగినట్లుగా వ్యూహాలు రచించడం- ఇది యుద్ధానికి సంబంధించిన ౦షయాలున్న పదవ అధికరణం.

మూ. 1. భేదోపాదానాని 2. ఉపాంశుదణ్డః ఇతి సంఘవృత్త మేకాదశమధికరణమ్.

పదకొండవ అధికరణం - సంఘరాజ్యాలకి (oligarchy) సంబంధించినది.

వ్యా. 1. సంఘరాజ్యాలలో పరస్పరం భేదభావాలు కలిగించే ఉపాయాల ప్రయోగం. 2. రహస్యంగా దండించడం (నశింపచేయడం). ఇది సంఘవృత్తం అనే పదకొండవ అధికరణం.

మూ. 1. దూతకర్మ 2. మన్త్ర౨యుద్ధమ్ 3. సేనాముఖ్యవధః 4. మణ్డల ప్రోత్సాహనమ్ 5.శస్త్రాగ్నిరసప్రణిధయః 6. ౦వధాసార ప్రసారవధః 7. యోగాతి సంధానమ్ 8. దణ్డాతిసంధానమ్ 9. ఏక౦జయః ఇత్యాబలీయసం ద్వాదశ మధికరణమ్.



పన్నెండవ అధికరణం - దుర్భలుడు ఏ౦ు చేయాలో చెప్పేది

వ్యా. 1. దూతను పంపడం 2. మంత్రంతో (రాజకీయ ఎత్తులతో Diplomacy) యుద్ధం చెయ్యడం 3. శత్రుసేనానాయకుణ్ణి చంపించివేయడం 4. రహస్యంగా మండలాన్ని (రాజసముదాయాన్ని) ప్రోత్సహించడం 5. రహస్యంగా ఆయుధప్రయోగం, అగ్నిప్రయోగం, ౦షప్రయోగం చేయడం 6. శత్రువు రాజ్యంలోనికి ఏ సరుకులూ వెళ్లకుండా చేయడం ('౦వధం' లేదా "౦వధం" ఆహారపదార్థాల రాక, "ఆసారం' అనగా ౦త్రుల సైన్యం రావడం, "ప్రసారం" అనగా అడవులనుండి నగరంలోనికి తీసుకొని వచ్చే కట్టెలు మొదలైన౦) 7. కపటోపాయం చేత

మోసగించడం 8. వధాధులచేత ఓడించడం 9. ఒంటరిగా ఉన్నవానిని ఓడించడం. ఇది చాలా దుర్బలుడైనవాడు చేయవలసిన ిధానం చెప్పే పన్నెండవ అధికరణం.

మూ. 1. ఉపజాపః 2. యోగవామనమ్ 3. అపసర్పప్రణిధిః 4. పర్యుపాసనకర్మ 5. అవమర్దః 6. లబ్ధప్రశమనమ్ ఇతి దుర్గలమ్భోపాయః త్రయోదశమధికరణమ్.

పదమూడవ అధికరణం - దుర్గలమ్భోపాయం
(శత్రుదుర్గాన్ని ఆక్రించే ఉపాయం)

వ్యా. 1. భేదోపాయం ప్రయోగించి అంతఃకలహాలు పుట్టించడం 2. ఆయా ఉపాయాల చేత దుర్గంనుంచి బైటకు రప్పించడం 3. రహస్యంగా కొందరిని దుర్గంలో ప్రవేశపెట్టడం 4. దుర్గాన్ని ముట్టడించడం 5. దుర్గాన్ని బలాత్కారంగా ఆక్రించడం 6. ఆక్రించిన దుర్గంలో శాంతి నెలకొల్పడం. ఇది దుర్గలంభోపాయం అనే పదమూడవ అధికరణం.

మూ. 1. పరఘాతప్రయోగః 2. ప్రలమ్భనమ్ 3. స్వబలోపఘాత ప్రతీకారః ఇత్యౌపనిషదం చతుర్దశమధికరణమ్.

పద్నాల్గవ అధికరణం - ఔపనిషదం
(శత్రుజయోపాయరహస్యాలు చెప్పేది)

వ్యా.1. శత్రుసైన్యాన్ని రహస్యంగా చంపే పద్ధతులు అవలంబించడం 2. ఔషధ - మంత్రాదిప్రయోగాల ద్వారా శత్రువును మోసంచేయడం 3. తన సైన్యానికి జరిగిన నష్టానికి ప్రతిక్రియ చేసుకొనడం - ఇది ఔపనిషదం అనే పద్నాల్గవ అధికరణం.

మూ. తన్త్రయుక్తయః ఇతి తన్త్రయుక్తిః పఞ్చదశమధికరణమ్.

పదిహేనవ అధికరణం - తంత్రయుక్తి

వ్యా. తంత్రయుక్తులు అనగా ఈ శాస్త్రంలో ఉపయోగించిన ిషయప్రతిపాదన పద్ధతులు. ఇది తంత్రయుక్తి అనే పదిహేనవ అధికరణం.

మూ. శాస్త్రసముద్దేశః పఞ్చదశాధికరణాని, సపఞ్చాశదధ్యాయశతమ్, సాశీతిప్రకరణశతమ్, షట్ శ్లోకసహస్రాణీతి.

శ్లో. సుఖగ్రహణింజ్ఞేయం తత్త్వార్థపదనిశ్చితమ్
కౌటిల్యేన కృతం శాస్త్రం ిముక్తగ్రస్థిస్తరమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే
ప్రథమోఽధ్యాయః రాజవృత్తిః


వ్యా. ఇదీ శాస్త్రసముద్దేశం - అధికరణాలు పదిహేను, అధ్యాయాలు నూటయాభై, ప్రకరణాలు నూటఎనభై. మొత్తం ఈ శాస్త్రం ప్రమాణం ఆరువేల శ్లోకాలు.

ి. ఈనాడు మనం ఈ వ్యాసంలో 500 పదాలు లేదా 800 పదాలు ఉండాలి అని లెక్కపెట్టినట్లుగా గ్రంథాలను శ్లోకాలలో లెక్కపెట్టే పద్ధతి ఒకటి ఉంది. శ్లోకానికి ముప్పై రెండు అక్షరాలు. ఆ ిధంగా ఒక గ్రంథంలో ఉన్న అక్షరాలను 32 తో భాగించగా వచ్చిన సంఖ్య శ్లోకసంఖ్య అవుతుంది. ఈ ిధంగా ఈ గ్రంథంలోని అక్షరాలన్నీ 32 తో భాగించగా 6000 శ్లోకాలు వస్తాయి. అందుచేత దీనిని 6000 శ్లోకాల గ్రంథం అంటారు.

సుఖేతి:- కౌటిల్యుడు రచించిన ఈ శాస్త్రం నేర్చుకోవడానికీ, అర్థం చేసుకోవడానికీ చాలా సులభమైనది. సిద్ధాంతాలు, పదాలు, అర్థాలూ కూడా ఏ ిధమైన సందేహాలకీ తావు లేకుండా సునిశ్చితంగా ఉంటాయి. అనవసరమైన ిస్తరం లేదు.

"బాలనందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో, ినయాధికారికమైన మొదటి అధికరణంలో రాజవృత్తి అనే ప్రథమాధ్యాయం సమాప్తం.

6



అథ ద్వితీయోఽధ్యాయః

ప్రథమం ప్రకరణమ్ - ిద్యాసముద్దేశః; తత్ర ఆన్వీక్షికీస్థాపనా

మూ. 1. ఆన్వీక్షికీ, త్రయీ, వార్తా, దణ్డనీతిశ్చేతి ిద్యాః

2. త్రయీ వార్తా దణ్డనీతిశ్చేతి మానవాః; త్రయీింశేషో హ్యాన్వీక్షికీతి.

3. వార్తా దణ్డనీతిశ్చేతి బార్హస్పత్యాః, సంవరణమాత్రం హి త్రయీ లోకయాత్రాిద ఇతి.

4. దణ్డనీతిరేకా ిద్యేత్యౌశనసాః, తస్యాం హి సర్విద్యారమ్భాః ప్రతిబద్ధా ఇతి.

5. చతస్ర ఏవ ిద్యా ఇతి కౌటిల్యః. తాభిర్ధర్మార్థౌ యద్ ిద్యాత్ తత్ ిద్యానాం ిద్యాత్వమ్.

వ్యా. ఆన్వీక్షికి, త్రయి, వార్త, దండనీతి అనేి ిద్యలు.

ి. పదార్థాల స్వరూపాన్ని యుక్తులచేత (హేతువులచేత) పరీక్షించే ిద్య అన్వీక్షికి (Philosophy). ఋగ్యజుఃసామవేదాలు 'త్రయి'. "కృషి (వ్యవసాయం), పశుపాలన, వర్తకం ిటికి వార్త(Economics) అని పేరు." దణ్డనీతి అనగా రాజనీతి (Political Science).

2. త్రయి, వార్త, దండనీతి ఈ మూడే ిద్యలు అని మానవులు. త్రయిలో ఒక ిశేషమే (భేదమే) అన్వీక్షికి కదా?

ి. ఈ గ్రంథంలో మానవులు అని నిర్దేశింపబడిన చోటల్లా మానవఅర్థశాస్త్రం అనే ఒక ప్రాచీన అర్థశాస్త్రాన్ని అనుసరించేవారు అని అర్థం. అంతేకాని ఇది మనుస్మృతికి నిర్దేశం కాదు.

3. వార్త, దండనీతి అనేవే ిద్యలు అని బార్హస్పత్యులు, అనగా బృహస్పతి రచించిన అర్థశాస్త్రాన్ని అనుసరించేవారు. లోకయాత్ర, అనగా లోకవ్యవహారం, తెలిసిన వానికి త్రయి కేవలం ఆచ్ఛాదనం మాత్రమే.

ి. లోకవ్యవహారం ఎంత బాగా తెలిసినవాడైనా అతనికి త్రయీజ్ఞానం లేకపోతే వానిని లోకులు నాస్తికుడు అంటారు. అలా అనిపించుకోనకుండా ఉండడం కోసం త్రయి అనేది పైన వేసుకునే ముసుగు మాత్రమే. లోకవ్యవహారానికి దానివల్ల ప్రయోజనం ఏదీ లేదు అని వాళ్ల అభిప్రాయం.

3. దండనీతి ఒక్కటే ిద్య అని ఔశనసులు. ఎందువలన అనగా సమస్తమైన ఇతర ిద్యల ఆరంభాలు అనగా యోగక్షేమాలు, ఆ దండనీతిిదనే ఆధారపడి ఉన్నాయి.

ి. ఔశనసు లనగా శుక్రాచార్యుడు రచించిన అర్థశాస్త్రం అనుసరించేవాళ్లు.

7

4. మొదట చెప్పిన నాలుగు ిద్యలే ిద్యలు అని కౌటిల్యుని అభిప్రాయం. (మానవుడు) వాటి సాహాయ్యంతో ధర్మర్థాలను తెలుసుకుంటాడు కాబట్టి ఆ ిద్యలు 'ిద్యలు' అని చెప్పబడుతున్నాయి.

ి. ిద్య అనగా ఏదైనా ఒక ిషయం తెలుసుకొనడానికి సాధనం అయినది అని అర్థం. కౌటిల్యుడు ఒక ిషయాన్ని గూర్చి చర్చించేటప్పుడు ఇతరుల అభిప్రాయాలు ముందుగా చెప్పి "కాని కౌటిల్యుడు ఇలా అంటాడు" అని అంటూ, తన పేరు ప్రథమ పురుషలో నిర్దేశిస్తూ, తన మతం చెపుతూ ఉంటాడు.

మూ. సాంఖ్యమ్, యోగః లోకాయుతం చేత్యాన్వీక్షికీ. ధర్మాధర్మౌత్రయ్యామ్. అర్థానర్థౌవార్తాయామ్. నయాపనయౌ దణ్డనీత్యామ్. బలాబలే చైతాసాం హేతుభిరన్వీక్షమాణా ఆన్వీక్షికీ లోకస్యోపకరోతి, వ్యసనేఽభ్యుదయే చంద్రప్ప బుద్ధి మవస్థాపయతి; ప్రజ్ఞావాక్యక్రియావైశారద్యం చ కరోతి.

శ్లో. ప్రదీపః సర్విద్యానాముపాయః సర్వకర్మణామ్
ఆశ్రయః సర్వధర్మాణాం శశ్వదాన్వీక్షికీ మతా.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే ద్వితీయోఽధ్యాయః
ిద్యాసముద్దేశే ఆన్వీక్షికీస్థాపనా.

వ్యా. సాంఖ్యం, యోగం, లోకాయుతం అనేి ఆన్వీక్షికి. త్రయినందు (వేదత్రయంలో) ధర్మాధర్మాలు (చెప్పబడ్డాయి). వార్తలో అర్థానర్థాలు (లాభనష్టాలు) చర్చించబడతాయి. దండనీతిలో నీతిమార్గం అినీతి మార్గం (చర్చించబడతాయి). హేతువులచేత, అనగా యుక్తులచేత, ఈ ిద్యలలో బలాబలాలను పరీక్షించి ఆన్వీక్షికి లోకాలకు ఉపకారం చేస్తుంది. వ్యసన సమయంలో అయినా, అభివృద్ధి సమయంలో అయినా బుద్ధిని నిలకడగా ఉండేటట్లు చేస్తుంది. ప్రజ్ఞా వైశారద్యాన్ని, అనగా బుద్ధిలో, ఆలోచనలలో సామర్థ్యాన్నీ, మాటలలో నేర్పునూ, పనులలో సామర్థ్యాన్నీ కలిగిస్తుంది.

ి. సాంఖ్య యోగాలు భారతదేశంలో అతి ప్రాచీనకాలంనుంచీ ప్రచారంలో ఉన్న దర్శనాలు. ఒకదానితో ఒకటి దగ్గర సంబంధం ఉన్ని. ఆత్మస్వరూపాదులను బోధిస్తాయి. లోకాయుతం అనేది నేడు ఒక నాస్తిక మతంగా పరిగణింపబడుతున్నది. పరలోకాదులలో నమ్మకం లేక ఇహలోక వ్యవహారాలకే ప్రాధాన్యం ఇచ్చేవాళ్ళు లోకాయతులని ఈనాడు మనకున్న అభిప్రాయం. అయితే ప్రాచీనకాలంలో ఇది కూడా ఒక గౌరవాస్పదమైన ిద్యాిశేషంగా పరిగణింపబడేదన్నట్లు అర్థశాస్త్రాదిగ్రంథాల నుండి తెలుస్తున్నది.

2. "ఈ ఆన్వీక్షికి ఎల్లప్పుడూ అన్ని ిద్యలకీ దీపం అనీ, అన్ని కర్మలకీ ఉపాయం అనీ, సకలధర్మాలకీ ఆశ్రయం అనీ పెద్దలు చెపుతారు."

"బాలానందిని అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ినయాధికారికం అనే మొదటి అధికరణంలో ిద్యాసముద్దేశలో అన్వీక్షికీస్థాపన అనే ిషయం ప్రతిపాదించే ద్వితీయాధ్యాయం సమాప్తం.

8

అథ తృతీయోఽధ్యాయః

ప్రథమే ప్రకరణే - ిద్యాసముద్దేశః తత్ర త్రయీస్థాపనా

మూ. 1. సామర్గ్యజుర్వేదాః త్రయః త్రయీ, అథర్వవేదేతిహాసవేదౌ చ వేదాః శిక్షా, కల్పో, వ్యాకరణమ్, నిరుక్తమ్, ఛన్దోవిచితిః, జ్యోతిషమితి చాఙ్గాని.

2. ఏష త్రయీధర్మశ్చతుర్ణాం వర్ణానామ్ ఆశ్రమాణాం చ స్వధర్మ స్థాపనాదౌపకారికః

3. స్వధర్మో బ్రాహ్మణస్య అధ్యయనమ్, అధ్యాపనమ్, యజనమ్, యాజనమ్, దానమ్, ప్రతిగ్రహశ్చేతి. క్షత్రియస్య అధ్యయనమ్, యజనమ్, దానమ్, శస్త్రాజీవః, భూతరక్షణం చ. వైశ్యస్యాధ్యయనమ్, యజనమ్, దానమ్, కృషిపాశుపాల్యే, వాణిజ్యా చ. శూద్రస్య ద్విజాతిశుశ్రూషా, వార్తా, కారుకుశీలవకర్మ చ.

వ్యా. సామవేదం, ఋగ్వేదం, యజుర్వేదం అనే మూడు వేదాలు "త్రయి". ఈ త్రయి అథర్వవేదము, ఇతిహాస వేదమూ - ఇవన్నీ వేదాలు. శిక్ష(వర్ణాలను ఎలా ఉచ్చరించాలో చెప్పే శాస్త్రం), కల్పం (ఆయా జజ్ఞాలు చేసే విధానాన్ని బోధించే శాస్త్రం), వ్యాకరణం, నిరుక్తం (పదాల నిర్వచనాన్ని చెప్పే శాస్త్రం), ఛందఃశాస్త్రం, జ్యోతిషం - ఈ ఆరూ వేదాంగాలు.

2. వేద త్రయంలో చెప్పిన ఈ ధర్మం నాలుగు వర్ణాలవాళ్లని, నాలుగు ఆశ్రమాల వాళ్లనీ తమ తమ ధర్మాలలో నిలపడం ద్వారా (సమాజానికి) ఉపకారం చేస్తుంది.

3. వేదాధ్యయనం, వేదాలు బోధించడం, యజ్ఞాలు చెయ్యడం, యజ్ఞాలు చేయించడం, దానం (ఇవ్వడం), ఎవరైనా ఇస్తే తీసికొనడం ఇది బ్రాహ్మణుని స్వధర్మం. వేదాధ్యయనం, యజ్ఞాలు చేయడం, దానం చెయ్యడం, ఆయుధాలు జీవనోపాధిగా చేసుకొనడం, ప్రజలను, ఇతర ప్రాణులను రక్షించడం క్షత్రియుని స్వధర్మం. వేదాధ్యయనం, యజ్ఞాలు చేయడం, దానాలు చేయడం, వ్యవసాయం, పశుపోషణ, వర్తకం ఇవి వైశ్యుని స్వధర్మం. ద్విజుల (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యుల)కు సేవ చేయడం, వార్త, శిల్పాలు, గాన, నటనాదులు శూద్రుని స్వధర్మం.

వి. కారుః =శిల్పి. కఱ్ఱలు, రాళ్లు, లోహాలు మొదలైన వాటితో పని చేసేవాడు. కుశీలవః=పాటలు పాడుతూ, వేషాలు వేస్తూ, స్తోత్రాలు చేస్తూ సంచరించేవాడు.

మూ. 1. గృహస్థస్య స్వకార్మాజీవః, తుల్యైరసమానర్షిభిః వైవాహ్యమ్, ఋతుగామిత్వమ్, దేవపిత్రతిథిభృత్యేషు త్యాగః శేషభోజనం చ.

2. బ్రహ్మచారిణః స్వాధ్యాయః, అగ్నికార్యాభిషేకౌ, భైక్షవ్రతత్వమ్, ఆచార్యే ప్రాణాన్తికీ వృత్తిః, తదభావే గురుపుత్రే సబ్రహ్మచారిణి వా.

3. వానప్రస్థస్య బ్రహ్మచర్యం, భూమౌ శయ్యా, జటాజినధారణమ్, అగ్నిహోత్రాభిషేకౌ, దేవతాపిత్రతిథిపూజా వన్యశ్చాహారః

4. పరివ్రాజకస్య సంయతేన్ద్రియత్వమ్, అనారమ్భః, నిష్కించనత్వమ్, సంగత్యాగః, భైక్షమ్ అనేకత్ర, అరణ్యవాసో, బాహ్యాభ్యన్తరం చ శౌచమ్.



వ్యా. 1. తనకు విధించిన కర్మను జీవనోపాధిగా గ్రహించడం, సమానమైన ఋషులు లేని అనగా సగోత్రులు లేదా గోత్రాలలో ఋషులు కలిసినవారు కాని, తనతో సమానమైన వాళ్లతో వివాహ సంబంధం, ఋతుకాలాలలోనే భార్యాసంగమం చేయడం దేవతలకు, పితృ దేవతలకు, అతిథులకు, భృత్యులకు అనగా తన పోషణపై ఆధారపడి ఉన్నవాళ్లకు ఇచ్చి మిగిలినది తినడం, ఇది గృహస్థుని ధర్మం.

2. స్వాధ్యాయాధ్యయనం, అగ్నికార్యం (ప్రాతఃకాలం సాయంకాలం అగ్నిపూజ చేయడం, మూడు పూటలా స్నానం చేయడం, భిక్షావృత్తి అవలంబించడం, జీ◌తాంతం వరకు ఆచార్యగృహంలో ఉంటూ ఆచార్యునికి సేవ చేయడం, ఆచార్యుడు లేకపోతే అతని పుత్రునికి గాని, తన వేదశాఖ ఏదో అదే స్వశాఖగా గల వృద్ధునికి గాని సేవ చేస్తూ ఉండడం బ్రహ్మచారికి స్వధర్మం.

◌. వేదాధ్యయనం పూర్తి అయేవరకు గురుకులంలో ఉండే బ్రహ్మచారి ఉపకుర్వాణ బ్రహ్మచారి. తరువాత అతడు గృహస్థాశ్రమంలో ప్రవేశించవచ్చు. గృహస్థాశ్రమంలో ఇచ్ఛ లేనివాడు పైన చెప్పినట్లు ఆజీ◌తాంతం గురుశుశ్రూష చేస్తూ బ్రహ్మచర్యాశ్రమంలోనే ఉండిపోవచ్చును. అతడు నైష్ఠిక బ్రహ్మచారి.

3. బ్రహ్మచర్యం పాటించడం, నేల◌ద శయనించడం, జటలు, అజినమూ (లేడిచర్మా) ధరించడం, అగ్నిహోత్రం చేయడం, మూడు పూట్లా స్నానం, దేవతలను, పితృదేవతలను, అతిథులను పూజించడం, వనంలో లభించే వస్తువులు మాత్రమే ఆహారంగా భుజించడం ఇది వానప్రస్థుని స్వధర్మం.

4. ఇంద్రియాలను అదుపులో ఉంచుకొనడం, ఏ పనులూ ప్రారంభించక పోవడం, కొంచెము కూడా ధనం లేకపోవడం, సంగం ◌డిచిపెట్టడం, అనేకగృహాలకు లేదా గ్రామాలకు వెళ్ళి భిక్షం సంపాదించడం, అరణ్యంలో నివసించడం, శరీరం బైటా, లోపలా కూడా అనగా శరీరాన్ని, మనస్సును మాటలను కూడా శుచిగా ఉంచుకొనడం ఇది సన్యాసికి స్వధర్మం.
మూ. 1. సర్వేషామహింసా, సత్యం, శౌచమఅనసూయా, ఆనృశంస్యం క్షమా చ.
2. స్వధర్మః స్వర్గాయ ఆనన్త్యాయ చ. తస్యాతిక్రమే లోకః సంకరాదుచ్ఛిద్యేత.
3. శ్లో. తస్మాత్ స్వధర్మం భూతానాం రాజా న వ్యభిచారయేత్.
స్వధర్మం సందధానో హి ప్రేత్య చేహ చ నన్దతి.
వ్యవస్థితార్యమర్యాదః కృతవర్ణాశ్రమస్థితిః,
త్రయ్యా హి రక్షితో లోకః ప్రసీదతి న సీదతి

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ◌నయాధికారికే ప్రథమాధికరణే తృతీయో◌ధ్యాయః
◌ద్యాసముద్దేశే త్రయీస్థాపనా.

వ్యా. 1. అహింస, సత్యమూ, మనోవాక్కాయముల శుచిత్వము, అసూయ లేకపోవడం, క్రూరత్వం లేకపోవడం, ఓర్పు అనే◌ అందరికీ ధర్మాలే. స్వధర్మాన్ని ఆచరించడం వల్ల స్వర్గం, అనంతమైన ఆనందమూ లభిస్తాయి. స్వధర్మాన్ని అతిక్ర◌స్తే సాంకర్యంవల్ల లోకం నశిస్తుంది.

2. అందువలన రాజు ప్రజలలో ఎవరూ స్వధర్మాన్ని ◌డవకుండా ఉండేటట్లు చూడాలి. స్వధర్మం ఆచరించేవాడు ఇహలోకంలోను మరణానంతరమూ కూడా సంతోషంతో ఉంటాడు. సంరక్షించబడిన పూజ్యములైన కట్టుబాట్లు గలదై, వర్ణాశ్రమస్థితిని కాపాడుతూన్న లోకం వేదత్రయంచేత రక్షించబడుతూ సుఖంగా ఉంటుంది. ఎన్నటికీ నశించదు.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ◌నయాధికారికమైన మొదటి అధికరణంలో, ◌ద్యాసముద్దేశంలో త్రయీస్థాపన అను మూడవ అధ్యాయం సమాప్తం.



అథ చతుర్థో◌ధ్యాయః

ప్రథమే ప్రకరణే ◌ద్యాసముద్దేశే వార్తాదణ్డనీతిస్థాపనా

మూ. కృషి పాశుపాల్యే వణిజ్యా చ వార్తా, ధాన్యపశుహిరణ్యకుప్య ిష్టిప్రదానా దౌపకారికీ, తయాస్వపక్షం పరపక్షం చవశీకరోతి దణ్డకోశాభ్యామ్.

వ్యా. వ్యవసాయం, పశువుల పాలనం, వర్తకం ఈ మూడింటికీ "వార్త" అని పేరు. ఇది ధాన్యమూ, పశువులూ, బంగారమూ, కుప్యమూ, కర్మకరులూ ీటిని సంపాదించి పెట్టడం ద్వారా ఉపయోగిస్తుంది. కోశదండాల ద్వారా స్వపక్షాన్నీ, పరపక్షాన్నీ కూడా వశంలో ఉంచుతుంది.

ి. వెండిబంగారాలు ినహా ిగిలిన ధాతువులు, అరణ్యంలో లభించే వెదురూ ఇతరములైన కఱ్ఱలు మొదలైని - ీటికి 'కుప్యం' అని పేరు. దండం అనగా, ఇక్కడ, సేన అని అర్థం.

మూ. ఆన్వీక్షకీత్రయీవార్తానాం యోగక్షేమసాధనో దణ్డః. తస్య నీతిర్దణనీతిః. అలబ్ధలాభార్థా, లబ్ధపరిరక్షణీ, రక్షితవర్ధినీ, వృద్ధస్య తీర్థేషు ప్రతిపాదనీ చ. తస్యామాయత్తా లోకయాత్రా. తస్మాల్లోకయాత్రార్థీ నిత్యముద్యతదణ్డః స్యాత్. న హ్యేవంిధం వశోపనయన మస్తి భూతానాం యథాదణ్డః ఇత్యాచార్యాః.

వ్యా. అన్వీక్షికి, త్రయి, వార్త ీటి యోగక్షేమాలకి సాధన మైనది దండం. అనగా దండభయం ఉంటేనే లోకంలో జనులు పై ిషయాల ీద తగిన శ్రద్ధ చూపుతారు. ఆ దండాన్ని గూర్చి చెప్పేది, లేదా ఆ దండం ప్రయోగించే ిధానం "దండనీతి". ఇది ఇంతకుముందు సంపాదించని దానిని సంపాదించడానికీ, సంపాదించినదానిని రక్షించుకొనడానికీ, రక్షించుకొన్నదానిని వృద్ధి చేయడానికీ, వృద్ధిచేసిన దానిని తీర్థములకు ఇవ్వడానికి ఉపకరిస్తుంది. లోకయాత్ర అంతా దండనీతిీదనే ఆధారపడి ఉంటుంది.

అందువలన లోకయాత్ర సరిగా నడవాలనుకొనే రాజు ఎల్లప్పుడూ ఈ దండాన్ని ఎత్తి పట్టుకొని ఉండాలి. ప్రజల్ని వశంలో ఉంచుకొనడానికి దండాన్ని ించిన మరొక సాధనం లేదు అని కొందరు ఆచార్యులు అన్నారు.

ి. 'తీర్థం' అనగా ఎవరెవరికి ధనం ఇవ్వాలో, అనగా ఏ ఏ పనులకై ధనం ఖర్చుపెట్టాలో అది. ఇక్కడ దండం అనగా శిక్ష(Punishment)అని అర్థం.

మూ. నేతి కౌటిల్యః, తీక్ష్ణదణ్డోహి భూతానాముద్వేజనీయః, మృదు దణ్డః పూజ్యః. సుిజ్ఞాతప్రణీతో హి దణ్డః ప్రజాః ధర్మార్థకామైర్యోజయతి. దుష్ప్రణీతః కామక్రోధాభ్యామ్, అజ్ఞానాత్ వానప్రస్థపరివ్రాజకానపి కోపయతి, కిమఙ్గ పునర్గృహస్థాన్. అప్రణీతో హి మాత్స్యన్యాయముద్భావయతి; బలీయానబలం హి గ్రసతే దణ్డధరాభావే. తేన గుప్తః ప్రభవతీతి.

వ్యా. అట్లు కాదు అని కౌటిల్యుడు. దండానికి అంత ప్రాధాన్యం ఇవ్వకూడదు అని అర్థం. తీక్ష్ణంగా శిక్షించేవాడు ప్రజలకు ఉద్వేగం, భయంతో కూడిన ద్వేషం కలిగిస్తాడు. మృదువుగా దండించేవాడు ప్రజలకు ఉద్వేగం, భయంతో కూడిన ద్వేషం, కలిగిస్తాడు. మృదువుగా దండించేవాడు తిరస్కరించబడతాడు. (ప్రజలకి లోకువ అవుతాడు).

ఎంత అవసరమో అంత దండప్రయోగం చేసేవాడు పూజింపదగిన వాడవుతాడు. బాగా తెలిసికొని (యథాశాస్త్రంగా) ప్రయోగించబడిన దండం ప్రజలకు ధర్మార్థ కామాలను అందజేస్తుంది. కామక్రోధాలచేతగాని, తెలితక్కువతనంచేతగాని చెడ్డగా ప్రయోగించబడిన దండం వాన ప్రస్థులకు, సన్యాసులకు కూడా కోపం కలిగిస్తుంది. (వాళ్లు కూడా ఎదురు తిరిగేటట్లు చేస్తుంది). ఇంక గృహస్థుల మాట చెప్పాలా?


అసలే ిధించని దండం, అసలే దండం ిధించకపోతే అది (సమాజంలో) మత్స్య న్యాయాన్ని ప్రవర్తింపచేస్తుంది. దండధరుడు (శిక్షించేవాడు) లేకపోతే ఎక్కువ బలం ఉన్నవాడు దుర్బలుణ్ణి ్రింగివేస్తాడు. (తగుిధంగా ప్రయోగించిన) దండం చేత రక్షింపబడిన దుర్భలుడు కూడా సమర్ధుడవుతాడు. బలవంతుడు అవుతాడు.

ి. చిన్న చేపను పెద్ద చేప ింగేస్తుంది. ఇదే మత్స్యన్యాయం.

శ్లో. చతుర్వర్ణాశ్రమో లోకో రాజ్ఞా దణ్డేన పాలితః
స్వధర్మకర్మాభిరతో వర్తతే స్వేషు వేశ్మసు.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే చతుర్థోఽధ్యాయః
ిద్యాసముద్దేశః సమాప్తః

11



వ్యా. "తగుంధమైన దండప్రయోగం చేస్తూ రాజుచేత పాలించబడే చతుర్వర్ణ- చతురాశ్రమ రూపమైన ఈ లోకం తన ధర్మం పాటిస్తూ తమ ఇండ్లల్లో సుఖంగా ఉంటుంది"

దండం లేకపోతే ఎవరిళ్లల్లో వాళ్లు కూడా సుఖంగా ఉండజాలరని భావం.

"బాలానందిని" అనే కౌటిలీయార్థస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ినయాధికారికమైన ప్రథమాధికరణంలో నాల్గవ అధ్యాయం, ిద్యా సముద్దేశంలో వార్తా స్థాపన, దండనీతి స్థాపన సమాప్తం. ిద్యా సముద్దేశం సమాప్తం.

అథ పఞ్చమోధ్యాయః
ద్వితీయే ప్రకరణే వృద్ధసంయోగః

మూ. 1. తస్మాద్దణ్డమూలాస్తిస్రో ిద్యాః. ినయమూలో దణ్డః ప్రాణభృతాం యోగక్షేవహః.

2. కృతకః స్వాభాంకశ్చ ినయః క్రియా హి ద్రవ్యం ినయతి నాద్రవ్యమ్. శుశ్రూషాశ్రవణాగ్రహణధారణ ిజ్ఞానోహాపోహతత్త్వాభిినిష్టబుద్ధిం ిద్యా ినయతి, నేతరమ్.

3. ిద్యానాం తు యథాస్వమ్ ఆచార్యప్రామాణ్యాద్ ినయః నియమశ్చ.

వ్యా. 1. అందువలన ఆన్వీక్షికి, త్రయి, వార్త అనే మూడు ిద్యలు దండం (దండనీతి) ంద ఆధారపడి ఉంటాయి. ినయంంద అనగా శాస్త్రజ్ఞానం ంద, ఆధారపడిన, శాస్త్రజ్ఞానంతో కూడిన దండం మానవులకు యోగక్షేమాలను ఇస్తుంది.

2. కృత్రిమమూ, అనగా ప్రయత్నం చేసి సంపాదించినదీ, స్వాభాంకమూ, అనగా సహజంగా అప్రయత్నంగా వచ్చినదీ, అని ినయం రెండు ిధాలు. క్రియ (శాస్త్రాభ్యాసాదికం) ద్రవ్యాన్ని (యోగ్యత ఉన్న వ్యక్తిని) సంస్కరిస్తుంది కాని అద్రవ్యాన్ని (ఏ మాత్రమూ యోగ్యత లేనివానిని) సంస్కరించదు. (ఉదాహరణకి శాణంతో రాయగా రాయగా వజ్రానికి మెరుపు వస్తుంది కాని మట్టిబెడ్డకు రాదు).

శుశ్రూష (ినాలనే కోరిక), ినడం, గ్రహించడం, ధారణం (మరచిపోకుండా ఉండడం), ిజ్ఞానం (ధరించిన ిషయాలలో ఏది సాధ్యము, ఏది అసాధ్యము అనే జ్ఞానం), ఊహ (మాటలలో చెప్పనిదానిని అనుమాన ప్రమాణాదులచే తెలుసుకొనడం), అపోహ (యుక్తి ిరుద్ధమైన దానిని ిడిచివేయడం), యథార్థాన్ని తెలుసుకొనాలనే పట్టుదల-ఇం ఉన్నవానికే ిద్య ినయాన్ని సంపాదిస్తుంది కాని ఇం లేనివానికి ఉపయోగించదు.

3. ిద్యల ిషయంలో, ఆయా ిద్యల స్వరూపాన్ని పట్టి, ఆచార్యుని ప్రామాణ్యాన్ని పట్టి (ఆ ిద్యను బోధించే ఆచార్యుడు ఏ పద్ధతిలో ఉండాలని చెపుతాడో దానిని అనుసరించి) ినయమూ (Training), నియమమూ ఉంటాయి.

12

ి. స్పష్టంగా చెప్పబడని దానిని ఊహించుకోవడం 'ఊహ'. యుక్తికి ిరుద్ధమైనదానిని త్యజించడం 'అపోహ'.

మూ. వృత్తచౌలకర్మా లిపిం, సంఖ్యానం చోపయుఞ్జీత. వృత్తోపనయస్త్రయీ మాన్వీక్షికీం చ శిష్టేభ్యః, వార్తామధ్య క్షేభ్యః, దణ్డనీతిం చ వక్తృప్రయోక్తృభ్యః.

వ్యా. చౌలకర్మ పూర్తి అయినవాడు (రాజకుమారుడు). లిపీ, గణితమూ నియమ పూర్వకంగా అభ్యసించాలి. ఉపనయనం అయిన తరువాత ఆయా శాస్త్రాలలో నిష్ణాతులైన శిష్టులనుండి త్రయిని, ఆన్వీక్షికిని, ఆయా శాఖాధ్యక్షులనుండి వార్తను, ిషయాన్ని బోధించగలిగియుండి ఆ శాస్త్రం ప్రయోగం (Putting in practice) కూడా తెలిసినవాళ్లనుండి దండనీతిని నియమపూర్వకంగా అభ్యసించాలి.

ి. బాలునికి మూడవ సంవత్సరంలో కాని, ఐదవ సంవత్సరంలో కాని చేసే ఒక వైదికసంస్కారం 'చౌలం'. ఈనాటి పుట్టువెండ్రుకలు తీయించడం వంటిది.

మూ. బ్రహ్మచర్యం చ ఆషోడశాద్ వర్షాత్. అతో గోదానమ్, దారకర్మ చ. అస్య నిత్యశ్చ ిద్యావృద్ధసంయోగో ినయవృద్ధ్యర్థమ్; తన్మూలత్వాత్ ినయస్య.

వ్యా. పదహారు సంవత్సరాల వయస్సువరకు బ్రహ్మచర్యాశ్రమం. అటు పిమ్మట గోదానవ్రతము; ివాహము. ివాహానంతరం కూడా ినయవృద్ధికోసం ిద్యావృద్ధుల సహవాసం నిత్యమూ ఉండాలి. ఎందుచేత ననగా ినయానికి ిద్యావృద్ధుల సాంగత్యమే మూలం.

ి. 'గోదానవ్రతం' అనగా బ్రహ్మచర్యాశ్రమం తరవాత గృహస్థాశ్రమంలో ప్రవేశించే ముందు చేసికొనే ఒక వ్రతం. 'గావః ద్యన్తే ఖణ్డ్యన్తే అస్మిన్ ఇతి గోదానమ్" కేశాలు ఖండించే వ్రత మని అర్థం. బ్రహ్మచారిగా ఉన్నపుడు కేశాలు ఖండించుకొనగూడదు. ఈ వ్రతం స్నాతకానికి అంగం. ఇక్కడ ినయం అనగా అణకువ, శాస్త్రసంస్కారం అని అర్థాలు (Discipline).

మూ. 1. పూర్వమహర్భాగం హస్త్యశ్వరథప్రహరణ ిద్యాసు ినయం గచ్ఛేత్, పశ్చిమ ితిహాసశ్రవణే. పురాణమ్, ఇతివృత్తమ్, ఆఖ్యాయికా, ఉదాహరణమ్, ధర్మశాస్త్రమ్, అర్థశాస్త్రం చేతి ఇతిహాసః. శేషమహోరాత్రభాగమ్ అపూర్వగ్రహణమ్, గృహీతపరిచయం చ కుర్యాత్, అగృహీతానామ్ అభీక్ష్ణ్యశ్రవణం చ.

2. శ్రుతాద్ధి ప్రజ్ఞోపజాయతే, ప్రజ్ఞాయా యోగః, యోగాత్ ఆత్మవత్తేతి ిద్యాసామర్థ్యమ్.

వ్యా. పగటి మొదటి భాగంలో (ప్రారంభంలో) ఏనుగులను, గుఱ్ఱాలను, రథాలను నడపడంలోను, ఆయుధిద్యయందూ శిక్షణ పొందాలి. చివరి భాగంలో ఇతిహాసాలు ినడంలో శిక్షణ పొందాలి. పురాణమూ (బ్రహ్మపురాణాదికం), ఇతివృత్తం (రామాయణ భారతాదికం), ఆఖ్యాయిక (దివ్యపురుషుల చరిత్ర, మనుష్యుల చరిత్ర మొ.) ఉదాహరణం

(తంత్రాఖ్యాయిక - పంచతంత్రం మొదలైని), ధర్మశాస్త్రం, అర్థశాస్త్రం ఇవన్నీ "ఇతిహాసం". ిగిలిన పగటి భాగాన్ని (మధ్యభాగాన్ని), అవకాశం లభించిన రాత్రిభాగాన్ని పూర్తిగా కొత్త ిషయాలు తెలుసుకొనడానికీ,

తెలిసినదానిని గట్టి పరచుకొనడానికి (గృహీతపరిచయానికి), బాగా తెలియనివాటిని గూర్చి మాటిమాటికీ ినడానికీ ినియోగించాలి.

2. ిధశాస్త్రాల అధ్యయనంవల్ల ప్రజ్ఞ (మూడు కాలాలకీ సంబంధించిన ిషయాల జ్ఞానం) కలుగుతుంది. ప్రజ్ఞవల్ల యోగం (శాస్త్రంలో చెప్పిన ిషయాల అనుష్ఠానంలో శ్రద్ధ- Practical application) కలుగుతుంది. యోగంవల్ల ఆత్మవత్త (ఆత్మిశ్వాసం, ఆత్మనిగ్రహం - self possession) కలుగుతుంది. ఇదే ిద్యలవల్ల కలిగే సామర్థ్యం.

శ్లో. ిద్యాినీతో రాజా హి ప్రజానాం ినయే రతః
అనన్యాం పృథిిం భుంక్తే సర్వభూతహితే రతః

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే పఞ్చమోఽధ్యాయః వృద్ధసంయోగః...

వ్యా. తాను ిద్యలలో శిక్షితుడై, సకలభూతములకు హితాన్ని చేయడంలో ఆసక్తి కలిగి, ప్రజలకు శిక్షణ ఇవ్వడంలో శ్రద్ధ గల రాజు మరొక రాజు లేని భూిని పరిపాలిస్తాడు. అనగా ఏకచ్ఛత్రాధిపత్యం సాగిస్తాడు. 'బాలానందిని' అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానమునందు ినయాధికారికమైన ప్రథమాధికరణంలో 'వృద్ధసంయోగం' అనే పంచమాధ్యాయం సమాప్తం.



అథ షష్ఠోఽధ్యాయః

తృతీయే ప్రకరణే - ఇన్ద్రియజయః కామాదిషడ్రిపువర్జనం చ

మూ. ిద్యాినయహేతురిన్ద్రియజయః కామక్రోధలోభమానమద హర్షత్యాగత్ కార్యః
కర్ణత్వగక్షిజిహ్వాఘ్రాణేన్ద్రియాణాం శబ్దస్పర్శరూపరస గన్ధేష్విప్రతిపత్తిః ఇన్ద్రియజయః శాస్త్రార్థానుష్ఠానం వా. కృత్స్నం హి శాస్త్రిదమ్ ఇన్ద్రియజయః.

వ్యా. ిద్యవల్ల కలిగే ినయానికి హేతువైన ఇంద్రియ జయాన్ని కామక్రోధ- లోభ(దురాశ)-మాన(నేను గొప్పవాడ ననే బుద్ధి)- మద(ధనాదులవలన కలిగిన గర్వం)- హర్షాలను త్యజించడం ద్వారా సంపాదించుకోవాలి. కర్ణములు, త్వగింద్రియము, నేత్రాలు, జిహ్వ, ముక్కు, అనే ఇంద్రియాల ద్వారా శబ్ద-స్పర్శ-రూప-రస-గంధాలను ిరుద్ధమైన రీతిలో కాక సామాన్య రీతిలో అనుభించడం "ఇంద్రియజయం". లేదా శాస్త్రాలలో బోధించిన ిషయాలను అనుష్ఠించడం "ఇంద్రియజయం". ఎందుచేతననగా మొత్తం ఈ శాస్త్రమే

"ఇంద్రియజయం" - అనగా ఇంద్రియజయాన్ని బోధిస్తుంది.

మూ. తద్విరుద్ధవృత్తిరవశ్యేన్ద్రియశ్చతురన్తోఽపి రాజా సద్యో ినశ్యతి- యథాదాణ్డక్యో నామ భోజః కామాద్ బ్రాహ్మణకన్యామభిమన్యమానః సబన్ధురాష్ట్రో ిననాశ, కరాలశ్చ వైదేహః; కోపాత్ జనమేజయో బ్రాహ్మణేషు ిక్రాన్తః, తాలజఙ్ఘశ్చ భృగుషు; లోభాదైలశ్చాతుర్వర్ణ్యమత్యాహారయమాణః సౌిరశ్చాజబిన్దుః; మానాద్రావణః పరదారాన ప్రయచ్ఛన్, దుర్యోధనో రాజ్యాత్ అంశం చ, మదాత్ డమ్భోద్భవో భూతావమానీ, హైహయశ్చార్జునః; హర్షాద్వాతాపిరగస్త్యమత్యాసాదయన్, వృష్ణిసంఘశ్చ ద్వైపాయనిితి.

వ్యా. శాస్త్రానికి ిరుద్ధమైన ప్రవృత్తి కలవాడై ఇంద్రియాలు అదుపులో లేని రాజు నాలుగు దిక్కుల చివరివరకు వ్యాపించిన రాజ్యం ఉన్నవాడైనా వెంటనే నశిస్తాడు. ఎట్లనగా - భోజవంశానికి చెందిన దాండక్యుడు కామంవల్ల బ్రాహ్మణ కన్యను అభిలషించి, ఆమెను అపహరించి, ఆమె తండ్రి శాపంచేత బంధువులతోను, రాష్ట్రంతోను సహా

నశించాడు. ిదేహరాజైన కరాలుడు బ్రాహ్మణ స్త్రీని అభిలషించి బ్రాహ్మణశాపంచేత సబంధురాష్ట్రంగా నశించాడు.

జనమేజయుడనే రాజు అశ్వమేధయాగంలో కోపంవల్ల బ్రాహ్మణుల ిషయంలో పరాక్రమం చూపి వాళ్ళ శాపం చేత నశించాడు. ఇలాపుత్రుడైన పురూరవుడనే రాజు లోభంవల్ల నాలుగు వర్ణాల ప్రజలనుండి అధికంగా ధనం తీసికొనడంవల్ల ఆ చాతుర్వర్ణ్యాల కోపంవల్ల (తిరుగుబాటువల్ల) నశించాడు. సుిర దేశరాజైన అజబిందువు కూడా లోభంవల్ల ఆ ిధంగానే నశించాడు.

ఐలుడు నైిశంలోని బ్రాహ్మణ యజ్ఞశాలలో ప్రవేశించి అపరిితమైన ధనం తీసికొని పోతూండగా బ్రాహ్మణ శాపంచేత నశించాడని మరొక కథ ఉన్నదట. మానంవల్ల రావణుడు పరభార్యను తిరిగి ఇవ్వకపోవడంచేత, దుర్యోధనుడు రాజ్యభాగం ఇవ్వకపోవడంచేత నశించారు. డంభోద్భవుడనే రాజు ప్రజలందరినీ అవమానించి చివరికి నరనారాయణులతో యుద్ధంలో మరణించాడు.

హైహయవంశీయుడైన కార్తిర్యార్జునుడు గర్వంవల్ల పరశురాముని తండ్రి ిషయంలో అపరాధం చేసి పరశురాముని చేతిలో మరణించాడు. 'హర్షం' వల్ల వాతాపి అగస్త్యుణ్ణి వంచించబోయి అతని శాపంచేత మరణించాడు. యాదవుల సముదాయం వ్యాసుణ్ణి వంచించబోయి అతని శాపంచేత నశించింది.

ి. ''హర్షం'' అనగా, ఇక్కడ, పెద్దలను పరిహసించడం ద్వారా, అవమానించడం ద్వారా ఆనందించడం అని అర్థం. వాతాపి ఇల్వలుల కథ ప్రసిద్ధమైనదే. యాదవులు ఒక పురుషునికి గర్భవతియైన స్త్రీ వేషం వేసి ఈమెకు ఏ శిశువు కలుగుతుంది అని అడిగినట్లు, అతడు ిు వంశం అంతా నశించడానికి హేతువైన ముసలం పుడుతుందని చెప్పినట్లు మహాభారతకథ. కాని ఇక్కడ వ్యాసుని పేరు ఉన్నది. కాని ఘటజాతకంలో వ్యాసుడనే ఉన్నదట.

14

శ్లో. ఏతే చాన్యే చ బహవః శత్రుషడ్వర్గమాశ్రితాః,
సబన్ధురాష్ట్రా రాజానో ినేశురజితేన్ద్రియాః.
శత్రుషడ్వర్గముత్సృజ్య జామదగ్న్యో జితేన్ద్రియః,
అమ్బరీషశ్చ నాభాగో బుభుజాతే చిరం మహీమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే షష్ఠోఽధ్యాయః ఇన్ద్రియజయే అరిషడ్వర్గజయః

వ్యా. ''ిళ్లు, ఇంకా ఎందరో రాజులు ఇంద్రియాలను జయించక కామక్రోధాద్యరిషడ్వర్గాన్ని ఆశ్రయించి (అరిషడ్వర్గానికి లొంగిపోయి) బంధువులతో, రాష్ట్రంతో సహా నశించారు''.

పరశురాముడు, నాభాగుని కుమారుడైన అంబరీషుడు అరిషడ్వర్గాన్ని ిడచి, జితేంద్రియులై చాల కాలం భూిని అనుభించారు.

ి. పరశురాముడు ఇరవైఒక్క పర్యాయాలు క్షత్రియవధ చేసినట్లు ఉన్నది కాని రాజ్యం చేసినట్లు పురాణాదులలో లేదు.

''బాలానందిని'' అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ినయాధికారికం అనే ప్రథమాధికరణంలో, ఇంద్రియజయంలో అరిషడ్వర్గత్యాగం అనే ఆరవ అధ్యాయం సమాప్తం.

అథ సప్తమోఽధ్యాయః

తృతీయో ప్రకరణే ఇన్ద్రియజయో రాజర్షివ్యవహారశ్చ

మూ. తస్మాదరిషడ్వర్గత్యాగేనేన్ద్రియజయం కుర్వీత, వృద్ధసంయోగేన ప్రజ్ఞామ్, చారేణ చక్షుః, ఉత్థానేన యోగక్షేమసాధనమ్, కార్యానుశాసనేన స్వధర్మస్థాపనమ్, ినయం ిద్యోపదేశేన, లోకప్రియత్వమర్థసంయోగేన, హితేన వృత్తిమ్.

వ్యా. అందువలన రాజు అరిషడ్వర్గాన్ని ిడచి ఇంద్రియజయం చెయ్యాలి. వృద్ధుల సహవాసంచేత ప్రజ్ఞను సంపాదించాలి. గూఢచారులచేత నేత్రాన్ని చెయ్యాలి. (గూఢచారులద్వారా చూడాలి). ఉత్థానంచేత అనగా నిత్యమూ కార్యవ్యాపృతుడవడం చేత యోగక్షేమాలు సాధించాలి. ఎవరు ఏిు చేయాలో శాసించడంచేత స్వధర్మస్థాపనం చెయ్యాలి (ఎవరి ధర్మం వాళ్లు చేసేటట్లు చూడాలి).

ిద్యోపదేశం చేత (తనకు ప్రజలకు కూడా ినయం discipline) అలవడేట్లు చెయ్యాలి. ధనాన్ని సంపాదించి తగిన ిధంగా ఖర్చుపెట్టడంచేత లోకులందరికీ ప్రియుడు కావాలి. హితమైన కార్యంచేత లోకవ్యవహారం నడపాలి.

మూ. ఏవం వశ్యేన్ద్రియః పరస్త్రీ ద్రవ్యహింసాశ్చ వర్జయేత్, స్వప్నమ్, లౌల్యమ్, అనృతమ్, ఉద్ధతవేషత్వమ్, అనర్థసంయోగం చ, అధర్మయుక్తమనర్థసంయుక్తం చ వ్యవహారమ్.

వ్యా. ఈ ిధంగా రాజు జితేంద్రియుడై పరస్త్రీ పర ధనాలను, పరహింసను వర్జించాలి. అనుచితమైన నిద్రను (వేళకాని వేళలందు నిద్రనూ), చపలత్వాన్నీ, అసత్యాన్నీ, డాబుసరిగా కనబడే వేషాన్నీ, అనర్థసంయోగాన్నీ (అనర్థాన్నీ కలిగించే వాళ్ళతో సంబంధాన్ని), అధర్మంతో కూడిన, అనర్థహేతువైన వ్యవహారాన్నీ (ిశిశ్షు) త్యజించాలి.



మూ. ధర్మార్థాిరోధేన కామం సేవేత. న నిఃసుఖః స్యాత్. సమం వాత్రివర్గమన్యోన్యానుబన్ధమ్. ఏకో హ్యత్యాసేితో ధర్మార్థకామానామాత్మాన ితరౌ చ పీడయతి.

వ్యా. ధర్మార్థాలకి బాధ కలగకుండా కామాన్ని సేించాలి. లేదా ఒకదానితో ఒకటి కలసి ఉన్న ఈ ధర్మార్థకామాలను సమంగానే సేించాలి. ధర్మార్థకామాలలో ఏదో ఒకదానినే అధికంగా సేిస్తే (ఒకదానికే ప్రాధాన్యం ఇస్తే) అది (ఆ సేించబడినది) తననూ పీడిస్తుంది, ిగిలిన రెండింటినీ కూడా పీడిస్తుంది. అనగా ఒక్క ధర్మాన్నే సేిస్తే ఆ ధర్మానికీ పీడ కలుగుతుంది. అర్థ కామాలకీ పీడ కలుగుతుంది. ఇట్లే ిగిలిన రెండింటి ిషయంలోను.

మూ. అర్థ ఏవ ప్రధాన ఇతి కౌటిల్యః; అర్థములౌహి ధర్మకామాితి.

వ్యా. అర్థమే ప్రధానమైనది, ఎందుచేత ననగా ధర్మకామాలు రెండింటికీ అర్థమే మూలం అని కౌటిల్యుని అభిప్రాయం.

మూ. మర్యాదాం స్థాపయేదాచార్యానమత్యాన్వా, య ఏనమపాయ స్థానేభ్యః వారయేయుః, -ఛాయానాలికాప్రతోదేన వా రహసి ప్రమాద్యన్త మభితుదేయుః

వ్యా. రాజు ఆచార్యులను గాని, అమాత్యులను గాని మర్యాదనుగా (కట్టుబాటునుగా) స్థాపించుకోవాలి. అనగా తనవల్ల ఏదైనా పొరబాటు జరిగేటప్పుడు తనను హెచ్చరించడంకోసం తన గురువులను గాని, అమాత్యులను గాని ఆ ిషయం చెప్పి స్థాపించుకోవాలి. వాళ్ళు అపాయస్థానాలనుండి, అనగా అపాయానికి హేతువులైన పనులనుండి నివారిస్తూండాలి. రహస్యంలో పొరబాటు చేస్తూన్న రాజును, (అంతఃపురాదులలో ఎక్కువ సమయం గడపడం వంటి పనులు చేస్తూన్నపుడు) ఛాయ, నాలిక అనే అంకుశంతో పొడుస్తూ ఉండాలి.

ి. మనిషి ఎండలో నిలచినపుడు నేలమీద పడిన నీడను పాదాలలో కొలిచి పగలు సమయం (టైము) ఎంతైనదో నిర్ణయించేవారు. గొట్టాలలో (నాలిక) నీళ్లుగాని ఇసుకగాని పోసి అది కారిపోవడాన్ని పట్టి కూడా నిర్ణయించేవారు.

రాజు ఒక పనిచేయవలసిన సమయం దాటిపోతూన్నప్పుడు అంకుశంతో పొడిచినట్టు ఇ౦ చూపి అతనికి సమయం తెలుపుతూ ఉండాలి అని అర్థం.

అవ. స్వతంత్రుడైన రాజు ఈ ౦ధంగా పారతంత్ర్యం ఎందుకు తెచ్చిపెట్టుకోవాలి అనే ప్రశ్నకు సమాధానం చెపుతున్నాడు-

శ్లో. సహాయసాధ్యం రాజత్వం చక్రమేకం న వర్తతే.
కుర్వీత సచివాంస్తస్మాత్ తేషాం చ శృణుయాన్మతమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ౦నయాధికారికే ప్రథమాధికరణే సప్తమో౽ధ్యాయః
ఇన్ద్రియజయే రాజర్షివృత్తమ్. ఇన్ద్రియజయః సమాప్తః

వ్యా. "రాజత్వం అనేది సహాయులను దగ్గర ఉంచుకొని సాధించవలసినది. ఒక్క చక్రం ఉన్న బండి నడవదు. అందుచేత సచివులను ఏర్పాటుచేసుకోవాలి; వాళ్ల అభిప్రాయం ౦ంటూండాలి"

౦. ఇంద్రియాలను జయించిన రాజు ఋషివంటివాడు. అందుచేత దీనికి రాజర్షివృత్తం అని పేరు.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యలో ౦నయాధికారికమైన ప్రథమాధికరణంలో ఇంద్రియజయంలో రాజర్షివృత్తం అనే సప్తమాధ్యాయం సమాప్తం.

16

చతుర్థే ప్రకరణే అమాత్యోత్పత్తిః

మూ. 1. సహాధ్యాయినః అమాత్యాన్ కుర్వీత, దృష్టశౌచసామర్థ్యత్వాదితి భారద్వాజః తే హ్యస్య ౦శ్వాస్యా భవన్తీతి.

2. నేతి ౦శాలాక్షః సహక్రీడితత్వాత్ పరిభవన్త్యేనమ్-యే హ్యస్య గుహ్యసధర్మాణః తాన్ అమాత్యాన్ కుర్వీత, సమానశీలవ్యసనిత్వాత్; తే హ్యస్య మర్మజ్ఞభయాన్నాపరాధ్యన్తీతి.

వ్యా. 1. సహాధ్యాయుల్ని (తనతో కలిసి చదువుకున్నవాళ్లని) అమాత్యులనుగా నియ౦ంచాలి. ఎందుచేతననగా వాళ్ల శౌచం (ఆర్థికవ్యవహారాదులలో మోసం చేయకపోవడం (Integrity), సామర్థ్యమూ ముందుగానే తెలిసి ఉంటాయి కదా, అని భారద్వాజుడు అన్నాడు.

2. అది యుక్తం కాదని అంటాడు ౦శాలాక్షుడు; ఎందుచేతననగా చిన్నతనంలో కలిసి ఆడుకొన్నవాళ్లవడంచేత వాళ్లు రాజును లక్ష్యపెట్టరు. అందుచేత కొన్ని రహస్యమైన అలవాట్లలో తనతో సమానంగా ఉన్నవాళ్లని అమాత్యులనుగా నియ౦ంచాలి. సమానమైన శీలమూ, చెడ్డ అలవాట్లూ ఉన్నవాళ్లవడంచేత ఇతనికి మన రహస్యాలన్నీ తెలుసును, జాగ్రత్తగా ఉండాలి అనే భయంచేత వాళ్ళు అపరాధం చెయ్యరు.

మూ. 1. సాధారణ ఏష దోష ఇతి పరాశరః, తేషామపి మర్మజ్ఞభయాత్ కృతాకృతాన్యనువర్తేత.

2. శ్లో. యావద్భ్యో గుహ్యమాచష్టే జనేభ్యః పురుషాధిపః
అవశః కర్మణా తేన వశ్యో భవతి తావతామ్.

3. య ఏనమాపత్సు ప్రాణబాధయుక్తాస్వనుగృహ్ణీయుః తానమాత్యాన్ కుర్వీత; దృష్టానురాగత్వాదితి.

వ్యా. 1. ''ఈ దోషం సాధారణమైనది; అనగా ఇద్దరికీ వర్తిస్తుంది'' అని అంటాడు పరాశరుడు. ''ీళ్లకి నా రహస్యాలన్నీ తెలుసును కదా'' అనే భయంచేత రాజు కూడా వాళ్ళు పనులు సరిగా చేసినా చేయకపోయినా వాళ్లని అనుసరించి ఉండవలసివస్తుంది.

2. ''రాజు తన రహస్యాన్ని (శీలభ్రంశం మొదలైనదానిని) ఎంతమందికి చెపుతాడో, ఆ పనికి అధీరుడై, అంతమందికీ కూడా లొంగి ఉండవలసి వస్తుంది''

3. అందుచేత ఎవళ్లు ప్రాణాపాయహేతువులైన ఆపదలలో ఉపకరిస్తారో వాళ్లని అమాత్యులనుగా నియఁంచాలి. ఎందుచేతననగా వాళ్లకు తనఁద అనురాగం ఉన్నదనే ఁషయం తనకు తెలుసును.

మూ. నేతి పిశునః; భక్తిరేషా న బుద్ధిగుణః, సంఖ్యాతార్థేషు కర్మసునియుక్తా యే యథాదిష్టమర్థం సంశేషం వా కుర్యుః తానమాత్యాన్ కుర్వీత; దృష్టగుణత్వాత్ ఇతి.

వ్యా. ''ఇది యుక్తం కాదు'' అంటాడు పిశునుడు (చాడీలు చెప్పే నారదుడు). ఇది (ఆపత్సమయంలో ప్రాణాలు కూడా ఒడ్డి సహాయంచేయడం) రాజభక్తి అనిపించుకొంటుంది కాని బుద్ధిగుణం కాదు. 'ఈ పనివల్ల ఇంత ఆదాయం రావాలి' అని ముందుగానే ఊహించిన (సంఖ్యాత్స Calculated) పనులు చేయడానికి నియుక్తులై ఎవళ్లు అనుకొన్న ధనాన్ని కాని, అంతకుఁంచిన ధనాన్ని కాని సంపాదించి చూపగలుగుతారో వాళ్లని అమాత్యులుగా నియఁంచాలి. ఎందుచేతనంగా వాళ్ల గుణం (బుద్ధిబలం) చూడబడింది. (దృష్ట= proved).

మూ. నేతి కౌణపదన్తః. అన్యైరమాత్యగుణైరయుక్తా హ్యేతే. పితృపై తామహానమాత్యాన్ కుర్వీత, దృష్టాపదానత్వాత్. తే హ్యేనమపచరన్తమపిన త్యజన్తి, సగన్థత్వాత్. అమానుషేష్వపి చైతద్ దృశ్యతే - గావో హ్యసగన్థం గోగణమతిక్రమ్య సగన్ధేష్వేవావతిష్ఠన్తే ఇతి.

17

వ్యా. 'అలా కాదు' అంటాడు కౌణపదంపతుడు, ీళ్లకి అమాత్యుల కుండవలసిన ఇతర గుణాలు లేవు కదా? తండ్రి తాతల దగ్గరనుంచీ వస్తూన్న కుటుంబాలకి చెందిన వాళ్లని అమాత్యులనుగా నియఁంచాలి.

ీళ్లు, అనగా ఆ వంశానికి చెందిన పూర్వీకులు, చేసిన పనులు తెలుసును కదా? (ీళ్ల తాతలు తండ్రులు, ఈ రాజవంశంవారితో మంచి సంబంధాలతో ఉండేవారు కాబట్టి ీళ్లుకూడా అదే ఁధంగా ఉంటారని ఆశించవచ్చునని అభిప్రాయం).

తమ కేమైనా రాజు అపకారం చేసినా చాలా కాలంనుంచి పరిచయం ఉన్నవాళ్లవడంచేత వాళ్లు రాజును ఁడచి వెళ్ళిపోరుఁనుష్యులు కాని పశుపక్ష్యాదులలో కూడా ఇది కనబడుతుంది. గోవులు పూర్వపరిచయం లేని గోసముదాయాన్ని ఁడిచివేసి పరిచయం ఉన్నవాటితోనే నివసిస్తాయి.

మూ. నేతి వాతవ్యాధిః తే హ్యస్య సర్వమవగృహ్య స్వాఁవత్ ప్రచరన్తీతి. తస్మాన్నీతిఁదో నవానమాత్యాన్ కుర్వీత. నవాస్తు యమస్థానే దణ్డధరం మన్యమానాః నాపరాధ్యన్తీతి.

వ్యా. ''అది సరికాదు'' అని అంటాడు ఉద్ధవుడు (శ్రీకృష్ణుని మంత్రి). కులక్రమాగతులైన

అమాత్యులు అన్ని ఁషయాలూ తమచేతిలో పెట్టుకొని వాళ్లే ప్రభువులన్నట్లు ప్రవర్తిస్తారు. అందుచేత కొత్తవాళ్లైన నీతిశాస్త్రవేత్తలను అమాత్యులనుగా నియఁంచాలి. కొత్తవాళ్లు దండధరుడైన రాజును యముణ్ణిగా భాఁంచి అపరాధాలేఁ చేయరు.

మూ. నేతి బాహుదన్తీపుత్రః శాస్త్రవిదదృష్టకర్మా కర్మసు విషాదం గచ్ఛేత్.
అభిజనప్రజ్ఞాశౌచశౌర్యానురాగయుక్తానమాత్యాన్ కుర్వీత, గుణ ప్రాధాన్యాత్.

వ్యా. ఇదీ కాదంటాడు బాహుదంతీపుత్రుడు. శాస్త్రం తెలిసినవాడైనా పనిలో అనుభవంలేనివాడు (a man without experience and Practical Knowledge) ఏవైనా పనులు వచ్చినపుడు దిగాలు పడిపోతాడు. అందుచేత గుణాలకే ప్రాధాన్యం ఇచ్చి వంశశుద్ధి, ప్రజ్ఞ, శౌచం, శౌర్యం, అనురాగం ఉన్నవాళ్ళను అమాత్యులనుగా నియమించాలి.

మూ. సర్వముపపన్నమితి కౌటిల్యః, కార్యసామర్థ్యాద్ధి పురుషసామర్థ్యం కల్ప్యతే. సామర్థ్యతశ్చ--

శ్లో. విభజ్యామాత్యవిభవం దేశకాలౌ చ కర్మ చ,
అమాత్యాః సర్వ ఏవైతే కార్యాః స్యుర్న తు మన్త్రిణః.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే వినయాధికారికే ప్రథమాధికరణే అష్టమోధ్యాయః
అమాత్యోత్పత్తిః.

వ్యా. (పైన చూపిన విధంగా) పూర్వాచార్యులు చెప్పిన దంతా యుక్తమే అని కౌటిల్యుని అభిప్రాయం. సహాధ్యాయాదుల్ని అమాత్యులనుగా నియమించడంలో సాధకబాధకాలు రెండూ ఉన్నాయి అనే మాట నిజమే అని అర్థం. పురుషుని సామర్థ్యాన్ని, అతని కున్న ఆ యా కార్యాలు చేయగలిగిన సామర్థ్యాన్ని పట్టి నిర్ణయించాలి. అనగా ఎంత సమర్థుడైనా ప్రతి ఒక్కడూ అన్ని పనులూ ఒకే విధంగా సాధించలేడు.

ఒకడు ఒక పని సాధించకలుగుతే మరొకడు మరొక విధమైన పని సాధించకలుగుతాడు. ఒక పని బాగా సాధించకలడు కదా అని అన్ని పనులూ అదే విధంగా సాధించకలుగుతాడనేది లేదు అని అర్థం. అందుచేత కార్యసామర్థ్యాన్నీ, అనగా ఒక పని సాధించడానికి కావలసిన సామర్థ్యాన్నీ, పురుషునకు ఉన్న సామర్థ్యాన్నీ దృష్టిలో పెట్టుకొని -

"అమాత్యునికి (అమాత్యుడుగా నియమించబడబోయేవానికి) ఉన్న గుణసంపదను విడివిడిగా అంచనా వేసి, దేశకాలాలను, కర్మనూ కూడ దృష్టిలో ఉంచుకొని ఈ సహాధ్యాయ్యాదులందరినీ కూడ అమాత్యులుగా, ఆ యా పనులు సాధించే కర్మసచివుల్నిగా, నియమించాలి. వీళ్లని మంత్రులుగా (బుద్ధిసచివులుగా మాత్రం) నియోగించకూడదు."

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో వినయాధికారికమైన ప్రథమాధికరణంలో అమాత్యోత్పత్తి అను అష్టమాధ్యాయం సమాప్తం.



అథ నవమోధ్యాయః

పఞ్చమే ప్రకరణే మన్త్రిపురోహితోత్పత్తిః
మూ. జానపదః, అభిజాతః, స్వవగ్రహః, కృతశిల్పః, చక్షుష్మాన్, ప్రాజ్ఞః, ధారయిష్ణుః, దక్షః, వాగ్మీ, ప్రగల్భః, ప్రతిపత్తిమాన్, ఉత్సాహప్రభావ యుక్తః, క్లేశసహః, శుచిః, మైత్రః, దృఢభక్తిః, శీలబలారోగ్యసత్త్వసంయుక్తః, స్తమ్భచాపల్యవర్జితః, సంప్రియః, వైరాణామకర్తేమాత్యసంపత్. అతః పాదార్థగుణహీనౌ మధ్యమావరౌ.

వ్యా. అమాత్యుడు (అనగా ప్రధానామాత్యుడు-మంత్రి) తన దేశానికి చెందినవాడు, మంచి వంశంలో పుట్టినవాడు, ఏవైన పొరబాట్లు చేసేటప్పుడు సులభంగా మరల్చదగినవాడు, శిల్పాలలో నేర్పరి, నిజమైన నేత్రమైన అర్థశాస్త్రంలో పండితుడు, సహజబుద్ధిసంపన్నుడు, జ్ఞాపకశక్తి లేదా పట్టుదల ఉన్నవాడు, సమర్థుడు, వాక్చాతుర్యం

ఉన్నవాడు, ప్రగల్భుడు (bold), సమయస్ఫూర్తిగలవాడు (possessed of ready wit), ఉత్సాహమూ, ప్రభుశక్తి ఉన్నవాడు (ప్రభావ=commanding power), కష్టాలు సహించగలవాడు, శుచి అయినవాడు (up right) స్నేహశీలుడు, దృఢమైన భక్తి కలవాడు, మంచి శీలము (character), బలము, ఆరోగ్యము, ధైర్యము (సత్త్వమ్=spirit) ఉన్నవాడు, స్తంభము (మొండితనం stiffness), చాపల్యము (ficklene) లేనివాడు, సంప్రియుడు (అందరినీ ఆకట్టుకొనేవాడు amiable), అనవసరమైన తగాదాలు సృష్టించనివాడూ అయి ఉండాలి. ఇదే ప్రధానామాత్యునికి ఉండవలసిన గుణసంపద. ఈ గుణాలలో నాల్గవవంతు లేనివాడు మధ్యముడు, సగం లేనివాడు అధముడు.

మూ. తేషాం జనపదమవగ్రహం చాప్తతః పరీక్షేత; సమానవిద్యేభ్యః శిల్పం, శాస్త్రచక్షుష్మత్తాం చ; కర్మారమ్భేషు ప్రజ్ఞాం ధారయిష్ణుతాం దాక్ష్యం చ; కథాయోగేషు వాగ్మిత్వం, ప్రాగల్భ్యం, ప్రతిభానవత్త్వం చ;

ఆపద్యుత్సాహప్రభావౌ క్లేశసహత్వం చ; సంవ్యవహారాత్ శౌచం, మైత్రతామ్, దృఢభక్తిత్వం చ; సంవాసిభ్యః శీలబలారోగ్యసత్త్వయోగమ్, అస్తమ్భమ్, అచాపల్యం చ; ప్రత్యక్షతః సంప్రియత్వమ్, అవైరిత్వం చ.

వ్యా. పైన చెప్పిన గుణాలలో పుట్టిన దేశాన్ని (Nationality). అవగ్రహాన్నీ (తప్పుదారి నుంచి సులభంగా మళ్లించడానికి శక్యమైనవాడు అనే విషయాన్ని (tractability) బంధుజనం నుంచి తెలుసుకొని పరీక్షించాలి. శిల్పనైపుణ్యాన్నీ, శాస్త్రసహాయంతో చూడగలడనే విషయాన్నీ ఆ విద్యలలో ప్రవీణులైనవారి ద్వారా పరీక్షించాలి.

పనులు సాధించే విధానాన్ని పట్టి (కార్యరంభః = handling of undertakings), అతని సహజబుద్ధిని, ధారణాశక్తినీ (ధారయిష్ణుతా =perseverence), నేర్పునూ పరీక్షించాలి. సంభాషణలలో అతని వాక్చాతుర్యాన్నీ, ప్రగల్భత్వాన్నీ, సమయస్ఫూర్తినీ పరీక్షించాలి. ఉత్సాహాన్నీ, ప్రభావాన్నీ, క్లేశాలను సహించే శక్తినీ ఆపత్సమయాలలో పరీక్షించాలి.

సంవ్యవహారం (Dealings) వల్ల శౌచాన్నీ, స్నేహశీలాన్నీ, దృఢభక్తినీ పరీక్షించాలి. వానితో సన్నిహితంగా ఉండేవాళ్ల ద్వారా శీలాన్నీ, బలాన్నీ, ఆరోగ్యాన్నీ, ధైర్యాన్నీ, మొండి పట్టు చాపల్యమూ లేకపోవడాన్నీ పరీక్షించాలి. సంప్రియత్వాన్నీ, అవైరిత్వాన్నీ (కలహించే స్వభావం లేకపోవడాన్నీ) స్వయంగా పరిశీలించి తెలుసుకోవాలి.



మూ. ప్రత్యక్షపరోక్షానుమేయా హి రాజవృత్తిః. స్వయం దృష్టం ప్రత్యక్షం, పరోపదిష్టం పరోక్షం; కర్మసు కృతేనాకృతావేక్షణమనుమేయమ్. యౌగపద్యాత్తు కర్మణామనేకత్వాత్ అనేకస్థత్వాచ్చ దేశకాలాత్యయో మా భూదితి పరోక్షమమాత్యైః కారయేత్. ఇత్యమాత్యకర్మ.

వ్యా. రాజవ్యవహారం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, అనుమేయంగాను కూడా ఉంటుంది. స్వయంగా చూచినది ప్రత్యక్షం. ఇతరులు చెప్పినది పరోక్షం. పూర్తి అయిన పనిని పట్టి పూర్తి కావలసినదిగా ఊహించబడేది అనుమేయం. చేయవలసిన పనులు ఎన్నో ఉంటాయి.

చాలా పనులు ఒక్కమాటు చుట్టబెట్టుకొని వస్తాయి. అవి కూడా వేరు వేరు ప్రదేశాలలో ఉంటాయి. అలాంటప్పుడు (అన్నీ తానే చేయాలని రాజు అనుకొనకూడదు) దేశము, కాలము మించిపోకుండా ఉండాలంటే పరోక్షములైన పనులన్నీ అమాత్యులచేతనే చేయించాలి. ఇది అమాత్యకర్మ.

మూ. పురోహితముదితోదితకులశీలం షడఙ్గే వేదే దైవే నిమిత్తే దణ్డనీత్యాం చ అభివినీతమ్, ఆపదాం దైవమానుషీణామ్ అథర్వభిరుపాయైశ్చ ప్రతికర్తారం కుర్వీత. తమాచార్యం శిష్యఃపితరం పుత్రో భృత్యః స్వామినమివ చానువర్తేత.

వ్యా. అత్యున్నతమైన కులంలో పుట్టినవాడు, ఉత్తమమైన శీలం కలవాడు, ఆరు అంగాలు గల వేదంలోను, దైవంవల్ల (దేవతాప్రభావం వల్ల) కలిగే కొన్ని సూచనలలోను, (పూర్వ జన్మలో చేసిన కర్మయొక్క పరిపాకమే దైవం, ఆ దైవాన్ని గూర్చి చెప్పే జ్యోతిఃశాస్త్రంలోను అని కూడా 'దైవే' అనే దానికి అర్థం), శకునాలలోను, దండనీతిలోను బాగా శిక్షితుడు, దైవంవల్ల కలిగే ఆపదలకు, మనుష్యులవల్ల కలిగే ఆపదలకు అథర్వవేదంలో చెప్పిన మంత్రాల ప్రయోగంచేతా, ఇతరోపాయాలచేతా ప్రతిక్రియ చేయగలవాడు అయినవానిని పురోహితుణ్ణిగా ఏర్పరచుకోవాలి.

శిష్యుడైన రాజు ఆచార్యుడైన ఆ పురోహితుణ్ణి (అన్ని కార్యాలలోను అగ్రస్థానంలో ఉంచబడేవాడు అని "పురోహిత" శబ్దార్థం. పురః ధీయతే ఇతి పురోహితః) పుత్రుడు తండ్రిని వలె, భృత్యుడు స్వామిని (యజమానిని)వలె సర్వదా అనుసరించి ఉండాలి.

శ్లో!! బ్రాహ్మణేనైధితం క్షత్రం మన్త్రిమన్త్రాభిమన్త్రితమ్
జయత్యజితమత్యన్తం శాస్త్రానుగమశస్త్రితమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే వినయాధికారికే ప్రథమాధికరణే నవమోఽధ్యాయః మన్త్రి పురోహితోత్పత్తిః

వ్యా. వెనుక చెప్పిన గుణాలన్నీ ఉన్న పురోహితుని చేత వృద్ధిపొందింపబడి, మంత్రియొక్క మంతనం అనే మంత్రంచేత పంత్రీకృతమై, దండనీతిశాస్త్రాన్ని అనుసరించడం అనే శస్త్రాన్ని పట్టిన క్షత్రియకులం చాలా అభివృద్ధిలో ఉంటుంది. దీనిని ఎవరూ జయించజాలరు.

"బాలానందిని అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో వినయాధికారికమైన ప్రథమాధికరణంలో "మంత్రిపురోహితోత్పత్తి" అనే తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

20

అథ దశమోఽధ్యాయః

షష్ఠే ప్రకరణే ఉపధాభిః శౌచాశౌచజ్ఞానమమాత్యానామ్
మూ. మన్త్రిపురోహితసఖః సామాన్యేష్వధికరణేషు స్థాపయిత్వామాత్యాన్ ఉపధాభిః శౌచయేత్.

వ్యా. మంత్రితోను, పురోహితునితోను కూడినవాడై (అనగా మంత్రి పురోహితుల సలహా ప్రకారం) రాజు అమాత్యులను కొన్ని సామాన్యములైన (అంతగా ప్రధానం కాని) అధికరణాలలో (Offices) (అధికారాలలో) నియమించి ఉపధలచేత వాళ్ల శుచిత్వాన్ని పరీక్షించాలి.
ి. 'ఉపధ' అనగా రహస్యమైన పరీక్ష (secret test); ఏవేవో ప్రలోభనాలు చూపి పరీక్షించడం.

మూ. పురోహితమయాజ్యయాజనాధ్యాపనే నియుక్తమ్ అమృష్యమాణం రాజా అవక్షిపేత్. స సత్రిభిః శపథపూర్వకమేకైకమమాత్యముపజా పయేత్-అధార్మికోఽయం రాజా, సాధుధార్మికమన్యమస్య తత్కులీని మవరుద్ధం కుల్యమేకప్రగ్రహం సామన్తమాటవికమ్ ఔపపాదికం వా ప్రతిపాదయామః సర్వేషామేతద్రోచతే, కథం వా తవేతి. ప్రత్యాఖ్యానే శుచిరితి ధర్మోపధా.

వ్యా. యాగం చేయించకూడనివానిచేత యాగం చేయించమనీ, వేదాధ్యయనం చేయకూడనివానికి వేదం చెప్పమనీ పురోహితుణ్ణి నియమించి, అతడు దానికి అంగీకరించకపోగా రాజు అతనిని పదవిచ్యుతుణ్ణి చెయ్యాలి, లేదా అవమానించాలి. అప్పుడా పురోహితుడు కొందరు సత్రులను (గూఢపురుషులను) పంపి వాళ్ల ద్వారా శపథపూర్వకంగా ఒక్కొక్క అమాత్యుణ్ణి భేదించాలి, పురిగొల్పాలి, అనగా వానికి రాజు విషయంలో ద్వేషం కలిగేటట్లు చెయ్యాలి.

ఇలా చెప్పాలి- "ఈ రాజు అధార్మికుడు, సరే; ఇతని స్థానంలో మరొకరిని-ఇతని వంశానికే చెందిన వానిని కాని, రాజుచేత నిగ్రహించబడి కట్టడిలో ఉంచబడిన రాజు కుమారుణ్ణిగాని, మంచి వంశానికి చెందిన మరొకరిని గాని, ఈ రాజ్యానికి ప్రధానమైన ఆధారంగా ఉన్నవానిని గాని, సామంతుణ్ణి గాని అనగా పొరుగు రాజ్యంలో ఉన్నరాజును గాని, అడ◌ి కి రాజుగా ఉన్నవానినిగాని, లేదా మనం అందరం ఆలోచించి అంగీకరించిన మరొకరిని గాని స్థాపిద్ధాం.◌ిగిలిన వాళ్లందరూ ఇష్టపడ్డారు; నీ మాటే◌ిటి?". దానికి అతడు అంగీకరించకపోతే శుచి అన్నట్లు, ఇది ధర్మోపధ.

◌. ఈ ◌ిధంగా రాజూ పురోహితుడూ కలిసి నాటక మాడాలి అని అర్థం. సత్రీ స్ మారువేషాలతో తిరిగే గూఢచారి. గూఢపురుష ప్రణిధి ప్రకరణంలో చెప్పబడుతుంది. ఏకప్రగ్రహః=ఈ రాజ్యానికి ఏకైకస్తంభంగా ఉన్నవాడు అని కొందరు, అందరిచేత సమంగా గౌర◌ించబడేవాడు అని కొందరూ అర్థం చెప్పారు. ఔపపాదికః=పర్వతస◌ీపంలో ఉన్న రాజు అని కూడా ఒక వ్యాఖ్యాత. ఇది ధర్మం పేరిట చేసే ఉపధ కాబట్టి 'ధర్మోపధ'.

21

## అథ దశమో◌ధ్యాయః

మూ. సేనాపతిరసత్ప్రగ్రహేణావక్షిప్తః సత్రిభిరేకైక మమాత్యముప జాపయేత్ లోభనీయేన అర్థేన రాజ◌ినాశాయ- సర్వేషామేతద్ రోచతే; కథం వా తవేతి ప్రత్యాఖ్యానే శుచిః, ఇత్యర్థోపధా.

వ్యా. చెడ్డవాళ్లని చేరతీయడంచేత అవమానించబడిన లేదా ఉద్యోగంనుంచి తొలగించబడిన సేనాపతి, సత్రుల ద్వారా ఒక్కొక్క అమాత్యుణ్ణి, ఆశించదగిన ధనం చూపించి, రాజును నశింపచేయడం కోసం పురిగొల్పాలి. "అందరూ ఇందుకు ఇష్టపడుతున్నారు; నువ్వు ఏమంటావు?" అని అడిగించాలి. దీనికి అతడు ఇష్టపడకపోతే శుచి అని అర్థం. ఇది అర్థోపధ.

మూ. పరివ్రాజికా లబ్ధ◌ిశ్వాసా అన్తఃపురే కృతసత్కారా మహామాత్రమే కైకమ్ ఉపజపేత్ "రాజమహిషీ త్వాం కామయతే, కృతసమాగమోపాయా. మహాన్ అర్థశ్చ భ◌ిష్యతి" ఇతి. ప్రత్యాఖ్యానే శుచిః, ఇతి కామోపధా.

వ్యా. అంతఃపురంలో గౌరవం పొందుతూన్న వరివ్రాజిక (సంన్యాసిని) అమాత్యుల ◌ిశ్వాసం పొంది, ఒక్కొక్క అమాత్యుని దగ్గరికి వెళ్ళి ఇలా ఉపజాపం చెయ్యాలి (మనస్సు మార్చాలి) - "రాజ భార్యకు నీ◌ీద చాలా ప్రేమ ఉంది. సమాగమానికి తగిన ఉపాయాలు కూడా చేయించింది. ఇంకా మంచి ప్రయోజనం, ధనం మొదలైనది కూడా లభిస్తుంది" అని చెప్పాలి. అందుకు అతడు నిరాకరిస్తే 'శుచి' అని అర్థం. ఇది కామోపధ.

మూ. ప్రహవణని◌ిత్తమేకో◌ిమాత్యః సర్వానమాత్యానావాహయేత్. తేనోద్వేగేన రాజా తానవరున్ధ్యాత్. కాపటికశ్ఛాత్రః పూర్వావరుద్ధః తేషామర్థమానావక్షిప్త మేకైకమమాత్యమ్ ఉపజాపేత్- "అసత్ప్రవృత్తో◌ియం రాజా, సాధు; ఏనం హత్వా అన్యం ప్రతిపాదయిష్యామః. సర్వేషామేతద్ రోచతే, కథం వా తవేతి, ప్రత్యాఖ్యానే శుచిరితి భయోపధా.

వ్యా. ఒక అమాత్యుడు ప్రహవణం ని◌ిత్తం (పెద్ద ◌ిందుకోసం) ◌ిగిలిన అమాత్యులను అందరినీ ఆహ్వానించాలి. అందుకు సహించక రాజు వాళ్లనందరినీ ధనం లాగికొని బంధించాలి. అంతకు ముందే కారాగారంలో బద్ధుడై ఉన్న కాపటికఛాత్రుడు, ఆ అమాత్యులలో ధనమానాలు లాగికొని అవమానించబడిన ఒక్కొక్క అమాత్యుని దగ్గరికి వెళ్లి ఉప జాపం చెయ్యాలి (తిరుగుబాటు చేసేటట్లు చెయ్యాలి)- "ఈ రాజు ప్రవర్తన ఏ◌ీ బాగా

లేదు, సరే; ఇతనిని చంపివేసి మరొకనిని తీసికొని వద్దాం; అందరికీ ఇది ఇష్టమే. నీ మాట ఏ◌ిటి" అని అడగాలి. అందుకు అంగీకరించకపోతే అతడు శుచి అని అర్థం. ఇది భయోపధ.

ి. ఛాత్రః కాపటికః=ఉపాధ్యాయుడుగానో, విద్యార్థిగానో సంచరించే గూఢచారి.

మూ. తత్ర ధర్మోపధాశుద్ధన్ ధర్మస్థీయకణ్టకశోధనేషు స్థాపయేత్; అర్థోపధాశుద్ధాన్ సమాహర్తృ-సంనిధాతృ-నిచయకర్మసు; కామోపధాశుద్ధాన్ బాహ్యాభ్యన్తరవిహారరక్షాసు; భయోపధాశుద్ధానాసన్నకార్యేషు రాజ్ఞః. సర్వోపధా శుద్ధాన్ మన్త్రిణః కుర్యాత్. సర్వత్రాశుచీన్ ఖనిద్రవ్యహస్తివనకర్మాన్తేషూ పయోజయేత్.

వ్యా. ఈ చతుర్విధోపధాశుద్ధులలో ధర్మోపధాశుద్ధులను ధర్మనిర్ణయ స్థానాలలోను (Judiciary), సంఘ ద్రోహులను అణచివేయడానికీ నియమించాలి. అర్థోపధాశుద్ధులను సమాహర్తలనుగాను (administrator), సంనిధాత (Director of stores) ఉండే కోష్ఠాగారాలలోను (స్టోర్సులలోను) నియమించాలి. కామోపధాశుద్ధులను అంతఃపురంలోను, బైటా ఉండే విహారస్థానాల రక్షకులనుగా నియమించాలి.

భయోపధాశుద్ధులను రాజుకు దగ్గర ఉండి చేసే (ఆత్మశరీరరక్షణాది) కార్యాలలో నియమించాలి. అన్ని ఉపధలలోను శుద్ధులైన వారిని మంత్రులనుగా నియమించాలి. అన్ని ఉపధలలోను అశుచులు అని తేలినవాళ్లని గనులలోను, అరణ్యంలో ఉండే వస్తువులను సేకరించడంలోను, గజవనాలలోను, కర్మాగారాలలోను నియమించాలి.

ి. నిచయకర్మ = వస్తువులను ప్రోగుచేయడం (storing)

శ్లో. త్రివర్గభయసంశుద్ధానమాత్యాన్ స్వేషు కర్మసు,
అధికుర్యాద్ యథాశౌచమిత్యాచార్యా వ్యవస్థితాః.

వ్యా. ధర్మ-అర్థ-కామ-భయ ఉపధలలో శుద్ధులైన అమాత్యులను వాళ్ల శుచిత్వాన్ని పట్టి ఆ యా కర్మలలో నియమించాలి అని ప్రాచీనులైన ఆచార్యులు నిర్ణయించినారు. అయితే ఈ ఉపాధిప్రయోగం తనకు అభిమతం కాదని చెపుతున్నాడు.

శ్లో. న త్వేవ కుర్యాదాత్మానం దేవీం వా లక్ష్యమీశ్వరః,
శౌచహేతోరమాత్యానామేతత్ కౌటిల్యదర్శనమ్.

వ్యా. రాజు అమాత్యుల శౌచాన్ని పరీక్షించడం కోసం తనను, దేవీనీ లక్ష్యంగా చేయకూడదు. "రాజు చెడ్డవాడు; రాణి నీ మీద ప్రేమతో ఉంది" ఇత్యాది విధంగా తన పేరు, రాణీ పేరు ఈ పరీక్షలలోనికి తీసికొని రాకూడదు అని అర్థం. ఇది కౌటిల్యుని మతం.

శ్లో. న దూషణమదుష్టస్య విషేణేవామ్భసశ్చరేత్,
కదాచిద్ధి ప్రదుష్టస్య నాధిగమ్యేత భేషజమ్.

వ్యా. నీటిలో విషం కలిపి పాడు చేసినట్లు మంచివాని మనస్సు ఈ విధంగా పాడు చేయకూడదు. (సహజంగా మంచివాడైనా కూడా ఈ ప్రలోభనాలతో చెడ్డవాడు అయిపోవచ్చును అని భావం). ఒక మాటు చెడిపోయాడా వానికి ఇంక బాగుపడడానికి మందు దొరకకపోవచ్చును.

శ్లో. కృతా చ కలుషా బుద్ధిరుపధాభిశ్చతుర్విధా,
నాగత్వాన్తం నివర్తేత స్థితా సత్త్వవతాం ధృతౌ.

వ్యా. స్థిరనిశ్చయం గల ధీరులైన వారి బుద్ధి నాలుగు విధాలుగా ఉపధలచేత కలుషం చేయబడినట్లయితే అదేదో చివర చూచేవరకు, రాజు అంతం చేసేవరకు, వెనుకకు తిరగదు.

మూ. తస్మాద్ బాహ్యమధిష్ఠానం కృత్వాచార్యే చతుర్విధే,
శౌచాశౌచమమాత్యానాం రాజా మార్గేత సత్రిభిః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే వినయాధికారికే ప్రథమాధికరణే దశమో ఽధ్యాయః
ఉపధాభిః శౌచాశౌచజ్ఞానమమాత్యానామ్.

వ్యా. అందువలన రాజు ఈ నాలుగువిధాలైన ఉపధలలో (తనకు కాని రాణికి గాని ఏవిధ ప్రమేయం లేకుండా) బైటదానిని దేనినైనా (వ్యక్తులనుగాని, వస్తువులనుగాని) లక్ష్యం చేసి, సత్రుల ద్వారా అమాత్యుల శౌచాశౌచాలను అన్వేషించాలి (పరీక్షించాలి).

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో వినయాధికారికమైన ప్రథమాధికరణంలో ఉపధలచేత అమాత్యుల శౌచాశౌచజ్ఞానం అనే దశమాధ్యాయం సమాప్తం.

22

## అథ ఏకాదశోఽధ్యాయః

సప్తమే ప్రకరణే గూఢపురుషోత్పత్తిః

మూ. ఉపధాభిః శుద్ధామాత్యవర్గో గూఢపురుషానుత్పాదయేత్, కాపటికోదాస్థిత గృహపతికవైదేహకతాపసవ్యఞ్జనాన్ సత్రితీక్ష్ణరసదభిక్షుకీశ్చ.

వ్యా. ఉపధలచేత అమాత్యుల నందరినీ పరీక్షించిన రాజు కాపటికులను, ఉదాస్థితులను, గృహపతికులను, వైదేహకులను, తాపసవ్యంజనులను, సత్రులను, తీక్ష్ణులను, రసదులను, భిక్షుకీలను గూఢచారులనుగా నియమించాలి. (వ్యంజనశబ్దం గృహపతిక - వైదేహకులకు కూడా అన్వయిస్తుంది. గృహపతివ్యంజనులు, వైదేహకవ్యంజనులు అని అర్థం. పైకి అలా కనబడే వాళ్లు అని అర్థం.

మూ. పరమర్మజ్ఞః ప్రగల్భః ఛాత్రః కాపటికః. తమర్థమానాభ్యాముత్సాహ్య మన్త్రీ బ్రూయాత్ - "రాజానం మాం చ ప్రమాణం కృత్వాయస్య యదకుశలం పశ్యసి తత్ తదానీమేవ ప్రత్యాదిశ ఇతి.

వ్యా. ఇతరుల రహస్యాలను తెలిసికొనగలిగిన, ప్రౌఢుడైన విద్యార్థి "కాపటికుడు". మంత్రి అతనిని ధనంచేత, సత్కారంచేత ప్రోత్సహించి - "రాజును నన్ను ప్రమాణంగా చేసికొని (on the authority of the King and myself) ఎవనిలోనైనా ఏదైనా చెడును నీవు చూస్తే వెంటనే మాకు తెలపాలి" అని అతనితో చెప్పాలి.

మూ. ప్రవ్రజ్యాప్రత్యవసితః, ప్రజ్ఞాశౌచయుక్తః ఉదాస్థితః. స వార్తాకర్మ ప్రదిష్టాయాం భూమౌ ప్రభూతహిరణ్యాన్తేవాసీ కర్మ కారయేత్. కర్మఫలాచ్చ సర్వప్రవ్రజితానాం గ్రాసాచ్ఛాదనావసథాన్ ప్రతివిదధ్యాత్. వృత్తికామాంశ్చోపజపేత్- "ఏతేన వేషేణ రాజార్థశ్చరితవ్యః, భక్తవేతనకాలే చ ఉపస్థాతవ్యమ్" ఇతి. సర్వప్రవ్రజితాశ్చ స్వం స్వం వర్గముపజపేయుః.

23

వ్యా. కొంతకాలం పరివ్రాజకుడుగా దేశద్రిమ్మరిగా సంచరించే సంన్యాసిగా, (వైదిక-బౌద్ధ-జైన-కాపాలికాదులలో ఎవరైనా కావచ్చును) ఉండి, దానినుంచి (ఆ సంన్యాసం నుంచి) వెనుకకు వచ్చినవాడు, బుద్ధిబలము, శౌచమూ ఉన్నవాడు "ఉదాస్థితుడు". అతడు అధికమైన బంగారం (ధనం) శిష్యవర్గమూ ఉండి వార్తాకర్మకు (వ్యవసాయం, వర్తకం మొదలైనవాటికి) నిర్దేశించబడిన ప్రదేశంలో పనిచేయించాలి.

అలా, పని చేయించగా వచ్చిన ఫలంతో (లాభంతో) అందరు పరివ్రాజకులకు (వాళ్లు ఏ సంప్రదాయానికి చెందినా) ఆహారం, వస్త్రం, నివాసం ఏర్పాటు చెయ్యాలి. వాళ్లల్లో స్థిరమైన వృత్తి కావాలని అనుకొనే వాళ్ళు ఎవరైనా ఉంటే వాళ్లకి ఉపజాపం చెయ్యాలి.

అనగా "ీరు ఈ వేషంతోనే తిరుగుతూ రాజుకు కావలసిన పని (రహస్యసమాచారం సేకరించడం అనే పని) చేస్తూ ఉండాలి. భోజనం వేళకీ, జీతం తీసికొనే వేళకీ ఇక్కడికి వస్తూ ఉండండి" అని రహస్యంగా చెప్పాలి. ఆ పరివ్రాజకులందరూ కూడా తమ తమ వర్గానికి (తమ సంప్రదాయానికి చెంది తమతో ఉన్నవాళ్లకి) ఇలాగే రహస్యంగా బోధించాలి.

మూ కర్షకో వృత్తిక్షీణః ప్రజ్ఞాశౌచయుక్తః గృహపతికవ్యఞ్జనకః. సః కృషికర్మప్రదిష్టాయాం భూమాంీతి సమానం పూర్వేణ.

వ్యా. తన వృత్తిలో (వ్యవసాయంలో) నష్టపోయిన, ప్రజ్ఞాశౌచాలునన వ్యవసాయదారుడు "గృహపతికవ్యంజనకుడు". అతడు వ్యవసాయం చేయడం కోసం ఇవ్వబడిన భూిలో ...... ిగిలిన దంతా వెనక చెప్పిన్దానితో సమానం. అనగా అతడు ధనంతోను పరివారంతోను అక్కడ వ్యవసాయం చేసి, వచ్చిన లాభంతో తనతో సమానులైన వాళ్ళందరికీ భోజన-వస్త్ర-నివాసాలు ఏర్పరుస్తూ, "ీరు ఈ పద్ధతిలోనే ఉండి రాజకార్యాలు చేస్తూ భోజన-వేతన సమయాలకి ఇక్కడికి వస్తూ ఉండండి" అని రహస్యంగా వాళ్లకు చెప్పాలి.

మూ. వాణిజకో వృత్తిక్షీణః ప్రజ్ఞాశౌచయుక్తః వైదేహకవ్యఞ్జనః. స వణిక్కర్మప్రదిష్టాయాం భూమాంీతి సమానం పూర్వేణ.

వ్యా. కొంతకాలం వ్యాపారం చేసి దానిలో నష్టపోయిన, ప్రజ్ఞ, శౌచము ఉన్న వర్తకుడు "వైదేహకవ్యంజనుడు". అతడు వర్తకం చేయడం కోసం తనకు నిర్దేశించిన ప్రదేశంలో .... ిగిలిన దంతా పైన చెప్పినట్లే. అనగా వర్తకం చేసి, వచ్చిన లాభంతో తనవంటివాళ్లకి, కూడా ఉన్నవాళ్లకి భోజన-వస్త్ర-నివాసాలు కల్పించి, రాజు పనులు చేయవలసిందిగా వాళ్లను రహస్యంగా ప్రోత్సహించాలి.

మూ. ముణ్డో జటిలో వా వృత్తికామః తాపసవ్యఞ్జనః. స నగరాభ్యాశే ప్రభూతముణ్డజటిలాన్తేవాసీ శాకం యవసముష్టిం వా మాసద్విమాసాన్తరం ప్రకాశమశ్నీయాత్; గూఢ ిష్టమాహారమ్. వైదేహకాన్తేవాసినశ్చైనం సంిద్ధయో గైగర్చయేయుః, శిష్యాశ్చాస్యావేదయేయుః - "అసౌ సిద్ధః సామేధికః" ఇతి.

మేధాశాస్తిభిశ్చాభిగతానామఙ్గంద్యయా శిష్యసంజ్ఞాభిశ్చ కర్మాణి అభిజనే అవసితాని ఆదిశేత్, అల్పలాభమ్, అగ్నిదాహమ్, చోరభయమ్, దూష్యవధమ్, తుష్టిదానమ్, ిదేశప్రవృత్తిజ్ఞానమ్, ఇదమద్య శ్వో వా భిష్యతి ఇదం వా రాజా కరిష్యతీతి.



వ్యా. స్థిరమైన వృత్తి కావాలనే కోరిక గల బోడితల సంన్యాసి లేదా జటలు ధరించిన సంన్యాసి "తాపసవ్యంజనుడు" (రాజు అలాంటివానిని చేరదీయాలని అర్థం).

అతడు ఏదో ఒక నగరం దగ్గర బోడితల శిష్యులతోను, జటలు ధరించిన చాలమందితో నివసిస్తూ మాసానికో రెండు మాసాలకో ఒక మాటు నలుగురూ చూస్తుండగా ఏవైనా కూరగాయలు గాని, ఒక పిడికెడు పచ్చగడ్డిగాని తింటూండాలి (అనగా ఇతడు మామూలు ఆహారం తినడు, మాసానికి లేదా రెండు మాసాలకి ఒకసారి ఇలాంటి ఆహారం మాత్రమే తింటాడు అనే ప్రచారం కోసం అలా చెయ్యాలి) రహస్యంగా తన కేది ఇష్టం అయితే అది తింటూ ఉండవచ్చు.

వైదేహికుని శిష్యులు వచ్చి ఇతనిని అత్యధికమైన రహస్యశక్తులతో, ఇతని వద్ద గొప్ప శక్తులున్నాయి అని లేదా ఈయన శక్తివల్ల మేము ఈ ఈ లాభాలు పొందాము అని ప్రచారం చేస్తూ పూజించాలి. "ఇతడు భవిష్యత్తులో గొప్ప సంపదను ఇవ్వగలిగిన సిద్ధపురుషుడు" అని అతని శిష్యులు ప్రచారం చెయ్యాలి.

తమకు కలగబోయే అభివృద్ధిని తెలుసుకోవాలని వచ్చేవాళ్లకు అంగవిద్యచేత (వచ్చి ప్రశ్నించే వాళ్ల అవయవాల కదలిక, ముఖచ్ఛాయ మొదలైన వాటిని పట్టి వాళ్ల స్వభావాదులను గుర్తించే విద్య అంగవిద్య) శిష్యుల సంజ్ఞలచేతా (అంతకు పూర్వమే వాళ్లని గూర్చి కొంత తెలుసుకొని ఉన్న శిష్యులు రహస్యంగా చేసి చూపే నేత్రచాలనాదిచేష్టలచేత) పూర్వం వాళ్ల వంశంలో (కుటుంబంలో) జరిగిన కొన్ని విషయాలు చెప్పాలి.

ఏదో కొంచెం ధనలాభం కలుగుతుందనీ, అగ్నిదాహం (అగ్నిప్రమాదం), చోర భయం ఉండే అవకాశాలున్నాయనీ చెప్పాలి. రాజద్రోహులకు మరణశిక్ష పడుతుందనీ, రాజుకు అనుకూలంగా ఉన్నవాళ్లైతే ఏదో పెద్ద బహుమతి (రాజునుండి) రాబోతుందనీ చెప్పాలి. విదేశాలలో జరుగుతూన్న పనులు తనకు తెలుసునని చెప్పాలి.

కొన్ని విషయాలు ఈ రోజునో, రేపో జరగబోతాయనీ, రాజు ఇలా చేయనున్నాడనీ చెప్పాలి. (అనగా తన దగ్గరికి వచ్చేవాళ్ల స్వరూప స్వభావాదులను పట్టి ఇలాంటి విషయాలన్నీ కల్పించి కొందరికి కొన్ని విషయాలు, కొందరికి కొన్ని విషయాలు చెప్పాలి అని అర్థం.

మూ. తదస్య గూఢాః సత్రిణః సంవాదయేయుః; సత్త్వప్రజ్ఞావాక్యశక్తి సంపన్నానాం రాజభావ్య మనువ్యాహరేన్మన్త్రిసంయోగం చ. మన్త్రీ చైషాం వృత్తికర్మభ్యాం వియతేత. యే చ కారణాదభిక్రుద్ధాస్తానర్థమానాభ్యాం శమయేత్. అకారణక్రుద్ధాన్ తూష్ణీం దణ్డేన రాజద్విష్టకారిణశ్చ.

వ్యా. ఈ తాపసుడు చెప్పిన అగ్నిదాహాదులను గూఢచారులు, సత్రులు నిజం అయేటట్లు చెయ్యాలి (అనగా అగ్నిదాహం, చౌర్యం మొదలైనవి వాళ్ల ఇళ్లల్లో జరిపించాలి). వచ్చినవాళ్లలో ఎవరైనా సత్త్వమూ (ధైర్యమూ), ప్రజ్ఞ, వాక్చాతుర్యం, శక్తీ ఉన్నవాళ్లు ఉంటే వాళ్లతో "మీకు రాజానుగ్రహం కలుగుతుంది. మంత్రులతో సంబంధం ఏర్పడుతుంది" అని జోస్యం చెప్పాలి. మంత్రి అలాంటివాళ్లకు వృత్తి, పనీ (employment) కల్పించాలి.

గూఢచారుల ద్వారా తెలిసినదానిని పట్టి, ఏదో తగిన కారణం చేత రాజు విషయంలో కోపం ఉన్నవాళ్లని, (మంత్రి) ధనంచేత, సత్కారంచేత శాంతింపచేయాలి. ఏ కారణమూ లేకుండా రాజును ద్వేషించేవాణ్ణి తూష్ణీందండం (గుట్టుచప్పుడు కాకుండా దండించడం (silent punishment) చేత చంపివేయాలి. రాజుకు విరుద్ధంగా ప్రవర్తించే ఇతరులను కూడా ఇలాగే దండించాలి.

25

శ్లో. పూజితాశ్చార్థమానాభ్యాం రాజ్ఞా రాజోపజీవినామ్,
జానీయుః శౌచమిత్యేతాః పఞ్చ సంస్థాః ప్రకీర్తితాః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే వినయాధికారికే ప్రథమాధికరణే ఏకాదశోఽధ్యాయః గూఢపురుషోత్పత్తౌ సంస్థోత్పత్తిః.

వ్యా. ఈ గూఢచారులు రాజుచేత ధనసత్కారలచేత ఆదరించబడుతూ (రాజభృత్యః= State servant) శౌచాన్ని తెలుసుకొంటూ ఉండాలి. ఈ విధంగా కాపటికుడు మొదలైన ఐదు సంస్థలు (establishments) చెప్పబడ్డాయి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో వినయాధికారికమైన మొదటి అధికరణంలో గూఢపురుషోత్పత్తిలో సంస్థోత్పత్తి అనే పదకొండవ అధ్యాయం సమాప్తం.

అథ ద్వాదశోఽధ్యాయః
అష్టమే ప్రకరణే గూఢపురుషప్రణిధిః

మూ. యే చాస్య సమ్బన్ధినః అవశ్యభర్తవ్యాః తే లక్షణమ్, అఙ్గిద్యామ్, జమ్భకిద్యామ్, మాయాగతమ్, ఆశ్రమధర్మమ్, నిిత్తమ్, అన్తరచక్రమ్ ఇత్యధీయానాః సత్రిణః సంసర్గిద్యా వా.

వ్యా. ఎవరైతే రాజుతో సంబంధం కలిగి ఉంటారో అనగా రాజుకు చాలా దగ్గరగా ఉంటారో, ఆ కారణంచేతనే తప్పక పోషించదగినవారో వాళ్లు సత్రులు. ఈ సత్రులు లక్షణాన్ని (సాముద్రికశాస్త్రం మొ.) అంగిద్యను (శరీరం స్పృశించినంత మాత్రం చేతనే శుభాశుభాదిిషయం గ్రహించే ిద్య), జంభకిద్యను (వశీకరణ ిద్య, అంతర్ధానిద్య) మాయాగతాన్ని (ఇంద్రజాలం), చతురాశ్రమధర్మాలనూ, శకునశాస్త్రాన్ని, అంతరచక్రాన్ని (అనగా దిక్చక్రంలో కలిగే కొన్ని ప్రాకృతికఘటనలను పట్టి లేదా పక్షులు మొదలైనవాటి ధ్వనులను పట్టి రాబోయే మంచి చెడుగులు చెప్పగలిగే ిద్య), సంసర్గిద్యను (కామశాస్త్రాదులను లేదా ఇతరులతో కలిసి మెలిసి ఉండే నేర్పు (the art of association with men) అభ్యసిస్తూ ఉంటారు.

ి. కాపటికాదులు ఐదుగురు ఒక చోట స్థిరంగా ఉండి రాజుకు రహస్య సమాచారాలు అందచేస్తూ ఉంటారు. సత్రులు మొదలైనవాళ్లు దేశసంచారం చేస్తూ రహస్యాలు సేకరిస్తారు. గూఢపురుష ప్రణిధి అనగా గూఢపురుషులను ఆయా పనులంద నియోగించి పంపడం అని అర్థం.

మూ. 1. యే జనపదే శూరాః త్య క్తాత్మానః హస్తినం వ్యాలం వా ద్రవ్యహేతోః ప్రతియోధయేయుః తే తీక్ష్ణాః.

2. యే బన్ధుషు ఎవరైతే శూరులో తమ ప్రాణాలకి కూడ లెక్కచేయకుండా, ధనం కోసం, ఏనుగుతోను, లేదా వ్యాఘ్రాదిక్రూరమృగంతోను యుద్ధం చేస్తారో వారు తీక్ష్ణులు.

3. బంధువులంద కూడా ప్రేమలేనివాళ్లు, క్రూరులు, సోమరులు అయినవాళ్లు రసదులు (ిషం పెట్టేవాళ్లు).



మూ. పరివ్రాజికా వృత్తికామా దరిద్రా, ిధవా, ప్రగల్భా, బ్రాహ్మణ్యన్తఃపురే కృతసత్కారా, మహామాత్రకులాన్యభిగచ్ఛేత్. ఏతయా ముణ్డావృషల్యో వ్యాఖ్యాతాః. ఇతి సంచారాః.

వ్యా. వృత్తిని (భోగాలను) కోరేదీ, దరిద్రురాలు, భర్త మరణించినదీ, ప్రగల్భురాలూ (మాటకారి), అంతఃపురంలో సత్కారాలు అందుకొనేదీ, మహామాత్రుల (ఉన్నతాధికారుల) ఇళ్లకు వెడుతూ ఉండేది అయిన బ్రాహ్మణ స్త్రీ "పరివ్రాజిక" ఈమెచేత ముండా, వృషలీ కూడా వ్యాఖ్యానింపబడినట్లో.

అనగా ముండ అనగా బోడితల బౌద్ధభిక్షుకి, శూద్రస్త్రీ కూడా పైన చెప్పిన బ్రాహ్మణ పరివ్రాజిక వలెనే ప్రవర్తిస్తారు అని అర్థం. ిళ్లు (సత్రి) మొదలైనవాళ్లు సంచారులు. దేశంలో సంచరించే గూఢచారులు.

మూ. తాన్ రాజా స్విషయే మన్త్రిపురోహితసేనాపతియువరాజ దౌవారికాన్తర్వంశిక ప్రశాస్తృసమాహర్తృసంనిధాతృప్రదేష్టృ పౌరవ్యావహారిక కర్మాన్తిక మన్త్రిపరిషదధ్యక్ష దణ్డదుర్గాన్తపాలాటికేషు శ్రద్ధేయదేశవేషశిల్ప భాషాభిజనాపదేశాన్ భక్తితః సామర్థ్యాచ్చాపసర్పయేత్.

వ్యా. రాజు ఆ సంచారుల రాజభక్తిని, వాళ్ల కున్న సామర్థ్యాన్నీ దృష్టిలో పెట్టుకొని, మారువేషాలలో ఉన్న వాళ్ల దేశమూ, వేషమూ, శిల్పమూ, భాషా, బంధుజనమూ ిటిని అందరూ నమ్మదగినట్లుగా ఉండేటట్లు జాగర్తవహించమని చెప్పి, తన దేశంలో మంత్రి, పురోహితుడు, సేనాపతి, యువరాజు, ప్రధానద్వారపాలకుడు, అంతర్వంశికుడు

(ప్రధానాంతఃపురపాలకుడు chief of the palace guards), ప్రశాస్త (నిదేశకుడు director), సమాహర్త (కార్యనిర్వాహకుడు administrator), సంనిధాత (భాండాగార నిదేశకుడు director of stores), ప్రదేష్ట (కంటకశోధకుడు అనగా అపరాధులను దండించేవాడు magistrate), నాయకుడు (commandent), పౌరవ్యావహారికుడు (పురంలోని వ్యవహారాలు చూచేవాడు city judge), కార్మాంతికుడు (కర్మాలయనిదేశకుడు director of factories), మంత్రి పరిషత్ (council of ministers), అధ్యక్షుడు (superintendent), దండపాలుడు (chief of the army staff), దుర్గపాలుడు (commandent of the fort), అంతపాలుడు (రాజ్యం సరిహద్దులో రక్షించేవాడు (commandent of the frontier fort), ఆటంకుడు (ఆటంకుల పరిపాలకుడు forest chieftain) ీళ్లను ఈ సంచారులు గూఢచారిచర్యలకు గురి చేసేటట్లు చెయ్యాలి.

మూ. తేషాం బాహ్యం చారం ఛత్రభృఙ్గారవ్యజనపాదుకాసన యానవహనోపగ్రాహిణః తీక్ష్ణా ిద్యుః. తం సత్రిణః సంస్థాస్వర్పయేయుః.

వ్యా. తీక్ష్ణులు అధికారుల దగ్గర ఛత్రోపగ్రాహులు (గొడుగు పట్టేవాళ్లు) గాను. భృంగారోపగ్రాహులు (పానపాత్రలు తీసికొని వెళ్ళేవాళ్లు)గాను, వ్యజనోపగ్రాహులు (ింజామర ీచేవాళ్లు) గాను, పాదుకోపగ్రాహులు గాను, యాన (పల్లకీ బళ్లు మొదలైనవాటి) ఉపగ్రాహులు గాను, వాహనోపగ్రాహులు గాను (అశ్వాద్యుపగ్రాహులుగాను) ఉండి సేిస్తూ వాళ్ల బైట సమాచారం (out of door activities) అంతా తెలుసుకోవాలి. ఆ సమాచారాన్ని సత్రులు సంస్థలకు అందజేయాలి.

మూ. సూద-ఆరాలిక-స్నాపక-సంవాహక-ఆస్తరక-కల్పక-ప్రసాధక- ఉదకపరిచారకా రసదాః, కుబ్జ-వామన-కిరాత-మూక-బధిర-జడ-అన్ధచ్ఛద్మానః నటనర్తకగాయనవాదక వాగ్జీవనకుశీలవాఃస్త్రియశ్చ ఆభ్యన్తరం చారం ిద్యుః. తం భిక్షుక్యః సంస్థాస్వర్పయేయుః.

వ్యా. వంటవాళ్లుగాను, భక్ష్యాలు తయారుచేసేవాళ్లుగాను, స్నానం చేయించేవాళ్లుగాను, ఒళ్లుపట్టేవాళ్లు గాను, పక్కలు (శయనాలు) అమర్చేవాళ్లుగాను, మంగళ్లుగాను, అలంకరించేవాళ్లు గాను, నీళ్లు అందించేవాళ్ళుగాను, కిరాతులు (చిన్న దేహం కలవాళ్లుగాను, మూగవాళ్లుగాను, చెిటివాళ్లుగాను, లోకవ్యవహారం తెలియని అమాయకులుగాను, గ్రుడ్డివాళ్లుగాను అభినయించేవాళ్లూ, నటులు (రసాలు అభినయించేవాళ్లు) నర్తకులు (కాళ్లు చేతులూ ఆడించి నృత్తం చేసేవాళ్లు), గాయకులు, వాదకులు (వాద్యాలు వాయించేవాళ్లు), వాగ్జీవులు (పాతకథలు చెప్పి పుస్తకాలు చదువుతూ జీించేవాళ్లు), కుశీలవులు (ీథిపాటగాళ్లు), స్త్రీలు (మోసం చేసే స్త్రీలు, నపుంసకులూ కూడ) ఈ అధికారుల లోపలి (రహస్య) సమాచారాలు తెలుసుకోవాలి. ఆ సమాచారం భిక్షుకీలు సంస్థలకి అందచెయ్యాలి.

మూ. సంస్థానామన్తేవాసినః సంజ్ఞాలిపిభిః చారసంచారం కుర్యుః న చాన్యోన్యం సంస్థాస్తే నా ిద్యుః.

వ్యా. సంస్థలలోని అంతేవాసులు (పనిచేసేవాళ్లు) సంజ్ఞాలిపులచేత (తాము తమ సంకేతంచేత ఏర్పరచుకొన్న లిపులచేత) రహస్యవృత్తాంతం పంపాలి. వాళ్లల్లో ఒకరు పంపినది మరొకరికి గాని, ఒక సంస్థ పంపినది మరొక సంస్థకి గాని తెలియకూడదు.



ి. అంతేవాసులు=ఒక కార్యాలయంలో పనిచేసేవాళ్లు, assistants. చారః = గూఢచారిచర్య చేత సేకరించిన రహస్య వృత్తాంతం; spied out information. చారసంచారః= రహస్య వృత్తాంతం పైకి పంపడం. Transmission of spied out information.

మూ. భిక్షుకీప్రతిషేధే ద్వాస్థపరమ్పరా మాతాపితృవ్యఞ్జనాః శిల్పకారికాః కుశీలవాః దాస్యో వా గీతపాఠ్యవాద్యభాణ్డగూఢలేఖ్య సంజ్ఞాభిర్వా చారం నిర్హరేయుః. దీర్ఘరోగోన్మాదాగ్నిరసంసర్గేణ వా గూఢనిర్గణనమ్.

వ్యా. ఆ అధికారుల ఇండ్లలోనికి భిక్షుకీలు ప్రవేశించడం నిషిద్ధమైన పక్షంలో ద్వార పాలకుల పరంపర గాని, లోపల పనిచేసేవాళ్ల తల్లులు తండ్రులు అనే వంకపెట్టుకొని వచ్చినవాళ్లుగాని, శిల్పకారికలుగా వచ్చిన స్త్రీలు గాని, కుశీలవులుగా ంధిపాటల స్త్రీలుగా వచ్చినవాళ్లుగాని, దాసీలు గాని, సేకరించిన రహస్య వృత్తాంతాన్ని రహస్యార్థం గల పాటలలో కూర్చి గాని, చదివే శ్లోకాదులలో కూర్చిగాని, వాద్యాలలోను లేదా సరుకులలోను దాచిన లేఖ్యాల (వ్రాసిన లేఖల) చేత గాని, సంజ్ఞల (గుర్తుల) చేత గాని చారాన్ని (రహస్యవృత్తాంతాన్ని) బైటకి చేర్చాలి.

ఈ ఉపాయాలేం కుదరని పక్షాన ఇండ్లలో పనివాళ్లుగా ఉన్న గూఢచారులే దీర్ఘరోగము, ఉన్మాదమూ అనే వంకచేత గాని, దేనికైనా నిప్పు అంటించి లేదా ఎవరికైనా ంషం ఇచ్చి, ఆ కోలాహలంలో గాని తామే రహస్యంగా బైటకు వచ్చి రాజుకు లేదా మంత్రులు మొదలైన వాళ్లకు చారం అందజేయాలి.

ం. ద్వాస్థ=పరంపర అనగా ఒక ద్వారపాలకుడు రెండవవానికీ, రెండవవాడు మూడవవానికీ ఈ ంధంగా వార్త అందించాలి అని కొందరి వ్యాఖ్య. ఈ గూఢపురుషులే ఒకరి వెనుక ఒకరు ద్వారాల దగ్గరికి వచ్చి. బైటకు అందజేయాలని మరికొందరి వ్యాఖ్య. మొదటి పక్షంలో ద్వారపాలకులు కూడా గూఢచారులే అయి ఉండాలి.

మూ. త్రయాణామేకవాక్యే సంప్రత్యయః. తేషామభీక్ష్ణనిపాతే తూష్ణీందణ్డః ప్రతిషేధో వా.

వ్యా. ముగ్గురు గూఢచారులకు ఏకవాక్యం ఉంటే, అనగా ముగ్గురు పంపిన చారం ఒకేంధంగా ఉంటే, దానిని నమ్మాలి. ఆ గూఢచారులు మాటిమాటికి తప్పులు చేస్తే వాళ్లకి తూష్ణీందండమైనా ఇవ్వాలి. లేదా వాళ్లని ఆ అధికారంనుంచి తొలగించాలి. (చంపివేయడం ద్వారా).

మూ. కణ్టకశోధనోక్తాశ్చాపసర్పాః పరేషు కృతవేతనాః వసేయః సంపాతనిశ్చారార్థమ్, త ఉభయవేతనాః.

వ్యా. కంటకశోధనాధికరణంలో చెప్పబడిన సిద్ధులు, ప్రవ్రజితులు, చక్రచరులు మొదలైన గూఢపురుషులు శత్రువులనుండి కూడా జీతాలు తీసికొంటూ శత్రురాష్ట్రాలలో (గూఢచారులుగా) నివసిస్తూ అక్కడ సేకరించిన రహస్యవృత్తాంతాన్ని తమ రాజుకు పంపాలి. ంళ్లు ఇటు తమ ప్రభువునుంచీ, అటు శత్రురాజునుంచీ జీతం తీసుకోవడం చేత ఉభయ వేతనులు. రెండు వైపులనుంచీ జీతాలు తీసుకొనేవాళ్లు.

ం. అపసర్పః =గూఢచారి. సంపాతనిశ్చారార్థమ్ =రహస్యవార్తలు అనాయాసంగా చేరడం కొరకు లేదా అనాయాసంగా గూఢచారకార్యం చేయడంకోసం.

28

శ్లో. గృహీతపుత్రదారాంశ్చ కుర్యాదుభయవేతనాన్,
తాంశ్చారిప్రహితాన్ ంద్యాత్ తేషాం శౌచం చ తద్విధైః.

వ్యా. ఉభయవేతనుల భార్యాపుత్రులను తనవద్ద ఉంచుకొని వాళ్లను (ఉభయవేతనులను) శత్రువులు మొదలైనవాళ్ల రాష్ట్రంలోనికి పంపాలి. శత్రువులు మొదలైనవాళ్లు కూడా అలాంటి ఉభయవేతనులను తన రాష్ట్రానికి పంపితే వాళ్లని గుర్తించి, అలాంటివాళ్ల సహాయంతో వాళ్ల శౌచాన్ని తెలుసుకోవాలి.

ఉదాహరణకి ఎవడైనా ఉభయవేతనుడు కుశీలవుని వేషంలో తన రాష్ట్రంలో ఉంటే ఆ కుశీలవవేషంలోనే ఉన్న గూఢచారి ద్వారా వాని శౌచం పరీక్షిస్తూ ఉండాలి.

శ్లో. ఏవం శత్రౌ చ ుత్రే చ మధ్యమే చావపేచ్చరాన్.

ఉదాసీనే చ తేషాం చ తీర్థేష్వష్టాదశస్వపి.

వ్యా. ఈ ుధంగా శత్రువు, ుత్రుడు, మధ్యముడు, ఉదాసీనుడు అయిన రాజుల ుషయంలోను, వాళ్ల మంత్రి-పురోహిత-సేనాపతులు మొదలైన పద్దెనమండుగురు అత్యుత్తమాధికారుల ుషయంలోను గూఢచారిప్రయోగం చెయ్యాలి.

శ్లో. అన్తర్గృహచరాస్తేషాం కుబ్జవామనషణ్డకాః,
శిల్పవత్యః స్త్రియో మూకాశ్చిత్రాశ్చ మ్లేచ్ఛజాతయః.

వ్యా. గూనివాళ్లను, పొట్టివాళ్లను, షండులీ్ని, శిల్పాలలో నేర్పు గల స్త్రీలను, మూగవాళ్లను, ుధ మ్లేచ్ఛజాతులవాళ్లను శత్రువులు మొదలైనవాళ్ల అంతఃపురాలలో గూఢచారులుగా ప్రవేశం పొందేటట్లు చెయ్యాలి.

శ్లో. దుర్గేషు వణిజః సంస్థా దుర్గాన్తే సిద్ధతాపసాః,
కర్షకోదాస్థితా రాష్ట్రే రాష్ట్రాన్తే వ్రజవాసినః.

వ్యా. దుర్గాలలో ఉన్న నగరాలలో వర్తకులను గూఢచారులుగా నియుంచాలి. దుర్గాలకి వెలుపల లేదా సరిహద్దులలో సిద్ధుల్ని, తాపసుల్ని, రాష్ట్రంలో వ్యవసాయదారులీ్ని, ఉదాస్థితులీ్ని, రాష్ట్రం చివర గొల్లపల్లెలలో నివసించే గొల్లలు మొదలైనవాళ్లనీ గూఢచారులనుగా నియుంచాలి.

శ్లో. వనే వనచరాః కార్యాః శ్రమణాటుకాదయః,
పరప్రవృత్తిజ్ఞానార్థాః శీఘ్రాశ్చారపరంపరాః.

వ్యా. వనాలలో సంచరించే జైన సన్యాసులు, ఆటుకులు మొదలైన వాళ్ళని వనంలో గూఢచారులనుగా నియుంచాలి. ఈ ుధంగా శత్రువులు మొదలైనవాళ్లు ఏు చేస్తున్నారో తెలుసుకొనడం కోసం అతిశీఘ్రంగా పనులు చేసే గూఢచారుల పరంపరను నియుంచాలి.

శ్లో. పరస్య చైతే బోద్ధవ్యాస్తాదృశైరేవ తాదృశాః,
చారసఞ్చరిణః సంస్థా గూఢాశ్చాగూఢసంజ్ఞితాః.

వ్యా. ఇతరులు తన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన, గూఢచారులుగా కనబడని గూఢచారులైన తిరిగే సత్రితీక్ష్ణాదిగూఢచారులను(చారసంచారిణః), ఒకే చోట ఉండి గూఢచారి కార్యక్రమం జరిపేవాళ్లనీ (సంస్థాః) అదే ుధమైన తన చారసంచారి-సంస్థల సహాయంతో తెలుసుకొంటూ ఉండాలి.

శ్లో. అకృత్యాన్ కృత్యపక్షీయైర్దర్శితాన్ కార్యహేతుభిః,
పరాపసర్పజ్ఞానార్థం ముఖ్యానన్తేషు వాసయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ునయాధికారికే ప్రథమాధికరణే ద్వాదశోుధ్యాయః

గూఢపురుషోత్పత్తౌ సంచారోత్పత్తిః, గూఢపురుషప్రణిధిః.

వ్యా. కృత్యుల పక్షానికి చెందిన కార్యకారణాలచేత చూపబడిన అకృత్యులైన ముఖ్యులను ఇతరుల గూఢచారులను గూర్చి తెలుసుకొనడం కోసం రాజ్యం సరిహద్దులలో నివసింపచెయ్యాలి.

ు. రాజుచేత ఏ కారణం చేతనైనా అవమానితులై రాజు ుషయంలో ద్వేష భావంతో ఉన్న వాళ్లు 'కృత్యులు'. అలాంటివాళ్లు కానివాళ్లు అకృత్యులు. కృత్యులను శత్రువులు అనాయాసంగా తమవైపు త్రిప్పుకోగలుగుతారు. కృత్యపక్షంవాళ్లు ఏ యే ఉపాయాలు (కార్య హేతువులు; అనగా కార్యాలకు హేతువులు) పన్నుతూ ఉంటారో ముఖ్యులైన అధికారులకు బాగా తెలిపి వాళ్లు అకృత్యులు అనే ుషయం నిశ్చితం చేసికొని, వాళ్లని శత్రువులు చేసే గూఢచారి చర్యలు కనిపెట్టడంకోసం రాజ్యసీమలలో నియుంచాలి అని అర్థం.

"బాలానందిని" అనే కౌటిలీయార్థ శాస్త్రాంధ్ర వ్యాఖ్యానంలో ునయాధికారికమైన ప్రథమాధికరణంలో, "గూఢపురుషోత్పత్తి" యందు సంచారోత్పత్తి, గూఢపురుషప్రణిధి అను పన్నెండవ అధ్యాయం సమాప్తం.

29

## అథ త్రయోదశోఽధ్యాయః
## నవమే ప్రకరణే - స్వుషయే కృత్యాకృత్యపక్షరక్షణమ్

మూ. 1. కృతమహామాత్యాపసర్పః పౌరజానపదానపసర్పయేత్.

2. సత్రిణో ద్వన్ద్వినః తీర్థసభాశాలాపూగజనసమవాయేషు ువాదం కుర్యుః. సర్వగుణసంపన్నశ్చాయం రాజా శ్రూయతే. న చాస్య కశ్చిద్ గుణో దృశ్యతే యః పౌరజానపదాన్ దణ్డకరాభ్యాం పీడయతి ఇతి.

వ్యా. 1. మహామాత్యుల (మంత్రిపురోహితాదుల) ుషయంలో గూఢచార ప్రయోగం చేసిన పిమ్మట రాజు పౌరుల ుషయంలోను, జానపదుల ుషయంలోనూ కూడా చార ప్రయోగం చెయ్యాలి.

2. సత్రులు (గూఢచారులు) ఒకరితో ఒకరు కలహం చేస్తూ, పుణ్య తీర్థాలలోను, సభలలోను, అన్నశాలలోను, పానీయశాలలోను, పూగములలోను (ఒకేుధమైన జనుల సమావేశం(communal gathering) ుుధ జనుల సమావేశాలలోను, వాగ్వివాదం చెయ్యాలి- "ఈ రాజు అన్ని మంచి గుణాలు ఉన్నవాడని ుంటూంటాం; అయితే ునిలో ఒక్క మంచి గుణం కూడా లేదు. పౌరుల్నీ, జానపదుల్నీ (పల్లెటూరు వారిని) కూడా కఠినమైన దండనం చేతా పన్ను చేతా పీడిస్తున్నాడు" అని ఒకరనాలి.

ు. ద్వన్ద్వినః = కలహిస్తున్నవారు.

మూ. తత్ర యేఽుు ప్రశంసేయుః తానితరస్తం చ ప్రతిషేధయేత్- "మాత్స్యన్యాయాభిభూతాః ప్రజాః మనుం వైవస్వతం రాజానం చక్రిరే. ధాన్యషడ్భాగం, పణ్యదశభాగం, హిరణ్యం చాస్య భాగధేయం ప్రకల్పయా మాసః. తేన భృతా రాజానః ప్రజానాం యోగక్షేమవహాః. తేషాం కల్బిషం దణ్డకరా హరన్తి, యోగక్షేమవహాశ్చ ప్రజానామ్. తస్మాదుఞ్ఛషడ్భాగమారణ్యకా అపి నివపన్తి, తస్యైతత్ భాగధేయం యోఽస్మాన్ గోపాయతీతి. ఇన్ద్రయమ స్థానమేతద్ రాజానః ప్రత్యక్ష హేడప్రసాదాః. తాన క్షుద్రకాన్ ప్రతిషేధేత్.


వ్యా. అక్కడ ఈ మాటలు పలికిన వాళ్లని అనుసరించి ఎవరైతే అదే ుధంగా అంటారో వాళ్లనీ, మొదట ఆ మాటలన్న వానినీ కూడా మరొకడు (మరొక సత్రి) అలా అనకూడదు అని నిషేధించి ఇలా చెప్పాలి- "మాత్స్య న్యాయంచేత బాధపడుతున్న ప్రజలందరూ (పూర్వం) వైవస్వత మనువును రాజునుగా చేసుకున్నారు. పండించిన ధాన్యంలో ఆరవ వంతూ, పణ్యంలో (అమ్మే వస్తువులలో - వస్త్రాదులలో) పదవ వంతు, బంగారమూ ఆ రాజుకు చెందవలసిన భాగంగా ఏర్పాటు చేశారు.

దానిచేత పోషించబడిన రాజులు ప్రజల యోగక్షేమాలు నిర్వహిస్తూ ఉంటారు. రాజులు ుధించే దండమూ, పన్నూ ప్రజల పాపాన్ని పోగొడతాయి; ప్రజల యోగక్షేమాలను నిర్వహిస్తాయి. అందుచేతనే అరణ్యంలో ఉండే

వానప్రస్థాదులు కూడా "ఇది మనలను రక్షించే రాజుకు చెందవలసిన భాగం" అని తాము ఉంఛవృత్తిచేత (రాలిన గింజలు ఏరుకొనడం ఉంఛం) సంపాదించినదానిలో ఆరవ వంతు రాజుకు ఇస్తారు.

ప్రత్యక్షమైన నిగ్రహానుగ్రహ సామర్థ్యం గల రాజులు ఇంద్రునియొక్క, యముని యొక్కా స్థానం (ఇంద్రయముల అంశాలు రాజులలో ఉంటాయి; అందుచేతనే వాళ్లు ప్రత్యక్షంగా అనుగ్రహించే శక్తినీ, నిగ్రహించే శక్తినీ చూపుతున్నారు అని భావం). రాజులను అవమానించేవారికి దేవతలనుండి కూడా దండం తగులుతుంది. అందుచేత రాజులను అవమానించకూడదు (నిందించి చిన్నగా చూడకూడదు) అని సామాన్యప్రజల్ని నిషేధించాలి.

30



మూ. 1. కింవదన్తీం చ ిద్యుః.

2. యే చాస్య ధాన్యపశుహిరణ్యాన్యాజీవన్తి, తైరుపకుర్వన్తి వ్యసనే అభ్యుదయే వా, కుపితం బన్ధుం, రాష్ట్రం వా వ్యావర్తయన్తి, అిుత్రమాటికం వా ప్రతిషేధయన్తి, తేషాం ముణ్డజటిలవ్యఞ్జనాః తుష్టాతుష్టత్వం ిద్యుః.

వ్యా. 1. సత్రులు రాజ్యంలో వ్యాపించే కింపదంతులను (పుకార్లను) కూడా తెలుసుకుంటూ ఉండాలి.

2. రాజు యొక్క ధాన్యంీద, పశువులీద, బంగారం (ధనం) ీదా జీిస్తూ ఎవరు కష్ట సమయంలోను, అభ్యుదయ సమయంలోనూ కూడా వాటితో ఆ రాజుకు ఉపకరిస్తూ ఉంటారో, రాజు ిషయంలో కోపించిన బంధువునుగాని, రాష్ట్రాన్ని కాని ఆ కోపం తొలగించి శాంతింపచేస్తూ ఉంటారో, శత్రువును కాని, అడవులలో ఉండేవాళ్లను కాని రాజుకు అపకారం చేయకుండా నిషేధిస్తూ ఉంటారో వాళ్లందరూ రాజ్యంలో సంతోషంగా ఉన్నారా, సంతోషంగా లేరా అనే ిషయాన్ని ముండుల వేషంలోను, జడధారుల వేషంలోనూ ఉన్న గూఢచారులు తెలుసుకుంటూ ఉండాలి.

మూ. తుష్టాన్ భూయః పూజయేత్. అతుష్టాన్ తుష్టి హేతోః త్యాగేన సామ్నా చ ప్రసాదయేత్. పరస్పరాద్వా భేదయేదేనాన్ సామన్తాటికతత్కులీ నావరుద్ధేభ్యశ్చ. తథాప్యతుష్యతో దణ్డకరసాధనాధికారేణ వా జనపదిద్వేషం గ్రాహయేత్. ిద్విష్టానుపాంశుదణ్డేన జనపదకోపేన వా సాధయేత్. గుప్తపుత్రదారానాకరకర్మాన్తేషు వా వాసయేత్ పరేషామాస్పదభయాత్.

వ్యా. సంతోషంతో ఉన్నవాళ్లని ఇంకా పూజించాలి. (బాగా ఆదరం చూపి వాళ్లకి తన ిషయంలో ఇంకా సంతోషం కలిగేటట్లు చెయ్యాలి). సంతోషించనివాళ్లకి సంతోషం కలగడం కోసం ధనం ఇచ్చి గాని, సామంచేత గాని (మంచితనం చూపిగాని) ఎక్కువ అనుకూలులనుగా చేసుకోవాలి లేదా వాళ్లలో పరస్పరం భేదం కలిగించాలి.

సామంతులతోను, ఆటికులతోను, వాళ్ల కులానికే చెందినవాళ్లతోను, నిగ్రహించబడినవాళ్లతోను ీళ్లకి భేదం (చీలిక) కల్పించాలి. ఇంకా వాళ్లు సంతోషించకపోతే (తనకు అనుకూలులు కాకపోతే) వాళ్లకు దండసాధనాధికారం (పన్ను వసూలు చేసే అధికారం) ఇచ్చి వాళ్లీద ఆ ప్రాంతపు జానపదులకు ద్వేషం కలిగేటట్లు చెయ్యాలి.

ఆ ిధంగా జనపద ద్వేషానికి గురి అయినవాళ్లని రహస్య దండంచేత కాని, జనపద కోపం చేత (ఆ ప్రాంతపు జానపదుల తిరుగుబాటు ద్వారా) గాని అణచివేయాలి. లేదా వాళ్ల పుత్రుల్నీ భార్యల్నీ తన ఆధీనంలో రక్షణకోసం ఉంచుకొని వాళ్లను గనులలో కాని కర్మాలయాలలో (Factories) కాని నియిుంచాలి. అలా చేయకపోతే ీళ్లు శత్రుపక్షంలో చేరిపోయే భయం ఉంటుంది.

మూ. క్రుద్ధలుబ్ధభీతావమానినస్తు పరేషాం కృత్యాః. తేషాం కార్తాన్తిక నై◌ిత్తికమౌహూర్తికవ్యఞ్జనాః పరస్పరాభిసంబన్ధమ్ అ◌ిత్రప్రతిసమ్బన్ధం వా ◌ిద్యుః.

31

వ్యా. క్రుద్ధులు (రాజు ◌ిషయంలో కోపం ఉన్నవాళ్లు), దురాశ కలవాళ్లు, రాజుకు ఏ కారణం చేతనైనా భయపడుతున్నవాళ్లు, (రాజుచేత) అవమానింపబడినవాళ్లు శత్రువులకు
"కృత్యులు"; అనగా అనాయాసంగా శత్రువులు తమ వైపుకు తీసికొనడానికి శక్యమైనవాళ్లు. కార్తాంతికులు (దైవాన్ని గూర్చి అనగా జరగబోయేదాన్ని గూర్చి, చెప్పేవాళ్లు), శకునాలు చెప్పే వాళ్లు, జోస్యం చెప్పేవాళ్లు - ◌ిళ్ల వేషాలలో ఉన్న గూఢచారులు ఈ కృత్యాలలో ఒకరితో ఒకరికి ఉన్న సంబంధాన్నీ, శత్రువుతో ◌ిళ్లకున్న సంబంధాన్నీ గూర్చి తెలుసుకోవాలి.

◌ి. అవమానినఃచాలా గర్వం కలవాళ్లు అని అర్థం కూడా అయి ఉంటుంది. 'అవమానితాః' అని ఉంటేనే పైన చెప్పిన అర్థం యుక్తంగా ఉంటుంది.

మూ. తుష్టానర్థమానాభ్యాం పూజయేత్. అతుష్టాన్ సామదానభేదదణ్డైః సాధయత్.
శ్లో. ఏవం స్వ◌ిషయే కృత్యానకృత్యాంశ్చ ◌ిచక్షణః,
పరోపజాపాత్సంరక్షేత్ ప్రధానాన్ క్షుద్రకానపి.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే ◌ినయాధికారికే ప్రథమాధికరణే త్రయోదశో◌ిధ్యాయః
స్వ◌ిషయే కృతాకృత్యపక్షరక్షణమ్

వ్యా. (కృత్యులు కాని వాళ్లు 'అకృత్యులు'). అకృత్యులలో సంతోషంతో ఉన్నవాళ్లని ధనంచేత, సత్కారంచేత పూజించాలి. సంతోషించని వాళ్లని సామ-దాన-భేద-దండోపాయాలచేత లొంగదీసుకోవాలి.
ఈ ◌ిధంగా నేర్పుగల రాజు తన దేశంలో ఉన్న కృత్యులీ్ని, అకృత్యులీ్ని కూడా, వాళ్లు ప్రధానులైనా, సామాన్య జనులే అయినా శత్రువు చేసే గూఢచారచర్యకు లొంగకుండా సంరక్షించుకోవాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ◌ినయాధికారికమైన ప్రథమాధికరణంలో "తన రాష్ట్రంలో కృత్యాకృత్యపక్షరక్షణం" అనే పదమూడవ అధ్యాయం సమాప్తం.

అథ చతుర్దశో◌ిధ్యాయః
దశమే ప్రకరణే పర◌ిషయే కృత్యాకృత్యపక్షోపగ్రహః

మూ. 1. కృత్యాకృత్య పక్షోపగ్రహఃస్వ◌ిషయే వ్యాఖ్యాతః; పర◌ిషయే వాచ్యః.

2. సంశ్రుత్యార్థాన్ ◌ిప్రలబ్ధః, తుల్యకారిణోః శిల్పే వా ఉపకారే వా ◌ిమానితః, వల్లభావరుద్ధ, సమాహూయ పరాజితః, ప్రవాసోపతప్తః, కృత్వా వ్యయమలబ్ధకార్యః, స్వధర్మాత్ దాయాద్యాద్వా ఉపరుద్ధః. మానాధికారాభ్యాం భ్రష్టః, కుల్యైరన్తర్హితః, ప్రసభాభిమృష్టస్త్రీకః, కారాభిన్యస్తః, పరోక్తదణ్డితః, ◌ిథ్యాచారవాసితః, సర్వస్వమాహారితః, సర్వస్వమాహారితః, బన్ధనపరిక్లిష్టః, ప్రవాసితబన్ధుః ఇతి క్రుద్ధవర్గః.

వ్యా. 1 . తన రాజ్యంలో కృత్యపక్షం వాళ్లనీ, అకృత్యపక్షంవాళ్ళనీ వశం చేసికొనే ◌ిధానం శిల్పంలో కాని, ఒక పనిలో కాని సమానమైన నైపుణ్యం కల ఇద్దరిలో ఒకనిని బాగా గౌర◌ించి రెండవ వానిని అవమానిస్తే అలా అవమానించబడినవాడు, రాజుకు దగ్గరగా ఉన్నవాళ్లచేత పైకి రాకుండా చేయబడినవాడు, లేదా రాజగృహంలో ప్రవేశం లేకుండా చేయబడినవాడు, ద్యూతం మొదలైనవాటికి పిలిచి ఓడించబడినవాడు, (రాజు మూలకంగా) దూరదేశ నివాసంచేత బాధపడ్డవాడు, ఖర్చుపెట్టి కూడా (రాజసేవకాదులకు లంచం మొదలైనవి ఇచ్చి కూడా) పని

జరగనివాడు, తన ధర్మం నిర్వ ర్తించకుండానూ, తనకు రావలసిన దాయాద్యం (ఆస్తి) రాకుండానూ, అడ్డుకొనబడినవాడూ, తనకు రావలసిన సన్మానం నుంచీ, అధికారం నుంచీ భ్రష్టుడూ (తొలగించబడినవాడు), తన కులానికి చెందిన వాళ్ల చేతనే అణగద్రొక్కబడిన వాడు (లేదా రాజబంధ్వాదులచేత అణగద్రొక్కబడినవాడు), బలాత్కరంగా స్పృశించబడిన (అవమానించబడిన) భార్యాదులు కలవాడు, న్యాయస్థానంలో అభియోగం(కేసు)లో ఓడిపోయిన పిమ్మట జరిమానా వేయబడినవాడు (లేదా ఖైదులో బంధించబడినవాడు), ఇతరుల మాట పట్టుకొని దండించబడినవాడు, తాను చేయదలపెట్టిన చెడ్డ ఆచారంనుంచి, అభిచారప్రయోగ-నిషిద్ధాచారాదుల నుండి నివారించబడినవాడు. (రాజుచేత) ఉన్న ధనం అంతా లాగివేయబడినవాడు, పనులలో అడ్డుతగలడంచేత బాధపెట్టబడినవాడు లేదా చాలాకాలం బంధించి బాధించబడ్డవాడు, దూరం పంపివేయబడిన బంధువులు కలవాడు ీళ్లందరూ కలిసి క్రుద్ధవర్గం అనగా ీళ్లందరూ క్రుద్ధవర్గానికి చెందిన వాళ్ళు. (రాజుీద పగ పట్టి ఉంటారు.)

## 32

మూ. స్వయముపహతః, ిప్రకృతః, పాపకర్మాభిఖ్యాతః, తుల్య దోషదణ్డేనోద్విగ్నః, పర్యాత్తభూిః, దణ్డేనోపహతః, సర్వాధికరణస్థః, సహసోప చితార్థః, తత్కులీనోపాశంసుః, ప్రద్విష్టో రాజ్ఞా, రాజద్వేషీ చేతి భీతవర్గః.

వ్యా. ధనాదులకోసం చేసిన హత్యాదులచేత స్వయంగా దూషితుడు (మహాపరాధం చేసినవాడు), అంతఃపురాదులలో చెడ్డ పనులు చేసినవాడు లేదా ఎవరిచేతనైనా పెద్ద అపకారానికి గురిచేయబడినవాడు, పాపాత్ముడుగా పేరుమోసినవాడు, తనతో సమానమైన దోషం కలవానిని(రాజు) శిక్షించడంచేత తనకు కూడా అలాంటి శిక్ష పడుతుందేమో అని దిగులుచెందినవాడు, ఇతరుల భూి ఆక్రించుకున్నవాడు, దండంచేత పీడితుడు, చాలా అధికారస్థానాలలో ఉన్నవాడు, హటాత్తుగా ఎక్కువ ధనవంతుడైపోయినవాడు, (ఏదో రాజకీయాద్యోగంలో ఉండి హటాత్తుగా పెద్ద ధనికుడై పోయినవాడు అని కొందరు 'సర్వాధికరణస్థః' 'సహసోపచితార్థః' అనే రెండు కలిపి అర్థం వ్రాశారు). ఆ రాజు కులానికి చెందిన మరొకడు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నవాడు, రాజుచేత ద్వేషించబడినవాడు, రాజును ద్వేషించేవాడు-ీళ్లు భీతవర్గం.

మూ. పరిరక్షీణః, అత్యాత్తస్వః, కదర్యః, వ్యసనీ, అత్యాహితవ్యవ హారశ్చేతి లుబ్ధవర్గః.

వ్యా. ధనం అంతా పోయినవాడు, (రాజుచేత గాని ఇతరులచేత గాని) లాగికొనబడిన చాలా ధనం కలవాడు, లోభి, దుర్వ్యసనాలు ఉన్నవాడు, వ్యవహారాలలో చాలా దూకుడుగా పోయేవాడు - ఇది లుబ్ధవర్గం.

మూ. ఆత్మసంభాితః, మానకామః, శత్రుపూజామర్షితః, నీచైరుపహితయః, తీక్ష్ణః, సాహసికః, భోగేనాసంతుష్టః ఇతి మానివర్గః.

వ్యా. తాను చాలా గొప్పవాడనుకునేవాడు, ఇతరులు తనను గౌరించాలనే కోరిక గలవాడు, తన శత్రువులను ఇతరులు పూజించడంచేత ఆ పూజించినవాళ్లీద కోపం ఉన్నవాడు, లేదా ఆ శత్రువులిషయంలో అమర్షం ఉన్నవాడు, చిన్న స్థానంలో ఉంచబడ్డవాడు, తన శరీరాన్ని గూర్చి కూడా లెక్కచేయనివాడు(తీక్ష్ణః), సాహసంతో కూడిన పనులు చేసేవాడు, లభించిన జీతానికి సంతృప్తిచెందనివాడు-ీళ్లు మానివర్గం.

మూ. తేషాం ముణ్డజటిలవ్యఞ్జనైర్యో యద్భ క్తిః కృత్యపక్షీయః తంతేనోపజాపయేత్.

వ్యా. (శత్రురాష్ట్రంలో ఉన్న) ఈ కృత్యులలో ఏ కృత్యపక్షంవానికి ఎవనియందు భక్తి ఉంటుందో అట్టి ముండవేషంలో ఉన్న గూఢచారిచేత, జటిలవేషధారియైన గూఢచారిచేత, ఆ కృత్యపక్షంవానిలో భేదబుద్ధి పుట్టించాలి (వానిని రెచ్చగొట్టాలి).

మూ. "యథా మదాన్ధో హస్తీ మత్తేనాధిష్ఠితో యద్యదాసాదయతి తత్ సర్వం ప్రమృద్నాత్యేవమ్ అయమ్ అశాస్త్రచక్షుః అన్ధః రాజా అన్ధేన మన్త్రిణా అధిష్ఠితః పౌరజానపదధాయాభ్యుత్థితః. శక్యమస్య ప్రతిహస్తి ప్రోత్సాహనేన అపకర్తుమ్. అమర్షఃక్రియతామ్" ఇతి క్రుద్ధవర్గముపజాపయేత్.

వ్యా. "మత్తుడైన మావటివాడు ఎక్కిన మదాంధమైన ఏనుగ అందినదాని నల్లా నలగకొట్టివేసి నట్లు గ్రుడ్డిమంత్రి చెప్పుచేతలలో ఉన్న, శాస్త్రం అనే నేత్రం లేని, ఈ గ్రుడ్డిరాజు పౌరుల్నీ, జానపదుల్నీ చంపడానికే సిద్ధం అవుతున్నాడు. ిని శత్రువును ప్రోత్సహింపచేస్తే ినిని తొలగించివేయడానికి శక్యం అవుతుంది. అందుచేత రాజుకు ఎదురుతిరగండి" అని చెపుతూ క్రుద్ధవర్గాన్ని రెచ్చగొట్టాలి.

మూ. "యథా లీనః సర్పః యస్మాద్ భయం పశ్యతి తత్ర ిషముత్సృజతి ఏవమయం రాజా జాతదోషాశఙ్కః త్వయి పురా క్రోధిషముత్సృజతి, అన్యత్ర గమ్యతామ్" ఇతి భీతవర్గముపజాపయేత్.

వ్యా. "ఒక చోట అణిగి ఉన్న సర్పం తనకు ఎవరివల్ల ఆపాయం కలుగుతుందని అనుకుంటుందో వానిీద ిషం ిడిచిపెడుతుంది. (వానిని కరుస్తుంది). అదే ిధంగా ఈ రాజు నీ వల్ల ఏిు అపాయం వస్తుందో అనే ఆశంకతో నీీద కోపం అనే ిషాన్ని ిడిచిపెడతాడు. నీవు మరొక చోటికి వెళ్లిపో" అని చెప్పి భీతవర్గం ిషయంలో ఉపజాపం చెయ్యాలి. (భేదం నాటాలి).



మూ. "యథా శ్వగణినాం ధేనుః శ్వభ్యో దుగ్ధే న బ్రాహ్మణేభ్యః ఏవమయం రాజా సత్త్వప్రజ్ఞావాక్యశక్తిహీనేభ్యో దుగ్ధే, నాత్మగుణసంపన్నేభ్యః, అసౌ రాజా పురుషిశేషజ్ఞః సేవ్యతామ్" ఇతి లుబ్ధవర్గమ్ ఉపజాపయేత్.

వ్యా. "కుక్కలు పెంచేవాళ్ల ఆవు ఇచ్చే పాలు కుక్కలకోసమే కాని బ్రాహ్మణులకోసం కాదు. అదే ిధంగా ఈ రాజు ధైర్యం, బుద్ధీ, మాటకారితనం, శక్తీ లేనివాళ్లకే ఉపయోగిస్తాడు కాని నీవంటి ఆత్మగుణాలు ఉన్నవాళ్లకి ఉపయోగించడు. ఆ రాజు పురుషులలో ఉన్న గుణాల తారతమ్యాన్ని గుర్తించగలవాడు. అందుచేత అతనిని సేించండి" అని లుబ్ధవర్గానికి రహస్యంగా నూరిపోయాలి.

మూ. "యథా చణ్డాలోదపానః చణ్డాలానామేవ ఉపభోగ్యః నాన్యేషామ్, ఏవమ్ అయం రాజా నీచో నీచానామేవ ఉపభోగ్యో న త్వద్విధానామ్ ఆర్యాణామ్. అసౌ రాజా పురుషిశేషజ్ఞః, తత్ర గమ్యతామ్" ఇతి మానివర్గమ్ ఉపజాపయేత్.

వ్యా. "చండాలుల నుయ్యి చండాలులకే అనుభించడానికి తగి ఉంటుంది. ఇతరులకు కాదు; అదే ిధంగా నీచుడైన ఈ రాజు నీచులకే ఉపభోగ్యుడు (దగ్గర జేరి అనుభింపదగినవాడు), నీవంటి ఉత్తములకి ఉపభోగ్యుడు కాడు. ఆ రాజు పురుషుల తారతమ్యాన్ని గుర్తించగలవాడు, అక్కడికి వెళ్లండి" అని ఆత్మాభిమానవంతుల వర్గాన్ని ఉపజపించేయాలి. రాజుిషయంలో వాళ్లకి ద్వేషం పెంచాలి.

శ్లో. తథేతి ప్రతిపన్నాంస్తాన్ సంహితాన్ పణకర్మణా
యోజయేత యథాశక్తి సాపసర్పాన్ స్వకర్మసు.
వ్యా. వాళ్లలో ఎవరైతే ఇందుకు అంగీకరిస్తారో వాళ్లచేత శపథం చేయించి, రాజుకు వ్యతిరేకంగా పనిచేసే టట్లు చేసి, వాళ్లతో ఉన్న గూఢచారులతో సహా వాళ్లను. వాళ్ల శక్తిని అనుసరించి ఆ యా కర్మలలో నియోగించాలి.

శ్లో. లభేత సామదానాభ్యాం కృత్యాంశ్చ పరభూమిషు
అకృత్యాన భేదదణ్డాభ్యాం పరదోషాంశ్చ దర్శయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే వినయాధికారికే ప్రథమాధికరణే చతుర్దోశోఽధ్యాయః,
పరవిషయే కృత్యాకృత్యపక్షోపగ్రహః.

వ్యా. శత్రురాజ్యాలలో ఉన్న కృత్యులను సామదానోపాయాలచేత తన వైపు త్రిప్పుకోవాలి. అకృత్యులను భేదదండోపాయాలచేత తన వైపు త్రిప్పుకోవాలి. శత్రువులో ఉన్న దోషాలను వాళ్లకి చూపుతూ ఉండాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో వినయాధికారికమైన ప్రథమాధికరణంలో పరరాజ్యంలో కృత్యాకృత్యపరిగ్రహం అనే పద్నాల్గవ అధ్యాయం సమాప్తం.



అథ పఞ్చదశోఽధ్యాయః

ఏకాదశే ప్రకరణే మన్త్రాధికారః

మూ. 1. కృతస్వపక్షపరపక్షోపగ్రహః కార్యారమ్భాంశ్చిన్తయేత్, మన్త్రపూర్వాః సర్వారమ్భాః.

2. తదుద్దేశః సంవృతః కథానామ్ అనిఃస్రావీ, పక్షిభిరపి అనాలోక్యః స్యాత్. శ్రూయతే శుకశారికాభిర్మన్త్రో భిన్నః శ్వభిః అన్యైశ్చ తిర్యగ్యోనిభిః, తస్మాన్మన్త్రోద్దేశమనాయుక్తో నోపగచ్ఛేత్. ఉచ్ఛిద్యేత మన్త్రభేదీ.

వ్యా. 1. రాజు స్వపక్షపరపక్షాలను గూఢచారుల ద్వారా తన అధీనంలో ఉంచుకుని కార్యముల ప్రారంభాలను గూర్చి ఆలోచించాలి. ఏ పనైనా ముందుగా బాగా ఆలోచించి ప్రారంభించాలి.

2. ఆలోచనలు చేసే ప్రదేశం అన్ని వైపులా ఆచ్ఛాదించబడి విషయాలు పైకి వెళ్లని విధంగా ఉండాలి. పక్షులు కూడా చూడజాలని విధంగా ఉండాలి. మంత్రం (ఆలోచించిన విషయం) చిలకలు, గోరింకలు, కుక్కలు మొదలైన తిర్యగ్జంతువుల ద్వారా పైకి తెలిసిపోయి నట్లు వింటున్నాం కదా? అందుచేత అనుమతి లేనివాడు ఎవడూ కూడా మంత్రం జరిగే ప్రదేశానికి వెళ్లకూడదు. మంత్రాన్ని పైకి చెప్పిన వానిని చంపివేయాలి.

మూ. మన్త్రభేదో హి దూతామాత్యస్వామినామిఙ్గితాకారాభ్యామ్. ఇఙ్గితమన్యథావృత్తిః. ఆకృతిగ్రహణమాకారః.

వ్యా. దూతలయొక్క, అమాత్యులయొక్క, ప్రభువుయొక్క ఇంగితంచేత, ఆకారంచేత మంత్రం పైకి తెలిసిపోతుంది. స్వాభావిక మైనదానికంటె విలక్షణంగా ఉండే చేష్ట 'ఇంగితం'. స్వాభావికమైన ఆకారంకంటె భిన్న మైన ఆకారాన్ని (ముఖాదులందు) గ్రహించడం 'ఆకారం', ముఖం రంగు మారిపోవడం మొదలైనది.

మూ. తస్య సంవరణమ్, ఆయుక్తపురుషరక్షణమ్ ఆకార్యకాలాదితి. తేషాం హి ప్రమాదమదసుప్తప్రలాపకామాదిరుత్సేకః, ప్రచ్ఛన్నః, అవమతో వా మన్త్రం భినత్తి. తస్మాత్ రక్షేన్మన్త్రమ్.

వ్యా. పని పూర్తి అయేవరకు ఇంగితాకారాలను కప్పిపుచ్చాలి; మంత్రకోసం పిలిచిన అధికారుల మీద ఒక కన్నువేసి ఉండాలి. ఎందుచేత ననగా - పొరబాటుచేత గాని, మద్యమదంచేత గాని, నిద్రలో కాని వాళ్లు చేసే పేలాపన, కామాదుల ఉద్రేకమూ, ఆ ప్రదేశంలో దాగి ఉన్నవాడు, వీడి కేమి తెలియదులే అనుకొని నిర్లక్ష్యంచేసిన, అక్కడనే ఉన్నవాడు మంత్రాన్ని పైకి తెలిసిపోయే టట్లు చేస్తారు. అందువలన మంత్రాన్ని బాగా రక్షించాలి.

మూ. మన్త్రభేదో హ్యయోగక్షేమకరో రాజ్ఞః, తదాయుక్తపురుషాణాం చ. తస్మాద్గుహ్యామేకో మన్త్రయేత్ ఇతి భారద్వాజః. మన్త్రిణామపి మన్త్రిణో భవన్తి, తేషామప్యన్యే. సైషా మన్త్రిపరంపరా మన్త్రం భిన్నత్తి.

వ్యా. మంత్రం పైకి తెలిసిపోవడం రాజుయొక్క, రాజు నియ◌ంచిన అధికారుల యొక్క యోగక్షేమాలకు ◌ఘాతం కలిగిస్తుంది. అందువలన రహస్య ◌షయాన్ని గూర్చి (రాజు) ఒక్కడే ఆలోచన చెయ్యాలి అని భరద్వాజుడు అన్నాడు.

ఎందుచేతననగా - మంత్రులకు కూడా మంత్రులుంటారు. వాళ్లకి మరికొందరు మంత్రులు. ఈ ◌ధంగా ఏర్పడిన మంత్రి పరంపర మంత్రం పైకి తెలిసిపోయేటట్లు చేస్తుంది.

శ్లో. తస్మాన్నాస్య పరే ◌ద్యుః కర్మ కించిచ్చికీర్షితమ్,

ఆరభ్ధారస్తు జానీయురారబ్ధం కృతమేవ వా.

వ్యా. "అందువలన రాజు చేయదలచుకున్న ఏ పనీ కూడా ఇతరులకు తెలియకూడదు. (నిర్ణయం అయిన తరువాత) ఆ పని ప్రారంభించే అధికారులు ఆ ప్రారంభించిన పనిని గూర్చిగాని, లేదా పూర్తి అయిన పనిని గూర్చి గాని తెలుసుకునేటట్లు ఉండాలి." అనగా పని ప్రారంభించిన తరవాత అధికారులకు చివరికి సాధించవలసింది ఏదో తెలిస్తే తెలియవచ్చు. ఒకప్పుడు ఆ పని పూర్తి అయిన పిమ్మటనే ఆ ◌షయం తెలియవచ్చు అని భావం.

మూ. నైకస్య మన్త్రసిద్ధిరస్తీతి ◌శాలాక్షః, ప్రత్యక్షపరోక్షానుమేయా హి రాజవృత్తిః. అనుపలబ్ధస్య జ్ఞానమ్, ఉపలబ్ధస్య నిశ్చయబలాధానమ్, అర్థద్వైధస్య సంశయచ్ఛేదనమ్, ఏకదేశదృష్టస్య శేషోపలబ్ధిరితి మన్త్రిసాధ్యమేతత్. తస్మాత్. తస్మాత్ బుద్ధివృద్ధైః సార్థమాసీత మన్త్రమ్.

వ్యా. ఒక్కనికి మంత్రసిద్ధి ఉండదు అని ◌శాలాక్షుడు. అనగా రాజు ఒక్కడే కూర్చొని ఆలోచన చేస్తే ◌షయం సరిగా నిర్ణయించడానికి శక్యం కాదు అని అర్థం. ఎందుచేతననగా రాజ వ్యవహారం ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, అనుమేయంగాను (ఊహించవలసినదిగాను) మూడు ◌ధాలుగా ఉంటుంది.

తెలియని దానిని తెలుసుకోవడం, తెలుసుకున్నదానికి ఇది ఇంతే అని నిశ్చయరూపమైన బలాన్ని ఇవ్వడం, అర్థద్వైధం(◌షయంలో రెండు పక్షాలు) కలిగినప్పుడు సంశయాన్ని ఛేదించడం, కొంతవరకు తెలిసినదాని ◌గిలిన అన్ని అంశాలూ తెలుసుకోవడం ఇ◌ మంత్రం చేతనే సాధ్యములు అవుతాయి. అందుచేత బుద్ధివృద్ధులతో (పరిణతమైన బుద్ధికలవాళ్లతో) మంత్రం కోసం కూర్చోవాలి.

శ్లో. న కంచిదవమన్యేత సర్వస్య శృణుయాన్మతమ్,
బాలస్యాప్యర్థవద్ వాక్యముపయుఞ్జీతః.
వ్యా. పండితుడు (తెలివైనవాడు) ఎవరినీ అవమానించకూడదు. అందరి మతాన్నీ (అభిప్రాయాన్నీ) ◌నాలి. అర్థం ఉన్నట్లయితే చిన్న పిల్లవాని మాటకూడా ఉపయోగించాలి (స్వీకరించాలి).

మూ. ఏతన్మన్త్రజ్ఞానం, నైతన్మన్త్రరక్షణ◌తి పారాశరాః, యదస్య కార్యమభిప్రేతం తత్ప్రతిరూపకం మన్త్రిణఃపృచ్ఛేత్ - కార్య◌దమేవమాసీత్, ఏవం వా యది భవేత్ తత్ కథం కర్తవ్య◌తి. తే యథా బ్రూయుః తత్ కుర్యాత్, ఏవం మన్త్రోపలబ్ధిః సంవృతిశ్చ భవతీతి.

వ్యా. ఇది మంత్రం తెలుసుకోవడం అవుతుంది కాని మంత్రరక్షణం కాజాలదు అని పరాశరమతం అంగీకరించే పరాశరులు అంటారు. (మరి రాజు ఏ◌ు చేయాలనగా) తన కార్యం ఏది ఉన్నదో దానితో సమానమైన కార్యం ఒకటి చెప్పి మంత్రుల్ని - "పూర్వం ఇటువంటి కార్యం ఇలా జరిగింది. ఇది ఇలా అయితే ఏ◌ు చేయడం మంచిది?" అని

ప్రశ్నించాలి. వాళ్లు ఎలా చెపితే అలా చెయ్యాలి. ఈ ిధంగా చేయడంవల్ల మంత్రమూ (మంత్రుల ఆలోచనా) లభిస్తుంది. అది రహస్యంగా కూడా ఉంటుంది. (అని పరాశరుల అభిప్రాయం).

మూ. నేతి పిశునః. మన్త్రిణో హి వ్యవహితమర్థం వృత్తమవృత్తం వా పృష్టమ్ అనాదరేణ బ్రువన్తి, ప్రకాశయన్తి వా. స దోషః. తస్మాత్కర్మసు యే యేష్వభిప్రేతైః సహ మన్త్రయేత్. తైర్మన్త్రయమాణో హి మన్త్రబుద్ధింగుప్తిం చ లభతే ఇతి.

వ్యా. ఇది సరియైన పద్ధతికాదు అంటాడు పిశునుడు. ఎప్పుడో పూర్వం జరిగిపోయినదో ఎప్పుడో జరగబోయేదో ిషయాన్ని గూర్చి అడిగితే మంత్రులు పెద్ద ఆదరం చూపకుండా ఏదో చెప్పివేస్తారు, లేదా రాజు అడిగిన దానిని నలుగురికీ తెలిపేస్తారు. ఈ పద్ధతిలో ఉన్న దోషం ఇదే. అందుచేత రాజు ఏ పనులలో ఎవరు ఉపయోగిస్తారు అని అనుకుంటాడో వాళ్లతో ఆలోచించాలి. వాళ్లతో ఆలోచించే పక్షంలో మంత్రజ్ఞానమూ లభిస్తుంది. అనగా సరియైన ఆలోచనా దొరుకుతుంది. ఆ మంత్రం సురక్షితంగానూ ఉంటుంది.

మూ. నేతి కౌటిల్యః. అనవస్థా హ్యేషా. మన్త్రిభిఃత్రిభిః చతుర్భిర్వా మన్త్రయేత. మన్త్రయమాణో హ్యేకేన అర్థకృచ్ఛ్రేషు నిశ్చయం నాధిగచ్ఛేత్. ఏకశ్చ మన్త్రీ యథేష్ట మనవగ్రహః చరతి. ద్వాభ్యాం మన్త్రయమాణో ద్వాభ్యాం సంహతాభ్యామ్ అవగృహ్యతే; ిగృహీతాభ్యాం ినాశ్యతే, త్రిషు చతుర్షువా నైకాస్తం కృచ్ఛ్రేణోపపద్యతే మహాదోషమ్, ఉపపన్నం తు భవతి తతః పరేషు కృచ్ఛ్రేణ అర్థనిశ్చయో గమ్యతే, మన్త్రో వా రక్ష్యతే.

వ్యా. ఈ పద్ధతి సరియైనది కాదు అంటాడు కౌటిల్యుడు, దీనివల్ల అనవస్థ ఏర్పడుతుంది. అనగా - రాజు నిర్వహించవలసిన కార్యాలు అనేకం ఉంటాయి. ఒక్కొక్క కార్యాన్ని వేరువేరు మంత్రులతో ఆలోచించడం ప్రారంభిస్తే ఆ మంత్రుల సంఖ్యకు ఒక నియమం ఉండదు.

ఏ కార్యాన్ని గూర్చి ఎవరితో ఆలోచించాలి అనేది కూడా ఒక్కొక్కప్పుడు తేలదు. అందుచేత (రాజు అన్ని కార్యాలూ కూడా) ముగ్గురు మంత్రులతో కాని నలుగురు మంత్రులతో కాని ఆలోచించాలి. కష్టమైన ిషయాలలో ఒక్క మంత్రితో మాత్రమే ఆలోచిస్తే నిర్ణయానికి రాజాలడు. మంత్రి ఒక్కడే అయితే అతడు ఏ అడ్డూ లేక ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తాడు.

ఇద్దరితో ఆలోచించే రాజును ఆ ఇద్దరూ ఒకరితో ఒకరు కలిస్తే తమ చెప్పుచేతలలో పెట్టుకుంటారు, వాళ్ళిద్దరికీ ఒకరితో ఒకరికి పడకపోతే రాజును నశింపచేస్తారు. ముగ్గురు లేదా నలుగురు మంత్రులు ఉంటే మహాదోష హేతువైన (గొప్ప ఆపదకు దారితీసే) రాజావగ్రహణం మొదలైనది తప్పకుండా జరుగుతుంది అనే మాట ఉండదు.

అనగా ఇద్దరు మంత్రులు మాత్రమే ఉన్నప్పుడు జరిగే అపాయం ముగ్గురున్నా నలుగురున్నా కూడ జరగవచ్చును కాని దానికి అవకాశం తక్కువగా ఉంటుంది అని అర్థం. అది జరుగుతే అతికష్టంీద జరుగుతుంది. ఉపపన్నం మాత్రం అవుతుంది. అనగా ముగ్గురు, నలుగురు మంత్రులున్నా కూడ మహాదోషం జరగడానికి అవకాశం లేకపోలేదు. మంత్రులు అంతకంటే ఎక్కువమంది ఉంటే అతికష్టం ీద కాని కార్యనిశ్చయం జరగదు; మంత్రరక్షణం కూడా కష్టమే.



మూ. దేశకాలకార్యవశేన త్వేకేన సహ ద్వాభ్యామేకో వా యథా సామర్థ్యం మన్త్రయేత.

వ్యా. అయితే దేశాన్ని పట్టి, పని తొందరను పట్టీ ఒక మంత్రితోగాని, ఇద్దరితో గాని, తాను ఒకడే కాని, ఆ మంత్రులకు, తనకు ఉన్న సామర్థ్యాన్ని అనుసరించి ఆలోచన జరపాలి.

మూ. కర్మణామ్ ఆరమ్భోపాయః, పురుషద్రవ్యసంపత్, దేశకాల ిభాగః, ినిపాతప్రతీకారః, కార్యసిద్ధిః ఇతి పఞ్చాఙ్గో మన్త్రః. తానేకైకశః పృచ్ఛేత్ సమస్తాంశ్చ. హేతుభిశ్చైషాం మతిప్రివేకాన్ ిద్యాత్. అవాప్తార్థః కాలం నాతిక్రామయేత్. న దీర్ఘకాలం మన్త్రయేత, న చ తేషాం పక్ష్యైః యేషామపకుర్యాత్.

వ్యా. ఆయా పనులు ఆరంభించడానికి ఉపాయం, పురుషసంపద, ద్రవ్యసంపద (అనగా ఆ పనులు సాధించగలిగిన పురుషబలం, కావలసిన వస్తువుల సమృద్ధి), ఏ దేశంలో ఏ కాలంలో ఏ పని చెయ్యాలి అనే దేశిభాగాల ిభాగాలు, పనులు ప్రారంభించి చేస్తూండగా వచ్చే అపాయాలకి ప్రతిక్రియ, కార్యాన్ని సాధించడం - ఇది ఐదు అంగాలు గల మంత్రం. అనగా కర్మారంభోపాయాదులు మంత్రానికి ఉన్న అంగాలు (aspects).

ఆ మంత్రులలో ఒక్కొక్కరితోనూ సంప్రదించాలి; అందరితో కలిసీ సంప్రదించాలి. వాళ్ల మతభేదాలకి కారణాలు కూడా తెలుసుకోవాలి. ిషయం నిశ్చయించిన తరవాత కాలం దాటబెట్టకూడదు. (వెంటనే చర్య తీసుకోవాలి). చాలా సేపు మంతనాలు చేస్తూనే ఉండకూడదు. ఎవరికైతే అపకారం చేయమన్నాడో వాళ్ల పక్షానికి చెందినవాళ్లతో మంతనాలు చేయగూడదు.

మూ. 1. మన్త్రిపరిషదం ద్వాదశామాత్యాన్ కుర్వీతేతి మానవాః.
2. షోడశేతి బార్హస్పత్యాః
3. ింశతిమ్ ఇత్యౌశనసాః.
4. యథాసామర్థ్యమ్ ఇతి కౌటిల్యః.

వ్యా. 1. పన్నెండుగురు మంత్రులున్న మంత్రిపరిషత్తును నియిుంచాలని.....
2. పదహారుగురు ఉండాలని బార్హస్పత్యులు.
3. ఇరవైమంది ఉండాలని ఔశనసులు.
4. పని నిర్వహించే వాళ్ల సామర్థ్యాన్ని పట్టి (సంఖ్యానియమం లేకుండా) మంత్రులను నియిుంచాలని కౌటిల్యుడు.

మూ. తే హ్యస్య స్వపక్షం పరపక్షం చ చిన్తయేయుః. అకృతారమ్భమ్, ఆరబ్ధానుష్ఠానమ్, అనుష్ఠితిశేషమ్, నియోగసంపదం చ కర్మణాం కుర్యుః. ఆసన్నైః సహ కార్యాణి పశ్యేత్, అనాసన్నైః సహ పత్రసంప్రేషణేన మన్త్రయేత. ఇన్ద్రస్య హి మన్త్రిపరిషద్ ఋషీణాం సహస్రమ్. స తచ్చక్షుః. తస్మాదిన్ద్రం ద్వ్యక్షం సహస్రాక్షమాహుః.

వ్యా. ఆ మంత్రులు తమ రాజ్యానికి సంబంధించిన ిషయాలు శత్రురాజ్యానికి సంబంధించిన ిషయాలు కూడా ఆలోచిస్తూ ఉండాలి. చేయని (చేయవలసిన) పని ప్రారంభించాలి. ప్రారంభించిన పని జరిపించాలి. చేసినదానికి మెరుగులు దిద్దాలి. నియోగసంపదను అనగా ఆ యా కర్మలు నిర్వహించే కార్యాలయాల కార్యాలలో సుసంపన్నత్వాన్ని సాధించాలి.

దగ్గరగా ఉన్న మంత్రులతో కలిసి కార్యాలను గూర్చి ఆలోచన జరపాలి. దూరంగా ఉన్న మంత్రులతో లేఖల ద్వారా మంతనాలు చెయ్యాలి. ఇంద్రుని మంత్రిపరిషత్తులో వెయ్యిమంది ఋషులు వుంటారు. వాళ్లే ఇంద్రునికి కళ్లు. అందుచేతనే ఇంద్రుడికి రెండు కళ్లు మాత్రమే ఉన్నా సహస్రాక్షుడు (వేయి కళ్లు ఉన్నవాడు) అని అంటారు.

మూ. ఆత్యయికే కార్యే మన్త్రిణః మన్త్రిపరిషదం చాహూయ బ్రూయత్. తత్ర యద్ భూయిష్ఠాః కార్యసిద్ధికరం వా బ్రూయుః తత్ కుర్యాత్. కుర్వతశ్చ-

శ్లో. నాస్య గుహ్యం పరే ిద్యుశ్ఛిద్రం ిద్యాత్ పరస్య చ,
గూహేత్ కూర్మ ఇవాఙ్గాని యత్ స్యాత్ ివృతమాత్మనః.

యథా హ్యశ్రోత్రియః శ్రాద్ధం న సతాం భోక్తుమర్హతి,
ఏవమశ్రుతశాస్త్రార్థో న మన్త్రం శ్రోతుమర్హతి.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే పఞ్చదశోఽధ్యాయః మన్త్రాధికారః.

వ్యా. ఆలస్యం చేయడానికి ీలులేని తొందర పని ఏర్పడ్డప్పుడు మంత్రుల్నీ, మంత్రిపరిషత్తునూ పిలిచి వాళ్లకి చెప్పాలి. వాళ్లల్లో చాలామంది చెప్పినదానిని లేదా కార్యసిద్ధికి ఉపకరించేదానిని చెయ్యాలి. ఈ ిధంగా పనులు చేస్తూండగా- "తన రహస్యాలు శత్రువులకు తెలియకూడదు. శత్రువుల లోపాలు తెలుసుకుంటూ ఉండాలి.

తన అంగం (రాజ్యానికి సంబంధించిన ిషయం) ఏదైనా బైటపడినట్లయితే దానిని తాబేలు తన అవయవాలను తనలోనికి లాగికొన్నట్లుగా రహస్యంగా ఉండేటట్లు చేసుకోవాలి".

"సత్పురుషుల ఇంట్లో శ్రాద్ధాన్ని భుజించడానికి శ్రోత్రియుడు కానివానికి ఎలా అర్హత లేదో అదే ిధంగా శాస్త్రార్థం ిననివానికి, అనగా అర్థశాస్త్రం అభ్యసించనివానికి, మంత్రాన్ని ినే అర్హత లేదు".

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో, ినయాధికారికమైన మొదటి అధికరణంలో మంత్రాధికారం అనే పదిహేనవ అధ్యాయం సమాప్తం.

37

అథ షాడశోఽధ్యాయః ద్వాదశే ప్రకరణే దూతప్రణిధిః

మూ. ఉద్ధృతమన్త్రో దూతప్రణిధిః. అమాత్యసంపదోపేతో నిసృష్టార్థః. పాదగుణహీనః పరిిుతార్థః. అర్ధగుణహీనః శాసనహరః.

వ్యా. మంత్రం నిశ్చిత మైన తరవాత దూతల ప్రయోగం జరగాలి. అమాత్యులకు ఉండే గుణసంపద అంతా ఉన్న దూత "నిసృష్టార్థుడు" అనగా కార్యభారం అంతా అతని ీద ిడిచివేయవచ్చునని అర్థం.

నాల్గవవంతు గుణాలు తక్కువ ఉన్నవాడు "పరిిుతార్థుడు", (పరిిుతమైన ప్రయోజనం కలవాడు, అనగా కొంతవరకే అతనికి కార్యభారం అప్పగించాలి). సగం గుణాలు లేనివాడు "శాసన హరుడు" అనగా రాజు పంపే వార్తలు తీసికొని వెళ్లడానికి మాత్రమే తగినవాడు.

మూ. సుప్రంహిత యానవానపురుషపరివావః ప్రతిష్ఠేత. "శాసనమేవం వాచ్యః పరః, స వక్ష్యత్యేవమ్, తస్యేదం ప్రతివాక్యమ్, ఏవమతిసంధాతవ్యమ్" ఇత్యధీయానో గచ్ఛేత్. అటవ్యన్తపాలపురరాష్ట్ర ముఖ్యైశ్చ ప్రతిసంసర్గం గచ్ఛేత్. అనీకస్థాన యుద్ధప్రతిగ్రహాపసారభూిురా త్మనః పరస్య చావేక్షేత. దుర్గరాష్ట్రప్రమాణం సారవృత్తి గుప్తిచ్ఛిద్రాణి చోపలభేత.

వ్యా. దూత యానాలు (బళ్లు పల్లకీలు మొదలైనం), వాహనాలు (గుఱ్ఱాలు మొ.), పురుషులు, పరివాపమూ (శయ్యాస్తరణాదిసామాగ్రి) బాగా ఏర్పాటుచేసికొని బయలుదేరాలి. (లేదా 'పురుష పరివాపం' అనగా, కూడా వచ్చే నౌకర్ల సముదాయం (Retinue). "శత్రువు దగ్గరకు వెళ్లి మన రాజుగారి శాసనాన్ని (వార్తను) ఈ ిధంగా చెప్పాలి. అప్పుడు అతడు అలా అంటాడు; దానికి నా ప్రత్యుత్తరం ఇలా ఉండాలి. అతనిని ఈ ిధంగా మాటలలో ఓడించాలి" అని ఆలోచించుకుంటూ వెళ్లాలి.

దారిలో అటి పాలకులతోను, సరిహద్దులలోని పాలకులతోను, పురప్రధానిధి కారులతోను, రాష్ట్ర ప్రధానధికారులతోను ప్రతిసంసర్గం (సంబంధం - (contact) పెట్టుకోవాలి. తనకూ (తన రాజుకు) శత్రువుకూ

ఉపయోగించే, సైన్యాన్ని నిలపడానికి, యుద్ధానికీ, ప్రతిగ్రహానికీ (సైన్యాన్ని నిలవ ఉంచడానికీ - to keep & reserve), అపసారానికీ (వెనుకకు మరలిపోవడానికి - to retreat) తగిన ప్రదేశాలు చూడాలి. (శత్రువు యొక్క) దుర్గరాష్ట్రాల ప్రమాణాన్నీ, సారాన్నీ (శక్తినీ - strong point), అక్కడి ప్రజల జీవిత విధానాన్నీ, రక్షణ విధానాన్నీ, లోపాలనూ తెలుసుకోవాలి.



మూ. పరాధిష్ఠానమనుజ్ఞాతః ప్రవిశేత్. శాసనం చ యథోక్తం బ్రూయాత్ ప్రాణాబాధేఽపి

దృష్టే. పరస్య వాచి, వక్త్రే, దృష్ట్యాం చ ప్రసాదం, వాక్యపూజనమ్, ఇష్టపరిప్రశ్నమ్, గుణకథాసంగమ్, ఆసన్నమాసనమ్, సత్కారమ్, ఇష్టేషు స్మరణమ్, విశ్వాసగమనం చ లక్షయేత్ తుష్టస్య; విపరీతమతుష్టస్య. తం బ్రూయాత్- "దూతముఖా వై రాజానః త్వం చాన్యే చ. తస్మాదుద్యతేష్వపి శస్త్రేషు యథోక్తం వక్తారః తేషామన్తావసాయినోఽప్యవధ్యాః, కిమఙ్గ పునర్బ్రాహ్మణాః, పరస్యైతద్వాక్యమ్; ఏష దూతధర్మః ఇతి.

వ్యా. అనుజ్ఞ ఇచ్చిన తరవాతనే శత్రువు ఇంట్లోకి వెళ్లాలి. ప్రాణాలకి ఆబాధ (అపాయం - danger) కలుగుతుందని కనబడుతూన్నప్పుడు కూడా శాసనాన్ని తన ప్రభువు ఎలా చెప్పాడో అలాగే చెప్పాలి.

ఆ శత్రురాజు (తన విషయంలో) తుష్టుడై (సద్బుద్ధి కలవాడై pleased) ఉన్నప్పుడు అతని మాటలలోను, ముఖంలోను, చూపులోనూ ఉన్న ప్రసాదాన్నీ (నిర్మలత్వాన్నీ graciousness), మాటలతో చేసిన ఆదరాన్నీ, ఇష్టమైనదానిని గూర్చి ప్రశ్నించడాన్నీ, (తన ప్రభువుయొక్క) గుణాలను పేర్కొనడంలో ఆసక్తినీ, (తనకు) దగ్గరగా ఆసనం ఇవ్వడాన్నీ, సత్కారాన్నీ, ఇష్ట విషయాలు స్మరించడాన్నీ), విశ్వసించడాన్నీ గుర్తించాలి. ఆ శత్రురాజు తుష్టుడు కానప్పుడు పైకి చెప్పిన దానికి విరుద్ధంగా ఉండే అతని ప్రవర్తనను పరిశీలించాలి.

అనగా ఆ రాజు ప్రవర్తనను పట్టి అతనికి తన ప్రభువు విషయంలో ఎలాంటి భావం ఉందో తెలుసుకోవాలి అని అర్థం. "నీకు, ఇతరరాజులకీ కూడా దూతలే ముఖం. అందుచేత చంపడానికి ఆయుధం ఎత్తినప్పుడు కూడా తమ ప్రభువు చెప్పినది చెప్పినట్లు తెలిపే దూతలలో అంత్యజుల్ని కూడా చంపకూడదు; ఇంక బ్రాహ్మణుల మాట చెప్పాలా! ఇవి ఇతరుల (ఆ దేశం రాజు చెప్పిన) మాటలు. ఇది దూతధర్మం" అని అతుష్టుడుగా కనబడిన శత్రురాజుతో చెప్పాలి.

మూ. వసేదవిసృష్టః, పూజయా నోత్సిక్తః, పరేషు బలిత్వం న మన్యేత. వాక్యమనిష్టం సహేత. స్త్రియః పానం చ వర్జయేత్. ఏకః శయీత. సుప్తమత్తయోర్హి భావజ్ఞానం దృష్టమ్. కృత్యపక్షోపజాపమ్, అకృత్యపక్షే గూఢప్రణిధానమ్, రాగాపరాగౌ, భర్తరి రన్ధ్రం చ ప్రకృతీనాం, తాపసవైదేహక వ్యఞ్జనాభ్యాముపలభేత, తయోరన్తేవాసిభిః చికిత్సకపాషాణ్డవ్యఞ్జనోభయ వేతనైర్వా. తేషామసంభాషాయాం యాచకమత్తోన్మత్త సుప్తప్రలాపైః, పుణ్య స్థానదేవగృహచిత్రలేఖ్యసంజ్ఞాభిర్వా చారముపలభేత. ఉపలబ్ధస్యోప జాపముపేయాత్. పరేణ చోక్తః స్వాసాం ప్రకృతీనాం పరిమాణం నాచక్షీత. సర్వం వేద భవానితి బ్రూయాత్; కార్యసిద్ధికరం వా.

వ్యా. (పరరాజ్యానికి వెళ్లిన దూత) ఆ రాజు తిరిగి వెళ్లమనే వరకు అక్కడనే ఉండాలి. అక్కడ తనకు లభించిన ఆదరానికి పొంగిపోకూడదు. శత్రువుల మధ్య తానేదో ఎక్కువ బలం ఉన్నవాడని అనుకొనకూడదు. అనిష్టమైన మాటలు ఎవరైనా పలికినా సహించాలి, స్త్రీలను,

మద్య పానాన్నీ వర్జించాలి. ఒంటరిగా శయనించాలి. ఎందుచేతననగా నిద్రపోతూన్నవాళ్ల భావాలు, మత్తులో ఉన్నవాళ్ల భావాలు ఇతరులకు తెలిసిపోవడం అనేది చూస్తున్నాం.

శత్రుదేశంలోని కృత్యపక్షం, వాళ్ల ◌షయంలో ఉపజాపాన్నీ (గూఢచారి చర్య, లేదా రెచ్చగొట్టడం), అకృత్యపక్షంలో గూఢచారులను ప్రయోగించడాన్నీ, ప్రకృతులకు వాళ్ల రాజు ◌షయంలో భక్తినీ, భక్తి లేకపోవడాన్నీ, ఆ ప్రకృతులలో ఉండే రంధ్రాలను (లోపాలను) తాపసుల వేషంలోను, వైదేహక వేషంలోనూ (ఈ శత్రుదేశంలో ఉంటూన్న) తమ గూఢచారులనుండి తెలుసుకోవాలి.

లేదా ఆ తాపస వైదేహ కవ్యంజనుల దగ్గర పని చేసే వాళ్లనుండి (అంతేవాసులు) గాని, వైద్యుల వేషంలోను, పాషండుల (నాస్తికుల) వేషంలోను ఉన్న ఉభయ వేతనాలనుండి గాని తెలుసుకోవాలి. వాళ్లతో మాటలాడడం కుదరని పక్షంలో యాచకులు, ఉన్మత్తులు, మత్తులు (మద్యమదంలో ఉన్నవాళ్లు), నిద్రపోతూన్నవాళ్లూ పేలే పేలాపనలనుండి గాని (తమ గూఢచారులందరూ అప్పుడప్పుడు కలవడానికి ◌లైన ప్రదేశాలైన) పుణ్యస్థానాలలోను, దేవాలయాలలోను ( ఆ గూఢచారులు) వ్రాసిన చిత్తరువులు, లిపులు - ◌టివల్ల తెలిసే సంజ్ఞల (గుర్తులు codes) సహాయంచేత చారాన్ని (రహస్యవృత్తాంతాన్ని) సేకరించాలి.

చారం తెలిసిన తరవాత తగు◌ధమైన ఉపాయాలచేత ప్రజలను రెచ్చగొట్టాలి. శత్రువు అడిగినా తన ప్రకృతుల పరిమాణాన్ని (సంఖ్యాబలాదికాన్ని) చెప్పకూడదు. "తమరికి తెలియనిది ఏమున్నది" అనాలి. లేదా కార్యసిద్ధి కలిగే ◌ధంగా చెప్పాలి.

మూ. కార్యస్య సిద్ధౌ ఉపరుధ్యమానః తర్కయేత్ - "కింభర్తుర్మే వ్యసనమాసన్నం పశ్యన్, స్వం వా వ్యసనం ప్రతికర్తుకామః, పార్ష్ణిగ్రాహాసారౌ అన్తఃకోపమ్ ఆట◌కం వా సముత్థాపయితుకామః, ◌త్రమాక్రన్దం వా వ్యాపాదయితుకామః, స్వం వా పరతో ◌గ్రహమ్ అన్తఃకోపమాట◌కం వా ప్రతికర్తుకామః, సంసిద్ధం మే భర్తుర్యాత్రాకాలమభిహన్తుకామః, సస్యకుప్యపణ్యసంగ్రహం దుర్గకర్మ బలసముత్థానం వా కర్తుకామః, స్వసైన్యానాం వా వ్యాయామదేశకాలావాకాంక్షమాణః, పరిభవప్రమాదాభ్యాం వా సంసర్గానుబన్ధార్థీ వా మాముపరుణద్ధి" ఇతి. జ్ఞాత్వా వసేదపసరేద్వా. ప్రయోజనమవేక్షేత వా. శాసనమనిష్టముక్త్వా బన్ధవధభయాద ◌సృష్టో◌ప్యపగచ్ఛేత్. అన్యథా నియమ్యేత.

వ్యా. తాను వచ్చిన పని సిద్ధించడం ◌షయంలో శత్రురాజు ఆలస్యం చేస్తూ తనను తిరిగి వెళ్లకుండా అక్కడనే నిలిపేసినప్పుడు ఆ దూత ఇలా ఆలోచించుకోవాలి. "ఇతడు నా ప్రభువుకు స◌పంలోనే ఏదో ఆపద రానున్నదని తెలుసుకొన్నాడా, లేదా తనకు రానున్న వ్యసనానికి ప్రతిక్రియ చేసుకొనదలచుచున్నాడా, లేదా నా ప్రభువుకు వ్యతిరేకంగా పార్ష్ణిగ్రాహుణ్ణీ (స్వా◌కి-తన-ప్రభువుకు- శత్రువైన శత్రు◌త్రుడు పార్ష్ణిగ్రాహుడు) ఆసారుణ్ణీ (శత్రు◌త్రుని ◌త్రుడు) రెచ్చగొట్టదలచుచున్నాడా, లేదా రాజ్యంలో అంతఃకలహాలు సృష్టించడం కోసం ప్రయత్నిస్తున్నాడా, లేదా ఆట◌క ప్రభువును రెచ్చగొట్టదలచుచున్నాడా, ◌త్రుణ్ణి (నా స్వా◌కి ముందున్న ◌త్రుణ్ణి) గాని ఆక్రందుణ్ణి (వెనుక ఉన్న ◌త్రుణ్ణి) గాని చంప ప్రయత్నిస్తున్నాడా, లేదా మరొక శత్రువుతో తన కున్న ◌రోధానికి, లేదా తన రాజ్యంలో అంతఃకోపానికి (లోపల తిరుగుబాటుకి) లేదా ఆట◌క ప్రభువుకు ప్రతిక్రియ చేయదలుస్తున్నాడా, లేదా అంతా సిద్ధంగా ఉన్న నా స్వా◌యొక్క యుద్ధయాత్రాకాలానికి అడ్డుతగలాలని అనుకొంటున్నాడా, లేదా సస్యసంగ్రహమూ, కుప్య (అరణ్యధనం) సంగ్రహం, వణ్య(ఇతరవస్తువులు) సంగ్రహమూ, లేదా దుర్గకర్మ(దుర్గనిర్మాణం), బలసముత్థానం (సైన్యాన్ని స◌కరించడం) చేయాలని అనుకుంటున్నాడా?

తన సైన్యాల వ్యాయామానికి (సైన్యప్రయోగానికి) తగిన దేశ కాలాలకోసం నిరీక్షిస్తున్నాడా, లేదా తిరస్కారబుద్ధిచేత నా (పరిభవం Contempt) లేదా అనాదరంచేతనా (ప్రమాద- negligence) లేదా మన స్వా◌తో అ◌చ్ఛిన్నమైన సంబంధం (సంసర్గానుబన్ధ) ఉండాలని కోరుతున్నాడా - నన్నెందుకు తిరిగి వెళ్లనీయడంలేదు?"

ఇలా ఆలోచించి, ◌షయం తెలుసుకొని (అవసరాన్ని పట్టి) అక్కడనే ఉండిపోవాలి లేదా ఎవరికీ తెలియకుండా వెళ్లిపోవాలి. తన స్వా◌కి ఇష్టమైన ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవర్తించాలి. శత్రువుకు ఇష్టం కాని

శాసనాన్ని (తన స్వామి పంపిన వార్తను) తెలిపిన పిమ్మట, బంధ భయమో, వధభయమో ఉంటే అతడు వెళ్లవచ్చునని చెప్పకపోయినా వెళ్ళిపోవాలి. అలా చేయకపోతే బంధింపబడిపోతాడు.

40

శ్లో. ప్రేషణం సంధిపాలత్వం ప్రతాపో మిత్రసంగ్రహః
ఉపజాపః సుహృద్భేదో దణ్డగూఢాతిసారణమ్.
బన్ధురత్నాపహరణం చారజ్ఞానం పరాక్రమః,
సమాధిమోక్షో దూతస్య కర్మ యోగస్య చాశ్రయః.

వ్యా. వార్తలు పంపడం, ఇతర రాజులలో తన స్వామి చేసుకొన్న సంధులను గట్టిచేయడం, తన స్వామి గొప్పతనాన్ని చాటడం, మిత్రుల్ని సంపాదించడం, కృత్యాదుల్ని రెచ్చగొట్టడం, శత్రువుల స్నేహితులలో భేదం కలిగించడం (వాళ్లని విడదీయడం), సైన్యాన్నీ, గూఢ పురుషుల్నీ శత్రురాజ్యంలోనికి ప్రవేశపెట్టడం, శత్రువుల బంధువులను, రత్నాలను (ధనాన్నీ) అపహరించడం, రహస్య సమాచారాలు తెలుసుకోవడం, పరాక్రమం చూపడం, సమాధిని (పూచీ కత్తు కోసం పట్టుకోబడినవాడు ఖైదీ) విడిపించడం, రహస్యమైన ఉపాయాలు పన్నడం - ఇవి దూతలు చేయవలసిన పనులు.

శ్లో. స్వదూతైః కారయేదేతత్ పరదూతాంశ్చ రక్షయేత్,
ప్రతిదూతాపసర్పాభ్యాం దృశ్యాదృశ్యైశ్చ రక్షిభిః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే వినయాధికారికే ప్రథమాధికరణే షోడశోఽధ్యాయః దూతప్రణిధిః.

వ్యా. రాజు ఈ పని అంతా తన దూతల చేత చేయించాలి. ప్రతిదూతలు (దూతలకు ఎదురుగా పంపబడిన దూతలు ), గూఢచారులు, పైకి కనబడే రక్షకభటులు, రహస్యంగా ఉన్న రక్షకభటులు-వీళ్లను ప్రయోగించి శత్రుదూతలు తన రాజ్యంలో చేస్తున్న పనులు కనిపెడుతూ ఉండాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో వినయాధికారికమైన ప్రథమాధికరణంలో 'దూతప్రణిధి' అనే పదహారవ అధ్యాయం సమాప్తం.

అథ సప్తదశోఽధ్యాయః
త్రయోదశే ప్రకరణే రాజపుత్రరక్షణమ్

మూ. రక్షితో రాజా రాజ్యం రక్షత్యాసన్నేభ్యః పరేభ్యశ్చ. పూర్వం దారేభ్యః పుత్రేభ్యశ్చ. దారరక్షణం నిశాన్తప్రణిధౌ వక్ష్యామః.

వ్యా. దగ్గరవాళ్లనుండీ, దూరంగా ఉన్న శత్రువులనుండీ రక్షించబడిన రాజు రాజ్యాన్ని రక్షించగలుగుతాడు. ముందుగా భార్యనుండి, పుత్రులనుండి రాజు తనను రక్షించుకోవాలి. దారరక్షణాన్ని గూర్చి 'నిశాంతప్రణిధి' అనే ప్రకరణంలో చెప్పగలం.

మూ. 1. పుత్రరక్షణమ్ - జన్మప్రభృతి రాజపుత్రాన్ రక్షేత్. కర్కటక సధర్మాణో హి జనకభక్షాః రాజపుత్రాః.
2. తేషామ్ అజాతస్నేహే పితర్యుపాంశుదణ్డః శ్రేయానితి భారద్వాజః
3. నృశంసమదృష్టవధః క్షత్రబీజవినాశశ్చేతి విశాలాక్షః. తస్మాదేకస్థానావరోధః శ్రేయానితి.

వ్యా. 1. రాజు రాజపుత్రుల్ని వాళ్లు పుట్టినది మొదలు రక్షించాలి; అనగా వాళ్లని కనిపెడుతూ ఉండాలి. ఎందుచేతననగా రాజపుత్రులు పీతల వంటివాళ్లు, కన్న వాళ్లనే భక్షించేస్తారు. ిపీత ఈనగానే చచ్చిపోతుందని - దాని పొట్ట చీల్చుకొని పిల్లలు పైకివస్తాయని) అంటారు.

2. "రాజపుత్రులంిద తండ్రికి ప్రేమ కలగక ముందే రహస్యంగా వాళ్లని చంపివేయడం (ఉపాంశుదండం) మంచిది" అని భారద్వాజుని అభిప్రాయం.

3. "చూడబడని వానిని, అనగా ఎటువంటివాడో తెలియని వానిని, చంపడం క్రూరత్వం అవుతుంది. ఇలా చేస్తే క్ష త్రియవంశమే నశిస్తుంది. అందుచేత వాళ్లను ఒక్కచోట నిర్బధించి ఉంచడం మంచిది" అని ిశాలాక్షుడు అంటాడు.

మూ. అహిభయమేతదితి పారాశరాః. కుమారోహి ిక్రమభయాన్మాం పితా రుణద్ధీతి తమేవాఙ్కేకుర్యాత్. తస్మాత్ అన్తపాలదుర్గే వాసః శ్రేయాన్ ఇతి.

వ్యా. "పుత్రుల్ని దగ్గరనే నిర్బంధంలో ఉంచడం పామువల్ల భయంవంటిది, అనగా పాము ఉన్న ఇంట్లో నివసించడం వంటిది. ఎందుచేతననగా "నేను పరాక్రిుస్తాననే భయంచేత నన్ను తండ్రి నిర్బంధంలో ఉంచాడు" అని తెలిసి రాజకుమారుడు దగ్గర ఉండే దానిని (పరాక్రమాన్ని) చేస్తాడు. అందువల్ల రాజ్యం సరిహద్దు పాలించేవాడు ఉండే దుర్గంలో (రాజకుమారుని) నివాసం (అక్కడ నివసింపచేయడం) మంచిది" అని పారాశరుల అభిప్రాయం.



మూ. ఔరభ్రకం భయమేతదితి పిశునః. ప్రత్యాపత్తేర్హి తదేవ కారణం జ్ఞాత్వా అన్తపాలసఖః స్యాత్. తస్మాత్ స్వింషయాదపకృష్టే సామన్తదుర్గే వాసః శ్రేయానితి.

వ్యా. "ఇది గొఱ్ఱెవల్ల కలిగే భయం వంటిది. తాను తిరిగి రాజ్యంలోనికి రావడానికి ఇది ఒక్కటే మార్గం అని తెలుసుకొన్న ఆ రాజపుత్రుడు అంతదుర్గపాలునితో స్నేహం చేసుకొని తండ్రింిద అధికబలంతో తిరగబడతాడు. అందుచేత తన దేశానికి దూరంగా సామంతరాజు దుర్గంలో రాజపుత్రుణ్ణి ఉంచడం మంచిది" అని అంటాడు పిశునుడు(నారదుడు).

ి. గొఱ్ఱెల పోట్లాటలో తన ఎదుట ఉన్న గొఱ్ఱెను గట్టిగా ఢీ కొనడానికి తగిన వేగం పుంజుకోవడం కోసం గొఱ్ఱె చాలా వెనకకి వెళ్ళి అతివేగంగా పరుగెత్తి వచ్చి ఎదుట ఉన్న గొఱ్ఱెను కొడుతుంది. అదే ిధంగా అంతపాలదుర్గంలో రాజ్యానికి దూరంగా ఉన్న రాజకుమారుడు అంతపాలునితో స్నేహం చేసికొని గొప్ప బలంతో వచ్చి తండ్రిని ఎదుర్కొంటాడు అని భావం. ఈ అపాయమే "ఔరభ్రక భయం".

మూ. వత్సస్థానమేతదితి కౌణపదన్తః. వత్సేనేవ హి ధేనుం పితరమస్య సామన్తో దుహ్యాత్. తస్మాన్మాతృబన్ధుషు వాసః శ్రేయానితి.

వ్యా. "కుమారుణ్ణి సామంతరాజు దుర్గంలో ఉంచడం ఆవు దూడను ఒక చోట బంధించి ఉంచడం వంటిది (వత్సస్థానం). లేగదూడను చూపిస్తూ ఆవును పాలు పితికి నట్లు ఆ సామంతరాజు ఈ రాజకుమారుణ్ణి చూపి, అనగా అతనిని పాలిస్తున్నందుకు ప్రతిఫలంగా, వాని తండ్రి దగ్గర (ధనాదికం) పిండుకుంటాడు. అందుచేత రాజకుమారుణ్ణి అతని తల్లి బంధువుల దగ్గర ఉంచడం మంచిది" అని కౌణపదంతుడు అంటాడు.

మూ. ధ్వజస్థానమేతదితి వాతవ్యాధిః. తేన హి ధ్వజేన అదితికౌశికవ దస్య మాతృబాన్ధవా భిక్షేరన్. తస్మాద్ గ్రామ్యధర్మేష్వేనమవసృజేయుః. సుఖోపరుద్ధా హి పుత్రాః పితరం నాభిద్రుహ్యన్తీతి.

వ్యా. "ఇది ధ్వజస్థానం, అనగా ఆ ిధంగా తల్లిబంధువుల వద్ద ఉంచబడిన రాజకుమారుడు ధ్వజం వంటివాడు అవుతాడు. ఏవేవో చూపి అదితికౌశికులు బిచ్చం ఎత్తినట్లు ఈ రాజకుమారుణ్ణి చూపించి ఆ మాతృబంధువులు (సామంతరాజులు, అధికారులూ మొదలైన వాళ్లవద్దనుండి) ధనాదికం తీసుకుంటారు.

అందుచేత రాజు తన కుమారుణ్ణి స్వేచ్ఛగా అన్ని సుఖాలూ అనుభ ంచేటట్లు చెయ్యాలి. సుఖమయ జీవనం ద్వారా ఉపరుద్ధులైన (ఒక చోట నిర్బంధింపబడినట్లు ఉన్న) రాజకుమారులు తండ్రికి ఎదురు తిరగరు" అని వాతవ్యాధి (ఉద్ధవుడు) అంటాడు.

42

ం. కొందరు బిచ్చం ఎత్తుకొనే స్త్రీలు ఆ యా దేవతాప్రతిమలు మోసికొనిపోయి వాటిని చూపిస్తూ బిచ్చం ఎత్తుకొంటారు. వాళ్లు అదితులు. కౌశికుడనగా పాములవాడు. పాములను చూపించి వాటిని ఆడిస్తూ బిచ్చం ఎత్తుకుంటాడు.

అదే ిధంగా రాజకుమారుణ్ణి ధ్వజంగా (జండావలె ముందు నిలిపి) ధనాధులు వసూలు చేస్తారు అని వ్యాఖ్యాతలు వ్రాశారు. "అదితి కౌశికులు" అనేది ఒకిధమైన సాధువుల పేరు అయిఉంటుంది. ీళ్లు కొన్ని దేవుళ్ల బొమ్మలు, వాళ్లకి సంబంధించిన ధ్వజాలు పట్టుకొని తిరుగుతూ యాచిస్తూ ఉంటారు. ఈ దేవుళ్లను చూపడంచేత ఎవరూ కాదనలేరు అని కాంగ్లే అభిప్రాయం.

గ్రామ్యధర్మం అనగా గ్రామాలలో ఏ పనీ పాటూ లేనివాళ్లు స్వేచ్ఛగా తగుల్కొనే తినడం, తాగడం, జూదం ఆడడం, వ్యభిచారం మొదలైన దుర్వ్యసనాలు అని అర్థం.

మూ. జీవన్మరణమేతదితి కౌటిల్యః. కాష్ఠమివ హి ఘుణాజగ్ధం రాజకులమినీతపుత్రమభియుక్తమాత్రం భజ్యేత. తస్మాత్ ఋతుమత్యాం మహిష్యామ్ ఋత్విజః చరుమ్ ఐన్ద్రబార్హస్పత్యం నిర్వపేయుః. ఆపన్న సత్త్వాయాం కౌమారభృత్యో గర్భభర్మణి ప్రజనే చ ియతేత. ప్రజాతాయాః పుత్రసంస్కారం పురోహితః కుర్యాత్. సమర్థం తద్విదో ినయేయుః.

వ్యా. ఈ ిధంగా చెయ్యడం అనగా రాజపుత్రుల్ని స్వేచ్ఛగా భోగాలు అనుభ ంచనీయడం, బ్రతికి ఉండగానే మరణించడం అని కౌటిల్యుని అభిప్రాయం. పురుగులు దొలిచివేసిన కఱ్ఱ వలె. ినీతులు (ిద్యాభ్యాసాదులచేత ినయం నేర్పబడినవారు) కాని రాజపుత్రులు గల రాజవంశం శత్రువులొచ్చి ఆక్రమణం చేసినంతమాత్రంచేతనే ిరిగిపోతుంది.

అందువలన పట్టమహషి ఋతుమతి అయి ఉన్నప్పుడు ఋత్విక్కులు ఐంద్రబార్హస్పత్యమైన అనగా బలాధిష్ఠాత అయిన ఇంద్రుడు, బుద్ధికి అధిష్ఠాత అయిన బృహస్పతీ దేవతలుగా గల, చరువును (పాయసం వంటి హోమద్రవ్యం)సిద్ధం చెయ్యాలి. అనగా ఆ చరువుతో ఇంద్ర బృహస్పతుల అనుగ్రహం కోసం హోమం చెయ్యాలి.

ఆమె గర్భవతి అయినప్పుడు కౌమారభృత్యుడు (శిశువైద్యుడు) గర్భాన్ని సరిగా పోషించడానికీ, అనాయాస ప్రసవానికీ ప్రయత్నం చెయ్యాలి. ఆమె కనిన తరవాత పుట్టిన పుత్రునికి పురోహితుడు (జాతకర్మాది) సంస్కారం చెయ్యాలి. అతడు సమర్థుడైన తరవాత ఆ యా ిద్యలు తెలిసిన ఉపాధ్యాయులు ిద్యలు నేర్పాలి.

మూ. సత్రిణామేకశ్చైనం మృగయాద్యూతమద్యస్త్రీభిః ప్రలోభయేత్ - పితరి ిక్రమ్య రాజ్యం గృహాణేతి. తదన్యః సత్రీ ప్రతిషేధయేత్ ఇత్యాంభీయాః.

వ్యా. "సత్రులలో (secret agents) ఒకడు రాజకుమారుణ్ణి వేట, జూదం, మద్యం, స్త్రీలు-ీటిని చూపి ప్రలోభపెట్టాలి. 'తండ్రిని ఆక్రమించి రాజ్యం లాగుకో' అని ఉపదేశించాలి.

'అలా చేయకూడదు' అని మరొక సత్రి ఉపదేశించాలి" అని అంభిమతానుయాయుల అభిప్రాయం.

43

మూ. మహాదోషమబుద్ధబోధనమితి కౌటిల్యః. నవం హి ద్రవ్యం యేన యేనార్థజాతేన ఉపదిహ్యతే తత్తదాభూషతి; ఏవమ్ అయం నవబుద్ధిః యద్యదుచ్యేత తత్తచ్ఛాస్త్రోపదేశమివాభిజానాతి. తస్మాద్ ధర్మమర్థం చాస్యోపదిశేన్నాధర్మమనర్థం చ.

వ్యా. తెలియనివానికి ఇలాంటివన్నీ తెలియచెప్పడం మహానర్థహేతువు అని కౌటిల్యుని అభిప్రాయం. ఎందుచేత ననగా కొత్త ద్రవ్యం (మట్టికుండ మొదలైనది) దానికి ఏది ఏది పూస్తే దానినే పీల్చుకుంటుంది.

అదే విధంగా కొత్తబుద్ధి (మంచిచెడ్డలు పూర్తిగా తెలియని బుద్ధి) గల ఈ రాజకుమారుడు (ఇతరులు) ఏది చెపితే అదే శాస్త్రోపదేశం వంటిది అని అనుకుంటాడు. అందుచేత వానికి ధర్మాన్నీ, అర్థాన్నీ మాత్రమే ఉపదేశించాలి గాని అధర్మాన్నీ, అనర్థాన్నీ ఉపదేశించకూడదు.

మూ. సత్రిణస్త్వేనం "తవ స్మః" ఇతి వగన్తః పాల్యేయుః. యౌవనోత్సేకాత్ పరస్త్రీషు మనః కుర్వాణమ్ ఆర్యావ్యఞ్జనాభిఃస్త్రీభిరమేధ్యాభిః శూన్యాగారేషు రాత్రావుద్వేజయేయుః. మద్యకామ యోగపానేన ఉద్వేజయేయుః, ద్యూతకామం కాపటకైః పురుషైరుద్వేజయేయుః, మృగయాకామం ప్రతిరోధకవ్యఞ్జనైః స్త్రాసయేయుః, పితరి విక్రమబుద్ధింతథేత్యనుప్రవిశ్య భేదయేయుః - అప్రార్థనీయో రాజా; విపన్నే ఘాతః, సంపన్నే నరకపాతః, సంక్రోశః ప్రజాభిరేకలోష్టవధశ్చేతి.

వ్యా. అయితే సత్రులు "మేము నీ వాళ్లము" అని చెప్పి (అతని దగ్గరనే ఉంటూ) అతనిని పాలించాలి. యౌవనమదంవల్ల అతడు పరస్త్రీలవిషయంలో మోహం చూపుతే ఉత్తమ స్త్రీల వేషాలలో ఉన్న అపవిత్రలైన నీచస్త్రీలను తీసికొని వచ్చి, ఎవరూ లేని ఇళ్లలో రాత్రులందు అతనికి పరస్త్రీ లంటే అసహ్యం కలిగే టట్లు చెయ్యాలి.

మద్యం తాగాలని అతడు అనుకుంటే మందు కలిపిన మద్యం ఇచ్చి దానియందు వెగటు కలిగే టట్లు చెయ్యాలి. జూదంమీద మనస్సు పోతే మోసం చేసే జూదగాళ్లని తీసికొని వచ్చి అతనికి జూదం అంటే గిట్టనట్లు చెయ్యాలి. వేటయందు ఆసక్తి చూపితే కొందరిని దారిదోపిడి దొంగల వేషంలో పంపి భయపెట్టాలి. తండ్రి విషయంలో పరాక్రమం చూపాలి అనుకుంటే అందుకు (పైకి) అంగీకరిస్తూ భేదోపాయంచేత అతని ఆలోచన మార్చివెయ్యాలి-

"రాజును ఎదిరించడం మంచిది కాదు. నీ ప్రయత్నం విఫలమైతే మరణం తప్పదు. సంపన్నం అవుతే (సఫలం అయితే) (తండ్రిని చంపిన పాపానికి) నరకమూ వస్తుంది. లోకనింద కలుగుతుంది. ప్రజ లందరూ ఒక్కొక్క మట్టి బెడ్డతో కొట్టి చంపివేస్తారు" - (అని రహస్యంగా ఉపదేశించాలి.)

మూ. విరాగం ప్రియమేకపుత్రం వా బధ్నీయాత్. బహుపుత్రః ప్రత్యన్తమన్యవిషయం వా ప్రాపయేత్ యత్ర గర్భః, పణ్యమ్, డిమ్బో వాన భవేత్. ఆత్మసంపన్నం సైనాపత్యే, యౌవరాజ్యే వా స్థాపయేత్.

44

వ్యా. (రాజు) తన పుత్రుడు తన విషయంలో ప్రేమలేనివాడయితే అతడు ఎంత ఇష్టుడైనా, ఒకడే అయినా అతనిని బంధించాలి. చాలామంది పుత్రులున్న రాజు తనను ద్వేషించే పుత్రుణ్ణి సరిహద్దులో ఉన్న దేశానికి గాని మరొక దేశానికి గాని పంపివెయ్యాలి.

వానికి ఎక్కడ గర్భం (పొట్టకి తిండి) గాని, (కొనడానికి) ిలాస వస్తువులు గాని, దొరకవో, రాజోపద్రవం కలిగించడానికి అవకాశం ఉండదో అక్కడికి పంపివేయాలి. సద్గుణవంతు డైన పుత్రుణ్ణి సేనాధిపతినిగా గాని, యువరాజునుగా గాని నియిించాలి.

ి. ఎక్క డైతే అతడు ప్రజలకు గర్భస్థ శిశువు, అనగా జాగ్రత్తగా రక్షించదగినవాడు కాని, అమ్మడానికి తగిన వస్తువుగా గాని, అనగా పైకి చూపి ధనం సంపాదించడానికి ఉపయోగించేవాడు కాని, తిరుగుబాటుకు కారణంగాని కాజాలడో అక్కడికి పంపాలి అని కాంగ్లే వ్యాఖ్య.

మూ. బుద్ధిమాన్, ఆహార్యబుద్ధిః, దుర్బుద్ధిః ఇతి పుత్రిశేషాః. శిక్ష్యమాణో ధర్మార్థావుపలభతే చానుతిష్ఠతి చ బుద్ధిమాన్. ఉపలభమానో నానుతిష్ఠతి ఆహార్యబుద్ధిః. అపాయనిత్యో ధర్మార్థద్వేషీ చేతి దుర్బుద్ధిః.

వ్యా. బుద్ధిమంతుడు, ఆహార్యబుద్ధి, దుర్బుద్ధి అని పుత్రులు మూడు రకాలు. ధర్మార్థాలను ద్వేషించేవాడు దుర్బుద్ధి.

మూ. స యద్యేకపుత్రః పుత్రోత్పత్తౌ అస్య యతేత. పుత్రికాపుత్రా నుత్పాదయేద్వా. వృద్ధస్తు వ్యాధితో వా రాజా మాతృబన్ధుకుల్యగుణవత్సామన్తానామన్యతమేన క్షేత్రే బీజముత్పాదయేత్. నచైకపుత్రమినీతం రాజ్యే స్థాపయేత్.

వ్యా. దుష్ట బుద్ధియే రాజుకు ఏకైకపుత్రుడైతే వానికి కుమారుడు కలగడంకోసం ప్రయత్నించాలి. లేదా పుత్రికకు పుత్రులు కలిగే టట్లు ప్రయత్నించి (ఆ పుత్రులలో ఒకనికి రాజ్యం ఇవ్వాలి). వృద్ధుడైపోయిన, లేదా వ్యాధితో బాధపడుతున్న రాజు తన భార్యయందు తల్లివైపు బంధువులు, సమానమైన కులంవాళ్లు (తన వంశానికే చెందినవాళ్లు). సద్గుణవంతులైన సామంతరాజులు- ీళ్లలో ఒకరిచేత (నియోగం చేత) పుత్రుణ్ణి ఉత్పాదింపచెయ్యాలి. అంతే కాని తన ఏకపుత్రుడైన అినీతుణ్ణి (దుష్టబుద్ధిని) మాత్రం రాజ్యంలో రాజుగా స్థాపించకూడదు.

శ్లో. బహునామేకసంరోధః పితా పుత్రహితో భవేత్,
అన్యత్రాపద ఐశ్వర్యం జ్యేష్ఠభాగి తు పూజ్యతే.

వ్యా. చాలామంది పుత్రులలో ఒకడు దుష్టుడైతే అతనిని ప్రత్యంతదేశాదులలో నిరోధించాలి. తండ్రి పుత్రులకు హితకారుడుగా ఉండాలి. ఏదైనా పెద్ద ిపత్తు వచ్చినప్పుడు తప్ప (మామూలు పరిస్థితులలో) పెద్దకుమారునికే ఐశ్వర్యం (రాజ్యం) చెందడం ప్రశస్తం.

శ్లో. కులస్య వా భవేద్రాజ్యం కులసంఘో హి దుర్జయః,
అరాజవ్యసనాబాధః శశ్వదావసతి క్షితిమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ినయాధికారికే ప్రథమాధికరణే సప్తదశోిధ్యాయః

రాజపుత్రరక్షణమ్.

వ్యా. లేదా రాజ్యం మొత్తం కులానికే కావచ్చును. అనగా ఆ రాజవంశంలోని వాళ్లందరూ రాజ్యపాలకులుగా ఉండాలి. కులరూపమైన రాజ్యపాలకసంఘం (oligarchy) రాజుకు కలిగే ఆపదవల్ల ప్రజలకు ఏ బాధా లేకుండా భూిి ీద శాశ్వతంగా ఉంటుంది. (చిరకాలం రాజ్యపాలనం చేస్తుంది.)

"బాలానందిని అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ినయాధికారికం అనే ప్రథమాధికరణంలో 'రాజపుత్రరక్షణం' అనే పదిహేడవ అధ్యాయం సమాప్తం.

అథ అష్టాదశోऽధ్యాయః చతుర్దశపఞ్చదశప్రకరణయోః అవరుద్ధవృత్తమ్, అవరుద్ధే చ వృత్తిః

మూ. రాజపుత్రః కృచ్ఛ్రవృత్తిః అసదృశే కర్మణి నియుక్తః పితరమనువర్తేత; అన్యత్ర ప్రాణాబాధకప్రకృతికోపపాతకేభ్యః. పుణ్యకర్మణి నియుక్తః పురుషమధిష్ఠాతారం యాచేత. పురుషాధిష్ఠితశ్చ సవిశేషమాదేశ మనుతిష్ఠేత్. అభిరూపం చ కర్మఫలమ్ ఔపాయనికం చ లాభఫలం పితురుపానయేత్.

వ్యా. (అవరుద్ధుడనగా సరియైన దారిలోనికి తీసికొని రావడంకోసం కొన్ని నిర్బంధాలలో ఉంచబడిన రాజపుత్రుడు అని అర్థం. ఇక్కడ అతడు అనుసరించవలసిన పద్ధతులను చెపుతున్నాడు). తనకు తగని పని చేయడానికి నియుక్తుడై జీవిక కూడా కష్టంగా ఉన్న రాజపుత్రుడు తండ్రిని అనుసరించాలి.

తండ్రి మాట జవదాటకూడదు. అయితే తన ప్రాణాలకే ముప్పు వచ్చినప్పుడు, ప్రకృతులలో తిరుగుబాటు వస్తుందన్నప్పుడు, మహాపాపం కలుగుతుందన్నప్పుడూ తండ్రిని అనుసరించ వలసిన పని లేదు. అతడు మంచి పనులలో నియుక్తుడైతే తనకు అప్పగించిన పని పర్యవేక్షించే ఒక పురుషుణ్ణి (అదిష్ఠాతారం పురుషమ్) ఇమ్మని (తండ్రిని) కోరాలి.

ఆ పురుషుని పర్యవేక్షణంలో తండ్రి అప్పగించిన పనిని (ఆదేశం) ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతూ నిర్వహించాలి. ఆ పనిచేయడంవల్ల లభించిన (మామూలుగా లభించిన) ఫలాన్నీ, ప్రజ లిచ్చిన కానుకలు మొదలైనవాటిరూపంలో అధికంగా వచ్చిన వస్తుధాన్యాదిరూపఫలాన్నీ తండ్రికి సమర్పించాలి.

మూ. తథాప్యతుష్యన్తమ్ అన్యస్మిన్ పుత్రే దారేషు వా స్నిహ్యన్తమ్ అరణ్యాయ ఆపృచ్ఛేత. బన్ధవధభయాత్ వా యః సామన్తో న్యాయవృత్తిః, ధార్మికః, సత్యవాక్, అవిసంవాదకః, ప్రతిగ్రహీతా, మానయితా చాపభిపన్నానాం తమాశ్రయేత. తత్రస్థః కోశదణ్డసంపన్నః ప్రవీరపురుషకన్యాసంబన్ధమటవీ సంబన్ధం, కృత్యపక్షోపగ్రహం వా కుర్యాత్.

వ్యా. ఈ విధంగా అనుకూలంగా ఉన్నా కూడ తండ్రి సంతోషించక మరొక పుత్రునియందు, తన తల్లి కాని భార్యయందు అధికస్నేహం చూపించినట్లయితే "నేను అరణ్యవాసానికి వెళ్లిపోతాను, అనుజ్ఞ ఇమ్ము" అని తండ్రిని కోరాలి. బంధిస్తారని గాని, వధిస్తా రని గాని భయం ఉన్నట్లయితే ఎవరైనా ఒక సామంతరాజును ఆశ్రయించాలి. ఆ సామంతరాజు న్యాయప్రవర్తన కలవాడు, ధార్మికుడు, సత్యం పలికేవాడు, మోసం చేయనివాడు (అవిసంవాదకుడు, not given to breach of trust), శరణు జొచ్చినవాళ్లని చేరదీసేవాడు, వాళ్లని తగు విధంగా గౌరవించేవాడు అయి వుండాలి. (అలాంటివానినే ఆశ్రయించాలి).

అక్కడనే ఉండి, కోశదండ సమృద్ధుడై (అనగా ధనబలమూ, సైన్యబలమూ సంపాదించుకొని), వీరులైన వాళ్లతో కన్యా సంబంధాన్ని ఏర్పరచుకొని, (అనగా వీరులైన వాళ్ల కన్యలను వివాహమాడి) అటవీ నాయకుల సంబంధం ఏర్పరచుకొని, (తండ్రిరాజ్యంలో ఉన్న) కృత్యుల పక్షాన్ని తన వైపు తిప్పుకోవాలి.



మూ. ఏకచరః సువర్ణపాకమణిరాగహేమరూప్యపణ్యాకరకర్మాన్తానాజీవేత్. పాషణ్డసంఘ ద్రవ్యమశ్రోత్రియభోగ్యం దేశద్రవ్యమాఢ్యవిధవాద్రవ్యం వా గూఢ మనుప్రవిశ్య సార్థయానపాత్రాణి చ మదనరసయోగేనాతి సంధాయాహరేత్. పారగ్రామికం వా యోగమాతిష్ఠేత్; మాతుః పరిజనోప గ్రహేణ వా చేష్టేత.
కారుశిల్పికుశీలవచికిత్సకవాగ్జీవనపాషణ్డచ్ఛద్మభిర్వా నష్టరూపః, తద్వ్యఞ్జనసఖః ఛిద్రే ప్రవిశ్య రాజ్ఞః శస్త్రరసాభ్యాం ప్రహృత్య బ్రూయాత్ - "అహమసౌ కుమారః, సహభోగ్యమిదం రాజ్యమేకో నార్హతి భోక్తుమ్; తత్ర యే కామయన్తే భర్తుం తానహం ద్విగుణేన భక్తవేతనేనోపస్థాస్యే" ఇతి. ఇత్యవరుద్ధవృత్తమ్.

వ్యా. (సామంతరాజు ఆశ్రయం లభించక) ఒంటరిగానే ఉండవలసివచ్చిన రాజపుత్రుడు సువర్ణపాకం (ఇతరలోహాలకి పుటం పెట్టి బంగారం వలె చేసే పని), వజ్రవైఢూర్యాది మణులు, రంగులు, బంగారం, వెండి, ఇతర ంక్రేయ వస్తువులు (పణ్యం) ంటి వ్యాపారం చేస్తూ, లేదా గనులలోను కర్మాంతాలలోను (కార్ఖానాలు) పనిచేస్తూ జీంంచాలి.

లేదా గూఢంగా ప్రవేశం పొంది, అనగా మంచి మాటలు చెప్పి పూర్తి నమ్మకం కలిగించి నాస్తికుల సంఘాలవాళ్లు కూడబెట్టిన ధనాన్నీ, శ్రోత్రియులకు భోగ్యం కాని(చెందని) ఆ యా ప్రాంతాల్లోని ద్రవ్యాన్నీ ('దేవద్రవ్యమ్', అనే పాఠంలో దేవాలయాల ధనాన్ని అని అర్థం) ధనవతులైన ంధవల ధనాన్నీ అపహరించాలి. లేదా మత్తు కలిగించే మందులు ఇవ్వడం ద్వారా వర్తకుల గుంపుల్నీ, ఓడలనూ కొల్లగొట్టాలి. (మున్ముందు చెప్పబడనున్న)

పారగ్రాంకయోగాన్ని అనగా శత్రునగరాన్ని ముట్టడించే ఉపాయాలను అభ్యసించాలి. తల్లి పక్షంవాళ్ల సహాయం సంపాదించి పని చెయ్యాలి. లేదా కారువులు (వడ్రంగి, కమ్మరి మొదలైనవాళ్లు), శిల్పులు (చిత్రకారులు), కుశీలవులు, వైద్యులు, వాగ్జీవనులు (కథలు చెప్పే వృత్తికలవాళ్లు) పాషండులు ంళ్ల వేషాలలో రూపం మార్చుకొని (నష్టరూపః), ఈ వేషాలు ధరించిన ఇతరులతో కలిసి రాజుయొక్క (తన తండ్రియొక్క) ఛిద్రంలో (దెబ్బతీయడానికి తగిన సమయం లేదా స్థానం) లో ప్రవేశించి, శస్త్రాలచేత, రసప్రయోగంచేత దెబ్బతీసి - "ఇదిగో- నేను రాజపుత్రుడను; రాజ్యం అనేది అందరూ కలిసి అనుభంంచదగినది, దీనిని ఒకడే అనుభంంచకూడదు.

ఎవరైతే (అమాత్యాదిపదవులలో నాకు) సహాయం చేయడానికి ఇష్టపడతారో వాళ్లని ( నా తండ్రి ఇచ్చిన దానికంటె) రెట్టింపు ఆహారమూ (భక్తం - బత్తెం food) జీతమూ ఇచ్చి పూజిస్తాను" అని ఘోషించాలి. ఇది అవరుద్ధుడు చేయవలసిన పని.

## 47

మూ. 1. అవరుద్ధం తు ముఖ్యపుత్రాపసర్పాః ప్రతిపాద్యానయేయుః, మాతా వా ప్రతిగృహీతా. త్యక్తం గూఢపురుషాః శస్త్రరసాభ్యాం హన్యుః. అత్యక్తం తుల్యశీలాభిః స్త్రీభిః, పానేన, మృగయయా వా ప్రసజ్య రాత్రావుపగృహ్య ఆనయేయుః

2. శ్లో. ఉపస్థితం చ రాజ్యేన మాదూర్ధ్వంతి సాన్త్వయేత్,
ఏకస్థమథ సంరుధ్యాత్ పుత్రవాన్ వా ప్రవాసయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ంనయాధికారికే ప్రథమాధికరణే అష్టాదశోంధ్యాయః అవరుద్ధవృత్తమ్, అవరుద్ధే చ వృత్తిః.

వ్యా. 1. ముఖ్యులైన అమాత్యాదుల పుత్రులు, అపసర్పులు (రాజు రహస్యంగా పంపగా అతని పని చేసేవాళ్లు - Secret agents) అపరుద్ధుడికి నచ్చచెప్పి (ప్రతిపాద్య ="నీకు యౌవరాజ్యాదికం లభిస్తుంది; ఈ లాభం కలుగుతుంది అని చెప్పి) వెనుకకు తీసికొని రావాలి. లేదా రాజు గౌరవానికి పాత్రురాలైన (ప్రతిగృహీతా) అవరుద్ధుని తల్లియైనా తీసికొని రావాలి.

ఎంత చెప్పినా ంనకపోవడం చేత రాజుచేత త్యజించబడినవానిని గూఢపురుషులు శస్త్రాలచేత, రసప్రయోగం చేత చంపివేయాలి. రాజుకు ఇంకా ప్రేమ ఉండి అతనిని త్యజించని పక్షంలో వానికి సమానమైన శీలం గల స్త్రీలతో గాని, పానంతో గాని, వేటతో గాని సంబంధం ఏర్పరచి (ఈ వ్యసనాలు అలవర్చి) రాత్రి పట్టుకొని రాజుదగ్గరికి తీసికొని రావాలి.

2. అలా తీసుకొని వచ్చిన రాజకుమారునితో (అతడు ధార్మికుడైన పక్షంలో) రాజు "నా తరవాత ఈ రాజ్యం నీదే" అని చెప్పి వానితో మంచి చేసుకోవాలి. ఇంత చెప్పినా అతడు ంనకపోతే అతనిని ఒక్కచోట బంధీ చెయ్యాలి. ఇంకా కొందరు పుత్రులున్న రాజు ఈ అధార్మికుడైన పుత్రుణ్ణి చంపివేయ్యాలి."

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ◌ినయాధికారికం అనే మొదటి అధికరణంలో అవరుద్ధవృత్తం, అవరుద్ధే చ వృత్తిః అనే పద్దెని◌ిదవ అధ్యాయం సమాప్తం.

### అథ ఏకోన◌ింశో◌ిధ్యాయః
### షోడశప్రకరణే రాజప్రణిధిః (రాజ్ఞః కర్తవ్యమ్)

మూ. రాజానముత్తిష్ఠమానమనూత్తిష్ఠన్తే భృత్యాః. ప్రమాద్యన్తమను ప్రమాద్యన్తి. కర్మాణి చాన్య భక్షయన్తి. ద్విషద్భిశ్చాతిసంధీయతే. తస్మాదుత్థానమాత్మనః కుర్వీత. నాలికాభిః అహః అష్టధా రాత్రిం చ ◌ిభజేత్, ఛాయాప్రమాణేన వా; త్రిపౌరుషీ, పౌరుషీ, చతురఙ్గులా చ చ్ఛాయా మధ్యాహ్న ఇతి చత్వారః దివసస్యాష్టభాగాః. తైః పశ్చిమా వ్యాఖ్యాతాః.

వ్యా. రాజు ఉత్సాహవంతుడైతే అతనిని అనుసరించి ఆతని భృత్యులు కూడా కార్యాల ◌ిషయంలో ఉత్సాహవంతులై ఉంటారు. రాజు కర్తవ్య ◌ిముఖుడైతే భృత్యులు కూడా అలాగే ఉంటారు. రాజుకు సంబంధించిన పనులన్నీ భక్షించేస్తారు. శత్రువులు ఆ రాజును మోసం చేస్తారు కూడ. అందుచేత రాజు తనను తాను ఎల్లప్పుడూ ఉత్సాహవంతుణ్ణిగా (active) ఉంచుకోవాలి.

పగటి భాగాన్ని రాత్రినీ నాలికలచేత ఎని◌ిది భాగాలుగా ◌ిభజించాలి. లేదా నీడయొక్క ప్రమాణంచేత (పొడవుచేత) ◌ిభజించాలి. మనిషి ఎండలో నిలబడినప్పుడు ముగ్గురు పురుషుల ప్రమాణం ఉన్నట్లయితే (అనగా ఎండలో నిలబడినవాని నీడ పొడవు నిలబడినవాని పొడవుకు మూడు రెట్లు ఉన్నట్లయితే) అది మొదటి అష్టమభాగం. ఒక పురుషుని ప్రమాణం ఉంటే అది రెండవ అష్టమభాగం.

నాలుగు అంగుళాల పొడవు ఉన్నట్లయితే మూడవ అష్టమభాగాలు, ◌ీటిచేత పగలుకు సంబంధించిన పశ్చిమభాగాలు (మధ్యాహ్నం తరువాతి భాగాలు) చెప్పి నట్లే, అనగా నీడ నాలుగు అంగుళాల పొడవు ఉంటే అది దివసపశ్చిమభాగానికి చెందిన మొదటి అష్టమభాగం. ఒక పురుషుని ప్రమాణం ఉంటే రెండవ అష్టమభాగం. మూడు పురుషప్రమాణాలు ఉంటే మూడవ చతుర్థభాగం. సాయంకాల సమయం చతుర్థాష్టమభాగం.

48

◌ి. 'పౌరుష' శబ్దానికి ఉన్న ప్రసిద్ధార్థాన్ని తీసికొని కొందరు హిందీ వ్యాఖ్యాతలు పై◌ిధంగా అర్థం చెప్పినారు. గణపతిశాస్త్రి ఆ పదాల అర్థం ◌ివరించకుండా ఆ పదాలనే ఉపయోగించి వ్యాఖ్యానించారు. కాని పై వ్యాఖ్యానం అసంగతంగా కనబడుతుంది.

సూర్యోదయం మొదలు ఒక అష్టమభాగం అంతా పురుషుని నీడ ఒకే ◌ిధంగా (త్రిపౌరుషప్రమాణంతో) మూడు రెట్లు ఉండి హటాత్తుగా రెండవ అష్టమభాగంలో ఏకపౌరుషప్రమాణం కాదు కదా? క్రమక్రమంగా తగ్గుతూ వస్తుంది కదా?

అందుచేత పౌరుషశబ్దం పారిభాషిక శబ్దంగా గ్రహించి ఆ రోజులలో సమయజ్ఞానం కోసం నిర్మించిన శిలాఫలకాదులకు (Sun-dial) సంబంధించిన ◌ిధంగా అర్థం చేసుకోవాలి. అన్నవరం కొండ◌ీద, మద్రాసులోని సెయింట్ థామస్ చర్చి వద్దా ఇంకా ఇతర ప్రదేశాలలోను ఇలాంటి సమయ జ్ఞాన ఫలకాలు ఉన్నాయి.

ఉజ్జయిని మొదలైన ప్రదేశాలలో ఇలాంటి యంత్రాలు చాలా ఉన్నాయి. అందుచేత 'త్రిపౌరుష' ఇత్యాదులకు ఆ యంత్రాల ◌ీద కనబడే నీడయొక్క పొడవు అని అర్థం చెప్పుకోవాలి. కాంగ్లే అనువాదం ఆ ◌ిధంగానే ఉన్నది.

నాడికా లేదా నాలికా: ఒక నిశ్చితప్రమాణం గల గొట్టంలో నీళ్లుగాని, ఇసుక కాని పోసి దాని రంధ్రం నుంచి అ◌ం కారడానికి పట్టే సమయాన్ని పట్టి ఘటికలు నిర్ణయించేశారు.

ఈనాటి 24 నిిమిషాలు ఒక ఘటిక. అరవై విఘడియలు ఒక ఘటిక లేదా గడియ. ఈ విధంగా నాళికా సహాయంచేత గాని, సూర్యచ్ఛాయా యంత్రసహాయంచేత గాని పగలు ఎనిమిది భాగాలు గాను, రాత్రి ఎనిమిది భాగాలు గాను విభజించాలి. మొత్తం 16 భాగాలు. ఒక్కొక్క భాగం ఒకటిన్నర గంటలు అవుతుంది.

మూ. తత్ర పూర్వే దివసస్యాష్టభాగే రక్షావిధానమాయవ్యయౌ చ శృణుయాత్. ద్వితీయే పౌరజానపదానాం కార్యాణి పశ్యేత్. తృతీయే స్నానభోజనం సేవేత. స్వాధ్యాయం చ కుర్వీత. చతుర్థే హిరణ్యప్రతిగ్రహ మధ్యక్షాంశ్చ కుర్వీత. పఞ్చమే మన్త్రిపరిషదా పత్రసంప్రేషణేన మన్త్రయేత; చారగుహ్యబోధనీయాని చ బుధ్యేత. షష్ఠే స్వైరవిహారం మన్త్రం వా సేవేత. సప్తమే హస్త్యశ్వరథాయుధీయాన్ పశ్యేత్. అష్టమే సేనాపతిసఖో విక్రయం చిన్తయేత్. ప్రతిష్ఠితేఽహని సంధ్యాముపాసీత.

వ్యా. పగటికి సంబంధించిన మొదటి అష్టమభాగంలో రక్షావిధానాన్నీ (రాజ్యంలోని రక్షణకి సంబంధించిన ఏర్పాట్లను), రాబడినీ, ఖర్చులనూ గూర్చి (అధికారులు) చెప్పగా వినాలి. రెండవ అష్టమభాగంలో పౌరుల కార్యాలు, పల్లెటూరి ప్రజల కార్యాలు చూడాలి. మూడవ అష్టమభాగంలో స్నాన భోజనాలు సేవించాలి; స్వాధ్యాయాధ్యయనం (వేదాది సద్గ్రంథాల పఠనం) చెయ్యాలి. నాల్గవ అష్టమభాగంలో ఆయా అధికారులు తీసికొని వచ్చిన ధనం తీసికోవాలి, ఆయా శాఖాధిపతులను వారి వారి పనులలో నియోగించాలి.

ఐదవ అష్టమ భాగంలో లేఖలు పంపడం ద్వారా మంత్రిపరిషత్తుతో సంప్రదించాలి; గూఢచారులనుండి రహస్య వార్తలు తెలుసుకోవాలి. ఆరవ అష్టమభాగంలో స్వేచ్ఛగా విహరించడం (విశ్రాంతి తీసికోవడం)గాని, మంత్రం (తగినవాళ్లతో ఆలోచన) గాని సేవించాలి (చెయ్యాలి). ఏడవ అష్టమ భాగంలో గజ-అశ్వ-రథబలాలను, ఆయుధధారులైన కాలిబంట్ల బలాలను చూడాలి.

ఎనిమిదవ అష్టమ భాగంలో సేనాపతితో కలిసి పరాక్రమానికి సంబంధించిన విషయాలు ఆలోచించాలి. పగటి భాగం సమాప్తం అయిన తరవాత (అనగా సాయంసంధ్యవేళ) సంధ్యోపాసన చెయ్యాలి.

49

మూ. ప్రథమే రాత్రిభాగే గూఢపురుషాన్ పశ్యేత్. ద్వితీయే స్నానభోజనం కుర్వీత, స్వాధ్యాయం చ. తృతీయే తూర్యఘోషేణ సంవిష్టః చతుర్థపఞ్చమౌ శయీత. షష్ఠే తూర్యఘోషేణ ప్రతిబుద్ధః శాస్త్రమ్ ఇతికర్తవ్యతాం చ చిన్తయేత్. సప్తమే మన్త్రమధ్యాసీత, గూఢపురుషాంశ్చ ప్రేషయత్. అష్టమే ఋత్విగాచార్యపురోహితసఖః స్వస్త్యయనాని ప్రతిగృహ్ణీయాత్, చికిత్సక మహానసికమౌహూర్తికాంశ్చ పశ్యేత్. సవత్సాంధేనుం వృషభం చ ప్రదక్షిణీకృత్యోపస్థానం గచ్ఛేత్.

వ్యా. రాత్రికి సంబంధించిన మొదటి అష్టమభాగంలో గూఢపురుషుల్ని (secret agents) చూడాలి. రెండవ అష్టమభాగంలో స్నాన భోజనాలు, స్వాధ్యాయమూ చెయ్యాలి. మూడవ అష్టమభాగంలో తూర్యధ్వనులతో శయనం అధిష్ఠించి (అనగా మంగళవాద్యాలు మ్రోగుతుండగా శయనానికి ఉపక్రమించి) చతుర్థ - పంచమభాగాలు నిద్రపోవాలి. ఆరవ అష్టమ భాగంలో తూర్యఘోషంతో మేల్కొని అర్థశాస్త్రాన్నీ, తాను చేయవలసిన పనులను గూర్చి ఆలోచించాలి. ఏడవ అష్టమ భాగంలో మంత్రం (ఆలోచన) జరిపించి గూఢపురుషులకు వాళ్లు చేయవలసిన పనులు అప్పగించి పంపాలి. ఎనిమిదవ అష్టమభాగంలో ఋత్విక్కులతోనూ, ఆచార్యులతోను, పురోహితులతోను కలిసి వారు ఇచ్చిన స్వస్త్యయనాలను (మంత్రపూర్వకాశీర్వాదాదులను) స్వీకరించాలి. వైద్యులను, వంట ఇంటి వంటవానిని, జ్యోతిష్కులను చూడాలి. ప్రక్కనే లేగదూడ ఉన్న ఆవుకు, ఎద్దుకు ప్రదక్షిణం చేసి ఆస్థాన మండపం చేరాలి.

వి. మారువేషాలలో తిరుగుతూ రహస్యసమాచారాలు సేకరించేవాళ్లు గూఢచారులు. రహస్యంగా విష ప్రయోగాద్యుపాయాలచేత శత్రుపక్షంవాళ్లని చంపివేయడం మొదలైన పనులు చేసేవాళ్లు గూఢపురుషులు (Secret agents).

మూ. ఆత్మబలానుకూల్యేన వా నిశాహర్భాగాన్ ప్రతిభజ్య కార్యాణి సేవేత. ఉపస్థానగతః కార్యార్థినా మద్వారాసంగం కారయేత్. దుర్దర్శో హి రాజా కార్యాకార్యపర్యాసమాపన్నైః కార్యతే. దుర్దర్శో వా గచ్ఛేత్. తస్మాత్ దేవతాశ్రమపాషణ్డశ్రోత్రియపశుపుణ్యస్థానానాం బాలవృద్ధవ్యాధితవ్యసన్యనాథానాం స్త్రియాం చ క్రమేణ కార్యాణి పశ్యేత్, కార్యగౌరవాదాత్యయికవశేన వా.

వ్యా. లేదా తన సామర్థ్యానికి అనుగుణంగా రాత్రిభాగాలనూ, పగటి భాగాలనూ భజించి ఆయా భాగాలలో ఆ యా పనులు చెయ్యాలి. ఏమైనా ఒక కాలనియమం ప్రకారం పనులు చెయ్యాలని అర్థం.

ఆస్థాన మండపంలోనికి వెళ్లిన తరవాత తనతో పని ఉండి వచ్చినవాళ్లను అందరినీ, ద్వారం దగ్గర ఏ అడ్డంకులూ లేకుండా, లోపలికి రానివ్వాలి. రాజు చూడడానికి శక్యమైనవాడు కాకపోతే, (పని ఉన్నవాళ్లకి రాజు దర్శనం ఇవ్వకపోతే) దగ్గర ఉన్నవాళ్లు చేయదగిన పనులూ, చేయదగని పనులూ తారుమారు చేస్తారు. దానితో ప్రకృతుల (ప్రజల) కోపానికి (తిరుగుబాటుకు) గురి అవుతాడు. లేదా శత్రువులకు లొంగిపోతాడు.

అందుచేత దేవతాస్థానాలు (దేవాలయాదులు), ఆశ్రమాలు, పాషండుల స్థానాలు, శ్రోత్రియుల స్థానాలు, పశుస్థానాలు, పుణ్యస్థానాలు టికి సంబంధించిన కార్యాలనూ, బాలులు, వృద్ధులు, రోగగ్రస్తులు, కష్టాలలో ఉన్నవాళ్లు, అనాథలు, స్త్రీలు-ళ్ల కార్యాలనూ అదే క్రమంలో చూడాలి. లేదా ఆ పనికి ఉన్న గౌరవాన్ని, (ప్రాధాన్యాన్ని, importance) పట్టి, లేదా తొందరను (urgency) పట్టి ఆ క్రమం మార్చి కూడా కార్యాలు చూడాలి.

50

శ్లో. సర్వమాత్యయికం కార్యం శృణుయాన్నాతిపాతయేత్,
కృచ్ఛ్రసాధ్యమతిక్రాన్తమసాధ్యం వా జాయతే.

వ్యా. వెంటనే (తొందరగా) చేయవలసి కార్యాన్ని వెంటనే నాలి. దాటవెయ్యకూడదు. అలా దాట పెట్టిన కార్యం తరవాత అతికష్టం ంద కాని సాధించడానికి శక్యం కాదు; ఒక్కొక్కప్పుడు సాధించడానికే శక్యం కాకుండా పోతుంది.

శ్లో. అగ్న్యగారగతః కార్యం పశ్యేద్వైద్యతపస్వినామ్,
పురోహితాచార్యసఖః ప్రత్యుత్థాయాభివాద్య చ.

వ్యా. వైద్యుల అనగా ద్వాంసుల పనులు, మునుల పనులు, అగ్ని గృహంలో పురోహితునితోను, ఆచార్యులతోను కలిసి ఉండి, వారు రాగానే లేచి గౌరంచి నమస్కరించి చూడాలి.

శ్లో. తపస్వినాం తు కార్యాణి త్రైద్యైః సహ కారయేత్,
మాయాయోగదాం చైవ న స్వయం కోపకారణాత్.

వ్యా. అయితే - మునుల పనులు, మాయాప్రయోగం తెలిసిన వాళ్ల పనులూ మూడు వేదాలలోను పండితులైన వారిని సంప్రదించి వారిచేత చేయించాలి గాని తానొక్కడే చేయగూడదు. ఎందుచేతననగా ఏదైనా పొరబాటు జరిగితే వాళ్లకు కోపం రావచ్చును. (వాళ్లకి కోపం రావడం రాజుకు మంచిది కాదు).

మూ. రాజ్ఞో హి వ్రతముత్థానం యజ్ఞః కార్యానుశాసనమ్,
దక్షిణా వృత్తిసామ్యం చ దీక్షితస్యాభిషేచనమ్.

వ్యా. ఈ షయం సర్వదా గుర్తు ఉంచుకోవాలి (హి) - ఎల్లప్పుడు ఉద్యమశీలుడై ఉండడమే (ఉత్థానం) రాజుకు పత్ర వ్రతం. పరిపాలనానిర్వహణమే (కార్యానుశాసనమే) యజ్ఞం. ప్రజలందరి షయంలోను నిష్పాక్షికంగా ప్రవర్తించడమే దక్షిణ. రాజుకు రాజ్యాభిషేకమే దీక్ష.

ం. ‘‘దీక్షితస్యాభిషేచనమ్’’కు బదులు ‘‘దీక్షా తస్యాభిషేచనమ్’’ అని పాఠం ఉండి ఉంటుంది. రాజు ఏ నాడు రాజ్యాభిషిక్తుడైనాడో ఆనాడే ప్రజాపాలనం అనే యజ్ఞానికి దీక్ష వహించినట్లు అని అర్థం.

మూ. ప్రజాసుఖే సుఖం రాజ్ఞః ప్రజానాం చ హితే హితమ్,
నాత్మప్రియం హితం రాజ్ఞః ప్రజానాం తు ప్రియం హితమ్.

వ్యా. ప్రజల సుఖంలోనే రాజు సుఖం ఉంది. ప్రజల హితంలోనే రాజు హితం ఉంది. రాజు తనకు ప్రియమైన దానినే హితమనుకొనకూడదు. ప్రజలకు ఏది ప్రియమో అదే తన హితం.

మూ. తస్మాన్నిత్యోత్థితో రాజా కుర్యాదర్థానుశాసనమ్,
అర్థస్య మూల ముత్థానమనర్థస్య ంపర్యయః.

వ్యా. అందువలన రాజు నిత్యమూ ఉత్థితుడై, (ఉద్యమశీలుడై) కార్యాల శాసనం (కార్యనిర్వహణం) చెయ్యాలి. ఉద్యమశీలుడై ఉండడమే కార్యసిద్ధికి మూలం. ఉద్యమశీలుడు కాకపోవడం అనర్థానికి (కార్యసిద్ధి కలగకపోవడానికి) మూలం.

మూ. అనుత్థానే ధ్రువో నాశః ప్రాప్తస్యానాగతస్య చ,
ప్రాప్యతే ఫలముత్థానాల్లభతే చార్థసంపదమ్.



ఇతి కౌటిలీయార్థశాస్త్రే ంనయాధికారికే ప్రథమాధికరణే ఏకోనంంశోఽధ్యాయః రాజప్రణిధిః

వ్యా. రాజు ఉద్యమశీలుడు కాకపోతే లభించినదీ, లభించనున్నదీ కూడ నశించడం తప్పదు. ఉద్యమశీలుడై ఉండడం వల్ల ఫలం పొందుతాడు. కార్యసంపదను కూడా పొందుతాడు.

‘‘బాలానందిని’’ అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ంనయాధికారికమైన ప్రథమాధికరణంలో రాజప్రణిధి అనే పందొంమ్మదవ అధ్యాయం సమాప్తం.

అథ ంంశోఽధ్యాయః
సప్తదశప్రకరణే నిశాన్తప్రణిధిః (రాజభవన నిర్మాణమ్)

మూ. 1. వాస్తుకప్రశస్తే దేశే సప్రాకరపరిఖాద్వారమనేకకక్ష్యాపరిగతమ్, అన్తఃపురం కారయేత్.

2. కోశగృహంధానేన వా మధ్యే వాసగృహమ్, గూఢభిత్తిసంచారం మోహనగృహం తన్మధ్యే వా వాసగృహమ్, భూంగృహం వా ఆసన్నకాష్ఠచైత్య దేవతాపిధానద్వార మనేకసురుఙ్గాసంచారమ్, ప్రాసాదం వా గూఢభిత్తిసోపానం, సుషిరస్తమ్భప్రవేశాపసారం వా. వాసగృహం యన్త్రబద్ధతలావపాతమ్ కారయేత్. ఆపత్ప్రతీకారార్థమ్ ఆపది వా కారయేత్. అతోఽన్యథా వా ంకల్పయేత్ సహాధ్యాయిభయాత్.

వ్యా. 1. గృహాదినిర్మాణంలో నేర్పుగలవారు, వాస్తుశాస్త్రజ్ఞులు ప్రశంసించిన (మంచి దని చెప్పిన) ప్రదేశంలో ప్రాకారాలు, పరిఖ (అగడ్త), ద్వారాలు, అనేకములైన కక్ష్యలు (ంశాలమైన వాకిళ్లు) ఉన్న అంతఃపురం నిర్మింపచేయాలి.

2. రాజనివాస గృహాన్ని కోశగృహం నిర్మించే ంధానంలో, అంతఃపురమధ్యంలో నిర్మింపచెయ్యాలి. లేదా గోడలలో రహస్యమైన సంచారం (నడిచే మార్గం) ఉన్న ఒక మోహన గృహం (లోపలికి వెళ్లినవాళ్లకి ఎటునుండి బైటకు రావాలో తెలియని గృహం) నిర్మింపచేసి దాని మధ్య రాజనివాసగృహం నిర్మింపచెయ్యాలి. లేదా దగ్గర ఉన్న

చైత్య (దేవాలయంలోని) దేవత రూపం చెక్కి కఱ్ఱతో చేసిన కప్పివేసే ద్వారం గల, సురంగాల ద్వారా అనేకములైన మార్గాలు గల భూ◌ిగృహాన్ని నిర్మింపచేయాలి.

అనగా ఒక భూ◌ి గృహం నిర్మింపచేసి అపాయ సమయంలో దానినుండి బైటకు వెళ్లడానికి సురంగమార్గాలు ఏర్పరచి ఆ సురంగద్వారానికి దగ్గర ఉన్న దేవాలయంలోని దేవతామూర్తి చెక్కిన కఱ్ఱ తలుపు అమర్చాలి అని అర్థం. దానిపైన గోడలలో రహస్యంగా ఉన్న మెట్లు ఏర్పరచిన మేడ గాని సుషిరరూపమైన, అనగా మధ్య కాళీగా ఉన్న స్తంభం ద్వారా ప్రవేశించడానికీ, బైటకు వెళ్లడానికీ మార్గం ఉన్న మేడగాని రాజనివాసానికి నిర్మింపచేయాలి.

రాబోయే ఆపదకు ప్రతిక్రియ కోసం కాని, ఆపత్సమయంలో కాని ఆ ప్రాసాదం ◌ీద రాజనివాసగృహానికి అవసరం వచ్చినప్పుడు మొత్తం ఆ నివాసగృహాన్ని క్రిందికి దింపడానికి అనువుగా యంత్రాన్ని అమర్చాలి. లేదా సహాధ్యాయులవల్ల భయం ఉండవచ్చు గాన చెప్పిన ◌ిధమే కాకుండా మరొక ◌ిధంగా కూడా నిర్మింపచేసుకోవాలి.

అనగా ఈ శాస్త్రం చది◌ినవాళ్లకి కూడా ఈ పద్ధతులు తెలిసి ఉంటాయి. అందుచేత వాళ్ళకి ఈ రహస్యాలన్నీ తెలిసి అపాయం కలగవచ్చును. అందుచేత పై ◌ిషయాలన్నీ మనసుల్లో ఉంచుకొని మరొక ◌ిధంగా కూడా రాజనివాసగృహం నిర్మింపచేయాలి అని అర్థం.

52

మూ. మానుషేణాగ్నినా త్రిరపసవ్యం పరిగతమన్తఃపురమగ్నిరన్యోన దహతి; న చాత్రాన్యోఽగ్నిర్జ్వలతి; వైద్యుతేన భస్మనా మృత్సంయుక్తేన కరకవారిణావలిప్తం చ.

వ్యా. మానుషాగ్నిచేత అపసవ్యంగా (అప్రదక్షిణంగా) మూడు సార్లు చుట్టూ తిప్పబడిన అంతఃపురాన్ని మరొక అగ్ని కాల్చజాలదు; అక్కడ మరొక అగ్ని మండదు. లేదా పిడుగు పడి చచ్చిపోయిన చెట్టును కాల్చిన భస్మమూ, పుట్టమన్నూ కలిపి వాటిని వడగళ్ల నీళ్లతో తడిపి పూసినా కూడ ఆ అంతఃపురానికి అగ్నిభయం ఉండదు.

◌ి. "మానుషేణ అగ్నినా" - శత్రువు చేతిలో చచ్చిన మనిషియొక్క ఎముకలుగాని, మరణదండం ◌ిధించగా శూలం ఎక్కించి చంపబడిన మనిషి ఎముకలుగని నల్లని వేణువుతో మథించగా పుట్టిన అగ్ని మానుషాగ్ని. అథర్వవేదంలోని కొన్ని మంత్రాలు చదువుతూ దీనిని అప్రదక్షిణంగా అంతఃపురం చుట్టూ త్రిప్పాలి.

మూ. జీవన్తీ - శ్వేతా - ముష్కక - పుష్పవన్దాకాభిరక్షీవే జాతస్యాశ్వత్థస్య ప్రతానేన వా గుప్తం సర్పా ◌ిషాణి వా న ప్రసహన్తే. మార్జారమయూరనకుల పృషతోత్సర్గః సర్పాన్ భక్షయతి. శుకఃశారికా భృఙ్గరాజో వా సర్ప◌ిషశఙ్కాయాం క్రోశతి. క్రౌఞ్చో ◌ిషాభ్యాశే మాద్యతి. గ్లాయతి జీవఞ్జీవకః. ◌్రియతే మత్తకోకిలః. చకోరస్యాక్షిణీ ◌ిరజ్యేతే, ఇత్యేవ మగ్ని◌ిషసర్పేభ్యః ప్రతికుర్వీత.

వ్యా. జీవన్తి, శ్వేత, ముష్కకం, పుష్పవందాకం - ◌ీటి ఆకులు కట్టి ఏర్పరచిన దండతో గాని, తడి ఉన్న ప్రదేశంలో (అక్షీవే) పెరిగిన రా◌ిచెట్టు ఆకులతో కట్టిన దండచేత గాని రక్షించిన అంతఃపురాన్ని సర్పాలు గాని, ◌ిషాలు కాని బాధించవు.

◌ి. జీవన్తీపాలకూర. ముష్కకఃమొక్కపుచెట్టు: అక్షీవే జాతస్యఅనగా "కర◌ీరవృక్షం◌ీద పుట్టిన" అని గణపతిశాస్త్రిగారు.

మార్జారేతి - పిల్లులు, నెమళ్లు, ముంగిసలు, చుక్కల లేళ్లు ఇ◌ి స్వేచ్ఛగా సంచరించేటట్లు ◌ిడిచిపెట్టడం సర్పాలను భక్షించివేస్తుంది. సర్పశంక, ◌ిషశంకా కలగగానే చిలక, గోరింక, భృంగరాజం (వంకరతోక గల ఒక పక్షి), అరుస్తాయి. ◌ిషం దగ్గర ఉంటే క్రౌంచపక్షికి మత్తెక్కుతుంది. జీవంజీవకపక్షి ఉత్సాహశూన్యం అయిపోతుంది. మత్తకోకిల చచ్చిపోతుంది. చకోరపక్షి కళ్లు ఎఱ్ఱబడతాయి. ఈ ◌ిధంగా అగ్ని◌ిషాల ప్రతిక్రియ చేసుకోవాలి.

మూ. పృష్ఠతః కక్ష్యా◌ంభాగే స్త్రీనివేశో గర్భవ్యాధివైద్యప్రత్యాఖ్యాతసంస్థా వృక్షోదకస్థానం చ. బహిః కన్యాకుమారపురమ్. పురస్తాదలంకారభూ◌ః, మన్త్రభూ◌ః, ఉపస్థానమ్, కుమారాధ్యక్షస్థానం చ. కక్ష్యాన్తరేష్వన్తర్వంశిక సైన్యం తిష్ఠేత్.

వ్యా. రాజనివాసానికి వెనుక వేరుగా నిర్మించిన కక్ష్యలో రాజభార్యల నివాసస్థానం, దాని వెనుక గర్భసంస్థ (గర్భవతులకు నివాసం) (దానివెనుక) వ్యాధి సంస్థ (వ్యాధితులకు నివాసం), దాని వెనుక "ఇంక ◌ళ్ల రోగం కుదరదు" అని చెప్పి వైద్యులు ◌డిచివెసినవాళ్ల నివాసం, ◌టి వెనుక చెట్ల తోపు, దాని వెనుక నీటి స్థానం (నూతులు, దిగుడుబా◌ మొదలైన◌) ఉండాలి.

రాజనివాసానికి ముందు రాజు అలంకరించుకునే గృహం, మన్త్రగృహం (మంత్రులు మొదలైన వాళ్లతో ఆలోచనలు చేసే గృహం) ఉపస్థానం (ఆస్థానమండపం), కుమారస్థానం (రాజకుమారుల నివాసం) అధ్యక్షస్థానం (ఆ యా కార్యాధ్యక్షుల స్థానం, అనగా సమాహర్త మొదలైన వాళ్ల కార్యాలయం అని గణపతి శాస్త్రి. 'కుమారాధ్యక్షస్థానమ్" అనేది ఒకదానికే పేరు అని గ్రహించి కాంగ్లే రాజకుమారులను తమ పర్యవేక్షణలో ఉంచుకొనే అధికారి స్థానం (officer in charge of Princes) అని అర్థం వ్రాశారు. కక్ష్యల మధ్యభాగాలలో అంతఃపురాధికారులైన కంచుకులు మొదలైన వాళ్ల సముదాయం ఉండాలి.

మూ. అన్తర్గృహగతః స్థ◌రస్త్రీపరిశుద్ధాం దే◌ం పశ్యేత్. న కాంచిదభిగచ్ఛేత్. దే◌గృహే లీనో హి భ్రాతా భద్రసేనం జఘాన. మాతుః శయ్యాన్తర్గతశ్చ పుత్రః కారూశమ్. లాజాన్ మధునేతి ◌షేణ పర్యస్య దే◌ కాశిరాజం, ◌షదిగ్ధేన నూపురేణ వైరన్త్యమ్, మేఖలామణినా సౌ◌రమ్, జాలూథమాదర్శేన, వేణ్యాం గూఢం శస్త్రం కృత్వా దే◌ ◌డూరథం జఘాన. తస్మాదేతాన్యాస్పదాని పరిహరేత్.

వ్యా. వృద్ధులైన స్త్రీలచేత పరిశోధించబడిన రాణీని తన ఇంటిలోనే ఉండి చూడాలి. (తన నివాసగృహానికి ఆమెను రప్పించి కలవాలి). ఏ స్త్రీవద్దకూ తాను వెళ్లకూడదు. రాణి ఇంటిలో దాగి ఉండి సోదరుడు భద్రసేనుణ్ణి చంపివేశాడు. పుత్రుడు తల్లి శయ్య క్రింద దాగి ఉండి కారూశదేశరాజును చంపివేశాడు. తేనె కలిపినవని చెప్పి పేలాలకు ◌షం కలిపి కాశిరాజును రాణి చంపివేసింది.

వైరంత్యు డనే వనవాసిదేశరాజును రాణి ◌షం పూసిన నూపురంతో చంపివేసింది. సౌ◌రదేశరాజును అతని రాణి వడ్డాణంలోని మణితో చంపివేసింది. అద్దంతో జాలూథుణ్ణి అతని రాణి చంపివేసింది. ◌డూరథుణ్ణి అతని రాణి తన జడలో శస్త్రం దాచి తెచ్చి దానితో చంపివేసింది. అందుచేత ఈ స్థానాలను అనగా ఆపదల హేతువులను పరిహరించాలి. అందువలనే ముందు వృద్ధస్త్రీల ద్వారా పరీక్ష చేయించిన పిమ్మటనే రాణులతో కలవాలని అర్థం.



మూ. ముణ్డజటిలకుహకప్రతిసంసర్గం బాహ్యాభిశ్చ దాసీభిః ప్రతిషేధయేత్. న చైనాః కుల్యాః పశ్యేయు రన్యత్ర గర్భవ్యాధిసంస్థాభ్యః. రూపాజీవాః స్నానప్రఘర్షశుద్ధశరీరాః పరివర్తితవస్త్రాలంకారాః పశ్యేయుః, ఆశీతికాః పురుషాః, పఞ్చాశత్కాః స్త్రియో వా మాతాపితృవ్యఞ్జనాః స్థ◌రవర్షవరాభ్యాగారికాశ్చావరోధానాం శౌచాశౌచం ◌ద్యుః, స్థాపయేయుశ్చ స్వా◌హితే.

వ్యా. బోడితలల సంన్యాసులతోను, జటాధారులైన సంన్యాసులతోను, వంచకులతోను లేదా బొమ్మలాట ఆడించేవాళ్లతోను, బైటనుండి వచ్చిన దాసీలతోను అంతఃపురస్త్రీలకు సంబంధాన్ని నిషేధించాలి. అంతఃపురస్త్రీల బంధుజనులు కూడ వాళ్లను గర్భసంస్థలోను, వ్యాధిసంస్థలలోను తప్ప మరెక్కడా చూడకూడదు (కలవకూడదు).

వేశ్యలు (అంతఃపురస్త్రీలను చూడవలసివచ్చినప్పుడు) స్నానంచేత, బాగా శరీరం రుద్దుకోవడంచేతా శరీరాలను పరిశుద్ధం చేసికొని, వస్త్రాలు అలంకారాలు మార్చుకొని వచ్చి చూడాలి. (వేశ్యలు ఈ ◌ధంగా వచ్చి రాజును చూడాలని గణపతి శాస్త్రి). ఎనభై సంవత్సరాల వయస్సు ఉన్న పురుషులు గాని, యాభై సంవత్సరాల వయస్సు

గల స్త్రీలు గాని అంతఃపురంలో ఉన్నవాళ్ల తండ్రులమూ తల్లులమూ అని చెప్పుకొంటూ అక్కడ ఉండి అంతఃపురస్త్రీశౌచాశౌచాలను పంత్రత్వాపంత్రత్వాలను తెలుసుకోవాలి. ముసలివాళ్లు, షండులు అయిన అభ్యాగారికులు (ఇంటి పనులు చక్కబెట్టేవాళ్లు) కూడ ఇట్లు చేస్తూ ఉండాలి. ేళ్లందరూ అంతఃపురస్త్రీలను ప్రభుహితంలో ఉంచాలి.

శ్లో. స్వభూమౌ చ వసేత్సర్వః పరభూమౌ న సంచరేత్,
న చ బాహ్యేన సంసర్గం కశ్చిదాభ్యన్తరో వ్రజేత్.

వ్యా. అంతఃపురంలో ఉండే ప్రతీవాడు తన స్థానంలోనే ఉండాలి. ఇతరుల స్థానంలో సంచరించకూడదు. ఎవడు ఎక్కడ పనిలో నియోగించబడ్డాడో అక్కడనే ఉండాలి అని అర్థం. అంతఃపురంలో ఉన్నవా ళ్లెవరూ బైటవాళ్లతో సంబంధం పెట్టుకొనగూడదు.

శ్లో. సర్వం చావేక్షితం ద్రవ్యం నిబద్ధాగమనిర్గమము,
నిర్గచ్ఛేదభిగచ్ఛేద్వా ముద్రాసంక్రాన్తభూఁకమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ఁనయాధికారికే ప్రథమాధికరణే ఁంశోధ్యాయః నిశాన్తప్రణిధిః

వ్యా. ప్రతి వస్తువూ బాగా పరీక్షించిన తరవాత అది అంతఃపురంలోనికి రావడాన్నీ, బైటకు వెళ్లడాన్ని పుస్తకంలో వ్రాసుకొని (Recorded in a register), ఆ వస్తువు ఉన్న పెట్టె మొదలైన దానికి ముద్ర (సీలు) వేసి దానిని అంతఃపురంలోనికి తీసికొనిరావడం గాని, బైటకు పంపడం కాని చెయ్యాలి.

ఁ. "ముద్రాసంక్రాన్తభూఁకమ్" అనేదానికి పై అర్థం గణపతిశాస్త్రి చెప్పినది." ముద్రతో మాత్రమే, అనగా ముద్రవేసిన తరవాతనే, ఒక ప్రదేశంనుంచి మరొక ప్రదేశానికి పంపబడేది" అని కాంగ్లే చెప్పిన అర్థం.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ఁనయాధికారికమైన ప్రథమాధికరణంలో "నిశాంతప్రణిధి" అనే ఇరవైయవ అధ్యాయం సమాప్తం.

అథ ఏకఁంశోఁధ్యాయః
అష్టాదశే ప్రకరణే ఆత్మరక్షితకమ్

మూ. శయనాదుత్థితః స్త్రీ గణైః ధన్విభిః పరిగృహ్యేత; ద్వితీయస్యాం కక్ష్యాయాం కఞ్చుకోష్ణీషిభిర్వర్షవరాభ్యాగారికైః, తృతీయస్యాం కుబ్జవామనకిరాతైః, చతుర్థ్యాం మన్త్రిభిః, సంబన్ధిభిః, దౌవారికైశ్చ ప్రాసపాణిభిః.

వ్యా. రాజు శయనంఁదనుండి లేవగానే ధనస్సులు ధరించిన స్త్రీల సముదాయాలు అతని చుట్టూ చేరాలి. రెండవ కక్ష్యలో ఒక ఁధమైన పొడవైన గౌనులు వంటి వాటిని (కంచుకాలను) తలపాగాలను ధరించిన, అంతఃపురంలో ఉండే వర్షవరులు (షండులు) రాజగృహంలోని పనులు చూచేవాళ్లు రాజు చుట్టూ చేరాలి.

మూడవ కక్ష్యలో గూనువాళ్లు, పొట్టివాళ్లు, కిరాతులు చేరాలి. నాల్గవ కక్ష్యలో మంత్రులు, బంధువులు, ప్రాస అనే ఆయుధం హస్తంలో ధరించిన ద్వారపాలకులూ రాజు చుట్టూ చేరాలి..



మూ. పితృపైతామహం, మహాసంబన్ధానుబన్ధం, శిక్షితమ్, అనురక్తమ్, కృతకర్మాణమ్,

జనమ్ ఆసన్నం కుర్వీత; నాన్యతోదేశీయమ్ అకృతార్థమానం, స్వదేశీయం వాప్యపకృత్యోపగృహీతమ్.
అన్తర్వంశికసైన్యం రాజానమన్తః పురం చ రక్షేత్.

వ్యా. తండ్రితాతలనుండీ వస్తున్నవాళ్లు ఏదో ఒక మంచి సంబంధం చేత తనకు సంబంధించినవాళ్లు, శిక్షణ పొందినవాళ్లు, తనపై అనురాగం కలవాళ్లు, పనులు సాధించి ఉన్నవాళ్లు అయిన మనుష్యులనే తన దగ్గర ఉంచుకోవాలి.

తన వలన ఏ ౦ధమైన లాభమూ, సంమానమూ పొంది ఉండని ౦దేశీయుణ్ణి గాని, స్వదేశీయుడే అయినా ఏదో ఒక అపకారం చేసి తరవాత మళ్ళీ సేవలోనికి తీసికొనబడిన వానిని గాని దగ్గరికి చేరనీయకూడదు. ప్రాసాదరక్షకుల సైన్యం (అంతర్వంశిక సైన్యమ్) రాజునూ, రాజాంతఃపురాన్నీ రక్షిస్తూ ఉండాలి.

మూ. గుప్తే దేశే మాహానసికః సర్వమాస్వాదబాహుల్యేన కర్మ కారయేత్. తత్ రాజా తథైవ ప్రతిభుఞ్జీత పూర్వమగ్నయే వయోభ్యశ్చ బలిం కృత్వా.

వ్యా. వంటవాళ్ల అధ్యక్షుడు ప్రతివస్తువూ అనేక పర్యాయములు రుచి చూస్తూ (లేదా మంచి రుచి ఉండే ౦ధంగా) రహస్యమైన (భటులచేత రక్షింపబడుతున్న) ప్రదేశంలో వంట చేయించాలి. రాజు ఆ పదార్థాలు వండిన పదార్థాలు వండినట్లుగా (నిలవసరుకు కాకుండా, మరే౦ కలపకుండా), ముందు అగ్నికీ, పక్షులకు బలి ఇచ్చి (హోమం చేసి పక్షులకు తినిపించి) తినాలి.

మూ. అగ్నే ర్జ్వాలాధూమనీలతా శబ్దస్ఫోటనం చ ౦షయుక్తస్య; వయసాం ౦పత్తిశ్చ. అన్నస్యోష్మా మయూరగ్రీవాభః, శైత్యమాశు, క్లిష్టస్యేవ వైవర్ణ్యమ్, సోదకత్వమ్, అక్లిన్నత్వం చ. వ్యఞ్జనానామాశుశుష్కత్వం చ క్వాథః శ్యామఫేనపటల౦చ్ఛిన్నభావః గన్ధస్పర్శరసవధశ్చ. ద్రవేషు హీనాతిరిక్తచ్ఛాయాదర్శనం ఫేనపటలసీమాన్తోర్ధ్వరాజీదర్శనం చ. రసస్య మధ్యే నీలారాజీ, పయసస్తామ్రా, మద్యతోయయోః కాలీ, దధ్నః శ్యామా, మధునః శ్వేతా, ద్రవ్యాణామార్ద్రాణామ్ ఆశుశాతనం వైవర్ణ్యం చ. కఠినానాం మృదుత్వం, మృదూనాం కఠినత్వం చ. తదభ్యాశే క్షుద్రసత్త్వవధశ్చ. ఆస్తరణప్రావరణానాం శ్యామమణ్డలతా, తన్తురోమపక్ష్మశాతనం చ. లోహమణిమయానాం పఙ్కమలోపదేహతా, స్నేహరాగగౌరవప్రభావవర్ణ స్పర్శవధశ్చ. ఇతి ౦షయుక్తజ్ఞాని.

వ్యా. ౦షం కలిసిన పదార్థం అగ్నిలో వేస్తే మంటా, పొగా కూడా నీలవర్ణంలో ఉంటాయి. చటచట చప్పుడు అవుతుంది. అది పక్షులు తింటే చచ్చిపోతాయి. ఉడికిన అన్నం౦ద వచ్చే ఆ౦రి నెమలికంఠం రంగులో ఉంటుంది. తొందరగా చల్లబడిపోతుంది. చేతితో పిసికినట్లు రంగు మారిపోతుంది. (కొంచెం నిలవ ఉంటే) నీళ్లు కారిపోతుంది. తడి ఉండదు. పచ్చళ్లు, పప్పు మొదలైన వ్యంజనాలు తొందరగా ఎండిపోతాయి. నిప్పు౦ద

పెట్టినప్పుడు మజ్జిగ ఉడికినట్లు ఉడికి, శ్యామవర్ణమైన నురుగు తెట్టు తేరి అది అసలు పదార్థం నుంచి వేరుపడిపోతుంది. వాటి వాసన, స్పర్శ, రుచీ కూడా చచ్చిపోతాయి. ద్రవపదార్థాలలో ౦షం కలిస్తే వాటి రంగు ఉండవలసినదానికంటె తక్కువగా గాని, ముదురుగా గాని ఉంటుంది. నురుగు బిళ్లలు బిళ్లలుగా పైకి తేలి కనబడుతుంది. పైన రేఖలు కనబడతాయి.

రసానికి (నెయ్యి, నూనె, చెరుకురసం మొదలైనవాటికి) పైన నీలవర్ణంగల చారలు, పాల౦ద ఎఱ్ఱని చారలు, మద్యం ౦దా, నీటి ౦దా నల్లని చారలు, పెరుగు౦ద శ్యామవర్ణంగల చారలు, తేనె౦ద తెల్లని చారలు కనబడతాయి. (మా౦డిపండ్లు, దానిమ్మపండ్లు మొదలైన) తడిగల ద్రవ్యాలలో ౦షం కలిస్తే అ౦ తొందరగా వాడిపోతాయి. నిలవ ఉన్నట్లు పాసిపోతాయి. ఉడికించినప్పుడు ముదురు నీలంరంగు కల౦ అవుతాయి.

శుష్కద్రవ్యాలు (జంతికలు మొదలైన◌ి) ◌ిషం కలిస్తే తొందరగా ◌ిడి చూర్ణం అయిపోతాయి. రంగు మారిపోతుంది. ◌ిషం కలిసిన కఠినపదార్థాలు మృదువుగా ఉంటాయి, మృదుపదార్థాలు కఠినం అవుతాయి. వాటి ప్రక్కకి చిన్నజంతువులు (చీమలు పురుగులు మొదలైన◌ి) చేరితే అ◌ి చచ్చిపోతాయి.

పక్క◌ీంద పరచుకొనే ఆస్తరణాలకీ, కప్పుకొనే కంబళీలు మొదలైన వాటికీ ◌ిషస్పర్శ తగిలితే వాటి ◌ీంద నల్లని మండలాలు (గుండ్రని ఆకారాలు) ఏర్పడతాయి. వాటి దారాలకు రోమాలకు సంబంధించిన చిన్న ఏసిలు రాలిపోతాయి. బంగారం మొదలైన లోహాలతో తయారుచేసినవాటికీ, స్ఫటికాదిమణులు పొదిగినవాటికీ ◌ిషస్పర్శ తగిలితే అ◌ి బురదవంటి మలాంతో పూయబడతాయి. వాటి నునుపు, కాంతీ, బరువు, ప్రభావమూ, రంగూ స్పర్శా నశిస్తాయి. ఇ◌ి ఆయా పదార్థాలకు ◌ిషస్పర్శ కలగడానికి చిహ్నాలు.

55

మూ. 1. ◌ిషప్రదస్య తు శుష్కశ్యావవక్త్రతా, వాక్సఙ్గః, స్వేదః, ◌ిజృమ్భణం, చాతిమాత్రం వేపథుః, ప్రస్ఖలనమ్, వాక్య◌ిప్రేక్షణమ్, ఆవేశః, కర్మణి స్వభూమౌ చానవస్థాన◌ితి.

2. తస్మాదస్య జాఙ్గలీ◌ిదో భిషజశ్చాసన్నాః స్యుః.

వ్యా. 1 ఆహారాదులలో ◌ిషం కలిపినవాని ముఖం ఎండిపోయి నల్లబడి పోతుంది. మాట తడబడుతుంది. చెమట పట్టుతుంది. ఆవలింతలు, ఎక్కువ వణకు, తొట్రుబాటు, పక్కవాళ్లమాట ◌ినబడకపోవడం లేదా మాటలాడుతూ ఇటూ అటూ చూడడం (వాక్య ◌ిప్రేక్షణం) చేస్తున్న పనిలో కంగారు ఒకచోట నిలబడజాలకపోవడం కలుగుతాయి.

2. అందువలన భోజన సమయంలో ◌ిష◌ిద్యలో ప్ర◌ీణులు, వైద్యులూ రాజుకు చుట్టుప్రక్కల ఉండాలి.

మూ. భిషక్ భైషజ్యాగారా దాస్వాద◌ిశుద్ధమ్ ఔషధం గృహీత్వా పాచకపేషకాభ్యామ్ ఆత్మనా చ ప్రతిస్వాద్య రాజ్ఞే ప్రయచ్ఛేత్. పానం పానీయం చౌషధేన వాఖ్యాతమ్.

వ్యా. వైద్యుడు తాను ముందుగా రుచి చూడడంచేత పరిశుద్ధమైనదని నిశ్చయించిన మందు, మందులు నిల్వచేసే ఇంట్లోనుండి తీసికొనివచ్చి, ముందుగా అది వంటవానిచేత, పప్పులు మొదలైన◌ి రుబ్బేవాడిచేత (పేషక) రుచి చూపించచేసి, తానుకూడా రుచి చూచి అప్పుడు రాజుకు ఇవ్వాలి. పానము (మద్యం) పానీయమూ (మంచినీళ్లు) కూడా ఔషధం చేతనే వ్యాఖ్యానించబడింది. అనగా ఔషధం ◌ిషయంలో తీసికొనవలసిన జాగ్రత్తలు ◌ీటి ◌ిషయంలో కూడా తీసుకోవాలి.

మూ. కల్పకప్రసాధకాః స్నాతశుద్ధవస్త్రహస్తాః సముద్రముపకరణమ్ అన్తర్వంశికహస్తాదాదాయ పరిచరేయుః.

వ్యా. మంగళ్లు, అలంకరించేవాళ్లూ కూడా స్నానం చేసి, పరిశుద్ధములైన వస్త్రాలు ధరించి, చేతులు పరిశుద్ధంగా ఉంచుకొని ముద్రతో కూడిన, అనగా సీలువేసి ఉన్న సాధనాలు అంతఃపురరక్షకుడి దగ్గరనుండి తీసికొని రాజు దగ్గరికి (సేవార్థమై) రావాలి.

మూ. స్నాపకసంవాహకాస్తరకరజకమాలాకారకర్మ దాస్యః కుర్యుః, తాభిః అధిష్ఠితా వా శిల్పినః. ఆత్మచక్షుషి నివేశ్య వస్త్రమాల్యం దద్యుః. స్నానానులేపన ప్రఘర్షచూర్ణవాసస్నానీయాని చ స్వవక్షోబాహుషు. ఏతేన పరస్మాదాగతకం చ వ్యాఖ్యాతమ్.

వ్యా. స్నానం చేయించేవాళ్ళు, ఒళ్లు పట్టేవాళ్లు, ఆసన శయనాదుల◌ీంద దుప్పట్లు మొదలైన◌ి (కప్పేవాళ్ళు) పరిచేవాళ్లు, చాకళ్లు, దండలు గుచ్చేవాళ్లు చేయవలసిన పనులన్నీ దాసీలు (ఆడబానిసలు) చెయ్యాలి. లేదా ఆ దాసీల పర్యవేక్షణలో శిల్పులు (స్నాపకసంవాహకాదులు) చెయ్యాలి. వస్త్రాలు, పూలమాలలూ ముందుగా తమ నేత్రం ◌ీంద ఉంచుకొని (◌ిషం లేదని పరీక్షకోసం) తరువాత రాజుకు ఇవ్వాలి.

స్నాన సమయంలో ఉపయోగించే ఒంటికి రాసుకునే వస్తువులు, ఒంటికి నలుగు పెట్టే చూర్ణాలు (ప్రఘర్షణ చూర్ణ) వస్త్రాలు, స్నాన సాధనాలు ముందుగా తమ వక్ష స్థలాల ంుదా, బాహువుల ంుదా కొంతసేపు ఉంచుకొని తరువాత రాజుకు ఇవ్వాలి. దీనిచేత ఇతర దేశాలనుండి వచ్చిన వస్తువు వ్యాఖ్యానించబడింది. అనగా ఇతర దేశాలనుండి, ఇతరులనుండి వచ్చిన వస్తువులను రాజుకు సమర్పించే ముందు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి అని అర్థం.

మూ. కుశీలవాః శస్త్రాగ్నిరసవర్జం నర్మయేయుః. ఆతోద్యాని చైషామ్ అన్తస్తిష్ఠేయుః, అశ్వరథద్విపాలఙ్కారాశ్చ.

వ్యా. కుశీలవులు (అనగా రాజు ఎదుట నాట్యాభినయాదులు చేసేవాళ్లు) శస్త్ర ప్రయోగమూ, అగ్నిప్రయోగమూ, రసప్రయోగము ఉండని ఆటలు మాత్రమే ప్రదర్శించాలి. వాళ్లు ఉపయోగించే వాద్యాలు, అశ్వాలంకారాలు, రథాలంకారాలు, గజాలంకారాలు అంతఃపురంలోనే ఉండాలి (ఆటల సమయంలో మాత్రమే అం వాళ్లకి ఇవ్వాలని అర్థం).

56

మూ. మౌలపురుషాధిష్ఠితం యానవాహనమారోహేత్. నావం చాప్త నాంకాధిష్ఠితమ్. అన్యనౌప్రతిబద్ధాం వాతవేగవశాం చ నోపేయాత్. ఉదకాన్తే సైన్యమాసీత. మత్స్యగ్రాహంశుద్ధమవగాహేత. వ్యాలగ్రాహపరిశుద్ధముద్యానం గచ్ఛేత్.

వ్యా. ంశ్వాస పాత్రులైన మనుష్యులు ఉన్న, లేదా పరీక్షించిన, యానమూ (బండి మొ.) వాహనమూ (అశ్వాదికమూ) ఎక్కాలి. ఆప్తుడైన నాంకుడు (నావ నడిపేవాడు) ఉన్న పడవ ఎక్కాలి. మరొక పడవకి కట్టిన పడవనుగాని, గాలి ఎటు ఉంటే అటు పోయే పడవ గాని ఎక్కకూడదు.

(రాజు పడవలో ప్రయాణం చేస్తున్నప్పుడు రెండు గట్లంుదా) ఇసక సంుపంలో సైన్యం నిలిచి ఉండాలి. పల్లెవాళ్లు పరిశోధించిన పిమ్మటనే నీటిలో దిగాలి. పాములు పట్టేవాళ్లు పరిశోధించిన పిమ్మటనే ఉద్యానంలో ప్రవేశించాలి.

మూ. లుబ్ధకైః శ్వగణిభిః అపాస్తస్తేనవ్యాలపరాబాధభయం చలలక్ష పరిచయార్థం మృగారణ్యం గచ్ఛేత్.

2. ఆప్తశస్త్రగ్రాహాధిష్ఠితం సిద్ధతాపసం పశ్యేత్. మన్త్రిపరిషదా సామన్తదూతమ్. సన్నద్ధోశ్వం, హస్తినం, రథం వారూఢః సన్నద్ధమనీకం గచ్ఛేత్.

వ్యా. బోయవాళ్లు, కుక్కలు పెంచేవాళ్లు ముందుగా వెళ్లి దొంగల వల్ల, క్రూరమృగాల వల్ల, శత్రువులవల్ల భయం లేదని నిర్ణయించిన మృగరాణ్యానికి (మృగాలు ఉండే అరణ్యానికి) చంచలమైన (కదిలే) లక్ష్యాన్ని కొట్టే నేర్పు సంపాదించడం కోసం (వేటడడానికి) వెళ్లాలి.

2. శస్త్రం ధరించిన ఆప్తుడైన మనిషిని దగ్గర ఉంచుకొని (తన దర్శనం కోసం వచ్చిన) మునిని చూడాలి (ఇతడు శత్రువు పంపిన గూఢపురుషుడు కావచ్చును కదా?) సామంతరాజు పంపగా వచ్చిన దూతను మంత్రి పరిషత్తుతో కలిసి ఉండి చూడాలి. ఆయుధాదులతో సిద్ధంగా ఉన్న సైన్యాన్ని పరీక్షించడానికై వెళ్లేటప్పుడు సన్నద్ధుడై అనగా శిరస్త్రాణమూ కవచమూ మొదలైనం ధరించి, అశ్వం గాని, గజం గాని, రథంగాని ఎక్కి వెళ్లాలి.

మూ. నిర్యాణేభియానే చ రాజమార్గముభయతః కృతారక్షం దణ్డిభిరపాస్తశస్త్రహస్త ప్రప్రజితవ్యఙ్గం గచ్ఛేత్. న పురుషసంబాధమవగాహేత. యాత్రాసమాజోత్సవప్రహవణాని చ దశవర్గికాధిష్ఠితాని గచ్ఛేత్.

వ్యా. రాజప్రసాదంనుంచి బైటకు వెళ్లేటపుడు గాని రాజప్రసాదానికి వెళ్లేటపుడు గాని రాజమార్గానికి రెండు వైపులా రక్షకభటులు నిలిచి ఉండాలి. దండాలు చేతులలో ధరించిన రాజభటులు (దణ్డిభిః staff bearers) రాజమార్గంలో ఉన్న శస్త్ర హస్తులను (చేతులలో ఆయుధాలు ఉన్నవాళ్లను), సన్యాసులను, అంగంకారం ఉన్న వాళ్లను రాజు కంట బడకుండా దూరంగా తొలగించాలి. కిక్కిరిసి ఉన్న జనం మధ్యలోనికి వెళ్లకూడదు. దశవర్గికులు (కూడా

పదిమంది భటులుండే రక్షాధికారులు (officers in command of ten soldiers each) ముందుగా వెళ్లి పరీక్షించిన పిమ్మటనే యాత్రలకీ (fairs), సమాజాలకి (gatherings), ఉత్సవాలకీ, ప్రహవణాలకీ (ఉద్యాన భోజనాదులు) వెళ్లాలి.

శ్లో. యథా చ యోగపురుషైరన్యాన్ రాజాధితిష్ఠతి

తథాయమన్యబాధేభ్యో రక్షేదాత్మానమాత్మవాన్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ంనయాధికారికే ప్రథమాధికరణే ఏకంంశో ఞ్యాయః ఆత్మరక్షితకమ్. ఏతావతా కౌటిలీయాస్యార్థశాస్త్రస్య ంనయాధికారికం ప్రథమ మధికరణం సమాప్తమ్.

వ్యా. రాజు యోగపురుషుల ద్వారా (గూఢపురుషాదుల ద్వారా) ఏ ంధంగా ఇతర రాజులను పరీక్షిస్తూ ఉంటాడో (అనగా వాళ్లఁద ఒక కన్ను వేసి ఉంటాడో) అదే ంధంగా ఇతర రాజులు యోగపురుషుల ద్వారా తనకు కలిగించే బాధలనుండి కూడా ప్రయత్నపూర్వకంగా తనను రక్షించుకోవాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ంనయాధికారికమైన ప్రథమాధికరణంలో 'ఆత్మరక్షితకం' అనే ఇరవై ఒకటవ అధ్యాయం సమాప్తం. ఇంతటితో ంనయాధికారికం అనే ప్రథమాధికరణం సమాప్తం.



అథ అధ్యక్షప్రచారః - ద్వితీయమ్ అధికరణమ్
ప్రథమోంధ్యాయః

ఏకోనంంశప్రకరణే జనపదనివేశః

మూ. భూతపూర్వమ్, అభూతపూర్వం వా జనపదం పరదేశాప వాహనేన, స్వదేశాభిష్యన్దనయనేన వా నివేశయేత్. శూద్రకర్షకప్రాయం కులశతావరం, పఞ్చశతకులవరం గ్రామం క్రోశద్విక్రోశసీమానమ్, అన్యోన్యారక్షం నివేశయేత్. నదీశైలవనగృష్టిదరీ సేతుబన్ధశాల్మలీశఁక్షీరవృక్షానన్తేషు సీమ్నాం స్థాపయేత్.

వ్యా. పూర్వంనుంచీ ఉన్నది కాని, క్రొత్తగా నెలకొల్పవలసినది కాని అయిన జనపదాన్ని (గ్రామాన్ని) ఇతరదేశాలనుంచి ప్రజలను తన దేశంలోనికి తీసికొని వచ్చిగాని, తన దేశంలోనే (ఉన్న చోటు చాలనంతగా) చాలా ఎక్కువగా ఉన్న జనాన్ని మరొక ప్రదేశానికి తరలించడం ద్వారా గాని నెలకొల్పాలి. నెలకొల్పిన గ్రామంలో శూద్రులు, వ్యవసాయదారులు అధికంగా ఉండాలి. కనీసం వంద కుటుంబాలు ఉండాలి. ఐదు వందల కుటుంబాలు ంంచకూడదు. గ్రామానికీ గ్రామానికీ మధ్య సరిహద్దు (ఇళ్లనుండి) ఒక క్రోసు లేదా రెండు క్రోసులు దూరం ఉండాలి. ఆ గ్రామస్థులు పరస్పరం రక్షించుకొనేటట్లు ఉండాలి. లేదా ఒకరి భూంని మరొకరు ఆక్రంంచకుండా చూడాలి. నది, పర్వతం, గృష్టి (ఒక వృక్ష ంశేషం), పెద్ద కొండలోయ, సేతు బంధమూ సరిహద్దులుగా ఏర్పరచాలి. సరిహద్దుల చివర బూరుగుచెట్లు, పాలచెట్లు నాటాలి.

ం. 'గృష్టి'కి బదులు 'భృష్టి' అని పాఠం ఉన్నది. దానికి గులకరాళ్లు, ఇసుక మొదలైనది

అని అర్థం. అనగా నది ఎండిపోవడంచేత కాని, మరేదైనా కారణం చేత గాని ఏదైనా ఒక ప్రదేశం గులకరాళ్లు మొదలైనవాటితో నిండి ఉంటే దానిని సరిహద్దు చెయ్యాలి అని అర్థం.

మూ. అష్టశతగ్రామ్యా మధ్యే స్థానీయమ్, చతుఃశతగ్రామ్యా ద్రోణముఖమ్, ద్విశతగ్రామ్యాః కార్వాటికమ్, దశగ్రా◌సంగ్రహేణ సంగ్రహణం స్థాపయేత్.

వ్యా. ఎని◌ది వందల గ్రామాల మధ్య స్థానీయాన్ని, నాలుగు వందల గ్రామాల మధ్య ద్రోణముఖాన్ని, రెండు వందల గ్రామాల మధ్య కార్వాటికాన్ని, పది గ్రామాలను సంగ్రహించి, అనగా పది గ్రామాలకు కలిపి, సంగ్రహణాన్ని స్థాపించాలి.

◌. 'స్థానీయం' మొదలైన◌ మామూలు గ్రామం కంటే పెద్దవైన పెద్దగ్రామాలు లేదా చిన్న పట్టణాలు (ఘ్రూ. ). ఇ◌ పన్నులు వసూలు చేసే గోపుడు, స్థానికుడు మొదలైన అధికారులు నివసించే పట్టణాలు (ఆశంఘుఁ). స్థానీయంకంటే ద్రోణంముఖం చిన్నది; దానికంటే కార్వాటికం, దానికంటే సంగ్రహణం చిన్నది.

మూ. అన్తేష్వన్తపాలదుర్గాణి జనపదద్వారాణి అన్తపాలాధిష్ఠితాని స్థాపయేత్. తేషామన్తరాణి వాగురికశబరపులిన్దచణ్డాలారణ్యచరా రక్షేయుః.

వ్యా. సరిహద్దులలో సరిహద్దులు రక్షించే (అంతపాల) దుర్గాలు స్థాపించాలి. అ◌ జనపదంలోనికి ప్రవేశించడానికి ద్వారాలుగా ఉంటాయి. వాటికి అంతపాలుడు అధ్యక్షుడుగా ఉంటాడు. ఒక అంతపాల దుర్గానికీ మరొక అంతపాలదుర్గానికీ మధ్యనున్న ప్రదేశాన్ని వాగురికులు (పాశాలు - ఉచ్చులు - ఒగ్గి మృగాలను పట్టేవాళ్లు), శబరులు, పులిందులు, చండాలులు, అరణ్యంలో నివసించేవాళ్లు రక్షిస్తూ ఉండాలి. అనగా అంతపాలులు ◌ళ్ల సహాయంతో ఆ ప్రాంతాన్ని రక్షిస్తూ ఉండాలి.



మూ. ఋత్విగాచార్యపురోహితశ్రోత్రియేభ్యో బ్రహ్మదేయాని అదణ్డక రాణి అభిరూపదాయకాని ప్రయచ్ఛేత్. అధ్యక్ష- సంఖ్యాయకాదిభ్యః గోప- స్థానిక - అనీకస్థ- చికిత్సక- అశ్వదమక - జఙ్ఘాకరికేభ్యశ్చ ◌క్రయాధాన వర్జమ్.

వ్యా. ఋత్విక్కులకు, ఆచార్యులకు, పురోహితునికి, శ్రోత్రియులకు (వేద◌దులకు) దండము (రెండు పంటలు పండించవలసిన భూ◌లో మూడు పంటలు పండించవలసిన భూ◌లో మూడు పంటలు పండించడం, సాగుకు ఎక్కువ నీరు వాడుకోవడం మొదలైనదానికి ◌ధించినా జరిమానా), పన్నులూ లేని, తగిన పుత్రాదులకు చెందే అనగా వాళ్ల పుత్రులు, పౌత్రులు మొదలైనవాళ్లు కూడా వేదాధ్యయనాది సంపన్నులైన పక్షంలో వంశక్రమంచేత వాళ్లకు చెందే, బ్రహ్మదేయాలను, (అనగా బ్రాహ్మణులకు ఇచ్చే పొలాలను) ఇవ్వవలెను.

ఆయా శాఖల అధ్యక్షులకు, గణకులకు (సంఖ్యాయకులు=accountants) మొదలైన వాళ్లకు, గోపునకు (పది లేదా ఐదు గ్రామాల అధిపతి స్థానికునికీ (నగరంలోని నాల్గవ భాగానికి అధిపతి), ఏనుగులకు శిక్షణ ఇచ్చే వాళ్లకు, వైద్యులకు, గుఱ్ఱాలకు శిక్షణ ఇచ్చేవాళ్లకు, జంఘాకరికులకు (దూరదేశాలకు వెడుతూ వస్తూ ఉండే వార్తాహరాదులు) అమ్ముకోవడానికి గాని, ఆధానానికి (తనఖా పెట్టడం) గాని అధికారం లేకుండా (కేవలం అనుభ◌ంచడానికి మాత్రం) భూ◌ ఇవ్వాలి.

మూ. కరదేభ్యః కృతక్షేత్రాణ్యైకపురుషకాణి ప్రయచ్ఛేత్. అకృతాని కర్తృభ్యో నాదేయాత్.
వ్యా. కృతక్షేత్రాలను (వ్యవసాయం చేయడానికి అనుగుణంగా చేయబడిన భూములను) పన్ను ఇచ్చేవాళ్లకు ఒక్క తరానికి మాత్రమే అనుభ◌ంచడానికి ◌లుగా ఇవ్వాలి. అకృత క్షేత్రాలను (పండించడానికి ◌లుగా లేని క్షేత్రాలను) వాటిని బాగు చేసినవాళ్లనుండి తిరిగి తీసికొనకూడదు. సర్వాధికారాలతో వాళ్లకే ఇచ్చివేయాలి.

మూ. అకృషతామాచ్ఛిద్య అన్యేభ్యః ప్రయచ్ఛేత్. గ్రామభృతక వైదేహకా వా కృషేయుః. అకృషన్తో◌హీనం దద్యుః. ధాన్యపశుహిరణ్యైశ్చై నానుగృహ్ణీయాత్. తాన్యను సుఖేన దద్యుః.

వ్యా. ఇచ్చిన భూ◌ని దున్నినవాళ్లనుండి ఆ భూ◌ని లాగికొని ఇతరులకు ఇవ్వాలి. లేదా గ్రామం నౌకర్లు గాని, వర్తకులు గాని ఆ భూ◌లో వ్యవసాయం చెయ్యాలి. వ్యవసాయం చేయనివాళ్లు దానివల్ల రాజధనాగారానికి వచ్చిన నష్టాన్ని చెల్లించాలి. వ్యవసాయం చేసే వాళ్లకి ధాన్యమూ, పశువులూ, బంగారమూ (డబ్బూ) ఇచ్చి అనుగ్రహించాలి. వాళ్లు తీసికొన్న ధాన్య ధనాదులను (పంటలు చేతికి అందిన తరువాత) సుఖంగా (శ్రమ కలగని ◌ధంగా చిన్న చిన్న మొత్తాలలో) రాజుకు తిరిగి చెల్లించివేయాలి.

మూ. అనుగ్రహపరిహారౌ చైభ్యఃకోశవృద్ధికరౌ దద్యాత్ ః. కోశోపఘాతకౌ వర్జయేత్. అల్పకోశో హి రాజా పౌరజానపదానేవ గ్రసతే. నివేశసమకాలం యథాగతకం వా పరిహారం దద్యాత్. నివృత్తపరిహారన్ పితేవానుగృహ్ణీయాత్.

వ్యా. వ్యవసాయం చేసేవాళ్లకి, రాజు తన కోశానికి వృద్ధిని కలిగించే అనుగ్రహ పరిహారాలు ఇస్తూ ఉండాలి (స్వస్థుడుగా, నష్టం లేని స్థితిలో ఉన్నవానికి అభివృద్ధి కోసం ఇచ్చే ద్రవ్యం అనుగ్రహం. నష్టాలలో ఉన్నవానికి ఆ నష్టం పూడ్చుకొనడం కోసం ఇచ్చే ద్రవ్యం పరిహారం. పరిహార = compensation. ఇది గణపతి శాస్త్రి వ్యాఖ్య. పరిహారం=exemption ◌నహాయింపు అని కాంగ్లే). తన కోశానికే నష్టం కలిగించే అనుగ్రహ పరిహారాలను వర్జించాలి; ఇవ్వకూడదు. కోశం అల్పంగా ఉన్న రాజు పౌరుల్నీ జానపదుల్నీ కూడా ◌ంగేస్తాడు కదా? (ఒక కులం, కుటుంబం వచ్చి ఒక చోట) నివాసం ఏర్పరచుకొన్న వెంటనే గాని, వచ్చిన కులాలకు వచ్చినట్లు గాని పరిహారం ఇవ్వాలి. పరిహారాలు పూర్తి అయిపోయిన వాళ్లను తండ్రివలె అనుగ్రహించాలి.



మూ. ఆకరకర్మాన్తద్రవ్యహస్తివనవ్రజవణిక్పథచారాన్, వారిస్థలప థపణ్యపత్తనాని చ నివేశయేత్.

వ్యా. గనులు, కర్మాంతాలు (కర్మాగారాలు), ద్రవ్యవనాలు (చందనాదులు లభించే వనాలు), గజ వనాలు, గొల్లపల్లెల మార్గాలు, వర్తకుల మార్గాలు, జలమార్గాలు, స్థల మార్గాలు, వస్తువుల క్రయ ◌క్రయ స్థానాలు ఏర్పరచాలి.

◌. పణ్యపత్తనాని అనగా వస్తువుల అమ్మడం కొనడం జరిగే ప్రదేశాలు అని గాని, వస్తువులు వచ్చే లేదా ఎగుమతి చేసే ఓడరేవు లని గాని అర్థం చెప్పవచ్చు. "ఆకర .... ప్రచారన్" అనే పదంలోని ప్రచారశబ్దాన్ని ఆకరాదిశబ్దాలతో అన్వయించి గనులలోను, కర్మాగారాలలోను, ద్రవ్య వనాలలోను, హస్తి వనాలలోను, గొల్లపల్లెలలోను, వర్తకుల మార్గాలలోనూ జరగవలసిన పనులు నిరాఘాటంగా జరిగేటట్లు చూడాలి, అని కాంగ్లే చెప్పినారు.

మూ. సహోదకమ్, ఆహార్యోదకం వా సేతుం బన్ధయేత్. అన్యేషాం వా బధ్నతాం భూ◌మార్గవృక్షోపకరణానుగ్రహం కుర్యాత్; పుణ్యస్థానారామాణాం చ. సంభూయ సేతుబన్ధాదపక్రామతః కర్మకరబలీవర్దాః కర్మ కుర్యుః. వ్యయకర్మణి చ భాగీ స్యాత్, న చాంశం లభేత.

వ్యా. నీటితో కూడిన సేతువును గాని మరొక చోటనుంచి నీరు తీసికొని రావలసిన సేతువును గాని కట్టించాలి. అనగా నిత్య జల ప్రవాహం ఉన్న నది నీరు అడ్డుకొనడానికి సేతువు (అడ్డకట్ట ◌ు) కట్టించాలి. లేదా వర్షోదకం గాని, నదులలో అధికంగా ఉంటే ఉదకం గాని రప్పించి నిలవ ఉంచే సేతువును కట్టించాలి. ఇలాంటి సేతువులను ఎవరైనా పౌరులు కట్టుతున్నప్పుడు వాళ్లకి భూ◌, మార్గమూ, వృక్షాలూ ఇతర సాధనాలూ సమకూర్చి సహాయం చెయ్యాలి.

(కొంతమందితో కలిసి సేతుబంధం చేస్తానని ముందు చెప్పి) కలిసి చేసే సేతుబంధం కార్యం నుంచి మధ్యలో ఎవడైనా తప్పుకుంటే అతడు చేయవలసిన పని అతని కర్మచారులచేతనో, ఎడ్లచేతనో రాజు చేయించాలి. ఖర్చులో కొంత భాగం ఆ మనిషి భరించేటట్లు చేయ్యాలి (ఆ సేతువు నిర్మాణం పూర్తి అయిన తరువాత కలిగే ఫలంలో) వానికి భాగం ఇవ్వకూడదు.

మూ. మత్స్యప్లవహరితపణ్యానాం సేతుషు రాజా స్వామ్యం గచ్ఛేత్. దాసాహితకబన్ధూననుశృణ్వతో రాజా ినయం గ్రాహయేత్. బాలవృద్ధవ్యాధిత వ్యసన్యనాథాంశ్చ రాజా బిభృయాత్, స్త్రియమప్రజాతాం, ప్రజాతాయాశ్చ పుత్రాన్.

వ్యా. సేతువులు నిర్మించిన తరువాత లభించే మత్స్యాలపైన, బాతులు మొదలైన వాటిపైన, పచ్చని సరుకులపైనా రాజుకే అధికారం. (తమ పై అధికారుల) మాటలు ినని దాసులకూ, ఆహితకులకూ (పూచీకత్తుపై ఉంచిన మనుష్యులు) బంధువులకూ రాజు ినయం నేర్పాలి. సంరక్షకులెవరూ లేని బాలుల్నీ, వృద్ధుల్నీ, వ్యాధులతో బాధపడుతున్నవారినీ, కష్టాలలో ఉన్నవాళ్లనూ, ఇతర అనాధలనూ, గొడ్రాలినీ, పిల్లలను కన్న స్త్రీ యొక్క (అనాథులైన) పుత్రుల్నీ రాజు పోషించాలి.

మూ. బాలద్రవ్యం గ్రామవృద్ధా వర్ధయేయుః ఆవ్యవహారప్రాపణాత్, దేవద్రవ్యం చ. అపత్యదారాన్, మాతాపితరౌ, భ్రాతౄనప్రాప్తవ్యవహారాన్, భగినీః కన్యాః ిధవాశ్చాబిభ్రతః శక్తిమతో ద్వాదశపణో దణ్డః, అన్యత్ర పతితేభ్యః; అన్యత్ర మాతుః.

వ్యా. గ్రామంలో ఉండే వృద్ధులు (పెద్దలు)-(తల్లిదండ్రులు మొదలైనవాళ్లు లేని) బాలుర ద్రవ్యాన్ని వాళ్లకు వ్యవహారం వచ్చేవరకు, అనగా మైనారిటీ తీరి మెజారిటీవచ్చే వరకూ, వృద్ధి పొందించాలి. దేవతా ద్రవ్యం కూడా వృద్ధి పొందించాలి. శక్తి ఉండి కూడా సంతానాన్నీ, భార్యనూ, తల్లిదండ్రులనూ, వ్యవహారం పొందని (మైనరులుగా ఉన్న) సోదరులనూ, ివాహం కాని సోదరులను, ిధవలైన సోదరీలను పోషించనివానికి పన్నెండు పణాల దండం ిధించాలి. అయితే పైన చెప్పినవాళ్లు పతితులైతే పోషించనివానికి ఈ దండం లేదు. కాని తల్లి పతిత అయినా కూడా పోషించవలసిందే.



మూ. పుత్రదారమప్రతిిధాయ ప్రవ్రజతః పూర్వః సాహసదణ్డః. స్త్రియం చ ప్రవ్రాజయతః. లుప్తవ్యవాయః ప్రవ్రజేదాపృచ్ఛ్య ధర్మస్థాన్; అన్యథా నియమ్యేత.

వ్యా. పుత్రులకీ, భార్యకీ జీవనోపాధి కల్పించకుండా సంన్యాసం తీసికొని ఇల్లు వదలి వెళ్లిపోయేవానికి ప్రథమ సాహస దండం (రెండు వందల యాభై పణాల దండం) ిధించాలి.

స్త్రీకి సంన్యాసం ఇప్పించి ఇల్లు ిడిచి వెళ్లిపోయేటట్లు చేసే వానికి కూడా ప్రథమ సాహస దండం ిధించాలి. పూర్తిగా మైథునశక్తి ఉడిగిన పురుషుడు ధర్మాధికారుల అనుమతి తీసికొని సంన్యాసం తీసికోవాలి. అలా కాక మరొక ిధంగా చేసిన పక్షంలో వానిని నిర్బంధించాలి.

మూ. వానప్రస్థాదన్యః ప్రవ్రజితభావః, సుజాతాదన్యః సంఘః సాముత్థాయకాదన్యః సమయానుబన్ధో వా నాస్య జనపదముపనిిశేత.

వ్యా. వానప్రస్థుడు తప్ప ిగిలిన ప్రవ్రజితులు (సంన్యాసులు). రాజు క్షేమం కోసం, రాజ్యం క్షేమం కోసం ఏర్పడిన సంఘం తప్ప ఇతర సంఘమూ, అందరూ కలిసి చెరువులు తవ్వడం మొదలైన పనులు చేయడం కోసం ఏర్పడిన జనసముదాయం తప్ప ఏదో ఒక ఒప్పందంతో ఏర్పడిన సముదాయం (సంఘం) జనపదంలో నివాసం ఏర్పరచుకొనకూడదు.

ి. వైదిక సంప్రదాయం ప్రకారం వానప్రస్థులుగా ఉన్నవాళ్లు తప్ప బౌద్ధ సంన్యాసులు మొదలైన వాళ్లు, ఆ దేశంలో పుట్టిన వాళ్ల సంఘం తప్ప ిదేశీయుల సంఘమూ అని కాంగ్లే అర్థం చెప్పారు. ఈ నియమాలన్నీ కొత్తగా ఏర్పరచే జన పదాలకు సంబంధించిని గాన జనపదాలు స్థిరంగా ఏర్పడిన తరువాత బౌద్ధ సంన్యాసులు మొదలైనవాళ్లు

కూడా రాజు అనుమతితో జనపదంలో ప్రవేశించ వచ్చుననీ, ప్రారంభంలో మాత్రం ఆ జనపదానికి ఉపయోగించేవాళ్లు మాత్రమే రావచ్చుననీ కొందరు వ్యాఖ్యానించారు.

మూ. న చ తత్రారామాః ిహారార్థాః శాలాః స్యుః. నటనర్తనగాయన వాదకవాగ్జీవనకుశీలవా వా న కర్మ ిఘ్నం కుర్యుః, నిరాశ్రయత్వాత్ గ్రామాణామ్, క్షేత్రాభిరతత్వాచ్చ పురుషాణాం కోశ ిష్టిద్రవ్యధాన్య రసవృద్ధిర్భవతీతి.

వ్యా. గ్రామంలో ఉద్యానవనాలు గాని, ిహారం కొరకు నాట్యశాలాదులు కాని ఉండకూడదు. నటులు, నర్తకులు, గాయకులు, వాద్యాలు ప్రయోగించేవాళ్లు, వాగ్జీవనులు, కుశీలవులు గ్రామాలలో జరిగే కృష్యాదికర్మలకు ిఘ్నం కలిగించకూడదు. గ్రామాలు నటాదులు నివసించవలసిన స్థానాలు కావు. పురుషులందరూ తమ తమ కార్య క్షేత్రాలలో అత్యాసక్తితో పనులు చేస్తూ ఉండడంవల్ల కోశవృద్ధి, కర్మకారుల వృద్ధి, వస్తువుల సమృద్ధి, ధాన్య సమృద్ధి, నెయ్యి మొదలైన రసాల సమృద్ధి కలుగుతుంది.

ి. ిష్టిః= పని చేసేవాడు లేదా బలవంతంగా చేయించబడిన పని.

శ్లోః పరచక్రాటి గ్రస్తం వ్యాధిదుర్భిక్షపీడితమ్
దేశం పరిహరేద్రాజా వ్యయక్రీడాశ్చ వారయేత్.

వ్యా. శత్రు సైన్యంచేతా, ఆటికులచేతా ఆక్రమించబడినదీ, వ్యాధులచేతా దుర్భిక్షం చేతా పీడించబడినదీ అయిన దేశాన్ని ఆ బాధలనుంచి దూరం చెయ్యాలి. ఎక్కువ వ్యయంతో కూడిన ఆటలు నిషేధించాలి.

ి. పరసైన్యాదిగ్రస్తమైన భూమికి పన్నులనుండి మినహాయింపు ఇవ్వాలి అని కాంగ్లే.

శ్లో. దణ్డ ిష్టికరాబాధై రక్షేరుపహతాం కృషిమ్,
స్తేనవ్యాల్విషగ్రాహైర్వ్యాధిభిశ్చ పశువ్రజాన్.

వ్యా. దండం (జుల్మానాలు) చేత, వెట్టిచాకిరీ చేయించడంచేత, పన్నులచేత కలిగిన పీడచేత దెబ్బ తిన్న వ్యవసాయాన్ని రక్షించాలి. అనగా గ్రామస్థులకు దండాది బాధ లేకుండా చూడాలి. దొంగలచేత, క్రూరమృగాలచేత, ిషంచేత, మొసళ్లచేత, వ్యాధులచేత పీడించబడిన పశు సముదాయాలను రక్షించాలి.

శ్లో. వల్లభైః కార్మికైః స్తేనైరన్తపాలైశ్చ పీడితమ్,
శోధయేత్ పశుసంఘైశ్చ క్షీయమాణం వణిక్పథమ్.

వ్యా. రాజ వల్లభులచేతా అనగా రాజుకు (తనకు) దగ్గరగా ఉండే బంధుమిత్రాదులచేతా కార్మికులచేతా (కార్మికులనగా పన్ను వసూలు చేసే అధికారులు అని గణపతిశాస్త్రి. రాజ్యకార్యనిర్వాహకులైన అధికారులని కాంగ్లే), దొంగలచేతా, సరిహద్దులను రక్షించే అధికారులచేతా పీడింపబడిన, పశుసముదాయం తగ్గిపోతున్న వర్తకుల మార్గాన్ని ఆ బాధలన్నీ తొలగించి రక్షించాలి.

ి. పశుసంఘైః=అనగా వ్యాఘ్రాదులచేత (పీడింపబడుచున్న) అని గణపతి శాస్త్రి. పైన వ్రాసిన ిధంగా కాంగ్లే. పై అర్థమే యుక్తం అని తోస్తుంది. వ్యాఘ్రాదులను పశువు లనరు కదా?

శ్లో. ఏవం ద్రవ్యద్విపవనం సేతుబన్ధమథాకరాన్,
రక్షేత్ పూర్వకృతాన్ రాజా నవాంశ్చాభిప్రవర్తయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్ష ప్రచారే ద్వితీయాధికరణే ప్రథమోఽధ్యాయః జనపదనివేశః, ఆదితో ద్వావింశః..

వ్యా. రాజు ఈ ిధంగా ద్రవ్య వనాలనూ, గజవనాలనూ, సేతుబంధాలను, గనులను - పూర్వం నుంచీ ఉన్న వాటిని రక్షించాలి, కొత్తవాటిని నిర్మింపచేయాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధికరణంలో జనపదనివేశం అనే ప్రథమాధ్యాయం సమాప్తం. మొదటినుండి ఇరవై రెండవ అధ్యాయం సమాప్తం.

అథ ద్వితీయోఽధ్యాయః
ింశే ప్రకరణే భూిచ్ఛిద్రిధానమ్

(Disposal of Non-agricultural land)

మూ. అకృష్యాయాం భూమౌ పశుభ్యో ివీతాని ప్రయచ్ఛేత్. ప్రదిష్టాభయస్థావరజఙ్గమాని చ బ్రాహ్మణేభ్యో బ్రహ్మసోమారణ్యాని, తపోవనాని చ తపస్విభ్యో గోరుతపరాణి ప్రయచ్ఛేత్. తావన్మాత్రమేకద్వారం ఖాతగుప్తం స్వదుఫలగుల్మగుచ్ఛమకణ్టకిద్రుమమ్, ఉత్తానతోయాశయమ్, దాన్తమృగచతుష్పదమ్, భగ్ననఖదంష్ట్రవ్యాలమ్, మార్గాయుక హస్తినీకలభం మృగవనం ిహారార్థం రాజ్ఞఃకారయేత్.

వ్యా. వ్యవసాయం చేయడానికి అనుకూలంగా లేని భూిలో పశువుల కోసం బీళ్లు ఏర్పరచాలి. బ్రాహ్మణుల కొరకు బ్రహ్మ సోమారణ్యాలను, అనగా వేదాధ్యయనం చేయడానికీ, సోమయాగం చేయడానికీ ఉపయోగించే అరణ్యాలను, మునులకు తపో వనాలను, క్రోసు వైశాల్యం ిించకుండా నిర్మించి అక్కడ ఉన్న చర వస్తువులకు (మృగాదులకు), స్థిర వస్తువులకు (వృక్షాదులకు) అభయం ఇవ్వాలి అనగా రక్షణ కల్పించాలి.

ి. ఇక్కడ "బ్రాహ్మణేభ్యః" "తపోవనాని తపస్విభ్యః" అనేి మూలంలో లేవు. వ్యాఖ్యాతలు చేర్చి ఉంటారని కాంగ్లే అభిప్రాయం. వానప్రస్థాదుల కోసం బ్రహ్మ సోమారణ్యాలు అని మాత్రమే అర్థం. అి బ్రాహ్మణులకు మాత్రమే ఉద్దిష్టమైని కావు.

వ్యా. తావదితి:- రాజు ిహరించడం కోసం క్రోసు ప్రమాణం గల మృగవనాన్ని (జంతువుల పార్క్) కూడా నిర్మించాలి. దానికి ఒకే ద్వారం ఉండాలి. చుట్టూ ఆగడ్త చేత రక్షింపబడిన ఆ వనంలో తియ్యని పండ్లతో నిండిన మొక్కలు, పొదలు ఉండాలి. ముళ్లు లేని చెట్లు, లోతు లేని చిన్న చెరువులు ినీతాలైన, అనగా మచ్చిక చేయబడిన, లేళ్లు. ఇతర జంతువులూ ఉండాలి. అక్కడ ఉన్న వ్యాఘ్రాది క్రూరమృగాల కోరలు, గోళ్లు పీకివేయాలి. వేటకి వెళ్లేవాళ్లకి ఉపయోగించే ఏనుగులు, ఆడ ఏనుగులు, చిన్న ఏనుగులు (ఏనుగు పిల్లలూ) ఉండాలి.

మూ. సర్వాతిథిమృగం ప్రత్యన్తే చాన్యమృగవనం భూివశేన వా నివేశయేత్. కుప్యప్రదిష్టానాం చ ద్రవ్యాణామేకైకశో వా వనం నివేశయేత్; ద్రవ్యవనకర్మాన్తాటిశ్చ ద్రవ్యవనాపాశ్రయాః.

వ్యా. రాజ్యం సరిహద్దులో కాని, లేదా తగిన ప్రదేశం లభించడాన్ని బట్టి మరొక చోట గాని అతిథులుగా వచ్చే ముక్తాని జంతువులకు స్వాగతం ఇచ్చే ఒక మృగవనం నిర్మించాలి. అక్కడ బైటనుండి వచ్చిన మృగాలకు (అతిథి మృగాలకు) పూర్తి రక్షణ ఇవ్వాలి అని భావం.

ప్రత్యన్తే అనగా సిపమునందు అని గ.శా. కుప్యప్రకరణంలో చెప్పిన ద్రవ్యాలలో (దేవదారు వృక్షాలు, జనుము, నార తీసే చెట్లు మొదలైనవాటిలో) ఒక్కొక్క దానికి ఒక్కొక్క వనం ఏర్పరచాలి. ఆ అటి ద్రవ్యాలకి సంబంధించిన కర్మాగారాలు (Factories) ద్రవ్యవనాలలో పని చేసేవాళ్లకి నివాసంగా అడవులను ఏర్పరచాలి.

మూ. ప్రత్యన్తే హస్తివనమ్, అటవ్యారక్షం నివేశయేత్. నాగవనాధ్యక్షః పార్వతం నాదేయం సారసమ్, అనూపం చ నాగవనం ◌దితప్రవేశనిష్కసనం నాగవనపాలైః పాలయేత్. హస్తిఘాతినం హన్యుః. దన్తయుగం స్వయంమృతస్యాహరతః సపాదచతుష్పణో లాభః.

వ్యా. రాజ్యం సరిహద్దులలో అడవులలో నివసించేవారిచేత రక్షింపబడిన హస్తి వనాన్ని (ఏనుగులను పెంచే వనాన్ని) ఏర్పరచాలి.

నాగవనాధ్యక్షుడు నాగ వనపాలుల సహాయంతో పర్వత స◌ీపంలో గాని, నదీ స◌ీపంలోగాని, సరస్సుల స◌ీపంలోగాని, ఎక్కువగా నీటి చెమ్మ ఉండే (అనూపం) ప్రదేశం దగ్గర గాని ఉన్న నాగ వనాన్ని, దాని సరిహద్దులో, లోపల ప్రవేశించే మార్గాలు, బైటకు వచ్చే మార్గాలు బాగా తెలుసుకుని రక్షించాలి.

ఏనుగును చంపిన వానిని చంపివేయాలి. తనంతట తానే మరణించిన ఏనుగు రెండు దంతాలూ తీసికొని వచ్చిన వానికి నాలుగు పణాలు ఒక పావు బహుమతిగా ఇవ్వాలి.

62

మూ. నాగవనపాలాః హస్తిపకపాదపాశికసై◌ికవనచరకపారికర్మి కసఖాః హస్తిమూత్రపురీషచ్ఛన్నగన్ధాః, భల్లాతకీ శాఖాప్రతిచ్ఛన్నాః పఞ్చభిః సప్తభిర్వా హస్తిబన్ధకీభిః సహ చరన్తః శయ్యాస్థానపద్యాలణ్డకూలపాతోద్దేశేన హస్తికులపర్యగ్రం ◌దుః.

వ్యా. నాగ వన రక్షకులు మావటి వాళ్లతోను, ఏనుగు పాదాలకు పాశాలు వేసి కట్టడం తెలిసినవాళ్లతోను (పాదపాశిక), సరిహద్దులను రక్షించే వాళ్లతోను (సై◌ిక), వనచరులతోను, పారికర్మికులతోను (ఏనుగులకు సపర్య చేయడంలో నేర్పు ఉన్న వాళ్లతోను) కలిసి, ఏనుగుల మూత్రపురీషాల వాసనచేత ఇతరములైన వాసనలన్నీ కప్పబడేటట్లు చేసికొని, భల్లాతకి అనే చెట్టు కొమ్మలు కప్పుకొని ఐదు లేదా ఏడు హస్తి బంధకీలతో, అనగా ఏనుగును పట్టడానికి శిక్షణ ఇచ్చిన ఆడ ఏనుగులతో, కలిసి సంచరిస్తూ, (ఏనుగులు) శయనించే స్థానాలు, అడుగు జాడలు (పద్యా), లండాలు (లద్దెలు), నదులు మొదలైన వాటి ఒడ్లను పొడిచి పడవేసిన ప్రదేశాలూ ◌ిటిని పట్టి ఏనుగుల మందల పరిమాణాన్ని తెలుసుకోవాలి. పర్యగ్రమ్ అనగా ఏనుగుల గుంపులు తిరిగే ప్రదేశం యొక్క పరమావధిని అని గ.శా.

మూ. యూథచరమ్, ఏకచరమ్, నిర్యూథమ్, యూథపతిమ్ హస్తినం, వ్యాలం, మత్తం, పోతం, బద్ధముక్తం చ నిబన్ధేన ◌ద్యుః. అనీకస్థప్రమాణైః ప్రశస్తవ్యఞ్జనాచారాన్ హస్తినో గృహ్ణీయుః. హస్తిప్రధానో హి ◌జయో రాజ్ఞామ్. పరానీకవ్యూహదుర్గస్కన్ధావారప్రమర్దనా హ్యతిప్రమాణశరీరాః ప్రాణహరకర్మాణో హస్తిన ఇతి.

వ్యా. ఏనుగుల మందలో తిరిగేదానిని, ఒంటరిగా తిరిగేదానిని, యూథం (మంద) నుంచి బైటకు వచ్చిన దానిని, యూథానికి నాయకత్వం వహించే ఏనుగును, దుష్టస్వభావం గల ఏనుగును (వ్యాలం), మదించినదానిని, (పదేళ్ల) చిన్న పిల్లను, ఒకసారి బంధించి ◌డిచివేయబడినదానిని, నిబంధం (లెక్కల పుస్తకం Register) ప్రకారం (వాళ్లు) తెలుసుకొని ఉండాలి.

అనీకస్థుల, అనగా గజశిక్షణ ఇచ్చేవాళ్ల, ప్రమాణంచేత (వాళ్ల సలహా ప్రకారం) ప్రశస్తములైన చిహ్నాలు (లక్షణాలు) ప్రవర్తనా ఉన్న ఏనుగులను పట్టుకోవాలి. ఎందుచేతననగా రాజుల ◌జయం ఏనుగులే ప్రధానంగా గలది (ఏనుగుల ◌ీదనే ఆధారపడి ఉన్నది). చాలా పెద్ద శరీరాలతో ప్రాణాలను హరించే పనులు చేసే ఏనుగులు శత్రువుల సైన్యాలను, సైన్య వ్యూహాలను, దుర్గాలను, స్కంధావారాలను (◌ిలిటరీ కాంప్) మర్దించివేస్తాయి.

శ్లో. 'కలిఙ్గాఙ్గగజాః శ్రేష్ఠాః ప్రాచ్యాశ్చేదికరూశజాః,
దాశార్ణాశ్చాపరాన్తాశ్చ ద్విపానాం మధ్యమా మతాః.

శ్లో. సౌరాష్ట్రికాః పాఞ్చనదాస్తేషాం ప్రత్యవరాః స్మృతాః,
సర్వేషాం కర్మణా ీర్యం జవస్తేజశ్చ వర్ధతే.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ద్వితీయోఽధ్యాయః
భూిచ్ఛిద్రిధానమ్; ఆదితస్త్రయోింశః.

వ్యా. కళింగ - అంగదేశాలకు చెందిన ఏనుగులు శ్రేష్ఠమైని. తూర్పు దేశానికి, ఛేది కరూశ దేశాలకు చెందినిి, దశార్ణదేశానికి చెందినిి, పశ్చిమదేశానికి చెందినిి మధ్యరకం ఏనుగులు. సురాష్ట్ర - పంచనద ప్రాంతాలకి చెందినిి చాలా తక్కువ రకం ఏనుగులు. అయితే సరియైన శిక్షణ ఇస్తే (కర్మణా) ఏ ప్రాంతానికి చెందినా ఏనుగు యొక్క ీర్యమూ, వేగమూ, తేజస్సూ కూడా వృద్ధి పొందుతాయి.

బాలానందిని అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధ్యాయం, మొదటినుండి ఇరవై మూడవ అధ్యాయం సమాప్తం.

అథ తృతీయోఽధ్యాయః
ఏకిింశప్రకరణే దుర్గిధానమ్

మూ. చతుర్దిశం జనపదాన్తే సాంపరాయికం దైవకృతం దుర్గం కారయేత్, అన్తర్ద్వీపం స్థలం వా నిమ్నావరుద్ధమ్ ఔదకం, ప్రాస్తరం గుహాం వా పార్వతం నిరుదకస్తమ్బమ్ ఇరిణం వా ధాన్వనమ్, ఖఞ్జనోదకం స్తమ్బగహనం వా వనదుర్గమ్. తేషాం నదీపరతదుర్గం,

జనపదారక్షస్థానమ్, ధాన్వనవనదుర్గమటిస్థానమ్ ఆపద్యపసరో వా.



వ్యా. దేశానికి చివర (దేశం సరిహద్దులలో) నాలుగు దిక్కులలోనూ యుద్ధానికి తగిన దైవకృతమైన దుర్గాన్ని నిర్మించుకోవాలి. దైవకృతం అనగా సహజంగా ఎగుడుదిగుడుగా ఉన్న, శత్రువులు ప్రవేశించడానికి శక్యం కాని ప్రదేశం అని అర్థం. లేదా ఔదకదుర్గాన్ని (ఉదకంతో నిర్మించిన దుర్గాన్ని) ఏర్పరచుకోవాలి.

ఇది చుట్టూ నీరు ఉండడంవల్ల ఏర్పడినది కావచ్చును లేదా చాలా ఎత్తైన ప్రదేశం చుట్టూ పల్లంగా ఉన్న చెరువులు మొదలైనిి ఉండడంచేత ఏర్పడినది కావచ్చును. లేదా పార్వత దుర్గం (పర్వతాలతో సంబంధించిన దుర్గం) ఏర్పరచుకోవాలి.

ఇది పర్వతపు చరియలు చుట్టూ ఉండడంచేత గాని, సహజమైన పెద్ద పెద్ద గుహలు ఉండడంచేత ఏర్పడినది గాని కావచ్చును. లేదా ధాన్వనదుర్గం ఏర్పరచుకోవాలి.

ఇది చుట్టూ చాలా దూరంవరకూ నీళ్లూ, గడ్డీ లేనిది కావచ్చును, లేదా చుట్టూ ఊషర ప్రదేశం (చిటి భూి) ఉన్నది కావచ్చును. లేదా వనదుర్గం ఏర్పరచుకోవాలి. ఇది బురదతో నిండి నడవడానికి శక్యం కాని నీళ్లు చుట్టూ ఉన్నది కావచ్చును లేదా చిన్న మొక్కలతోను, పాదాలతోను ప్రవేశించడానికి శక్యం కానిదైనా అయి ఉండవచ్చును.

ఈ ిధంగా దైవకృత దుర్గం, ఔదక దుర్గం, పార్వత దుర్గం, ధాన్వన దుర్గం, వన దుర్గం అని నాలుగు ిధాలని అర్థం. ఈ దుర్గాలలో నదీ దుర్గ, పర్వత దుర్గాలు ఆపత్సమయాలలో దేశాన్ని రక్షించడానికి ఉపయోగిస్తాయి. ధాన్వన, వనదుర్గాలు ఆటంకులకు స్థానంగాను, ఆపత్సమయాలలో పారిపోయి దాగి ఉండడానికి ఉపయోగిస్తాయి.

మూ. జనపదమధ్యే సముదయస్థానం స్థానీయం నివేశయేత్. వాస్తుకప్రశస్తే దేశే నదీసంగమే హ్రదస్య వా అంశోషస్యాఙ్కే, సరసః తటాకస్య వా వృత్తం, దీర్ఘ, చతురస్రం వా వాస్తువశేన ప్రదక్షిణోదకం పణ్యపుట భేదనమ్, అంసవారిపథాభ్యుపేతమ్. తస్య పరిఖాస్తిస్రో దణ్డాన్తరాః కారయేత్ చతుర్దశ ద్వాదశ దశేతి దణ్డాన్ ిస్తీర్ణాః ిస్తారాదవగాధాః పాదోన మర్థం వా త్రిభాగమూలా మూలే చతురశ్రాః పాషాణోపహితాః పాషాణేష్టకా పార్శ్వబద్ధా వా, తోయాన్తికీః, ఆగన్తుకతోయపూర్ణా వా సపరివాహాః పద్మగ్రాహవతీః.

వ్యా. దేశానికి మధ్య నగర నిర్మాణవేత్తలు మంచిదని చెప్పిన ప్రదేశంలో నదీసంగమం దగ్గరగాని, ఎప్పటికీ ఎండని హ్రదం ప్రక్కన గాని, ఆ హ్రదం సరస్సు (అనగా సహజంగా ఏర్పడినది) కావచ్చు లేదా తటాకం (మనుష్యులు తవ్వినది) కావచ్చును. సముదాయానికి స్థానమైన, అనగా పన్నులు మొదలైనవాటి ద్వారా వచ్చిన ధనం ఒక చోట సమకూర్చుకొనే స్థానమైన, స్థానీయాన్ని (మహా గ్రామ - మహా నగరాదికాన్ని) నిర్మించాలి.

అది వాస్తు వశం చేత అనగా ఆ ప్రదేశాన్ని బట్టి వృత్తాకారంలో ఉండవచ్చు. దీర్ఘాకారంగా ఉండవచ్చు లేదా చతురస్రంగా ఉండవచ్చును. ఈ స్థానీయానికి కుడి వైపున జలప్రవాహం ఉండాలి. దీనిలో స్థల మార్గంచేత, జల మార్గం చేత చేరడానికి ీలైన పుటభేదనం ఉండాలి.

"స్థానీయం అనగా ఎనిిది వందల గ్రామాలకి ప్రధానగ్రామం (హెడ్ క్వార్టర్స్). వసూలు చేసిన పన్నులు ఇక్కడ చేరుస్తారు. కోటలో ఉన్న రాజ్య ప్రధాన నగరంగా కూడా ఇది చెప్పబడుతూ ఉంటుంది. "పణ్యపుటభేదనమ్" అనగా అనేక ప్రదేశాలనుంచి వచ్చిన సరుకుల సంచులు ిప్పే స్థానం అని అర్థం.



తస్యేతి - ఆ స్థానీయానికి చుట్టూ ఒకదానికీ ఒక దానికీ మధ్య ఒక దండం (ఆరడుగులు) ఎడం ఉన్న మూడు కందకాలు తవ్వించాలి. వాటి వెడల్పు (ప్రాకారం దగ్గర ఉన్నదాని వెడల్పు మొదలు) వరసగా పధ్నాలుగు దండాలు, పన్నెండు దండాలు, పది దండాలు ఉండాలి. వాటి లోతు వెడల్పులోని నాలుగు వంతులలో మూడు వంతులుగాని, సగం గాని ఉండాలి.

వాటి అడుగు మట్టం వెడల్పు పైన ఉన్న గట్టుకీ మధ్య ఎంత వెడల్పు ఉందో అడుగు మట్టం వెడల్పు కూడా అంతే ఉండాలి. పూర్తిగా రాళ్లతో కట్టాలి; లేదా వాటి పార్శ్వాలు (నీటి ప్రక్కగట్లు మాత్రం) రాళ్లతోను ఇటుకలతోను కట్టాలి (చపటా చెయ్యాలి).

భూిలోని నీటి వరకూ (నేలలోని నీరు బైటకు వచ్చేవరకూ లోతుగా) తవ్వనం గాని, లేదా బైటనుండి నీరు వచ్చేిగా గాని ఉండాలి. నీళ్లు ఎక్కువ ఉన్నప్పుడు వానిని బైటకు వదిలివేసే మార్గం (పరివాహం) ఉండాలి. వాటిలో పద్మాలు, మొసళ్లు పెంచాలి.

మూ. చతుర్దణ్డావకృష్టం పరిఖాయాః షడ్దణ్డోచ్ఛ్రితమ్, అవరుద్ధం తద్ద్విగుణిష్కమ్భం ఖాతాత్ వప్రం కారయేదూర్ధ్వచయం మఞ్చపృష్ఠం, కుమ్భకుక్షికం వా హస్తిభిర్గోభిశ్చ క్షుణ్ణం కణ్టకిగుల్మ ిషవల్లీప్రతానవన్తమ్. పాంసుశేషేణ వాస్తుచ్ఛిద్రం వా పూరయేత్.

వ్యా. పరిఖకు నాలుగు దండాల దూరంలో (పరిఖలు) తవ్విన మట్టితో ఆరుదండాల (35 అడుగుల ఎత్తైన వప్రం (గోడ) నిర్మించాలి. క్రిందనుంచి కరిగిపోకుండా చాలా గట్టిగా ఉండేటట్లు చెయ్యాలి. దాని వెడల్పు ఎత్తుకు రెట్టింపు

ఉండాలి. ఆ వప్రం ఊర్ధ్వచయం (క్రింద లావుగాను పైకి వెళ్లగా వెళ్లగా సన్నంగాను ఉన్నది) గాని, మఞ్చపృష్ఠం (చదునైన పై భాగం కలది) గాని "కుంభకుక్షికం" (కుండ వంటి పొట్టగలది అనగా మధ్యభాగంలో పైకి ఉబ్బినట్లు ఉన్నది) గాని అయివుండాలి. ఇది గ.శా. వ్యాఖ్య.

ఊర్ధ్వచయంగా అనగా పై పైకి వెళ్లగా సన్నగా ఉండి పై భాగాన చదునుగా ఉండాలి అని కాంగ్లే. (దీనిని నిర్మించే సమయంలో) మట్టిని ఏనుగులచేత, ఎడ్లచేత తొక్కించాలి. దీనికి అన్ని వైపులా ముళ్ల పొదలు, ◌షపు తీగలు ఉండాలి. వప్రం కట్టగా ◌గిలిన మట్టి నగరంలో లేదా రాజభవన ప్రాంతంలో ఉన్న వాస్తుచ్ఛిద్రాన్ని (ఎగుడు దిగుడుగా ఉండడంచేత గాని తదితర కారణాలచేతగాని గృహాదినిర్మాణాలకి అనువుగా లేని ప్రదేశాన్ని) పూడ్చాలి.

మూ. వప్రస్యోపరి ప్రాకారం ◌ష్కమ్భద్విగుణోత్సేధమ్, ఐష్టకం, ద్వాదశహస్తాదూర్ధ్వమ్. ఓజం యుగ్మం వా ఆచతుర్వింశతిహస్తాదితి కారయేత్. రథచర్యాసంచారం తాలమూలమురజకైః కపిశీర్షకైశ్చాచితాగ్రం, పృథుశిలాసహితం వాశైలం కారయేత్; నత్వేవ కాష్ఠమయమ్. అగ్నిరవహితో హి తస్మిన్ వసతి.

65

వ్యా. వప్రం పైన కాల్చిన ఇటుకలతో ప్రాకారం నిర్మించాలి. దాని ఎత్తు వెడల్పుకు రెట్టింపు ఉండాలి. ఎత్తు పన్నెండు హస్తాలు దాటి ఇరవై నాలుగు హస్తాల దాకా ఉండాలి. హస్తాల సంఖ్య 13, 15, 17 ఇత్యాది ◌ధంగా బేసి సంఖ్యలో కాని 12, 14, 16 ఇత్యాది రీతిలో సరి సంఖ్యలో కాని ఉండవచ్చు.

ఈ ప్రాకారం ◌ద రథాలు నడిచేటట్లు ఉండాలి. ప్రాకారం పై భాగం ◌ద తాటిచెట్టు మొదలు ఆకారంలోను, మద్దెల ఆకారంలోను, కోతి తల ఆకారంలోను (అంచుల దగ్గర) పెద్ద పెద్ద దిమ్మలు కట్టించాలి. లేదా ఇటికలకు బదులు పెద్ద రాతి బండలతో కూర్చిన శిలామయమైన ప్రాకారం కట్టించాలి. కఱ్ఱతో మాత్రం ఎన్నడూ కట్టించకూడదు.

దానిలో ఎల్లప్పుడూ అగ్ని సమయం కోసం వేచి ఉంటుంది.

మూ. ◌ష్కమ్భచతురశ్రమట్టాలకముత్సేధసమావక్షేపం సోపానం కారయేత్. త్రింశద్దణ్డాన్తరం చ.

వ్యా. ప్రాకారం ◌ద దాని వెడల్పుకు చతురస్రంగా ఉండే అట్టాలకాన్ని (బురుజును) నిర్మించాలి. అనగా ప్రాకారం వెడల్పు ఆరు హస్తాలు ఉంటే ఆరు హస్తాల చతురస్రాకారంలో ఉన్న బురుజును కట్టించాలి. దాని◌ద నుంచి దిగడానికి మెట్లు కట్టించాలి. ఆ మెట్ల ఎత్తు ఎంత ఉంటుందో వాటి వెడల్పు అంతే ఉండాలి. ఇలాంటి బురుజుకీ బురుజుకీ మధ్య ముప్పై దండాల వ్యవధానం ఉండాలి.

మూ. ద్వయోరట్టాలకయోర్మధ్యే సహర్మ్యద్వితలామధ్యర్ధాయామాం ప్రతోలీం కారయేత్. అట్టాలక ప్రతోలీమధ్యే త్రిధానుష్కాధిష్ఠానం సాపిధానచ్ఛిద్ర ఫలకసంహిత ◌తీన్ద్రకోశం కారయేత్.

వ్యా. రెండు అట్టాలకాల (బురుజుల) మధ్య రెండస్తులు గల హర్మ్యం (తెల్లని మేడ) తో కూడిన వెడల్పుకంటే ఒకటిన్నర రెట్లు పొడవు గల ప్రతోలిని (గృహ ◌శేషం గ.శా.) కట్టించాలి. ప్రతోలి అనగా ఎత్తైన గోపురం వంటిది, హర్మ్యం అనగా హాలు (కాం)

2. అట్టాలకానికీ ప్రతోలీకి మధ్య ముగ్గురు ధనుర్ధారులు ఉండడానికి తగిన, మూతలు ఉన్న ఛిద్రాలతో కూడిన ఫలకాలతో నిర్మించిన ఇంద్రకోశాన్ని నిర్మింపచేయాలి. దీని ఫలకాలలో చాలా ఛిద్రాలు ఉండడంచేత దీనికి ఇంద్రకోశం అని పేరు (కాం).

మూ. 1. అన్తరేషు ద్విహస్త◌ష్కమ్భం పార్శ్వే చతుర్గుణాయామమ్ అనుప్రాకారమ్ అష్టహస్తాయతం దేవపథం కారయేత్.

2. దణ్డాన్తరా ద్విదణ్డాన్తరా వా చార్యాః కారయేత్, అగ్రాహ్యే దేశే ప్రధాంతికాం నిష్కుహద్వారం చ.

వ్యా. ప్రాకారాన్ని అనుసరించి (ప్రాకారం వెంబడి) అట్టాలక - ప్రతోలీ - ఇంద్రకోశాల మధ్య దేవపథం (రహస్యమార్గం. గ.) నిర్మింపచేయాలి. దాని వెడల్పు రెండు హస్తాలుండాలి. ప్రక్కలయందు ఎనింది హస్తాల పొడవు ఉండాలి. (అష్టహస్తాయతమ్ అనేది "చతుర్గుణాయామమ్" అనే పదానికి ంవరణం).

2. శత్రువులు ఆక్రంంచడానికి శక్యం కాని ప్రదేశంలో ఒక దండం లేదా రెండు దండాల వెడల్పు గల చార్యలు ఏర్పాటు చేయించాలి. ప్రధాంతికను, నిష్కుహ ద్వారం కూడా ఏర్పాటు చేయించాలి.

ం. చార్య అనగా ఎక్కి దిగే ప్రదేశం 'ప్రధాంతికా' అనగా భటులు దాగి ఉండడానికి

తగిన చాటైన ప్రదేశం. 'నిష్కుహద్వారం' చెట్టు తొఱ్ఱవంటి ద్వారం. శత్రువు ఎవరైనా వచ్చినప్పుడు వాళ్ల సంచారాన్ని కనిపెట్టడానికి ఉపయోగించేది (గ). భటులు దేవపథంనుంచి ప్రాకారం బైట గోడ దగ్గరికి వెళ్లడానికి ఉపయోగించే ద్వారం అని కొందరు.

మూ. బహిర్జానుభఞ్జనీ త్రిశూలప్రకరకూపకటావపాతకణ్టకప్రతిసరాహి పృష్ఠ, తాలపత్రశృఙ్గాటక శ్వదంష్ట్రార్గలో పస్కన్దనపాదుకామ్బరీషోదకపావనకైః ఛన్నపథం కారయేత్.

వ్యా. కోటకి బైట లేదా పరిఖలకి బైట జానుభంజని మొదలైన వాటిని అక్కడక్కడ ఉంచి కప్పివేసిన మార్గం నిర్మింపచేయాలి. జానుభఞ్జన్యః = మోకాళ్లు ంరిగేటట్లు చేసే కఱ్ఱతో చేసిన యంత్రాల సూదిమొనలున్న కీలాలు (మేకుల వంటిం). ంటికి 'జానుమాత్రీ, అని కూడా పేరు'. త్రిశూలప్రకరః=గట్టి కఱ్ఱతోను, లోహంతోను చేసిన వాడియైన త్రిశూలాల సముదాయం. కూపః=నుయ్యి, కూటాః=ఇనుప ఊచలు. అవపాతాః=గడ్డి మొదలైన వాటితో కప్పిన గోతులు. కణ్టకప్రతిసరాః =ఇనుపముళ్లు ఉన్నతీగలు.

అహిపృష్ఠాని=మాంసం లేని పాము అస్థి పంజరం ఆకారంలో ఉన్న సూది మొనలు గల ఇనుప వస్తువులు, తాళపత్రాణి=అలాంటివే తాటాకు ఆకారంలో ఉన్నం. శృఙ్గాటకాని=మూడు కొనలున్న లోహ యంత్రాలు. శ్వదంష్ట్రాః=కుక్క దంతాల ఆకారంలో ఉన్న యంత్రాలు.

అర్గలాని=అడ్డగడియల ఆకారంలో ఉన్న యంత్రాలు. ఉపస్కన్దనాని=కాలికి తగిలి మనిషి బోర్లా పడే టట్లు చేసే కఱ్ఱలు. పాదుకాః=ఒక్క పాదానికి మాత్రమే సరిపోయే, బురదతో నింపిన గోతులు, అమ్బరీషాణి= కణకణలాడే నిప్పులున్న గోతులు. ఉదకపావనకాని=పాడైపోయిన (మురికి) నీళ్లతో నింపిన చిన్న గుంటలు (మార్గం అంతా ంటితో కప్పించాలి).



మూ. 1. ప్రాకారముభయతో మణ్డపక మధ్యర్ధదణ్డం కృత్వా ప్రతోలీషట్తలానన్తరం ద్వారం నివేశయేత్. పఞ్చదణ్డా దేకోత్తరవృద్ధ్యా ఆష్టదణ్డాదితి చతురశ్రమ్. ద్విదణ్డం వా షడ్భాగమాయామా దధికమష్టభాగంవా.

2. పఞ్చదశహస్తాదేకోత్తర మష్టాదశహస్తాదితి తులోత్సేధః.

3. స్తమ్భస్య పరిక్షేపాఃషడాయామాఃద్విగుణో నిఖాతః చూలికాయాశ్చతుర్భాగః.

వ్యా. 1. (ద్వారం నిర్మించదలచినచోట) ప్రాకారానికి రెండు వైపులా ఒకటిన్నర దండాల ప్రమాణం గల మండపకాన్ని (ముందుకు పొడుచుకొని వచ్చే, గొఱ్ఱె తల ఆకారంలో ఉండే నిర్మాణం మండపకం) నిర్మించాలి.

ప్రతోళికోసం ఆరు దూలాలకి చోటు ఉండేటట్లు చేసి (కాం) ప్రతోళికి ఆధారమైన ఆరు స్తంభాలు అమర్చి వాటి ప్రక్కనే (గ.శా) (మండపకాలమధ్య) ద్వారం నిర్మించాలి.

ఆ ద్వారం ప్రాకారానికి అనుగుణంగా (అనగా ప్రకారం వెడల్పును పట్టి) ఐదు దండాలు మొదలు, ఒక్కొక్క దండం పెంచుకుంటూ ఎనిమిది దండాల చతురస్రంగా ఉండాలి. కొందరి అభిప్రాయం ప్రకారం ద్వారం వెడల్పు రెండు దండాలు చాలు.

ఎత్తు ఎంత ఉన్నదో దానికంటె (ద్వారం వెడల్పు) ఆరవ వంతుగాని, ఎనిమిదవ వంతు గాని ఎక్కువ ఉండాలి. (ఐదు దండాల చతురశ్రం అయితే దాని ఆరో భాగం మూడు హస్తాల ఎనిమిది అంగుళాలు. ఎనిమిదవభాగం రెండున్నర హస్తాలు. ఇరవై నాలుగు అంగుళాలు ఒక హస్తం. నాలుగు హస్తాలు ఒక దండం: షడ్దండాదిచతురశ్రాలు ఉన్నప్పుడు ఈంధంగానే లెక్కకట్టుకోవాలి. గ.శా.)

2. తులస్తంభాల ఎత్తు పదిహేను హస్తాలనుంచి ఒక్కొక్క హస్తం పెంచుకొంటూ పద్దెనిమిది హస్తాలు ఉండేటట్లు చూడాలి. 'తలోత్సేధః' అనే పాఠంలో ద్వారం దగ్గరకు వెళ్లే నేల ఎత్తు ఇంత ఉండాలి అని అర్థం.

3. స్తంభం పరిధులు (చుట్టుకొలతలు) పొడవులో ఆరవ భాగం ఉండాలి. నేలలో స్తంభం పరిధి దానికి (ఆరవభాగానికి) రెట్టింపు ఉండాలి. అనగా మూడవభాగం ఉండాలి. స్తంభాగ్రం పరిధి నాల్గవ భాగం ఉండాలి. అనగా స్తంభం ఎత్తు పదిహేను హస్తాలు ఉంటే దాని చుట్టుకొలత రెండున్నర హస్తాలు ఉండాలి. మొదట్లో నేలలో ఐదు హస్తాలు ఉండాలి. చివర ఉండే చూలిక స్తంభం పరిధిలో నాల్గవ భాగం ఉండాలి.

మూ. ఆదితలస్య పఞ్చ భాగాః శాలా, వాపీ, సీమాగృహం చ దశభాగికౌ సమత్తవారణౌ ద్వౌ ప్రతిమఞ్చౌ అన్తరం ఆణిః హర్మ్యం చ సముచ్ఛ్రయాదర్ధతలం, స్థూణావబన్ధశ్చ. ఆర్ధవాస్తుకముత్తమాగారం త్రిభాగాన్తరం వా, ఇష్టకావబద్ధపార్శ్వం, వామతః ప్రదక్షిణాసోపానం గూఢభిత్తిసోపానమితరతః.

వ్యా. క్రింది అంతస్తులో ఐదు భాగాలు చేసి వాటిలో ఒక శాల (హాలు), దిగుడుబావి, సరిహద్దు ఇల్లు (అంచుదగ్గరికి వచ్చేటట్లు ఒక గది) కట్టించాలి. "మధ్యభాగంలో వాపి, వాపికి ఇటు అటు దీర్ఘచతురస్రాలైన రెండు శాలలు, శాలాప్రాంతాలలో (చివర్లలో) సీమాగృహం(గది) నిర్మించాలి" (గ.శా) శాలలో పదవవంతు స్థానంలో ఎదురెదురుగా రెండు అరుగులు వాటిమీద చిన్న గదులు (మత్తవారణ) కట్టించాలి.

శాలాసీమాగృహాల మధ్య ఆణి (అనగా చిన్న ద్వారం) నిర్మింపచెయ్యాలి. మొదటి అంతస్తు ఎత్తులో సగం ఎత్తు ఉండేటట్లు పైన హర్మ్యం (పై అంతస్తు, చంద్రశాల అని కూడ దీనికి పేరు) నిర్మింపచేయాలి. రెండవ అంతస్తులో స్తంభాలు దగ్గర దగ్గరగా నిలబెట్టించాలి. మూడవ అంతస్తు (ఉత్తమాగారం) అర్ధవాస్తుకం ఎత్తు ఉండాలి. (వాస్తుకం అనగా మూడు దండాలు. అర్ధవాస్తుకం ఒకటిన్నర దండాలు). (ఇది ఐదు దండాల చతురస్రమైన ద్వారానికి). లేదా ఐదు దండాలలో మూడవ వంతు అవకాశం ఉండేటట్లు దీనిని (ఉత్తమాగారాన్ని) నిర్మించాలి.

దాని ప్రక్కలు ఇటుకలతో కట్టాలి. ఎడమ ప్రక్క ప్రదక్షిణ సోపాన మార్గం (గుండ్రంగా తిరుగుతూ దిగవలసిన మెట్లు-round stair-case) కుడి ప్రక్కన గోడల మధ్య రహస్య సోపాన మార్గం నిర్మించాలి.



మూ. ద్విహస్తం తోరణశిరః, త్రిపఞ్చభాగికౌ ద్వౌ కవాటయోగౌ, ద్వౌ ద్వౌ పరిఘౌ, అరత్ని రిన్ద్రకీలః, పఞ్చహస్తమణిద్వారం, చత్వారో పరిఘాః.

వ్యా. తోరణం ఎత్తు రెండు హస్తాలు ఉండాలి. రెండు తలుపుల వెడల్పు ఐదు వంతులతో మూడు వంతు లుండాలి. రెండు రెండు అడ్డ గడియలు (పరిఘౌ), అరత్ని (దాదాపు పద్దెనిమిది అంగుళాలు) పొడవైన ఇంద్రకీలం (తలుపులు

మూసిన తరవాత వేయవలసిన, నేలలోనికి దిగే ఇనుప కడ్డీ, ఐదు హస్తాల ఎత్తైన అణిద్వారం (పక్కద్వారం) లేదా పెద్ద తలుపు మధ్యలోని చిన్న ద్వారం ఏర్పరచాలి.

నాలుగు హస్తిపర్ఘలు అనగా ఏనుగులు ఢీకొని తలుపులు పగలకొట్టకుండా ఉండేటట్లు మొనలు తేలిన ఇనుపకడ్డీలు, ద్వారం బైట తలుపులకు ఉండాలి (కాం). నాలుగు ఏనుగులు ఒక్కమారు ప్రవేశించడానికి దారి ఉండాలి (గ.శా.).

మూ. నివేశార్థం హస్తినఖః ముఖసమః, సంక్రమః అసంహార్య వా భూ◌మయో వా నిరుదకే.

వ్యా. దుర్గంలోకి దిగడంకోసం హస్తినఖం అనగా ఏనుగు గోరు వలె క్రమంగా క్రిందికి వాలు ఉన్న మట్టి దిబ్బ ఏర్పరచాలి. దాని ఎత్తు ద్వారనివేశం ప్రమాణంలో సగం ఎత్తు ఉండాలి. అది ద్వార◌స్తారంతో సామాన్య మైన ◌స్తారంతో ఉండాలి. (దాని తరవాత, తీసివేయడానికి అనువుగా ఉండే వంతెన గాని, నీళ్లు లేని ప్రదేశమైతే మట్టి వంతెన గాని నిర్మించాలి.

మూ. ప్రాకారసమం ముఖమవస్థాప్య త్రిభాగగోధాముఖం గోపురం కారయేత్. ప్రాకారమధ్యే కృత్వా వాపీం పుష్కరిణీద్వారం, చతుఃశాలమ్ అధ్యర్ధాన్తరాణికం కుమారీపురం, ముణ్డహర్మ్యం ద్వితలం ముణ్డకద్వారం, భూ◌ద్రవ్యవశేన వా. త్రిభాగాధికాయామాః భాణ్డవాహినీఃకుల్యాఃకారయేత్.

వ్యా. ఇంతవరకు చెప్పినది మహాద్వారనిర్మాణం. ఇప్పుడు ఇతర◌◌ధ ద్వారాల నిర్మాణం చెపుతున్నాడు. ముఖం, అనగా బైటకు వచ్చే మార్గం ప్రాకారం ఎత్తుతో సమానంగా చేసి మూడు వంతుల భాగం ఉడుము ముఖం ఆకారంలో ఉన్న గోపురం (ద్వారం) నిర్మింపచెయ్యాలి. ప్రాకారం మధ్య దిగుడుబా◌ నిర్మించి (శత్రువులు ఆ దారిని వస్తే దానిలో పడిపోవడంకోసం), అక్కడ పుష్కరిణీద్వారం (దిగుడుబా◌కి సంబంధించిన ద్వారం) నిర్మించాలి.

ఒక్కొక్క దానికి ఒకటిన్నర దండాల దూరం ఉండేటట్లు నాలుగు శాలలు(ఐశౌ నిర్మించి వాటికి చిన్న రంధ్రాలు ఉండే టట్లు చెయ్యాలి. ఆ శాలాచతుష్టయానికి కుమారీపురం, అనగా ద్వారం నిర్మించాలి. లభ్య మైన భూ◌ని పట్టి, వస్తువులను పట్టి రెండంతస్తుల ముండకహర్మ్యం (బోడి మేడ అనగా శిఖరాదులు లేని మేడ) దానికి ముండకద్వారం (ముండకహర్మ్యం కాబట్టి దాని ద్వారం ముండకద్వారం) నిర్మించాలి.

(ప్రాకారం దగ్గరనే) సామానులు ఇటూ అటూ తరలించడానికి ఉపయోగించే కాలవలు నిర్మించాలి. వాటి పొడవు వెడల్పుకంటె మూడవ వంతు అధికంగా ఉండాలి. (గ.శా.) ఆ యా వస్తువులను నిలవచేసుకొనడానికి అలాంటి గోతులు త◌్వంచాలి.(కాం.).

శ్లో. తాసు పాషాణకుద్దాలకుఠారీకాణ్డకల్పనాః,
ముసృణ్ఠిముద్గరా దణ్డచక్రయన్త్రశతఘ్నయః.
కార్యాః కార్మారికాః శూలవేధనాగ్రాశ్చ వేణవః,
ఉష్ట్రగ్రీవ్యోఽగ్ని సంయోగాః కుప్యకల్పే చ యో ◌ధిః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే తృతీయోఽధ్యాయః,
దుర్గ◌ధానమ్; ఆదిత శ్చరుర్వింశః.

వ్యా. ఆ కాలవలలో రాళ్లు, గునపాలు, చిన్న గొడ్డళ్లు, బాణాలు, ఏనుగులకు సంబంధించిన ఉపకరణాలు (కల్పనా), ఇనపముళ్లు ఉన్న కఱ్ఱతో చేసిన గదలు (ముసృణ్ఠి), ముద్గరాలు (స్థూలమైన అగ్రభాగం గల దీర్ఘ మైన ఆయుధ◌శేషం), దండాలు (◌సిరే కఱ్ఱలు), చక్రాలు, జామదగ్న్యం, భౌమం మొదలైన యంత్రాలు, శతఘ్నులు (ఒక్కమారు వందమందిని చంపగల యంత్రాలు, ఇనుపముళ్లతో నిండి నాలుగు తాటి చెట్ల పొడవు గల ఒకానొక ఆయుధం) కమ్మర్లు తయారు చేసే తోమరాదులు, చివర శూలాలు, పొడిచే ఇతర సాధనాలు బిగించి ఉన్న వెదురు

కఱ్ఱలు, ఒంటె మెడ ఆకారంలో ఉండే కత్తులు, శత్రువులమీద అగ్నిని ప్రయోగించడానికి ఉపయోగించే గుగ్గులు, మదనం, సర్జరసం, శ్రీవేష్టం, గంధపాషాణం మొదలైన అగ్నిసంయోగాలు, కుప్యాధ్యక్ష ప్రకరణంలో చెప్పిన విధులు జాగ్రత్త చేసి ఉంచాలి.

'బాలానందిని' అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచార మనే రెండవ అధికరణంలో దుర్గవిధానం అనే తృతీయాధ్యాయం, ప్రారంభంనుంచి ఇరవైనాల్గవ అధ్యాయం సమాప్తం.

68

అథ చతుర్థోఽధ్యాయః
ద్వావింశరకరణే దుర్గనివేశః

మూ. 1. త్రయః ప్రాచీనా రాజమార్గాః, త్రయః ఉదీచీనాః ఇతి వాస్తువిభాగః.స ద్వాదశద్వారో యుక్తోదకభూమిచ్ఛన్నపథః.

2. చతుర్దణ్డాన్తరా రథ్యాః. రాజమార్గద్రోణముఖస్థానీయరాష్ట్ర వివీతపథాః సంయానీయవ్యూహశ్మశానగ్రామపథాశ్చాష్టదణ్డాః. చతుర్దణ్డః సేతువనపథః. ద్విదణ్డో హస్తి క్షేత్రపథః. పఞ్చారత్నయో రథపథః, చత్వారః పశుథః, ద్వౌ క్షుద్రపశుమనుష్యపథః.

వ్యా. 1. తూర్పు పడమరలకు మూడు, ఉత్తర దక్షిణాలకి మూడు రాజమార్గాలు ఉండాలి. ఇది వాస్తువిభాగం; అనగా కోటలోని జన నివాస స్థానంలో రాజమార్గాల ద్వారా చేయవలసిన విభాగం. ఈ వాస్తు విభాగంలో ప్రతిరాజమార్గానికి రెండేసి చొప్పున పన్నెండు ద్వారాలు ఉండాలి. తగు విధంగా (కావలసినంత, ఉదకం (నూతులు, దిగుడుబావులు మొదలైనవి), మురికినీరు పోయే మార్గం (భూమి), రహస్య మార్గాలు (సొరంగాలు) ఉండాలి.

2. చిన్న మార్గాల (రథ్యల) వెడల్పు నాలుగు దండాలు. రాజమార్గ-ద్రోణముఖ-స్థానీయ- రాష్ట్ర-వివీతపథాలు, సంయానీయ-వ్యూహ- శ్మశాన-గ్రామపథాలు ఎనిమిది దండాల వెడల్పు ఉండాలి. (రాజపథం అనగా రాజమార్గం highway ద్రోణ ముఖ పథం= నాలుగు వందల గ్రామాల ముఖ్యకేంద్రానికి వెళ్ళే మార్గం. స్థానీయ పథం = ఎనిమిది వందల గ్రామాల ముఖ్యకేంద్రానికి వెళ్ళే మార్గం. రాష్ట్ర పథం= గ్రామ ప్రాంతాలకి వెళ్ళే మార్గం. వివీతపథం = పశువులు మేసే ప్రదేశాలకి వెళ్ళే మార్గం. సంయానీయ పథం = శత్రువుల దాడి వచ్చి నప్పుడు సైనికులు వెంటనే వ్యూహం పన్నుకొనే చోటికి వెళ్ళేమార్గం. గ్రామ పథం = గ్రామాలలో మార్గం).

సేతువనపథం అనగా నీటి పారుదల కోసం కట్టిన సేతువుల వద్ద మార్గం, అరణ్యంలో మార్గం, నాలుగు దండాల వెడల్పు ఉండాలి. ఏనుగులు నివసించే ప్రదేశంలో మార్గం రెండు దండాల వెడల్పు ఉండాలి. లేదా ఏనుగులు వెళ్ళే మార్గం, పొలాలకి వెళ్ళే మార్గం రెండు దండాలు ఉండాలి. ఆవులు మొదలైన పశువులు వెళ్ళే మార్గం (పశుపథం) నాలుగు అరత్నులు (దాదాపు రెండు గజాలు) వెడల్పు ఉండాలి.

క్షుద్ర పశు-మనుష్యపథం (మేకలు మొదలైన చిన్న పశువులు, మనుష్యులు నడిచే మార్గం) రెండు అరత్నులుండాలి. (ఈ మార్గాలు కోట లోపలనే కాకుండా బైట ఉండే పురగ్రామాదులకు కూడా సంబంధించినట్లు కనబడుతుంది.)

మూ. ప్రవీరే వాస్తుని రాజనివేశః చాతుర్వర్ణ్యసమాజీవే. వాస్తుహృదయాదుత్తరే నవభాగే యథోక్తవిధాన మన్తఃపురం ప్రాఙ్ముఖ ముదఙ్ముఖం వా కారయేత్. తస్య పూర్వోత్తరం భాగమాచార్యపురోహితేజ్యాతోయస్థానం మన్త్రిణశ్చ ఆవసేయుః. పూర్వదక్షిణం భాగం

మహానసం హస్తిశాలా కోష్ఠాగారం చ. తతఃపరం గన్ధమాల్యధాన్యరసపణ్యాః, ప్రధానకారవః, క్షత్రియాశ్చ పూర్వాం దిశమధివసేయుః. దక్షిణ పూర్వం భాగం భాణ్డాగార మక్షపటలం కర్మనిషద్యాశ్చ. దక్షిణపశ్చిమం భాగం కుప్యగృహమ్ ఆయుధాగారం చ. తతః పరం నగరధాన్యవ్యావహారిక కార్మాన్తిక బలాధ్యక్షాః, పక్వాన్నసురామాంసపణ్యాః, రూపాజీవాస్తాలావచరా వైశ్యాశ్చ దక్షిణాం దిశమధివసేయుః. పశ్చిమదక్షిణం భాగం ఖరోష్ట్రగుప్తిస్థానం కర్మగృహం చ. పశ్చిమోత్తరం భాగం యానరథశాలాః. తతఃపరమ్ ఊర్ణాసూత్రవేణుచర్మవర్మ శస్త్రావరణకారవః శూద్రాశ్చ పశ్చిమాం దిశమధివసేయుః, ఉత్తరపశ్చిమం భాగం పణ్య భైషజ్యగృహమ్, ఉత్తరపూర్వం భాగం కోశో గవాశ్వం చ. తతః పరం నగరరాజదేవతా లోహమణికారవో బ్రాహ్మణోశ్చోత్తరాం దిశమధివసేయుః, వాస్తుచ్ఛిద్రానులాసేషు శ్రేణీప్రవహణికనికాయా ఆవసేయుః.

వ్యా. శ్రేష్ఠమూ సారవంతమూ, నాలుగు వర్ణాల వాళ్ల జీవనానికి అనుకూలమూ

అయిన వాస్తువు నందు (జననివాసయోగ్యమైన భూ ిద) రాజప్రసాదం నిర్మించాలి. వాస్తు హృదయం (మధ్యభాగం) యొక్క ఉత్తరపు తొ్మదవ భాగంలో శాస్త్రంలో చెప్పిన ఏర్పాట్లతో అంతఃపురం తూర్పుముఖంగా కాని, ఉత్తరాభిముఖంగా గాని నిర్మింపచేయాలి. రాజప్రాసాదానికి పూర్వోత్తర (ఈశాన్య) భాగంలో ఆచార్యులు, పురోహితులు, మంత్రులు నివసించాలి. యజ్ఞశాలలు, ఉదకస్థానాలు కూడా అక్కడే ఉండాలి.

పూర్వ దక్షిణ(ఆగ్నేయ) భాగంలో వంట ఇల్లు, గజశాల, కోష్ఠాగారం (సామాన్లు నిల్వ ఉంచే పెద్ద గది- గోడౌన్) ఉండాలి. (ఇవన్నీ రాజభవనాంతర్గతాలు). రాజభవనానికి అవతల తూర్పు దిక్కులో సుగంధ ద్రవ్యాలు, పుష్ప మాలికలు, ధాన్యాలు, రసాలు(లవణాదులు) - ిటిని అమ్మేవాళ్లు, ప్రధానులైన శిల్పులు, క్షత్రియులు నివసించాలి.

దక్షిణ పూర్వ భాగంలో భాండాగారం ఆదాయ వ్యయ గణన చేసేవాళ్ల శాల (అక్షపటలం), స్వర్ణరజతశిల్పస్థానాలు (గ.శా.) కర్మచారుల గృహాలు(కాం) ఉండాలి. దక్షిణ పశ్చిమభాగం (నైరృతి)లో కుప్యగృహం (బంగారం వెండీ తప్ప ిగిలిన చేసే గృహం (గ.శా.) అరణ్యాలలో లభించే వస్తువులు జాగ్రత్త చేసే ఇల్లు (కాం)ొ ఆయుధ గృహం ఉండాలి.

69

దాని తరవాత దక్షిణదిక్కునందు నగరంలో ధాన్యవ్యాపారం చేసేవాళ్లు, కర్మాగారాల అధికారులు (కార్మాంతిక = factory officers), సేనాధ్యక్షులు, పక్వాన్న- మద్య మాంసాలు అమ్మేవాళ్లు, వేశ్యలు, నర్తకులు, వైశ్యులు ఉండాలి. పశ్చిమోత్తర (వాయువ్య) దిక్కులో గాడిదల, ఒంటెల శాలలు, కర్మాగారాలు ఉండాలి.

పశ్చిమోత్తర (వాయువ్య) దిక్కులో వాహనశాలలు, రథశాలలు ఉండాలి. వాటి తరవాత పశ్చిమోత్తర (వాయువ్య) దిక్కులో వాహనశాలలు, రథశాలలు ఉండాలి.

వాటి తరవాత పశ్చిమ దిక్కులో ఉన్ని బట్టలు నేసేవాళ్లు, నూలు బట్టలు నేసేవాళ్లు, వెదురుపని చేసేవాళ్లు (మేదర్లు), చర్మకారులు, కవచాలు తయారుచేసేవాళ్లు, ఆయుధాలు తయారుచేసేవాళ్లు, ఆవరణాది (డాలు, కవచాలు మొదలైన తయారుచేసే వాళ్లు, శూద్రులు నివసించాలి.

వాయవ్య దిక్కునందు పణ్యాల (అమ్మజూపే ధవస్తువుల) గృహాలు, మందుల గృహాలు ఉండాలి. ఉత్తర పూర్వ(ఈశాన్య) భాగంలో ధనాగారం, గోవులు, అశ్వాలు ఉండాలి. వాటి తరవాత ఉత్తర దిక్కునందు నగర దేవతలు, రాజదేవతలు, లోహాల పనులు చేసే శిల్పులు, రత్న పరీక్షకులు (రత్నాల పని వాళ్లు) బ్రాహ్మణులు ఉండాలి. జననివాస స్థానాలు కాని ప్రదేశాలలో ఏర్పరచిన అనులాసాలలో (చుట్టూ గోడ మొదలైన కట్టిన ప్రదేశాలలో వర్తకుల సంఘాలు (శ్రేణి) దేశీయులైన వర్తకులు నివసించాలి.

మూ. అపరాజితాప్రతిహతవైజయన్తకోష్ఠకాన్, శివవైశ్రవణాశ్విశ్రీమదిరా గృహం చ పురమధ్యే కారయేత్. బ్రాహ్మైన్ద్రియామ్య సైనాపత్యాని ద్వారాణి. బహిఃపరిఖాయాఃధనుఃశతావకృష్టాః చైత్యపుణ్యస్థానవన సేతుబన్ధాఃకార్యాః, యథాదిశం చ దిగ్దేవతాః.

వ్యా. పురమధ్యలో అపరాజితా(దుర్గా) - అప్రతిహత(ిష్ణు) - కుమారస్వాి (జయంత) - ఇంద్ర (వైజయంత) కోష్ఠకాలు, శివ-కుబేర-అశ్వినీ- లక్ష్మీ- మదిరాదేిమందిరాలు నిర్మించాలి. పైన చెప్పిన కోష్ఠకాలలోను, మందిరాలలోను, తగిన స్థానాలలో ఆ వాస్తుదేవతలను స్థాపించాలి. నగరానికున్న నాలుగు ద్వారాలు .

బ్రాహ్మ-ఐన్ద్రి-యామ్య- సైనాపత్యాలు; అనగా ఉత్తరద్వారం బ్రహ్మదేవతాకం, తూర్పు ద్వారం ఇంద్రదేవతాకం, దక్షిణద్వారం యమదేవతాకం, పశ్చిమద్వారం కుమారస్వాిదేవతాకం, అయిన ద్వారాలు ఉండాలి. పరిఖకి వెలుపల నూరు ధనుస్సుల (రెండు వందల గజాల) దూరంలో పూజాస్థానాలు, పుణ్యస్థానాలు, వనాలు, సేతుబంధాలు ఏర్పరచాలి. దిక్కులను అనుసరించి ఆ యా దిగ్దేవతలను స్థాపించాలి.

మూ. 1. ఉత్తరః పూర్వో వా శ్మశానవాటః. దక్షిణేన వర్ణోత్తమానామ్. తస్యాత్రిక్రమే పూర్వః సాహసదణ్డః. పాషణ్డచణ్డాలానాం శ్మశానాన్తే వాసః.

2. కర్మాన్తరక్షేత్రవశేన చ కుటుిమ్బినాం సీమానం స్థాపయేత్. తేషు పుణ్యఫలవాటషణ్డకేదారాన్ ధాన్యపణ్యచనియాంశ్చ అనుజ్ఞాతాః కుర్యుః. దశకులీవాటం కూపస్థానమ్. సర్వస్నేహధాన్యక్షారలవణగన్ధభైషజ్యశుష్క శాకయవసబల్లూరతృణకాష్ఠలోహచర్మాఙ్గారస్నాయుిషిషాణవేణు వల్కలసారదారుప్రహరణావరణాశ్మనిచయాననేకాన్ ఏకవర్షోపభోగసహాన్ కారయేత్. నవేనానవం శోధయేత్.



3. హస్త్యశ్వరథపాదాతమనేకముఖ్యమవ స్థాపయేత్. అనేక ముఖ్యం హి పరస్పరభయాత్ పరో జాపం నోపైతీతి.

4. ఏతేనాన్తపాలదుర్గసంస్కారా వ్యాఖ్యాతాః.

5. శ్లో. న చ బాహిరికాన్ కుర్యాత్ పురరాష్ట్రోపఘాతకాన్,
క్షిపేజ్జనపదస్యాన్తే సర్వాన్ వా దాపయేత్కరాన్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే చతుర్థోఽధ్యాయః
దుర్గనివేశః; ఆదిత్యః పఞ్చింశః.

వ్యా. 1. శ్మశాన ప్రదేశం ఉత్తరదిక్కులో కాని తూర్పుదిక్కులో కాని ఉండాలి. క్రింది వర్ణాల వాళ్లకి దక్షిణాన ఉండాలి. ఈ నియమాన్ని అతిక్రిస్తే మొదటి సాహసదండం, అనగా రెండు వందల యాభై పణాల దండం ిధించాలి. పాషండులకు (దురాచారాలు పాటించే కాపాలికులు మొదలైనవాళ్లకీ) చండాలురకీ శ్మశాన సిపంలో నివాసం.

2. కుటుంబీకులకు వాళ్లు చేసే పనులకు కావలసిన భూిప్రమాణాన్ని అనుసరించి సరిహద్దులు ఏర్పరచాలి. ఆయా పనులు చేయగలవాళ్లు రాజు (అధికారుల) అనుమతితో పువ్వుల తోటలు, పండ్ల తోటలు, పద్మాదుల సముదాయాలు, వరిపొలాలు, ధాన్యాల సముదాయాలు, ఇతర వస్తు సముదాయాలు ఆ పొలాలలో పండించాలి. ఇరవై నాగళ్లతో దున్ని వ్యవసాయం చేయడానికి సరిపడ్డ భూి, దానికి కావలసిన నీరు ఇచ్చే నుయ్యి ఉండేటట్లు క్షేత్రాలు ిభజించి వ్యవసాయం చేసే వాళ్లకి ఇవ్వాలి.

చాల సంవత్సరాలకి సరిపడేటట్లుగా అన్ని రకాల తైలాలు, ధాన్యాలు, క్షారాలు (పంచదార, కాం.), ఉప్పు, సుగంధ ద్రవ్యాలు, ఔషధాలు, ఎండబెట్టిన కూరగాయలు, పశుగ్రాసం, ఎండబెట్టిన మాంసం, ఒట్టిగడ్డి, కఱ్ఱ, లోహాలు,

చర్మాలు, బొగ్గు, ప్రేగులు (స్నాయు), ాషాలు, కొమ్ములు, వెదురుకఱ్ఱలు, బెరళ్లు గట్టి కఱ్ఱ, ఆయుధాలు, కవచాలు, రాళ్లు నిలవచేసి ఉంచాలి. పాతవాటి స్థానంలో కొత్తం చేరుస్తూండాలి.

3. గజ సైన్యాన్ని, అశ్వ సైన్యాన్ని, రథసైన్యాన్ని, కాలిబంటుల సైన్యాన్ని దుర్గాలలో సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ సైన్యాలకు చాలా మంది నాయకుల్ని నియంచాలి. చాలామంది నాయకులున్న సైన్యం ఒకరిని చూచి ఒకరు భయపడడంచేత శత్రువులు చేసే కుట్రలకు (వాళ్లు దాన భేదాదుల ద్వారా తమ వైపు తిప్పుకొనేందుకు చేసే ప్రయత్నానికి, (ఉపజాపానికి) లొంగదు.

4. దీనిచేత, అనగా ప్రధాన నగర దుర్గ సంధానంచేత రాజ్యం సరిహద్దులలో ఉండే దుర్గాలకు చేయవలసిన సంస్కారాలు వ్యాఖ్యానించబడ్డాయి. అనగా ఆ దుర్గాల సంధానం కూడా పుర దుర్గాల సంధానం వలెనే ఉండాలి అని అర్థం.

5. (రాజు) పురాలకి, రాష్ట్రానికి అపాయం కలిగించే బాహిరికులను (బైటవాళ్ల నెవరినీ - కాం.), జూదగాళ్లు, వంచకులు, నటులు, నర్తకులు మొదలైనవాళ్లని- (గ.శా.) నగరంలో నివసించనీయకూడదు. వాళ్లందరినీ దేశం చివరికి బలాత్కారంగా పంపివెయ్యాలి. లేదా వాళ్ల దగ్గరనుంచి అన్ని ధాల పన్నులూ వసూలు చెయ్యాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే ద్వితీయాధికరణంలో దుర్గనివేశం అనే నాల్గవ అధ్యాయం, ప్రారంభంనుంచి ఇరవైఐదవ అధ్యాయం సమాప్తం.



అథ పఞ్చమోధ్యాయః

త్రయోంశం ప్రకరణమ్ - సంనిధాతృనిచయకర్మ

(The work of store - keeping by the Director of Stores)

మూ. 1. సన్నిధాతా కోశగృహం, పణ్యగృహం, కోష్ఠాగారం, కుప్యగృహమ్, ఆయుధాగారం, బన్ధనాగారం చ కారయేత్.

2. చతురశ్రాం వాపీమనుదకోపస్నేహాం ఖానయిత్వా పృథుశిలాభిః ఉభయతః పార్శ్వం మూలం చ ప్రచిత్య సారదారుపఞ్జరం భూసమత్రితలమ్ అనేకధానం కుట్టిమదేశస్థానతలమ్, ఏకద్వారం, యన్త్రయుక్తసోపానం, దేవతాపిధానం భూగృహం కారయేత్. తస్యోపరి ఉభయతోనిషేధం సప్తగ్రీవమ్ ఐష్టకం భాణ్డవాహినీపరిక్షిప్తం కోశగృహం కారయేత్ ప్రాసాదం వా. జనపదాన్తే ధ్రువనిధి మాపదర్థమ్ అభిత్య క్తైః పురుషైః కారయేత్.

వ్యా. సంధాత (ధ వస్తు సంరక్షణాధికారి భాండాగారాధిపతి) కోశగృహం (ధనా గారం), పణ్య గృహం (అమ్మే వస్తువుల గృహం), ఆయుధాగారం, బంధనాగారం (కైదు) నిర్మింపచెయ్యాలి. నీరు తేమ లేని చతురస్రాకారమైన దిగుడుబా వంటి గొయ్యి తవ్వించాలి. దాని అడుగుభాగం రెండు ప్రక్కల పెద్ద శిలలతో కట్టించాలి. గట్టి కఱ్ఱతో ఒక పంజరం చేయించి భూగృహం నిర్మించాలి. అది నేలతో సమంగా ఉండాలి. దానిలో అనేక భాగాలతో మూడు అంతస్తులు ఉండాలి. ఆ అంతస్తుల అడుగు భాగాలు చపటా చేసిన నేల వలె

ఉండాలి. ఆ భూగృహానికి ఒకే ద్వారం, యంత్రంతో కూడిన మెట్లు, అనగా ఒక చోట నుంచి మరొక చోటికి తీసికొనివెళ్లడానికి ఉపయోగించే మెట్లు, దాని కప్పుంద దేవతా గ్రహం చేయించాలి. ఆ భూగృహం పైన కోశగృహం నిర్మించాలి. దానికి లోపలా బైటా కూడా గడియలు ఉన్న పండు ఇటికలతో కట్టిన ముఖద్వారం ఏర్పరచాలి.

ఆ ద్వారానికి రెండు ప్రక్కలా సామానులు తీసుకొని వెళ్లే వరండాలు ఉండాలి. ఈ కోశగృహం ప్రాసాదం వలె ఉండాలి(గ.శా.). కోశగృహాన్ని ఈ ిధంగా భూగృహంీద కాకుండా మామూలు ప్రాసాదం వలె నేలీదనే కట్టించాలి (కాం) (కాని మొదటి అర్థమే బాగున్నట్లు కనబడుతుంది).

దేశం సరిహద్దులో ఆపత్సమయాలలో అక్కరకు రావడంకోసం ఒక స్థిరమైన నిధిని (కోశగృహాన్ని) మరణదండం ిధించిన మనుష్యులచేత చేయించాలి. (మధ్యపురుషుల్ని గృహ నిర్మాణ కాలంలో ఎక్కడికీ వెళ్లకుండా చూసుకొని, ఆ పని పూర్తి అయిన తరవాత వాళ్లకి అంతకు పూర్వం ిధించిన మరణదండం ప్రకారం చంపించి వేస్తే రహస్యం బైటపడదు).

మూ. 1. పక్వేష్టకస్తమ్భం చతుఃశాలమ్ ఏకద్వారమ్ అనేకస్థానతలం, ివృతస్తమ్భాపసారమ్ ఉభయతః పణ్యగృహం; కోష్ఠాగారం చ, దీర్ఘ బహులశాలం కక్షా వ్యవృతకుడ్యమన్తః కుప్యగృహం, తదేవ భూిగృహయుక్తమ్ ఆయుధాగారం, పృథక్ ధర్మస్థీయం, మహామాత్రీయం, ిభక్తస్త్రీపురుషస్థానమ్ అపసారతః సుగుప్తకక్ష్యం బన్ధనాగారం కారయేత్.

2. సర్వేషాం శాలాఖాతోదపానవర్చస్నానగృహాగ్నిిషత్రాణమార్జా రనకులారక్షాః స్వ దైవపూజనయుక్తాః కారయేత్.

3. కోష్ఠాగారే వర్షమాన మరత్నిముఖం కుణ్డం స్థాపయేత్.



వ్యా. 1. పణ్యగృహానికి కోష్ఠాగారానికీ కూడా పండు ఇటుకలతో కట్టిన స్తంభాలు గల నాలుగు శాలలు ఉండాలి. ఒకే ద్వారం ఉండాలి. అనేకమైన అరలు, అంతస్తులు ఉండాలి. దాని రెండు వైపులా స్తంభాలలోపల నుంచి (పారిపోవడానికి) ద్వారాలు ఉండాలి. అనగా స్తంభాలు లోపల గుల్లిగా ఉండి రహస్యద్వారాలు ఉండాలి.

కుప్యానికి పొడవైన అనేకమైన శాలలు, లోపల చుట్టూ గదులున్న స్తంభాలు ఉండాలి. ఆ కుప్య గృహం వలెనే ఆయుధాగార నిర్మాణం ఉండాలి; అయితే దానికి భూిి గృహం కూడా ఉండాలి.

న్యాయాధికారులచేత శిక్షించబడిన వాళ్లకొరకు (ధర్మస్థీయమ్) వేరుగాను, మహామాత్రుల (ఉన్నతాధికారులు) చేత శిక్షించబడినవాళ్ల కొరకు వేరుగాను ఖైదులు ఉండాలి. స్త్రీలకు, పురుషులకు ఆ కారాగారాలలో వేరు వేరు స్థానాలు ఉండాలి. వాళ్లెవరూ తప్పించుకొని పారిపోకుండా మంచి రక్షణ ఏర్పరచాలి.

2. కోశాగారం మొదలైన ఆరింటికీ కూడా శాలల్లో గొయ్యి, నుయ్యి, శౌచస్థానం (వర్చ స్థానం), స్నాన గృహాలు, అగ్నినుంచీ ిషం నుంచీ రక్షణకు ఉపకరణాలు, లేదా ిష జంతువులనుంచి రక్షణ కొరకై పిల్లులు, ముంగిసలు, రక్షక భటులు ఉండేటట్లు చూడాలి. ఆ యా స్థానాల అధిష్ఠాన దేవతలకు పూజలు చేసే ఏర్పాట్లు ఉండాలి. (కోశగృహానికి దేవత కుబేరుడు; పణ్యాగార - కోష్ఠాగారాలకి శ్రీదేి; కుప్యగృహానికి ిశ్వకర్మ; ఆయుధాగారానికి యముడు, బంధనాగారానికి వరుణుడు. గ.శా. )

3. కోష్ఠాగారంలో అరత్ని ప్రమాణం మూతి గల కుండను వర్షాన్ని కొలవడానికి ఉంచాలి.

మూ. 1. తజ్జాత కరణాధిష్ఠితః పురాణం, నవం చ రత్నం, సారం ఫల్గు కుప్యం వా ప్రతిగృహ్ణీయాత్. తత్ర రత్నోపధౌ ఉత్తమో దణ్డః కర్తుఃకారయితుశ్చ; సారోపధౌ మధ్యమః, ఫల్గుకుప్యోపధౌ తచ్చ తావచ్చ దణ్డః.

2. రూపక దర్శక ిశుద్ధం హిరణ్యం ప్రతిగృహ్ణీయాత్; అశుద్ధం ఛేదయేత్. ఆహర్తుః పూర్వః సాహసదణ్డః.

3. శుద్ధం, పూర్ణమ్, అభినవం చ ధాన్యం ప్రతిగృహ్ణీయాత్. ిపర్యయే మూలద్విగుణో దణ్డః.

4. తేన పణ్యం, కుప్యజాతం చ వ్యాఖ్యాతమ్.

5. సర్వాధికరణేషు యుక్తోపయుక్తతత్పురుషాణాం పణద్విపణ చతుష్పణాః, పరమపహారేషు పూర్వమధ్యమోత్తమవధా దణ్డాః.

6. కోశాధిష్ఠితస్య కోశావచ్ఛేదే ఘాతః. తద్వైయావృత్త్యకారాణా మర్ధదణ్డః. పరిభాషణమంజ్ఞాతే. చోరాణామభిధర్షణే చిత్రో ఘాతః.

7. తస్మాదాప్తపురుషాధిష్ఠితః సంనిధాతా నిచయాననుతిష్ఠేత్.

వ్యా. 1. (సంనిధాత) దానియందు (రత్నాదిపరీక్షయందు) నేర్పు గల కరణాలను (కాయస్థులను) అధిష్ఠించి (వాళ్ల సముదాయానికి అధిపతిగా ఉండి, వాళ్ల సలహాలపై) ప్రాచీనమైన లేదా నవీనమైన రత్నాలను, శ్రేష్ఠమైన (ఎక్కువ ఖరీదుగల) చందనాదికాన్ని సామాన్యమైన ఖరీదుగల వస్త్రాదులను (ఫల్గు) అరణ్య లభ్య వస్తువులను సేకరించాలి. రత్నాల విషయంలో మోసం చేస్తే మోసం చేసినవానికి, చేయించినవానికి కూడా ఉత్తమ దండం, అనగా వెయ్యి అణాల జుర్మానా విధించాలి. శ్రేష్ఠ వస్తువుల విషయంలో మోసం చేస్తే ఏ వస్తువు విషయంలో మోసం జరిగిందో ఆ వస్తువు, దానితో పాటు దాని మూల్యం ఎంత ఉంటుందో అదీ జుర్మానాగా వసూలు చెయ్యాలి.

2. నాణాల మంచి చెడ్డలు తెలిసినవాళ్లచేత పరీక్షించబడిన బంగారాన్ని, (బంగారు నాణాలు మొదలైనవాటిని) సేకరించాలి. అశుద్ధాలైన నాణాలని మధ్యకి ఛేదింపచెయ్యాలి. అలాంటి నాణాలు తీసికుని వచ్చినవానికి పూర్వ సాహస దండం విధించాలి.

3. పరిశుద్ధమైనవి, పొల్లు లేనివి అయిన ధాన్యాలు సేకరించాలి. చెడ్డవాటిని ఇచ్చిన వానికి మూలానికి (అసలు మూల్యానికి) రెండు రెట్లు జుర్మానా వెయ్యాలి.

4. పణ్యం విషయంలోను, కుప్యం విషయంలోను, ఆయుధాల విషయంలోను కూడా అనుసరించవలసిన పద్ధతి ఇదే.

5. అన్ని అధికరణాలలోను కూడా (శాఖలు) వస్తువుల అపహారం జరిగితే అధికారులకు, వాళ్ల క్రింది అధికారులకు, నౌకర్లకు వరసగా ఒక పణం, రెండు పణాలు, నాలుగు పణాలు జుర్మానా వెయ్యాలి. మళ్లీ అపహారం జరిగితే పూర్వసాహస - మధ్యమ సాహస - ఉత్తమ సాహసాల జుర్మానా విధించాలి. మళ్ళీ జరిగితే దండం వధ (మరణదండం. గ.శా. కొరడా దెబ్బల వంటి శారీరక పీడాదండం. కాం).

6. కోశాధికారి కోశానికి కన్నం వేయడం మొదలైనవాటి ద్వారా ధనం అపహరిస్తే మరణదండం. వాని క్రింద పని చేసేవాళ్లకి (తద్వైయావృత్త్యకారాణామ్) పోయిన ధనంలో సగం జుర్మానాగా విధించాలి. వాళ్లకి తెలియకుండా అపహరణం జరిగితే వాళ్లని నిందించి విడిచి వెయ్యాలి. దొంగలు కోశాన్ని దోచుకుంటే వాళ్లకి దండం చిత్రవధ.

7. అందువల్ల అధిష్ఠాత విశ్వాసపాత్రులైనవాళ్ల సహాయంతో ఆ యా వస్తువులను సేకరించడం (నిచయాన్) చెయ్యాలి.



శ్లో. బాహ్యమాభ్యన్తరం చాయం విద్యాద్వర్షశతాదపి.
యథాపృష్టో న సజ్జేత వ్యయశేషం చ దర్శయేత్.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే పఞ్చమోఽధ్యాయః

సంనిధాతృనిచయకర్మ ఆదితః షడ్వింశః.
వ్యా. అందువల్ల సంనిధాత బాహ్యమైన (రాజ్యంనుండి వచ్చిన) ఆయాన్ని గూర్చి, ఆభ్యంతరమైన (నగరంనుంచి వచ్చిన) ఆయాన్ని గూర్చి నూరు సంవత్సరాలకు సంబంధించిన లెక్కలు అడిగినా కూడా తొట్రుపడకుండా ఉండేటట్లు అవన్నీ తెలుసుకొని ఉండాలి. ఖర్చు అవగా ుగిలినదానిని చూపగలిగి ఉండాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధికరణంలో సంనిధాతృచయకర్మ అనే పంచమాధ్యాయం, ప్రారంభంనుంచి ఇరవై ఆరవ అధ్యాయం సమాప్తం.

## అథ షష్ఠోఽధ్యాయః

### చతుర్వింశం ప్రకరణమ్. సమాహర్తృసముదయప్రస్థాపనం

(Setting up of revenue by the administrator)

మూ. 1. సమాహర్తా దుర్గం, రాష్ట్రం, ఖనిం, సేతుం, వనం, వ్రజం, వణిక్పథం చావేక్షేత.
2. శుల్కం, దణ్డః, పౌతవం, నాగరికః, లక్షణాధ్యక్షః, ముద్రాధ్యక్షః, సురా, సూనా, సూత్రమ్, తైలమ్, ఘృతమ్, క్షారః, సౌవర్ణికః, పణ్యసంస్థా, వేశ్యా, ద్యూతం, వాస్తుకం, కారుశిల్పిగణః, దేవతాధ్యక్ష, ద్వారబాహిరకాదేయం చ దుర్గమ్.

3. సీతా, భాగః, బలిః, కరః, వణిక్, నదీపాలః, తరః, నావః, పట్టనం, ంంతం, వర్తనీ, రజ్జుః, చోరరజ్జుశ్చ రాష్ట్రమ్.

4. సువర్ణరజత వజ్రమణిముక్తాప్రవాలశఙ్ఖలోహలవణభూుప్రస్తర రసధాతవః ఖనిః.

5. పుష్పఫలవాటషణ్డకేదారమూలవాపాః సేతుః.

6. పశుమృగద్రవ్యహస్తివనపరిగ్రహః వనమ్.

7. గోమహిషమజాంకం ఖరోష్ట్రమ్ అశ్వాశ్వతరాశ్చ వ్రజః.

8. స్థలపథో వారిపథశ్చ వణిక్పథః.

ఇత్యాయశరీరమ్. మూలం, భాగః, వ్యాజీ, పరిఘః, క్లుప్తమ్, రూపికమ్, అత్యయశ్చ ఆయముఖమ్.
వ్యా. 1. సామాహర్త అనగా దేశంలోని పన్నుల శాఖ అధ్యక్షుడు (Administrator) దుర్గ- రాష్ట్ర- ఖని- సేతు-వన-వ్రజ-వణిక్పథాల పర్యవేక్షణం చెయ్యాలి.

2. శుల్కం(ఘట్టాలలో పన్నులు), జుర్మానాలు, పౌతవం (తూనికల కొలతల పరీక్ష), నాగరికుడు (నగరాధ్యక్షుడు), లక్షణాధ్యక్షుడు (నాణాలు తయారుచేసే కార్మాగారం అధ్యక్షుడు), ముద్రాధ్యక్షుడు (పాస్‌పోర్టులు ఇచ్చే శాఖ అధ్యక్షుడు) మద్యం, నూలు, తైలం, నెయ్యి, క్షారం (బెల్లం అమ్మేవాడు), కంసాలి, వస్తు ంక్రయ స్థానం, వేశ్యలు, ద్యూతం, గృహాలు నిర్మించే తాపీ మేస్త్రి వడ్రంగి మొదలైనవాళ్లు, కారువులు (స్థూల శిల్పాల నిర్మాతలు), శిల్పులు (సూక్ష్మశిల్పాలు - నగిషీలు మొదలైనం - చేసేవాళ్లు) దేవాలయాల అధ్యక్షుడు, ద్వారాదేయం (పురాది ద్వారపాలకుల జీతం మొ.గ. శా. ద్వారాల దగ్గర వసూలు చేయవలసిన పన్ను. కాం.) బాహిరకదేయం (నటనర్తకాదుల నుండి వసూలు చేయవలసిన పన్ను(గ.శా.) కోట బైట ఉన్నవాళ్ల నుండి వసూలు చేయవలసిన పన్ను. కాం.) ఇవన్నీ "దుర్గం". పై వాటివల్ల వచ్చే ఆదాయానికి 'దుర్గం' అని పేరు.

3. వ్యవసాయం, పంటలో ఆరవ భాగం, బలి (రాజు కిచ్చే బహుమతులు), పన్ను, వర్తకులు, నదీరక్షకుడు, తరం (నదులు మొదలైనం దాటించినపుడు ఇవ్వవలసిన పన్ను) పట్టణం (చిన్ననగరాలనుండి ఆదాయం. (గ.శా.) ఓడరేవులు, (కాం) ంంతం (బీళ్లనుండి వచ్చే పన్ను) వర్తని (రోడ్ల పన్ను. కాం. సరిహద్దులు రక్షించేవాని ద్వారా

వచ్చే పన్ను (గ.శా.) రజ్జు (ఆ యా ప్రాంతాలను రక్షించేవానినుండి వచ్చే ఆదాయం (గ.శా.) భూమికొలతలు. (కాం.) చోరరజ్జువు (దొంగలను పట్టుకోవడం) - వీటి వల్ల ఆదాయం 'రాష్ట్రం'.

4. బంగారం, వెండి, వజ్రాలు, మణులు, ముత్యాలు, పగడాలు, శంఖాలు, లోహాలు, ఉప్పు, భూమినుంచీ రాళ్లనుంచీ తీసేవి, రసాలు - ఇవి 'ఖని'.

74

5. పుష్పవనాలు (కుంకుమాదిపుష్పవనాలు. గ.శా). ఫలవనాలు (కూరగాయతోటలు (గ.శా.) వాటలు (చెరకుతోటలు (గ.శా.) షండాలు (అరటి, పోకతోటలు (గ.శా.), ధాన్యం పండించే పొలాలు, మూలవాపాలు (అల్లం, పసుపు మొదలైనవాటి తోటలు (గ.శా.) - ఇవి సేతువు. కాంగ్లే ప్రకారం పుష్ప - ఫలవనాలు, కూరగాయలతోటలు (షండ), వరిచేలు మొదలైనవి, దుంపలు పెంచే భూములు - ఇవి సేతువు.

6. జంతువులు, లేళ్లు, వనంలో లభించే వస్తువులు - వీటిని సంరక్షించే స్థానాలు, గజవనాలు ఇవి - 'వనం'.

7. ఆవులు, ఎద్దులు, గేదెలు, దున్నపోతులు, మేకలు, గొఱ్ఱెలు, గాడిదలు, ఒంటెలు, అశ్వాలు, కంచర గాడిదలు - ఇవి 'వ్రజం'.

8. స్థలమార్గ- జలమార్గాలు వణిక్పథం. ఇది ఆయంయొక్క (రాబడియొక్క) శరీరం. అనగా ఈ దుర్గాదులు ఏడూ ఆయానికి స్థానాలు. మూలం, భాగం, వ్యాజి, పరిఘ, క్లుప్తం, రూపికం, అత్యయం అనేవి ప్రధానమైన ఆయద్వారాలు. మూలం=ధాన్యఫలాదులను అమ్మగా వచ్చిన ధనం (గ.శా) మూల్యం (కాం.) భాగం=ఆరవ భాగం(గ.శా.) వాటా(కాం.) వ్యాజి=ఇరవైయవవంతు మళ్లీ కొలుస్తే తగ్గకుండా ఉండడానికి తీసుకునేది (గ.శా.) పన్నుపైన పన్ను -Surcharge(కాం). పరిఘ=ఆతర ద్రవ్యం. నదులు మొదలైనవి దాటించడానికి పన్ను.

(గ.శా.) క్లుప్తం=ఈ గ్రామం నుంచి ఇంత రావాలి అని వసూలు చేసే ధనం, ధాన్యం. (గ.శా.) నిర్ధారితమైన పన్ను(కాం.). రూపికం=లవణాధ్యక్షుడు లవణం అమ్మే వాళ్లనుంచి నూరు ప్రస్థాలకు ఎనిమిదవ వంతు చొప్పున తీసుకునే లవణం (గ.శా.) వస్తువులు తయారుచేసినందుకు పన్ను(కాం) అత్యయం=జుర్మానాల వల్ల వచ్చే ధనం(గ.శా.) రాజ్యనియమాలను ధిక్కరించినందుకు వసూలు చేసే ధనం (కాం).

మూ. దేవ పితృ పూజా దానార్థం స్వస్తి వాచనమన్తఃపురం మహానసం, దూతప్రవర్తిమం, కోష్ఠాగారమ్, ఆయుధాగారమ్, పణ్యగృహం, కుప్యగృహం, కర్మాన్తః, విష్టిః, పత్త్యశ్వరథద్విపపరిగ్రహః, గోమణ్డలమ్, పశు మృగ పక్షివ్యాల వాటాః, కాష్ఠతృణవాటశ్చేతి వ్యయ శరీరమ్.

వ్యా. దేవతా పూజల కొరకు, పితృదేవతాపూజలకొరకు, ఇతర దానాల కొరకు, శాంతిక పౌష్టిక కర్మలకోసం (స్వస్తివాచనం), అంతఃపురం, వంటఇల్లు, దూతలను పంపడం, వివిధ వస్తువులను సంరక్షించడం కోసం ఏర్పరచిన కోష్ఠాగారం, ఆయుధాగారం, పణ్యగృహం (కొన్న వస్తువులు నిలవచేసే గృహం), కుప్యగృహం (అటవీవస్తువులను సంరక్షించే గృహం) కర్మాన్తం (కృష్యాదులు - గ.శా. కర్మాగారాలు - కాం) సేవకులు, కాలిబంట్లు, అశ్వాలు, రథాలు, ఏనుగులు - వీటి సేకరణ, గోమండలం (ఆవులు, బఱ్ఱెలు, మేకలు, గొఱ్ఱెలు మొదలైనవి), పశువుల, లేళ్ల, పక్షుల, క్రూర జంతువుల వాటలు (నివాసాలు), కట్టెల వాటలు (నిలవచేసే స్థానాలు) గడ్డి నిలవచేసే స్థానాలు - ఇవన్నీ వ్యయ శరీరం, ఖర్చు అయే మార్గాలు.

మూ. రాజవర్షః, మాసః, పక్షః, దివసశ్చ వ్యుష్టమ్. వర్షాహేమన్త గ్రీష్మాణాం తృతీయసప్తమా దివసోనాఃపక్షాఃశేషాఃపూర్ణా. పృథగధికమాసః కాలః.

వ్యా. రాజవర్షం (ఏ రాజు పాలిస్తున్నాడో ఆ రాజు అధికారానికి వచ్చిన సంవత్సరం), మాసం, పక్షం, దివసం ిటికి 'వ్యుష్టం' అని పేరు, అనగా ఫలానా రాజ సంవత్సరంలో, ఫలానావానికిచ్చిన ధనం అని నిబంధ పుస్తకాదులలో (జమాఖర్చుల పుస్తకాలలో) లెక్కలు వేసుకోవాలి అని అర్థం.

వర్షా - హేమలత - గ్రీష్మఋతువులలో మూడవ ఏడవ పక్షాలలో ఒక రోజు తగ్గుతుంది. ుగిలిన పక్షాలు పూర్ణాలుగా ఉంటాయి. (చాంద్రమానం ప్రకారం వచ్చే మాసం) సౌరమానమాసం కంటే అధికంగా ఉంటుంది. ఇది కాలం. (వ్యవహారంలో అనుసరించవలసిన కాలం.)

మూ. 1. కరణీయం, సిద్ధం, శేషమ్, ఆయవ్యయౌ, నీి చ.

2. సంస్థానం, ప్రచారః, శరీరావస్థాపనమ్, ఆదానమ్, సర్వసము దయపిణ్డః, సంజాతమ్ ఏతత్ కరణీయమ్.

3. కోశార్పితం, రాజహారః, పురవ్యయశ్చ ప్రంష్టం, పరమసంవత్సరానువృత్తం, శాసనముక్తం, ముఖాజ్ఞప్తం చ ఆపాతనీయమ్ ఏతత్ సిద్ధమ్.

4. సిద్ధిప్రకర్మయోగః, దణ్డశేషమ్, ఆహరణీయమ్, బలాత్కృత ప్రతిస్తబ్ధమ్, అవసృష్టం చ ప్రశోధ్యమ్, ఏతచ్ఛేషమసారమల్పసారం చ.

వ్యా. 1. కరణీయం, సిద్ధం, శేషం, ఆయం, వ్యయం, నీం అనేం ఆరు.

2. సంస్థానం (ఈ గ్రామంనుంచి ఇంత రావాలి అని నిర్ణయం), ప్రచారం (దేశం), శరీరావ స్థాపనం (జనపదంనుంచీ నగరంనుంచీ రావలసిన ఆదాయం ఇంత అని నిశ్చయం), ఆదానం (సమయం ప్రకారం ధాన్యహిరణ్యాదులు వసూలు చేయడం), సర్వసముదయపిండం (ప్రతీ గ్రామం నుంచీ, నగరంనుంచీ వసూలైన ధనం ఎంతో తెలుసుకోవడం), సంజాతం (అన్ని ఉపాయలచేత ఇంత ధనం లభించిందని తెలుసుకోవడం) - ఈ ఆరింటికీ 'కరణీయం' అని పేరు.



3. కోశంలో చేర్చినది, రాజు తనకోసం తీసుకున్నది, నగరంలో ఆ యా పనులకోసం చేసిన వ్యయం - ఈ మూడింటికీ 'ప్రంష్టం' అని పేరు. గడచిపోయిన సంవత్సరం నుంచి అనుసరిస్తూ వచ్చినది. రాజుయొక్క శాసనలేఖచేత జారీ చేసిన ధనం, నోటిమాట ఆజ్ఞాపించబడి (జారీచేసిన ధనం) ఈ మూడింటికీ 'ఆపాతనీయం' అని పేరు. ఈ 'ప్రంష్ట' 'ఆపాతనీయాల'కి, 'సిద్ధం' అని పేరు.

4. సిద్ధి కర్మ ప్రయోగం (పన్ను కట్టనివాళ్లవద్దనుండి ధాన్యాధులు స్వాధీనం చేసుకోవడం), దండశేషం (సైన్యంకోసం ఖర్చులు పెట్టగా ుగిలినది) ఈ రెండింటికీ 'ఆహరణీయం' అని పేరు. ఇవ్వకుండా బలాత్కారంగా తొక్కిపెట్టినది, అవసృష్టం (అనాయాసంగా ఇవ్వవలసినవాళ్లు ఇచ్చినది), ఈ రెండింటికీ 'ప్రశోధ్యం' అని పేరు. శ్రమపడి వసూలు చేసినా సారం లేనిదీ, అల్పసారమూ - ఈ ఆరూ 'శేషం'.

మూ. వర్తమానః, పర్యుషితః, అన్యజాతశ్చ ఆయః. దివసానువృత్తో వర్తమానః. పరమసాంవత్సరికః పరప్రచారసంక్రాన్తో వా పర్యుషితః. నష్టప్రస్మృతమాయుక్తదణ్డః పార్శ్యం, పారిహీణికమ్ ఔపాయనికం, డమరగతకస్వమ్, అపుత్రకం, నిధిః చ అన్యజాతః. ిక్షేపవ్యాధితాన్త రారమ్భశేషశ్చ వ్యయప్రత్యాయః. ిక్రయే పణ్యానామ్ అర్ఘవృద్ధిరుపజా, మానోన్మానం శేషో వ్యాజీ, క్రయసంఘర్షే వా వృద్ధిః ఇత్యాయః.

వ్యా. వర్తమానం, పర్యుషితం, అన్యజాతం అని ఆయం మూడు ిధాలు. ప్రతిరోజూ వచ్చే ఆయం వర్తమానం. గడచిన సంవత్సరానికి చెందినా ఈ సంవత్సరం వసూలైనది, పర ప్రచార సంక్రాంతం (వెనుకటి అధ్యక్షునినుంచి వచ్చినది లేదా శత్రుదేశంనుండి వచ్చినది) పర్యుషితం. నష్టప్రస్మృతం (నష్టమై మరిచిపోయినది), అపరాధం

చేసిన ఆయా కార్యాధ్యక్షులకు ిధించిన జుర్మానా, పార్శ్వం (పన్ను పెంచడం వంటి వక్రోపాయాల ద్వారా లభించినది), పారిహీణికం (సస్యాన్ని పశువులు పాడు చేసినప్పుడు ిధించిన జుర్మానావల్ల లభించిన ధనం), ఉపాయనంగా గ్రహించినధనం (నజరానా), పట్టుబడిన బందిపోటు దొంగలనుంచి లభించిన ధనం, పుత్రులు లేనివాళ్ల ధనం, నిధిలాభం ఈ ఎనిిది రకాల ఆయం అన్యజాతం. ిక్షేప శేషం, (ఏదో పనిీద సైన్యం ీద ఖర్చుపెట్టగా ిగిలినది), వ్యాధిత శేషం (వైద్యశాలలో ఖర్చుచేయగా ిగిలిన ధనం) అంతరారంభశేషం (తలపెట్టిన దుర్గనిర్మాణాదులకు వ్యయంచేయగా ిగిలిన ధనం) అంతరారంభశేషం (తలపెట్టిన దుర్గనిర్మాణాదులకు వ్యయం చేయగా ిగిలిన ధనం) ఈ మూడింటికి 'వ్యయప్రత్యాయం' (వ్యయం నుంచి తిరిగి వచ్చిన ఆయం) అని పేరు. వస్తువుల వెల పెంచి అిమ్మనవాళ్లనుండి వసూలు చేసిన ధనం, ఉపజ (అమ్మకూడనివాటిని అమ్మడంవల్ల అిమ్మనవాళ్లనుండి వచ్చిన ధనం), కొలతలలోను, తూకాలలోను వస్తువును పెంచడంవల్ల, అలా చేసినవాళ్లనుండి వసూలు చేసిన ధనం, కొసరుగా తీసుకొనే ఇరవైయవవంతు, కొనడంలో కొనేవాళ్లల్లో పోటీవల్ల లభించిన ధనం ఇలాంటి వన్నీ ఆయం.

76

మూ. 1. నిత్యో నిత్యోత్పాదికో లాభః లాభోత్పాదికః ఇతి వ్యయః. దివసానువృత్తో నిత్యః. పక్షమాససంవత్సరలాభః లాభః. తయోరుత్పన్నః నిత్యోత్పాదకః లాభోత్పాదిక ఇతి.

2. వ్యయసంజాతాదాయవ్యయిశుద్ధా నీి ప్రాప్తా చానువృత్తా చేతి.

3. శ్లో. ఏవం కుర్యాత్సముదయం వృద్ధిం చాయస్య దర్శయేత్,

హ్రాసం వ్యయస్య చ ప్రాజ్ఞః సాధయేచ్చ ిపర్యయమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే షష్ఠోిధ్యాయః సమాహర్తృ సముదయప్రస్థాపనం, ఆదితః సప్తింశః.

వ్యా. 1. నిత్యము, నిత్యోత్పాదికమూ, లాభమూ, లాభోత్పాదికమూ అని వ్యయం నాలుగు ిధాలు. ప్రతిరోజు చేయవలసిన వ్యయం 'నిత్యం'. పక్షం తరవాత, మాసం తరవాత, సంవత్సరం తరవాత ఆయా సేవకులకు జీతాలకోసం చేసే వ్యయం లాభం. నిత్యలాభాలవల్ల ఉత్పన్నమైన వ్యయం వరసగా 'నిత్యోత్పాదికం', 'లాభోత్పాదికం' అనగా నిత్యం ఇచ్చే కూలీకి అదనంగా అప్పుడప్పుడు ధనం ఇవ్వవలసివస్తే అది 'నిత్యోత్పాదికవ్యయం'. అదే ిధంగా పక్ష - మాస - సంవత్సరాలకు నిశ్చయించినదానికంటే ఎక్కువగా ఇవ్వవలసి వస్తే అది 'లాభోత్పాదికవ్యయం'.

2. అన్ని ిధాలైన వ్యయమూ పోగా, ఆయవ్యయాలు సరిగా లెక్కచూచిన పిమ్మట ిగిలినది, ముందుకు సాగేదీ అయిన ధనం 'నీి'.

3. (సమాహర్త) ఈ ిధంగా ధనోత్పత్తి చెయ్యాలి. ఆయవృద్ధి చూపించాలి. మంచి నేర్పుగలవాడై తక్కువ వ్యయం చూపించాలి. దీనికి వైపరీత్యం రాకుండా అనగా ఆయం తగ్గకుండా, వ్యయం పెరగకుండా తగు ఉపాయాలు చెయ్యాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే ద్వితీయాధికరణంలో ఆరవ అధ్యాయం, మొదటినుంచి ఇరవై ఏడవ అధ్యాయం సమాప్తం.

అథ సప్తమోధ్యాయః

పఞ్చిశం ప్రకరణమ్ - అక్షపటలే గాణనిక్యాధికారః

(The Topic of Accounts in the Records and Audit office)

మూ. 1. అక్షపటలమధ్యక్షః ప్రాఙ్ముఖమ్ ఉదఙ్ముఖం వా ిభక్తోపస్థానం నిబన్ధపుస్తకస్థానం కారయేత్.

2. తత్రాధికరణానాం సంఖ్యాప్రచారసంజాతాగ్రం, కర్మాన్తానాం ద్రవ్యప్రయోగే వృద్ధిక్షయవ్యయప్రయామవ్యాజీ యోగస్థాన వేతనిష్టి ప్రమాణం,

రత్నసారఫల్గుకుప్యానామర్ఘప్రతివర్ణక ప్రతి మాన మానోన్మానభాణ్డం దేశగ్రామజాతికులసంఘానాం ధర్మవ్యవహార చారిత్రసంస్థానం రాజోపజీినాం ప్రగ్రహప్రదేశభోగపరిహారభక్తవేతనలాభం, రాజ్ఞశ్చ పత్నీపుత్రాణాం రత్నభూిలాభమ్, నిర్దేశౌత్పాదికప్రతీకారలాభం ిత్రామిత్రాణాం చ సన్ధిిక్రమప్రదానాదానం నిబన్ధపుస్తకస్థం కారయేత్.

వ్యా. 1. అధ్యక్షుడు నిబంధ పుస్తకాలు జాగర్త చేసే స్థానమైన అక్షపటలాన్ని వేరు వేరుగా ఉన్న ిశాలమైన గుర్తులతో పూర్వాభిముఖంగా కాని, ఉత్తరాభిముఖంగా గాని నిర్మింపచేయాలి. ఆయ వ్యయాదులకూ, ఆయా వస్తువుల లెక్కలకీ సంబంధించిన పుస్తకాలు ఉంచే కార్యాలయానికి 'అక్షపటలం' అని పేరు. నిబంధ పుస్తకాలు అనగా రిజిస్టర్లు.

2. ఆ అక్షపటలంలో ఆయా శాఖల (ఆదాయం వచ్చే ిభాగాల) సంఖ్యలను, ప్రచారం యొక్క (జనపదంయొక్క), సంజాతంయొక్క (మొత్తం ధనోత్పత్తియొక్క అనగా జనపదాలనుండి లభించే మొత్తం ఆదాయంయొక్క) అగ్రాన్ని (ఇది ఇంత అనే ిషయాన్ని) నిబంధపుస్తకాలలో వ్రాయించాలి. కర్మాంతాల (కర్మాలయాల)లో ఖర్చుపెట్టిన ధనానికి వస్తువులకీ సంబంధించిన వృద్ధి, తరుగుదల, వ్యయం, ప్రయామం (సిద్ధధాన్యరాశి), వ్యాజి (కొలతలలోను తూకాలలోను అధికంగా తీసుకున్న ఎనిిదవ వంతు) కలితీలు, స్థానాలు, జీతాలు, వెట్టిచాకిరీ - ిటి ప్రమాణాన్ని వ్రాయించాలి.

రత్నాలు, ిలువైన వస్తువులు, అంత ిలువైని కాని వస్తువులు, అడవులనుండి లభించే వస్తువులు - ిటికి సంబంధించిన మూల్యం, ప్రతివర్ణకం (వాటి మంచి చెడ్డలు), బరువు, మానం(కొలత, ఎత్తు), ఉన్మానం(తూకం), భాండం (మూలధనం). (గ.శా.) వాటిని ఉంచిన పెట్టెలు మొ. (కాం.) ిటిని నిబంధ పుస్తకాలలో వ్రాయించాలి. ఆ యా దేశాలకి (ప్రాంతాలకి) గ్రామాలకి, వర్ణాలకి, కుటుంబాలకీ, సంఘాలకీ చెందిన నియమాలను లావాదేిలను, ఆచారాలను, అనుస్యూతంగా వచ్చే అలవాట్లను నిబంధ పుస్తకాలలో వ్రాయించాలి.

రాజును ఆశ్రయించి ఉండే మంత్రి పురోహితాదులకు జరిపే గౌరవ మర్యాదలు (ప్రగ్రహం) వాళ్ల నివాసాల ఏర్పాట్లు (ప్రదేశ) వాళ్ల కిచ్చే బహుమతులు (భోగ), పన్ను నుండి ినహాయింపు (పరిహారం), అశ్వగజపదాత్యాదులకు ఆహారం (అనగా బత్తెం) జీతం -ిటి లాభాన్ని నిబంధపుస్తకాలలో వ్రాయించాలి. రాజు, రాజభార్యలు, రాజపుత్రులు అనుభించే రత్నాల, భూముల లాభాన్ని కూడా వ్రాయించాలి.

రాజ-రాజభార్యా-పుత్రాదులకు నిత్యం ఇచ్చేది కాకుండా అధికంగా ఇచ్చే 'సామంత వ్యపదేశం' అనే పేరు గల ధనాదికాన్ని, ఉత్సవాదులలో లభించిన ధనలాభాన్ని (ఔత్పాదికలాభం), వ్యాధ్యాదుల చికిత్సకోసం ఇచ్చే ధనలాభాన్ని (ప్రతీకారలాభం) వ్రాయించాలి.

"ఔత్పత్తికలాభం" అనే పాఠంలో ఆ పదానికి దేశోపద్రవసూచకాలైన అపశకునాలు కలిగితే శాంత్యాదుల కోసం ఖర్చు పెట్టే ధనం అని అర్థం. ిత్రాిత్రులతో సంధి ిక్రమ ప్రదానాదానాన్ని (అనగా ిత్రులతో సంధి చేసికొని వాళ్ల కిచ్చే ధనాన్ని, శత్రువులను నిగ్రహించి వాళ్లనుండి గ్రహించిన ధనాన్నీ కూడా నిబంధ పుస్తకంలో వ్రాయించాలి.

మూ. 1. తతః సర్వాధికరణానాం కరణీయం, సిద్ధం, శేషమ్, ఆయవ్యయౌ, నీ◌ిమ్, ఉప్‌స్థానమ్, ప్రచారచరిత్రసంస్థానం చ నిబన్ధేన ప్రయచ్ఛేత్. ఉత్తమమధ్యమావరేషు చ కర్మసు తజ్జాతికమధ్యక్షం కుర్యాత్; సాముదాయికేష్వవక్లుప్తికం, యముపహత్య న రాజానుతప్యేత.

2. సహ◌గ్రాహిణః, ప్రతిభువః కర్మోపజీ◌ినః, పుత్రాః, భ్రాతరః, భార్యా, దుహితరః, భృత్యాశ్చాస్య కర్మచ్ఛేదం వహేయుః.

వ్యా. 1. ఆ యా అధికరణాల (ఆ యా శాఖల అధ్యక్షుల) కర్తవ్యాన్ని, జరిగినదానిని, ◌ుగిలినదానిని (ఇటుపై చేయవసిన పనిని), ఆయవ్యయాలను, నిలవ ఉన్న ధనాన్ని, కర్మచారులు కార్యాలయాలలో ఉండవలసిన కాలాన్నీ (ఉపస్థానం), వాళ్ల కర్తవ్యాల పరిధిని (కాం) దేశాన్నీ(గ.శా.), ఆచారాలను (చరిత్ర), నిశ్చితమైన నియమాలను (సంస్థానం) నిబంధ పుస్తకాల ద్వారా అన్ని శాఖల అధిపతులకు అందజేయాలి. ఉత్తమకార్యాలకు ఆ జాతికే చెందినవానిని, మధ్యమ కార్యాలలో ఆ జాతికి చెందినవానిని, అధమ (తక్కువరకం) కార్యంలో అలాంటి జాతికి చెందిన వానిని అధ్యక్షుణ్ణిగా చెయ్యాలి.

సాముదాయిక కర్మలలో అనగా చాలామంది కలిసి చేయవలసిన పనులలో అలాంటి పనులను నిర్వహించడంలో పేరు పొందినవాణ్ణి (అపక్లుప్తిక) అధ్యక్షుణ్ణిగా చేయాలి. అయితే అలా నియ◌ుంచబడిన ఏ అధికారి అపరాధం చేసినప్పుడు వానికి మరణశిక్ష ◌ధించవలసివస్తే రాజు పశ్చాత్తాపం చెందవలసి ఉండదో అలాంటివానినే నియ◌ుంచాలి. అనగా బంధు◌ుత్రాదులను నియ◌ుంచకూడదు.

2. ఆ అధికారి యొక్క కర్మ చ్ఛేదాన్ని( అతడు సరిగా పనిచేయకపోవడంవల్ల వచ్చిన నష్టాన్ని) అతనితో కలిసి పనిచేసేవాళ్లు, జా◌ినను ఉన్నవాళ్లు, ఆతని ఉద్యోగం ◌ుద జీ◌ించేవాళ్లు, పుత్రులు, సోదరులు, పుత్రికలు, ఆతని భృత్యులు భరించాలి.

మూ. 1. త్రిశతం చతుఃపఞ్చాశచ్చ అహోరాత్రాణాం కర్మవత్సరః. తమాషాఢీపర్యవసానమ్ ఊనం, పూర్ణం వా దద్యాత్. కరణాధిష్ఠితమ్ అధిమాసకం కుర్యాత్. అపసర్పాధిష్ఠితం చ ప్రచారమ్. ప్రచారచరిత్రసంస్థానాని అనుపలభమానో హి ప్రకృతః సముదయజ్ఞానేన పరిహాపయతి; ఉత్థానకేశానహత్వాదాలస్యేన, శబ్దాదిష్విన్ద్రియార్థేషు ప్రమాదేన, సంక్రోశాధర్మానర్థభీరుః భయేన, కార్యార్థిషు అనుగ్రహబుద్ధిః కామేన, హింసాబుద్ధిః కోపేన, ◌ద్యాద్రవ్యవల్లభాపాశ్రయాత్ దర్పేణ, తులామానతర్కగణికాన్తరోపధానాత్ లోభేన.

2. తేషామానుపూర్వ్యాత్ యావానర్థోపఘాతః తావానేకోత్తరో దణ్డ ఇతిమానవాః. సర్వత్ర అష్టమగుణ ఇతి పారాశరాః. దశగుణ ఇతి బార్హస్పత్యాః. ◌ంశతిగుణ ఇత్యౌశనసాః. యథాపరాధమ్ ఇతి కౌటిల్యః.



వ్యా.1. కర్మ సంవత్సరం (పని చేసే సంవత్సరం) మూడువందల యాభై నాలుగు రోజులు. సంవత్సరం లెక్క ఆషాఢ పూర్ణిమనుంచి చెయ్యాలి. జీతాలు మొదలైన◌ ఆషాఢ పూర్ణిమతో ప్రారంభం అయ్యే కర్మ వత్సరాన్ని పట్టి అది తగ్గినా, నిండినా లెక్కకట్టి ఇవ్వాలి. కరణం చేత (గణకునిచేత) ఏ నెలకి ఆ నెల వేరు వేరుగా లెక్కలు వేయించాలి.

ప్రచారాన్ని (జనపదాన్ని గ.శా. ఆ యా అధికారుల పనుల్ని. కాం) గూఢచారుల ద్వారా కనిపెడుతూ ఉండాలి. జనపదాల ఆచారాలను (జరుగుతున్న ◌షయాలను, అలవాట్లను. కాం.) స్థిరంగా ఉండే నియమాలను సరిగా తెలుసుకొనని అధ్యక్షుడు అజ్ఞానంచేత పన్నులు మొదలైన రాష్ట్రానికి చెందిన రాబడికి నష్టం కలిగిస్తాడు.

పని చేయడంలోని శ్రమను (ఉత్థానక్లేశం) సహించకపోవడం వల్ల అలసత్వంచేత (సోమరితనం చేత), సంగీతాదులైన ఇంద్రియ సుఖాలకి మరగడంవల్ల ప్రమాదం (పొరబాట్లు) చేయడంచేత, అందరు తిడతారనో, అధర్మం అనో, అనర్థం కలుగుతుందనో భయపడేవాడు భయంచేత, కార్యార్థులకు ఏదో ిధంగా సహాయం చెయ్యాలని అనుకొనేవాడు కామంచేత, హింసా బుద్ధి కలవాడు కోపంచేత, ిద్యవల్ల, ధనం వల్ల, రాజవల్లభుల(రాజుకు దగ్గరగా ఉండేవాళ్ల) ఆశ్రయంవల్లా కలిగిన దర్పంచేత, తూకాలలోను, కొలతలలోను, తప్పుడు అంచనాలచేత (తర్కాంతర), తప్పుడు లెక్కలచేత మోసంచేయడం ద్వారా లోభం చేత రాష్ట్రం రాబడికి నష్టం కలిగిస్తాడు.

2. తేషామానుపూర్వ్యాత్ యావానర్థోపఘాతః తావానేకోత్తరో దణ్డ ఇతి మానవాః. సర్వత్ర అష్టమగుణ ఇతి పారాశరాః. దశగుణ ఇతి బార్హస్పత్యాః. ింశతిగుణ ఇత్యౌశనసాః. యథాపరాధమ్ ఇతి కౌటిల్యః.

వ్యా. 1. కర్మ సంవత్సరం (పని చేసే సంవత్సరం) మూడు వందల యాభైనాలుగు రోజులు. సంవత్సరం లెక్క ఆషాఢ పూర్ణిమనుంచి చెయ్యాలి. జీతాలు మొదలైనం ఆషాఢ పూర్ణిమతో ప్రారంభం అయ్యే కర్మవత్సరాన్ని పట్టి అది తగ్గినా, నిండినా లెక్కకట్టి ఇవ్వాలి. కరణంచేత (గణకునిచేత) ఏ నెలకి ఆ నెల వేరు వేరుగా లెక్కలు వేయించాలి.

ప్రచారాన్ని (జనపదాన్ని గ.శా. ఆ యా అధికారుల పనుల్ని. కాం) గూఢచారుల ద్వారా కనిపెడుతూ ఉండాలి. జనపదాల ఆచారాలను (జరుగుతున్న ిషయాలను, అలవాట్లను. కాం.) స్థిరంగా ఉండే నియమాలను సరిగా తెలుసుకొనని అధ్యక్షుడు అజ్ఞానంచేత పన్నులు మొదలైన రాష్ట్రానికి చెందిన రాబడికి నష్టం కలిగిస్తాడు.

పనిచేయడంలోని శ్రమను (ఉత్థానక్లేషం) సహించకపోవడం వల్ల అలసత్వం చేత (సోమరితనం చేత), సంగీతాదులైన ఇంద్రియ సుఖాలకి మరగడంవల్ల ప్రమాదం (పొరబాట్లు) చేయడంచేత, అందరు తిడతారనో, అధర్మం అనో, అనర్థం కలుగుతుందనో భయపడేవాడు భయంచేత, కార్యార్థులకు ఏదో ిధంగా సహాయం చెయ్యాలని అనుకొనేవాడు కామంచేత, హింసాబుద్ధి కలవాడు కోపంచేత, ిద్య వల్ల, ధనం వల్ల, రాజవల్లభుల (రాజుకు దగ్గరగా ఉండేవాళ్ల) ఆశ్రయం వల్లా కలిగిన దర్పంచేత, తూకాలలోను, కొలతలలోను, తప్పుడు అంచనాలచేత (తర్కాంతర), తప్పుడు లెక్కలచేత మోసం చేయడం ద్వారా లోభంచేత రాష్ట్రం రాబడికి నష్టం కలిగిస్తాడు.



2. అజ్ఞానాదులైన ఈ ఎనిిది ిధాలైన అపరాధాలలో ఆనుపూర్విచేత (మొదటిదానికంటే రెండవది అనే క్రమంలో) రాబడిలో ఎంత నష్టం వచ్చిందో అంత ధనం, దానికి రెట్టింపూ దండం ిధించాలని మానవ మతానుయాయులు అంటున్నారు.

అనగా మొదటిరకం అపరాధానికి రెట్టింపు, రెండవ రకం అపరాధానికి రెండు రెట్లు ఇత్యాదిిధంగా జుర్మానా అని వాళ్ల అభిప్రాయం.

అన్ని ిధాలైన అపరాధాలకీ ఎనిిది రెట్లు దండం అని పారాశరమతం అనుసరించేవాళ్లు, పది రెట్లని బృహస్పతి మతానుసారులు, ఇరవైరెట్లని శుక్రాచార్య మతానుయాయులు చెపుతున్నారు. అపరాధాన్ని పట్టి తదనుగుణంగా దండం ిధించాలని కౌటిల్యుని అభిప్రాయం.

మూ. గాణనిక్యాన్యాషాఢీమాగచ్ఛేయుః. ఆగతానాం సముద్ర పుస్తభాణ్డనీికానామ్ ఏకత్ర అసంభాషావరోధం కారయేత్. ఆయవ్యయ నీినామాగ్రాణి శ్రుత్వా నీిమ్ అవహారయేత్. యచ్చాగ్రాదాయస్య అన్తరవర్ణనీవ్యా వర్ధేత వ్యయస్య వా యత్ పరిహాపయేత్ తదష్టగుణమ్ అధ్యక్షం దాపయేత్. ిపర్యయే తమేవ ప్రతిస్యాత్.

వ్యా. సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు లెక్కలన్నీ ఆషాఢ పూర్ణిమ నాటికి (రాజ్య కోశాగారానికి) రావాలి. ఆయా ప్రాంతాలనుంచి గాణనిక్యాలను తీసుకొనివచ్చిన అధ్యక్షుల కందరికీ, ముద్రలు (సీళ్లు)వేసిన లెక్కల పుస్తకాల పెట్టెలు, ధనం వాళ్ల దగ్గర ఉన్నప్పుడు, ఆవాసాలు ఏర్పరచి, వాళ్లు ఒకళ్లతో ఒకళ్లు మాటలాడుకొనే అవకాశం లేకుండేటట్లు చూడాలి.

వాళ్లు నోటితో చెప్పిన ఆయ-వ్యయ-నీవుల (నీ్స ుగిలిన ధనం) మొత్తాలను (అగ్రాణి) ని నీని కోశం లోపలికి తెప్పించాలి. అంతరవర్ణంలో (బాలన్స్ చూపించే పుస్తకంలో) ఉన్న నీ (బాలన్స్) మొత్తం కంటే అసలు వచ్చిన ఆదాయం ఎక్కువ ఉన్నా, అనగా ఆదాయాన్నంతనీ పూర్తిగా చూపకుండా బాలన్స్ తక్కువ చూపినా, లేదా ఉండవలసిన నీకంటే ఎక్కువగా వ్యయం చూపినా, అది ఎంత ధనం తేడా ఉంటుందో దానికి ఎనిుది రెట్లు ఆ అధికారినుండి దండరూపంలో రాబట్టాలి.

దీనికి పర్యయం (మార్పు), అనగా ఆయాన్ని వచ్చినదానికంటే ఎక్కువగా పుస్తకంలో చూపడం లేదా ఖర్చుపెట్టగా ుగిలిన దానిని ఎక్కువగా చూపడం జరిగితే ఎక్కువ వచ్చిన ధనం ఆ అధికారికి తిరిగి ఇచ్చివేయాలి.

మూ. 1. యథాకాలమనాగతానామ్ అపుస్తనీకానాం వా దేయ దశబన్ధోదణ్డః. కార్మికే చోపస్థితే కారణికస్యాప్రతిబధ్నతః పూర్వః సాహసదణ్డః; పర్యయే కార్మికస్య ద్విగుణః.

2. ప్రచారసమం మహామాత్రాః సమగ్రాః శ్రావయేయుః అషమమాత్రాః. పృథగ్భూతో థ్యావాదీ చైషాముత్తమదణ్డం దద్యాత్.


3. అకృతాహోరూపహరం మాసమాకా జ్క్షేత. మాసాదూర్ధ్వం మాసద్విశతోత్తరం దణ్డం దద్యాత్. అల్పశేషనీకం పఞ్చరాత్రమాకాజ్క్షేత తతఃపరమ్

1. అధికారులు నిర్ణీత సమయానికి రాకపోయినా, పుస్తకాలు, నీ తీసికొని రాకుండా వచ్చినా వాళ్లకి, తీసుకునిరావలసిన దానిలో పదవవంతు జుర్మానా వెయ్యాలి. కార్మికుడు (కర్మాధ్యక్షుడు) పుస్తకాలను పరీక్షించడానికి నిర్ణీతమైన సమయంలో ఉపస్థితుడై ఉండగా కారణికుడు (లెక్కలు చూపవలసిన అధికారి) వచ్చి లెక్కలు చూపకపోతే వానికి పూర్వ సాహస దండం ధించాలి. దానికి వ్యతిరేకం అయితే - అనగా కారణికుడు వచ్చి కార్మికుడు రాకపోతే కార్మికునికి పైన చెప్పిన దానికి రెట్టింపు దండం.

2. మహామాత్రులు (ఉన్నతాధికారులు) అందరూ కలిసి వచ్చి తమ తమ కర్తవ్యాలకు అనుగుణంగా, తేడా పాడాలు ఏ లేకుండా లెక్కలు నిపించాలి. వాళ్లల్లో ఏ ఒక్కడైనా వేరుగా ప్రవర్తించినా, అసత్యం చెప్పినా అతడు ఉత్తమ సాహస దండం చెల్లించాలి.

3. ఏ రోజుకు ఆ రోజు లెక్కలు చూపవలసినవాడు రాకపోతే ఒక మాసం నిరీక్షించాలి. మాసం దాటితే, ఒక్కొక్క మాసానికి రెండేసి వందలు పెంచుతూ పైన చెప్పిన దండం ధించాలి.బ తక్కువ నీ ుగిలినవాని కోసం మాసం తరవాత కూడా ఐదు రోజులు నిరీక్షించాలి. (తరవాత పైన చెప్పిన ధంగా దండించాలి.)

మూ. 1. కోశపూర్వమహోరూపహరం ధర్మవ్యవహారచరిత్రసంస్థాన సంకలననిర్వ ర్తనానుమానచారప్రయోగైరవేక్షేత.



2. దివసపఞ్చరాత్రపక్షమాసచాతుర్మాస్యసంవత్సరైశ్చ ప్రతి సమానయేత్. వ్యుష్టదేశకాలముఖోత్పత్త్యనువృత్తిప్రమాణదాయకదాపక నిబన్ధకప్రతిగ్రాహకైశ్చాయం సమానయేత్. వ్యుష్టదేశకాలముఖలాభ కారణదేయయోగపరిమాణాజ్ఞాపకోద్ధారక నిధాతృప్రతిగ్రాహకైశ్చ వ్యయం సమానయేత్. వ్యుష్టదేశకాలముఖానువర్తనరూపలక్షణపరిమాణనిక్షేప భాజనగోపాయకైశ్చ నీిం సమానయేత్.

వ్యా. 1. కోశంతో పాటు (ధనంతో పాటు) తయారైన ప్రతిరోజుకు సంబంధించిన లెక్కల పుస్తకాలు తీసుకుని వచ్చిన వానిని (ఆలస్యంగా తీసికొనివచ్చిన వానిని) ఇతడు నిజంగా మంచివాడేనా డాంబికుడా అని ధర్మశాస్త్ర నియమానుసారంగా, వ్యవహారం, లోకాచారం, పూర్వపుస్థితి, మొత్తం సొమ్మును కూడి లెక్కలు తయారుచేయడం, కార్యం నిర్వహించే పద్ధతి, అనుమానం (చేసిన దానిని పట్టి చేయవలసిన పనిని ఊహించడం) గూఢచారుల ప్రయోగం ిటిచేత పరీక్షించాలి.

2. రోజు, అయిదు రోజులు, పదిహేను రోజులు, మాసం, నాలుగు మాసాలు, సంవత్సరం ిటి ిభాగాలను పట్టి, ఆయ-వ్యయ- నీవుల లెక్కలు పరీక్షించి తయారుచేసి ఉంచాలి. వ్యుష్టం (రాజవర్ష-మాస- పక్ష-దివసాదికం), దేశం, వర్షాదికాలం, ఆయముఖం (ఆయద్వారం), ఆయద్వారాలనుండి వచ్చిన శుల్కాదికం, వెనుకటి సంవత్సరంనుంచి లేదా ఇతరమైన పద్దులనుండి అనువర్తించిన ధనం, ప్రమాణం, పన్ను చెల్లించేవాడు, పన్ను వసూలుచేసే రాజపురుషుడు, నిబంధకుడు (లేఖకుడు), వచ్చిన ధనం తీసికొనే ప్రతిగ్రాహకుడు - ిటినన్నింటినీ పరిగణనలోనికి తీసుకుంటూ ఆయం లెక్కలు చెయ్యాలి.

అదే ిధంగా వ్యుష్టం, దేశం, కాలం, ముఖం, పక్షమాస సంవత్సరాలలో వచ్చిన లాభం, ఆ లాభానికి కారణం, ఇతరులకు, ఇవ్వవలసిన ద్రవ్యం, యోగం (ద్రవ్యాపద్రవ్యాలు కలపడం), పరిమాణం, ఖర్చు ఆదేశించిన అధికారి, ఉద్ధారకుడు (కోశంనుంచి ధనం తీసినవాడు), నిధాతృకుడు (వానినుంచి తీసికొని ఇతరునికి ఇచ్చినవాడు), ప్రతిగ్రాహకుడు (ఆ ధనం వానినుంచి తీసుకొన్నవాడు) - ఈ అన్ని ివరణలతో వ్యయానికి సంబంధించిన లెక్కలు తయారు చేయాలి.

వ్యుష్టం, దేశం, కాలం, ఆయముఖం, అనువర్తనం, రూపం (ధనస్వరూపం) దాని లక్షణాలు. పరిమాణం, అది ఉంచిన స్థానం, దాని రక్షకుడు - ఈ ివరాలన్నింటినీ చూపుతూ నీి (బాలన్స్) కి సంబంధించిన లెక్కలు వ్రాయాలి.

మూ. 1. రాజార్థే కారణికస్య అప్రతిబధ్నతః, ప్రతిషేధయతో వా ఆజ్ఞాం నిబన్ధాదాయవ్యయమ్యథా వాపి కల్పయతః పూర్వః సాహసదణ్డః.

2. క్రమావహీనమ్, ఉత్క్రమమ్, అిజ్ఞాతమ్, పునరుక్తం వా వస్తుకమ్ అవలిఖతః ద్వాదశపణో దణ్డః.


3. నీిమవలిఖతః ద్విగుణః, భక్షయతః అష్టగుణః, నాశయతః పఞ్చబన్ధః ప్రతిదానం చ. ిథ్యావాదే స్తేయదణ్డః. పశ్చాత్ ప్రతిజ్ఞాతే ద్విగుణః, ప్రస్మృతోత్పన్నేచ.

వ్యా. 1. రాజుకు సంబంధించిన ధనాదిలాభరూపమైన కార్యంలో లెక్కలు సరిగా వ్రాయకపోయినా, రాజాజ్ఞకు అడ్డు తగిలినా, నిబంధం (రిజిస్టర్) లో వ్రాసిన ఆయవ్యయాలను తారుమారు చేసినా, అలాంటి గణనాధికారికి (కారణికునికి) పూర్వ సాహస దండం ిధించాలి.

2. నిబంధ పుస్తకాలలో సరియైన క్రమం లేకుండా వస్తుకాన్ని (లెక్కలు) తప్పుగా వ్రాసినవానికి, వ్రాయవలసిన పద్ధతికి ిరుద్ధంగా వ్రాసినవానికీ, అస్పష్టంగా వ్రాసినవానికీ, వ్రాసినదే మళ్లీ వ్రాసినవానికీ పన్నెండు పణాల దండం.

3. నీ ిని (బాలన్స్) పైన చెప్పిన ిధంగా తప్పుగా వ్రాసినవానికి రెట్టింపు (24 పణాల) దండం. నీ ిని ిుంగేసినవానికి తొంబైఆరు పణాల దండం. నీ ికి నష్టం కలిగించినవానికి అనగా నీ ిలోని కొంత ధనాన్ని వృథావ్యయాదులు చేసినవానికి, అలా వ్యయంచేసినదానిలో అయిదవ వంతు ధనం దండంగా ిధించి, అలా వ్యయం చేసినదానిని వానినుండి రాబట్టాలి.





అసత్యం చెపితే దొంగిలించినందుకు ఎంత దండమో అంత దండం. నిబంధ పుస్తకం వ్రాయవలసినది వ్రాయనట్లు తరవాత గుర్తించబడినా, వ్రాయడం మరిచి తరవాత వ్రాసినా స్తేయదండానికి రెట్టింపు దండం.

శ్లో. అపరాధం సహేతాల్పం తుష్యేదల్పే ిపి చోదయే.
మహోపకారం చాధ్యక్షం ప్రగ్రహేణాభిపూజయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే
సప్తమో ిధ్యాయః.

అక్షపటలే గాణనిక్యాధ్యాయః., ఆదితః అష్టా ింశః.

వ్యా. చిన్న చిన్న పొరబాట్లు జరిగినా రాజు సహించాలి. ఉదయం (ఆయం) తక్కువగా ఉన్నా సంతోషించాలి. రాజ్యానికి చాలా ఉపకారం చేసిన అధ్యక్షుణ్ణి ఆతనికి అనేక ిధాల లాభాలు కలిగించి బాగా గౌర ించాలి. (ఆతనిని ఆ స్థానంలో స్థిరంగా నియోగించాలి. గ. శా.)

'బాలానందిని' అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో, అక్షపటలంలో గాణనిక్యాధికారం అనే ఏడవ అధ్యాయం, ప్రారంభంనుంచి ఇరవై ఎని ిదవ అధ్యాయం సమాప్తం.

అథ అష్టమో ిధ్యాయః

షడ్వింశం ప్రకరణమ్ -సముదయస్య యుక్తాపహృతస్య ప్రత్యానయనమ్. యుక్తులు (అధికారులు) అపహరించిన సముదయం (రెవెన్యూ) తిరిగి రప్పించడం.

మూ. 1. కోశపూర్వాః సమారమ్భాః. తస్మాత్ పూర్వం కోశమవేక్షేత.

2. ప్రచారసమృద్ధిః, చరిత్రానుగ్రహః, చోరగ్రహః, యుక్తప్రతిషేధః, సస్యసంపత్, పణ్యబాహుల్యమ్, ఉపసర్గప్రమోక్షః, పరిహారక్షయః, హిరణ్యోపాయన ితి కోశసమృద్ధిః.

3. ప్రతిబన్ధః, ప్రయోగః, వ్యవహారః, అవస్తారః, పరిహాపణమ్, ఉపభోగః, పరివర్తనమ్, అపహారశ్చేతి కోశక్షయః.

వ్యా. 1. అన్ని పనులూ కోశం ిదనే ఆధారపడి ఉంటాయి. అందుచేత ముందుగా కోశాన్ని జాగర్తగా పర్యవేక్షించుకోవాలి.

2. ప్రచార సమృద్ధి(అన్ని ంధాలైన కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగించడం. కాం. జనపదాల సమృద్ధి గ.శా.), సమాజంలోని ఆ యా ఆచారాలను పాలించడం, దొంగలను పట్టుకొనడం, అధికారులు లంచాలు తీసుకోవడం మొదలైన పనులు చేయకుండా వాళ్లని అదుపులో ఉంచడం, సస్యసంపద, ంంధవస్తువులు సమృద్ధిగా లభించడం, అగ్నిప్రమాదాద్యుపద్రవాలు కలగకుండా జాగర్తలు తీసికొనడం, కొంతమందికి ఇచ్చే పరిహారాలను (పన్నులు చెల్లించడం, అప్పు తీర్చడం మొదలైన వాటికి ఇచ్చే ంనహాయింపులను) తగ్గించడం, (ధనికసామంతాదులనుండి) ధనం కానుకగా గ్రహించడం - ఇం కోశం వృద్ధి చెందడానికి ఉపాయాలు.

3. ప్రతిబంధం, ప్రయోగం, వ్యవహారం, అవస్తారం, పరిహాపణం, ఉపభోగం, పరివర్తనం, అపహారం - ఇం కోశం క్షీణించడానికి హేతువులు.

మూ. 1. సిద్ధీనామ్ అప్రసాధనమ్, అనవతారణమ్, అప్రవేశనం వా ప్రతిబన్ధః. తత్ర దశబన్ధో దణ్డః.

2. కోశద్రవ్యాణాం వృద్ధిప్రయోగః ప్రయోగః. పణ్యవ్యవహారో వ్యవహారః. తత్ర ఫలద్విగుణో దణ్డః.

3. సిద్ధం కాలమప్రాప్తం కరోతి, అప్రాప్తం ప్రాప్తం వా ఇత్యవస్తారః. తత్ర పఞ్చబన్ధో దణ్డః.

4. క్లుప్తమాయం పరిహాపయతి, వ్యయం వా ంవర్ధయతీతి పరిహాపణమ్. తత్ర హీనచతుర్గుణో దణ్డః.

5. స్వయమన్యైర్వా రాజద్రవ్యాణాముపభోజనముపభోగః. తత్ర రత్నోపభోగే ఘాతః, సారోపభోగే మధ్యమః సాహసదణ్డః, ఫల్గుకుప్యోపభోగే తచ్చ తావచ్చ దణ్డః.

6. రాజద్రవ్యాణామన్యద్రవ్యేణ ఆదానం పరివర్తనమ్. తత్ ఉపభోగేన వ్యాఖ్యాతమ్.

7. సిద్ధమాయం న ప్రవేశయతి, నిబద్ధం వ్యయం న ప్రయచ్ఛతి, ప్రాప్తాం నీంం ంప్రతిజానీతే ఇత్యపహారః. తత్ర ద్వాదశగుణో దణ్డః.

82

వ్యా. 1. రాజుకు అందవలసిన సిద్ధద్రవ్యాలను (పన్నులు మొదలైనవాటిని) ఉత్పత్తి చేయకపోవడం (గ.శా.) పనులు చేయకపోవడం (కాం.) ఉత్పన్నమైన వాటిని చేతికి అందించకపోవడం (గ.శా) వాటి ఫలాలను అందించకపోవడం (కాం) అప్రవేశనం, భాండాగారానికి చేర్చకపోవడం ఇం 'ప్రతిబంధం'. ఆ నేరానికి రావలసిన సొమ్ములో పదవ వంతు దండం.

2. ధనాగారంలో ఉన్న ద్రవ్యాన్ని తీసుకొని దానిని వడ్డీకి తిప్పి ధనం సంపాదించడం 'ప్రయోగం'. రాజుకు సంబంధించిన వస్తువులతో వ్యాపారం సాగించడం 'వ్యవహారం'. ఈ అపరాధం చేసినందుకు ఇలా చేసి సంపాదించిన ధనానికి రెట్టింపు దండం.

3. ధనం వసూలు చేయవలసిన కాలం వచ్చినా (లంచం మొదలైనం తీసుకొని) దానిని పొడిగించినా, కాలం రాకపోయినా (ద్వేషాదులచేత) వచ్చినట్లు వసూళ్లు చేసినా అది 'అవస్తారం'. ఇది చేసిన అధికారికి ఆ ధనంలో ఐదవ వంతు దండం.

4. నిర్ణయించబడిన ఆదాయాన్ని తగ్గించినా, నిర్ణయించినదానికంటె ఎక్కువ వ్యయం చేసినా అది 'పరిహాపణం'. అలా చేసిన అధికారికి నష్టం వచ్చిన ధనానికి నాలుగు రెట్లు దండం.

5. రాజద్రవ్యాన్ని స్వయంగా అనుభ◌ంచినా, ఇతరులచేత అనుభ◌ంపచేసినా అది 'ఉపభోగం'. అందులో రత్నాల ఉపభోగం జరిగితే మరణదండం. శ్రేష్ఠమైన వస్తువుల ఉపభోగానికి మధ్యమ సాహస దండం. అంతగా శ్రేష్ఠం కాని వాటి ఉపభోగం గాని, అరణ్యంనుంచి లభించే వస్తువుల ఉపభోగం గాని జరిగితే ఆ వస్తువుల మూల్యంతో పాటు దానితో సమాన మైన ధనం దండం.

6. (ఖరీదైన) రాజద్రవ్యాలను తీసికొని వాటి స్థానంలో నాసిరకం ఇతర ద్రవ్యాలు ఉంచడం 'పరివర్తనం'. ఇది ఉపభోగంచేతనే వ్యాఖ్యానించబడింది. అనగా ఉపభోగం ◌షయంలో ◌ధించే దండమే దీనికి ◌ధించాలి.



7. సిద్ధమైన (ఉత్పన్న మైన, వసూలైన) ఆయాన్ని కోశానికి చేర్చకపోవటం, పుస్తకాలలో వ్రాసిన వ్యయం చేయకపోవడం నీ◌ని(బాలన్సును) తారుమారుచేయడం ఇది 'అపహారం'. అందుకు ఆ అధికారిని ఆ ధనానికి పన్నెండు రెట్లు ధనం జుర్మానా వేసి శిక్షించాలి.

మూ. తేషాం హరణోపాయాః చత్వారింశత్ - పూర్వం సిద్ధం పశ్చాదవతారితమ్, పశ్చాత్సిద్ధం పూర్వ మవతారితమ్, సాధ్యం న సిద్ధమ్, అసాధ్యం సిద్ధమ్, సిద్ధమసిద్ధం కృతమ్, అసిద్ధం సిద్ధం కృతమ్, అల్పసిద్ధం బహు కృతమ్, బహుసిద్ధమల్పం కృతమ్, అన్యత్ సిద్ధమన్యత్ కృతమ్, అన్యతః సిద్ధమన్యతః కృతమ్, దేయం న దత్తమదేయం దత్తమ్, కాలే న దత్తమకాలే దత్తమ్, అల్పం దత్తం బహు కృతమ్, బహు దత్తమల్పం కృతమ్, అన్యత్ దత్తమన్యత్కృతమ్, అన్యతో దత్తమన్యతః కృతమ్, ప్ర◌ష్టమప్ర◌ష్టం కృతమ్, అప్ర◌ష్టం ప్ర◌ష్టం కృతమ్, కుప్యమదత్తమూల్యం ప్ర◌ష్టమ్, దత్తమూల్యం న ప్ర◌ష్టమ్, సంక్షేపో ◌క్షేపః కృతః, ◌క్షేపః సంక్షేపో వా, మహార్ఘమల్పార్ఘేణ పరివర్తితమ్, అల్పార్ఘం మహార్ఘేణ వా, సమారోపితః అర్ఘః, ప్రత్యవరోపితో వా, రాత్రయః సమారోపితాః, ప్రత్యవరోపితా వా, సంవత్సరో మాస◌షమః కృతః, మాసో దివస◌షమో వా, సమాగమ◌షమః, ముఖ◌షమః, కార్మిక◌షమః, నిర్వ ర్తన◌షమః, పిణ్డ◌షమః, వర్ణ◌షమః, అర్ఘ◌షమ, మాన◌షమః, మాపన◌షమః, భాజన◌షమః ఇతి హరణోపాయాః.

వ్యా. అధ్యక్షులు ధనాన్ని అపహరించే ఉపాయాలు నలభై ఉన్నాయి. (1) ముందుగా వచ్చిన సస్యాదికాన్ని, ధనాన్ని కొంతకాలం తరవాత నిబంధ పుస్తకాలలో ఎక్కించడం. (2)తరవాత వచ్చినదానిని ముందు వ్రాయడం, (3) లంచం మొదలైన◌ తీసుకొని వసూలు చేయవలసిన దానిని వసూలు చేయకపోవడం, (4) పన్ను కట్టవలసిన పని లేనివాళ్లనుండి రహస్యంగా పన్ను వసూలు చేయడం, (5) వసూలు అయిన పన్నులను వసూలైనట్లు చూపకపోవడం, (6) వసూలు కాని దానిని వసూలైనట్లు చూపడం, (7) తక్కువగా వసూలైన దానిని ఎక్కువగా చూపడం, (8)చాలా వసూలైన దానిని కొంచెంగా చూపడం, (9) ఒక వస్తువు వసూలు చేసి మరొకటి వసూలైనట్లు చూపడం, (10) ఒకనినుండి వసూలైనదానిని మరొకనినుండి వసూలైనట్లు చూపడం, (11) ఇవ్వవలసినది ఇవ్వకపోవడం, (12) ఇవ్వవలసిన పని లేని దానిని ఇచ్చినట్లు చూపడం (13) ఇవ్వవలసిన సమయంలో ఇవ్వక ఆ సమయం దాటబెట్టి ఇవ్వడం (14) తక్కువ ఇచ్చి ఎక్కువ ఇచ్చినట్లు వ్రాయడం, (15) అధికంగా ఇచ్చి అల్పంగా ఇచ్చినట్లు చూపడం (16) ఒకటి ఇచ్చి మరొకటి ఇచ్చినట్లు వ్రాయడం, (17) ఒకనికి ఇవ్వవలసినది మరొకరికి ఇవ్వడం (18) ఖజానాలోనికి వచ్చినదానిని వచ్చినట్లు చూపకపోవడం (19) రాని దానిని వచ్చినట్లు చూపడం (20) ఆట◌క వస్తువుల్ని మూల్యం చెల్లించకుండా కోశంలో చేర్చడం (21)వెల ఇచ్చి కొన్న దానిని వ్రాయకపోవడం (22) సమూహంనుంచి వసూలు చేయవలసిన ధనాన్ని వేరు వేరు వ్యక్తులనుండి వసూలు చేయడం (23)వేరు వేరు వ్యక్తులనుండి గ్రహించవలసి ఉన్న దానిని అందరినుంచీ గ్రహించడం (24) చాలా ఖరీదైన వస్తువును తీసివేసి దాని స్థానంలో తక్కువ వెల ఉన్నదానిని ఉంచడం (25) తక్కువ వెల గలదాని స్థానంలో ఎక్కువ వెల ఉన్నది ఉంచడం (26) వస్తువుల ఖరీదు పెంచడం (27)కొన్ని వస్తువుల ఖరీదులు తగ్గించడం (28) రోజులు పెంచడం (ఉదా. ఐదు రోజులకి జీతం ఇచ్చి ఏడు రోజులకిచ్చినట్లు వ్రాయడం) (29) రోజులు తగ్గించడం (ఉదా. పది రోజులకు డబ్బు తీసుకొని అయిదు రోజులకే కూలి ఇవ్వడం) (30) సంవత్సరంలో మాసం లేదా మాసాలు తేడా వచ్చేటట్లు

చేయడం అనగా పది మాసాలు పని చేయించుకొని ఒక సంవత్సరం పని చేయించుకున్నట్లుగా చూపించి రెండు మాసాల జీతం కాజేయడం (31) మాసంలోని దివసాలలో తేడా చూపడం (32) ఒక ిధంగా వచ్చిన ధనం మరొక ిధంగా వచ్చినట్లు వ్రాయడం (33) ఒక ఆయముఖానికి బదులు మరొక ఆయముఖం వ్రాయడం, (34) పనులకొరకు నియోగించిన మనుష్యుల సంఖ్యాదులలో వైషమ్యం (కాం) (గ.శా.పాఠం ధార్మిక ిషమః. అనగా ధర్మకార్యాదులలో వైషమ్యం, తక్కువ ఖర్చు పెట్టి ఎక్కువ వ్రాయడం), (35) మొత్తం సొమ్ములో తేడాలు చూపడం, (36) వస్తువుల నాణ్యతలో తేడాలు, (37)ఖరీదులలో తేడాలు (38) తూకాలలో తేడాలు (39) కొలతలలో తేడాలు (40)వస్తువులను సంరక్షించే పెట్టెలు మొదలైనవాటిలో (సంఖ్యలో) తేడాలు ఇ౦ ఆ యా అధ్యక్షులు అవలంబించే రాజధనాపహరణోపాయాలు.

84

మూ. తత్ర ఉపయుక్త-నిధాయక-నిబన్ధక-ప్రతిగ్రాహక-దాయక- దాపక-మన్త్రి- మన్త్రివైయావృత్యకరాన్ ఏకైకశః అనుయుఞ్జీత. ిథ్యావాదే చైషాం యుక్తసమో దణ్డః. ప్రచారే చావఘోషయేత్ - "అమునా ప్రకృతేన ఉపహతాః ప్రజ్ఞాపయన్తు" ఇతి. ప్రజ్ఞాపయతో యథోపఘాతం దాపయేత్. అనేకేషు చ అభియోగేషు అపవ్యయమానః సకృదేవ పరోక్తః సర్వం భజేత. వైషమ్యే సర్వత్ర అనుయోగం దద్యాత్. మహత్యర్థాపహారే చాల్పేనాపి సిద్ధః సర్వం భజేత.

వ్యా. ఈ ిధమైన మోసాలు జరిగినపుడు ఉపయుక్తుణ్ణి (యుక్తుని క్రింది అధికారిని), నిధాయకుణ్ణి (సామానులు భద్రపరిచేవాణ్ణి), నిబంధకుణ్ణి (నిబంధ పుస్తకాలు జాగ్రత్త చేసేవాణ్ణి), తీసుకొన్నవాణ్ణి, ఇచ్చినవాణ్ణి, ఇప్పించినవాణ్ణి (యుక్తుని)సలహాదారుణ్ణి, ఆ సలహాదారు క్రింద పనిచేసేవాణ్ణి వేరు వేరుగా పిలిపించి ప్రశ్నించాలి. ిళ్లల్లో ఎవరైనా అసత్యం చెపితే యుక్తునికి (అధికారికె) ఎంత దండమో అంత దండం ిధించాలి.

ఆ యుక్తుని ప్రచారంలో (కార్య క్షేత్రంలో - వానికి అధికారం ఉన్న ప్రాంతంలో) "ఈ ఫలానా అధికారి చేత మోసగించబడినవాళ్లకి వాళ్లకి జరిగిన నష్టం ప్రకారం ఆ అధికారిచేత ఇప్పించాలి. చాలా అభియోగాలు (నష్టం కలిగించినట్లు పితూరీలు) వచ్చినపుడు ఆ అధికారి తాను చేసినట్లు అంగీకరించకపోయినా ఒకమారు ఒక అభియోగంలో దోషిగా నిర్ధారణ చేయబడినట్లయితే అన్ని అభియోగాలకీ వానిని శిక్షించాలి.

అపరాధాన్ని కొంతవరకు అంగీకరించిన ట్లయితే మొత్తం అన్ని అపరాధాల ిషయంలోను ఆ అధికారిని పరీక్షించాలి. అత్యధికమైన ధనాన్ని అపహరించి నట్లు అభియోగం వచ్చినప్పుడు దానిలో కొంత భాగం మాత్రమే అపహరించినట్లు నిర్ధారణ చేయబడినా కూడ మొత్తం ధనం (ఆ యుక్తుడు) ఇవ్వాలి.

మూ. 1. కృతప్రతిఘాతావస్థః సూచకః నిష్పన్నార్థః షష్ఠమంశం లభేత; ద్వాదశమంశం భృతకః. ప్రభూతాభియోగాదల్పనిష్పత్తౌనిష్పన్నస్యాంశం లభేత. అనిష్పన్నే శారీరకం హైరణ్యం వా దణ్డం లభేత; న చానుగ్రాహ్యః.

2. శ్లో. నిష్పత్తౌ నిక్షిపేద్వాదమాత్మానం వాపవాహయేత్,
అభియుక్తోపజాపాత్తు సూచకో వధమాప్నుయాత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే అష్టమోధాయః<br>సముదయస్య. యుక్తాహృతస్య ప్రత్యానయనమ్; ఆదితః ఏకోనత్రింశః.

వ్యా. 1. అధికారి ప్రవర్తనను పరీక్షిస్తూ ఉండవలసిందిగా ఏర్పరచబడిన సూచకునికి (రహస్యాన్ని అందజేసేవానికి) అతడు చేయవలసిన పని పూర్తి అయిన తరవాత, అనగా అధికారి దోషి అని నిర్ధారణ చేయబడిన తరవాత, ఆ

ధనంలో ఆరవ వంతు ఇవ్వాలి. ఆ సూచకుడు రాజపురుషుడే (ప్రభుత్వంలో పనిచేసేవాడే) అయితే వానికి పన్నెండవ వంతు ఇవ్వాలి.

అతడు అధికారి ఁషయంలో చూపిన అపరాధం నిర్ధారణ కాకపోతే ఆ సూచకుడికి కొరడా దెబ్బల వంటి శారీరక దండం గాని, ధనం రూపంలో జుర్మానా గాని ఁధించి తరవాత వానిని ఎన్నడూ అనుగ్రహించకూడదు; అనగా దగ్గరగా రానీయకూడదు.

2. యుక్తుడు (అధికారి) అపరాధం చేసి నట్లు నిర్ధారణ అయిన తరవాత సూచకుడు ఆ అధికారినుంచి లంచం మొదలైనఁ తీసికొని ఆ అభియోగాన్ని ఉపసంహరించుకున్నా, లేదా తను కనబడకుండా పోయినా వానికి మరణదండం ఁధించాలి.

'బాలానందిని' అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో, అధ్యక్ష ప్రచారం అనే ద్వితీయాధికరణంలో యుక్తులు అపహరించిన సముదయాన్ని తిరిగి రాబట్టడం అనే అష్టమాధ్యాయం, మొదటి నుంచి ఇరవై తొఁ్మదవ అధ్యాయం సమాప్తం.

అథ నవమోఽధ్యాయః

సప్తఁంశం ప్రకరణమ్ - ఉపయుక్తపరీక్షా (అధికారుల పనుల పర్యవేక్షణ)

మూ. 1. అమాత్యసంపదోపేతాః సర్వాధ్యక్షాః శక్తితః కర్మసు నియోజ్యాః. కర్మసు చైషాం నిత్యం పరీక్షాం కారయేత్; చిత్తానిత్యత్వాన్మనుష్యాణామ్. అశ్వసధర్మాణో హి మనుష్యాః నియుక్తాః కర్మసు ఁకుర్వతే.



2. తస్మాత్ కర్తారం, కరణం, దేశం, కాలం, కార్యం, ప్రక్షేపమ్, ఉదయం చ ఏషు ఁద్యాత్. తే యథాసందేశమసంహతాః అఁగృహీతాః కర్మాణి కుర్యుః. సంహతాః భక్షయేయుః; ఁగృహీతాః ఁనాశయేయుః. న చానివేద్య భర్తుః కించిదారమ్భం కుర్యుః అన్యత్ర ఆపత్ప్రతీకారేభ్యః. ప్రమాదస్థానేషు చైషామత్యయం స్థాపయేత్ దివసవేతనవ్యయద్విగుణమ్.

వ్యా. 1. అమాత్యసంపద ఉన్న అధ్యక్షుల నందరినీ వారి వారి శక్తిని అనుసరించి ఆ యా కర్మలలో నియఁంచాలి. మానవుల చిత్తం చంచలం. అందుచేత కర్మల ఁషయంలో నిత్యమూ వాళ్లని పరీక్షించాలి. మనుష్యులు గుఱ్ఱాలవంటి వాళ్లు, పనులలో నియఁంచిన తరవాత ఁకృతంగా, అడ్డదిడ్డంగా ప్రవర్తిస్తారు.

2. అందువల్ల ఒక పని చేసే అధికారిని, చేసే ఁధానాన్ని, దేశాన్నీ, కాలాన్నీ కార్యాన్నీ, కార్య పరిధిని, లాభాన్ని తెలుసుకుంటూ ఉండాలి. ఆ అధ్యక్షులందరూ రాజాజ్ఞానుసారం, ఒకరితో ఒకరు కలవకుండా, ఒకరితో ఒకరికి ఁరోధం లేకుండా తమ తమ పనులు నిర్వర్తించాలి. వాళ్లందరూ కలిస్తే తినేస్తారు. ఁరోధంతో ఉంటే పనులు చెడగొడతారు.

హటాత్తుగా వచ్చిన ఆపదలకు ప్రతిక్రియ చేయవలసిన సందర్భాలలో తప్ప వాళ్లు ఎన్నడూ ప్రభువుకు తెలపకుండా ఏ పనీ చేయకూడదు. ఆ అధికారులు స్త్రీ- ద్యూత-పానాదులచేత తమ ఁధుల ఁషయంలో ప్రమాదం (అశ్రద్ధ) చూపితే ఆ రోజుకు రావలసిన జీతానికీ, వాళ్ల అసావధానం వల్ల కలిగిన వ్యయానికీ రెండురెట్లు అత్యయం (ఫైన్, పెనాల్టీ) నిర్ణయించాలి.

మూ. 1. యశ్చైషాం యథాదిష్టమర్థం సఁశేషం వా కరోతి స స్థానమానౌ లభేత.

2. అల్పాయతిశ్చేన్మహావ్యయో భక్షయతి. ిపర్యయే యథాయతి వ్యయశ్చ న భక్షయతి ఇత్యాచార్యాః. అపసర్పేణైవ ఉపలభ్యతే ఇతి కౌటిల్యః.

3. యః సముదయం పరిహాపయతే స రాజార్థం భక్షయతి. స చేదజ్ఞానాదిభిః పరిహాపయతి తదేనం యథాగుణం దాపయేత్.

4. యః సముదయం ద్విగుణముద్భావయతి స జనపదం భక్షయతి. స చేద్రాజార్థముపనయతి అల్పాపరాధే వారయితవ్యః. మహతి యథాపరాధం దణ్డయితవ్యః.

5. యః సముదయం వ్యయముపనయతి స పురుషకర్మాణి భక్షయతి. స కర్మదివస-ద్రవ్య-మూల్య-పురుష-వేతనాపహారేషు యథాపరాధం దణ్డయితవ్యః.

6. తస్మాదస్య యో యస్మిన్నధికరణే శాసనస్థః స తస్య కర్మణో యాథాతథ్యమాయవ్యయౌ చ వ్యాసనమాసాభ్యామాచక్షీత.

వ్యా. 1. ఈ అధికారులలో ఏ అధికారి రాజు ఆదేశించిన ప్రకారం, లేదా ఇంకా ిశిష్టంగా తన కార్యం చేస్తాడో అతనికి ఉన్నతపదం, గౌరవమూ లభించాలి.

2. అల్పమైన ఆయం గల అధికారి అధికంగా ఖర్చుపెడుతున్నాడంటే అతడు రాజద్రవ్యాన్ని భక్షిస్తున్నాడని అర్థం. అందుకు ిరుద్ధంగా ఎంత ఆయం ఉందో అంత వ్యయం చేసేవాడు భక్షించడం లేదు" అని ఆచార్యుల అభిప్రాయం. "ఈ ిషయం గూఢచారుల ద్వారా తెలియాలి" అని కౌటిల్యుడు అంటాడు.

3. సముదయాన్ని (ఆదాయం) తగ్గించనవాడు రాజధనాన్ని భక్షించివేస్తున్నాడు. అతడు (గాణనిక్యాధికారంలో చెప్పిన) అజ్ఞానాదుల చేత (అజ్ఞాన-ఆలస్య-భయ-ప్రమాద-కామ-కోప- దర్ప-లోభాలచేత) సముదయంలో లోపం కలిగిస్తే ఆతనిని ఆయా కారణాలకి తగిన ిధంగా ఎన్ని రెట్టింపులో ధనం ఇచ్చేటట్లు చేయడం యుక్తమో అన్ని రెట్లు ధనం ఇచ్చేటట్లు చెయ్యాలి.

4. రెట్టింపు సముదయం వసూలు చేసినవాడు జనపదాన్ని భక్షిస్తున్నాడు. ఆ అధికారి ఆ ధనాన్ని రాజుకు అందజేస్తే అపరాధం అల్పమైన పక్షంలో ఇటుపైన అలా చేయవద్దని మందలించాలి. అపరాధం పెద్దదైతే అపరాధానుసారం వానిని దండించాలి.



5. తను వసూలు చేసిన సముదయాన్ని వ్యయం కింద చూపినవాడు పురుష కర్మలను భక్షించి వేస్తున్నాడు (కాం). వ్యయం కోసం కేటాయించిన ధనం సముదయంలో చేర్చినవాడు పురుషకర్మలను భక్షించి వేస్తున్నాడు (గ.శ.) అనగా పురుషులచేత చేయించవలసిన పని చేయించకపోవడంచేత దానికి ిఘాతం కలగజేస్తున్నాడు అని అర్థం. అలాంటి అధికారిని కర్మదివసాల నష్టాన్నీ, ద్రవ్యమూల్యనష్టాన్నీ, పురుషులకు ఇవ్వవలసిన జీతం నష్టాన్నీ పట్టి అపరాధానుసారం దండించాలి.

6. అందువల్ల ఏ అధికారి రాజశాసనం ప్రకారం ఏ అధికరణంలో నియుక్తుడై ఉన్నాడో అతడు ఆ కర్మకు సంబంధించిన యథార్థిషయాలనూ, ఆదాయ వ్యయాలనూ, వేరు వేరుగాను, అన్నింటినీ కలిపీ కూడ రాజుకు నివేదిస్తూ ఉండాలి.

మూ. 1. మూలహరతాదాత్వికకదర్యాంశ్చ ప్రతిషేధయేత. యః పితృపైతామహమర్థమ్ అన్యాయేన భక్షయతి స మూలహరః. యో యద్య దుత్పద్యతే తత్తద్భక్షయతి స తాదాత్వికః. యో భృత్యాత్మపీడాభ్యాము పచినోత్యర్థం కదర్యః. న పక్షవాన్ చేత్ అనాదేయః. ◌పర్యయే పర్యాదాతవ్యః.

2. యః మహత్యర్థసముదయే స్థితః కదర్యః సన్నిధత్తే, అవనిధత్తే, అవస్రావయతి వా-సంనిధత్తే స్వవేశ్మని, అవనిధత్తే పౌరజానపదేషు, అవస్రావయతి పర◌షయే-తస్య సత్రీ మన్త్రి◌త్రభృత్యబన్ధుపక్షమాగతింగతిం చ ద్రవ్యాణాముపలభేత.

వ్యా. 1. మూలహర-తాదాత్విక-కదర్యులను ఆ ◌ధంగా ఉండకుండా చెయ్యాలి. తండ్రి తాతలనుండి వచ్చిన ధనాన్ని అన్యాయపూర్వకంగా భక్షించేవాడు మూలహరుడు. రోజూ సంపాదించిన దల్లా భక్షించేవాడు తాదాత్వికుడు. పోషించదగినవాళ్లని తననూ కూడ పీడిస్తూ ధనం కూడబెట్టేవాడు కదర్యుడు.

ఈ మూడు ◌ధాల మనుష్యులను (ఆ◌ధంగా ప్రవర్తించవద్దని నిషేధించినాకూడ అలాగే ప్రవర్తిస్తే) వాళ్ల◌ీద ఆధారపడినవాళ్లు ఉన్నట్లయితే వాళ్ల ధనం తీసికొనకూడదు. అలాంటి వాళ్లెవరూ లేకపోతే వాళ్ల ధనాన్ని రాజు తీసుకోవాలి. వాని ధనం తీసికొనని పక్షంలో ఆతనిని పద◌నుండి తొలగించాలి (గ.శా.). (చివరి దండం కేవలం లోభికే అని కాం.)

87

2. అత్యధికమైన ధనసముదయం ఉన్న లోభి అయిన అధికారి ఆ ధనాన్నంతనీ తన ఇంటిలోనే నిగూఢంగా దాచుకున్నా, పౌరుల◌ీద జానపదుల◌ీద ఋణాదిరూపంలో ఇచ్చి ఉంచినా, శత్రుదేశానికి రహస్యంగా తరలించినా (ఆధునికకాలంలో ◌దేశాలలోని బాంకులలో దాచుకొన్నట్లు) సత్రి (గూఢచారియైన అధికారి) వానికి సలహాలు ఇచ్చేవాళ్లు, ◌త్రులు, భృత్యులు, బంధువులు మొదలైన వాని పక్షం వాళ్లనీ, వస్తువులు లోపలికి రావడాన్ని, బైటకు వెళ్లడాన్ని తెలుసుకోవాలి.

మూ. 1. యశ్చాస్య పర◌షయే సంచారం కుర్యాత్ తమనుప్ర◌శ్య మన్త్ర◌ం ◌ద్యాత్. సు◌దితే శత్రుశాసనాపదేశేన ఏనం ఘాతయేత్.

2. తస్మాదస్యాధ్యక్షాః సంఖ్యాయకలేఖక రూపదర్శక నీ◌గ్రాహకోత్త రాధ్యక్షసఖాః కర్మాణి కుర్యుః.

3. ఉత్తరాధ్యక్షులు గజాలను, అశ్వాలను, రథాలను ఎక్కే యుద్ధనిపుణులుగా ఉండాలి. (వాళ్లు కార్యాలయాలకు రక్షకులు). వాళ్ల దగ్గర ఉండే శిల్పాలలో నేర్పు గలవాళ్లు, మంచి శీలం కలవాళ్లు సంఖ్యాయకాదుల◌ీద గూఢచారులుగా పనిచెయ్యాలి.

4. అధికరణం (డిపార్టుమెంటు)లో చాలామందిని ప్రధానాధికారులను నియ◌ంచాలి. అయితే ఎవనినీ స్థిరంగా (పెర్మనెంట్‌గా) నియ◌ంచకూడదు.

శ్లో. యథా హ్యనాస్వాదయితుం న శక్యం
జిహ్వాతలస్థం మధు వా ◌షం వా,
అర్థస్తథా హ్యర్థచరేణ రాజ్ఞః
స్వల్పో◌ప్యనాస్వాదయితుం న శక్యః.

వ్యా. నాలుక పైభాగం ◌ీద ఉన్న తేనెను గాని ◌షాన్ని గాని ఆస్వాదించకుండా ఉండడం ఏ ◌ధంగా శక్యం కాదో అదే ◌ధంగా ఆర్థిక ◌షయాలు చూచే అధికారి కొంచెమైనా రాజ ధనాన్ని తినకుండా ఉండజాలడు.

శ్లో. మత్స్యా యథాన్తఃసలిలే చరన్తో
జ్ఞాతుం న శక్యాః సలిలం పిబన్తః,
యుక్తాస్తథా కార్యవిధౌ నియుక్తా
జ్ఞాతుం న శక్యా ధనమాదదానాః.

వ్యా. నీళ్లల్లో తిరిగే చేపలు ఎప్పుడు నీళ్లు త్రాగుతాయో తెలుసుకొనడం ఎలా కష్టమో అదే విధంగా ఆయా కార్యాలను నిర్వహించడానికి నియుక్తులైన యుక్తులు (అధికారులు) ధనం ఎలా కాజేస్తారో తెలియడానికి శక్యం కాదు.

శ్లో. అపి శక్యా గతిర్జ్ఞాతుం పతతాం ఖే పతత్రిణామ్,
న తు ప్రచ్ఛన్నభావానాం యుక్తానాం చరతాం గతిః.

వ్యా. ఆకాశం మీద ఎగిరే పక్షుల మార్గమేనా గుర్తించవచ్చునేమో కాని పైకి ఏమీ కనబడకుండా (ఏ భావాలూ కనబడనీయకుండా) పనులు చేసే అధికారుల గతిని మాత్రం (వాళ్లు ఎలా ధనం అపహరిస్తున్నారో అనే విషయం మాత్రం) తెలియ శక్యం కాదు.

శ్లో. ఆస్రావయేచ్చోపచితాన్ విపర్యస్యేచ్చ కర్మసు,
యథా న భక్షయన్త్యర్థం భక్షితం నిర్వమన్తి వా.

వ్యా. (ఆర్థికంగా) బలిసి ఉన్న అధికారులచేత ఆ ధనం కక్కించాలి. పనులలో వాళ్లని మార్చాలి. ఒక శాఖనుండి మరొక శాఖకి మార్చాలి. కాం. పై పదవినుంచి క్రింది పదవికి దింపివేయాలి. వాళ్లు ధనం మింగివేయకుండా గాని, మింగినదాన్ని కక్కేటట్లు గాని చూచుకోవాలి.

శ్లో. న భక్షయన్తి యే త్వర్థాన్ న్యాయతో వర్ధయన్తి చ,
నిత్యాధికారాః కార్యాస్తే రాజ్ఞః ప్రియహితే రతాః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే నవమోఽధ్యాయః
ఉపయుక్తపరీక్షా, ఆదితస్త్రింశః.

వ్యా. రాజుయొక్క ప్రియమునందు, హితమునందూ ఆసక్తులై ఏ అధికారులు ధనాలను భక్షించరో, న్యాయం ప్రకారం వృద్ధి పొందిస్తారో వాళ్లని నిత్యమైన అధికారం కలవాళ్లనిగా చెయ్యాలి. (పెర్మనెంటు చెయ్యాలి).

'బాలానందిని' అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో ఉపయుక్తపరీక్ష అనే నవమాధ్యాయం, మొదటినుంచి ముప్పైయవ అధ్యాయం సమాప్తం.

88

అథ దశమోఽధ్యాయః
అష్టావింశం ప్రకరణమ్ - శాసనాధికారః.
(రాజశాసనాలు వ్రాయించే విధానాన్ని గూర్చి)

మూ. 1. శాసనే శాసనమిత్యాచక్షతే. శాసనప్రధానా హి రాజానః; తన్మూలత్వాత్ సంధివిగ్రహయోః.

2. తస్మాదమాత్యసంపదా ఉపేతః సర్వసమయవిత్, ఆశుగ్రన్థః, చార్వక్షరః, లేఖవాచనసమర్థః, లేఖకః స్యాత్. సః అవ్యగ్రమనాః రాజ్ఞః సందేశం శ్రుత్వా నిశ్చితార్థం లేఖం విదధ్యాత్, - దేశైశ్వర్యవంశనామధేయో పచార మీశ్వరస్య, దేశనామధేయోపచార మనీశ్వరస్య.

3. శ్లో. జాతిం, కులం, స్థానవయఃశ్రుతాని కర్మర్ధిశీలాన్యథ దేశకాలౌ,

యౌనానుబన్ధఞ్చ చ సీక్ష్య కార్యే లేఖం ిదధ్యాత్పురుషానురూపమ్.

వ్యా. 1. పత్రం ీద ిషయం పెట్టినప్పుడు శాసనం అంటారు. (మాటతో చెప్పినది శాసనం కాదు అని అర్థం). రాజులకు శాసనం చాల ప్రధానమైనది. ఎందువల్ల ననగా సంధీ, ిగ్రహమూ కూడా శాసనం ీదనే ఆధారపడి ఉంటాయి.

2. అందుచేత లేఖకుడు (వ్రాయసగాడు) అమాత్యసంపద కలవాడై, అన్ని సమయాలను (కట్టుబాట్లను) ఎరిగి ఉండాలి. శీఘ్రంగా ిషయం కూర్చగలిగి ఉండాలి. దస్తూరీ అందంగా ఉండాలి. ఇతరుల ఇతరుల లేఖలను చదవడానికి సమర్థుడై ఉండాలి. ఆ లేఖకుడు వ్యగ్రం కాని మనస్సుతో, (ఏకాగ్రమైన మనస్సుతో) రాజు చెప్పే సందేశం ిని నిశ్చితమైన (సందేహాలకి తావు లేని) అర్థం గల లేఖ వ్రాయాలి. ప్రభువుకు సంబంధించినప్పుడు దేశం, ఐశ్వర్యం, వంశం, నామధేయం సాదరంగా వ్రాయాలి. ప్రభువు కానివాని ిషయంలో దేశ-నామ ధేయాలను సాదరంగా పేర్కొనాలి.

3. కార్యం ిషయంలో వ్రాసేటప్పుడు ఎవరికి వ్రాస్తున్నాడో వాని జాతిని, కులాన్నీ, స్థానాన్నీ (పదం), వయస్సును, ిద్యను, అతడు చేసే పనిని, ఐశ్వర్యాన్ని, శీలాన్ని, దేశ కాలాలను, వైవాహికసంబంధాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆ పురుషునికి తగినట్లుగా లేఖ తయారు చెయ్యాలి.

మూ. 1. అర్థక్రమః, సంబన్ధః, పరిపూర్ణతా, మాధుర్యమ్, ఔదార్యమ్, స్పష్టత్వమ్ ఇతి లేఖ సంపత్.

2. తత్ర యథావదనుపూర్వక్రియా, ప్రధానస్యార్థస్య పూర్వమభినివేశః ఇత్యర్థస్య క్రమః.

3. ప్రస్తుతస్య అర్థస్య అనుపరోధాత్ ఉత్తరస్య ిధానమ్ ఆసమాప్తేరితి సంబన్ధః.

4. అర్థపదాక్షరాణామ్ అన్యూనానతిరిక్తతా హేతూదాహరణదృష్టాన్తైః అర్థోపవర్ణనా శ్రాన్తపదతా ఇతి పరిపూర్ణతా.

5. సుఖోపనీతచార్వర్థశబ్దాభిధానం మాధుర్యమ్.

6. అగ్రామ్యశబ్దాభిధానమ్ ఔదార్యమ్.

7. ప్రతీతశబ్దప్రయోగః స్పష్టత్వ ితి.

వ్యా. 1. అర్థ క్రమం, సంబంధం, పరిపూర్ణత, మాధుర్యం, ఔదార్యం, స్పష్టత్వం అనే ి లేఖ సంపద (లేఖ కుండవలసిన ప్రధాన గుణాలు).

2. (చెప్పవలసిన ిషయాన్ని) తగు ిధంగా ఒక క్రమంలో కూర్చడం, ప్రధానమైన ిషయాన్ని ముందు చేర్చడం- ఇ ి 'అర్థ క్రమం'.

3. ప్రస్తుతమైన ిషయానికి ిరోధం లేకుండా చివరివరకూ తరవాతి ిషయాలు కూర్చడం 'సంబంధం'.

4. అర్థం, పదాలు, అక్షరాలు-ఇ ి అన్యూనానతిరిక్తంగా (తక్కువగా గాని ఎక్కువ గాని లేకుండా) ఉండడం, తగిన హేతువులు, ఉదాహరణలు (శాస్త్రం నుంచి సమర్థకాలైన వాక్యాలు), దృష్టాంతం (లౌకికమైన తెలిసిన ిషయాలు) చూపుతూ ిషయాన్ని ప్రతిపాదించడం, పదాలకి అలసట లేకపోవడం అనగా చెప్పదలచిన ిషయం స్పష్టంగా చెప్పకలిగి ఉండడం - ఇ ి 'పరిపూర్ణత'.

5. అందమైన అర్థాన్ని (ిషయాన్ని) అనాయాసంగా బోధించ గల శబ్దాల ప్రయోగం 'మాధుర్యం'.

6. అగ్రామ్యాలైన శబ్దాలను ప్రయోగించడం 'ఔదార్యం'.

7. ప్రసిద్ధమైన శబ్దాల ప్రయోగం 'స్పష్టత్వం'.

మూ. 1. అకారాదయో వర్ణాః త్రిషష్టిః.

2. వర్ణసంఘాతః పదమ్. తచ్చతుర్విధమ్ - నామాఖ్యాతో పసర్గనిపాతాశ్చేతి. తత్ర

నామ సత్త్వాభిధాయి. అిశిష్టలిఙ్గమాఖ్యాతం క్రియావాచి. క్రియాిశేషకాః ప్రాదయః ఉసర్గాః. అవ్యయాశ్చాదయో నిపాతాః.

3. పదసమూహో వాక్యమర్థపరిసమాప్తౌ. ఏకపదావరః త్రిపదపరః పరపదార్థానురోధేన వర్గః.
లేఖపరిసంహరణార్థఇతి శబ్దః వాచికమ స్యేతి చ.

వ్యా. 1. ఆకారం మొదలైన వర్ణాలు మొత్తం అరవైమూడు (హ్రస్వ-దీర్ఘ-ప్లుతభేదాలచేత అచ్చులు ఇరవైరెండు, ఐదు కవర్గాదులు-ఇరవై అయిదు: య,ర,ల,వ,శ,ష,స,హ - ఎనిిది. అయోగవాహ లనే పేరు గల అనుస్వార-ిసర్గ-జిహ్వామూలీయ-ఉపధ్మానీయాలు నాలుగు, యమాలు నాలుగు, (వర్గంలోని ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థాక్షరాలకి పంచమాక్షరం పరమైనపుడు, పలిక్నీ = 'పలిక్క్న్' ఇత్యాదులలో వలె వెనుకటి అక్షరం వంటి అక్షరం అధికంగా వస్తుంది. దానికి 'యమం' అని పేరు).

2. వర్ణాల సముదాయం పదం. నామం, ఆఖ్యాతం, ఉపసర్గ, నిపాత అని పదం నాలుగు ిధాలు. ఒక వస్తువును బోధించేది నామ. క్రియను బోధించేది ఆఖ్యాతం. దానికి లింగం ఉండదు. క్రియలలోని అర్థిశేషాన్ని బోధించే 'ప్ర' మొదలైని ఉపసర్గలు. 'చ' మొదలైన అవ్యయాలు నిపాతలు.

3. ఒక అర్థం పూర్తిగా చెప్పే పదసమూహం వాక్యం. ఒక పదానికీ, కనీసం ఒక పదంతో, మూడు పదాలు ిించకుండా, వెనక ఉన్న పదం అర్థాన్ని, రాబోయే పదం అర్థాన్నీ అనుసరించి సమాసం చెయ్యాలి. లేదా 'వర్గం' అనగా కామా, ఫుల్‌స్టాప్ వంటి ిరామ చిహ్నం

అని అర్థం. పూర్వాపరపదాల అర్థానికి భంగం (భ్రాంతి -Confusion) కలగకుండా కనీసం ఒక పదం దగ్గర, మూడు పదాలకు ిించకుండా అడ్డగీత, చుక్క వంటి ిరామచిహ్నం ఉంచాలి. (గ.శా.). లేఖను ముగించినట్లు సూచించడానికి చివర 'ఇతి' చేర్చాలి. "ఇది ఫలానా వారి వాచికం (మాట, వార్త, ఆజ్ఞ)" అని ముగించాలి.

1. శ్లో. నిన్దా ప్రశంసా పృచ్ఛా చ తథాఖ్యానమథార్థనా,

ప్రత్యాఖ్యానముపాలమ్భః ప్రతిషేధోఽథ చోదనా.

సాన్త్వమభ్యవపత్తిశ్చ భర్త్సనానునయౌ తథా,

ఏతేష్వర్థాః ప్రవర్తన్తే త్రయోదశ సులేఖజాః.

2. తత్రాభిజనశరీరకర్మణాం దోషవచనం నిన్దా. గుణవచనమేతేషామేవ ప్రశంసా. కథమేతదితి పృచ్ఛా. ఏవమ్ ఇత్యాఖ్యానమ్. దేహీత్యర్థనా. న ప్రయచ్ఛామీతి ప్రత్యాఖ్యానమ్, అననురూపం భవతః ఇత్యుపాలమ్భః. మా కార్షీః

ఇతి ప్రతిషేధః. ఇదం క్రియతామ్ ఇతి చోదనా. యోఽహం స భవాన్, - మమ యద్ద్రవ్యం తద్ భవతః ఇతి ఉపగ్రహః సాన్త్వమ్. వ్యసనసాహాయ్యమభ్యవపత్తిః. సదోషమాయతిప్రదర్శనమ్ అభిభర్త్సనమ్. అనునయః త్రివిధః - అర్థకృతౌ, అతిక్రమే, పురుషాదివ్యసనే చేతి.

వ్యా. 1. 'నింద, ప్రశంస, పృచ్ఛ, ఆఖ్యానం, అర్థన, ప్రత్యాఖ్యానం, ఉపాలంభం, ప్రతిషేధం, చోదన, సాంత్వం, అభ్యవపత్తి, భర్త్సనం, అనునయం' - ఈ పదమూడు లేఖలలో వ్రాయవలసిన విషయాలు'.

2. ఒకరి వంశానికి, శరీరానికి, పనులకు సంబంధించిన దోషాలను ఉట్టంకించడం 'నింద'. విటికే సంబంధించిన గుణాలను వర్ణించడం 'ప్రశంస'. ఇది ఎలాగ?' అని అడగడం 'పృచ్ఛ'. 'ఇది ఇట్లు' అని చెప్పడం 'ఆఖ్యానం'. ఇమ్ము అని అడగడం 'అర్థన'.



'ఇవ్వను' అనడం 'ప్రత్యాఖ్యానం'.

'ఇలా చేయడం నీకు తగదు' అనడం 'ఉపాలంభం'.

'ఇలా చేయవద్దు' అనడం 'ప్రతిషేధం'.

'ఇది ఇలా చెయ్యి' అనడం 'చోదన'.

'నేనే నువ్వు; నా ద్రవ్యం అంతా నీదే' అని ఉపగ్రహం (అనుకూలంగా మాటలాడడం) 'సాంత్వం'.

కష్టాలలో సహాయపడడం 'అభ్యవపత్తి'.

'ఈ విధంగా శిక్షిస్తాను; జాగర్తగా ఉండు' అని అంటూ భవిష్యత్తులో కలిగించబోయే దోషాలను సూచించడం 'అభిభర్త్సనం'.

ఏదైన ఒక పని చేసిపెట్టమని బ్రతిమాలడం, తనవల్ల అపరాధం జరిగినపుడు మన్నించవలసిందిగా కోరడం, మిత్రునికి పురుషాదివ్యసనం (పిత్రాదుల మరణాదికం) కలిగినప్పుడు, ఆ సమయంలో కాక కాలాంతరంలో ఓదార్చడం అని 'అనునయం' మూడు విధాలు.

శ్లో. ప్రజ్ఞాపనాజ్ఞాపరిదానలేఖాస్తథా పరీహారనిసృష్టిలేఖా,
ప్రావృత్తికశ్చ ప్రతిలేఖ ఏవ సర్వత్రగశ్చేతి హి శాసనాని.

వ్యా. ప్రజ్ఞాపనలేఖ, ఆజ్ఞా లేఖ, పరిదాన లేఖ, పరీహార లేఖ, నిసృష్టి లేఖ, ప్రావృత్తిక లేఖ, ప్రతి లేఖ, సర్వత్రగ లేఖ అని శాసనాలు ఎనిమిది విధాలు.

శ్లో. అనేన విజ్ఞాపితమేవమాహ తద్దీయాతాం చేద్యది తత్త్వమస్తి,
రాజ్ఞః సమీపే వరకారమాహ ప్రజ్ఞాపనైషా వివిధోపదిష్టా.

వ్యా. "ఫలానావాడు ఇలా వార్త పంపించాడు; ఇలా అంటున్నాడు. అందుచేత దానిలో నిజం ఉంటే నువ్వు ఇది ఇవ్వాలి".

"రాజుగారి ముందు ఫలానావాడు నువ్వు సాధించిన గొప్ప పనిని గూర్చి చెప్పాడు' - ఇత్యాది విధంగా ప్రజ్ఞాపన అనేక విధాలుగా ఉంటుంది.

శ్లో. భర్తురాజ్ఞా భవేద్యత్ర నిగ్రహానుగ్రహౌ ప్రతి,
ిశేషేణ తు భృత్యేషు తదాజ్ఞాలేఖలక్షణమ్.

వ్యా. నిగ్రహానుగ్రహాలను గూర్చి, ప్రధానంగా రాజభృత్యుల నిగ్రహానుగ్రహాలను గూర్చి ప్రభువు ఆజ్ఞ ఉన్న లేఖ 'ఆజ్ఞా లేఖ'.

91

శ్లో. యథార్హ గుణసంయుక్తా పూజా యత్రోపలక్ష్యతే,
అప్యాధౌ పరిదానే వా భవతస్తావుపగ్రహౌ.

వ్యా. కష్టసమయాలలో కాని, అనుగ్రహం చూపించే టప్పుడు గాని, ఉత్తమ- మధ్యమాధముల ిషయంలో తగుిధమైన అర్హతలను పట్టి చేసిన పూజ (గౌరవం) చూపుతూ వ్రాసిన లేఖ 'పరిదానలేఖ'.

శ్లో. జాతేర్విశేషేషు పురీషు చైవ గ్రామేషు దేవేషు చ తేషు తేషు,
అనుగ్రహో యో నృపతేర్నిదేశాత్ తద్జ్ఞః పరీహార ఇతి వ్యవస్యేత్.

వ్యా. కొన్ని జాతుల ిషయంలో గాని, ఆ యా పురాల ిషయంలో గాని, గ్రామాల ిషయంలో గాని, దేశాల ిషయంలో గాని రాజాజ్ఞప్రకారం అనుగ్రహం (పన్నులు మొదలైన వాటినుండి ినహాయింపు) చూపుతూ వ్రాసిన లేఖ పరిహార లేఖ.

శ్లో. నిసృష్టిస్థాపనా కార్యకరణే వచనే తథా,
ఏష వాచికలేఖః స్యాత్ భవేన్నైసృష్టికోఽపి సః

వ్యా. పనులు చేయించడం ిషయంలో కాని, కొన్ని ఆజ్ఞలు ఇవ్వడానికి గాని మరొకరికి అధికారం ఇస్తూ రాజు జారీ చేసిన లేఖ 'వాచిక లేఖ'. దీనికే 'నైసృష్టిక లేఖ' అని కూడా పేరు.

శ్లో. ిిధాం దైవసంయుక్తాం తత్త్వజాం చైవ మానుషీమ్,
ద్విిధాం తాం వ్యవస్యన్తి ప్రవృత్తిం శాసనం ప్రతి.

వ్యా. ఒక శాసనానికి సంబంధించిన ప్రవృత్తి (వార్త) రెండు ిధాల ఉంటుందని చెపుతారు. దైవం వల్ల కలిగిన అకాలవర్షాలు, సస్య సమృద్ధి, వర్షాభావాదులు ీటికి సంబంధించినది మొదటిది. మానవుల ప్రవృత్తివలన జరిగిన యథార్థ ిషయాలకు సంబంధించినది రెండవది. ఈ రెండు ిధాల ప్రవృత్తి ఉన్నది 'ప్రవృత్తిలేఖ'.

శ్లో. దృష్ట్వా లేఖం యథాతత్త్వం తతః ప్రత్యనుభాష్య చ,
ప్రతిలేఖో భవేత్కార్యో యథా రాజవచస్తథా.

వ్యా. ఇతరులనుండి వచ్చిన లేఖను ఉన్నదున్నట్లు ముందుగా చదువుకొని అర్థం చేసుకొని తరవాత పైకి చదిిినిపించి రాజు ఏ ిధంగా చెపితే ఆ ిధంగా సమాధానం 'ప్రతి లేఖ' వ్రాయాలి.

శ్లో. యత్రేశ్వరాంశ్చాధికృతాంశ్చ రాజా రక్షోపకారౌ పథికార్థమాహ,
సర్వత్రగో నామ భవేత్ స మార్గే దేశే చ సర్వత్ర చ వేదితవ్యః.

వ్యా. రాజు ఏ లేఖలో పథికుల రక్షణకు, వాళ్లకు సహాయపడడానికీ ఆదేశిస్తూ దుర్గపాల రాష్ట్రాంతపాలాదులకూ, ఇతర అధికారులకూ వ్రాస్తాడో ఆ లేఖ 'సర్వత్రగ లేఖ'. అది మార్గాలలోను, దేశం అంతటా కూడా ప్రచారం చేయవలసిన లేఖ.

మూ. 1. ఉపాయాః సామోపప్రదానభేదదణ్డాః.

2. తత్ర సామ పఞ్చ◌ిధమ్ - గుణ సంకీర్తనమ్, సంబన్ధోపాఖ్యానం, పరస్పరోపకార సందర్శనమ్, ఆయతి ప్రదర్శనమ్, ఆత్మోపనిధాన◌ితి.

3. తత్ర అభిజన శరీరకర్మప్రకృతిశ్రుతద్రవ్యాదీనాం గుణాగుణగ్రహణం ప్రశంసా, స్తుతిః గుణసంకీర్తనమ్.

4. జ్ఞాతి యౌన మౌఖ స్రౌవ కుల హృదయ ◌ుత్రసంకీర్తనం సంబన్ధో పాఖ్యానమ్.

5. స్వపక్షపరపక్షయోః అన్యోన్యోపకారసంకీర్తనం పరస్పరోపకార దర్శనమ్.

6. అస్మిన్నేవంకృతే ఇదమావయోర్భవతి ఇతి ఆశాజననమ్ ఆయతిప్రదర్శనమ్.

7. యో◌ఽహం స భవాన్; యన్మమ ధనం తద్ భవతా స్వకృత్యేషు ప్రయోజ్యతామ్ ఇత్యాత్మోప◌ధానమ్ ఇతి.

వ్యా. 1. సామ-ఉపప్రదాన-భేద-దండాలు ఉపాయాలు.

2. వాటిలో గుణ సంకీర్తనం, సంబంధోపాఖ్యానం, పరస్పరోపకార సందర్శనం, ఆయతి ప్రదర్శనం, ఆత్మోపనిధానం అని సామం అయిదు ◌ధాలు.

3. ఎదుటివాని వంశం, శరీర సౌందర్యం, కర్మ, స్వభావం, ◌ద్య, ద్రవ్యం మొదలైనవాటిలో ఉన్న మంచి చెడ్డలను చెప్పడం ప్రశంస. లేని గుణాలను చెప్పి స్తుతించడం 'గుణ సంకీర్తనం'. (గుణగ్రహణమ్ అనే పాఠంలో గుణాలను గ్రహించడం అనగా వర్ణించడం అని అర్థం).

4. వాని జ్ఞాతులు, ◌వాహ సంబంధం, ◌ద్యాసంబంధం, యజ్ఞాదులవల్ల ఏర్పడిన సంబంధం, కులసంబంధం, హృదయ (స్నేహ) సంబంధం, ◌ుత్రులు మొదలైన వాటిని చెప్పడం 'సంబంధోపాఖ్యానం'.



5. స్వపక్ష-పర పక్షాలకు పరస్పరం ఉపకారం కలుగుతుందని చెప్పడం 'పరస్పరోపకార సందర్శనం'.

6. ఈ పని ఇలా చేస్తే మనిద్దరికీ ఈ లాభం కలుగుతుందని ఆశ చూపడం 'ఆయతి ప్రదర్శనం'.

7. "నేనూ, నువ్వూ ఒకటే. నా ద్రవ్యాన్ని నువ్వు నీ పనులలో స్వేచ్ఛగా ఉపయోగించుకొనవచ్చు" అని చెప్పడం 'ఆత్మోపనిధానం'.

మూ. 1. ఉపప్రదానమర్థోపకారః.

2. శఙ్కాజననం నిర్భర్సనం చ భేదః.

3. వధః, పరిక్లేశః, అర్థహరణం దణ్డ ఇతి.

వ్యా. 1. ధనం ఇవ్వడం ద్వారా ఉపకారం చేయడం 'ఉపప్రదానం'.
2. మనస్సులో శంక కలిగించడం, భయపెట్టడం 'భేదం'.
3. చంపడం, బంధన తాడనాదుల చేత బాధ కలిగించడం 'దండం'.

మూ. 1. అకాన్తిః, వ్యాఘాతః, పునరుక్తమ్, అపశబ్దః, సంప్లవః ఇతి లేఖదోషాః.

2. తత్ర కాలపత్రకమ్, అచారు◌షమ◌రాగాక్షరత్వమ్ అకాన్తిః.

3. పూర్వేణ పశ్చిమస్య అనుపపత్తిః వ్యాఘాతః.

4. ఉక్తస్య అ◌శేషేణ ద్వితీయముచ్చారణం పునరుక్తమ్.

5. లిఙ్గవచనకాలకారకాణామన్యథాప్రయోగః అపశబ్దః.

6. అవర్గే వర్గకరణమ్, వర్గే చావర్గక్రియా, గుణ◌పర్యాసః సంప్లవః ఇతి.

వ్యా. 1. అకాంతి, వ్యాఘాతం, పునరుక్తం, అపశబ్దం, సంప్లవం ఈ ఐదూ లేఖ దోషాలు.
2. వాటిలో నల్లని పత్రాలు ఉపయోగించడం, అందంగా లేక, ఎగుడుదిగుడుగా కనబడీ కనబడకుండా అక్షరాలు ఉండడం 'అకాంతి'.
3. మొదట చెప్పినదానికి తరువాత చెప్పినది ◌రుద్ధంగా ఉండడం 'వ్యాఘాతం'
4. చెప్పిన దానిని అదే ◌ధంగా (◌శేషం ఏ◌ు లేకుండా) మళ్లీ చెప్పడం 'పునరుక్తం'.
5. లింగాలు, వచనాలు, కాలం, కారకాలు ప్రయోగించవలసిన ◌ధంగా కాక మరొక◌ధంగా ప్రయోగించడం అపశబ్దం.

6. ◌రామ స్థానం కాని చోట ◌రామస్థానం ఇవ్వడం, ◌రామం ఉండవలసిన చోట ◌రామం ఇవ్వకపోవడం, అర్థక్రమం మొదలైన గుణాలకు ◌రుద్ధంగా ఉండడం 'సంప్లవం'.

శ్లో. సర్వశాస్త్రాణ్యనుక్రమ్య ప్రయోగముపలభ్య చ,
కౌటిల్యేన నరేన్ద్రార్థే శాసనస్య ◌ధిః కృతః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే దశమోఽధ్యాయః,
శాసనాధికారః ఆదితః ఏకత్రింశః.

వ్యా. సకల శాస్త్రాలు పరిశీలించి, ప్రయోగాలను పరీక్షించి కౌటిల్యుని చేత రాజులకు ఉపయోగపడడం ని◌త్తం శాసన◌ధి చెప్పబడింది. (దీనిని పట్టి పూర్వగ్రంథాలలో ఈ ◌షయం భావం. కాం).
'బాలానందిని' అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో శాసనాధికారం అనే దశమాధ్యాయం, మొదటినుంచి ముప్పైఒకటవ అధ్యాయం సమాప్తం.

అథ ఏకాదశోఽధ్యాయః

(కోశం లోనికి తీసికొనదగిన అమూల్యవస్తువుల పరీక్ష)

మూ. 1. కోశాధ్యక్షః కోశప్రవేశ్యం రత్నం, సారమ్, ఫల్గు, కుప్యం వా, తజ్జాతకరణాధిష్ఠితః ప్రతిగృహ్ణీయాత్.

2. తామ్రపర్ణికమ్, పాణ్డ్యకవాటాకమ్, పాశిక్యమ్, కౌలేయమ్, చౌర్ణేయమ్, ప్రాహేన్ద్రమ్, కార్ద◌కమ్, స్రౌతసీయమ్, హ్రాదీయమ్, హైమవతం చ మౌక్తికమ్.

3. శఙ్ఖః, శుక్తిః, ప్రకీర్ణకం చ యోనయః.



4. మసూరకం, త్రిపుటకం, కూర్మకమ్, అర్ధచన్ద్రకమ్, కఞ్చుకితం, యమకం, కర్తకం, ఖరకం, సిక్థకం, కామణ్డలుకమ్, శ్యావమ్, నీలమ్, దుర్విద్ధం చాప్రశస్తమ్.

5. స్థూలం, వృత్తం, నిస్తలం, భ్రాజిష్ణు, శ్వేతం, గురు, స్నిగ్ధం, దేశవిద్ధం చ ప్రశస్తమ్.

వ్యా. 1. కోశాధ్యక్షుడు ఆయా వస్తువుల నాణ్యతను పరీక్షించ సమర్థులైన కరణాలకు అధ్యక్షత వహించి కోశంలో ప్రవేశపెట్టదగిన రత్నాలను, శ్రేష్ఠమైన వస్తువులను, సాధారణములైన వస్తువులను, అటవినుంచి లభించే వస్తువులను స్వీకరించాలి.

2. తామ్ర పర్ణీ నదిలో పుట్టినది, మలయకోటి పర్వతం మీద పుట్టినది, పాట్నా దగ్గర ఉన్న పాశికానదిలో పుట్టినది, సింహళ ద్వీపంలోని మయూర గ్రామంలో కులానదిలో పుట్టినది, కేరళదేశంలోని చూర్ణీనదిలో పుట్టినది, మహేంద్రపర్వతం దగ్గర ఉన్న సముద్రంలో పుట్టినది, పారసీక దేశంలోని కర్దమానదిలో పుట్టినది, బర్బరకూలంలో స్రోతసి అనే నదిలో పుట్టినది, బర్బరకూలంలో ఒక సముద్రభాగంలో శ్రీఘంటం అనే హ్రదంలో (చెరువులో) పుట్టినది, హిమాలయంమీద పుట్టినది - ఈ విధంగా ముత్యాలు పది క్షేత్రాలలో లభిస్తాయి.

3. శంఖం, ముత్యపు చిప్ప, ఇతరమైన గజకుంభాదులు ముత్యాలు పుట్టే స్థానాలు.

4. మసూరిగింజ ఆకారం కలది, త్రిపుటకం అనే ధాన్యం గింజ ఆకారం గలది, కూర్మాకారం గలది, అర్ధచంద్రాకారం గలది, పైన తొడుగు ఉన్నది, జంటగా ఉన్నది, బ్రద్దలైనది, గతుకులున్నది, అన్నం మెతుకు ఆకారంలో చుక్కలున్నది, కమండలం ఆకారంలో ఉన్నది, కపిశ (తెలుపు నలుపు) వర్ణం గలది, నీలవర్ణమైనది, తప్పుగా రంధ్రం చేయబడినది అయిన ముత్యం ప్రశస్తం కాదు.

5. స్థూలంగా ఉన్నది, వృత్తంగా (గుండ్రంగా) ఉన్నది, మట్టు (తలం) లేనిది, ప్రకాశిస్తున్నది, తెల్లగా ఉన్నది, నున్నగా ఉన్నది, సరియైన చోట రంధ్రం చేసినదీ అయిన ముత్యం ప్రశస్తమైనది.

మూ. 1. శీర్షకమ్ , ఉపశీర్షకమ్, ప్రకాణ్డకమ్, అవఘాటకమ్, తరలప్రతిబన్ధం చేతి యష్టిప్రభేదాః.

2. యష్టీనామష్టసహస్రమిన్ద్రచ్ఛన్దః. తతోఽర్థం విజయచ్ఛన్దః. శతందేవచ్ఛన్దః. చతుఃషష్టిరర్ధహారః. చతుష్పఞ్చాశత్‌రశ్మికలాపః. ద్వాత్రింశత్ గుచ్ఛః.

సప్తవింశతిర్నక్షత్రమాలా; చతుర్వింశతిరర్ధగుచ్ఛః. వింశతిర్మాణవకః. తతోఽర్థమాణవకా భవన్తి. ఏకశీర్షికః శుద్ధోహారః. తద్వచ్ఛేషాః. మణిమధ్యోఽర్థమాణవకః త్రిఫలకః, ఫలకహారః, పఞ్చఫలకో వా. సూత్రమేకావళీ శుద్ధా. సైవ మణిమధ్యాయష్టిః. హేమమణిచిత్రారత్నావలీ. హేమమణిముక్తాన్తరః అపవర్తకః. సువర్ణసూత్రాన్తరం సోపానకమ్. మణిమధ్యం వా మణిసోపానకమ్.

3. తేనశిరోహస్తపాదకటీకలాపజలకవికల్పా వ్యాఖ్యాతాః.

వ్యా. 1. శీర్షకం, ఉపశీర్షకం, ప్రకాండం, అవఘాటికం, తరలప్రతిబంధం అని యష్టుల (ముత్యాల సరాలలో) భేదాలు. మధ్య పెద్ద ముత్యం దాని రెండు ప్రక్కలా ఒకే ప్రమాణంలో చిన్న ముత్యాలు ఉన్న యష్టి 'శీర్షికం'. ఒక పెద్ద ముత్యం ఈ విధంగా గుచ్చిన యష్టి 'ఉప శీర్షకం'. మధ్య పెద్ద ముత్యం దాని రెండు ప్రక్కల రెండేసి చిన్న ముత్యాలు.

ఈ విధంగా అనేకమైన పంచకాలతో (పంచమౌక్తిక సముదాయాలతో) తయారుచేసినది 'ప్రకాండకం'. మధ్య ప్రధానమైన ఒక పెద్ద ముత్యం, దాని రెండు ప్రక్కలా, వరసగా, ఒకదానికంటే ఒకటి చిన్నదిగా ఉన్న ముత్యాలు గుచ్చిన యష్టి 'అవఘాటకం'. సమానమైన ప్రమాణం గల ముత్యాలతో గుచ్చిన యష్టి 'తరల ప్రతి బంధం.'

2. ఒక వెయ్యి ఎనిిది యష్టులతో కట్టినదానికి 'ఇంద్రచ్ఛంద్రం' అని పేరు. దానిలో సగం అయితే 'ిజయచ్ఛందం'. నూరు యష్టులతో కట్టినది దేవచ్ఛందం. అరవైనాలుగు యష్టులతో కట్టినది 'అర్ధహారం'. యాభైనాలుగు యష్టులతో కట్టినది 'రశ్మికలాపం'. ముప్పై రెండింటితో కట్టినది గుచ్ఛం. ఇరవైఏడింటితో కట్టినది 'నక్షత్రమాల'. ఇరవైనాలిగింటితో కట్టినది 'అర్ధగుచ్ఛం'.

ఇరవై యష్టులతో కట్టినది 'మాణవకం'. దానిలో సగం 'అర్ధమాణవకం'. ఈ ఇంద్రచ్ఛందాదులకే మధ్యలో మణి ఉంటే అప్పుడు వాటి పేర్లు 'ఇంద్రచ్ఛందమాణవక', 'ిజయచ్ఛందమాణవక' ఇత్యాదు లవుతాయి.

కేవలం శీర్షకాదులతో కట్టిన ఇంద్రచ్ఛందాదులు, అనగా ఉపశీర్షకాదులు కలవని శుద్ధ హారాలు, అనగా 'ఇంద్రచ్ఛంద శీర్షక శుద్ధహారం', 'ిజయచ్ఛంద శీర్షక శుద్ధహారం' ఇత్యాది నామధేయాలతో ఉంటాయి.

అదే ిధంగా 'ఇంద్రచ్ఛంద ఉపశీర్షక హారం' 'ఇంద్రచ్ఛందక ప్రకాండ శుద్ధహారం' ఇత్యాదులు కూడా. మధ్యలో మరకతాది మణులు కూర్చిన అర్ధమాణవకం (వెనుక చెప్పిన దశయష్టిక హారం) మూడు లేదా ఐదు బంగారుఫలకాలతో కూడి ఉన్నప్పుడు దానికి 'ఫలకహారం' అని పేరు. (త్రిఫలకహారం, పంచఫలకహారం) అని పేర్లు).

మణులు లేని శీర్షకాదిహారా కానికి ఒకే పేట ఉన్నట్లయితే దానికి 'సూత్రం' అని పేరు. దానికే మధ్య మణి ఉంటే 'యష్టి' అని పేరు. బంగారు మణుల (పూసల) చేత ిచిత్రమైన యష్టికి 'రత్నావళి' అని పేరు. బంగారు పూసలు, మణులు, ముత్యాలు కలిపి గుచ్చినది 'అపవర్తకం'. మధ్య బంగారు సూత్రంతో లేదా బంగారు బిళ్లలతో కూర్చిన ముత్యాల హారం పేరు 'సోపానకం'. మధ్య మధ్య మణులు కూర్చి తయారు చేసిన ముత్యాలహారం 'మణిసోపానకం'.

3. ఇంతవరకు చెప్పిన శీర్షకాదికంఠాభరణాలపద్ధతిచేత శిరస్సుద, హస్తాలకు, పాదాలకు, కటిప్రదేశంద ధరించే కలాపమా(సరం) జాలకం (సరాలసముదాయం) వ్యాఖ్యానించినట్లే. అనగా శిరోహస్తాదులందు ధరించే వాటికి కూడ నిర్మాణాన్ని పట్టి ఇవే పేర్లు అని అర్థం.

మూ. 1. మణిః కౌటో, మాలేయకః, పారసముద్రకశ్చ.
2. సౌగన్ధికః, పద్మరాగః, అనవద్యరాగః, పారిజాతపుష్పకః, బాలసూర్యకః.
3. వైదూర్యః - ఉత్పలవర్ణః, శిరీషపుష్పక, ఉదకవర్ణః, వంశరాగః, శుకపత్రవర్ణః, పుష్యరాగో, గోమూత్రకః, గోమేదకః.
4. నీలావలీయః, ఇన్ద్రనీలః, కలాయపుష్పకః, మహానీలః, జామ్బవాభ, జీమూతప్రభః, నన్దకః, స్రవన్మధ్యః.
5. శుద్ధస్ఫటికః, మూలాటవర్ణః, శీతవృష్టిః, సూర్యకాన్తశ్చేతి మణయః.

వ్యా. 1. కౌటం, మాలేయకం, పారసముద్రకం అని మణి మూడు ిధాలు. కోటిలో, అనగా మలయ-సాగరాల మధ్య నున్న ప్రదేశంలో పుట్టినది 'కౌటం'. మలయంలో ఒక భాగమైన కర్ణీవనం అనే నామాంతరం గల మాలా అనే ప్రదేశంలో పుట్టినది 'మాలేయకం'. పారసముద్రం అనగా సింహళద్వీపంలో ఉన్న రోహణాద్రి. అక్కడ పుట్టిన మణి 'పారసముద్రకం'. స్ఫటిక-వైదూర్య-మరకతాదులు ింధ్య-ిదూర-దర్దరాదులలో కూడా పుడతాయి. అందుచేత ఇక్కడ మణుల ఉత్పత్తిస్థానాలు ప్రాయికంగా (సాధారణంగా)ఇక్కడ పుడతాయి అనే దృష్టిలో చెప్పబడినది. (గ.శా.).

2. సౌగంధికం, పద్మరాగం, అనవద్యరాగం, పారిజాత పుష్పకం, బాలసూర్యకం అని మణులలో ఐదు జాతులుంటాయి. సౌగంధిక పుష్పం వలె కొంచెం నీలం రంగు కలిసిన ఎరుపు రంగు గలది 'సౌగంధికం'. పద్మవర్ణం గలది 'పద్మరాగం'. అనవద్యం అనగా కుంకుమపువ్వు. ఆ రంగు గలది 'అనవద్యరాగం'. పారిజాతపుష్పం రంగు గలది 'పారిజాత పుష్పకం'. ఉదయిస్తున్న సూర్యుని వర్ణం గలది 'బాలసూర్యకం'.

3. కలువ రంగు గల గోమేదకం 'ఉత్పలవర్ణం'. శిరీష పుష్పవర్ణం గలది 'శిరీష పుష్పకం'. శుద్ధమైన నీటి రంగు గలది 'ఉదకవర్ణం'. వెదురుటాకు రంగు గలది 'వంశరాగం'. చిలకరెక్క రంగు గలది 'శుకపత్రవర్ణం'. పసుపురంగు గలది పుష్యరాగం. గోమూత్రం రంగులో ఉన్నది 'గోమూత్రకం'. గోమేదం అనగా గోరోచనం. ఆ రంగు గలది 'గోమేదకం'. ఈ ింధంగా వైడూర్యం ఎనిిందది ింధాలుగా ఉంటుంది.

95

4. ఇంద్రనీలాలలోని భేదాలు:- తెల్లగానే ఉండి నీలి రంగు జీర లున్నది నీలావలీయం. నెమలి పింఛం రంగులో ఉన్నది 'ఇంద్రనీలం'. కలాయం అనే ధాన్యింశేషం యొక్క పుష్పం వంటి రంగు గలది 'కలాయపుష్పకం'. తుమ్మెద రంగులో ఉన్నది 'మహానీలం'. నేరేడుపండు రంగులో ఉన్నది 'జాంబవాభం'.

మేఘం రంగులో ఉన్నది 'జీమూత్రప్రభం'. లోపల తెల్లగా బైట నల్లగా ఉన్నది నందకం'. నీళ్లు కారుతున్నట్లు కనబడే కిరణాల ప్రసారం గలది స్రవన్మధ్యం.

5. స్ఫటికాలలోని భేదాలు:- బాగా తెల్లగా ఉన్నది శుద్ధస్ఫటికం'. చమురు (వెన్న) తీసివేసిన పెరుగు రంగులో ఉండేది మూలాటవర్ణం' చంద్రకిరణాలు తగలగానే చల్లని నీరు స్రింంచే చంద్రకాంతం 'శీతవృష్టి'. సూర్యకిరణస్పర్శచేత నిప్పు కక్కేది సూర్యకాంతం'. ఇిం మణిభేదాలు.

మూ. 1. షడశ్రః, చతురశ్రో, వృత్తో వా, తీవ్రరాగః, సంస్థానవాన్, అచ్ఛః, స్నిగ్ధః, గురుః, అర్చిష్మాన్, అన్తర్గతప్రభః, ప్రభానులేపీ చ ఇతి మణిగుణాః.

2. మన్దరాగప్రభః, సశర్కరః, పుష్పచ్ఛిద్రః, ఖణ్డః, దుర్విద్ధః, లేఖాకీర్ణః ఇతి దోషాః.

3. ిమలకః, సస్యకః, అఞ్జనమూలకః, పిత్తకః, సులభకః, లోహితాక్షః, మృగాశ్మకః, జ్యోతీరసకః, మైలేయకః, ఆహిచ్ఛత్రకః, కూర్పః, ప్రతికూర్పః, సుగన్ధికూర్పః, క్షీరపకః, శుక్తిచూర్ణకః, శిలాప్రవాలకః, పులకః, శుక్రపులకః ఇత్యన్తరజాతయః.

4. శేషాః కాచమణయః.

వ్యా. 1. ఆరు అంచులు (కోణాలు) గలది, నాలుగు కోణాలు గలది, లేదా గుండ్రంగా ఉన్నది, తీవ్రమైన రంగు గలది (బాగా ప్రకాశించేది) అలంకారాలలో కూర్చడానికి తగిన అవయవాల కూర్పు గలది, నిర్మలము, నున్నగా ఉన్నది. బరువైనది, కాంతి గలది, మధ్యలో కాంతితో తళతళలాడేదీ, తన కాంతిచేత ప్రక్కనున్న వస్తువును పూసేదీ అని ఈ పదకొండు మణికి ఉండవలసిన మంచి గుణాలు.

2. మందమైన రంగు, కాంతి గలది, ఇసుక రేణువు లున్నది, మధ్యలో చుక్కలున్నది, బ్రద్దలైనది, చెడ్డగా రంధ్రం చేయబడినది, గీతలు పడ్డది- అని. ఇిం మణుల దోషాలు.

3. తెలుపు-నలుపు వర్ణం గలది, నీలంగా ఉన్నది, నీలంగాను నల్లగాను ఉన్నది, గోపిత్తం రంగు గలది, తెల్లనిది, చివర్లలో ఎఱ్ఱగాను మధ్య నల్లగానూ ఉన్నది, తెలుపు నలుపు కలిసిన రంగు గలది, తెలుపూ ఎరుపూ రంగు గలది, ఇంగువ రంగు గలది, మందమైన రంగు

గలది, ఇసుకతో నిండిన ట్లున్నది, మెతుకు రంగు గలది, పెసరగింజ రంగు గలది, పాల రంగు గలది, అనేకమైన రంగులు గలది, పగడము రంగు లేదా చిగురు రంగు గలది, అనేకమైన రంగులు గలది, పగడము రంగు లేదా చిగురు రంగు గలది, మధ్య నల్లగా ఉన్నది, మధ్య తెల్లగా ఉన్నది - ఈ ింధంగా మణులలో పద్దెనిిందది అవాంతర జాతులు ఉంటాయి.

4. (ఈ మణులన్నీ ప్రశస్తమైనవి) ఇంక మిగిలినవి అప్రశస్తమైన గాజు పూసలు.

మూ. 1. సభారాష్ట్రకం, మధ్యమరాష్ట్రకం, కాస్తీరరాష్ట్రకం, శ్రీకటనకం, మణిమన్తకం, ఇన్ద్రవానకం చ వజ్రమ్.

2. ఖనిః, స్రోతః, ప్రకీర్ణకం చ యోనయః.

3. మార్జారాక్షకం చ శిరీషపుష్పకం, గోమూత్రకం, గోమేదకమ్, శుద్ధస్ఫటికం, మూలాటీపుష్పకవర్ణమ్, మణివర్ణానామన్యతమవర్ణమితి వజ్రవర్ణాః.

4. స్థూలం, స్నిగ్ధం, గురు, ప్రహారసహం, సమకోటికం, భాజనలేఖీ, తర్కుభ్రామి, భ్రాజిష్ణు చ ప్రశస్తమ్.

5. నష్టకోణం, నిరశ్రి, పార్శ్వాపవృత్తం చ అప్రశస్తమ్.

వ్యా. 1. విదర్భదేశంలో పుట్టినది, కోసలదేశంలో పుట్టినది. కాస్తీరరాష్ట్రంలో పుట్టినది, శ్రీకటనపర్వతంమీద పుట్టినది, ఉత్తరదేశంలో ఉన్న మణిమంతకం అనే పర్వతంమీద పుట్టినది,

కలింగదేశంలో పుట్టినది- ఈవిధంగా వజ్రాలకు ఆరు ఉత్పత్తి స్థానాలు. అయితే ఇక్కడ చెప్పినవి కాక ఇంకా కొన్ని వజ్రోత్పత్తి స్థానాలు ఉన్నాయి(గ.శా.).



2. గనులు, నదీప్రవాహం, గజదంతమూలాది ఇతరస్థానాలు వీటికి ఉత్పత్తి స్థానాలు.

3. పిల్లి కళ్ల రంగు గలది, శిరీషపుష్పం రంగు గలది, గోమూత్రం రంగు గలది, గోమేదకం రంగు గలది, శుద్ధస్ఫటికం రంగు గలది, మూలాటీపుష్పం వంటి రంగు గలది, ఇతర మణుల వర్ణాలలో ఏదో ఒక మణియొక్క రంగు గలది అని వజ్రవర్ణాలు.

4. స్థూలంగా ఉన్నది, సున్నగా ఉన్నది, బరువుగా ఉన్నది, నలగకొట్టినా నలగనిది, సమానమైన అంచులు గలది, పాత్రలో వేసి ఇటూ అటూ త్రిప్పితే ఆ పాత్రకు గీతలు పడేటట్లు చేసేది, తరువు (ఒక యంత్రం) వలె గుండ్రంగా తిరిగేది-ఇలాంటి వజ్రం ప్రశస్తం.

5. కోణాలు లేనిది, అంచులు లేనిది, ఒక పక్కకు తిరిగిపోయి నట్లు ఉన్నది అప్రశస్తం.

మూ. ప్రవాలకమ్ - ఆలకన్దకం, వైవర్ణికం, చ రక్తం పద్మరాగం చ కరటగర్భిణికావర్జమితి.

వ్యా. బర్బరకూలంలోని ఒక సముద్రభాగంలో పుట్టినది, యవనద్వీపంలోని ఒక సముద్రప్రాంతంలో పుట్టినది అని రెండు ఉత్పత్తి స్థానాలు కలది, ఎఱ్ఱనిది, పద్మరాగవర్ణమూ అని రెండు రంగులు గలదీ అని ప్రవాళం(పగడం) స్వరూపం. పురుగులు తినేసినది, మధ్యలో స్థూలంగా ఉన్నదీ అయిన పగడం పరిత్యజించదగినది.

మూ. 1. చన్దనమ్ - సాతనం, రక్తం, భూమిగన్ధి. గోశీర్షకం, కాలతామ్రం మత్స్యగన్ధి.

హరిచన్దనం శుకపత్రవర్ణమ్ ఆమ్రగన్ధి. తార్ణసం చ. గ్రామేరుకం రక్తం, రక్తకాలం వావస్తమూత్రగన్ధి. దైవసభేయం రక్తం పద్మగన్ధి. జావకం చ. జోఙ్గకం రక్తం, రక్తకాలం వా స్నిగ్ధమ్. తౌరూపం చ. మాలేయకం పాణ్డురక్తమ్, కుచన్దనం కాలవర్ణకం గోమూత్రగన్ధి. కాలపర్వతకం రూక్షమ్, అగురుకాలం, రక్తం, రక్తకాలం వా. కోశకారపర్వతకం కాలం, కాలచిత్రం వా. శీతోదకీయం పద్మాభం, కాలస్నిగ్ధం వా. నాగపర్వతకం రూక్షం శైవల వర్ణం వా. శాకలం కపిలమితి.

2. లఘు, స్నిగ్ధమ్, అశ్యానమ్, సర్పిః స్నేహలేపి, గన్ధసుఖం, త్వగనుసారి, అనుల్బణమ్, అ ంరాగి, ఉష్ణసహం, దాహగ్రాహి, సుఖస్పర్శన ంతి చన్దనగుణాః.

వ్యా. 1. చందనాన్ని గూర్చి చెప్పబడుతున్నది - సాతనదేశంలో పుట్టిన చందనం ఎఱ్ఱగా, కాలిన నేల ంద నీళ్లు చల్లితే వచ్చే సువాసనతో ఉంటుంది. గోశీర్షదేశంలో పుట్టిన చందనం రంగు నలుపు-ఎరుపు కలిసి ఉంటుంది. దీని వాసన మత్స్యం వాసన. ఎఱ్ఱని కర ంరపుష్పం వాసన వంటి వాసన అని కొందరు. హరిదేశంలో పుట్టిన చందనం రంగు

చిలుకరెక్కల రంగు. సువాసన మా ండిపండు వాసన. తృణసం అనే నది తీరంలో పుట్టిన చందనం కూడా ఈ ంధంగానే ఉంటుంది. గ్రామేరువులో పుట్టిన చందనం రంగు ఎరుపూ-నలుపూ కలిసి ఉంటుంది. వాసన మేకమూత్రం వాసన, కస్తూరివాసన అని కొందరు. దేవసభలో పుట్టిన చందనం ఎఱ్ఱగా, పద్మసుగంధంతో ఉంటుంది. (ఇంతవరకూ చెప్పిన సాతనం మొదలైన పదమూడు మలయపర్వతం యొక్క ంధ ప్రదేశాలు). జావకదేశంలో పుట్టిన చందనం కూడా దైవసభేయం వలెనే ఉంటుంది. జోంగకదేశంలో పుట్టినది ఎఱ్ఱగా గాని, ఎరుపునలుపూ కలిసిన రంగుతో కాని, కొంచెం జిడ్డుగా పద్మసుగంధంతో ఉంటుంది. తౌరూపం కూడా ఇలాగే ఉంటుంది. (జావకాదులు మూడు కామరూపదేశానికి (అస్సాం) చెందిన ). మాలేయకం రంగు తెల్లగా తెలుపు-ఎరుపు శ్రవర్ణంగా ఉంటుంది. సువాసన పద్మం సువాసన. కుచందనం రంగు నలుపు. వాసన గోమూత్రం వాసన. గోమూత్రం నిలవ ఉంటే సువాసన వస్తుందట. గోమూత్ర శబ్దానికి నల్లకలువ అని అర్థం అని కొందరు. దానిని పట్టి దీని వాసన నల్లకలువ వాసన అని చెప్పుకోవాలి. కాల పర్వత ప్రాంతంలో పుట్టినది గరుకుగా ఉంటుంది. అగురు వలె నల్లగా కాని, ఎఱ్ఱగా గాని, ఎరుపూ నలుపూ కలిసిన రంగుతో కాని ఉంటుంది. కోశకార్య పర్వతం ంద పుట్టిన చందనం నల్లగా గాని, నలుపూ మరికొన్ని రంగులు కలసి కాని ఉంటుంది. శీతోదక దేశంలో పుట్టినదాని రంగు పద్మం రంగు గాని, నల్లగా మెరుస్తూ గాని ఉంటుంది. నాగపర్వతం ంద పుట్టినది గరుకుగా, నాచురంగుతో ఉంటుంది. శాకలదేశంలో పుట్టినది కపిలవర్ణంతో (తెలుపు ఎరుపుకలిసి) ఉంటుంది.



2. తేలికగా, నున్నగా, ముద్ద కట్టకుండా (చాలకాలానికి గాని ఎండిపోకుండా), నేతి స్నేహం (జిడ్డు)వంటి స్నేహంతో శరీరానికి పట్టించుకొనడానికి లుగా, సుఖకరమైన సువాసనతో, శరీరం చర్మానికి బాగా అంటుకొని, పైకి కనబడకుండా ఉంటూ, చెమట మొదలైన కలిసినా చెందకుండా, శరీరంలోని వేడిని తొలగిస్తూ, పైనుంచి వచ్చే తాపాన్ని తొలగించి, స్పర్శకు సుఖకరంగా ఉండడం - ఇ చందన గుణాలు.

మూ. 1. అగురు-జోఙ్గకం కాలం, కాలచిత్రం, మణ్డలచిత్రం వా. శ్యామం దోఙ్గకమ్. పారసముద్రకం చిత్రరూపమ్. ఉశీరగన్ధి నవమాలికాగన్ధి వేతి.

2. గురు, స్నిగ్ధం, పేశలగంధి, నిర్హారి, అగ్నిసహమ్, అసంప్లుతధూమం, సమగన్ధమ్, మర్దసహ త్యగురుగుణాః.

వ్యా.1. అగురువును గూర్చి చెప్పబడుచున్నది - జోంగకం అనే అగురువు నల్లగా గాని, నల్లని తెల్లని రేఖలతో గాని, నల్లగాను తెల్లగాను ఉన్న చుక్కలతో గాని ఉంటుంది. దోంగకం అనే అగురువు నల్లగా ఉంటుంది. సింహాళ ద్వీపంలో పుట్టిన అగురువు చిత్రవర్ణంగా ఉంటుంది. (చాలా రంగులు కలిసి ఉంటుంది). అగురువు వాసన వట్టివేళ్ల వాసన వలె లేదా, నమవాలికా పుష్పాల వాసన వలె ఉంటుంది.

2. బరువు, మెత్తదనం, సుకుమారమైన గంధం, దూరంగా వ్యాపించే గంధం, అగ్నిలో వేసినా మండకపోవడం, ఇటు అటూ చెదరని ధూమం, ఒకే ంధమైన వాసన, వస్త్రాదుల ంద మర్దించినా వాసన చెడకపోవడం - ఇ అగురువు యొక్క గుణాలు.

మూ. తైలపర్ణికం - అశోకగ్రామికం, మాంసవర్ణం, పద్మగన్ధి. జోఙ్గకం రక్తపీతకమ్, ఉత్పలగన్ధి, గోమూత్రగన్ధివా. గ్రామేరుకం స్నిగ్ధం, గోమూత్రగన్ధి. సౌవర్ణకుడ్యకం రక్తపీతం మాతులుఙ్గగన్ధి. పూర్ణకద్వీపకం పద్మగన్ధి, నవనీతగన్ధి వేతి.



వ్యా. తైలవర్ణికం అనేది అగ్నిలో వేసి కాల్చే ఒక ద్రవ్యం. కామరూప దేశంలోని అశోక గ్రామంలో పుట్టిన తైలవర్ణికం లేడిమాంసం రంగులో ఉంటుంది. సువాసన పద్మం వాసన. కామరూపదేశంలో జోఙ్గకం అనే గ్రామంలో పుట్టిన దాని రంగు ఎరుపు పసుపురంగు కలిసి ఉంటుంది. దాని వాసన కలవ వాసన లేదా గోమూత్రం వాసన.

కామరూప దేశంలోనే ఉన్న గ్రామేరుక గ్రామంలో పుట్టినది మెత్తగా, గోమూత్రగంధంతో ఉంటుంది. అదే దేశంలో సువర్ణ కుడ్య గ్రామంలో పుట్టినది రక్త-పీతవర్ణంతో మాతులుంగ ఫలం వాసనతో ఉంటుంది. ఆ దేశంలోనే పూర్ణక ద్వీపానికి చెందినదాని గంధం పద్మగంధం వలె లేదా వెన్న సువాసన వలె ఉంటుంది.

మూ. 1. భద్రశ్రీయమ్ - పారలౌహిత్యకం జాతీవర్ణమ్. ఆన్తరవత్యము శీరవర్ణమ్. ఉభయం కుష్ఠగన్ధి చేతి.

2. కాలేయకః - స్వర్ణభూమిజః, స్నిగ్ధపీతకః. ఔత్తరపర్వంతకో రక్తపీతకః. ఇతి సారాః.

3. పిణ్డక్వాథధూమసహ మంరాగి యోగానుంధాయి చ. చన్దనాగురు వచ్చ తేషాం గుణాః.

వ్యా. 1. భద్రశ్రీయం అనే చందనం (కర్పూరం అని కొందరు) కామరూపదేశంలోని లౌహిత్య అనే నదం (కొండకాలవ) అవతల ఒడ్డున పుడుతుంది. దీని రంగు జాతిపుష్పం రంగు. అస్సాంలోనే ఆంతరవతి అనే నది తీరంలో పుట్టినది వట్టివేళ్లరంగుతో ఉంటుంది. ఈ రెండింటి సుగంధం పారిభావ్యం అనే ఓషధి వంటిది.

2. కాలేయకం అనే ఒక కఱ్ఱ సువర్ణదేశంలో (బర్మాలో) పుడుతుంది. మెత్తగా పచ్చగా ఉంటుంది. హిమవత్పర్వతం ంద పుట్టినది మణిశిల రంగులో ఉంటుంది. ఇంతవరకు చెప్పిన పదార్థాలు సారములు. (ఖరీదైన శ్రేష్ఠపదార్థాలు).

3. తైలవర్ణికం మొదలైన మూడూ కూడా పిండి చేసి ముద్దగా చేసినా, ఉడికించినా, ధూపంవేసినా సువాసన చెడకుండా ఉంటాయి. ఇతర వస్తువులతో (జలాదులతో) కలిసినా ఏం చెడవు. ఇతరవస్తువులతో కలిపితే కలిసిపోతాయి. ంటి గుణాలు చందనానికి అగురువుకీ ఉన్న గుణాల వంటిం.

మూ. 1. కాన్తనావకం, ప్రైయకం చ ఔత్తరపర్వతకం చర్మ. కాన్తవానకం మయూరగ్రీవాభమ్. ప్రైయకం నీలపీతం, శ్వేతం, లేఖాబిన్దుచిత్రమ్. తదుభయమష్టాఙ్గలాయామమ్.

2. బిసీ, మహాబిసీ చ ద్వాదశగ్రామేయే. అవ్య క్తరూపా దుహిలికా చిత్రా వా బిసీ. పరుషా, శ్వేతాప్రాయా మహాబిసీ. ద్వాదశాఙ్గులాయమ ముభయమ్.

3. శ్యామికా, కాలికా, కదలీ, చన్ద్రోత్తరా, శాకులా చ ఆరోహజాః. కపిలా బిన్దుచిత్రా వా శ్యామికా. కాలికా కపిలా, కపోతవర్ణా వా. తదుభయ మష్టాఙ్గులాయామమ్. పరుషా కదలీ హస్తాయతా సైవ చన్ద్రచిత్రా నద్రోత్తరా. కదలీ త్రిభాగా శాకులా కోఠమణ్డలచిత్రా కృతకర్ణికాజినచిత్రా చేతి.

వ్యా. 1. ఫల్గువస్తువులలో (అంతగా ఖరీదైనం కాని వస్తువులలో చర్మాలను గూర్చి చేపుతున్నాడు.) హిమవత్పర్వతానికి చెందినం కాంతనావకం, ప్రైయకం అనే చర్మాలు. కాంతనావకం నెమలికంఠం రంగులో ఉంటుంది. ప్రైయకం నీలపీతవర్ణంతోను, తెల్లగాను, గీతలతోను, చుక్కలతోను చిత్రవర్ణంగాను ఉంటుంది. ఈ రెండింటి పొడవు ఎనిమిది అంగుళాలు.

2. బిసి, మహాబిసి అనేం హిమాలయ ప్రాంతంలోని పన్నెండు గ్రామాలలో లభిస్తాయి. బిసి అనే చర్మం రంగు ఇలాగే ఉంటుందని నిర్ధారణ చేయడానికి శక్యం కాదు. బొచ్చు ఉంటుంది. లేదా చిత్రవర్ణంతో ఉంటుంది. మహాబిసి పరుషంగా, చాలవరకు తెల్లగా ఉంటుంది. ఈ రెండింటి పొడవు పన్నెండు అంగుళాలు.

3. శ్యాంక, కాలిక, కదలి, చంద్రోత్తర, శాకుల అనేం హిమవత్పర్వతం ీదనే ఆరోహం అనే ప్రదేశంలో లభిస్తాయి. శ్యాంక కపిలవర్ణంలో బూడిదరంగు చుక్కలతో చిత్రంగా ఉంటుంది. కాలిక కపిలవర్ణంతో గాని పావురం రంగుతో కాని ఉంటుంది. ఈ రెండింటి పొడవు ఎనింది అంగుళాలు. కదలి పరుషంగా (గట్టిగా) ఒక హస్తం (24 అంగుళాలు) పొడవు ఉంటుంది. ఈ కదలి ీద చంద్రాకరమైన బిందువులు (చుక్కలు) ఉంటే దానికి 'చంద్రోత్తర' అని పేరు. శాకుల పొడవు కదలిపొడవులో మూడవవంతు (ఎనింది అంగుళాలు) ఉంటుంది.

కదలికంటే మూడురెట్లు పొడవు అని కొందరు. ఎఱ్ఱని గుండ్రని రేఖలతో చిత్రంగా ఉంటుంది. సహజంగా ఏర్పడిన చర్మగ్రంథులతో (చర్మంీద ఏర్పడిన ముడులతో) అందంగా ఉంటుంది.

99

మూ. 1. సామూరం, చీనసీ, సామూలీ చ బాహ్లవేయాః. షట్ త్రింశదఙ్గుల మఞ్జనవర్ణం సామూరమ్. చీనసీ రక్తకాలీ, పాణ్డుకాలీ చ. సామూలీ గోధూమవర్ణేతి.

2. సాతినా, నలతూలా, దృత్తపుచ్ఛా చ ఔద్రాః. సాతినా కృష్ణా. నలతూలవర్ణా. కపిలా వృత్తపుచ్ఛా చ. ఇతి చర్మజాతయః.

3. చర్మణాం మృదు, స్నిగ్ధం, బహులోమ చ శ్రేష్ఠమ్.

వ్యా. 1. బాహ్లవదేశానికి సంబంధించిన (బాక్ట్రియా అని కాం. హిమవత్పర్వతప్రాంతం అని గ.శా.) చర్మాలు సామూరం, చీనసి, సామూలి అని మూడు రకాలు. సామూరం పొడవు ముప్పైఆరు అంగుళాలు; రంగు కాటుక రంగు. చీనసి రంగు ఎరుపు నలుపు కలిసి గాని తెలుపు నలుపు కలిసి గాని ఉంటుంది. సామూలి రంగు గోధుమరంగు.

2. ఇంతవరకు స్థలచరాల చర్మాలు చెప్పి ఇప్పుడు జలచరాల చర్మాలు చెపుతున్నాడు - ఉద్రం అనే నీటిలో ఉండే పిల్లి చర్మానికి ఔద్రం అని పేరు. సాతిన, నలతూల, వృత్తపుచ్ఛ అని దాని చర్మాలు మూడు రకాలు. సాతిన రంగు నలుపు. నలతూల రంగు నలం అనే గడ్డినుండి పుట్టిన దూదిరంగు వంటి రంగు. వృత్తపుచ్ఛ రంగు కపిలం (తెలుపు, ఎరుపు కలియిక). ఇం చర్మజాతులు.

3. చర్మాలలో మెత్తగా నున్నగా చాలా రోమాలు ఉన్నది శ్రేష్ఠం.

మూ. 1. శుద్ధం, శుద్ధరక్తం, పక్షరక్తం చ ఆంకమ్. ఖచితం వానచితం, ఖణ్డసంఘాత్యం, తన్తుంచ్ఛిన్నం చ.

2. కమ్బలః, కేచలకః, కలంతికా, సాంతికా, తురగా స్తరణమ్, వర్ణకమ్, తలిచ్ఛకమ్, వారవాణః, పరిస్తోమః, సమన్తభద్రకం చ అంకమ్.

3. అష్టప్లోతిసంఘాత్యా, కృష్ణా, భిఙ్గిసీ, వర్షవారణమ్, అపసారక ఇతి నైపాలకమ్.

వ్యా. 1. అంకం (గొఱ్ఱెల రోమాలతో తయారైనది) పూర్తిగా తెల్లగాను, పూర్తిగా ఎఱ్ఱగాను, కొంత ఎఱ్ఱగను (పార్శ్వాలలో ఎఱ్ఱగాను) ఉంటుంది. ఈ బట్ట సూదులతో అల్లినది, చిత్రవర్ణాలు ఉండేటట్లు నేసినది, ముక్కలు అతికి తయారు చేసినది, కొంత భాగం దారాలు లేకుండా జాలీవంటిది - ఇట్లు మూడు రీతులలో ఉంటుంది.

2. కంబళీ, కేచలకం (అడవులలో తిరిగేవాళ్లశిరస్త్రాణం), కలఃతిక (ఏనుగఃద వేసే ఆస్తరణం), సౌఃతిక(నల్లని గజాస్తరణం), అశ్వాస్తరణం, వర్ణకం (రంగుకంబలీ), తచ్ఛకం (ఒక రకం కంబళి), వారపాణం(పొడుగు చొక్కా), పరిస్తోమం (ఃశాలమూ చిత్రవర్ణము అయిన కంబళీ), సమంతభద్రకం (గజాదుల వెనుకభాగంఃద రక్షణంకోసం కప్పేది) - ఇవన్నీ కూడ గొఱ్ఱె రోమాలతో చేసిన వస్త్రభేదాలు.

3. నున్నగా జారిపోతున్నట్లు, తడిసినట్లు కనబడేది, సన్నని దారాలతో నేసినది, మెత్తనిది అయిన ఆఃకం శ్రేష్ఠమైనది.

4. నేపాలదేశంలో తయారయే 'భింగిసి' అనే ఉన్ని బట్ట ఎనిఃది ముక్కలు అతికి నల్లగా ఉంటుంది. అపసారకం అనేది వర్షంనుంచి రక్షిస్తుంది.

మూ. 1. సంపుటికా, చతురిశ్రికా, లమ్బరా, కటవానకం, ప్రావరకః, సత్తఃకేతి మృగరోమ.

2. వాఙ్గకం శ్వేతం స్నిగ్ధం, దుకూలం; పౌణ్డ్రకం శ్యామ్యం, మణిస్నిగ్ధం; సౌవర్ణకుడ్యకం సూర్యవర్ణమ్. మణిస్నిగ్ధోదకవానమ్, చతురశ్రవానం, వ్యాఃశ్రవానం చ.

3. ఏతేషామేకాంశుకమ్ అధ్యర్ధద్విత్రిచతురంశుకఃతి.

4. తేన కాశికం పౌణ్డ్రకం చ క్షౌమం వ్యాఖ్యాతమ్.

100

వ్యా. 2. వంగదేశంలో తయారైన పట్టు బట్ట తెల్లగా నున్నగా ఉంటుంది. వుండ్రదేశంలో తయారైనది నల్లగా మరకతమణి వలె నిగనిగలాడుతూ ఉంటుంది. అస్సాంలోని సువర్ణకుడ్యం అనే ప్రదేశంలో తయారైనది సూర్యుని రంగులో ఉంటుంది. ఈ మూడు రకాల దుకూలాలు కూడ తయారుచేయడానికి ముందు దారం నీళ్లలో నానబెట్టి, మణితో దానిని బాగా రాసి నేస్తారు.

ఆ ఃధంగా నేసినది 'మణిస్నిగ్ధోదక వానం'. మణి వలె నున్నగా, ఉదకం వలె పారదర్శకంగా ఉంటుందని కొందరు. మరొక జాతి దారం కలవనిది "చతురశ్రవాసం". నూలూ, పట్టూ కలిపి లేదా రెండు రంగుల పట్టుతో, నేసినది 'వ్యాఃశ్రవానం.'

3. ఃటిలో కొన్ని ఒకే రకం దారంతో నేసినః; అః ఏకాంశుకాలు. నిలువులో ఒక దారం, అడ్డంలో మెలిపెట్టిన రెండు దారాలు లేదా నిలువులో రెండు దారాలు, అడ్డంగా ఒక దారం ఉన్నది 'అధ్యర్ధాంశుకం', నిలువూ అడ్డమూ కూడ రెండేసి దారాలు మెలి వేసి నేసినది 'ద్వ్యంశుకం', మూడు దారాలు మెలి వేసి నేసినది 'త్ర్యంశుకం', నాలుగు దారాలు మెలివేసి నేసినది 'చతురంశుకం'.

4. దీని చేత కాశీలో తయారైన క్షౌమం(పట్టుబట్ట) వుండ్రదేశంలో తయారైనదీ కూడా వ్యాఖ్యానించబడినది. అనగా ఆ క్షౌమ వస్త్రాల స్వరూపస్వభావాలు కూడా ఏకాంశుకాది రీతులలో ఉంటాయి అని అర్థం.

మూ. 1. మాగధికా, పౌణ్డ్రికా, సౌవర్ణకుడ్యకా చ పత్రోర్ణాః. నాగవృక్షో, లికుచః, వకులః, వటశ్చయోనయః, పీతికా నాగవృక్షికా. గోధూమవర్ణా లైకుచీ. శ్వేతా వాకులీ, శేషా నవనీతవర్ణా.

2. తాసాం సౌవర్ణకుడ్యకా శ్రేష్ఠా. తయా కౌశేయం చీనపట్టాశ్చ చీనభూఃజాః వ్యాఖ్యాతాః.

వ్యా. 1. మగధ దేశంలో పుట్టిన◌ం, ఉంఁడ్ర దేశంలో పుట్టిన◌ం, సువర్ణ కుడ్యక ప్రాంతంలో పుట్టిన◌ం అని పత్రోర్ణాలు మూడు ◌ధాలు. (ఆయా చెట్ల ఆకులు తిన్న పురుగుల లాలాజలం నుండి జనించిన దారం 'పత్రోర్ణ'. పత్రోర్ణలు మాగధిక, పౌండ్రిక, సౌవర్ణకుడ్యక అని మూడు ◌ధాలు, ◌టికి నాగవృక్షం, నిమ్మచెట్టు, బొగడచెట్టు, మఱ్ఱిచెట్టు, ఉత్పత్తి స్థానాలు.

నాగవృక్షం వల్ల పుట్టినది, అనగా నాగవృక్షం ఆకులు తిన్న పురుగుల లాలాజలం నుండి పుట్టిన పట్టు పచ్చగా ఉంటుంది. లికుచవృక్షం ద్వారా పుట్టినది గోధుమవర్ణంలో ఉంటుంది. వకుల వృక్షం ద్వారా లభించినది తెల్లగా ఉంటుంది. వట వృక్షానికి సంబంధించినది వెన్న రంగులో ఉంటుంది.

2. వాటిలో సౌవర్ణ కుడ్యక మైన పత్రోర్ణ శ్రేష్ఠమైనది. ఈ సౌవర్ణకుడ్యకచేత చీన భూ◌లో పుట్టిన (చైనా దేశం అని కొందరు, 'చీన' అనే ఒక హిమాలయ ప్రాంత భూ◌ అని మరి కొందరు) పట్టు, పట్టుబట్టలు వ్యాఖ్యానించబడినట్లే.

మూ. మాధురమ్, ఆపరాన్తకం, కాలిఙ్గకం, కాశికం, వాఙ్గకం, వాత్సకం, మహిషకం చ కార్పాసికం శ్రేష్ఠ◌తి.

వ్యా. దక్షిణ దేశంలోని మధురలోను, కోంకణదేశంలోను, కలింగదేశంలోను, కాశీలోను, వంగదేశంలోను, వత్సదేశంలోను, మహిష దేశంలోను పండిన పత్తితో తయారైన నూలుబట్ట శ్రేష్ఠమైనది.

శ్లో. అతః పరేషాం రత్నానాం ప్రమాణం మూల్యలక్షణమ్,
జాతిం రూపం చ జానీయాన్నిధానం నవకర్మచ.

శ్లో. పురాణప్రతిసంస్కారం కర్యగుహ్యముపస్కరాన్,
దేశకాలపరీభోగం హింస్రాణాం చ ప్రతిక్రియామ్.

ఇతి శ్రీ కౌటలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ఏకాదశో◌ధ్యాయః
కోశప్రవేశ్యరత్నపరీక్షా; ఆదితో ద్వాత్రింశః.

వ్యా. ఇంతవరకు చెప్పిన పదిహేడు రకాల వస్తువుల ◌షయంలోనే కాకుండా ఇంకా ఇతర రత్నాల (శ్రేష్ఠవస్తువుల) ప్రమాణం, మూల్యం, లక్షణాలు, జాతి, రూపం, వాటిని జాగ్రత్త చేసే పద్ధతి (◌ధానం), వాటిని క్రొత్తవాటినిగా తయారుచేయడం, పాతవాటికి సంస్కారం చేయడం (వాటిని బాగుచేయడం), వాటికి సంబంధించిన రహస్యకర్మలను (మెరుగుపెట్టడం మొదలైనది), సాధనాలు (ఉపస్కర), తగిన దేశంలోను కాలంలోను వాటి ఉపయోగాలు, లేదా అ◌ లభించే దేశ-కాలాలు, వాటి ఉపయోగం, వాటిని పాడుచేసే క్రి◌ కీటక మూషకాదులనుండి రక్షణోపాయాలు - ఇవన్నీ కోశాధ్యక్షుడు చక్కగా తెలుసుకొని ఉండాలి.

'బాలానందిని' అనే కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానమునందు అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో కోశప్రవేశ్యరత్నపరీక్ష అనే పదకొండవ అధ్యాయం, మొదటినుంచి ముప్పైమూడవ అధ్యాయం సమాప్తం.

అథ ద్వాదశో◌ధ్యాయః

త్రింశం ప్రకరణమ్ - ఆకరకర్మాన్తప్రవర్తనమ్
(గనులు కర్మాగారాలు ప్రారంభించి నడపడం)

మూ. 1. ఆకరాధ్యక్షః శుల్బధాతుశాస్త్రరసపాకమణిరాగజ్ఞసఖో వా తజ్జాతకర్మకరణోపసంపన్నః కిట్టమూషాఙ్గారభస్మలిఙ్గం వాకరం భూతపూర్వమ భూతపూర్వం వా, భూ◌ప్రస్తరరసధాతుమత్యర్థవర్ణగౌరవమ్ ఉగ్రగన్ధరసం పరీక్షేత.

2. పర్వతానామభిజ్ఞాతోద్దేశానాం బిలగుహోపత్యకాలయనగూఢ ఖాతేషు అన్తః ప్రస్యన్దినః జమ్బూచూతతాలఫలపక్వహరిద్రాభేదహరితా లక్షౌద్రహిఙ్గులక పుణ్డరీక శుకమయూరపత్రవర్ణాః సవర్ణోదకౌషధిపర్యన్తాః చిక్కణాః ఁశదాః భారికాశ్చ రసాః కాఞ్చనికాః.

3. అప్సు నిష్ఠ్యూతాః తైలవద్విసర్పిణః పఙ్కమలగ్రాహిణశ్చ తామ్ర రూప్యయోః శతాదుపరి వేద్ధారః.

4. తత్ప్రతిరూపకముగ్రగన్ధరసం శిలాజతు ఁద్యాత్.

101

వ్యా. 1. ఆకరాధ్యక్షుడు (గనుల డైరెక్టరు) శుల్బశాస్త్రం (భూఁలోపల ఉండే ఆ యా ఖనిజాల రేఖల శాస్త్రం), ధాతుశాస్త్రం, రసపాకం (లోహాల ముడి సరుకును కరిగించి లోహాలు పైకి తీయడం), మణులకు రంగు వేయడం (మణిరాగం) - ఈ ఁద్యలు తెలిసినవాడై ఉండాలి; లేదా ఆ శాస్త్రాలలో ప్రఁఖులైన వాళ్ల సహాయం తీసుకోవాలి. నిత్యమూ ఆ పనులు చేసే కర్మ చారులతోను, సాధనాలతోను కూడినవాడై గనిని లోహమలం, మూసలు (కరిగించే పాత్రలు) బొగ్గులు, బూడిద మొదలైన గుర్తులను పట్టి పూర్వం ఎన్నడో ఉపయోగించి ఁడిచివేసిన గనిని పరీక్షించాలి.

లేదా నేలఁదా(నేలలోను), పర్వతాల రాళ్లలోను, రసరూపంలోను (పల్చగాను) ధాతువులు (లోహాల ముడిసరుకు) ఉన్న, అధికమైన వర్ణం, బరువు, తీవ్రమైన వాసన, రుచీ ఉన్న కొత్త గనులను గాని పరీక్షించాలి.

2. గుర్తించబడిన, లేదా పూర్వ రాజాదుల ద్వారా ప్రసిద్ధములైన, ప్రదేశాలు గల పర్వతాల రంధ్రాలలోను, గుహలలోను, కొండల పక్క క్రింది ప్రదేశాలలోను, రాళ్లను తొలిచి తయారుచేసిన గృహాలలోను (లయన), రహస్యంగా తొలిపించి పెద్ద పెద్ద రాళ్లతో మూసి వేయించిన గోతులలోను స్రఁంచే రసాలు బంగారానికి సంబంధించినఁ.

అనగా అలాంటి ద్రవపదార్థాలనుంచి బంగారం లభిస్తుంది. ఆ రసాలు చిక్కగా, శుభ్రంగా (నిర్మలంగా) బరువుగా ఉంటాయి. వాటి రంగు నేరేడుపండు, మాఁడిపండు, తాటిపండు, వండి మధ్యకు ఁరిచిన పసుపుకొమ్ము రంగు, అరదళం (హరితాళం), తేనె, హింగులకం, పద్మం, చిలుక రెక్కలు, నెమలి రెక్కలు - ఁటి రంగు వలె ఉంటుంది. దాని చుట్టుప్రక్కల ఉన్న నీళ్లు, మొక్కలు ఈ రంగుతోనే ఉంటాయి.

3. ఆ రసాలను నీళ్ల ఁద చల్లితే అఁ నూనెవలె నీళ్లఁద వ్యాపిస్తాయి. బురదను, మురికిని తమలో కలిసిపోయేటట్లు చేసుకుంటాయి. నూరు రెట్లు బరువున్న రాగిని, వెండిని తమలో కలుపుకొని వాటిని కూడ బంగారంగా చేసివేస్తాయి.

4. పైన చెప్పిన రసం వలెనే ఉండి ఉగ్రమైన వాసన, రుచీ ఉన్నది శిలాజిత్తు అని తెలుసుకోవాలి.

మూ. పీతకాః, తామ్రకాః, తామ్రపీతకా వా భూఁప్రస్తరధాతవః, భిన్నాః నీలరాజీమన్తః, ముద్గమాషకృసరవర్ణా వా, దధిబిన్దుపిణ్డచిత్రాః, హరిద్రాహరీతకీపద్మ పత్రశైవలయకృత్ప్లీహానవద్యవర్ణాః, భిన్నాః చుఞ్చువాలుకాలేఖాబిన్దుస్వస్తికవన్తః సగులికాః, అర్చిష్మన్తః తాప్యమానాః న భిద్యన్తే, బహుఫేనధూమాశ్చసువర్ణధాతవః, ప్రతీవాపార్థాః, తామ్రరూప్యవేధనాః.

వ్యా. భూఁ, శిలలు, ధాతువులు, పచ్చగా గాని, ఎఱ్ఱగాగాని, ఎరుపు పసుపు రంగులతో గాని ఉంటాయి. వాటిని మధ్యకు బ్రద్దలు కొడితే నీలిరంగు రేఖలుంటాయి, లేదా పెసలు, ఁనుములు, పులగం ఁటి వర్ణంలో ఉంటాయి. పెరుగు చుక్కల వంటి చుక్కలతోను, పెరుగు ముద్దల వంటి ముద్దలతోను ఁచిత్రంగా ఉంటాయి. పసుపు, కరక్కాయ, పద్మం రేకులు, నాచు, యకృత్ (శరీరంలో ఉండే ఒక ఁధమైన మాంసఖండం), ప్లీహం (గుల్మం),

కుంకుమపువ్వు ాటి రంగులతో ఉంటాయి. బ్రద్దలు కొట్టినప్పుడు సూక్ష్మ మైన ఇసుక రేణువులు, రేఖలు, చుక్కలు, స్వస్తికాకారంలో ఉండే రేఖలు ఉంటాయి. వాటిలో గుంద్రని రాళ్లు ఉంటాయి. కాంతి ఉంటుంది.

ఎంత వేడి చేసినా బ్రద్దలవవు. చాలా నురుగు, ధూమం వస్తాయి. ఇవన్నీ సువర్ణ ధాతువులు. ాటిని రాగితోను, వెండితోను కలిపితే వాటిని బంగారంగా మారుస్తాయి. వేధం>ఒక లోహాన్ని మరొక లోహంగా మార్చడం. ప్రతీవాపం> చూర్ణం చేసి వేధ చేయవలసిన దానిలో, అది కరిగి ఉన్నప్పుడు కలపడం.

మూ. శఙ్ఖకర్పూరస్ఫటికనవనీతకపోతపారావతంమలకమయూర గ్రీవావర్ణాఃమ సస్యకగోమేదక గుడమత్స్యణ్డికావర్ణాః, కోందారపద్మపాటలీకలా యక్షౌమాతసీపుష్పవర్ణాః, ససీసాః, సాఞ్జనాః, ంస్రాః, భిన్నాః, శ్వేతాభాః, కృష్ణాః, శ్వేతాః సర్వే వా లేఖాబిన్దుచిత్రాః మృదవో ధ్మాయమానాః న స్ఫుటన్తి బహుఫేనధూమాశ్చ రూప్యధాతవః.

వ్యా. వెండి ధాతువులు శంఖం, కర్పూరం, స్ఫటికం, నవనీతం, అడం పావురం, గ్రామాలలో ఉండే పావురం, ంమలకం (తెలుపుఎరుపూ కలిసి ఉన్న ఒక మణి), నెమలి కంఠం ాటి రంగులలోను, సస్యకం(నీలమణి), గోమేదకం అనే మణి, బెల్లం, పంచదార - ాటి రంగులలోను, కోందారపుష్పం, పద్మం, పాటలీపుష్పం. కలాయపుష్పం, తెల్లపట్టు, అతసీపుష్పం - ాటి రంగులోను ఉంటాయి. ాటిలో కొంత పాలు సీసం ఉంటుంది.

అంజనం (సీసం వలె తెల్లని ఒక పదార్థం) ఉంటుంది. దుర్గంధంతో ఉంటాయి. బ్రద్దలుకొడితే తెల్లగాను మధ్య నల్లగాను, లేదా నల్లగాను మధ్య తెల్లగాను, లేదా అన్నీ శ్వేతవర్ణంగాను ఉంటాయి. రేఖలతోను, చుక్కలతోను చిత్రంగా, మృదువుగా ఉంటాయి. వాటిని పుటం వేసినప్పుడు పేలవు. ాటికి కూడ నురుగు, ధూమం అధికంగా ఉంటాయి.



మూ. 1. సర్వధాతూనాం గౌరవవృద్ధౌ సత్త్వవృద్ధిః. తేషామశుద్ధా మూఢగర్భా వా తీక్ష్ణమూత్రక్షారభాంతాః, రాజవృక్షవట పీలుగోపిత్తరోచనా మహిషఖరకరభమూత్రలణ్డపిణ్డబద్ధాః, తత్ప్రతీవాపాః, తదవలేపా వా ంశుద్ధాః స్రవన్తి.

2. యవమాష తిలపలాశ పీలుక్షారైః గోక్షీరాజక్షీరైర్వా కదలీ వజ్రకన్ద ప్రతీవాపః మార్దవక

వ్యా. 1. ఏ ధాతువైనా బరువు ఎక్కువగా ఉన్న కొలదీ దాని సారం ఎక్కువగా ఉంటుంది. వాటిలో ఇతరపదార్థాలు కలవడంచేత అశుద్ధమైన కాని, మూఢగర్భాలుగాని (మధ్య అంతగా సారం లేనిం గాని) అయిన ధాతువులను తీక్ష్ణమైన మూత్రంచేతా, క్షారం (అరటిదుంప మొదలైనం కాల్చి తయారుచేసిన బూడిద) చేతా భావన (కొన్నాళ్లు వాటిలో నాననిచ్చి సంస్కరించడం) చేసినా, రాజవృక్షం, మఱ్ఱిచెట్టు, పీలువృక్షం (ాటి బెరళ్లు వేసి సలసలా పొంగించిన నీళ్లు), గోపిత్తం, గోరోచనం, దున్నపోతు- గాడిద-చిన్న ఒంటె ాటి మూత్రంతోను, పేడతోను ఈ ధాతువులను కప్పి, ఆ ముద్దలతో కప్పడానికి ముందు వాటి నన్నింటినీ ఈ ధాతువులో కలిపి, పైన పూసి భావనచేసి నట్లయితే, పుటం మొదలైనం వేస్తే ఆ ధాతువులు పరిశుద్ధాలై సారాన్ని పైకి వెళ్లకక్కుతాయి.

2. యవలు, ంనుములు, తిలలు పలాశ- పీలువృక్షాల బెరళ్లు మాడ్చి తయారుచేసిన క్షారాలతో గాని ఆవుపాలతోను మేకపాలతోను గాని అరటిదుంప, వజ్రకందం దుంప కలిపి (వాటి భస్మాన్ని కలిపి) ఆ ధాతువులలో ప్రతీవాపం చేస్తే (కలిపితే) మార్దవం కలుగుతుంది.

శ్లో. మధుమధుకమజాపయఃసతైలం ఘృతగుడకిణ్వయుతం సకన్దలీకమ్,
యదపి శతసహస్రధా ంభిన్నం భవతి మృదు త్రిభిరేవ తన్నిషేకైః.

వ్యా. తేనె, మధుకం అనే చెట్టు వేరు, మేక పాలు, నువ్వుల నూనె, నెయ్యి, బెల్లం, కిణ్వం (మద్యం తయారుచేయడానికి ఉపయోగించే ఒక ిధమైన బీజం) కందలి (జలప్రాయప్రదేశాలలో పుట్టే ఒక దుంప) ిటితో తయారుచేసిన పదార్థంలో కేవలం మూడు పర్యాయాలు మాత్రమే ధాతువులను వేసి ఉంచినా కూడ, వంద ముక్కలుగా వేయి ముక్కలుగా ిడిపోయి ఉన్నా కూడ, అ ి మెత్తపడతాయి.

మూ. 1. గోదన్తశృఙ్గప్రతీవాపో మృదుస్తంభనః.
2. భారికః, స్నిగ్ధః, మృదుశ్చ ప్రస్తరధాతుః భూిభాగో వా పిఙ్గలః, హరితః, పాటలః, లోహితో వా తామ్రధాతుః.
3. కాకమేచకః, కపోతరోచనావర్ణః, శ్వేతరాజినద్ధో వా ిస్రఃసీసధాతుః.
4. ఊషరకర్బురః పక్వలోష్టవర్ణో వా త్రపుధాతుః.
5. కురుమ్బః, పాణ్డురోహితః, సిన్దువారపుష్పవర్ణో వా తీక్ష్ణధాతుః.
6. కాకాణ్డభుజపత్రవర్ణో వా వైకృన్తకధాతుః.
7. అచ్ఛః స్నిగ్ధః, సప్రభః, ఘోషవాన్, శీతతీవ్రః, తనురాగశ్చ మణిధాతుః.

వ్యా. 1 . ఎద్దు లేక ఆవు దంతాల చూర్ణం, వాటి కొమ్ముల చూర్ణం కలిపితే ధాతువు గట్టిపడుతుంది.

2. బరువుగాను, నున్నగాను, మృదువుగాను ఉన్న ప్రస్తర (రాయి) ధాతువు గాని, భూభాగం గాని తామ్రధాతువు. దాని రంగు పచ్చగా, నీలంగా, కొంచెం ఎఱ్ఱగా, లేదా ఎఱ్ఱగా ఉంటుంది.

3. సీసధాతువు కాకినలుపు రంగులోను, పావురం రంగులోను, గోరోచనం రంగులోను ఉంటుంది. దానిిద తెల్లగా గీతలు ఉంటాయి.



4. త్రపుధాతువు(తగరం) ఊషరక్షేత్రంలోని మట్టి వలె కొంచెం తెల్లగాను, కాల్చిన మట్టి బెడ్డ రంగులోను ఉంటుంది.

5. ఇనుము లభించే ధాతువు నున్నని రాళ్ల రూపంలోను, తెలుపు ఎరుపుగాను, లేదా సిందువారపుష్పం రంగులోను ఉంటుంది.

6. వైకృంతకం అనే ధాతువు కాకి గ్రుడ్డు రంగులో కాని('కాకాండం' అని ఒక చెట్టుకు పేరు అని కొందరు) భూర్జపత్రవర్ణంలో గాని ఉంటుంది.

7. మణిధాతువు (మణులు తయారయే ధాతువు) స్వచ్ఛంగా, నున్నగా, మెరుస్తూ, టంకంతో, కొడితే చప్పుడు అవుతూ ఉంటుంది. నిప్పుిదనుంచి దింపిన వెంటనే చల్లబడిపోతుంది. దాని రంగు చాల తక్కువగా ఉంటుంది.

మూ. 1. ధాతుసముత్థం తజ్జాతకర్మాన్తేషు ప్రయోజయేత్.

2. కృతభాణ్డవ్యవహారమ్, ఏకముఖమ్, అత్యయం చ అన్యత్ర కర్తృక్రేతృిక్రేతత్యాణాం స్థాపయేత్.

3. ఆకరికమపహరన్తమ్ అష్టగుణం దాపయేదన్యత్ర రత్నేభ్యః

4. స్తేనమ్, అనిసృష్టోపజీినం చ బద్ధ్వా కర్మ కారయేత్; దణ్డోపకారిణం చ.

5. వ్యయక్రియాభాికమ్ ఆకరం భాగేన ప్రక్రయేణ వా దద్యాత్; లాఘికమాత్మనా కారయేత్.

6. లోహాధ్యక్షః తామ్రసీసత్రపువైకృన్తకారకూటవృత్తకం సతాలలోహ కర్మాన్తాన్ కారయేత్; లోహభాణ్డవ్యవహారం చ.

వ్యా.1. ధాతువులనుండి లభించినదానిని (ముడి సరుకును) ఆ యా లోహాలు తయారు చేసే కర్మాగారాలకు పంపి వాటినుండి లోహాలు తీయించాలి.

2. తయారైన వస్తువులను (లోహాలను) ఒకే ప్రదేశంలో అమ్మేటట్లు చెయ్యాలి. అలా కాక ఇతరస్థలాలలో లోహాలు తయారుచేసేవాళ్లనీ, కొనేవాళ్లనీ, అమ్మేవాళ్లనీ జుర్మానాలు వేసి శిక్షించాలి. (ఇరవైఐదు పణాల జుర్మానా 'అత్యయం' గ.శా.).

3. రత్నాలు తప్ప, గనులలో లభించిన పదార్థాలను అపహరించే అక్కడ పనిచేసేవానినుండి ఎనిిది రెట్లు వసూలు చెయ్యాలి. (రత్నాలైతే మరణశిక్ష చెప్పబోతున్నాడు.).

4. దొంగనూ, అనుజ్ఞ లేకుండా లోహాలు తయారుచేసి వాటిిద జీించే వానినీ బంధించి వాళ్లచేత (గనులలో) పని చేయించాలి. దండోపకారిచేత (దండం అనుభించడానికి బదులు పనిచేస్తానని అంగీకరించేవానిచేత) కూడా గనులలో పనిచేయించాలి.

5. ఖర్చుల దృష్టిచేత, పని దృష్టిచేతా బరువు అనిపించే గనిని, దానిలో లభించేదానిలో కొంత భాగం తీసికొని ఇతరులకు ఇవ్వాలి. లేదా ఇతరులకు అిమ్మివేయాలి. ఖర్చులోను, పనిలోను శ్రమ అంతగా లేని గనిలో స్వయంగానే (రాజ్యం పక్షాన) పని చేయించాలి.

6. లోహాధ్యక్షుడు రాగి, సీసం, తగరం, వైకృంతకం, ఇత్తడి, వృత్తం (ఉక్కు), కంచు, తాలం (తాలాలు తయారుచేసేది) ఇనుము - ిటి కర్మాగారాలు స్థాపించాలి. తయారైన లోహాలు అమ్మే ఏర్పాట్లు కూడా చేయించాలి.

మూ. 1. లక్షణాధ్యక్షః చతుర్భాగతామ్రం, రూప్యరూపమ్, తీక్ష్ణత్రపుసీసాఞ్జనానామ్ అన్యతమమాషబీజయుతం కారయేత్ పణమ్, అర్ధపణమ్, పాదమ్, అష్టభాగిితి. పాదాజీవం తామ్రరూపం. మాషకమర్ధ మాషకం కాకణీమర్ధకాకణీితి.

2. రూపదర్శకః పణయాత్రాం వ్యావహారికీం కోశప్రవేశ్యాం చ స్థాపయేత్. రూపికమ్, అష్టకం, శతమ్, పఞ్చకమ్, శతం, వ్యాజీం, పారీక్షికమ్ అష్టభాగం శతమ్. పఞ్చకమ్, శతం, వ్యాజీం, పారీక్షికమ్ అష్టభాగం శతమ్. పఞ్చిింశతిపణమత్యయం చాన్యత్ర కర్తృక్రేతృపరీక్షితృభ్యః.

104

వ్యా. 1. లక్షణాధ్యక్షుడు (టంకశాలాధ్యక్షుడు) వెండి నాణాలు, రాగి నాణాలు చేయించాలి. వెండినాణాలలో నాల్గవ భాగం రాగి ఉండాలి. (పణానికి పదహారు మాషాలు). పణం వెండి రూపం (నెణెం)లో ఇనుము గాని, తగరం గాని, సీసంగాని, రసాంజనం కాని బీజరూపంలో (నాణెం తయారుచేయడానికి ఉపకరించడంకోసం) ఒక మాషం ఎత్తు వేసి 'పణం' అనే (వెండి) నాణెం తయారు చేయించాలి.

ఇవే ప్రమాణాలలో ఆయా లోహాలు చేర్చి అర్ధపణం, పాద (నాల్గవవంతు) పణం, అష్టభాగపణం తయారు చేయించాలి. నాల్గవ వంతు మరొక లోహం ఏదైనా గట్టికోసం కలిపి మాషకం, అర్ధమాషకం, కాకణి, అర్ధకాకణి అనే రాగి నాణాలు చేయించాలి.

2. రూపదర్శకుడు (నాణాలు పరీక్షించే అధికారి) ఏ నాణాలు వ్యవహారంలోనికి (చలామణీకి) పంపాలి, వేటిని ధనాగారంలో ప్రవేశపెట్టాలి అనే ిషయం నిర్ణయించాలి. నూటికి ఎనిిది నాణాలు (రూపికం) తయారుచేసినవానికి భృతి(కూలి) అనీ, నూటికి ఐదు (వ్యాజి) రాజువంతు అనీ, నూరులో ఎనిిదవవంతు (పారీక్షకి) పరీక్షకునికి భృతి అనీ నిర్ణయించాలి.

రాజటంకశాలలో కాక బైట నాణాలు తయారుచేసిన వారినుంచి, (అం ఉపయోగించి) కొనేవాళ్లనుంచి, అమ్మేవాళ్లనుంచీ, పరీక్షించినవాళ్లనుంచి (నూటికి) ఇరవైఐదు పణాల చొప్పున జుర్మానా వసూలు చెయ్యాలి.

మూ. 1. ఖన్యధ్యక్షః శఙ్ఖవజ్రమణిముక్తాప్రవాలక్షారకర్మాన్తాన్ కారయేత్ పణనవ్యవహారం చ.

2. లవణాధ్యక్షః పాకముక్తం లవణభాగం ప్రక్రయం చ యథాకాలం సంగృహ్ణీయాత్, క్రయాచ్చ మూల్యం, రూపం వ్యాజీం చ.

3. ఆగన్తులవణం షడ్భాగం దద్యాత్. దత్తభాగంభాగస్య క్రయః. పఞ్చకం శతం వ్యాజీమ్, రూపం, రూపికం చ. క్రేతా శుల్కం రూపం చ వైధరణం దద్యాత్. అన్యత్ర క్రేతా షట్ఛతమత్యయం చ.

4. లవణముత్తమం దణ్డం దద్యాత్. అనిసృష్టోపజీ చ అన్యత్ర వానప్రస్థేభ్యః. శ్రోత్రియాః, తపస్వినః, ష్టయశ్చ భక్తలవణం హరేయుః.

105

5. అతోఽన్యో లవణక్షారవర్గః శుల్కం దద్యాత్.

వ్యా. 1. లవణాధ్యక్షుడు తయారైన తరవాత డుదల చేసిన (పాకముక్తం) రాజుకు రావలసిన లవణ భాగాన్ని, లవణఖనిని అద్దెకు ఇచ్చినందుకు ఇవ్వవలసిన సొమ్మును నిర్ణీత కాలంలో తీసుకోవాలి. దానిని అమ్మగా వచ్చిన మూల్యాన్నీ, పరీక్షకునికి రావలసిన ఎనిదవవంతును (రూపం), వ్యాజిని (కొలతలలో తరుగులు పూడ్చేందుకు ఇచ్చే కొసరూ) కూడా తీసుకోవాలి.

2. బైట నుంచి వచ్చిన లవణంలో ఆరవ వంతు రాజుకు ఇవ్వాలి. బైటనుండి లవణం తీసికొని వచ్చినవాడు రాజుకివ్వవలసిన భాగం, భాగం (వ్యాజి) ఇచ్చిన తరవాతనే అమ్మాలి. నూటికి ఐదు పణాల చొప్పున వ్యాజిని, పరీక్షకునికి ఇవ్వవలసిన నూటిలో ఎనిదవ వంతు అయిన 'రూపం', నూటికి ఎనిది చొప్పున ఇచ్చే 'రూపికం' కూడా ఇవ్వాలి. కొనేవాడు అమ్మకం పన్ను, తాను లవణం తీసికొనివచ్చి అమ్మడంవల్ల రాజు దగ్గర ఉన్న పణ్యం (అమ్మేసరుకులో) ఎంత నష్టం వస్తుందో ఆ నష్టానికి అనుగుణంగా 'వైధరణం' (నష్టాన్ని భర్తీ చేయడానికి వైధరణం అని పేరు) ఇవ్వాలి. మరొకచోట కొనేవాడు పైగా ఆరు వందల పణాల అత్యయం (పెనాల్టీ) చెల్లించాలి.

3. చెడ్డ లవణం అమ్మేవాడు ఉత్తమ సాహస దండం చెల్లించాలి. రాజానుమతి లేకుండా లవణం తయారుచేసి అమ్మేవాడు కూడా ఉత్తమ సాహస దండం చెల్లించాలి. వాన ప్రస్థులైతే ఈ దండం చెల్లించనవసరం లేదు. వేదాధ్యయనం చేసిన శ్రోత్రియులు, మునులు, కూలి చేసి బ్రతికేవాళ్లు తమ ఆహారంలోనికి కావలసిన లవణం మూల్యం చెల్లించకుండా తీసికొని వెళ్లవచ్చును.

4. ఈ లవణం తప్ప గిలిన లవణ వర్గాన్ని, క్షారవర్గాన్ని తయారుచేసేవాళ్లు పన్ను మాత్రం చెల్లించాలి.

శ్లో. ఏవం మూల్యం భాగం చ వ్యాజీం పరిఘమత్యయమ్,
శుల్కం వైధరణం దణ్డం రూపం రూపికమేవ చ.
ఖనిభ్యో ద్వాదశధం ధాతుం పణ్యం చ సంహరేత్.
ఏవం సర్వేషు పణ్యేషు స్థాపయేన్ముఖసంగ్రహమ్.

వ్యా. ఈ ధంగా గనులనుండి మూల్యమూ, రాజుకు రావలసిన ఆరవ వంతు వాటా, వ్యాజి (ఇది నూటిలో ఐదవవంతు, కొలతలలో తేడాపాడాలు వచ్చినా సర్దుకోవడం కోసం ఇచ్చే అదనపు ద్రవ్యం అని రెండు ధాలు), హక్కు పన్ను, అత్యయం అధికంగా ధించిన పన్ను (పెనాల్టీ), పన్ను, నష్ట పరిహారం (వైధరణం), జుర్మానాల

రూపంలో వచ్చే ధనం, రూపం (పరీక్షించినందుకు శుల్కం), రూపికం (వస్తువులు తయారుచేసినందుకు శుల్కం), పన్నెండు ిధాల ధాతువులు, అమ్మదగిన సరుకు (పణ్యం) ీటిని సేకరించాలి. ఈ ిధంగా

అన్ని సరుకులనూ ఆయా ముఖాల క్రింద వేరు వేరు లెక్కలు చూపుతూ సంగ్రహించాలి.

శ్లో. ఆహారప్రభవః కోశః కోశాద్దణ్డః ప్రణీయతే.
పృథిీ కోశదణ్డాభ్యాం ప్రాప్యతే కోశభూషణా.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే
ద్వాదశోఽధ్యాయః ఆకరకర్మాన్తప్రవర్తనమ్, ఆదితః త్రయస్త్రింశః.

వ్యా. కోశం గనులవల్లనే పుడుతుంది. కోశం వల్లనే సైన్యం నిర్మించబడుతుంది. కోశ దండాల చేత పృథిి (రాజ్యం) లభిస్తుంది. దానికి కోశమే అలంకారం.

"బాలా నందిని" అనే కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో ఆకర కర్మాంత ప్రవర్తనం అనే పన్నెండవ అధ్యాయం, మొదటినుండి ముప్పైమూడవ అధ్యాయం సమాప్తం.
అథ త్రయోదశోఽధ్యాయః

ఏకత్రింశం ప్రకరణమ్ - అక్షశాలాయాం సువర్ణాధ్యక్షః
(కర్మాగారంలో సువర్ణాధ్యక్షుడు)

మూ. 1. సువర్ణాధ్యక్షః సువర్ణజతకర్మాన్తానామ్ అసంబంధావేశన చతుఃశాలామ్, ఏకద్వారామ్ అక్షశాలాం కారయేత్. ిశిఖామధ్యే సౌవర్ణికం శిల్పవన్తమ్, అభిజాతం, ప్రాత్యయికం చ స్థాపయేత్.

2. జామ్బూనదం, శాతకుమ్భం, హాటకం, వైణవం, శృఙ్గిశుక్తిజం, జాతరూపం, రసిద్ధమ్, ఆకరోద్గతం చ సువర్ణమ్.

3. కిఞ్జల్కవర్ణం, మృదు, స్నిగ్ధమ్, అనాది, భ్రాజిష్ణు చ శ్రేష్ఠమ్. రక్తపీతం మధ్యమమ్. రక్తమవరం శ్రేష్ఠానామ్.

4. పాణ్డుశ్వేతం చాప్రాప్తకమ్. తద్ యేన అప్రాప్తకం తచ్చతుర్గుణేన సీసేన శోధయేత్; సీసాన్వయేన భిద్యమానం శుష్కపటలైః ధ్మాపయేత్; రూక్షత్వాత్ భిద్యమానం తైలగోమయే నిషేచయేత్.

5. ఆకరోద్గతం సీసాన్వయేన భిద్యమానం పాకపత్రాణి కృత్వా గణ్డికాసు కుట్టయేత్, కన్దలీవజ్రకన్దకల్కే వా నిషేచయేత్.

వ్యా. 1. సువర్ణాధ్యక్షుడు బంగారం, వెండి పనులు చేసేవాళ్లకొరకై ఒక అక్షశాలను నిర్మింపచెయ్యాలి. దానికి నాలుగు శాలలు(హాలులు) ఉండాలి. ఒక శాలతో మరొక శాలకి సంబంధం ఉండకూడదు; ఒకదానినుంచి మరొకదానికి దారి ఉండకూడదు. అక్షశాల కంతకీ ఒకటే ద్వారం ఉండాలి. ఆపణమార్గం మధ్య (మార్కెట్టు రోడ్డుమధ్య) శిల్పంలో ప్రీణుడు, మంచి వంశంలో పుట్టినవాడు, ిశ్వాసపాత్రుడు అయిన సౌవర్ణికుణ్ణి (బంగారం వెండీ అమ్మడం కొనడం చేసే అధికారిని) నియిించాలి.



2. బంగారం - జంబూ నదిలో పుట్టినది, శతకుంభపర్వతంీద పుట్టినది. హాటక పర్వతం ీద పుట్టినది, సహజంగా లభించినది, రసాల ద్వారా (రసాయన పదార్థాలతో) తయారుచేసినది, గనులలో పుట్టినది (అని ఎనిిది రకాలు).

3. పద్మాలలోని కింజల్కాల రంగు గలది, మెత్తనిది, నున్నగా ఉన్నది, చప్పుడు లేనిది మోగించినా మోగనిది) మెరిసేదీ అయిన బంగారం శ్రేష్ఠమైనది. ఎరుపు -తెలుపు ుశ్రవర్ణంలో ఉన్నది మధ్యమం. ఎఱ్ఱగా ఉండేది అన్నింటిలోకీ అధమమైనది.

4. పచ్చగాను, తెల్లగాను, ఉన్నది 'అప్రాప్తకం' - అనగా మరొక ద్రవ్యం ఏదో కలవడంచేత ఉత్తమమైన రంగు రానిది. ఏ ద్రవ్యం కలవడంచేత అది అప్రాప్తకం అయినదో దానికి నాలుగు రెట్లు సీసంచేత శోధింపచెయ్యాలి. సీసం కలపడం చేత అది ిడిపోతే నువ్వుల నూనె కలిపిన గోమయంలో నానబెట్టించాలి.

5. గనినుంచి తీసిన బంగారం సీసం కలిపినప్పుడు ిడిపోతే దాన్ని చిన్న చిన్న ఆకులుగా చేసి గండికల౾ద (ఇనుప దిమ్మల౾ద) నలగకొట్టించాలి, లేదా కందలీ అనే తీగదుంప, వజ్రం మొక్క దుంప, తామర దుంప ౾టితో చేసిన కల్కం (కషాయం)లో నానబెట్టించాలి.

మూ. 1. తుత్థోద్గతం, గౌడికం, కామ్బుకం, చాక్రవాలికం చ రూప్యకమ్, శ్వేతం, స్నిగ్ధం, మృదు చ శ్రేష్ఠమ్. ంపర్యయే, స్ఫోటనం చ దుష్టమ్. తత్ సిసచతుర్భాగేన శోధయేత్.

2. ఉద్గతచూలికమ్, అచ్ఛం, భ్రాజిష్ణు, దధివర్ణం చ శుద్ధమ్.

3. శుద్ధస్యైకో హారిద్రస్య సువర్ణో వర్ణకః. తతః శుల్బకాకణ్యుత్తరాపసారితా ఆచతుఃసీమాన్తాదితి షోడశవర్ణకాః.

వ్యా. 1. తుత్థపర్వతం నుండి పుట్టినది, కామరూపదేశం (అస్సాం)లో పుట్టినది, కంబు పర్వతం౾ద పుట్టినది, చక్రవాలం గనినుంచి పుట్టినది అని వెండి నాలుగు ంధాలు. తెల్లగా, నున్నగా, మృదువుగా ఉన్న వెండి శ్రేష్ఠమైనది. అందుకు భిన్నంగా ఉన్నా, బ్రద్దలైపోయినా అది దుష్టమైనది. అలాంటిదాన్ని నాల్గవవంతు సీసంతో శుద్ధి చేయించాలి.

2. పైకి కొమ్ము తేలినది(కాం) బుడగలు వచ్చినది (గ.శా.) స్వచ్ఛమూ, మెరిసేది, పెరుగు రంగులో ఉండేదీ అయిన వెండి శుద్ధ మైనది.

3. శుద్ధమైన సువర్ణానికి పదహారు వన్నెలు చెపుతున్నాడు - మధ్యకు ంరిచిన పసుపు కొమ్ము రంగు గలది శుద్ధమైన బంగారం. అది శుద్ధమైన 'వర్ణకం', అలాంటి సువర్ణంలో కాకణి ప్రమాణం గల రాగి కలిపితే, అదే ంధంగా పెంచుకొంటూ పోయి నాలుగు మాసాలవరకూ రాగి కలిపితే మొత్తం పదహారు వన్నెలు (వర్ణకాలు) ఏర్పడతాయి. రాగి కలిసినం ఏర్పడతాయి.

మూ. 1. సువర్ణం పూర్వం నికష్య పశ్చాద్వర్ణికాం నికషయేత్. సమరాగలేఖమ్

అనిమ్నోన్నతే దేశే నికషితమ్. పరిమృదితం, పరిలీఢం, నఖాన్తరాద్వా గైరికేణావచూర్ణితమ్ ఉపధిం ంద్యాత్. జాతి హిఙ్గులకేన, పుష్పకాసీసేన వా గోమూత్రభాంతేన దిగ్ధేనాగ్రహస్తేన సంస్పృష్టం సువర్ణం శ్వేతీభవతి.

2. సకేసరః, స్నిగ్ధః, మృదుః, భ్రాజిష్ణుశ్చ నికపరాగః శ్రేష్ఠః.

3. కాలిఙ్గకః తాపీ పాషాణో వా ముద్గవర్ణో నికషః శ్రేష్ఠః. సమరాగీ ంక్రయక్రయహితః. హస్తిచ్ఛంకః, సహరితః, ప్రతిరాగీ, ంక్రయహితః. స్థిరః, పరుషః, ంషమవర్ణశ్చ అప్రతిరాగీ క్రయహితః.

4. ఛేదః, చిక్కణః, సమవర్ణః, శ్లక్ష్ణః, మృదుః భ్రాజిష్ణుష్చ శ్రేష్ఠః.

5. తాపే బహిరన్తశ్చ సమఃకిఞ్జల్కవర్ణః, కురణ్డకపుష్పవర్ణో వా శ్రేష్ఠః. శ్యావః నీలశ్చ అప్రాప్తకః.

వ్యా. 1. ముందు గీటురాయిమీద పరీక్షించవలసిన బంగారం గీసి, దానిమీద వర్ణికను శుద్ధమైన బంగారాన్ని గియ్యాలి. శుద్ధమైన బంగారంతో సమానమైన రేఖలు ఉన్నదానిని, ఎత్తు పల్లాలు లేని గీటురాయిమీద గీసిన దానిని సరిగా పరీక్షించి నట్లు తెలుసుకోవాలి. గట్టిగా రాసినా, తేలికగా రాసినా, గోళ్లనుంచి గైరికధాతువు పొడి (పౌడర్) ఆ గీతలమీద పడే టట్లు చేసినా అది మోసం అని గ్రహించాలి. అరిచేతికి (అగ్రహస్తం) లేదా వ్రేళ్లకి గోమూత్రంలో భావనచేసిన జాతి హింగులకం (ఒక రకమైన పసుపు) గాని, పుష్పకాసీనం గాని (ఐరన్ సల్ఫేట్) రాసుకొని ముట్టుకుంటే బంగారం తెల్లబడుతుంది. అలాంటి బంగారం కూడా మోసం బంగారమే.

2. కింజల్కాలు ఉండి, నున్నగా, మృదువుగా, మెరుస్తూ ఉండే గీటురాయిమీద గీసిన గీత రంగు శ్రేష్ఠమైనది.

3. కళింగదేశంలోని మహేంద్ర పర్వతంమీదా, తాపీనదిలోనూ లభించే పెసరగింజ రంగు గీటురాయి శ్రేష్ఠమైనది. సరియైన రంగు చూపించే గీటురాయి, బంగారం అమ్మేవాళ్లకీ, కొనేవాళ్లకీ కూడ హితమైనది. ఏనుగు చర్మం రంగు గలది, ఆకుపచ్చతనం ఉన్నది, ఎక్కువ రంగు చూపేదీ (ప్రతిరాగీ) అయిన గీటురాయి అమ్మేవానికి లాభకరం. గట్టిగా, పరుషంగా, విషమమైన రంగులతో ఉండి సరిగా రంగు చూపని గీటురాయి కొనేవానికి లాభకరమైనది.

4. బంగారానికి ఛేదపరీక్ష చెపుతున్నాడు - ఛేదించిన బంగారం ముక్క చిక్కగా, పైనా లోపలా సమానమైన రంగుతో, నున్నగా, మృదువుగా, మెరుస్తూ ఉంటే ఆ బంగారం శ్రేష్ఠమైనది.

5. కాల్చి పరీక్షించడాన్ని చెపుతున్నాడు:- బంగారాన్ని కాల్చినప్పుడు అది బైటా లోపలా సమంగా ఉండి, కింజల్కాల రంగుతో కాని, కురండక పుష్పం రంగుతో గాని ఉంటే ఆ బంగారం శ్రేష్ఠం. శ్యావంగా (తెలుపు, నలుపు కలిసి) గాని, నీలవర్ణంతో కాని ఉంటే అది 'అప్రాప్తకం'. అనగా అశుద్ధమైనది.

107

మూ. 1. తులాప్రతిమానకం పౌతవాధ్యక్షే వక్ష్యామః. తేనోపదేశేన రూప్యసువర్ణం దద్యా దాదదీత చ.

2. అక్షశాలామ్ అనాయక్తః నోపగచ్ఛేత్. అభిగచ్ఛన్నుచ్ఛేద్యః. ఆయుక్తో వా సరూప్యస్వర్ణః తేనైవ జీయేత. విచితవస్త్రహస్తగుహ్యాః కాఞ్చనపృషతత్వ ష్టృతపనీయకారవః ధ్మాయకచరపాంసుధావకాఃప్రవిశేయుః నిష్కసేయుశ్చ. సర్వం చైషామ్ ఉపకరణమ్ అనిష్ఠితాశ్చ ప్రయోగాః తత్రైవ అవతిష్ఠేరన్. గృహీతం సువర్ణం ధృతం చ ప్రయోగం కరణమధ్యే దద్యాత్. సాయం ప్రాతశ్చ లక్షితం కర్తృకారయితృముద్రాభ్యాం నిదధ్యాత్.

వ్యా. 1. అనుమతించబడనివాడు అక్షశాలకేసి వెళ్లకూడదు. అలా ఎవడైనా వెడితే వాని దగ్గర ఉన్నదంతా తీసివేసుకొనాలి. అనుమతించబడిన కర్మచారి కూడా ఎంత వెండి బంగారం లోపలకి తీసికొని వెడుతున్నాడో అంతా కూడ వాని దగ్గరినుంచి దండంగా తీసివేసుకోవాలి. కాంచన కారువులు (రసవేధచేత బంగారం చేసేవాళ్ళు), చిన్నచిన్నపూసల వంటివి తయారు చేసేవాళ్లు, పాత్రాదులు తయారుచేసేవాళ్లు, వివిధ అలంకారాలు తయారుచేసేవాళ్లు, ధ్మాయకులు (కొలిమి ఊదేవాళ్లు), పరిచారకులు, బూడిద శుద్ధి చేసేవాళ్లు వీళ్ల వస్త్రాలు, చేతులు, రహస్య ప్రదేశాలు వెదకి పరీక్షించిన తరవాతనే లోపలికి ప్రవేశించడం గాని, బైటకు వెళ్లడం కాని చెయ్యాలి.

వాళ్ల అన్ని సాధనాలు, పూర్తి కాని పనులు (అని సాధనాలు, పూర్తి కాని పనులు (అనిష్ఠితాః ప్రయోగాః) అక్కడనే ఉండాలి. (వాళ్లు తమతో తీసుకొని వెళ్లకూడదు). పని ప్రారంభంలో తీసుకున్న బంగారం, చేసిన వస్తువులూ, తూకం ప్రకారం కరణాల (లెక్కలు వ్రాసే వాళ్ల) మధ్య (వాళ్లను సాక్షులనుగా ఉంచుకొని) సౌవర్ణికునికి అప్పచెప్పాలి. సాయంకాలం, ప్రాతఃకాలమందూ కూడా చేసినవాని ముద్ర (సీలు), చేయించిన అధికారి ముద్రా రెండూ వేసి సువర్ణాన్ని అక్షశాలలో ఉంచాలి.

మూ. 1. క్షేపణో, గుణః, క్షుద్రకమ్ ఇతి కర్మాణి, క్షేపకః కాచార్పణాదీని. గుణః సూత్రవానాదీని. ఘనం, సుషిరం, పృషతాదియుక్తం చ క్షుద్రకంఇతి.

2. అర్పయేత్ కాచకర్మణః పఞ్చభాగమ్, కాఞ్చనం దశభాగం కటుమానమ్. తామ్రపాదయుక్తం రూప్యం రూప్యపాదయుక్తం వా సువర్ణం సంస్కృతకం తస్మాద్రక్షేత్.

3. పృషతకాచకర్మణః త్రయో హి భాగాః పరిభాణ్డం, ద్వౌ వాస్తుకమ్. చత్వారో వా వాస్తుకం త్రయః పరిభాణ్డమ్.

వ్యా. 1. క్షేపణం, గుణం, క్షుద్రకం అని బంగారం పనులు మూడు ంధాలు. బంగారంలో మణులు పొదగడం మొదలైన పని 'క్షేపణం'. సన్నటి తీగలు చేసి అల్లడం మొదలైనది 'గుణం'. ఘనమైన (రంధ్రం లేని) గుళ్లు మొదలైనం, రంధ్రాలున్న పూసలు, గుటికలు మొదలైనం ఉన్న ఆభరణాలు తయారుచేయడం 'క్షుద్రకం' (చిన్న చిన్న బంగారం పని).



2. మణులను పొదిగే పనిలో ఆ మణియొక్క అడుగున దాని (మణియొక్క) ఐదవభాగం మూసేటట్లు బంగారం కూర్చాలి. దాని పదవభాగాన్ని (చుట్టూ పైనా కూడ) బంగారంతో బిగించాలి. (ఈ ంధంగా చేసిన బిగింపుకు 'కటుమానం' అని పేరు). ఇలా అడుగునా, చుట్టూ బంగారం బిగించే సమయంలో స్వర్ణకారుడు నాల్గవవంతు రాగి కలిపిన

వెండి కాని, నాల్గవవంతు వెండి కలిసిన బంగారంకాని కలిపివేసి తస్కరించే అవకాశం ఉంది. అలా చేయకుండా రక్షించాలి. (చూడాలి).

3. బంగారు గుళ్లు కలిపిన మణులు పొదిగే పనిలో ఉపయోగించే బంగారంలో మూడు వంతులు బంగారం పద్మక స్వస్తికాద్యాకారంలో బిగించవలసిన ఆ గుళ్లూ మణులూ బిగించడానికీ (పరిభాండం), రెండు వంతుల బంగారం వాటి వాస్తుకానికి (అడుగు భాగానికీ) ఉపయోగించాలి. లేదా బంగారం ఏడు భాగాలు చేసి నాలుగు భాగాలు వాస్తుకానికీ, మూడు భాగాలు పరిభాండానికీ వాడాలి.

మూ.1. తష్టృకర్మణః - శుల్బభాణ్డం సమసువర్ణేన సంయూహయేత్. రూప్యభాణ్డం ఘనం, ఘనసుషిరం వా సువర్ణా ర్ధేన అవలేపయేత్. చతుర్భాగసువర్ణం వాలుకాయిఙ్గులకస్య రసేన చూర్ణేన వా వాసయేత్.

2. తపనీయం జ్యేష్ఠం సువర్ణం సురాగం సమసీసాతిక్రాన్తం పాకపత్రపక్వం సైన్ధంకయా ఉజ్జ్వాలితం నీలపీతశ్వేతహరితశుకపోతవర్ణానాం ప్రకృతిర్భవతి. తీక్ష్ణం చైవాస్య మయూరగ్రీవాభం, శ్వేతభఙ్గ, చించిమాయితం పీతచూర్ణితం కాకణికః సువర్ణరాగః.

వ్యా. ఇప్పుడు త్వష్ట (తామ్రరజతాదిపాత్రాదులకు పూతపెట్టేవాడు) చేసే పని చెప్పబడుతున్నది. రాగి వస్తువు (భాండం) ను సమమైన ప్రమాణం గల సువర్ణంలో (16 లేదా 17 వన్నెల బంగారంతో) కలపాలి. ఘనరూపంలో (ఉంగరాలు, కంకణాలు మొ.) ఉన్న లేదా ఘనసుషిర రూపంలో (కలశలు, పాత్రలు మొదలైనవాటి రూపంలో) ఉన్న వెండి వస్తువుకు ఆ వెండిలో సగం సువర్ణంతో పూత పెట్టించాలి. లేదా ఆ వెండి పాత్రకు నాల్గవ వంతు సువర్ణం, వాలుకా హింగులం (ఒకరకమైన పసుపు చూర్ణం) కరిగించి తయారుచేసిన రసంతో కాని, వాటి చూర్ణంతో కాని (బంగారు) మెరుగుపెట్టాలి.

2. బంగారంతోను, బంగారమూ ఇతర లోహాలు కలిపిన ంశ్రలోహాలతోను తయారుచేసే వేరు వేరు రంగుల ఆభరణాదులను గూర్చి చెపుతున్నాడు- కొన్ని వస్తువులకు శ్రేష్ఠమైన మంచి రంగు గల సువర్ణం (16 లేదా 17 వన్నెల బంగారం) ఐదు వర్ణాల వస్తువులకు ప్రకృతిగా (వాటిని తయారుచేసే మూలద్రవ్యంగా) ఉపయోగిస్తుంది.

సమప్రమాణంలో సీసం కలిపి చిన్న పత్రాలుగా చేసి అరణ్య గోమయంతో కాల్చి, సైంధ◌కతో (సౌరాష్ట్రంలో లేదా సింధుదేశంలో లభించే మట్టిచేత) మెరుపు పెట్టబడిన బంగారం నీలిరంగు, పసుపు రంగు, ఆకుపచ్చని రంగు, చిలకపిల్ల రంగు గల ◌ుశ్ర లోహాలకి ప్రకృతి అవుతుంది.

దీనికి ఇనుము కలిపితే నెమలికంఠం రంగుతో, మధ్యకి ◌రుస్తే తెల్లగా ఉండి ''చిమ్‌చిమ్'' అని మెరుస్తూ ఉంటుంది. పది మాషాల సువర్ణంలో ఒక కాకిణి ప్రమాణం గల ఇనుము కాల్చి చూర్ణం చేసి కలిపితే పైన చెప్పిన ◌ధంగా ఉంటుంది.

మూ. 1. తారముపశుద్ధం వా. అస్థితుత్థే చతుః; సమసీసే చతుః, శుష్కతుత్థే చతుః, కపాలే త్రిః, గోమయే ద్విః, ఏవం సప్తదశశతుత్థాతిక్రాన్తం సైన్ధ◌కయా ఉజ్జ్వలితమ్. ఏతస్మాత్

కాకణ్యుత్తరా అపసారితా ఆద్విమాషాదితి సువర్ణే దేయమ్; పశ్చాత్ రాగయోగః శ్వేతతారం భవతి.

2. త్రయో◌ంశాం ః తపనీయస్య ద్వాత్రింశద్భాగశ్వేతతారమూర్ఛితం తత్ శ్వేతలోహితం భవతి. తామ్రం పీతకం కరోతి.

3. తపనీయముజ్జ్వాల్య రాగత్రిభాగం దద్యాత్. పీతరాగం భవతి.

4. శ్వేతతారభాగౌ ద్వౌ ఏకస్తపనీయస్య ముద్గవర్ణం కరోతి.

5. కాలాయసస్యార్ధభాగాభ్య క్తం కృష్ణం భవతి. ప్రతిలేపినా రసేన ద్విగుణాభ్య క్తం తపనీయం శుకపత్రవర్ణం భవతి. తస్యారమ్భే రాగ◌శేషేషు ప్రతివర్ణికాం గృహ్ణీయాత్.

6. తీక్ష్ణతామ్రసంస్కారం చ బుధ్యేత. తస్మాత్ వజ్రమణిముక్తాప్రవాల రూపాణామ్ అపనేయిమానం చ రూప్యసువర్ణభాణ్డబన్ధప్రమాణాని చేతి.

వ్యా. 1. లేదా పరిశుద్ధమైన వెండిని ప్రకృతిగా ఉపయోగించాలి. ఎముకల పొడి కలిపిన మట్టితో తయారుచేసిన మూసలో నాలుగు పర్యాయాలు, సీసం, మట్టి, సమానమైన పాళ్లలో కలిపి తయారుచేసిన మూసలో నాలుగు పర్యాయాలు, బిరుసైన ఇసుకతో తయారుచేసిన మూసలో నాలుగు పర్యాయాలు, శుద్ధమైన మట్టితో తయారుచేసిన మూసలో మూడు పర్యాయాలు, గోమయంతో చేసిన మూసలో రెండు పర్యాయాలు - ఈ◌ధంగా పదిహేడు మూసలు (పుటాలు) పూర్తి అయిన తరవాత సైంధ◌క మృత్తికతో మెరుగు పెట్టాలి.

ఇలా తయారైన వెండినుండి కాకణి మొదలు రెండు మాషాలవరకు తీసివేసి దానిని సువర్ణప్రమాణం గల మామూలు వెండిలో కలిపి తరవాత రంగు వచ్చే ◌ధానాలు చెయ్యాలి. అప్పుడు ఇది కలిపిన వెండి (సామాన్యం వెండి) బాగా తెల్లగా అవుతుంది.

2. తపనీయం యొక్క (అలంకారాలు చేసే బంగారం యొక్క) మూడు భాగాలు ముప్పైరెండు భాగాల తెల్లని వెండితో కలిపితే అది తెలుపు ఎరుపు రంగు గలదిగా తయారవుతుంది. ఆ ◌ధంగా రాగిలో కలిపితే దానిని పసుపుపచ్చగా చేస్తుంది.

3. సామాన్యస్వర్ణాన్ని సైంధ◌కతో మెరుగు పెట్టి దానిలో శోధితస్వర్ణం మూడు భాగాలు కలిపితే దాని రంగు పసుపుపచ్చగా తయారవుతుంది.

4. తెల్ల వెండి రెండు భాగాలు, తపనీయం ఒక భాగం కలుపుతే పెసర గింజల రంగు ఏర్పడుతుంది.

5. సగం భాగం ఇనుముతో పూత పెడితే తపనీయం నల్లగా అవుతుంది. తపనీయానికి రెండు రెట్లు బాగా అంటుకునే రసాయనద్రవ్యంలో నానబెడితే దాని రంగు చిలక రెక్కల రంగు వలె ఉంటుంది. ఈ రంగులు మార్చే ిధానం ప్రారంభించేటప్పుడు ముందుగా ఆ యా రంగుల ిషయంలో అం ి ఎంతవరకు ఆ లోహానికి అంటుతాయి అనే ిషయంలో పరీక్ష చెయ్యాలి.

6. ఇనుమును, రాగిని ఎలా సంస్కరించాలో ధాతుశోధన శాస్త్రంనుంచి తెలుసుకోవాలి.

అందువల్ల వజ్రాలు, మణులు, ముత్యాలు, పొగడాలు - ిటితో తయారు చేసే వాటిలో (స్వర్ణకారుల ద్వారా) ఏ ఏ ిధంగా నష్టం కలుగుతుందో ఆ ిషయాన్నీ, వెండి బంగారం వస్తువుల తయారీని, వాటి ప్రమాణాలనూ గూర్చి తెలుసుకొని ఉండాలి.

శ్లో. సమరాగం సమద్వన్ద్వమసక్తపృషతం స్థిరమ్,
సుప్రమృష్టమసంపీతం ిభక్తం ధారణే సుఖమ్,
అభినీతం ప్రభాయుక్తం సంస్థానమధురం సమమ్,
మనోనేత్రాభిరామం చ తపనీయగుణాః స్మృతాః.

ఇతి కౌటలీయార్థశాస్త్రే అధ్యక్ష ప్రచారే ద్వితీయాధికరణే త్రయోదశోఽధ్యాయః,
అక్షశాలాయాం సువర్ణాధ్యక్షః, ఆదితః చతుస్త్రింశః.

వ్యా. బంగారంతో చేసిన ఏ ఆభరణమైనా సమానమైన రంగుతో, ఎగుడు దిగుళ్లు కాకుండా, పూసలు ఒక దానికి ఒకటి కలవకుండా ఉండాలి. అది స్థిరంగా బాగా శుభ్రం చేయబడి ఉండాలి. మెరుపుకోసం ఎక్కువనీరు పెట్టకూడదు. దాని ిిధ భాగాలు స్పష్టంగా వేరువేరుగా ఉండాలి. ధరించడానికి సుఖకరంగా, కొట్టవచ్చినట్లు కనబడకుండా (అభినీతమ్=not- gaudy), కాంతిమంతమై అందమైన ఆకారంతో సమంగా, మనస్సుకు, చూడడానికీ ఆహ్లాదకరంగా ఉండాలి.

"బాలానందిని" అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే ద్వితీయాధికరణంలో "సువర్ణాదిశాలలో సువర్ణాధ్యక్షుడు" అనే పదమూడవ అధ్యాయం, మొదటి నుండి ముప్పైనాల్గవ అధ్యాయం సమాప్తం.

అథ చతుర్దశోఽధ్యాయః

ద్వాత్రింశం ప్రకరణమ్. ిశిఖాయాం సౌవర్ణికప్రచారః

(ిశిఖలో సౌవర్ణికుని పని).

మూ. 1. సౌవర్ణికః పౌరజానపదానాం రూప్యసువర్ణమావేశనిభిః కారయేత్. నిర్దిష్టకాలకార్యం చ కుర్యుః, అనిర్దిష్టకాలం కార్యాపదేశమ్.

2. కాలాతిపాతనే పాదహీనం వేతనం తద్ద్విగుణశ్చ దణ్డః. కార్యస్యాన్య థాకరణే

వేతననాశః తద్ద్విగుణశ్చ దణ్డః.

3. యథా వర్ణప్రమాణం నిక్షేపం గృహ్ణీయుః తథా౦ధమేవార్పయేయుః, కాలాన్తరాదపి చ తథా౦ధమేవ ప్రతిగృహ్ణీయుః అన్యత్ర క్షీణపరిశీర్ణాభ్యామ్.

4. ఆవేశనిభిః సువర్ణపుద్గలలక్షణప్రయోగేషు తత్తజ్జానీయాత్.

5. తప్తకలధౌతకయోః కాకణికః సువర్ణే క్షయో దేయః తీక్ష్ణకాకణీ రూప్యద్విగుణా రాగప్రక్షేపః తస్య షడ్భాగః క్షయః.

6. వర్ణహీనే మాషావరే పూర్వః సాహసదణ్డః, ప్రమాణహీనే మధ్యమః, తులాప్రతిమానోపధౌ ఉత్తమః, కృతభాణ్డోపధౌ చ.

వ్యా. 1. సౌవర్ణికుడు (కంసాలి) ఆవేశనులచేత (శిల్పశాలలో పనిచేసే సువర్ణకారాదులైన శిల్పులచేత) నగరనివాసులకు, బైట ఉండే గ్రామాదివాసులకు సంబంధించిన వెండి బంగారం పనులను చేయించాలి. వాళ్లు ఈ పని ఇంతకాలంలో పూర్తి చెయ్యాలి అని నిర్దిష్టమైన పనులు చెయ్యాలి. పని స్వభావాన్ని పట్టి కాలం నిర్ణయించడం శక్యం కాని పక్షంలో కాలనిర్దేశం లేకుండానే పనులు చెయ్యవచ్చు.

2. నిర్దేశించిన కాలం దాటిపోతే ఆ శిల్పి జీతంలో నాల్గవ వంతు తగ్గించి, దానికి రెట్టింపు జుర్మానా వెయ్యాలి. చేయవలసిన పని మరొక ౦ధంగా చేస్తే ఇవ్వవలసిన జీతం ఇవ్వకుండా రెట్టింపు జుర్మానా వెయ్యాలి.

3. ఏ రంగు, ఎంత ప్రమాణం ఉన్న నిక్షేపం (సరుకు) తీసుకుంటారో దానిని అదే రంగులో, అంతే ప్రమాణంలో తిరిగి అప్పగించాలి. ఏ కారణం చేతనైనా అనుకున్న కాలం దాటిపోయినా కూడ ఏ ౦ధమైన సరుకు ఇచ్చి ఉన్నాడో అలాంటి సరుకే (ఇచ్చిన పౌరజానపదాదులు) తిరిగి తీసుకోవాలి. (ఏమాత్రం తేడా ఉన్నా తీసుకొనగూడదు). ఆ సరుకులో కొంత అరిగిపోయినా, కొంత భాగం రాలిపోయినా ఉన్న దున్నట్లుగా తీసికొనకూడదు. అనగా ఆ నష్టానికి పరిహారం వసూలు చెయ్యాలి.

4. సౌవర్ణికుడు ఆవేశనుల సహాయంతో బంగారం, పుద్గలాలు (దానితో చేసే వస్తువులు) ౦టి లక్షణాలను, వాటి తయారు చేసే ౦ధానాన్నీ(ప్రయోగం) బాగా తెలుసుకొని ఉండాలి (కాం). బంగారం, బంగారంతో చేసే వస్తువులు, వాటి లక్షణాలు, ప్రయోగం- ఇవన్నీ బాగా తెలుసుకొని ఉండాలి (గ.శా.).

5. అలంకారాదులకు ఉపయోగించే బంగారంలోను, వెండిలోను సువర్ణం అనే ప్రమాణంలో కాకణికం (పదహారు మాషాలలో మాషంలో నాల్గవవంతు) తరుగు చేసిన వానికి ఇవ్వాలి. రంగు కోసం ఒక ఇనుపకాకణి, వెండి దానిలో దానికి రెట్టింపు కలపాలి. దానిలో ఆరవ వంతు తరుగు అంగీకరించవచ్చును. (అనగా చేర్చిన మూడు కాకణులలో ఆరవవంతు - అర్ధకాకణి, తరుగు అంగీకరించాలి).



6. కనీసం మాషం సువర్ణం వన్నె తగ్గితే (శిల్పికి) పూర్వ సాహసదండం ౦ధించాలి. తూకంలో మాషం తగ్గితే మధ్యమ సాహసదండం. త్రాసులో కాని, తూకం రాళ్లలో గాని మోసం ఉంటే ఉత్తమ సాహసదండం. తయారుచేసిన వస్తువులో మోసం కనబడితే కూడా ఉత్తమ సాహస దండం.

మూ. 1. సౌవర్ణికేన అదృష్టమ్ అన్యత్ర వా ప్రయోగం కారయతః ద్వాదశోపణో దణ్డః. కర్తుః ద్విగుణః సాపసారశ్చేత్. అనపసారః కణ్టకశోధనాయ నీయేత. కర్తుశ్చ ద్విశతో దణ్డః పణచ్ఛేదనం వా.

2. తులాప్రతిమానభాణ్డం పౌతవహస్తాత్ క్రీణీయుః. అన్యథా ద్వాదశపణో దణ్డః.

3. ఘనం, సుషిరం, సంయూహ్యమ్, అవలేప్యం, సంఘాత్యం, వాసితకం చ కారుకర్మ.

4. తులాంషమ మపసారణం ంస్రావణం పేటకః పిఙ్క శ్చేతి హరణోపాయాః.

5. సంనాంఎనీ, ఉత్కర్ణికా, భిన్నమస్తకోపకణ్ఠీ, కుశిక్యా, సకటుకక్ష్యా పారివేల్లీ, అయస్కాన్తా చ దుష్టతులాః.

వ్యా. 1. సౌవర్ణికునికి కనబడకుండా గాని, మరొక ప్రదేశంలో గాని పనిచేయిస్తున్న వానికి పన్నెండు పణాల జుర్మానా. అలా చేయడానికి తగిన కారణం (అపసారం) ఉంటే శిల్పికి రెట్టింపు జుర్మానా. అపసారం (ఎనహాయింపు) లేనివానిని కంటక శోధనం కోసం (మెజిస్ట్రేట్ దగ్గరికి) తీసికొని వెళ్లాలి. వస్తువు తయారు చేసిన శిల్పికి రెండు వందల పణాలు జుర్మానా, లేదా వాని చేతి వ్రేళ్లు ఛేదించి వేయాలి.

2. సువర్ణకారాదులు త్రాసు, తూకం, రాళ్లు మొదలైనం పౌతవుని దగ్గర (తూనికల కొలతల అధికారి దగ్గర) కొనాలి. అలా కాకపోతే పన్నెండు పణాల దండం.

3. ఘనం (ఉంగరం మొదలైనది), ఘనసుషిరం (పాత్రలు మొ.), సంయూహ్యం (పైన రేకు అతకడం), సంఘాత్యం (బిగించడం), వాసితకం (పైన పూత పూయడం) అని శిల్పకర్మ(ఐదు ంధాలు).

4. తులాంషమం, అపసారణం, ంస్రావణం, పేటకం, పింకం అనేం హరించే ఉపాయాలు.

5. తులా ంషయాన్ని (త్రాసులో ఉండే దోషాలు) చెపుతున్నాడు:- సంనాంఎని (మెత్తని లోహంతో నిర్మించినది), ఉత్కీర్ణిక (ఇనుప చూర్ణంతో కాని, పాదరసం కాని నింపిన లోపలి రంధ్రాలు కలది), భిన్నమస్తక (చివర పైన రంధ్రాలు ఉన్నది - అలాంటిది గాలికి ఒక పక్కకు వంగిపోతుంది), ఉపకంఠి (చాలా ముళ్లు, గ్రంథులు ఉన్నది), కుశిక్య (రెండు ప్రక్కల వేళ్లాడే ఉట్టెలు సరిగా లేనిది), సకటు కక్ష్య (సరిగా చూపని ముల్లు కలది), పారివేల్లి (ఇటూ అటూ ఊగిపోయేది), అయస్కాంతంతో నిర్మించినది - ఇం చెడ్డ త్రాసులు, ంటితో చేసే మోసం 'తులాంషమం'.

మూ. 1. రూప్యస్య ద్వౌ భాగౌ, ఏకః శుల్బస్య త్రిపుటకమ్, తేన ఆకరోద్గతమపసార్యతే తత్ త్రిపుటకాపసారితమ్; శుల్బేన శుల్బాపసారితమ్; వేల్లకేన వేల్లకాపసారితమ్. శుల్బార్ధసారేణ హేమ్నా హేమాపసారితమ్.



2. మూకమూషా, పూతికిట్టః, కరటకముఖమ్, నాలీ, సందంశః, జోఙ్గనీ, సువర్చికా, లవణం తదేవ సువర్ణంత్యపసారణమార్గాః. పూర్వప్రణి హితా వా పిణ్డవాలుకా మూషాభేదాదగ్నిష్ఠా ఉద్ధ్రియన్తే.

3. పశ్చాద్బన్ధనే ఆచితకపత్ర పరీక్షాయాం వా రూప్యరూపేణ పరి వర్తనం ంస్రావణమ్; పిణ్డవాలుకానాం లోహపిణ్డవాలుకాభిర్వా.

4. గాఢశ్చాభ్యుదయార్థశ్చ పేటకః సంయూహ్యావలేప్య సంఘాత్యేషు క్రియతే. సీసరూపం సువర్ణపత్రేణ అవలిప్తమ్ అభ్యన్తర మష్టకేన బద్ధం గాఢపేటకః. స ఏవ పటలసంపుటేషు అభ్యుద్ధార్యః. పత్రమాశ్లిష్టం యమకపత్రం వా అవలేప్యేషు క్రియతే. శుల్బం తారం వా గర్భః పత్రాణాం సంఘాత్యేషు క్రియతే, శుల్బరూపం సువర్ణపత్రసంహతం ప్రమృష్టం సుపార్శ్వమ్. తదేవ యమకపత్రసంహతం ప్రమృష్టమ్. తామ్రతారరూపం చోత్తరవర్ణకః.

వ్యా. 1. కల్తీ బంగారం మొదలైనం కలిపి మంచి బంగారం ఎలా ఆపహరిస్తారో చెపుతున్నాడు - రెండు పాళ్లు వెండి, ఒక పాలు రాగి కలిపినది త్రిపుటకం. గనిలోనుంచి తీసిన మంచి బంగారంలో త్రిపుటకం కలిపి మంచి బంగారం తీసివేసుకుంటే అది 'త్రిపుటకాపసారితం'. రాగి కలిపి అపహరిస్తే అది 'శూల్బాపసారితం'. సమానమైన

పాళ్లలో వెండి ఇనుము కలిపి తయారుచేసినది 'వేల్లకం' ఆ వేల్లకాన్ని కలిపి మంచి బంగారం తీసివేయడం 'వేల్లకాపసారితం' బంగారంతో సమమైన పాళ్లలో రాగి కలిపి ఆ ిధంగా తయారైన ిశ్ర లోహం కలిపి మంచి బంగారం తీసివేయడం 'హేమాపసారితం'.

2. మూక మూష - మూసలో ఉంచిన పనిచేయని మూస), లోహాల మలం (కిలం, తుప్పు మొ.), కాకి ముట్టి ఆకారంలో ఉండే ఒక సాధనం (కరటకముఖం), గొట్టం, పట్టుకారు, తోలు తిత్తి, సువర్చిక అనే ఒక ిధమైన లవణం, మామూలు లవణం, అదే బంగారం వలె కనబడే మరొక నాసిరకమైన బంగారం, ఇవన్నీ మంచి బంగారం తీసివేసే మార్గాలు. అగ్నిలో మూస పెట్టే ముందు ఇసుక ముద్దలుగా చేసి అగ్నిలో ఉంచి, మూస బ్రద్దలైపోయిన తరవాత ఆ ఇసుక ముద్దలు తీసివేయడం కూడా మరొక ఉపాయం.

3. ఒక పాత్ర మొదలైనది ముందుగా తయారుచేసి దానికి తరవాత రేకు తొడిగేటప్పుడు గాని, తొడిగే రేకును పరీక్షించే టప్పుడు గాని బంగారు రేకుకు బదులు వెండి రేకు ఉపయోగించడానికి 'ిస్రావణం' అని పేరు. లేదా బంగారం ఉండే ఇసుక ముద్దల స్థానంలో ఇనుము ఉండే ఇసుకముద్దలు ఉంచడం కూడా 'ిస్రావణమే.'

4. (పైన చెప్పిన) సంయూహ్య - అవలేప్య - సంఘాత్యాలలో పేటకం (అతకడం) గాఢంగాను, ిడదీయడానికి సులువైనది గాను ఉంటుంది. సీసం రేకు ీద బంగారు రేకుతో కప్పి మధ్య లక్క మొదలైన వాటితో గట్టిగా బిగిస్తే అది 'గాఢపేటకసంయూహ్యం'. రేకులను

కేవలం దగ్గర చేర్చి తయారుచేస్తే అది ిడదీయడానికి సులువుగా ఉంటుంది. అందుచేత అది 'అభ్యుద్ధార్య పేటక సంయూహ్యం'. అవలేప్యాలలో బంగారుపూత ఒక ప్రక్కనే చేయబడుతుంది లేదా పైనా లోపలా కూడా చేయబడుతుంది. ఆ రేకుల మధ్య రాగి గాని వెండి గాని ఉంటుంది. సంఘాత్యాలలో రాగి రేకుకు బంగారు రేకు అతికించి మెరుగుపెట్టి ఒక పక్క అందంగా ఉండేటట్లు చేయబడుతుంది. రాగిరేకుకే రెండు ప్రక్కలా రెండు బంగారు రేకులు అంటిస్తే అది 'ప్రమృష్టం'. కొన్నింటికి బంగారమే కాకుండా పైన రాగి, వెండీ కూడా అమర్చడం, పూయడం జరుగుతుంది. (వాటికి లోపల ఉండేది ఏ ఇనుప వస్తువో అయి ఉంటుంది).

మూ. తదుభయం తాపనికషాభ్యాం నిఃశబ్దోల్లేఖనాభ్యాం వా ిద్యాత్. అభ్యుద్ధార్యం బదరామ్లే లవణోదకే వా సాదయన్తి. ఇతి పేటకః.

వ్యా. గాఢపేటక - అభ్యుద్ధార్యపేటకాలను కాల్చి, గీటురాయిీద గీసి కాని, లేదా చెడ్డ చప్పుడునుపట్టి గాని లేదా వాడియైన అగ్రం గల సాధనంతో గట్టిగా రాసిగాని పరీక్షించాలి. అభ్యుద్ధార్యాన్ని రేగిపళ్లరసంలో కాని ఉప్పు కలిపిన నీళ్లల్లో గాని నానబెట్టి పరీక్షించాలి. ఇది పేటకానికి సంబంధించిన మోసం.

మూ. 1. ఘనసుషిరే వా రూపే సువర్ణమృన్మాలుకాహిఙ్గులుకకల్కో వా తప్తః అవతిష్ఠతే. దృఢవాస్తుకే వా రూపే వాలుకాిశ్రజతుగాన్ధారపఙ్కో వా తప్తః అవతిష్ఠతే, తయోః తాపనామ్ అవధ్వంసనం వా శుద్ధిః. సపరిభాణ్డే వా రూపే లవణముల్కయా కటుశర్కరయా వా తప్తమ్ అవతిష్ఠతే. తస్యక్వాథనం శుద్ధిః. అభ్రపటలమ్ అష్టకేన ద్విగుణవాస్తుకే వా రూపే బధ్యతే. తస్య అపిహితకాచకస్య ఉదకే నిమజ్జతః ఏకదేశః సీదతి. పటలాన్తరేషు వా సూచ్యా భిద్యతే. మణయః, రూప్యం, సువర్ణం వా ఘనసుషిరాణాం పిఙ్కః. తస్య తాపనమ్ అవధ్వంసనం వా శుద్ధిః, ఇతి పిఙ్కః.

2. తస్మాత్ వజ్రమణిముక్తాప్రవాలరూపణాం జాతిరూపవర్ణప్రమాణ పుద్గలలక్షణాన్యుపలభేత.

వ్యా. 1. ఘనమూ రంధ్రా లున్నదీ అయిన అలంకారంలో (ఘనసుషిరం) సువర్ణమృత్ అనే లోహం కాని, సువర్ణమాలుకా అనే లోహం, హింగలకం - ఈ రెండూ కలిపి తయారుచేసిన కల్కం (ముద్ద) గాని బాగా వేడిచేసి కలిపితే (ఆ అలంకారం లోపల అంటిస్తే) అది అలాగే దానిలో ఉండిపోతుంది. గట్టి వాస్తుకం (పీఠబంధం -

అడుగుభాగం) గల అలంకారంలో ఇసుక కలిపిన లక్కగాని, గాంధార దేశంలో లభ్యం అయే పంకం, అనగా ఎఱ్ఱని తగరం, బాగా వేడి చేసి అతికితే స్థిరంగా ఉండిపోతుంది. (ఈ అలంకారాలలో చేసే మోసం ఇది అని అర్థం).

ఈ రెండు రకాలైన వాటిని (ఘనసుషిరదృఢవాస్తుకాలంకారాలను) బాగా కాల్చినా, గట్టిగా కొట్టినా శుద్ధి కలుగుతుంది - అనగా ఆ కలిపిన సరుకు బైటకు వచ్చేస్తుంది, చుట్టూ లోహం ఉన్న (బంగారు) వస్తువుందు బాగా వేడిగా ఉన్న జ్వాలతో గరుకు ఇసుకతో కాలిస్తే అది ఆ వస్తువుకు అంటుకొనిపోతుంది. అలాంటి వస్తువును బాగా ఉడికిస్తే అది శుద్ధం అవుతుంది.

112

రెండు రెట్ల ఆధారం గల వస్తువులో లక్కతో అభ్రపటలాన్ని (మైకా పొరను) అతికించవచ్చును. లోపల గాజుపూసలు వేసి పైన కప్పివేసిన ఆ వస్తువును పరీక్షకోసం నీళ్లల్లో ముంచితే దాని ఒక భాగం మునుగుతుంది. ఆ పొర మైకా పొర కాక రాగి మొదలైన వాటి పొర అయితే దానిని సూదితో పొడిస్తే అది ఛేదించబడుతుంది.

ఘనసుషిరాలైన (గాజులు ఉంగరాలు మొదలైన) ఆభరణాల ంషయంలో మణులు (గాజురాళ్లు), వెండి లేదా అశుద్ధమైన సువర్ణం - ఇం పింకం; అనగా మంచి భాగాన్ని హరించడానికి ఉపాయాలు. అలాంటి అలంకారాన్ని కాల్చడం కాని, ఖండించడం కాని చేస్తే దానికి శుద్ధి. ఇంతవరకు పింకాన్ని గూర్చి చెప్పబడింది. (పింకం అనగా పీఠబంధం అని కాంగ్లే).

2. అందువల్ల సౌవర్ణికుడు వజ్రాలు, ముత్యాలు, పగడాలు, ంటి జాతిని, రూపాన్నీ, వర్ణాన్నీ, ప్రమాణాన్నీ, వాటితో తయారుచేసిన ఆభరణాదుల్నీ, వాటి లక్షణాలనూ బాగా తెలుసుకొని ఉండాలి.

మూ. కృతభాణ్డపరీక్షాయాం, పురాణభాణ్డప్రతిసంస్కారే వా చత్వారో హరణోపాయాః. పరికుట్టనమ్, అవచ్ఛేదనమ్, ఉల్లేఖనం, పరిమర్దనం వా. పేటకాపదేశేన పృషతం గుణం పిటకాం వా యత్ పరిశాతయన్తి తత్ పరికుట్టనమ్. యద్ ద్విగుణవాస్తుకానాం వా రూపే సీసరూపం ప్రక్షిప్య అభ్యన్తరమవచ్ఛిన్దన్తి తదవచ్ఛేదనమ్. యద్ ఘనానాం తీక్ష్ణేన ఉల్లిఖన్తి తదుల్లేఖనమ్. హరితాలమనఃశిలాహిఙ్గులక చూర్ణానామన్యతమేన కురుంన్దచూర్ణేన వా వస్త్రం సంయూహ్య యత్ పరిమృద్నన్తి తత్ పరిమర్దనమ్. తేన సౌవర్ణరాజతాని భాణ్డాని క్షీయన్తే. న చైషాం కించిదవరుగ్ణం భవతి.

వ్యా. తయారైన వస్తువులను పరీక్షించడంలోను, పాత వస్తువులను బాగుచేయడంలోను పరికుట్టనం, ఛేదించడం, ఉల్లేఖనం, మర్దనం అనే నాలుగు హరణోపాయాలు ఉన్నాయి. పైన ఉన్న ఆచ్ఛాదనాన్ని(పై పొరను) పరీక్షించడం అనే వంకచేత చిన్న గుటికను గాని, చిన్న తీగవంటిదానిని గాని, ఒక పొరను గాని క్రిందికి జారండవడం 'పరికుట్టనం'.

రెండు రెట్లు పీఠబంధం (వాస్తుకం) ఉన్న వస్తువుల రూపంలో సీసం రేకు ఉంచి మధ్య నున్న బంగారం తీసివేయడం 'అవచ్ఛేదనం'. ఘనరూపంలో ఉన్న వస్తువులను ఏదైన వాడియైన సాధనంతో గీయడం 'ఉల్లేఖనం'. హరితాళం, మణిశిల, హింగులకం - ంటి చూర్ణంతో కాని, కురుందం అనే ఒకానొక రాతి చూర్ణంతో కాని వస్త్రాన్ని పూసి (ఈ చూర్ణాలలో వస్త్రం ఒత్తుతూ) గట్టిగా వస్తువును ఆ వస్త్రంతో రాయడం "పరిమర్దనం". ఇలా చేయడంచేత బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు అరిగిపోతాయి. దీనివల్ల వస్తువులు ఏం చెడిపోవు.

మూ. 1. భగ్నఖణ్డఘృష్టానాం సయూహ్యానాం సదృశేనానుమానం కుర్యాత్ - అవలేప్యానాం యావదుత్పాటితం తావదుత్పాట్యానుమానం కుర్యాత్. ంరూపాణాం వా. తాపన ముదకపేషణం చ బహుశః కుర్యాత్.

2. అవక్షేపః, ప్రతిమానమ్, అగ్నిః, గణ్డికా, భాణ్డికాధికరణీ, పిఞ్ఛః, సూత్రమ్, చేల్లం, బోల్లనం, శిరా, ఉత్సఙ్గః, మక్షికా, స్వకాయేక్షా, దృతిః, ఉదకశరావమ్, అగ్నిష్ఠఇతి కాచం ద్యాత్.

3. రాజతానాం స్రం, మలగ్రాహి, పరుషం, ప్రస్తీతం, వర్ణం వా దుష్టఇతి ద్యాత్.

వ్యా. 1. వరి కుట్టనం చేసి రగగొట్టబడినం, అవచ్ఛేదనంచేత అపహరించబడినం, ఉల్లేఖన- పరిమర్దనాలచేత అపహరించబడినం అయిన సంయూహ్యాల (రేకు అతికిన వస్తువుల)లోని పోయిన పదార్థం ప్రమాణాన్ని (అలాంటి ఇతరవస్తువుల ప్రమాణాన్ని పట్టి) ఊహించాలి. అవలేప్యాలైన (పూత పూసిన) వస్తువుల్లో ఎంత అపహరించబడిందో తెలుసుకొనడానికి శిల్పి ఎంత భాగం ఊడదీశాడో అంత భాగం ఊడదీసి దానిని పట్టి ఊహించాలి. అలాగే రంగు మారిపోయిన వస్తువుల షయంలో కూడ. వస్తువులను పరీక్షించడానికి అనేక పర్యాయములు కాల్చి యాసిడ్ నీళ్లలో నానబెట్టాలి.

2. అవక్షేపం (హస్తలాఘవంచేత అపహరించడ), తూకపు రాళ్లు, రాతిదిమ్మ, చెత్తబుట్ట పెట్టే దాని ఆధారం (భాండికాధికరణీ), నెమలిపింఛం, సూత్రం, వస్త్రం, మాటలలో మరిపించడం (బోల్లనం), తల, ఒడి, ఈగ(ఈగలు తోలుకుంటున్నట్లు చిన్న ముక్కలు దూరంగా సిరివేయడం), తన శరీరం కేసి చూసుకుంటూ ఉండడం, తోలుతిత్తి, నీళ్ల మూకుడు, అగ్నిలో వేసి ఉంచిన అశుద్ధమైన పదార్థం - ఇవన్నీ కాచం అనగా అపహరణోపాయం అని తెలుసుకోవాలి.

1. వెండివస్తువులలో దుర్గంధం గలది, మలినంగా ఉండేది (నల్లబడేది), పరుష స్పర్శ గలది, కఠినమైనది, మంచి రంగు లేనిది దుష్ట మని గ్రహించాలి.

శ్లో. ఏవం నవం చ జీర్ణం చ రూపం చాపి భాణ్డకమ్,
పరీక్షేతాత్యయం చైషాం యథోద్దిష్టం ప్రకల్పయేత్.

ఇతి కౌటలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే చతుర్దశోధ్యాయః, శిఖాయాం సౌవర్ణికప్రచారః, ఆదితః పఞ్చత్రింశః.

వ్యా. సౌవర్ణికుడు కొత్తదీ, పాతదీ, రంగు చెడినదీ అయిన వస్తువును ఈ ధంగా పరీక్షించాలి. టికి చెప్పిన ధంగా నష్టపరిహారం ఏర్పరచాలి.

"బాలానందిని" అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో, శిఖలో సౌవర్ణిక ప్రచారం అనే పద్నాల్గవ అధ్యాయం, ప్రారంభంనుంచి ముప్పైఐదవ అధ్యాయం సమాప్తం.

113

అథ పఞ్చదశోధ్యాయః

త్రయస్త్రింశం ప్రకరణమ్ - కోష్ఠాగారాధ్యక్షః (ధవస్తువులను నిలవ ఉంచే స్థానం అధ్యక్షుడు)

మూ. 1. కోష్ఠాగారాధ్యక్షః సీతా- రాష్ట్ర-క్రయిము-పరివర్తక-ప్రాత్యక- అపత్యక - సింహనికాన్యజా-వ్యయప్రత్యాయోపస్థానాని ఉపలభేత.

2. సీతాధ్యక్షోపనీతః సస్యవర్ణకః సీతా.

3. పిణ్డకరః, షడ్భాగః, సేనాభక్తమ్, బలిః, కరః, ఉత్సఙ్గః, పార్శ్వమ్, పారిహీణికమ్, ఔపాయనికమ్, కౌష్ఠేయకం చ రాష్ట్రమ్.

4. ధాన్యమూల్యం, కోశనిర్హారః, ప్రయోగప్రత్యాదానం చ క్రయినమ్.

5. సస్యవర్ణానా మర్ఘాన్తరేణ ◌నిమయః పరివర్తకః.

6. సస్యయాచన మన్యతః ప్రా◌ుత్యకమ్.

7. తదేవ ప్రతిదానార్థమ్ ఆప◌ుత్యకమ్.

8. కుట్టకరోచకసక్తుశుక్తపిష్టకర్మ తజ్జీవనేషు తైలపీడనమ్ ఔరభ్రచాక్రికేషు ఇక్షూణాం చ క్షారకర్మ సింహనికా.

9. నష్టప్రస్మృతాదిరన్యజాతః.

10. ◌క్షేపవ్యాధితాన్తరారమ్భశేషం చ వ్యయప్రత్యాయః.

11. తులామానాన్తరం హస్తపూరణమ్ ఉత్కరః, వ్యాజీ, పర్యుషితమ్, పార్జితం చ ఉపస్థాన◌ుతి.

వ్యా. 1. కోష్ఠాగారాధ్యక్షుడు (◌◌ధ వస్తువులను సంగ్రహించి నిలవచేసే స్థానం కోష్ఠాగారం; దాని అధ్యక్షుడు. Superintendent of the magazine) సీత, రాష్ట్రం, క్రయిమం, పరివర్తకం, ప్రా◌ుత్యకం, అప◌ుత్యకం, సింహనిక, అన్యజాతం, వ్యయప్రత్యాయం, ఉపస్థానం - ◌టిని గూర్చి పరిశీలనాపూర్వకంగా తెలుసుకోవాలి.

2. సీతాధ్యక్షుడు (ధాన్యరూపమైన పన్ను వసూలు చేసే అధికారి) కోష్ఠాగారానికి తీసికొని వచ్చిన ◌◌ధ సస్య జాతులు 'సీత'.

3. గ్రామాదులనుండి సామూహికంగా వసూలు చేయవలసిన పన్ను, ఆ యా ప్రాంతాలలో వసూలు చేయవలసిన ఆరవ వంతు సస్యాదికం, సైన్యం కొరకు ఏర్పరచే బత్తెం, కొన్ని ప్రదేశాలనుండి నిశ్చిత రూపంలో వసూలు చేయవలసిన పదవ వంతు, ఇరవైయవ వంతు మొదలైన సస్యాదిభాగం(బలి), ఫలవృక్షాదులకు సంబంధించిన రాజు కీయవలసిన భాగం (కరం), రాజుకు పుత్రజన్మాద్యుత్సవ సమయాదులలో పౌరులు, జానపదులు అందించే తేనె మొదలైన వస్తువులు (ఉత్సంగం), మామూలుగా వసూలు చేసి దానికంటే అధికంగా వసూలు చేసిన పన్ను (పార్శ్వమ్), చతుష్పాదాదుల ద్వారా కలిగిన సస్యనాశానికి పరిహారం (పారిహీణికం), రాజుకు ఉపాయనంగా సమర్పించే పట్టుబట్టలు మొదలైన◌ (ఔపాయనికం), రాజు నిర్మించిన చెరువులు, ఉద్యానవనాలు మొదలైనవాటినుండి లభించేది (కౌష్ఠేయకం) - ◌టికి 'రాష్ట్రం' అని పేరు. అనగా ఇది రాష్ట్రంలో లభించే పన్ను.



4. ధాన్యం అమ్మగా వచ్చిన సొమ్ము, సొమ్ము వెచ్చించి ధాన్యం కొనుగోలు, ఇతరులకు ఇచ్చిన దానిని వడ్డీతో సహా వసూలు చేయడం ఈ మూడింటికీ 'క్రయిమం' అని పేరు.

5. సస్య జాతులకు చెందినవాటిలో ఒక రకం ధాన్యం ఇచ్చి దానికి బదులు మరొక రకం ధాన్యం తీసుకొనడం 'పరివర్తకం'.

6. ఇతరుల నుండి యాచించి సస్యం తీసుకొనడం 'ప్రా◌ుత్యకం'. ఇది తిరిగి ఇవ్వవలసిన పని ఉండదు.

7. తిరిగి ఇస్తానని చెప్పి ఆ ◌ధంగా అప్పుగా తీసుకొనడం 'ఆప◌ుత్యకం'.

8. దంచడం, పైరులు ఒలవడం, (తిరుగలిలో) ◌సరడం, మాదకద్రవ్యాలు తయారుచేయడం, పిండి తయారుచేయడం అనే వాటిని జీవనాధారంగా చేసుకొని జీ◌ంచేవాళ్లచేత ఆ పనులు చేయించడం, గొఱ్ఱెల

కాపర్లచేత, గానుగలు త్రిప్పేవాళ్లచేత నూనె తీయించడం, చెరుకు రసం తీయించి వండించడం మొదలైనది 'సింహనిక'.

9. నష్టమైనది, మరచిపోయినది మొదలైనది 'అన్యజాతం'.

10. సైన్యంకోసం పంపినదానిలోను, వ్యాధితులకు చికిత్స చేయడంకోసం పంపిన ద్రవ్యంలోను ఖర్చుపెట్టగా ◌గిలినది 'వ్యయప్రత్యాయం.'

11. తూకంలోను కొలతలలోను వచ్చిన తేడాలు, కుంచం మొదలైనవాటిలో ఎక్కువగా పట్టేటట్లు చేతితో నింపడం, ధాన్యాదుల రాశి, వ్యాజి (కొసరుగా తీసికొన్న ద్రవ్యం) గడచిన సంవత్సరానికి చెందిన నిలవ వస్తువులు, తన నేర్పుచేత సంపాదించిన పుష్పతాంబూలాదికం -◌టికి 'ఉపస్థానం' అని పేరు.

మూ. 1. ధాన్యస్నేహక్షారలవణానామ్.
2. ధాన్యకల్పం సీతాధ్యక్షేవక్ష్యామః. సర్పిస్తైలవసామజ్జానః స్నేహాః.
3. ఫాణితగుడమత్స్యణ్డికాఖణ్డశర్కరాః క్షారవర్గః.
4. సైన్ధవసాముద్ర◌డయవక్షారసౌవర్చలోద్భేదజాః లవణవర్గః.
5. క్షౌద్రం మార్ద్వీకం చ మధు.
6. ఇక్షురసగులమధుఫాణితజామ్బవపనసానామన్యతమో మేష శృఙ్గీపిప్పలీక్వాథాభిషుతో మాసికః, షాణ్మాసికః, సాంవత్సరికో వా చిద్భిటోర్వారుకేక్షుకాణ్డామ్రఫలామలకావసుతః శుద్ధో వా శుక్తవర్గః.
7. వృక్షామ్లకర మర్దామ్ర◌దలామలకమాతులుఙ్గ కోలబదర సౌ◌రకషరూషకాదిః ఫలామ్లవర్గః.
8. దధిధాన్యామ్లాదిర్ద్రవామ్లవర్గః.
9. పిప్పలీమరిచశృఙ్గివేరాజీకిరాతతిక్తగౌరసర్షపకుస్తుమ్బురు చోరకదమనకమరువక శిగ్రుకాణ్డాదిః కటువర్గః.
10. శుష్కమత్స్యమాంసకన్దమూలఫలశాకాది చ శాకవర్గః.

వ్యా. 1. ఇటుపైన ధాన్యం, స్నేహాలు, క్షారాలు, లవణాలు ◌టిని గూర్చి చెప్పబడుచున్నది.

2. ధాన్యాలకు సంబంధించిన ◌ధానం సీమాధ్యక్షాధ్యాయంలో చెప్పగలం. నెయ్యి, తైలం, వస, మజ్జ(ఎముకలలోను మాంసంలోను ఉండే గుజ్జు) - ఇ◌ స్నేహాలు.

3. ఫాణితం (మొలాసిస్) , బెల్లం, మత్స్యండిక (బెల్లానికీ, ఖండశర్కరకీ మధ్య అవస్థ) ఖండశర్కర (పటికబెల్లం) ఇ◌ క్షారవర్గం.

4. సైంధవ లవణం, సముద్రలవణం, ◌డలవణం యవక్షారం (సాల్ట్ పీటర్) సౌవర్చలం చపటిభూ◌నుంచి తీసినది - ఇ◌ లవణవర్గం.

5. తేనెటీగలు సేకరించినది, ద్రాక్షపళ్లనుంచి తీసినది అని మధువు రెండు రకాలు.

6. చెరుకురసం, గులం (బెల్లం), మధువు, పాణితం, నేరేడుపళ్ల రసం, పనసపళ్ల రసం-◌టిలో ఏదైన ఒకదానిలో మేషశృంగి-పిప్పిళ్లు వేసి మరగపెట్టి చేసిన క్వాథంతో కలిపి తయారుచేసిన మాదకద్రవ్యం మాసం నిలవ ఉన్నది, ఆరు మాసాలు నిలవ ఉన్నది, సంవత్సరం నిలవ ఉన్నది అని మూడు ◌ధాలుగా ఉంటుంది. దీనిలోనే చిద్భిటం (తీయని దోస), వగరు దోస, చెరుకుకణ్జు, మా◌డిపండ్లు, ఉసిరికాయలు - ◌టి రసంతో కలిపి కాని, కలపకుండా గాని తయారుచేయవచ్చు. ఇది శుక్తవర్గం.

7. చింత, కరమర్దం, మా◌డి, ◌దలం (అనాస), ఉసిరి, మాదీఫలం, ఒక రకం రేగి, రేగి, కష( ం)రూషకం మొదలైనది ఫలామ్లవర్గం (పుల్లని పండ్లు).

8. పెరుగు ధాన్యామ్లం (కడుగు) మొదలైనవి ద్రవామ్లవర్గం.

9. పిప్పిళ్లు, మిరియం, అల్లం, జీలకఱ్ఱ, కిరాతతిక్తం అనే ఓషధి, తెల్ల ఆవాలు, కొత్తిమ్మిరి, చోరకం, దమనకం, మరువకం, ములక్కాడ మొదలైనది కటుకవర్గం.

10. ఎండిన చేపలు, ఎండిన మాంసం, దుంపలు, మూలాలు, ఫలాలు, శాకాలు, మొదలైనవి శాకవర్గం.

మూ. 1. తతోఽర్ధమాపదర్థం జానపదానాం స్థాపయేత్. అర్ధము పయుఞ్జీత. నవేన చానవం శోధయేత్.

2. క్షుణ్ణఘృష్టపిష్టభృష్టానామార్ద్రశుష్కసిద్ధానాం చ ధాన్యానాం వృద్ధి క్షయప్రమాణాని ప్రత్యక్షీకుర్వీత.

3. కోద్రవవ్రీహీణామర్ధం సారః, శాలీనామష్టభాగోనః, త్రిభాగోనః వరకాణామ్. ప్రియఙ్గూణామర్ధం సారః నవభాగవృద్ధిశ్చ. ఉదారకస్తుల్యః. యవాః గోధూమాశ్చ క్షుణ్ణాః.

4. తిలాః, యవాః, ముద్గమాషాశ్చ ఘృష్టాః పఞ్చభాగవృద్ధిః గోధూమః సక్తవశ్చ. పాదోనాకలాయచమసీ. ముద్గమాషాణామర్ధపాదోనా. శైమ్బ్యానామర్ధం సారః. త్రిభాగోనో మసూరాణామ్.



వ్యా. 1. కోష్ఠాగారానికి చేరిన సరుకులో సగం దేశంలో దుర్భిక్షాద్యాపదలు వస్తే ఆదుకోవడానికి జాగర్తచేసి ఉంచాలి. ఒక సగమే ఉపయోగించాలి. క్రొత్త సరుకుతో పాత సరుకును శోధించాలి. పాతది తీసివేసి దాని స్థానంలో క్రొత్తది చేర్చాలి అని అర్థం.

2. దంచినవి, బాగా నలిపినవి, పిండి చేసినవి, వేయించినవి, తడివి, ఎండినవి, వండి తినడానికి సిద్ధంగా ఉన్నవి - ఈ ఏడు రకాల ధాన్యాలలో ఎప్పుడు అవి (ప్రమాణాదులలో) పెరుగుతాయో, తరుగుతాయో, ఎప్పుడు ఏ ప్రమాణం ఉంటుందో కోష్ఠాగారాధ్యక్షుడు స్వయంగా చూచి తెలుసుకొని ఉండాలి.

3. కొఱ్ఱలలోను, వరిధాన్యంలోను సారం సగం ఉంటుంది. అనగా రెండు కుంచాల ధాన్యానికి ఒక కుంచం బియ్యం వస్తాయని అర్థం. శాలిధాన్యంలో సగమూ ఎనిమిదవవంతు తగ్గుదలా ఉంటుంది. అనగా ఎనిమిది కుంచాల శాలిధాన్యానికి మూడు కుంచాలు బియ్యం వస్తాయి. వరకలకి మూడవవంతు తగ్గుతుంది. అనగా మూడు కుంచాల వరకలకి రెండు కుంచాల బియ్యం వస్తాయి. ప్రియంగువులకు సగం సారం ఉంటుంది; తొమ్మిదవ వంతు పెరుగుతుంది. అనగా ఎనిమిది కుంచాలకి ఐదు కుంచాల బియ్యం వస్తాయి.

ఎండిన వాటిని దంపిస్తే సగం సారం, తడిపితే తొమ్మిదవవంతు పెరుగుదల అని అర్థం. ఉదాకధాన్యం కూడా దంచినా దంచనప్పుడు ఎంత ప్రమాణమో అంతే ఉంటుంది. యవలు, గోధుమలు దంపించినా కూడ ప్రమాణంలో మార్పు ఉండదు.

4. తిలలు, యవలు, పెసలు, మినుములు, నలకొట్టినా (పప్పు చేసినా కూడ) ప్రమాణంలో మార్పు ఉండదు, గోధుమలు నలగకొట్టినా, యవలు వేయించి పిండి చేసినా ఐదవ వంతు ప్రమాణం పెరుగుతుంది. కలాయం (ఒకరకం శనగ) పిండి (చమసీ) నాల్గవవంతు తగ్గుతుంది. (నాలుగు కుంచాలు కలాయం పిండి చేస్తే మూడు కుంచాలు అవుతుంది). పెసలు, మినుములు, పిండి చేయిస్తే ఎనిమిదవ వంతు తగ్గుతుంది. శైలబాల (ఉలవలు మొదలైనవాటిలో) సారం సగమే ఉంటుంది. మసూరాలలో (ఒకరకం శనగలు) మూడవ వంతు తగ్గుతుంది.

మూ. 1. పిష్టమామం కుల్మాషశ్చాధ్యర్ధగుణః. ద్విగుణో యావకః. పులాకః పిష్టం చ సిద్ధమ్.

2. కోద్రవవరకోదారకప్రియఙ్గూణాం త్రిగుణమన్నం చతుర్గుణం వ్రీహీణామ్. పఞ్చగుణం శాలీనామ్. తిమితమపరాన్నం ద్విగుణమర్ధాధికం విరూఢానామ్.

3. పఞ్చభాగవృద్ధిఃభృష్టానామ్. కలాయో ద్విగుణః, లాజాఃభరుజాశ్చ.

వ్యా. 1. గోధుమలు మొదలైనవాటి పచ్చి (తడిగా ఉన్న)పిండి, ఉడికించిన పెసలు, మినుములు మొదలైనవాటి ప్రమాణమూ కూడా సగం పెరుగుతుంది. (నాలుగు) కుడుబాలు ఆరు కుడుబాలు అవుతాయి. పొట్టు తీసివేసిన యవల చూర్ణం రెట్టింపు అవుతుంది. ఉడికించిన పులాకలు (పై పైన పొట్టుతీసిన తండుబాలు) గోధూమచూర్ణాదికం ఉడికిస్తే రెట్టింపు అవుతాయి.

2. కోద్రవాలు (కొఱ్ఱలు), వరకలు, ఉదారకలు, ప్రియంగువులు వండితే మూడు రెట్ల అన్నం తయారవుతుంది. వరి బియ్యం ఉడికిస్తే నాలుగు రెట్ల అన్నం తయారవుతుంది. శాలి ధాన్యం (అడవులలో పండే ఒక రకం వరి) వండితే ఐదు రెట్ల అన్నం తయారవుతుంది. తడిపిన అపరాన్నం, అనగా శనగలు మొదలైనవాటి అన్నం రెండు రెట్లు అవుతుంది. అంకురించిన (పూర్తిగా ముదరని) శనగలు మొదలైన వాటి అన్నం సగం అధికం అవుతుంది.

3. గోధుమాదులు వేయిస్తే ఐదవ వంతు ప్రమాణం పెరుగుతుంది. కలాయం (ఒక రకం శనగ) వేయిస్తే రెట్టింపు అవుతుంది. బియ్యం, యవలూ వేయిస్తే రెట్టింపు అవుతాయి.

మూ. 1. షట్కం తైలమతసీనామ్. నిమ్బకుశామ్రకపిత్థాదీనాం పఞ్చభాగః. చతుర్భాగికాః తిలకుసుమ్భమధూకేఙ్గుదీస్నేహాః.

2. కార్పాసక్షౌమాణాం పఞ్చపలే పలసూత్రమ్.

వ్యా. 1. అవిసిగింజలనుంచి ఆరవ వంతు, వేప, కుశ, మామిడి, వెలగ గింజల నుండి ఐదవ వంతు, నువ్వుల నుండి, కుసుంభ బీజాలనుండి మధూక బీజాలనుండి, గారకాయల నుండి నాల్గవ వంతు నూనె లభిస్తుంది.

2. ఐదు పలాల పత్తికి, క్షౌమానికి (ఒక రకమైన మొక్కల బెరడు ) ఒక పలం దారం లభిస్తుంది.

మూ. పఞ్చద్రోణే శాలీనాం ద్వాదశాఢకం తణ్డులానాం కలభభోజనమ్, ఏకాదశకం వ్యాలానాం, దశకమౌపవాహ్యానాం, నవకం సాంనాహ్యానాం, అష్టకం పత్తీనాం, సప్తకం ముఖ్యానాం, షట్కం దేవీకుమారాణాం, పఞ్చకం రాజ్ఞామ్, అఖణ్డపరిశుద్ధానాం వా తణ్డులానాం ప్రస్థః.

వ్యా. ఒక ద్రోణం (ఇరవై ఆఢకాలు) శాలిధ్యానం నుంచి పొట్టు, నూకలు, మొదలైనవి తక్కువ తీయడం, కొంచెం ఎక్కువ తీయడం - అలాంటి తేడాలను పట్టి పన్నెండు ఆఢకాలు, పదకొండు ఆఢకాలు, పది ఆఢకాలు - ఈ మొదలైన రీతిలో బియ్యం వస్తాయి. పూర్తిగా బాగు చేసినట్లయితే ఐదు ఆఢకాల బియ్యం లభిస్తాయి. ఆ విధమైన బియ్యం ఎవరికి ఎలాంటివి ఇవ్వాలో చెపుతున్నాడు. ఈ నాటి భాషలో చెప్పాలంటే పన్నెండవ నంబరు బియ్యం, పదకొండవ నంబరు బియ్యం ఇత్యాదివిధంగా చెప్పవచ్చు.

చిన్న ఏనుగుల (ఏనుగు పిల్లల) ఆహారానికి 12 వ నంబరు బియ్యం, దుష్టమైన (అదుపులో ఉండని) ఏనుగులకి 11 వ నంబరు బియ్యం, సవారీ ఏనుగులకి 10 వ నంబరు బియ్యం, యుద్ధంలో ఉపయోగించే ఏనుగులకు 9వ నంబరు బియ్యం, కాలిబంటులకు 8వ నంబరు బియ్యం, ప్రధానులైన భటులకు 7వ నంబరు బియ్యం, రాణులకు, రాజపుత్రులకు 6వ నంబరు బియ్యం, రాజులకు 5వ నంబరు బియ్యం సరఫరా చెయ్యాలి. లేదా రాజులకు ఇరవై

ఆఢకాల ధాన్యం నుంచి ఒక ప్రస్థం వచ్చేటట్లు తీసిన ముక్క విరగని పరిశుద్ధమైన తండులాలు వినియోగించాలి.

మూ. 1. చతుర్భాగః సూపః, సూపషోడశో లవణాంశః, చతుర్భాగః సర్పిషః తైలస్య వా, ఏకమార్యభక్తమ్. ప్రస్థషడ్భాగః సూపః, అర్ధస్నేహమ వరాణామ్. పాదోనం స్త్రీణామ్. అర్ధం బాలానామ్.

2. మాంసపలంశత్యా స్నేహార్ధకుడువః, పలికో లవణస్యాంశః, క్షారపలయోగః, ద్విధరణికః కటుకయోగః, దధ్నశ్చార్ధప్రస్థః.

3. తేనోత్తరం వ్యాఖ్యాతమ్, శాకానామధ్యర్ధగుణః, శుష్కాణాం ద్విగుణః. స చైవ యోగః.

వ్యా. (ఒక ప్రస్థం బియ్యం) ఒక ప్రస్థంలో నాల్గవభాగం సూపం (పప్పు దినుసులు), సూపంలో పదహారవ భాగం ఉప్పు, దానిలో నాల్గవ భాగం నెయ్యి లేదా తైలం - ఇది ఆర్యునికి (మధ్యమ ప్రతిపత్తి అనగా మధ్యరకం స్టాటస్ కలవానికి) భోజనం. తక్కువ ప్రతిపత్తి (Status) కలవాళ్ల భోజనం - పస్థంలో ఆరవ వంతు సూపం, దానిలో సగం తైలం- ఆహారం. ఆర్య స్త్రీలకు పురుషుల ఆహారంలో నాల్గవవంతు తక్కువ. బాలులకు అనగా ఆర్యబాలురకు, అవరబాలురకు ఆ పురుషుల ఆహారంలో సగం.

2. మాంసాన్ని సంస్కరించడానికి - ఇరవై పలాల మాంసానికి అర్ధకుడుబం (ప్రస్థంలో ఎనిదవ వంతు కుడుబం; పదహారవ వంతు అర్ధకుడుబం) నూనె, లవణం ఒక పలం, లవణం లేకపోతే ఒక పలం సువర్చికా - యవక్షారాదికం, రెండు ధరణుల ప్రమాణం గల పిప్పళ్లు, రియాలు, ఇంగువ మొదలైన మషాలాలు, ప్రస్థంలో సగం పెరుగు చేర్చాలి - (ఇం చేర్చి మాంసం వండాలి).

3. ముప్పై పలాల మాంసం, అంతకంటే ఎక్కువ మాంసం వండడానికి గిలిన సరుకుల ప్రమాణం ఈ పాళ్లలోనే పెంచుకుంటూ పోవాలి. శాకాలకి పైన చెప్పిన సరుకులన్నీ సగం పెంచి ఉపయోగించాలి. ఎండిన మాంసం, శాకం మొదలైనవాటికి ఆ సరుకులు పైన చెప్పిన ప్రమాణాలకి రెట్టింపు ప్రమాణాలలో చేర్చాలి.

మూ. 1. హస్త్యశ్వయోః తదధ్యక్షే ధాప్రమాణం వక్ష్యామః. బలీవర్దానాం మాషద్రోణం, యవానాం వా పులాకః. శేషమశ్వంధానమ్. శేషో ఘాణపిణ్యాకతులాకణకుణ్డకం, దశాఢకం వా.

2. ద్విగుణం మహిషోష్ట్రాణామ్. అర్ధద్రోణం ఖరపృషతరోహితానామ్. ఆఢకమేణకురఙ్గాణామ్. అర్ధాఢకమజైలకవరాహాణాం ద్విగుణం వా కణకుణ్డకమ్. ప్రస్థౌదనః శునామ్. హంసక్రౌఞ్చమయూరాహాణామ్ అర్ధప్రస్థః శేషాణామ్ అతః

మృగపశుపక్షివ్యాలానామేకభక్తానుమానం గ్రాహయేత్.



వ్యా. 1. ఏనుగులకీ, అశ్వాలకీ ఇవ్వవలసిన ఆహారాన్ని గూర్చి గజాధ్యక్ష - అశ్వాధ్యక్ష ప్రకరణాలలో చెపుతాం. ఎద్దులకు ఒక ద్రోణం నుములు లేదా యవల తౌడు ఒక ద్రోణం ఇవ్వాలి. గిలినది అశ్వాలకి చెప్పినట్లే. టికి మాత్రమే ఇచ్చే ఆహారంలో శేషం ఏమనగా - ఒక తుల(నూరు పలాలు) లేదా పది అఢకాల బియ్యం నూకల జావ ఇవ్వాలి.

2. దున్నపోతులకీ, ఒంటెలకీ, దీనికి రెట్టింపు ఆహారంగా ఇవ్వాలి. గాడిదలకీ, చుక్కల లేళ్లకి, రోహితాలనే ఎఱ్ఱ లేళ్లకీ సగం ద్రోణం ప్రమాణంలో మాషాదులు ఇవ్వాలి. ఏణాలు, కురంగాలు అనే లేళ్లకి ఒక ఆఢకం ఇవ్వాలి.

మేకలకి, గొఱ్ఱెలకి, పందులకీ ఆఢకంలో సగం (రెండు ప్రస్థాలు) లేదా ఒక ఆఢకం బియ్యపు నూక గంజి ఇవ్వాలి. కుక్కలకి ఒక ప్రస్థం ప్రమాణం గల అన్నం ఇవ్వాలి. హంసలకి, క్రౌంచ పక్షులకి, నెమళ్లకీ ప్రస్థంలో సగం అన్నం

ఇవ్వాలి. ఇం కాక ుగిలిన మృగాలకి, పశువులకు, పక్షులకు, క్రూరమృగాలకు, అం ఎంత ఆహారం తినగలుగుతాయో దాన్ని పట్టి ఉజ్జాయింపు చేసి ఆహారం ఇవ్వాలి.

మూ. అఙ్గారాం స్తుషాన్ లోహకర్మాన్తభిత్తిలేప్యానాం హారయేత్. కణికాః దాసకర్మకరసూపకారాణామ్. అతోఽన్యత్ ఔదనికాపూపికేభ్యః ప్రయచ్ఛేత్.

2. తులామానభాణ్డం రోచనీదృషన్ముసలోలూఖల కుట్టకరోచకయన్త్ర పత్రకశూర్పచాలనికాకణ్డోలీపిటకసంమార్జన్యశ్చ ఉపకరణాని.

3. మార్జకారక్షకధారకమాయకమాపదాయక దాపక శలాకాప్రతి గ్రాహక దాసకర్మకరవర్గశ్చ ంష్టిః.

4. శ్లో. ఉచ్చైర్ధాన్యస్య నిక్షేపో మూతాః క్షారస్య సంహతాః,

మృత్కాష్ఠకోష్ఠాః స్నేహస్య పృథిం లవణస్య చ

ఇతి కౌటలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే పఞ్చదశోఽధ్యాయః
కోష్ఠాగారాధ్యక్షః; ఆదితః షట్త్రింశః

వ్యా. 1. బొగ్గులు, ఊక- ంటిని లోహకారులకు, గోడల పైపూతలు వేసేవాళ్లకి పంపించాలి. నూకలు దాసులకీ, కర్మకారులకీ, సూపకారులకు (గంజి మొదలైనం వండేవాళ్లకి) వాళ్ల ఆహారం కోసం ఇవ్వాలి. ుగిలిన సరుకు అన్నం వండే వంటవాళ్లకీ, అపూపాలు (కేక్స్) తయారుచేసే వాళ్లకీ (అం తయారుచేయడం కొరకు) ఇవ్వాలి.

2. తూకాలు వేసే సామాగ్రి (తులా భాండం) కొలతలు వేసే సామగ్రి (మానభాండం), తిరగళ్లు(రోచనీ), నూరుకొనే సన్నికెలలు(దృషత్), రోకళ్లు, రోళ్లు, కుట్టకయంత్రం (ఒంటెమెడ ఆకారంలో ఉండే యంత్రం; బియ్యం మొదలైనం పిండిచేయడానికి ఉపయోగించేది), రోచకయంత్రం (నలగకొట్టే యంత్రం; దీనిని మనుష్యులు కాని, ఎద్దులు కాని, జలధారగాని నడిపిస్తాయి), పత్రకం (ధాన్యాదుల్ని ఇటూ అటూ చిమ్మే కర్రతో చేసిన సాధనం), చాట, జల్లెడ, వెదురు బుట్టలు (కండోలీ) పెట్టెలు (పిటక), చీపుళ్లు - ఇవన్నీ

సమకూర్చుకొనవలసిన సాధనాలు.

3. తుడిచేవాడు (మార్జక), ఆరక్షకుడు (కోష్ఠాగారాన్ని రక్షించే వాచ్‌మాన్), దారకుడు (తూకాలు తూచేవాడు), మాపకుడు (కొలతలు కొలిచేవాడు), దాయకుడు (సరుకులు ఇచ్చేవాడు - డెలివరీ చేసేవాడు), దాపకుడు (దాయకులంద అధికారి - ఇప్పించేవాడు),

శలాకా ప్రతి గ్రాహకుడు (తూచిన లేదా కొలిచిన సామానులు తీసికొనేవాడు గ.శా.) లెక్కలు చూచేవాడు - అక్కౌంటెంటు - కాంగ్లే.), దాసుడు (ధనం ఇచ్చి కొన్నవాడు; ఆ జీంతాంతం పని చేయవలసినవాడు) కర్మకరులు (తాత్కాలికంగా జీతానికి కుదిరిన పనివాళ్లు) ంళ్లందరూ 'ంష్టి' అనగా రాజభృత్యులు.

ధాన్యాన్ని నిలవచేయడానికి భూుి స్పర్శ లేని ఉన్నత స్థానాలు ఉపయోగించాలి. బెల్లం మొదలైన క్షారాలను నిలవచేయడానికి గట్టిగా బిగించి కట్టిన తృణాదులతో చేసిన బంధనాలు ఏర్పరచాలి. నెయ్యి, నూనెలు మొదలైన స్నేహద్రవ్యాలను నిలవచేయడానికి మట్టితోనూ, కఱ్ఱతోనూ తయారు చేసిన పాత్రలు ఉపయోగించాలి. లవణం భూుిలో పాతిపెట్టి సంరక్షించాలి.

'బాలానందిని' అను కౌటలీయార్థ శాస్త్రాంధ్ర వ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో కోష్ఠాగారాధ్యక్షుణ్ణి గూర్చిన పదిహేనవ అధ్యాయం, మొదటినుంచి ముప్పై ఆరవ అధ్యాయం సమాప్తం.

అథ షోడశో౽ధ్యాయః
చతుస్త్రింశం ప్రకరణమ్ - పణ్యాధ్యక్షః

మూ. 1. పణ్యాధ్యక్షః స్థలజలజానాం నానావిధానాం పణ్యానాం స్థలపథవారిపథోపయాతానాం సారఫల్గ్వర్ఘాన్తరం ప్రియాప్రియతాం చ విద్యాత్. తథా విక్షేపసంక్షేపక్రయవిక్రయప్రయోగకాలాన్.

2. యచ్చ పణ్యం ప్రచురం తదేకీకృత్య అర్ఘమారోపయేత్. ప్రాప్తే అర్ఘే వా అర్ఘాన్తరం కారయేత్.

3. స్వభూమిజానాం రాజపణ్యానామ్ ఏకముఖం వ్యవహారం స్థాపయేత్. పరభూమిజానామ్ అనేకముఖమ్. ఉభయం చ ప్రజానామను గ్రహేణ విక్రాపయేత్. స్థూలమపి చ లాభం ప్రజానామ్ ఔపకారికం వారయేత్. అజస్రపణ్యానాం కాలోపరోధం సంకులదోషం వా నోత్పాదయేత్.

118

వ్యా. 1. పణ్యాధ్యక్షుడు, (అమ్మదగిన రాజద్రవ్యానికి 'పణ్యం' అని పేరు. అలా అమ్మే శాఖకు అధ్యక్షుడు, నేలమీద పుట్టినవి, జలంలో పుట్టినవి అయిన పణ్యవస్తువులు స్థలమార్గం ద్వారా, జలమార్గం ద్వారా తన కార్యాలయానికి వచ్చినప్పుడు ఆ పణ్యాలలో ఏవి శ్రేష్ఠమైనవో, ఏవి నాసిరకమైనవో తెలుసుకోవాలి.

వాటి మూల్యంలో తారతమ్యాన్ని ఏవి కొనేవాళ్లకి ప్రియమైనవో (తొందరగా అమ్ముడు పోతాయో) ఏవి అంతగా ప్రియం కానివో (తొందరగా అమ్ముడు పోవో) తెలుసుకోవాలి. అదే విధంగా ఆ సరుకులను ఏ ఏ సమయాలలో వివిధ ప్రదేశాలకు పంపాలో, ఎప్పుడు వాటిని ఉపసంహరించాలో (విత్ డ్రా), ఎప్పుడు కొనాలో, ఎప్పుడు అమ్మాలో - తగిన కాలం కూడా తెలుసుకొని ఉండాలి.

2. చాలా ఎక్కువగా ఉన్న పణ్యాన్ని అంతనీ ఒక చోట చేర్చి దాని ఖరీదు పెంచాలి. అనుకున్న ధర వచ్చిన తరవాత దానికి మరొక మూల్యం నిర్ణయించాలి (తగ్గించాలి).

3. (రాజు) తన రాజ్యంలో పుట్టిన వస్తువుల క్రయ విక్రయ వ్యవహారం ఒక్క చోటినుంచే జరిగేటట్లు చెయ్యాలి. ఇతర రాజ్యాలనుంచి వచ్చినవాటి క్రయ విక్రయ వ్యవహారం అనేక స్థానాల నుంచి నడిపించాలి. రెండు విధాలైన (స్వభూమిజ - పరభూమిజ) పణ్యాన్నీ కూడా ప్రజలకు పీడ కలగకుండా అమ్మించాలి. లాభం అధికంగా లభిస్తుంది కదా అని ప్రజలకు క్లేశం కలిగించే లాభం సంపాదించకూడదు. నిత్యావసర వస్తువుల (పాలు కూరలు మొ. ) విషయంలో కాలోపరోధం (సమయానికి అవి ప్రజలకు అందకుండా చేయడం) గాని, సంకులదోషం (సరుకు నిలవ ఉండగా ఇంకా సరుకు తీసికొని వచ్చి కలపడం) గాని చేయకూడదు.

మూ. 1. బహుముఖం వా రాజపణ్యం వైదేహకాః కృతార్ఘం విక్రీణీరన్. ఛేదానురూపం చ వైధరణం దద్యుః.

2. షోడశభాగో మానవ్యాజీ. వింశతిభాగః తులామానమ్. గణ్య పణ్యానామ్ ఏకాదశభాగః.

3. పరభూమిజం పణ్యమ్ అనుగ్రహేణావాహేత్. నావికసార్థవాహేభ్యశ్చ పరిహారమాయతిక్షమం దద్యాత్. అనభియోగశ్చార్థేషు ఆగన్తూనామన్యత్ర సభ్యోపకారిభ్యః.

వ్యా. 1. వర్తకులు ధర నిర్ణయించిన రాజపణ్యాన్ని వేరు వేరు ప్రదేశాలలో అమ్మవచ్చును. అమ్మిన వస్తువుల ధరలో ఏదైనా నష్టం (భేదం) వస్తే దానికి తగిన వైధరణం (నష్టాన్ని పూరించడం - నష్ట పరిహారం) చెల్లించాలి.

2. కొలిచే వస్తువుల ీద రాజుకు ఇచ్చే వ్యాజి పదహారవ వంతు. (వ్యాజి అనగా అధికంగా ఇవ్వవలసినది - సర్ ఛార్జి అనగా 16 కిలోగ్రాముల సరుకు అ్ముతే ఒక కిలోగ్రామ్ రాజుకు ఇవ్వాలి) తూచి అమ్మేవాటిీద ఇరవైయవ వంతు వ్యాజి. లెక్కపెట్టి అమ్మేవాటిీద

వ్యాజి పదకొండవ భాగం.

3. ఇతర దేశాలలో పండిన సరుకును తెచ్చే వర్తకులకు అంతపాలులు, ఆటంకులు, రాజుకు దగ్గరివాళ్లు- ఇలాంటి వాళ్లనుండి ఏ బాధా కలగకుండా దిగుమతి చేయించుకోవాలి. ఓడలలోను పడవలలోను సరుకు తెచ్చేవాళ్లకి (నాంక), సార్థవాహులకీ (చాలా మంది కలిసి వచ్చే వర్తకులకీ) వాళ్లకి అయిన ఖర్చులకు పరిహారం ఇవ్వాలి. అయితే ఈ పరిహారం భంష్యత్తులో నష్టం కలిగించేదిగా ఉండకూడదు. దేశీయులైన వర్తకుల షయంలో ఎవరూ అభియోగం (కేసులు పెట్టడం) చేయకుండా చూడాలి. అయితే ఆ వర్తకులకు ఉపకారం చేసిన సభ్యులు (సజ్జనులు) వాళ్లీద అభియోగం చేయవలసివస్తే అనుమతించాలి. (స్వదేశీయులైన వర్తక సంఘాలకి చెందినవాళ్లు, వాళ్లకు సంబంధించినవాళ్లు అభియోగం చేస్తే అనుమతించాలి. కాంగ్లే).

మూ. పణ్యాధిష్ఠాతారః పణ్యమూల్యమేకముఖం కాష్ఠద్రోణ్యామ్ ఏకచ్ఛిద్రాపిధానాయాం నిదధ్యుః. అహ్నశ్చాష్టమే భాగే పణ్యాధ్యక్షస్యార్పయేయుః - ఇదం క్రీతమ్, ఇదం శేషంతి. తులామానభాణ్డకం చార్పయేయుః, ఇతి స్వషయే వ్యాఖ్యాతమ్.

వ్యా. రాజపణ్యాన్ని అమ్మే అధికారులు పణ్యం అమ్మగా వచ్చిన మొత్తం మూల్యాన్ని ఒకే రంధ్రం, మూతా ఉన్న కఱ్ఱ పెట్టెలో జాగర్తచెయ్యాలి. ఆ ధనం అంతా పగటి ఎనిదవ భాగంలో (సాయంకాలం) "ఇది అమ్మబడింది; ఇది గిలింది" అని చూపించి పణ్యాధ్యక్షునికి అర్పించాలి. తూకాలు తూచే సామగ్రి కొలతల సామగ్రీ కూడా అతనికి అప్పచెప్పాలి. ఇంతవరకు తన రాజ్యంలో లభించే పణ్యం షయంలో చెప్పబడింది.

మూ. పరషయే తు-పణ్యప్రతిపణ్యయోః అర్ఘం మూల్యం చ ఆగమయ్య శుల్కవర్తన్యాతివాహికగుల్మతరదేయభక్తభాటకవ్యయశుద్ధము దయం పశ్యేత్. అసత్యుదయే భాణ్డనిర్వహణేన పణ్యప్రతిపణ్యా ర్ఘేణ వా లాభం పశ్యేత్. తతఃసారపాదేన స్తలవ్యవహారమధ్వనాక్షేమేణ ప్రయోజయేత్. అటవ్యన్తపాలపురరాష్ట్రముఖ్యైశ్చ ప్రతిసంసర్గం గచ్ఛేదనుగ్రహార్థమ్.

వ్యా. దేశానికి తన దేశంనుంచి పణ్యాన్ని పంపేటప్పుడు - తన పణ్యానికి, దానికి బదులుగా దేశంనుంచి వచ్చే పణ్యానికీ ఉన్న ఖరీదు (అర్ఘం) (అమ్మకపు ధర) లువ (మూల్యం కొనుగోలు ధర) తెలుసుకొని పన్నులు, దారి ఖర్చులు (వర్తనీ), పణ్యాలతో కూడా వచ్చే సంరక్షకులకు ఖర్చులు (అతివాహిక), అక్కడక్కడ ప్రమాద స్థలాలలో నెలకొల్పబడి ఉన్న రక్షక భట నివేశాలకు ఇవ్వవలసినది (గుల్మదేయం), నదులు మొదలైన దాటించడానికి ఇవ్వవలసిన ధనం (తరదేయం), బత్తాలు (భక్త), అద్దెలు (భాటక) - టికి అయే ఖర్చులు పోగా గలడానికి అవకాశం ఉన్న లాభాన్ని చూచుకోవాలి.

ఈ ధంగా లాభం లేని పక్షంలో తన భాండాన్ని (సరుకును) ఇతరదేశంలోనికి పంపడం వల్ల (అనగా కొంత కాలానికైనా దానిని అక్కడ క్రయించడంవల్ల) లేదా తన సరుకు ఇచ్చి దానికి బదులు అక్కడి సరుకును దిగుమతి చేసుకోవడంవల్ల లాభం ఏదైనా ఉంటుందా అనేది చూచుకోవాలి. అలా ఉంటుందనుకొన్నప్పుడు - చాలా శ్రేష్ఠమైన సరుకులో నాల్గవ వంతు మాత్రమే తీసికొని (కాంగ్లే) ఎంత లాభం లభిస్తుందని అనుకుంటాడో దానిలో నాల్గవవంతు లువ గల సరుకు తీసికొని (గ.శా.) అపాయాలు లేని మార్గం గుండా స్థల వ్యవహారం (బళ్లు మొదలైనవాటి ద్వారా సరుకుపంపడం) చేయించాలి.

అడవులను సంరక్షించేవాళ్లతోను, సరిహద్దులు రక్షించే వాళ్లతోను, పట్టణాలలోని ప్రధాన వ్యక్తులతోను (అధికారులతోను), రాష్ట్ర ప్రధానులతోను వాళ్ల సహాయం లభించడం కొరకు, బహుమతులు మొదలైనవి ఇవ్వడం వంటి మంచి పనుల ద్వారా సత్సంబంధాలు నెలకొల్పుకొనాలి.



మూ. 1. ఆపది సారమ్ ఆత్మానం వా మోక్షయేత్. ఆత్మనో వా భూమిమప్రాప్తః సర్వదేయంశుద్ధం వ్యవహరేత్.

2. వారిపథే చ యానభాటకపథ్యదనపణ్యప్రతిపణ్యార్ఘప్రమాణ యాత్రాకాలభయప్రతీకారపణ్య పత్తనచారిత్రాణ్యుపలభేత.

3. శ్లో. నదీపథే చ విజ్ఞాయ వ్యవహారం చరిత్రతః,

యతో లాభస్తతో గచ్ఛేదలాభం పరివర్జయేత్.

ఇతి కౌటలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే షోడశోఽధ్యాయః

పణ్యాధ్యక్షః., ఆదితః సప్తత్రింశః.

వ్యా. 1. వ్యాపారం కొరకు పరదేశంలో ఉన్నవాడు ఆపత్సమయంలో తన దగ్గర ఉన్న వస్తువులలో శ్రేష్ఠమైన వస్తువులనూ, తననూ కూడా రక్షించుకోవాలి. తిరిగి తన దేశం చేరేవరకు పరదేశంలో చెల్లించవలసిన పన్నులు మొదలైనవన్నీ చెల్లించి, ఏవిధమైన బాకీలు లేకుండా వ్యవహరించాలి.

2. జల మార్గం విషయంలో - పడవ నడిపేవాళ్లకి ఇవ్వవలసిన అద్దె, దారిలో భోజనాలు, పణ్యం ఖరీదుకీ దానికి బదులుగా తీసుకొనే ప్రతిపణ్యం ఖరీదుకీ ఉన్న తారతమ్యం, ప్రయాణం చేయడానికి తగిన కాలం, భయాలకు ప్రతిక్రియ, తాను తన పణ్యాన్ని ఏ పట్టణానికి తీసికొని వెడుతున్నాడో అక్కడ ఉండే పద్ధతులు (అలవాట్లు) వీటిని అన్నింటినీ తెలుసుకోవాలి.

"(సముద్రమార్గంలోనే కాకుండా) నదీమార్గంలో కూడా ఆ యా ప్రదేశాల చరిత్రను పట్టి అక్కడ ఉన్నవాళ్ల వ్యవహారం తెలుసుకొని, ఎటువైపు వెడితే లాభం కలుగుతుందో అటువైపు వెళ్లాలి. లాభం ఉండదనే దేశాని పరిత్యజించాలి. (అటు వెళ్లకూడదు).

'బాలానందిని' అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో పణ్యాధ్యక్షుణ్ణి గూర్చిన పదహారవ అధ్యాయం, ప్రారంభంనుంచి ముప్పైఏడవ అధ్యాయం సమాప్తం.

## అథ సప్తదశోఽధ్యాయః
## పఞ్చత్రింశం ప్రకరణమ్ - కుప్యాధ్యక్షః

మూ. 1. కుప్యాధ్యక్షో ద్రవ్యవనపాలైః కుప్యమానాయ యేత్. ద్రవ్యవన కర్మాన్తాంశ్చ ప్రయోజయేత్. ద్రవ్యవనచ్ఛిదాం చ దేయమత్యయం చ స్థాపయేత్, అన్యత్రాపద్భ్యః.



వ్యా. కుప్యాధ్యక్షుడనగా అడవులలోనుంచి లభించే ద్రవ్యాల అధ్యక్షుడు (Director of Forest Produce). ద్రవ్య వనం అనగా రాజ్యానికి ద్రవ్యం (ధనం) సంపాదించే అరణ్యం. కుప్యం అనగా అడవులనుంచి లభించే విలువైన వస్తువులు. కుప్యాధ్యక్షుడు ద్రవ్య వన రక్షకుల చేత కుప్యాన్ని తెప్పించాలి.

ఆ కుప్యంతో ద్రవ్యవన కర్మాంతాలను, అనగా వనంనుంచి లభించే సరుకుతో ఆయా వస్తువులు తయారుచేసే కర్మాగారాలను ఏర్పరచాలి. ద్రవ్య వనాలు ఛేదించేవాళ్ల కివ్వవలసిన జీతాన్ని, అనుమతి లేకుండా ఛేదించేవాళ్లకి ిధించవలసిన దండాన్ని(అత్యయం) నిర్ధారణ చేయాలి. ఆపత్సమయాలలో ఇది చేయవలసిన పని లేదు.

మూ. 1. కుప్యవర్గః - శాక- తినిశ-ధన్వన-అర్జున-మధూక-తిలక- సాల- శింశపా- అరిభేద- రాజాదన - శిరీష-ఖదిర-సరల-తాల-సర్జ- అశ్వకర్ణ-సోమవల్క- కశ- ఆమ్ర- ప్రియక - ధవాదిః సారదారువర్గః.

2. ఉటజ -చిియ - చాప-వేణు-వంశ-సాతీన-కణ్టక-భాల్లూకాది ర్వేణువర్గః.

3. వేత్ర-శీకవల్లీ- వాశీ- శ్యామలతా-నాగలతాదిః వల్లీవర్గః.

4. మాలతీ-మూర్వా-అర్క-శణ-గవేధుకా- అతస్యాది ర్వల్కవర్గః.

5. ముఞ్జ-బల్బజాది రజ్జుభాణ్డమ్. తాలీ-తాల-భూర్జానాం పత్రమ్ కింశుకకుసుంభకుఙ్కుమానాం పుష్పమ్.

6. కన్దమూలఫలాదిరౌషధవర్గః.

7. కాలకూట - వత్సనాభ- హాలాహల - మేషశృఙ్గ- ముస్తా- కుష్ఠ- మహాిష-వేల్లితక- గౌరార్ద్ర-బాలక-మార్కట-హైమవత- కాలిఙ్గక-దారదక- అఙ్కోలసారక- ఉష్ట్రకాదీని ిషాణి. సర్పాః కీటాశ్చ. త ఏవ కుమ్భగతాః. ిషవర్గః.

వ్యా. 1. కుప్యవర్గం, అరణ్యంలో లభించే ద్రవ్యాలు చెప్పబడుతున్నాయి- శాక -తనిశ మొదలైన 21 వృక్షభేదాలు. ఇి, ఇలాంటి ఇతరవృక్షాలు సారదారువర్గానికి (మంచి కఱ్ఱ ఇచ్చే వృక్షాల జాతికి) చెందుతాయి).

2. ఉటజ మొదలైని వెదురు జాతుల పేర్లు. ఇి వేణు వర్గానికి చెందుతాయి.

3. వేత్రం (పేప) మొదలైని వల్కవర్గానికి చెందుతాయి. వాటి బెరడు అనేక వస్తువులను తయారు చేయడానికి ఉపయోగిస్తుంది.

4. మాలతీ మొదలైని వల్కవర్గానికి చెందుతాయి. వాటి బెరడు అనేక వస్తువులను తయారుచేయడానికి ఉపయోగిస్తుంది.

5. ముంజం, బల్బజం మొదలైనది రజ్జుభాండం; త్రాళ్లు తయారుచేయడానికి ఉపయోగించే సామగ్రి. ఆడ తాటిచెట్లు (తాలీ), పోతు తాటిచెట్లు, భూర్జ వృక్షాలు - ిటినుండి ఆకు లభిస్తుంది. కింశుకవృక్షం, కుసుంభవృక్షం, కుంకుమయొక్క ిటినుండి పుష్పాలు లభిస్తాయి.

6. దుంపలు, మొక్కల వ్రేళ్లు, ఫలాలు మొదలైని ఔషధివర్గానికి చెందుతాయి.

7. కాలకూటం, వత్సనాభం, హాలాహలం, మేషశృంగం, ముస్త, కుష్ఠం, మహాిషం, వేల్లితకం, గౌరార్ద్రం, బాలకం, మార్కటం, హైమవతం, కాలింగకం, దారదకం, అంకోలసారకం, ఉష్ట్రకం మొదలైని ఆ యా పేరు గల మొక్కలనుండి లభించే ిషాలు. సర్పాలు, కొన్ని కీటాలు (పురుగులు తేళ్లు మొదలైని) ిషాలు, వాటినే కుండలలో పెట్టి (వాటితో మారణౌషధాలు తయారుచేయడానికి) ఉంచుతారు. ఇవన్నీ ిషవర్గానికి చెందిని.

మూ. 1. గోధా- సేరక-ద్వీపి- శింశుమార- సింహ- వ్యాఘ్ర- హస్తి- మహిష- చమర- సృమర- ఖడ్గ- గో- మృగ- గవయానాం చర్మాస్థిపిత్తస్నాయ్వక్షిదంత శృఙ్గఖురపుచ్ఛాని అన్యేషాం వాపి మృగపశుపక్షివ్యాలానామ్.

2. కాలాయసతామ్రవృత్తకాంస్యసీసపుత్రపువైకృన్తకారకూటాని లోహాని.

3. ిదలమృత్తికామయం భాణ్డమ్.

4. అఙ్గారతుషభస్మాని మృగపశుపక్షివ్యాలవాటాః కాష్ఠతృణవాటాశ్చేతి.

వ్యా. 1. ఉడుము, సేరకం (ఒకరకం ఉడుము), చిరుతపులి, శింశుమారం, సింహం, పెద్దపులి, ఏనుగులు, దున్నపోతులు, చమరమృగాలు, సృమరమృగాలు, ఖడ్గమృగాలు, ఎద్దులు, లేళ్లు, గవయమృగాలు - ిటి చర్మలు, పిత్తం, ప్రేగులు, కళ్లు, దంతాలు, కొమ్ములు, డెక్కలు, తోకలు ఉపయోగిస్తాయి. ఇతరమైన మృగాల, పక్షుల, క్రూరమృగాల శరీరావయవాలు కూడా ఉపయోగిస్తాయి. ఇవన్నీ కుప్యంలో చేరుతాయి. ిటిని సేకరించాలి.

2. ఇనుము, రాగి, కంచు లేదా ఉక్కు, సీసం, తగరం, వైకృంతకం, ఇత్తడి - ఇి అరణ్యంలో కూడ లభించే లోహాలు.

3. వెదురు బెరళ్లు మొదలైనవాటితోను మట్టితోను తయారుచేసే పాత్రలు (గంపలు, పెద్ద కుండలు మొ.).

4. బొగ్గులు, పొల్లు, భస్మం, మృగాలు, పశువులు, పక్షులు, క్రూరమృగాలు ఉండే స్థానాలు, కఱ్ఱలు గడ్డి లభించే స్థానాలు కూడ కుప్యాలే.

శ్లో. బహిరన్తశ్చ కర్మాన్తా ిభక్తాః సర్వభాణ్డికాః,
అజీవపురరక్షార్థాః కార్యాః కుప్యోపజీినా.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే సప్తదశోఽధ్యాయః

కుప్యాధ్యక్షః; ఆదితః అష్టాత్రింశః

వ్యా. కుప్యాధ్యక్షుడు కోట లోపలా బైటా కూడా అడవులనుండి లభించే వస్తువులతో శిల్పుల వృత్తి కొరకు, నగరరక్షణం కొరకూ కూడా అన్ని ిధాల వస్తువులూ తయారుచేసే వేరు వేరు కర్మాగారాలను నెలకొల్పాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో కుప్యాధ్యక్షుణ్ణి గూర్చిన పదిహేడవ అధ్యాయం; ప్రారంభంనుంచి ముప్పై ఎనిిదవ అధ్యాయం సమాప్తం.

అథ అష్టాదశోఽధ్యాయః
షట్త్రింశం ప్రకరణమ్ - ఆయుధాగారాధ్యక్షః

మూ. ఆయుధాగారాధ్యక్షః సాంగ్రాికం, దౌర్గకర్మికం, పరపురాభి ఘాతికం యన్త్రమ్, ఆయుధమ్, ఆవరణమ్, ఉపకరణం చ తజ్జాత కారుశిల్పిభిః కృతకర్మప్రమాణకాలవేతనఫల నిష్పత్తిభిః కారయేత్, స్వభూమౌ చ స్థాపయేత్. స్థానపరివర్తనమ్, అతపప్రవాతప్రదానం చ బహుశః కుర్యాత్. ఊష్మోపస్నేహ క్రిిభిరుపహన్యమానమన్యథా స్థాపయేత్. జాతిరూపలక్షణ ప్రమాణాగమ మూల్యనిక్షేపై శ్చోపలభేత..



వ్యా. ఆయుధాగారాధ్యక్షుడు యుద్ధానికి ఉపయోగించేి, దుర్గ రక్షణకు ఉపయోగించేి, శత్రుపురాలను భేదించడానికి ఉపయోగించేి అయిన యంత్రాలను, ఆయుధాలను, కవచాలను లేదా ఇనుప వలలను, ఇతరసాధనాలను ఆ యా వస్తువులు తయారుచేసే వాళ్ల చేత (కారు), చిన్న చిన్న నగిషీలవంటిి చేసేవాళ్లచేత (శిల్పులు) - ఇంత పని, ఇంత కాలంలో ఇంత జీతానికి పూర్తిచేయాలి అని ముందుగానే నిర్ణయించి చేయించాలి.

చేసిన వాటిని అన్నింటినీ తన అధికారంలో ఉన్న ప్రదేశంలో ఉంచుకోవాలి. మాటిమాటికి వాటి చోటు మార్పిడి చేస్తూ ఎండ-గాలి తగిలేటట్లు చేస్తూండాలి. వేడికీ, తేమకీ, పాడైపోతాయి అనుకొనేవాటినీ, పురుగులు పాడుచేస్తాయి అనుకొనే వాటిని అలాంటి జరగకుండా తగిన స్థానాలలో ఉంచాలి.

ఆ యా వస్తువుల స్వభావం, వాటి స్వరూపం, వాటి లక్షణాలు, ప్రమాణాలు అం ఎక్కడినుంచి వచ్చినవో ఆ ఆగమస్థానాలు, వాటి ఖరీదులు, వాటిని ఎక్కడ ఉంచడం జరిగిందో ఆ ిషయం ఇవన్నీ బాగా తెలుసుకొని ఉండాలి.

మూ. 1. సర్వతోభద్ర - జామదగ్న్య - బహుముఖ - ిశ్వాసఘాతి- సంఘాటి - యానక - పర్జన్యక - బాహు- ఊర్ధ్వబాహూని స్థితయన్త్రాణి.

2. పఞ్చాలిక- దేవదణ్డ- సూకరికాముఖ- ముసలయష్టి-హస్తివారక- తాలవృన్త- ముద్గర- ద్రుఘణ- గదా-స్పృక్తలా-కుద్దాల- ఆస్ఫోటిమ- ఉద్ఘాటిమ- ఉత్పాటిమ- శతఘ్నీ- త్రిశూల- చక్రాణి చలయన్త్రాణి.

వ్యా. సర్వతోభద్రం మొదలైనం స్థితయంత్రాలు ఒక చోట స్థిరంగా నిలిపే యంత్రాలు. గోడంద అమర్చిన గంధర్వ ిగ్రహం చేతిలో ఉండేది, బండిచక్రం అంతప్రమాణం తీక్ష్ణమైన అంచు గలది అయిన యంత్రం 'సర్వతోభద్రం'. దీన్ని తిప్పితే అన్ని వైపులా రాళ్ళు చిమ్ముతుంది. మధ్య నున్న రంధ్రంలో పెద్ద బాణాలు అమర్చిన యంత్రం 'జామదగ్న్యం'. ప్రాకారం ఎత్తున చక్రాల ఆకారంలో మూడు నాలుగు భాగాల (అంతస్తుల) ఒక బురుజు వంటిది 'బహుముఖం'. దీన్ని చర్మతో కప్పి ఉంచుతారు. దానిలోనుంచి ధనుర్ధారులు అన్ని వైపులా బాణాలు ప్రయోగిస్తారు.

నగరం బైట గడియ దగ్గర అమర్చిన యంత్రం 'ిశ్వాస ఘాతి'. దానిని కదపగానే అది ందపడి చచ్చిపోతారు. కోట బురుజులు మొదలైనవాటికి నిప్పు అంటించడానికి పొడవైన కఱ్ఱ చివర అమర్చిన అగ్నియంత్రం 'సంఘాటి'. చక్రాలంద అమర్చి ఒక దండం పొడవైన ఫలకం 'యాన కం'. అగ్నిని చల్లార్చే ఉదకయంత్రం 'పర్జన్యకం'.

పర్జన్యక యంత్రంలో సగం ప్రమాణం ఉండి ఎదురెదురుగా ఉండే రెండు స్తంభాలు 'బాహు యంత్రం'. ఆ యంత్రాన్ని ిడగొట్టగానే అక్కడికి వచ్చినవాళ్లు మరణిస్తారు. పర్జన్యక యంత్రం ప్రమాణంతో పైకి ఉన్న పెద్దస్తంభం 'ఊర్ధ్వబాహుయంత్రం'. దాన్ని కదపగానే దగ్గర ఉన్నవాళ్లు మరణిస్తారు. ఊర్ధ్వబాహుయంత్రంలో సగం ప్రమాణం గలది 'అర్ధ బాహు యంత్రం'. ఈ పది స్థితయంత్రాలు.

2. పంచాలిక మొదలైనం చలయంత్రాలు. వాడియైన కొసలు చాలా ఉన్న కఱ్ఱతో చేసిన ఫలకం 'పంచాలిక'. దీనిని ప్రాకారం వెలపల నీళ్లలో ఉంచుతారు. శత్రువులకు గుచ్చుకొని వాళ్లు ముందుకు రాకుండా చేస్తుంది. ప్రాకారంంద నిలిపే ముళ్లు లేని పెద్దస్తంభం 'దేవదండం'. దీనికే 'ప్రతీతరోచం' అని కూడ పేరు.

దూది, ఉన్ని నింపిన పెద్ద చర్మంతో చేసిన పెద్ద సంచీ 'సూకరిక'. పంది ఆకారంలో ఉంటుంది. బైటనుంచి రాళ్లు అడ్డుకొనడంకోసం గోపురాలకీ, బురుజులకీ, దేవపథం మొదలైనవాటికీ అమరుస్తారు. ఖదిరం అనే చెట్టు కఱ్ఱతో చేసిన శూలం 'ముసలయష్టి'. ఏనుగులను ముందుకు రాకుండా అడ్డుకునే రెండు మూడు ముఖాలు గల పెద్ద శూలం 'హస్తివారకం'.

గాలిని పుట్టించే యంత్రం 'తాలవృంతం'. 'ముద్గరం', 'గద' అనేం ప్రసిద్ధమైన ఆయుధంశేషాలు. వాడియైన మేకులున్న గద 'స్పృక్తల'. 'కుద్దాలం' అనగా గునపం. ముద్గరం ఆకారంలో ఉండే ఆయుధ ిశేషం 'ద్రుఘణం'. నాలుగు స్తంభాలు ఉండి చర్మ చేతకప్పబడిన యంత్రం 'ఆస్ఫోటిమం'. దీని సహాయంతో రాళ్లూ మట్టి మొదలైనం దూరంగా ిసురుతారు.

ముద్గరం ఆకారంలో ఉండే ఒకానొక యంత్రం ఉద్ఘాటిమం. స్తంభాదులను చీల్చడానికి ఉపయోగించే యంత్రం 'ఉత్పాటిమం'. దీనికే 'శ్యేన యంత్రం' అని పేరు. లావుగా పొడవుగా ఉండే ఇనుప సీలలు అమర్చిన రెండు ప్రక్కలా చక్రాలుండే పెద్ద స్తంభం శతఘ్ని. ఇది ప్రాకారంపైన ఉంచుతారు. 'త్రిశూలం', 'చక్రం' అనే ప్రసిద్ధమైన ఆయుధాలు. ఈ పదిహేడూ చలయంత్రాలు.

మూ. శక్తి-ప్రాస-కున్త- హాటక- భిన్దిపాల-శూల- తోమర- వరాహకర్ణ- కణయ-కర్పణ- త్రాసికాదీని చ హలముఖాని.

వ్యా. శక్తి మొదలైన హల ముఖాలైన, అనగా తీక్ష్ణమైన అగ్రాలు గల, ఆయుధాలు. శక్తి పూర్తిగా ఇనుముతో చేయబడుతుంది. దీని అగ్రం కరీర వృక్ష పత్రం ఆకారంలో ఉంటుంది. క్రింద గోస్తనాకారంలో ఉంటుంది. దీని పొడవు నాలుగు హస్తాలు. ప్రాసం పూర్తిగా ఇనుముతో తయారుచేయబడి ఇరవైనాలుగు అంగుళాల పొడవు ఉంటుంది. రెండు పీఠాలు (మధ్య నుండే దిమ్మలు) గర్భంలో కఱ్ఱ ఉంటాయి. కుంతం కూడా ఇనుపదే. ఏడు హస్తాల పొడవు ఉన్నది కనిష్ఠం.

హాటకానికి మూడు చోట్ల ఇనుప ములుకులు ఉంటాయి. దీని ప్రమాణం కుంత ప్రమాణం వంటిదే - పెద్ద ఫలం (అగ్రభాగం) ఉన్న కుంతమే భిండిపాలం. శూలానికి ఒకే అగ్రభాగం గలది తోమరం. నాలుగు హస్తాల పొడవున్న తోమరం కనిష్ఠం, నాలుగున్నర హస్తాలున్నది మధ్యమం, ఐదు హస్తాలున్నది ఉత్తమం. ప్రాస అగ్రభాగం పందిచెవి ఆకారంలో ఉంటే అది వరాహకర్ణం. పూర్తిగా ఇనుముతో తయారై రెండు చివర్లా మూడేసి ముళ్లు ఆకారంలో ఉన్న అగ్రభాగాలు, మధ్య పిడికిలితో పట్టుకోవడానికి సన్నంగా ఉన్నది కణయం.

ఇది ఇరవై అంగుళాల పొడవు ఉంటే కనిష్ఠం, ఇరవై రెండు అంగుళాల పొడవు మధ్యమం, ఇరవైనాలుగు అంగుళాలున్నది ఉత్తమం. తోమరం వంటి ప్రమాణంతో, ఱెక్కలున్న, చేతితో విసిరే బాణం కర్పణం. పూర్తిగా లోహంతో చేయబడి చూడ (కోడిపుంజు నెత్తిమీద నున్న మాంసపత్రం వంటి కొనలు) కలది త్రాసిక. దీని ప్రమాణం ప్రాసప్రమాణం అంత ఉంటుంది.

122

మూ. 1. తాలచాపదారవశార్ఙ్గాణి కార్ముకకోదణ్డద్రూణాం ధనూంషి.

2. మూర్వార్కశణగవేధువేణుస్నాయూని జ్యాః.

3. వేణుశరశలాకాదణ్డాసననారాచాశ్చ ఇషవః. తేషాం ముఖాని ఛేదన భేదన తాడనాని, ఆయసాస్థి దారవాణి.

వ్యా. 1. ధనస్సులు తాడి చెట్టునుంచి తీసిన చేవకఱ్ఱ, చాపం అనే వేదురు, ధన్వనం మొదలైన సారవంతమైన చెట్ల కఱ్ఱ, కొమ్ములు- వీటితో తయారుచేయబడతాయి. వాటి ప్రమాణాన్ని పట్టి కార్ముకం, కోదండం, ద్రూణం అనే భేదాలు ఉంటాయి.

2. ధనస్సుకు కట్టే అల్లెత్రాడు మూర్వగడ్డితోను, అర్కవృక్షం నారతోను, జనపనారతోను, గవేధువృక్షం నారతోను, వెదురు బెరడుతోను తయారుచేస్తారు.

3. బాణాలు ఉటజం, చిమయం మొదలైన జాతులకు చెందిన వెదురుతోను, శరం ఒక రకమైన గట్టి రెల్లుకాండాలతోను, గట్టి కఱ్ఱపుల్లలతోను తయారుచేయబడతాయి. సగం కఱ్ఱ సగం ఇనుమూ ఉన్నది దణ్డాసనం. పూర్తి ఇనుముతో చేసినది నారాచం. వాటి ముఖాలు ఇనుముతోను, ఎముకలతోను, కఱ్ఱతోను చేయబడతాయి. కొన్ని ఛేదించడానికి, కొన్ని బ్రద్దలు కొట్టడానికి, కొన్ని కొట్టడానికి ఉపయోగిస్తాయి.

మూ. నిస్త్రింశమణ్డలాగ్రాసియష్టయః ఖడ్గాః. ఖడ్గమహిషవారణ విషాణదారువేణుమూలాని త్సరవః.

వ్యా. నిస్త్రింశం మొదలైనఁ ఖడ్గభేదాలు. చివర వంకరగా ఉన్న ఖడ్గం నిస్త్రింశం.

అర్ధవృత్తాకారంలో ఉన్న అగ్రం గలది మండలాగ్రం. సన్నగా దీర్ఘంగా ఉండేది అసియష్టి. త్సరువు అనగా కత్తిపిడి. దీనిని ఖడ్గమృగం కొమ్ముతోను, దున్నపోతు కొమ్ముతోను, ఏనుగుదంతంతోను, గట్టి కర్రతోను, వెదురు మొదలుతోను తయారు చేస్తారు.

మూ. 1. పరశుకుఠారపట్టసఖనిత్రకుద్దాలక్రకచకాణ్డచ్ఛేదనాః క్షురకల్పాః.

123

2. యన్త్రగోష్పణముష్టిపాషాణరోచనీదృషదశ్చాయుధాని.

వ్యా. 1. పరశువు మొదలైనఁ క్షురకల్పాలు, క్షురం అనగా మంగలి కత్తి. దాని వలె వాడిగా ఉండేఁ క్షురకల్పాలు. పూర్తిగా ఇనుముతో చేసిన ఇరవైనాలుగు అంగుళాల క్షురకల్పం పరశువు. కుఠారం అనగా గొడ్డలి. రెండు ప్రక్కలా త్రిశూలం ఉన్నది పట్టసం. ఖనిత్రం అనగా గునపం. కుద్దాలం అనగా పొడవైన కఱ్ఱ చివర బిగించిన భూఁని తవ్వే సాధనం. క్రకచం అనగా ఱంపం. కాండచ్ఛేదనం అనగా చెట్లు నరికే గొడ్డలి.

2. యంత్రంచేత ఁసిరే రాళ్లు, గోష్పణం అనే సాధనంతో (ఉండేలు) ఁసిరే రాళ్లు చేతితో ఁసిరే రాళ్లు, బ్రద్దలు కొట్టే రాళ్లు, పెద్దరాళ్లు - ఇఁ శిలాయుధాలు.

మూ.లోహజాల-జాలికా-పట్ట-కవచ-సూత్ర-కఙ్కట-శింశుమారక-ఖడ్గ-ధేనుక -హస్తి- గోచర్మ -ఖుర-శృఙ్గసంఘాతం చర్మాణి. శిరస్త్రాణ-కణ్ఠత్రాణ-కూర్పాస-ఇఞ్చుక-వారబాణ- పట్ట-నాగోదరికాః, పేటీ-చర్మ-హస్తికర్ణ-తాలమూల-ధమనికా కవాట కిటికాప్రతిహతవలాహకాన్తా శ్చావరణాని.

2. హస్తిరథవాజినాం యోగ్యభాణ్డమాలంకారికం సన్నాహకల్పనాశ్చోపకరణాని. ఐన్ద్రజాలికమౌపనిషదికం చ కర్మ.

3. కర్మాన్తానాం చ-

శ్లో. ఇచ్ఛామారమ్భనిష్పత్తిం ప్రయోగం వ్యాజముద్దయమ్,
క్షయవ్యయౌ చ జానీయాత్ కుప్యానామాయుధేశ్వరః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్ష ప్రచారే ద్వితీయాధికరణే అష్టాదశోఽధ్యాయః,
ఆయుధాగారాధ్యక్షః - ఆదిత ఏకోనచత్వారింశః.

వ్యా. 1. లోహజాలం మొదలైనఁ కవచాలు. శిరస్త్రాణం (శిరస్సు రక్షించే కవచం)తో సహా ఉండే, శరీరాచ్ఛాదనం చేసే ఇనుప వల వంటిది 'లోహజాలం'. తలకు మాత్రం రక్షణకోసం ధరించే ఇనుప వల వంటిది 'జాలిక'. చేతులు లేని లోహకవచం 'లోహపట్టం'. వక్షఃస్థలం పైభాగాన్ని మాత్రమే రక్షించే చేతులు లేని కవచం 'లోహ కవచం'. నూలు మొదలైన వాటితో తయారు చేసినది 'సూత్రకంకటం'.

శింశుమారం (జలవానరం), ఖడ్గమృగం, ధేనుకమృగం, ఏనుగు, ఎద్దు - ఁటి చర్మలు, డెక్కలు, కొమ్ములు అమర్చిన కవచాలు. శిరస్త్రాణాదులు ఏడు - శిరస్సుకు మాత్రమే ధరించే కవచం 'శిరస్త్రాణం'. కంఠానికి మాత్రమే ధరించేది 'కంఠత్రాణం'. సగం బాహువులు కప్పే కవచం 'కూర్పాసం.' మోకాళ్లవరకు కప్పేది 'కంచుకం'. చీలమండలవరకు ఉండేది 'వారవాణం', చేతులు లేనిది 'పట్టం'. చేతి వ్రేళ్లకు తగుల్చుకొనేది 'నాగోదరిక'. పేటి మొదలైనఁ చేతితో ధరించవలసినఁ.

కఱ్ఱతో తయారుచేసిన డాలు 'పేటి'. చర్మతో చేసిన ఫలకం చర్మ. చేతిని కప్పే ఫలకం 'హస్తికర్ణం'. కఱ్ఱతో చేసిన మరొక ంధమైన డాలు 'తాల మూలం'. గట్టి దారాలతో చేసినది 'ధమనిక'. కఱ్ఱతోనే చేసిన మరొక రకం డాలు 'కవాటం'. చర్మంతోను, వెదురు బద్దలతోను చేసినది 'కిటిక'. హస్తవారకం అనే మరొక పేరు గల ఒక రకమైన గట్టి డాలు 'అప్రతిహతం'. దీనికే చివర్ల ఇనుము అమరిస్తే అది 'వలాహకాంతం'. ఇవన్నీ హస్తావరణాలు.

2. ఏనుగులకు, రథానికి కట్టే గుఱ్ఱాలకు యోగ్య (అనగా ట్రైనింగు) ఇచ్చేటప్పుడు ఉపయోగించే అంకుశం కొరడా మొదలైన సామాను, వాటి అలంకరణానికి ఉపయోగించే చిన్నజండాలు, పూసలు మొదలైనం, వాటి రక్షణకోసం కట్టే కవచాదులు ఇం ఉపకరణాలు. ఐంద్రజాలికం, ఔపనిషదికం కూడా ఉపకరణరూపమైన కర్మయే. చిన్న సైన్యాన్ని పెద్ద సైన్యంగా కనబడే టట్లు చేయడం, అగ్ని లేనిచోట అగ్ని ఉన్నట్లు చూపడం మొదలైనది 'ఇంద్ర జాలికం'. ంషధూమం, నీటిని త్రాగడానికి పనికి రాకుండా చేయడం, మోసగించడం మొదలైన (ఔపనిషదికాధికరణంలో చెప్పబోయేం) ఔపనిషదికం.

3. ఆయుధాధ్యక్షుడు కార్మాగారాల ంషయంలో రాజు అభిప్రాయాన్నీ, పని ప్రారంభించవలసిన ంధానాన్ని, దాని సాఫల్యాన్నీ, దోషాన్నీ (వ్యాజం), లాభాన్నీ, ంంధ అరణ్యవస్తువుల నష్టాన్నీ, ఖర్చులనూ బాగా తెలుసుకొని ఉండాలి.

'బాలానందిని' అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో ఆయుధాగారాధ్యక్షుణ్ణి గూర్చిన పద్దెనింుదవ అధ్యాయం సమాప్తం. మొదటి నుంచి ముప్పైతొంు్మదవ అధ్యాయం సమాప్తం.

అథ ఏకోనంంశోంధ్యాయః<br>సప్తత్రింశం ప్రకరణం - తులామానపౌతవం.

మూ. 1. పౌతవాధ్యక్షః పౌతవకర్మాన్తాన్ కారయేత్.

2. ధాన్యమాషాః దశ సువర్ణమాషకః; పఞ్చ వాఞ్జాః షోడశ సువర్ణః కర్షోవా. చతుష్కర్షం పలమ్.

3. అష్టాశీతిః గౌరసర్షపాః రూప్యమాషకః. తే షోడశ ధరణమ్. శైమ్బ్యాని వా ంశతిః.

4. ంశతితణ్డులం వజ్రధరణమ్.

5. అర్ధమాషకః, మాషకః, ద్వౌ, చత్వారః, అష్టౌ మాషకాః, సువర్ణో, ద్వౌ, చత్వారః, అష్టౌ సువర్ణాః, దశ, ంశతిః, త్రింశత్, చత్వారింశత్, శతంుతి.

6. తేన ధరణాని వ్యాఖ్యాతాని.



వ్యా. 1. తూనికలు, కొలతలు ఒక నిశ్చితరూపంలో నిర్ధారణచేయడానికి పౌతవం అని పేరు. ఈ పౌతవానికి అధ్యక్షుడుగా ఉన్నవాడు (Superintendent of weights and measure) పౌతవానికి సంబంధించిన కర్మాగారాలు నెలకొల్పాలి.

2. పది ుునప గింజలు ఒక బంగారు మాషకం. అనగా పది ుునపగింజల ఎత్తు బంగారు మాషకం. లేదా ఐదు గురింందగింజల ఎత్తు బంగారం ఒక మాషకం. పది మాషకాలు ఒక సువర్ణం లేదా కర్షం. నాలుగు కర్షాలు ఒక పలం (ఇం బంగారం తూనికలు).

3. ఎనభైఎనిుది తెల్ల ఆవగింజలు ఒక వెండి మాషకం. అనగా ఎనభైఎనిుది తెల్ల ఆవాల ఎత్తు వెండి ఒక మాషకం. పదహారు మాషకాలు ఒక ధరణం. లేదా ఇరవై శైంబ్యం గింజలు ఒక ధరణం(ఇ వెండి తూకాలు).

4. వజ్రం తూకం చెపుతున్నాడు - ఇరవై మధ్యరకం బియ్యపు గింజల ఎత్తు ఒక వజ్రధరణం.

5. అర్ధ మాషకం, మాషకం, రెండు మాషకాలు, నాలుగు మాషకాలు, ఎనిుది మాషకాలు, సువర్ణం, రెండు సువర్ణాలు, నాలుగు సువర్ణాలు, ఎనిుది సువర్ణాలు, పది సువర్ణాలు, ఇరవై సువర్ణాలు, ముప్పై సువర్ణాలు, నలభై సువర్ణాలు, నూరు సువర్ణాలు - ఈ ధంగా కొలతలు ఉంటాయి. తూకపు రాళ్లు ఈ లెక్కల ప్రకారం ఉండాలి అని అర్థం.

6. బంగారం షయంలో చెప్పిన సువర్ణం అనే తూకాన్ని పట్టి వెండికి సంబంధించిన ధరణాన్ని (రెండు నుంచి నూరువరకు) ఊహించుకోవాలి. అనగా వెండి తూచడానికి రాళ్లు ధరణాల లెక్కలలో ఉండాలి అని అర్థం.

మూ. 1. ప్రతిమానాన్యయోమయాని మాగధమేకలశైలమయాని, యాని వా నోదకప్రదేహాభ్యాం వృద్ధిం గచ్ఛేయుః ఉష్ణేన వా హ్రాసమ్.

2. షడఙ్గులోత్తరాః దశ తులాః కారయేత్. లోహపలాదూర్ధ్వమ్ ఏకపలోత్తరాః. యన్త్రమ్ ఉభయతః శిక్యం వా.

3. పఞ్చంశత్ పలలోహం ద్విసప్తత్యఙ్గులాయామాం సమవృత్తాం కారయేత్. తస్యాఃపఞ్చపలికం మణ్డలం బద్ధ్వా సంకరణం కారయేత్. తతః కర్షోత్తర పలం, పలోత్తరం దశపలం, ద్వాదశ, పఞ్చదశ ంశతిరితి పదాని కారయేత్. తత ఆశతాత్ దశోత్తరం కారయేత్. అక్షేషు నద్ధీపినద్ధం కారయేత్.

వ్యా. 1. తూనిక రాళ్లు మొదలైనవాటికి ప్రతిమానం అని పేరు. ప్రతిమానాలను ఇనుముతో కాని, మగధ దేశంలో లభించే రాళ్లతో కాని, ఏకలం అనే అడంలో లభించే రాళ్లతో కాని, నీటికి తడిసినా పైన ఏమైనా పూసినా వృద్ధిచెందని (బరువు పెరగని), వేడికి హ్రాసం పొందని (బరువు తరగని) మరి ఏ ఇతర ద్రవ్యాలతో నైనా గాని తయారు చేయించాలి.

2. ఆరు అంగుళాల పొడవు తుల మొదలు, ఎనిుదేసి ఎనిుదేసి అంగుళాలు పెంచుకుంటూ పది తులాలు (త్రాసులు) చేయించాలి. ఒక పలం ఇనుమునుంచి, వరసగా ఒక్కొక్క పలం ఇనుము పెంచుతూ - అనగా ఆరంగుళాల తులకి ఒక పలం ఇనుము, పద్నాలుగు అంగుళాల తులకి రెండు పలాల ఇనుము ఇత్యాదిధంగా పది తులలకి ఇనుము బరువు పెంచుతూ తయారు చేయించాలి. యంత్రానికి (తులాదండానికి) రెండు ప్రక్కలా రెండు ఉట్టెలు గాని, ఒక్క ఉట్టె మాత్రమే కాని చేయించాలి. (ఇ వెండి బంగారాలు తూచే తులలు).

3. ఇతర పదార్థాల తూకానికి తులలు (తక్కెడలు) చెపుతున్నాడు - ముప్పైయైదు పలాల లోహంతో డెబ్బైరెండు అంగుళాల పొడవు గల సమవృత్తమైన (గుండ్రంగా ఉండే దండం గల) తులను చేయించాలి. దీనికి సమవృత్తతుల అని పేరు. దానికి ఐదు పలాల లోహంతో మండలం - అనగా మధ్య పట్టుకొని తక్కెడ పైకి లేవదీసే, మధ్యముల్లు ఉండే

మండలాకారమైన కొలికి - కట్టి దానిని హెచ్చు తగ్గులు లేకుండా సమంగా మధ్య ఉండేటట్లు (తులాదండం ఇటు అటు వంగకుండా సమంగా ఉంటేటట్లు) ఏర్పరచాలి. తులాదండంద ఒక కర్షం, రెండు కర్షాలు, మూడు కర్షాలు, నాలుగు కర్షాలు, ఒక పలం, రెండు పలాలు, ఈ ధంగా పది పలాల దాకానూ, తరవాత పన్నెండు, పదిహేను, ఇరవై పలాలవరకూ గుర్తులు(రేఖలు) పెట్టించాలి. ఇరవై పలాల తరవాత పదేసి పలాలకు ఒక గుర్తు చొప్పున నూరు పలాలవరకు గుర్తులు పెట్టించాలి. ప్రతి ఐదు పలాలకీ సూత్రాకారంలో రేఖలు (పెద్ద) ఏర్పరచాలి.

మూ. 1. ద్విగుణలోహామ్ తులామ్ అతః షణ్ణవత్యఙ్గులాయామాం పరిణాణీంకారయేత్. తస్యాఃశతపదాదూర్ధ్వం ంశతిః, పఞ్చాశత్, శతంతి పదాని కారయేత్.

2. ంశతితౌలికో భారః

3. దశధరణికం పలమ్. తత్పలశతమాయమానీ.

4. పఞ్చపలావరా వ్యావహారికీ భాజనీ అన్తఃపురభాజనీ చ.

5. తాసామర్ధధరణావరం పలమ్. ద్విపలావరముత్తరలోహమ్.


6. పూర్వయోః పఞ్చపలికఃప్రయామో మాంసంలోహలవణమణివర్జమ్.

వ్యా. 1. సమతులకు రెట్టింపు (డెబ్బై పలాల) ఇనుముతో చేయించిన తొంభైఆరు అంగుళాల పొడవు గల తుల పేరు పరిమాణి. దానింద కూడ సమవృత్తతులకు వలె నూరు పలాలవరకు గుర్తులు పెట్టించి తరవాత నూటఇరవై, నూటయాభై, రెండు వందలు పలాలకీ గుర్తులు ఏర్పరచాలి.

2. పది పలాలు ఒక తుల. ఇరవై తులలు ఒక భారం.

3. వెండి బంగారాలు తూచే పలంకంటె భిన్నమైన అంతకంటె పెద్దదైన పలం మొదలైనం చెపుతున్నాడు - పది ధరణులు ఒక పలం. నూరు పలాలు పరిమాణం గలది ఆయమాని అనే తుల. అనగా రాబడిని తూచే తులకు ఆయమానీ అని పేరు.

125



4. ఆయమానికంటే ఐదు పలాలు తక్కువ(95 పలాలు) పరిమాణం గల తుల వ్యావహారికి. (క్రయంక్రయవ్యవహారాలు చేసేది). దానికంటే ఐదు పలాలు తక్కువ (90పలాలు) తుల భాజని (భృత్యులకు వేతనం ఇచ్చేది). దానికంటె ఐదు పలాలు తక్కువ (85 పలాలు) పరిమాణం గలది అంతఃపుర భాజని (రాణులకు రాజకుమారులకు ద్రవ్యం ఇవ్వడానికి తగినది).

5. పై మూడు రకాల తులలలోను సగం ధరణం తగ్గించాలి. అనగా ఆయమాని తులలో పది ధరణులకి ఒక పలం చొప్పున ఉంటే వ్యావహారికిలో ఒక పలం 91/2 ధరణాలు, అంతఃపురభాజనిలో పలానికి 81/2 ధరణులు ఉంటాయి.

తులలను తయారుచేయడానికి ఇనుము కూడా ఉత్తరోత్తరం రెండేసి పలాలు తగ్గించాలి. అనగా ఆయమానికి 35 పలాల ఇనుము ఉపయోగిస్తే వ్యావహారికికి 33 పలాలు, భాజనికి 31 పలాలు, అంతఃపురభాజనికి 19 పలాలు ఉపయోగించాలి. ంటి పొడవుకూడా ముందు వాటికంటె తరువాతి వాటిలో ఆరేసి అంగుళాలు తగ్గించాలి. అనగా - ఆయమాని తుల పొడవు 72 అంగుళాలు ఉంటే, వ్యావహారికి తుల పొడవు 66 అంగుళాలు, భాజని పొడవు 60 అంగుళాలు, అంతఃపురభాజని పొడవు 54 అంగుళాలు ఉండాలి.

మూ .1. పూర్వయోః పఞ్చపలికః ప్రయామో మాంసలోహలవణ మణివర్జమ్.

2. కాష్ఠతులా అష్టహస్తా పదవతీ, ప్రతిమానవతీ, మయూర పదాధిష్ఠానా.

3. కాష్ఠపఞ్చ౦శతిపలం తణ్డులప్రస్థసాధనమ్. ఏష ప్రదేశో బహ్వాల్పయోః.

4. ఇతి తులాప్రతిమానం వ్యాఖ్యాతమ్.

5. అథ ధాన్యమాషద్విపలశతం ద్రోణమాయమానమ్. సప్తాశీతి పలశతమ్. అర్ధపలం చ వ్యావహారికమ్. పఞ్చసప్తతిపలశతం భాజనీయమ్.

ద్విషష్టిపలశతమర్ధపలం చాన్తఃపురభాజనీయమ్.

వ్యా. 1. పరిమాణి - ఆయమాని తులలలో మాంసం, ఇనుము, ఉప్పు, మణులు తప్ప ఇతర పదార్థాలు తూచేటప్పుడు ఐదు పలాలు అధికంగా తూచాలి. దీనిని ప్రయామం అంటారు.

2. కట్టెలు తూచే తుల ఎని౦ది హస్తాలు పొడవు ఉండాలి. దాని౦ద ఒకటి, రెండు, మూడు మొదలైన లెక్కల గుర్తులు ఏర్పరచాలి. దీని తూనిక రాళ్లుగా శిలలు ఉండాలి. దీని ఆధారస్తంభాల పాదాలు నెమలి పాదాల నెమలి వలె ఉండాలి.


3. ఒక ప్రస్థం బియ్యం ఉడకడానికి 25 పలాల కఱ్ఱ సరిపడుతుంది. ఈ లెక్క ప్రకారంగా ఎక్కువ-తక్కువ కఱ్ఱ ఉపయోగించాలి.

4. ఈ ౦ధంగా పదహారురకాల తులలు, పద్నానుగు రకాల తూనిక రాళ్లు చెప్పబడ్డాయి.

5. ఇప్పుడు కొలతలు చెప్పబడుతున్నాయి.

రెండు వందల పలాల ౦నుములు ఒక ఆయమానద్రోణం (రాజకోశాగారంలోనికి తీసుకొనే టప్పుడు ఉపయోగించే మానం). నూట డెబ్బైఏడున్నర పలాలు ఒక వ్యావహారిక (క్రయ౦క్రయాలలో ఉపయోగించే) ద్రోణం. నూట డెబ్బైయైదు పలాలు ఒక భాజనీయద్రోణం (భృత్యులకు ఉపయోగించేది). నూటఅరవైరెండున్నర పలాలు అంతఃపురభాజనీయద్రణం.

మూ. 1. తేషామ్ ఆఢకప్రస్థకుడవాః చతుర్భాగావరాః.
2. షోడశద్రోణీ, ఖారీ, ౦శతిద్రోణికా కుమ్భః. కుమ్భైర్దశభిః వహః.



3. శుష్కసారదారుమయం సమం చతుర్భాగశిఖం మానం కారయేత్ అన్తఃశిఖం వా. రసస్య తు



4. సురాయాః పుష్పఫలయోః తుషాఙ్గారాణాం సుధాయాశ్చ శిఖామానం ద్విగుణోత్తరా వృద్ధిః.

5. సపాదపణో ద్రోణమూల్యమ్. ఆఢకస్య పాదోనః, షణ్మాషకాః ప్రస్థస్య. మాషకః కుడబస్య.

వ్యా. 1. ద్రోణంలో నాల్గవ వంతు అధికం, ఆఢకంలో నాల్గవవంతు ప్రస్థం. ప్రస్థంలో నాల్గవ వంతు కుడబం.

2. పదహారు ద్రోణాలు ఒక ఖారి. ఇరవై ద్రోణాలు ఒక కుంభం. పది కుంభాలు ఒక వహం.

3. బాగా ఎండిన శ్రేష్ఠమైన కఱ్ఱతో ధాన్యాదులు కొలిచే పాత్రలు చేయించాలి. ఆ పాత్రలలో కంఠంతో సహా నాలుగు భాగాలు ఉండాలి. కంఠంలో ధాన్యంలోని నాల్గవ వంతు పట్టేటట్లు ఉండాలి. లేదా కంఠభాగం నిండకుండా దాని క్రిందికే కావలసిన పరిమాణాం వచ్చేటట్లు కంఠభాగం కాళీగా ఉండేటట్లు చేయించాలి. నెయ్యి, తైలం కొలిచే పాత్రలు కూడా ఈ ిధంగా ఉండాలి (గ.శా.) దీనికి మరొక ిధంగా అర్థం చెబితే బాగుంటుంది. బాగా ఎండిన గట్టి కఱ్ఱతో కొలపాత్రలు చేయించాలి. దాని తలపైద నిలిచే ధాన్యాదులు నాల్గవ వంతు ఉండాలి (శిఖ అనగా పాత్రపైద నిలిచేది). తైలాలు, నెయ్యి మొదలైన రసాల మానపాత్రలైతే (వాటికి శిఖ ఉండదు గాన) మొత్తం కావలసిన ప్రమాణం పాత్రలోనే ఉండేటట్లు చేయించాలి.

4. సుర (కల్లు) కి, పుష్పఫలాలకీ, ఊక-బొగ్గులకి, ముగ్గుకీ కూడ శిఖామానం, అనగా పైకి ఎత్తుగా వచ్చేటట్లు కొలవదగిన మానం చేయించాలి. అయితే సురకంటే పుష్పఫలాలకు ఎక్కువ శిఖ ఉంటుంది. పుష్పఫలాలకంటే రెట్టింపు ఊకకీ బొగ్గులకీ శిఖ ఉంటుంది. ముగ్గు కొలతలో ఏర్పడే శిఖ ఊక-బొగ్గుల శిఖపైద రెట్టింపు ఉంటుంది.

5. కఱ్ఱతో చేసిన ద్రోణపరిమాణ మానపాత్ర ఖరీదు ఒకటింపావు పణాలు ఉండాలి. ఆఢకమానపాత్ర ఖరీదు ముప్పావు పణం ఉండాలి. ప్రస్థమానపాత్ర ఖరీదు ఆరు మాషకాలు ఉండాలి. కుడబమానపాత్ర ఖరీదు ఒక మాషకం ఉండాలి.

మూ. 1. ద్విగుణాదీనాం రసాదీనాం మానమూల్యమ్.

2. ిංశతిపణాః ప్రతిమానస్య తులామూల్యం త్రిభాగః.

3. చాతుర్మాసికం ప్రాతివేధనికం కారయేత్. అప్రతిిద్ధస్యాత్యయః సపాదః సప్తిංశతిపణః, ప్రాతివేధనికం కాకణిమహరహః పౌతవాధ్యక్షాయ దద్యుః.

4. ద్వాత్రింశద్భాగః తప్తవ్యాజీ, సర్పిషః చతుఃషష్టిభాగః తైలస్య పఞ్చాశద్భాగో మానస్రావో ద్రవాణామ్.

5. కుడబార్ధచతురష్టభాగాని మానాని కారయేత్.

వ్యా. 1. నెయ్యి, నూనె మొదలైన రసాలు కొలిచే కొలతపాత్రల వెల ధాన్యాదుల మానపాత్రలకంటే రెట్టింపు ఉండాలి.

2. పధ్నాలుగు రకాలైన మొత్తం ప్రతిమానాల (తూకం రాళ్ళ) ఖరీదు ఇరవై పణాలు ఉండాలి. మొత్తం అన్ని రకాల తులల ఖరీదు 62/3 పణాలు ఉండాలి.

3. పౌతవాధ్యక్షుడు నాలుగు మాసాలకి ఒకసారి తులా - ప్రతిమాన - మానాల పరీక్ష చెయ్యాలి (వాటికి సీళ్లు వెయ్యాలి - కాంగ్లే). అలా పరీక్ష చేయించుకొనని లేదా సీళ్లు వేయించుకొనని వర్తకుడు ఇరవైయేడుంపావు పణాల అత్యయం (జరిమానా) చెల్లించాలి. ఇలా పరీక్ష చేసినందుకు పన్నుగా (ప్రాతివేధకం) వర్తకులు రోజుకు ఒక కాకణిక చొప్పున నాలుగు మాసాలకీ నూట ఇరవై కాకణికలు పౌతవాధ్యక్షుడికి చెల్లించాలి.

4. కాచిన (వేడిగా ఉన్న) నెయ్యి అిమ్మనప్పుడు ముప్పైరెండవ వంతు అధికంగా (వ్యాజీ ిసొసరు) ఇవ్వాలి. నూనెపైద అరవైనాల్గవ వంతు ఇవ్వాలి. ఇతర ద్రవ పదార్థాలన్నింటికీ యాభైయవ వంతు మానం పైద నుండి పోర్లేటట్లు చేసి అమ్మాలి.

5. చిన్న కొలతల కోసం కుడబార్థం (కుడబంలో సగం), కుడబంలో నాల్గవవంతు ఎని◌ుదవంతు మానాలు (కొలిచే పాత్రలు మొ.) చేయించాలి.

శ్లో. కుడబాశ్చతురాశీతిర్వారకః సర్పిషో మతః,
చతుఃషష్టిస్తు తైలస్య పాదశ్చ ఘాటికానయోః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ఏకోన◌ంశోధ్యాయః,
తులామానపౌతవమ్; ఆదితశ్చత్వారింశః

వ్యా. ఎనభై నాలుగు కుడుబాల నెయ్యి పట్టే పాత్ర వారకం (ఘృతవారకం). అరవైనాలుగు కుడుబాల తైలం పట్టే పాత్ర కూడా వారకం (తైలవారకం). ◌టిలో నాల్గవ వంతు పట్టేది ఘటిక (ఘృతఘటిక, తైలఘటిక).

'బాలానందిని' అనే కౌటిలీయార్థశాస్త్రవ్యాఖ్యలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో తులామానపౌతవం అనే పందొ◌్మదవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభైయవ అధ్యాయం సమాప్తం.

అథ ◌ంశతితమో◌ధ్యాయః
అష్టత్రింశం ప్రకరణమ్ - దేశకాలమానమ్

మూ. 1. మానాధ్యక్షో దేశకాలమానం ◌ద్యాత్.


2. అష్టౌ పరమాణవో రథచక్ర◌ప్రుట్. తా అష్టౌ లిక్షా. తా అష్టౌ యూకా మధ్యః. తా అష్టౌ యవమధ్యః. అష్టౌ యవమధ్యాః అఙ్గులమ్.

3. మధ్యమస్య పురుషస్య మధ్యమాయా అఙ్గుల్యాః మధ్యమప్రకర్షో వా అఙ్గులమ్.

4. చతురఙ్గులో ధనుర్గ్రహః. అష్టాఙ్గులా ధనుర్ముష్టిః.

వ్యా. 1. మానాధ్యక్షుడు (Superintendent of measures of space and time) దేశమానాన్ని, కాలమానాన్నీ తెలుసుకొని ఉండాలి





2. (కంటికి కనబడని) ఎని◌ుది పరమాణువులు కలిస్తే అది రథచక్రం నుంచి ఎగిరే కంటికి కనబడే ధూళి (రథ◌ప్రుట్). అలాంటి రథ◌ప్రుట్టులు ఎని◌ుది ప్రక్క ప్రక్క చేరుస్తే అది ఒక లిక్ష. ఎని◌ుది లిక్షలు ఒక యూకామధ్యం. ఎని◌ుది యూకామధ్యాలు ఒక యవమధ్యం. ఎని◌ుది యవమధ్యాలు ఒక అంగుళం.

3. లేదా మధ్యమ ప్రమాణం గల పురుషుని (బాగా పొడుగుగా గాని పొట్టిగా గాని లేదా బాగా లావుగా గాని సన్నంగా గాని ఉండనివాని) చేతి మధ్య వ్రేలు మధ్యప్రకర్ష అత్యధికమైన (maximum) మధ్యభాగం (మధ్యకణుపు-కాంగ్లే), మధ్యభాగం చుట్టుకొలత (గ.శా.) అంగుళం.

4. నాలుగు అంగుళాలు ఒక ధనుర్గ్రహం. ఎని◌ుది అంగుళాలు ధనుర్ముష్టి.

మూ. 1. ద్వాదశాఙ్గులా ◌తస్తిః ఛాయా పౌరుషం చ. చతుర్దశాఙ్గులం శమః, శలః, పరిరయః, పదం చ. ద్వి◌తస్తిః అరత్నిః ప్రాజాపత్యో హస్తః.

2. సధనుర్గ్రహః పౌతవ◌◌తమానమ్. సధనుర్ముష్టిః కిష్కుః కంసో వా.

3. ద్విచత్వారింశదఙ్గులః తక్ష్ణః, క్రాకచికకిష్కుః, స్కన్ధావారదుర్గ రాజపరిగ్రహమానమ్. చతుష్పఞ్చాశదఙ్గులః కుప్యవనహస్తః.

4. చతురశీత్యఙ్గులో వ్యామో రజ్జుమానం. ఖాతపౌరుషం చ.

5. చతురరత్నిః దణ్డో ధనుర్నాలికా పౌరుషం చ.

6. గార్హపత్యమష్టశతాఙ్గులం ధనుః పథిప్రాకారమానమ్. పౌరుషం చ అగ్నిచిత్యానామ్.

వ్యా. 1. పన్నెండు అంగుళాలు ఒక ◌తస్తి. ఛాయాపౌరుషం అనగా శంకువు కూడా పన్నెండు అంగుళాలే. పద్నాలుగు అంగుళాలకి శయం, శలం, పరిరయం, పదం అని పేర్లు. రెండు ◌తస్తులు అరత్ని. ఇది ◌శ్వకర్మకు సంమత్తమైన హస్తం.

2. అరత్నికి (ప్రాజాపత్యహస్తానికి) ధనుర్గ్రహం కలిపితే, అనగా ఇరవై ఎని◌ది అంగుళాలు, పౌతవ◌తమానం; అనగా కాష్ఠతులాదులు కొలవడానికీ, పశువుల బీళ్లు మొదలైన◌ కొలవడానికి ఉపయోగించే హస్తమానం. అరత్నికి ధనుర్ముష్టి (ఎని◌ది అంగుళాలు) కలిపితే అది కిష్కువు లేదా కంసం.

3. నలభైరెండు అంగుళాల హస్తం వడ్రంగి ఉపయోగించేది. ఇదే రంపం పనిచేసే వాళ్ల కిష్కువు. సేనా నివేశం, దుర్గం మొదలైన రాజసంబంధి కర్మలలో ఇదే ఉపయోగించబడుతుంది. యాభై నాలుగు అంగుళాల హస్తం అడ◌లో లభించే కఱ్ఱ మొదలైన◌ కొలవడానికి ఉపయోగించేది.

4. ఎనభై నాలుగు అంగుళాల హస్తం పేరు వ్యామం. అది రజ్జుమానం (త్రాడు కొలత). అదే కూపాదులు త◌్వంచడానికి పురుషమానంగా (నిలువెత్తుగా) గ్రహించబడుతుంది.

5. నాలుగు అరత్నులకి (48 అంగుళాలు) దండం, ధనస్సు, నాలిక, పౌరుషం అని పేర్లు.

6. గృహపతి అనగా ◌శ్వకర్మ. ◌శ్వకర్మ చెప్పిన ధనుస్సు నూట ఎని◌ది అంగుళాల పొడవు. దీనిని ప్రాకారాలు, మార్గాలు కొలవడానికి ఉపయోగిస్తారు. అగ్నిచయనం మొదలైనవాటిలో (కొన్ని యాగాలలో) పౌరుషమానం ఉపయోగిస్తారు.

మూ. 1. షట్కంసో దణ్డః బ్రహ్మదేయాతిథ్యమానమ్. దశదణ్డో రజ్జుః. ద్విరజ్జుకః పరిదేశః. త్రిరజ్జుకం నివర్తనమ్.

2. ఏకతో ద్విదణ్డాధికో బాహుః. ద్విధనుఃసహస్రం గోరుతమ్. చతుర్గోశతం యోజనమ్. ఇతి దేశమానమ్.

వ్యా. 1. ఆరు కంసాల ప్రమాణం (192 అంగుళాలు) బ్రహ్మదేయానికీ ఆతిథ్యానికీ కొలత. (ఋత్విక్కులు మొదలైన బ్రాహ్మణులకు ఇచ్చేది బ్రహ్మదేయం. అతిథుల భోజనాదులకొరకై ఏర్పరచిన భూ◌ ఆతిథ్యం). పది దండాలు ఒక రజ్జువు, రెండు రజ్జువులు ఒక పరిదేశం. మూడు రజ్జువులు నివర్తనం.

2. ఒక ప్రక్క రెండు దండాలు అధికంగా ఉన్న నివర్తనం ఒక బాహువు. అనగా భూ◌ కొలతలో (అడ్డంలో) ఒక ప్రక్క నిలువులో ఒక నివర్తనం రెండు దండాలు ఉన్న స్థలం పరిమాణం బాహువు అని అర్థం రెండు వేల

ధనస్సులు గోరుతం. అనగా ఎద్దు రంకెవేస్తే ినబడే దూరం. (దీనికే క్రోశం అని పేరు). నాలుగు గోరుతాలు ఒక యోజనం. ఇంతవరకు దేశమానం చెప్పబడింది.


మూ. 1. కాలమానమత ఊర్ధ్వమ్. తుటో, లవో, నిమేషః, కాష్ఠా, కలా, నాలికా, ముహూర్తః, పూర్వపరభాగః, దివసః, రాత్రిః, పక్షః, మాసః, ఋతుః, అయనమ్, సంవత్సరం, యుగమ్ ఇతి కాలాః.

2. నిమేషచతుర్భాగః తుటః. 3. ద్వౌ తుటౌ లవః. 4. ద్వౌ లవౌ నిమేషః. పఞ్చనిమేషాః కాష్ఠా. 5. త్రింశత్ కాష్ఠాః కలా. 6. చత్వారింశత్ కలాః నాడికా.

వ్యా. 1. ఇటుపైన కాలమనం చెప్పబడుతున్నది. తుటం, లవం, నిమేషం, కాష్ఠ, కల, నాలిక, ముహూర్తం, పూర్వభాగం, అపరభాగం, పగలు, రాత్రి, పక్షం, మాసం, ఋతువు, అయనం, సంవత్సరం, యుగం అని కాలప్రమాణభేదాలు. 2. ఒక నిమేషం (కన్ను మూసి తెరిచిన కాలం నిమేషం) లో నాల్గవ వంతు తుటం. 3. రెండు తుటాలు ఒక లవం. 4. రెండు లవాలు ఒక నిమేషం. ఐదు నిమేషాలు ఒక కాష్ఠ. 5. ముప్పై కాష్ఠలు ఒక కల. 6. నలభై కలలు ఒక నాడిక.

మూ. 1. సువర్ణమాషకాః చత్వారః చతురఙ్గులాయామాః కుమ్భచ్ఛిద్రమ్ ఆఢకమ్ అమ్భసో వా నాళికా.





2. ద్వినాళికో ముహూర్తః. పఞ్చదశముహూర్తో దివసో రాత్రిశ్చ చైత్రే మాసి ఆశ్వయుజే చ మాసి భవతః. తతః పరం త్రిభిః ముహూర్తైః అన్యతరః షణ్మాసం వర్ధతే హ్రసతే చేతి.

3. ఛాయాయామ్ అష్టపౌరుష్యామ్ అష్టాదశభాగచ్ఛేదః, షట్పౌరుష్యాం చతుర్దశభాగః, చతుష్పౌరుష్యామ్ అష్టభాగః, ద్విపౌరుష్యాం షడ్భాగః, పౌరుష్యాం చతుర్భాగః, అష్టాఙ్గులాయాం త్రయోదశ భాగాః, చతురఙ్గులాయామ్ అష్ట భాగాః; అచ్ఛాయః మధ్యాహ్న ఇతి.

4. పరావృత్తే దివసే శేషమేవం ిద్యాత్.

వ్యా. 1. లేదా ఒక కుండకి నాలుగు సువర్ణాల వెడల్పు. నాలుగు అంగుళాల పొడవు ఉన్న రంధ్రం తయారు చేసి దానికి సరిపడిన ఒక గొట్టం బిగించి ఆ కుండలో ఒక ఆఢకం ప్రమాణం గల నీరు నింపాలి. ఆ గొట్టం ద్వారా ఆ నీరు అంతా బైటకు కారిపోవడానికి ఎంత సమయం పడుతుందో అది నాలిక.

2. రెండు నాలికలు ఒక ముహూర్తం. చైత్రమాసంలోను, ఆశ్వయుజ మాసంలోను పగటిభాగం పదిహేను ముహూర్తాలు, రాత్రి పదిహేను ముహూర్తాలు ఉంటుంది. (దివసంలో మొదటి సగం పూర్వభాగం రెండవ సగం అపరభాగం. అట్లే రాత్రి మొదటి సగం పూర్వభాగం, రెండవ సగం అపరభాగం.


ఈ ిషయం స్పష్టమే కాన గ్రంథకారుడు ివరించలేదు). ఆ మాసాల తరవాత ఆరు మాసాల పాటు మూడు ముహూర్తాల కాలం పెరుగుతుంది, తరుగుతుంది. అనగా చైత్రమాసం మొదలు ఆరు మాసాల పాటు పగలు కొంచెం కొంచెం పెరుగుతుంది; రాత్రి తరుగుతుంది. ఇలా జరగగా చివరికి రాత్రికీ పగటికీ ప్రమాణంలో మూడు ముహూర్తాలు తేడా వస్తుంది. ఆశ్వయుజం మొదలు క్రమంగా ఆరు మాసాలపాటు పగలు తరుగుతుంది; రాత్రి హెచ్చుతుంది.

3. పగలు ఎంత సమయం గడిచిందో, ఇంకా ఎంత ిగిలిందో తెలుసుకొనడానికి నిర్దిష్టమైన పొడవు గల స్తంభం పాతుతారు. దాని నీడని పట్టి సమయం నిర్ణయం చేస్తారు. దాని నీడ పడేచోట గుర్తులు ఉంచుతారు. ఆ నీడని పట్టి పగలు ఎంత సమయం గడిచినదో ఎంత ిగిలిందో తెలుసుకొనే పద్ధతి ఇక్కడ చెప్పబడుతున్నది.

నీడపొడవు తొంభైఆరు అంగుళాలు ఉంటే పగటిలో 18 వ భాగం గడచినట్లు లెక్క. అనగా పగలు ముప్పై నాడికలైతే ఒకటిముప్పావు నాడికలు గడచి, ఇరవైఎనిిది నాడికలు ఒక పావు ిగిలినట్లు. (ిగిలిన వాటి ిషయంలో కూడా ఈ ిధంగానే చూచుకోవాలి. డెబ్బైరెండు అంగుళాల నీడ ఉంటే పద్నాల్గవ భాగం పగటిభాగం గడిచినట్లు, నలభైఎనిిది అంగుళాల నీడ ఉంటే ఎనిిదవ భాగం గడిచినట్లు. ఇరవై నాలుగు అంగుళాల పొడవు నీడ ఉంటే ఆరవ భాగం గడచినట్లు. పన్నెండు అంగుళాల పొడవు నీడ ఉంటే నాల్గవ భాగం గడచినట్లు.

నీడ ఎనిిది అంగుళాలు ఉంటే పది భాగాలలో మూడు భాగాలు గడచినట్లు. నీడ నాలుగు అంగుళాలు ఉంటే ఎనిిది భాగాలలో మూడు భాగాలు గడచినట్లు. నీడ నాలుగు అంగుళాలు ఉంటే ఎనిిది భాగాలు గదచినట్లు. నాలుగు అంగుళాలు ఉంటే ఎనిిది భాగాలలో మూడు భాగాలు గడచినట్లు. నీడ లేక పోతే (స్తంభం లేదా శంకువు మొదట్లోనే ఉంటే) మధ్యాహ్నం.

129



4. మధ్యాహ్నం తరవాత కూడ ఈ ిధంగానే చూచుకోవాలి. అయితే గడచిన భాగాలకి బదులు ిగిలిన భాగాలు లెక్క పెట్టుకోవాలి. ఉదాహరణకి నీడ నాలుగు అంగుళాలుంటే ఎనిిది భాగాలలో మూడు భాగాలు ిగిలినట్లు లెక్క. ఈ ిధంగా చూచుకోవాలి.

మూ. 1. ఆషాఢే మాసి నష్టచ్ఛాయో మధ్యాహ్నో భవతి. అతః పరం శ్రావణాదీనాం షణ్మాసానాం ద్వ్యఙ్గులోత్తరా మాఘాదీనాం ద్వ్యఙ్గులావరా ఛాయా ఇతి.

2. పఞ్చదశాహోరాత్రాః పక్షః సోమాప్యాయనః శుక్లః. సోమావచ్ఛేదనో బహులః.

3. ద్విపక్షో మాసః. 4. త్రింశదహోరాత్రః ప్రకర్మమాసః. 5. సార్ధఃసౌరః. 6. అర్ధన్యూనః చాన్ద్రమాసః. 7. సప్తింశతిః నాక్షత్రమాసః. 8. ద్వాత్రింశత్ మలమాసః. 9. పఞ్చత్రింశదశ్వవాహాయాః. 10. చత్వారింశత్ హస్తివాహాయాః. 11. ద్వౌ మాసౌ ఋతుః. 12. శ్రావణః ప్రోష్ఠపదశ్చ వర్షాః 13. ఆశ్వయుజః కార్తికశ్చ శరత్. 14. మార్గశిర్షః పౌషశ్చ హేమన్తః. 15. మాఘః ఫాల్గునశ్చ శిశిరః. 16. చైత్రో వైశాఖశ్చ వసన్తః. 17. జ్యేష్ఠామూలీయ ఆషాఢశ్చ గ్రీష్మః. 18. శిశిరాద్యుత్తరాయణమ్. వర్షాది దక్షిణాయనమ్. 19. ద్వ్యయనః సంవత్సరః. 20. పఞ్చసంవత్సరో యుగింతి.

వ్యా. 1. ఆషాడమాసాంతంలో మధ్యాహ్నం నీడ ఉండదు. అనగా పూర్తిగా స్తంభం మొదట్లోనే ఉంటుంది. తరవాత శ్రావణం మొదలు ఆరు మాసాల అంతాలలో వరసగా రెండేసి అంగుళాలు పెరుగుతుంది. అనగా శ్రావణాంతంలో రెండు అంగుళాలు, భాద్రపదాంతంలో నాలుగు అంగుళాలు, ఆశ్వయుజాంతంలో ఆరు అంగుళాలు, కార్తికాంతంలో ఎనిిది అంగుళాలు, మార్గశిర్షాంతంలో పది అంగుళాలు, పుష్యమాసాంతంలో పన్నెండు అంగుళాలు పెరుగుతుంది. మాఘమాసాంతం మొదలు ఆరు మాసాల అంతాలు రెండేసి అంగుళాలు తగ్గుతుంది.

2. పదిహేను అహోరాత్రులు (రాత్రింబవళ్లు) ఒక పక్షం. చంద్రవృద్ధి కలిగించేది శుక్లపక్షం. చంద్రునికి హ్రాసం కలిగించేది బహులపక్షం. 3. రెండు పక్షాలు ఒక మాసం. 4. ముప్పై అహోరాత్రాలు ప్రకర్మమాసం, అనగా భృత్యాదులకు వేతనం ఇవ్వడానికి లెక్కకట్టే మాసం. 5. ముప్పైన్నర అహోరాత్రాలు ఒక సౌరమాసం. 6. ఇరవైతొ ్మదిన్నర అహోరాత్రాలు చంద్రమాసం. 7. ఇరవైఏడు అహోరాత్రాలు నక్ష త్రమాసం. 8. ముప్పైరెండు అహోరాత్రులు మలమాసం. 9. ముప్పైఐదు అహోరాత్రాలు అశ్వవాహమాసం; అనగా అశ్వాలను పరిరక్షించే భృత్యులకు జీతం ఇవ్వడానికి లెక్కలు కట్టే మాసం.

10. నలభై అహోరాత్రాలు గజవాహమాసం (గజసంరక్షకుల మాసం). 11. రెండు మాసాలు ఒక ఋతువు. 12. శ్రావణభాద్రపదాలు వర్షర్తువు. 13. ఆశ్వయుజకార్తికమాసాలు శరదృతువు. 14. మార్గశీర్షపౌషమాసాలు హేమంతర్తువు. 15. మాఘఫాల్గునమాసాలు శిశిరర్తువు. 16. చైత్రవైశాఖమాసాలు వసంతర్తువు. 17. జ్యేష్ఠాషాఢమాసాలు గ్రీష్మర్తువు. 18. శిశిరర్తువు మొదలు ఉత్తరాయణం. 19. వర్షర్తువు మొదలు దక్షిణాయనం. 20. రెండు అయనాలు ఒక సంవత్సరం. 21. ఐదు సంవత్సరాలు ఒక యుగం.

శ్లో. దివసస్య హరత్యర్కః షష్టిభాగమృతౌ తతః,
కరోత్యేకమహశ్ఛేదం తథైవైకం చ చన్ద్రమాః.
ఏవమర్ధతృతీయానామబ్దానామధిమాసకమ్,
గ్రీష్మే జనయతః పూర్వం పఞ్చాబ్దాన్తే చ పశ్చిమమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్ష ప్రచారే ద్వితీయాధికరణే ంశో ధ్యాయః;
దేశకాలమానమ్, ఆదిత ఏకచత్వారింశః.

వ్యా. సూర్యుడు ప్రతిదివసంలోను ఒక ఘడియ (దివసంలో అరవైయవ వంతు) ఎక్కువ తీసుకుంటాడు. ఈ పద్ధతిలో సూర్యుడు ఒక సంవత్సరంలో ఆరు దివసాలు, రెండు సంవత్సరాలలో పన్నెండు దివసాలు, రెండున్నర సంవత్సరాలలో పదిహేను దినాలు, పెరిగేటట్లు చేస్తాడు. అదే ధంగా చంద్రుడు ప్రతి ఋతువులోను ఒక్కొక్క దినం తగ్గిస్తాడు.

దీనిచేత రెండున్నర సంవత్సరాలలో పదిహేను దినాలు తగ్గుతాయి. ఈ ధంగా సూర్యచంద్రులు గమనాన్ని పట్టి ఒక మాసంలోని దినాల ప్రమాణంలో హెచ్చుతగ్గులు కలుగుతూంటాయి. ఈ లెక్క ప్రకారం సూర్యచంద్రుల గమనం ద్వారా రెండున్నర సంవత్సరాలకు ఒకసారి గ్రీష్మర్తువులో మొదటి మాసం మలమాసం అవుతుంది. ఐదు సంవత్సరాల కొకసారి హేమంతఋతువులో రెండవమాసం మలమాసం అవుతుంది. మల మాసానికి అధికమాసం అని కూడ పేరు. ఇది రెండున్నర సంవత్సరాలకొకసారి వచ్చి ఒక మాసం తేడాను పూర్తి చేస్తుంది.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే ద్వితీయాధికరణంలో దేశకాలమానప్రతిపాదకమైన ఇరవైయవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభైఒకటవ అధ్యాయం సమాప్తం.


అథ ఏకంశో ధ్యాయః
ఏకోనచత్వారింశం ప్రకరణమ్ - శుల్కాధ్యక్షః

మూ. 1. శుల్కాధ్యక్షఃశుల్కశాలాం ధ్వజం చ ప్రాఙ్ముఖమ్ ఉదఙ్ముఖం వా మహాద్వారాభ్యాశే నివేశయేత్.

2. శుల్కాదాయినశ్చత్వారః పఞ్చ వా సార్థోపయాతాన్ వణిజో లిఖేయుః - కే, కుత్రస్త్యాః, కియత్పణ్యాః, క్వచాభిజ్ఞానముద్రా వా కృతేతి.

3. అముద్రాణామత్యయో ద్విగుణః. 4. కూటముద్రాణాం శుల్కాష్టగుణో దణ్డః. 5. భిన్నముద్రాణామ్ అత్యయః ఘటికాస్థానే స్థానమ్. 6. రాజముద్రాపరివర్తనే నామకృతే వా సపాదపణికం వహనం దాపయేత్.

130



వ్యా. 1. రాజ్యంలోనికి దిగుమతి అవుతూన్న వస్తువుల◌ీద వేసే పన్ను, నగరంలోనికి తీసికొని వస్తూన్న వస్తువుల◌ీద పన్ను మొదలైనది శుల్కం. ఆ శుల్కం వసూలు చేసే ప్రధానాధికారి శుల్కాధ్యక్షుడు (Collector of customs and tolls). శుల్కాధ్యక్షుడు శుల్కశాలను, శుల్కశాలకు గుర్తుగా నిలిపే ధ్వజాన్నీ మహాద్వారం (నగర ప్రధానద్వారం) దగ్గర పూర్వభిముఖంగా గాని, ఉత్తరాభిముఖంగా గాని నెలకొల్పాలి.

2. నలుగురు లేదా ఐదుగురు శుల్కం వసూలు చేసేవాళ్లు ఒక గుంపుగా వచ్చిన లేదా సరుకు తీసికొని వచ్చిన వర్తకులను గూర్చి వాళ్లు ఎవరు, ఎక్కడివాళ్లు, ఎంత పణ్యం (అమ్మే ద్రవ్యం) తీసికొనివచ్చారు. వాళ్ల అభిజ్ఞానముద్ర (గుర్తింపు ముద్ర) ఎక్కడ వేయబడింది - ఈ ◌షయాలన్నీ రిజస్టర్‌లో వ్రాసుకోవాలి. 3. ముద్రలేకుండా ఉన్న వస్తువుల ◌ీద వాటి◌ీద వసూలు చేయవలసిన పన్నుకు రెట్టింపు అత్యయం (పెనాల్టీ) వసూలు చెయ్యాలి. 4. కూటముద్ర (మోసం చేయడానికి వేసిన నకిలీ ముద్ర)కు శుల్కం కంటె ఎని◌ిది రెట్లు దండం. 5. ముద్ర బ్రద్దలు కొట్టినవాళ్లకి మూడు ఘడియల పాటు (ఆ అపరాధాన్ని అందరికీ చెపుతూ) అక్కడనే నిలబెట్టడం దండం (గ.శా.). ఆ సరుకు అంతా తీసివేసికొని గోడౌనులో చేర్చడం దండం (కాంగ్లే) 6. రాజముద్ర మార్చివేసినా, లోపల ఉన్న సరుకు పేరు మార్చినా ఆ పణ్యం తీసికొని వచ్చిన వాని చేత ఒకటింపావు పణాలు జురమానాగా చెల్లింపచేయాలి.

మూ. 1. ధ్వజమూలోపస్థితస్య ప్రమాణమ్, అర్ఘం చ వైదేహకాః పణ్యస్య బ్రూయుః - ఏతత్ప్రమాణేనార్ఘేణ పణ్య◌ిదం కః క్రేతా ఇతి. త్రిరుద్ఘోషితమర్థిభ్యో దద్యాత్. క్రేతృసంఘర్షే మూల్యవృద్ధిః సశుల్కా కోశం గచ్ఛేత్.

2. శుల్కభయాత్ పణ్యప్రమాణం మూల్యం వా హీనం బ్రువతః తదతిరిక్తం రాజా హరేత్. శుల్కమష్టగుణం వా దద్యాత్.

3. అందువల్ల (మోసానికి అవకాశం ఉండడంవల్ల) పణ్యాలను తూచి గాని, కొలిచిగాని, లెక్కపెట్టి గాని అమ్మాలి. బొగ్గులు మొదలైన తక్కువరకం పణ్యాల◌ీద, అనుగ్రాహికాలు (కన్సెషన్ లేదా సబ్సిడీ ఇచ్చే) లవణాదుల◌ీదా తూచడం మొదలైన◌ చేయకుండా తర్కం చేత (ఉజ్జాయింపున) పన్ను వెయ్యాలి.

4. శుల్కం చెల్లించకుండా శుల్క స్థానం దగ్గర నిలిపిన ధ్వజం దాటి ముందుకు సరుకు తీసికొనిపోయినట్లయితే ఆ సరుకు ◌ీద మామూలుగా చెల్లించవలసిన శుల్కంకంటే ఎని◌ిది రెట్లు పన్ను వెయ్యాలి. ఈ ◌ధంగా ఎవరైనా శుల్కం చెల్లించకుండా వెళ్లిపోతున్నారా అనే ◌షయాన్ని రహస్య వేషాలలో ఉన్న మనుష్యులు ఆ ప్రాంతం మార్గాలలోను, మార్గాలు(రోడ్లు) లేని ప్రదేశాలలోను తిరుగుతూ గుర్తిస్తూండాలి.

5. ◌వాహం, అత్తవారింటికి వెళ్లే స్త్రీల అరణం, అన్నసత్రాదులలో ఆహారాదులు, యజ్ఞాదులు, ప్రస◌ించినవాళ్లకు వైద్యం మొదలైన◌ చేయించడం, దేవాలయాదులలో దేవతలకు నిత్య నై◌ిత్తిక పూజాదులు, చౌలం, ఉపనయనం, స్నాతకవ్రతం, వ్రతదీక్ష మొదలైన క్రియా ◌శేషాల కొరకై తీసికొని వెళ్లే సరుకు◌ీద పన్ను వేయకూడదు.

6. ివాహాదులకోసం కాకపోయినా వాటికోసం తీసికొని వెడుతున్నట్లు అసత్యం చెప్పినవానికి స్తేయదండం (దొంగతనం చేస్తే ిధించే దండం) ిధించాలి.

మూ. 1. కృతశుల్కేన అకృతశుల్కం నిర్వాహయతః, ద్వితీయ మేకముద్రయా భిత్త్వా పుటమపహరతః వైదేహకస్య తచ్చ తావచ్చ దణ్డః.

2. శుల్కస్థానాత్ గోమయపలాలం ప్రమాణం కృత్వా అపహరతః ఉత్తమః సాహసదణ్డః.

3. శస్త్రవర్మకవచలోహరథరత్నధాన్యపశూనామన్యతమమనిర్వాహ్యం నిర్వాహతః యథావఘుషితః దణ్డః పణ్యనాశశ్చ.

4. తేషామన్యతమస్య ఆనయనే బహిరేవ ఉచ్ఛుల్కో ిక్రయః.


వ్యా. 1. శుల్కం వేసిన సరుకుతో పాటు శుల్కం వేయని సరుకుకూడా కనుమరిగించి లోపలికి తీసికొని పోతూన్న వర్తకునికి, ఒక పణ్యావాసనం ీద వేసిన శుల్కముద్రను చూపి అటువంటి మరొక పణ్యావాసనాన్ని తీసికొనివెడుతున్నవానికి, ఆ సరుకుతో పాటు అది ఎంత ఉన్నదో అంత సరుకు కూడా దండంగా ిధించాలి.

2. పేడలోను, గడ్డిమొదలైనవాటిలోను దాచి సారద్రవ్యాన్ని శుల్కస్థానంనుంచి తీసికొనిపోతున్నవానికి ఉత్తమసాహసదండం (వెయ్యి పణాల జుర్మానా) ిధించాలి.

3. "లోనికి ఎవరూ తీసికొని వెళ్లకూడదు" అని ఏ కారణంచేతనైనా రాజు నిషేధించిన ఆయుధాలను, ఇనుప ఆచ్ఛాదనలను (వర్మ), కవచాలను, లోహాలను, రథాలను, రత్నాలను, ధాన్యాలనూ, పశువులను లోపలికి తీసికొనివెడుతున్నవానికి, ఏ దండం ిధించబడుతుందని రాజాజ్ఞ చేత చాటించబడిందో ఆ దండం ిధించాలి. ఆ సరుకు కూడా వశం చేసుకోవాలి.

4. పైన చెప్పిన నిషిద్ధ వస్తువులలో దేనినైనా తీసికొనివస్తే దానిని పట్టుకొని దానిని కోట ద్వారం బైటనే శుల్కం లేకుండా అ్మివేసి ఆ సొమ్ము ఖజానాలో చేర్చాలి.

మూ. 1. అన్తపాలః సపాదపణికాం వర్తనీం గృహ్ణీయాత్ పణ్యవహనస్య; పణికామ్ ఏకఖురస్య, పశూనామర్ధపణికామ్; క్షుద్రపశూనాం పాదికమ్. అంసభారస్య మాషికమ్. నష్టాపహృతం చ ప్రతిదధ్యాత్.



2. వైదేశ్యం సార్థం కృతసారఫల్గుభాణ్డిచయనమ్, అభిజ్ఞానమ్, ముద్రాం చ దత్త్వా ప్రేషయేదధ్యక్షస్య.

3. వైదేహకవ్యఞ్జనో వా సార్థప్రమాణం రాజ్ఞః ప్రేషయేత్. తేన ప్రదేశేన రాజా శుల్కాధ్యక్షస్య సార్థప్రమాణముపదిశేత్ సర్వజ్ఞత్వఖ్యాపనార్థమ్. తతఃసార్థమధ్యక్షో ిభిగమ్య బ్రూయాత్ - ఇద మముష్యాముష్య సారభాణ్డం ఫల్గుభాణ్డం చ న నిగూహితవ్యమ్; ఏష రాజ్ఞః ప్రభావ ఇతి



4. నిగూహతః ఫల్గుభాణ్డం శుల్కాష్టగుణో దణ్డః, సారభాణ్డం సర్వాపహారః.

వ్యా. 1. సరిహద్దులు రక్షించే అధికారి (అంతపాలుడు) సరుకు తీసికొని వచ్చిన బండి మొదలైనవాటిలో ఒక్కొక్క దానిీద ఒకటింపావు పణాలు

తన వర్తనిగా (భృతిగా, తన జీతంగా -గ.శా) (వర్తని అనగా రోడ్డు పన్ను- కాంగ్లే) గ్రహించాలి.

ఒక డెక్క ఉన్న అశ్వాదులకు ఒక పణం, గోవులు మొదలైన పశువులకు అర్ధపణం, మేకలు మొదలైన చిన్న పశువులకు పణంలో నాల్గవవంతును, బుజం బరువుకు మాషికను వసూలు చెయ్యాలి. ఏ వర్తకుల సరుకైనా నష్టమైనా, అపహరించబడినా దానిని ఏదో ిధంగా మళ్లీ సంపాదించి అంతపాలుడు వాళ్లకి అప్పగించాలి.

2. ిదేశాలనుంచి వచ్చిన వర్తకుల సముదాయాన్ని వాళ్ల దగ్గర ిలువైనం, సాధారణ మైనం అయిన ఏఏ పణ్యవస్తువు లున్నాయో స్పష్టం చేస్తూ అభిజ్ఞానం (గుర్తు పట్టే పత్రం -0 ఐడిండిటీ కార్డు), ముద్ర(సీలు) ఇచ్చి పణ్యాధ్యక్షుని దగ్గరికి పంపాలి.

3. వర్తకుని వేషంలో ఉన్న గూఢచారి ఆ వర్తకుల గుంపును గూర్చిన ిషయాలన్నీ (వాళ్లు ఎంతమంది, ఎవరు ఏ ఏ సరుకు తీసుకొనివాచ్చారు మొ.) రాజుకు రహస్యంగా అందజేయాలి. రాజు తనకు అన్నీ తెలుసును అన్నట్లు తెలవడంకోసం ఆ వర్తకులకు సంబంధించిన ిషయాలన్నీ పణ్యాధ్యక్షునికి చెప్పాలి. అప్పుడు పణ్యాధ్యక్షుడు వర్తకుల సముదాయం దగ్గరికి వెళ్లి "ఫలానా ఫలానా వాళ్ల వద్ద ఫలానా ఫలానా ిలువైన పణ్యం, సామాన్యమైన పణ్యం ఉంది. ఎవరూ దాచకూడదు; మా రాజుగారికి తెలియని ిషయం అంటూ ఉండదు" అని వాళ్లని హెచ్చరించాలి.


4. ఫల్గు భాండం (సామాన్యమైన సరుకు) దాచిపెట్టినవానికి శుల్కానికి ఎనిిది రెట్లు ధనం జుర్మానా వెయ్యాలి. ిలువైన వస్తువులను దాచినట్లయితే ఆ వస్తువు స్వాధీనం చేసుకోవాలి.

శ్లో. రాష్ట్రపీడాకరం భాణ్డముచ్ఛిన్ద్యాదఫలం చ యత్,
మహోపకారముచ్ఛుల్కం కుర్యాద్ బీజం తు దుర్లభమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ఏకంశోధ్యాయః

శుల్కాధ్యక్షః, ఆదితో ద్విచత్వారింశః.

వ్యా. రాష్ట్రానికి హాని కలిగించే ిషపదార్థాలు, మద్యం మొదలైన భాండాన్ని (సరుకును) అల్పమైన ప్రయోజనం గల వంకాయలు, ఆనపకాయలు వంటి వాటిని, తన రాజ్యంలోనికి దిగుమతి చేసుకొనగూడదు. ఆహారాదులకు, వైద్యం మొదలైనవాటికి ఉపయోగించే మహోపకారకమైన, తన రాజ్యంలో లభించని బీజాలను, ధాన్యం, ిరియాలు, కరక్కాయలు మొదలైనవాటిని పన్ను వేయకుండా దిగుమతి చేసుకోవాలి.



"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో శుల్కాధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైఒకటవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభైరెండవ అధ్యాయం సమాప్తం

132

అథ ద్వాంశోధ్యాయః

ఏకోనచత్వారింశత్తమం ప్రకరణమ్ - శుల్కాధ్యక్షః - శుల్కవ్యవహారః

1. శుల్కవ్యవహారః. 2. బాహ్యమ్, ఆభ్యన్తరం చాతిథ్యం, నిష్క్రామ్యం, ప్రవేశ్యం చ శుల్కమ్. 3. ప్రవేశ్యానాం మూల్యపఞ్చమభాగః. 4.

పుష్పఫలమూలకన్దవల్లిక్యబీజష్కమత్స్యమాంసానాం షడ్భాగం గృహ్ణీయాత్.

5. శఙ్ఖవజ్రమణి ముక్తాప్రవాలహారాణాం తజ్జాతపురుషైః కారయేత్ కృతకర్మ ప్రమాణకాలవేతనఫలనిష్పత్తిభిః.

వ్యా. 1 . శుల్కానికి సంబంధించిన వ్యవహారం చెప్పబడుచున్నది.

2. బాహ్యం, అభ్యంతరం, ఆతిథ్యం అని శుల్కం మూడు ిధాలు. తన దేశంలోని పణ్యాలమీదనుంచి వచ్చిన శుల్కం బాహ్యం. కోటలోని పణ్యాలమీదనుండి లభించినది అభ్యంతరం. ిదేశాలనుండి వచ్చిన వస్తువులమీద లభించిన శుల్కం ఆతిథ్యం. పణ్యం బైటకు వెళ్లేటప్పుడు చెల్లించవలసిన పన్ను నిష్కాౄమ్యశుల్కం. పణ్యం లోపలికి వచ్చేటప్పుడు వేసే పన్ను ప్రవేశ్యం. 3. లోపలికి దిగుమతి అయ్యే పణ్యాలమీద వాటి మూల్యంలో ఐదవ భాగం పన్నుగా వసూలు చేయాలి. 4. పుష్పాలు, ఫలాలు, కూరలు, ఆలుగడ్డలు మొదలైనం, దుంపలు, తీగలకు కాసే గుమ్మడి మొదలైనం (వాల్లిక్య), ధాన్యం, ఎండుచేపలు, మాంసం - ీటి మూల్యంలో ఆరవ వంతు పన్ను.

5. శంఖాలు, వజ్రాలు, మణులు, ముత్యాలు, పొగడాల హారాలు - ీటిమీద పన్ను పని, ప్రమాణం, సమయం, కూలి, ఫలం - ీటి నన్నింటిని బాగా పరిశీలించకలిగిన ఆ యా వస్తువుల లక్షణాలు బాగా తెలిసినవాళ్లచేత ఎంత పన్ను వెయ్యాలో నిర్ణయింపచేసి ఆ పన్ను ిధించాలి.

మూ. 1. క్షౌమదుకూలక్రిితానకఙ్కటహరితాలమనఃశిలాహిఙ్గుల కలోహవర్ణధాతూనాం చన్దనాగురుకటుకటుకకిణ్వావరాణాం సురాదన్తాజిన క్షౌమదుకూలనికరాస్తరణ ప్రావరణక్రిిజాతానామ్ అజైలకస్య చ దశభాగః, పఞ్చభాగః. ఆనుగ్రాహికం యథాదేశోపకారం స్థాపయేత్.

3. ద్వారాదేయం శుల్కపఞ్చభాగః. ఆనుగ్రాహికం యథాదేశోపకారం స్థాపయేత్.

వ్యా. 1. ముతక పట్టు, సన్నని పట్టు, క్రిితానం (చీనపట్టు బట్ట) కంకటం (దారంతో చేసిన కవచం, (స్వెట్టర్‌వంటిది), హరితాళం, మణిశిల, హింగులకం, ఇనుము, ఇతర ధాతువులు (ఖనిజపదార్థాలు), చందనం, అగురు, కటుకం (పిప్పిళ్లు మొ), కిణ్వం (మత్తు కలిగించే ఒకానొక ముడి పదార్థం - తైలాదులలోని మడ్డి వంటిది), అవరాలు (అలాంటి చిల్లర సరుకులు), మద్యం, ఏనుగు దంతాలు, మృగాల చర్మాలు, పట్టు దారం, సన్నపట్టు దారం, నేలమీద పరుచుకొనే జంబుఖానాలు (ఆస్తరణ), కప్పుకొనే శాలువలు( ప్రావరణ), పట్టు పురుగులనుండి తీసిన పట్టు, మేకలనుండి, గొఱ్ఱెలనుండి తీసిన వస్తువులు (ఉన్ని మొ.) వాటిమీద వాటి ఖరీదులో పదవ భాగం గాని, పదిహేనవభాగం గాని పన్ను.

2. వస్త్రాలు, నాలుగు కాళ్ల జంతువులు, మనుష్యులు, దారం, పత్తి, సుగంధద్రవ్యాలు, ఔషధాలు, కఱ్ఱలు, వెదుళ్లు, నారబట్టలు, చర్మలు, మట్టి పాత్రలు, ధాన్యం, తైలాలు, క్షారాలు, లవణం, మద్యం, పక్వాన్నం (పండిన పదార్థాలు) ీటి మీద ీటి మూల్యంలో ఇరవైయవభాగం గాని, ఇరవైయైదవభాగం గాని పన్ను.

3. చెల్లించవలసిన శుల్కంలో ఐదవవంతు ద్వారం దగ్గరనే వసూలు చెయ్యాలి. లేదా దేశానికి ఉపకారం అయే ిధంగా ఆ పన్నులో కొంత ఆనుగ్రాహికం (కన్సెషన్) నిర్ణయించాలి.

మూ. 1. జాతిభూిషు చ పణ్యానామిక్రయః. 2. ఖనిభ్యోధాతుపణ్యాదానే షట్ఛతమ్ అత్యయః. 3. పుష్పఫలవాటేభ్యః పుష్పఫలాదానే చతుష్పఞ్చాశత్పణో దణ్డః. 5. క్షేత్రేభ్యః సర్వసస్యాదానే త్రిపఞ్చాశత్పణః, పణోిధ్యర్ధపణశ్చ సీతాత్యయః.

వ్యా. 1. పణ్యాలను అిి పండిన చోట అమ్మకూడదు. 2. గనులనుంచి ధాతురూపమైన పణ్యాన్ని కొన్నవానికి, అిమ్మనవానికీ కూడ ఆరు వందల పణాలు అత్యయం (జుర్మానా). 3. పువ్వుల తోటలనుండి, పండ్లతోటల నుంచి పుష్పఫలాలు అిమ్మనా కొన్నా, యాభైనాలుగు పణాల దండం. 4. కూరలు పండే తోటలనుండి శాకాలు, మూలాలు,

కందాలు అ్ముమనా, కొన్నా, యాభైమూడు పణాల దండం. వ్యవసాయం భూములలో పండినవాటిని అక్కడ అ్ముమనా కొన్నాకొన్నవానికి ఒక పణం, అ్ముమనవానికి ఒకటిన్నర పణాలు (యాభైమూడు పణాలు కాక) దండం.

శ్లో. అతో నవపురాణానాం దేశజాతిచరిత్రతః,
పణ్యానాం స్థాపయేచ్ఛుల్కమత్యయం చాపకారతః.


ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ద్వావింశోఽధ్యాయః

శుల్కవ్యవహారః; ఆదితశ్చత్వారింశః.

వ్యా. అందువల్ల శుల్కాధ్యక్షుడు ఆ యా ప్రాంతాల చరిత్రను పట్టి, జాతుల చరిత్రను పట్టి కొత్త, పాత అయిన పణ్యాల శుల్కాన్ని నిర్ధారణ చెయ్యాలి. జరిగిన నష్టాన్ని పట్టి దండం విధించాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో శుల్కవ్యవహారాన్ని గూర్చిన ఇరవైరెండవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభైయవ అధ్యాయం సమాప్తం

133



అథ త్రయోవింశోఽధ్యాయః

చత్వారింశత్తమం ప్రకరణమ్ - సూత్రాధ్యక్షః

మూ. 1. సూత్రాధ్యక్షఃసూత్రవర్మవస్త్రరజ్జువ్యవహారం తజ్జాతపురుషైః కారయేత్. 2. ఊర్ణావల్కకార్పాసతూలశణక్షౌమాణి చ విధవా న్యఙ్గా కన్యా ప్రవ్రజితా దణ్డప్రతీకారిణీభిః రూపాజీవామాతృకాభిః, వృద్ధరాజదాసీభిః, వ్యుపరతోపస్థానదేవదాసీభిశ్చ కర్తయేత్.

3. శ్లక్ష్ణస్థూలమధ్యమతాం చ సూత్రస్య విదిత్వావేతనం కల్పయేత్. బహ్వల్పతాం చ. సూత్రప్రమాణం జ్ఞాత్వా తైలామలకోద్వర్తనైరేతా అనుగృహ్ణీయాత్.

4. తిథిషు ప్రతిపాదనమానైశ్చ కర్మ కారయితవ్యాః. సూత్రహ్రాసే వేతనహ్రాసః ద్రవ్యసారాత్.

వ్యా. 1. సూత్రాధ్యక్షుడు (నూలు, టెక్స్‌టైల్స్ శాఖ పర్యవేక్షణాధికారి) దారం, దారంతో చేసిన కవచాలు, వస్త్రాలు, త్రాళ్లు, వీటి వ్యాపారం వీటిలో మంచి నేర్పుగలవాళ్లచేత చేయించాలి.

2. ఉన్ని, చెట్లనార, పత్తి, బూరుగుదూది మొదలైన దూది, జనపనార, పట్టుదారం - వీటిని భర్తలు చనిపోయిన స్త్రీలచేత, అవిటి ఆడవాళ్లచేత, కన్యలచేత, ఇల్లు వదిలివేసిన స్త్రీలచేత, పనిచేయడం ద్వారా శిక్ష అనుభవిస్తున్న స్త్రీలచేత, వేశ్యల తల్లుల చేత, ముసలివాళ్లైన రాజదాసస్త్రీలచేత, దేవాలయాలకు వెళ్లడం మాని వేసి (ఆ పనినుంచి రిటైరైన) దేవదాసీలచేత వడికించడం, నేయించడం మొదలైనవి చేయించాలి.

3. నూలు సన్నంగా ఉండడం, లావుగా ఉండడం, మధ్యరకంలో ఉండడం - వీటిని బట్టి వాళ్లకి జీతాలు ఏర్పరచాలి. వాళ్లు ఎక్కువ పని చేయకలిగి ఉండడం, తక్కువ పని చేయకలిగి ఉండడం - వీటిని పట్టి కూడా జీతాలు

నిర్ణయించాలి. వాళ్లు ఎంత దూరం పని చేశారో తెలుసుకొని బాగా పనిచేసినవాళ్లకి తైలం ఉసిరికాయలు శరీరానికి (ఉష్ణోపశాంతికి) నలుగు పెట్టుకొనే పదార్థాలు ఇచ్చి అనుగ్రహించాలి.

4. పండుగలలో వాళ్లకి ఏమైనా అధికంగా ముట్టచేసి, గౌర◌ంచి పనులు చేయించుకోవాలి. వాళ్లు తిరిగి అప్పగించవలసిన సూత్రం తగ్గుతే దాని ◌లువను పట్టి జీతంతో కోత ◌ధించాలి.

మూ. 1. కృతకర్మప్రమాణకాలవేతనఫలనిష్పత్తిభిః కారుభిశ్చ కర్మ కారయేత్, ప్రతిసంసర్గం చ గచ్ఛేత్.

2. క్షౌమదుకూలక్రి◌తానరాఙ్కవకార్పాససూత్రవానకర్మాన్తాంశ్చ ప్రయుఞ్జానో గన్ధమాల్యదానైః అన్యైశ్చ ఔపగ్రాహికైః ఆరాధయేత్. వస్త్రాస్తరణప్రావరణ◌కల్పానుత్థాపయేత్.

3. కఙ్కటకర్మాన్తాంశ్చ తజ్జాతకారుశిల్పిభిః కారయేత్.

4. యాశ్చ అనిష్కాసిన్యః ప్రోషిత◌ధవాః న్యఙ్గాః కన్యకాః వా ఆత్మానం బిభృయుః తాః స్వదాసీభిరనుసార్య సోపగ్రహం కర్మకారయితవ్యాః.

5. స్వయమాగచ్ఛన్తీనాం వా సూత్రశాలాం ప్రత్యుషసి భాణ్డవేతన ◌నిమయం కారయేత్. సూత్రపరీక్షార్థమాత్రః ప్రదీపః.

వ్యా.1. ఎంత పని చెయ్యాలి. ఎంత కాలం చెయ్యాలి, జీతం ఎంత, ఎంత ఫలం సంపాదించాలి అనే ◌షయాలు నిర్ణయించి శిల్పులచేత పని చేయించాలి. వాళ్లతో దగ్గర సంబంధం పెట్టుకోవాలి.

2. ముతక పట్టు, సన్నని పట్టు, పట్టు పురుగులనుండి తీసిన పట్టు, ఉన్ని, పత్తి ◌టి దారం నేసే కర్మాగారాలు (◌ల్లులు) ఏర్పరచి అక్కడ పనిచేసేవాళ్లకి గంధద్రవ్యాలు, మాలలు, ఇంకా ఇతరమైన ఆకర్షకములైన వస్తువులు ఇస్తూ వాళ్లకు సంతోషం కలిగిస్తూ ఉండాలి. వాళ్లచేత అనేక◌ధాలైన వస్త్రాలు, ఆస్తరణలు, శరీరం ◌ద కప్పుకొనే వస్త్రాలు, తయారుచేయించాలి.

3. సూత్రాలతో కవచాలు తయారు చేయడంలో నేర్పుగల శిల్పులచేత అలాంటి కవచాలు తయారుచేసే కర్మాగారాలు నడిపించాలి.

4. ఇంటినుంచి బైటకు రాని స్త్రీలు, భర్తలు దూరదేశంలో ఉన్నవాళ్లు, ◌ధవలు, అవయవ లోపాలు ఉన్నవాళ్లు. ◌వాహం కాని వాళ్లు, తమ కాళ్ల◌దనే తాము నిలబడాలి అనుకునే స్త్రీలు - ఇలాంటి స్త్రీలను తన దాసీస్త్రీలచేత ఒప్పించి వాళ్లచేత బహుమాన పూర్వకంగా ఈ పనులు చేయించాలి. (సరుకు వాళ్ల ఇళ్లకే పంపించి పని చేయించాలి).

5. సూత్రశాలకు స్వయంగా తెల్లవారు జామునందే వచ్చే స్త్రీలనుండి వాళ్లు తయారుచేసిన సరుకు తీసికొని వాళ్ల జీతం ఇవ్వాలి. ఆ సమయంలో సూత్రం పరీక్షించడానికి మాత్రమే సరిపడే కాంతి గల దీపం ఉండాలి.


మూ. 1. స్త్రియా ముఖసందర్శనే అన్యకార్యసంభాషాయాం వా పూర్వఃసాహసదణ్డః. వేతనకాలాతిపాతే మధ్యమః. అకృతకర్మవేతనప్రదానేచ.

2. గృహీత్వావేతనం కర్మ అకుర్వత్యాః అఙ్గుష్ఠసందంశం దాపయేత్. భక్షితా పహృతావస్కన్దితానాం చ. వేతనేషు చ కర్మకరాణామపరాధతో దణ్డః.

3. రజ్జువర్తకైః చర్మకరైశ్చ స్వయం సంసృజ్యేత. భాణ్డాని చ వరత్రా దీని వర్తయేత్.

వ్యా. 1. అలా వచ్చిన స్త్రీ ముఖం చూచినా, సూత్రాన్ని గూర్చి మాత్రమే తప్ప మరి ఏ ఇతర ిషయాలు ఆ స్త్రీతో మాటలాడినా ఆ పరీక్షకునికి పూర్వసాహసదండం ిధించాలి. జీతం ఇవ్వవలసిన కాలం దాటబెడితే మధ్యమసాహసదండం. పనిచేయకుండా వేతనం ఇచ్చినా కూడ మధ్యమ సాహసదండమే.

134



2. వేతనం తీసికొని పని చేయని స్త్రీ బొటన-మధ్యవేళ్లు ఛేదింపచెయ్యాలి. ఇచ్చిన సరుకు కాజేసినా, దాన్ని అపహరించి పారిపోయినా పైన చెప్పిన దండమే ిధించాలి. కర్మకరులు ఏదైనా అపరాధం చేస్తే చేసిన అపరాధాన్ని పట్టి జీతంలో తగ్గించి దండించాలి.

3. త్రాళ్లు పేనేవాళ్లతోను, కర్మకారులతోను సూత్రాధ్యక్షుడు స్వయంగా సంబంధం పెట్టుకోవాలి. వాళ్లచేత పశువులను బంధించే త్రాళ్లు మొదలైన సరుకులు పేనించాలి.

శ్లో. సూత్రవల్కమయీ రజ్జూర్వరత్రా వైత్రవైణ ీః,
సాన్నాహ్యా బన్ధనీయాశ్చ యానయుగ్యస్య కారయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే త్రయో ంశోధ్యాయః, సూత్రాధ్యక్షః, ఆదితశ్చతుశ్చత్వారింశః.

వ్యా. పత్తి దారం మొదలైనవాటితోను, జనపనార మొదలైనవాటితోను త్రాళ్లు, పేప, వెదురు బెరళ్లతో వరత్రలను (గట్టి త్రాళ్లు) తయారు చేయించాలి. ఇ ి యుద్ధ రంగాలలోను, బళ్లు, రథాలు, కట్టడానికీ, అశ్వాదులను రథాదులకు కట్టడానికి ఉపయోగిస్తాయి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో సూత్రాధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైమూడవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభైనాల్గవ అధ్యాయం సమాప్తం.

అథ చతుర్వింశో ధ్యాయః
ఏకచత్వారింశం ప్రకరణమ్ - సీతాధ్యక్షః

మూ. 1. సీతాధ్యక్షః కృషితన్త్రశుల్బవృక్షాయుర్వేదజ్ఞః తద్జ్ఞసఖో వా సర్వధాన్యపుష్పఫలశాకకన్దమూలవాల్లిక్యక్షౌమకార్పాసబీజాని యథాకాలం గృహ్ణీయాత్.

2. బహుహలపరికృష్టాయాం స్వభూమౌ దాసకర్మకరదణ్డప్రతికర్తృభిర్వాపయేత్.


3. కర్షణయన్త్రోపకరణబలీవర్దైశ్చైషామాసఙ్గం కారయేత్. కారుభిశ్చ కర్మారకుట్టాకభేదకరజ్జువర్తకసర్పగ్రాహాదిభిశ్చ.

4. తేషాం కర్మ ఫల ినిపాతే తత్ఫలహానం దణ్డః.

వ్యా. 1. సీతాధ్యక్షుడు (వ్యవసాయశాఖ అధ్యక్షుడు) వృద్ధ పరాశరాదులు రచించిన కృషిశాస్త్రం, శుల్బశాస్త్రం (భూ ిలోని జలనాడులను తెలుసుకునే శాస్త్రం), అగ్నివేశాదులు రచించిన వృక్షాయుర్వేదం- ీటిలో ప్రా ీణ్యం సంపాదించి, లేదా, ీటిలో ప్రా ీణ్యం ఉన్నవాళ్ల సహాయం తీసికొని సమస్తమైన ధాన్యాల బీజాలను, పుష్ప-ఫల-శాక-కంద-మూలబీజాలను, తీగలకు కాసే గుమ్మడి మొదలైన వాటి బీజాలను, క్షౌమం తీసే చెట్ల బీజాలను, పత్తి బీజాలను ఆ యా తగిన సమయాలలో సేకరించాలి.

2. ఆ బీజాలను చాలా నాగళ్లచేత దున్నిన స్వభూ◌ిలో (ఆ యా పంటలకు అనువైన భూ◌ిలో) దాసులచేత, కర్మకరులచేత, దండప్రతికర్తల చేత (ఏదైన అపరాధానికి అనుభ◌ించదగిన కారాగారవాసాదిశిక్షకు బదులు పనులు చేసేవాళ్లు దండప్రతికర్తలు) చల్లించాలి.

135



3. తస్యోపలబ్ధిర్బృహస్పతేః స్థానగమనగర్భాధానేభ్యః శుక్రో దయాస్తమయచారేభ్యః సూర్యస్య ప్రకృతివైకృతాచ్చ.

4. సూర్యాత్ బీజసిద్ధిః. బృహస్పతేః సస్యానాం స్తమ్బకరితా. శుక్రాత్ వృష్టిరితి.

వ్యా. 1. ఆ యా రకాల భూములలో పంటలు బాగా పండడానికి అవసరమైన వర్షపాతం చెపుతున్నాడు. - మరుభూములలో పదహారు ద్రోణాల వర్షం, అనూపాలలో (జలప్రాయమైన-నీళ్లు బాగా లభించే భూములలో) ఇరవైనాలుగు ద్రోణాల వర్షం పంటలకు అనుకూలంగా ఉంటుంది.

(వర్షించిన నీళ్లు కొలవడానికి నిర్మించిన ఒక హస్తం కైవారం గల పాత్రలో ఒక ద్రోణం నీళ్లు నిండుతే అక్కడ ఒక ద్రోణం వర్షం కురిసినట్లు లెక్క. ఆ ◌ధంగా పదహారుద్రోణాలు మొదలైన లెక్కలు కట్టి ఏ భూ◌ికి ఎంత నీరు సరిపడుతుందో చూచుకొనేవారు). ఇప్పుడు ఆ యా దేశాలకు ఎంత వర్షం అవసరం అవుతుందో చెప్పబడుచున్నది.

అశ్మక (ఆరట్ట) దేశంలో పదమూడున్నర ద్రోణాల వర్షం, అవంతిదేశంలో ఇరవైమూడు ద్రోణాల వర్షం, పాశ్చాత్య దేశాలకు అ◌ితమైన వర్షం అవసరం. మంచుచేత పంటలు పండే ప్రదేశాలలోను హిమవత్ప్రాంతప్రదేశాలలోను కాలవల ద్వారా సాగు జరిగే దేశాలలోను ఆ యా కాలాలను పట్టి సస్యనిష్పత్తి బాగుంటుంది. అనగా ◌ేటికి వర్షాపేక్ష అంతగా ఉండదు.

2. పైన చెప్పిన దేశాలలోని వర్షపాతంలో మూడవ వంతు వర్షం వర్షాకాలమాసాలైన శ్రావణభాద్రపద ఆశ్వయుజ కార్తికమాసా లనే నాలుగు మాసాలలో మొదటిది నాల్గవది అయిన శ్రావణ కార్తీకమాసాలలో పడుతుంది. ◌ిగిలిన రెండు మూడవ వంతుల వర్షం మధ్యలోని భాద్రపద ఆశ్వయుజమాసాలలో పడుతుంది. వర్షం ఈ ◌ధంగా ఉంటే దేశం కాంతిమంతంగా ఉంటుంది.

3. బృహస్పతి గ్రహం యొక్క స్థాన-గమన-గర్భాధానాలవల్ల, శుక్రుని ఉదయ- అస్తమయ-చారాలవల్ల, సూర్యుని ప్రకృతివైకృతంవల్లా సుషమారూపాన్ని (దేశం కాంతిమంతంగా ఉంటుందనే ◌ిషయం) ఊహించబడుతుంది. బృహస్పతి మేషాదిరాసులలో ఉండడం స్థానం. వృషభాదులలో ప్రవేశించడం గమనం. మార్గశీర్షం మొదలైన ఆరు మాసాలలో మంచు పడడం మొదలైనది గర్భాధానం. శుక్రుడు సూర్యుడున్న రాసినుంచి దూరంగా ఉండడం ఉదయం. సూర్యునితో కలిసి ఒక రాసిలో ఉండడం అస్తమయం. ఆషాఢ మాసంలో పంచ◌ి మొదలైన తొ◌ిమ్మది తిథులలో (ఆ యా రాసులలో సంచరించడం చారం. సూర్యుని స్వభావానికి ◌ిరుద్ధంగా గూడు కట్టడం మొదలైనది ప్రకృతివైకృతం.

4. సూర్యుని స్థితిని పట్టి సస్యఫలసిద్ధి ఊహించబడుతుంది. బృహస్పతి స్థితిని పట్టి సస్యాలు వెన్ను వేయడం ఊహించబడుతుంది. శుక్రుని స్థితిని పట్టి వర్షం ఊహించబడుతుంది.

శ్లో. త్రయః సాప్తాహికా మేఘా అశీతిః కణశీకరాః,
షష్టిరాతపమేఘానామేషా వృష్టిః సమాహితా.
వాతమాతపయోగం చ ిభజన్ యత్ర వర్షతి,
త్రీన్ కర్షకాం శ్చ జనయంస్తత్ర సస్యాగమో ధ్రువః.

వ్యా. మూడు మేఘాలు ఏడు అహోరాత్రాలు అిచ్ఛిన్నంగా వర్షం కురుస్తాయి. ఎనభై మేఘాలు పెద్ద పరిమాణంలో ఉన్న తుంపరలు వర్షిస్తాయి. అరవై మేఘాలు ఎండతో కలిసి ఉంటాయి. - ఒక ప్రక్క వర్షం ఒకప్రక్క ఎండా ఉంటూంటాయి అని అర్థం. ఈ ిధమైన వర్షపాతం సమమైన వర్షపాతం, ఇది సస్యానుకూలమైనది.

ఏ దేశంలో మేఘం వర్షాన్నీ, ఎండనూ చక్కగా ిభజించి వర్షిస్తూ మూడు మూడు కృషులను ప్రవర్తింపచేస్తుందో (మూడు పంటలు వేయడానికి ీలు కల్పిస్తుందో) అక్కడ మంచి పంట తప్పని సరిగా పండుతుంది. "త్రీన్ కర్షకాన్"కు బదులు "త్రీన్ కరీషాన్" అనే పాఠం ఉన్నదట. ఆ పక్షంలో మూడు పర్యాయాలు గోమయాదులను ఎరువునిిత్తం సేకరించడానికి ీలు కల్పిస్తుందో అని అర్థం.

మూ. 1. తతః ప్రభూతోదకమ్ అల్పోదకం వా సస్యం వాపయేత్.

2. శాలిర్రీహికోద్రవతిలప్రియఙ్గుదారకవరకాః పూర్వవాపాః. ముద్గమాషశైబ్యా మధ్యవాపాః. కుసుమ్భమసూరకులుత్థయవగోధూమకలాయాతసీ సర్షపాః పశ్చాద్వాపాః.

3. యథర్తువశేన వా బీజావాపాః.


4. వాపాతిరిక్తమర్ధసీతికాః కుర్యుః. స్వవీర్యోపజీనో వా చతుర్థపఞ్చభాగికాః. యథేష్టమనవసితభాగం దద్యురన్యత్ర కృచ్ఛ్రేభ్యః.

వ్యా. 1. ఎంత వర్షం పడిందో తెలుసుకొన్న తరవాత వర్షప్రమాణాన్ని పట్టి, ఎక్కువ నీరు కావలసిన పంటగాని, తక్కువ నీరు కావలసిన పంట గాని వెయ్యాలి.

2. శాలి (ఒక వరి), ్రీహి (ఒకరకం వరి), కొఱ్ఱలు, తిలలు, ప్రియంగువులు, దారకులు, వరకలు - ఇి కాలంలో ముందు చల్లవలసిని. పెసలు, ినుములు, శైబ్యాలు - ఇి మధ్య చల్లవలసిని. కుసుంభం, మసూరం (ఒక రకం శనగలు). ఉలవలు, యవలు, గోధుమలు, కలాయాలు, అతసులు, తెల్లఆవాలు (సీజన్) చివర చల్లవలసిని.

3. లేదా ఋతువులను పట్టి సరియైన కాలం నిర్ణయించుకొని ిత్తనాలు చల్లాలి.

4. సీతాధ్యక్షుడు ిత్తనాలు చల్లగా ిగిలిన భూిలో అర్ధసీతికులు (పంటలో సగం భాగం తీసుకొనే వ్యవసాయదారులు) వ్యవసాయం చెయ్యాలి, లేదా స్వవీర్యోపజీవులు (కష్టపడి పనిచేసే వాళ్లు) నాల్గవ వంతు గాని, ఐదవ వంతు గాని తీసికొని వ్యవసాయం చెయ్యాలి. ిగిలినది రాజుకు చెందుతుంది అని అర్థం. వ్యవసాయం చేస్తామని భూి తీసికొని ఆ పని పూర్తి చేయనివాళ్లు రాజు ఎంత ిధిస్తే అంత పంట రాజుకు ఇవ్వాలి. అయితే 3 ప్రాకృతిక క్లేశాలచేతనైనా ఇవ్వజాలనివాళ్లు రాజుకు ఏిు ఇవ్వవలసిన పని లేదు.



ఈ సందర్భంలో గణపతి శాస్త్రి ఒక ప్రాచీనశ్లోకం ఉదాహరించారు-

"రాజా భూమేః పతిర్దృష్టః శాస్త్రజ్ఞైరుదకస్య చ,
తాభ్యామన్యత్తు యద్ద్రవ్యం తత్ర స్వామ్యం కుటుంబినః".

"భూమి నీరూ కూడ రాజు సొత్తు. కుటుంబవంతులకు ఈ రెండింటిని మినహాయించి గృహ పశ్వాదులమీద మాత్రమే అధికారం".

మూ. 1. స్వసేతుభ్యఃహస్తప్రవర్తితముదకభాగం పఞ్చమం దద్యుః. స్కన్ధప్రావర్తిమం చతుర్థమ్, స్త్రోతోయన్త్రప్రావర్తిమం తృతీయమ్.

2. చతుర్థం నదీసరస్తటాకకూపోద్ఘాటమ్.

3. కర్మోదకప్రమాణేన కైదారం, హైమనం, గ్రైష్మికం వా సస్యం స్థాపయేత్.

4. శాల్యాది జ్యేష్ఠమ్, షణ్డో మధ్యమః. ఇక్షుః ప్రత్యవరః. ఇక్షవో హి బహ్వాబాధాః వ్యయగ్రాహిణశ్చ.

5. ఫేనాఘాతో వల్లీఫలానాం, పరీవాహాన్తాః, పిప్పలీమృద్వీకేక్షూణామ్, కూపపర్యన్తాః శాకమూలానామ్, హరణిపర్యన్తాఃహరితకానాం, పాల్యోలవానాం గన్ధభైషజ్యో శీరహ్రీవేరపిణ్డాలుకాదీనామ్, యథాస్వం భూమిషు చైతన్య స్వల్పాశ్చానూప్యాశ్చౌషధీః స్థాపయేత్.

వ్యా. 1. తమ జలాలయాలనుంచే చేతులతో (కుండలు మొదలైన వాటితో) నీరు పోసి పండించిన వాళ్లు పంటలో ఐదవభాగం రాజుకు ఇవ్వాలి. కావడి మీద నీరు తీసుకొని పండించిన దానిలో నాల్గవ వంతు ఇవ్వాలి. మోట మొదలైన జలయంత్రాల చేత నీరు తీసుకొని పండించినదానిలో మూడవ వంతు ఇవ్వాలి.

2. నదులు, పెద్ద చెరువులు, చిన్న చెరువులు, నూతులు - వీటినుండి యంత్రాల ద్వారా నీరు తీసుకొని పండించినదానిలో నాల్గవ వంతు ఇవ్వాలి.

3. నీరు లభించడాన్ని పట్టి వరిచేలల్లో పండేదాన్ని, శీతకాలం పంటలనూ, గ్రీష్మంలో పండే పంటలను నాటించాలి.

4. శాలి మొదలైనవి అత్యుత్తమైనవి, అరటి మొదలైనది మధ్యమం. చెరుకుపంట అధమం; ఎందువల్లననగా చెరుకుపంటకు చాలా విఘాతాలు కలుగుతుంటాయి, ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది.

5. తీగలకు కాసే ఫలాలకు (బీర, గుమ్మడి మొ.) నీటి నురుగు తగిలే ప్రదేశాలు మంచివి. జల ప్రవాహానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలు పిప్పళ్లకి, ద్రాక్షకి, చెరువుకి మంచివి, కూరగాయలకి, దుంపలకి నూతికి దగ్గరగా ఉన్న భూమి, కాలవ ప్రక్క భూములు పచ్చగడ్డి మొదలైనవాటికి, పొలం మధ్య ఏర్పరచి నీరు నింపిన భూములు (పాల్య) కోసి తీసుకునే గంధద్రవ్యాల మొక్కలకీ, ఉల్లి మొదలైన ఔషధోపయుక్తమైనవాటికీ, హ్రీవేరం, పిండాలుకం మొదలైనవాటికీ మంచివి. ఆ యా భూములకు తగినట్లుగా మెట్ట భూములలోనూ, తేమనేలలలోను పండే పంటలు వేయించాలి.

మూ. 1. తుషారపాయనమ్ ఉష్ణశోషణం వా సప్తరాత్రాదితి ధాన్యబీజానామ్. త్రిరాత్రం పఞ్చరాత్రం వా కోశీధాన్యానామ్. మధుఘృత సూకరవసాభిః శకృద్యు క్తాభిఃకాణ్డబీజానాం ఛేదలేపః, మధుఘృతేన కన్దానామ్. అస్థిబీజానాం శకృదాలేపః. శాఖినాం గర్తదాహో గోస్థిశకృద్భిఃకాలే దౌహృదంచ.

2. ప్రరూఢాంశ్చ అశుష్కకటుమత్స్యాంశ్చ స్నుహిక్షీరేణ పాయయేత్.

3. శ్లో. కార్పాసపారం నిర్మోకం సర్పస్య చ సమాహరేత్,
న సర్పాస్తత్ర తిష్ఠన్తి ధూమో యత్రైష తిష్ఠతి.

వ్యా. ధాన్యాల ఃత్తనాలను ఏడు రోజుల పాటు రాత్రులయందు మంచులో ఉంచుతూ పగలు ఎండలో ఎండబెట్టాలి. ఃనుములు, పెసలు మొదలైన కోశీధాన్యాల (పైన గుల్ల ఉండే ధాన్యాల) ఃత్తనాలకు మూడు రోజులు గాని, ఐదు రోజులు గాని ఈ ఃధంగా చెయ్యాలి. చెరుకు మొదలైన కాడలు పాతే బీజాలను(కాండబీజాలను) కోసిన చోట పేడలో తేనె, నెయ్యి, పంది కొవ్వు కలిపి పూయాలి. దుంప జాతుల ఃత్తనాలను కోసిన చోట తేనె, నెయ్యి పూయాలి.

ఎముకల వలె గట్టిగా ఉండే పత్తి మొదలైన వాటి ఃత్తనాలకు పేడ పూయాలి. మాఃడి మొదలైన మొక్కలు పాతడానికి ముందు పాతే గోతులను కాల్చి పాతాలి; పుష్పఫలాదుల కాలంలో దౌహృదం (చెట్లు బాగా పెరిగి బాగా పూయడానికి, కాయడానికీ చేసే సంస్కారానికి దౌహృదం అని పేరు) చెయ్యాలి.

2. పై బీజాలు మొలకలెత్తిన వెంటనే వాటిఃద పచ్చిగా ఉన్న చిన్న చేపలు కలిపిన స్నుహి అనే మొక్కనుండి తీసిన పాలు ఎరువుగా వెయ్యాలి. (ఇలా చేస్తే పురుగు పట్టకుండా ఉంటుంది).

3. "పత్తిగింజలు, పాము కుబుసం ఈ రెండూ కలిపి ధూపం వేస్తే ఆ ధూపం వేసిన చోట సర్పాలు ఉండవు."


మూ. 1. సర్వబీజానాం తు ప్రథమవాపే సువర్ణోదకసంప్లుతాం పూర్వముష్టిం వాపయేత్. అముం మన్త్రం చ బ్రూయాత్.

శ్లో. "ప్రజాపతయే కాశ్యపాయ దేవాయ నమః సదా
సీతా మే ఋధ్యతాం దేః బీజేషు చ ధనేషు చ"

2. షణ్డవాట గోపాలకదాసకర్మకరేభ్యః యథా పురుష పరివాపం భక్తం కుర్యాత్. సపాదపణికం మాసం దద్యాత్. కర్మానురూపం కారుభ్యోభక్తవేతనమ్.

3. ప్రశీర్ణం చ పుష్పఫలం దేవకార్యార్థం, ్రఃహియవమాగ్రయణార్థం శ్రోత్రియాస్తపస్వినశ్చాహరేయుః. రాశిమూలమ్ ఉఞ్ఛవృత్తయః.





వ్యా. 1. ఏ ఃత్తనాలైనా ముందుగా చల్లేటప్పుడు మొట్టమొదటి పిడికెడు ఃత్తనాలు బంగారం ముంచిన నీళ్లతో తడిపి ఈ మంత్రం చదువుతూ చల్లించాలి -

"సృష్టికర్తయైన కాశ్యపునికీ లేదా బ్రహ్మదేవునికీ, సూర్యునికీ, పర్జన్యదేవునికీ (వర్ష దేవతకు) ఎల్లప్పుడు నమస్కారం. దేఃయైన (పూజ్యురాలైన, తల్లియైన) సీత (దున్నిన నేల) ఃద చల్లిన ఃత్తనాలు, పంటలు బాగా వృద్ధిపొందుగాక"

2. అరటి తోటలు, చెరుకు తోటలు మొదలైనవాటిని (షణ్డ) రక్షించేవాళ్లకు, గోపాలకులకు (గోవులను, ఎద్దులను రక్షించేవాళ్లకూ), దాసులకు,

పనివాళ్లకు వాళ్లు చేసిన పనికి తగిన ిధంగా భోజనాలు (భక్తం్సబత్తెం) ఏర్పాటు చెయ్యాలి. నెలకు ఒకటింపావు పణాలు జీతం ఇవ్వాలి. వడ్రంగులు మొదలైన శిల్పులకు వాళ్లు చేసిన పనులను పట్టి భోజనం (బత్తెం) జీతం ఇవ్వాలి.

3. స్వయంగా రాలిన పువ్వులూ, పండ్లూ దేవతాపూజాదుల నిిత్తమూ, స్వయంగా రాలిన ధాన్యం, యవలు ఆగ్రయణం కొరకు (పంటలు క్రొత్తగా వచ్చినప్పుడు ఆ ధాన్యాదులతో చేసే ఒకానొక ఇష్టికి - యాగానికి - ఆగ్రయణం అని పేరు) శ్రోత్రియులు, మునులు తీసికొనవచ్చును. కళ్లంలోని ధాన్యరాశులు తీసివేసిన చోట ిగిలి అక్కడ పడి ఉన్న వెన్నులు ఉంఛవృత్తిచేసే వాళ్లు (అలాంటిి ఏరుకొని వాటితో జీించేవాళ్లు) తీసికొనవచ్చును.

శ్లో. యథాకాలం చ సస్యాది జాతం జాతం ప్రవేశయేత్.
న క్షేత్రే స్థాపయేత్ కించిత్ పలాలమపి పణ్డితః.
ప్రకరాణాం సముచ్ఛ్రాయాన్ వలభీర్వా తథాిధాః,
న సంహతాని కుర్వీత న తుచ్ఛాని శిరాంసి చ.
ఖలస్య ప్రకరాన్ కుర్యాన్మణ్డలాన్తే సమాశ్రితాన్.
అనగ్నికాః సోదకాశ్చ ఖలే స్యుః పరికర్మిణః.


ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే చతుర్వింశోిధ్యాయః
సీతాధ్యక్షః, ఆదితః పఞ్చచత్వారింశః

వ్యా. "ఆయా కాలాలలో పండిన సస్యాన్ని పండినది పండి నట్లుగా కోష్ఠాగారంలో చేర్చాలి. తెలివైన సీతాధ్యక్షుడు ఏిి కూడా, చివరికి పొల్లు, వట్టిగడ్డీ కూడా పొలంలో ిడిచిపెట్టకూడదు".

"ధాన్యం నిలవచేసే స్థానాలను చాలా ఎత్తుగా కట్టించాలి. లేదా ఆ ిధమైన చాలా ఎత్తుగా ఉండే డాబా ఇండ్లను నిర్మించాలి. ఆ కోష్ఠాలు ఒకదాని కొకటి దగ్గర దగ్గరగా ఉండేటట్లు కట్టించకూడదు. వాటిపై కప్పులు తేలికగా ఉండే టట్లు నిర్మించకూడదు. ఝంఝామారుతాదులకు ఎగిరిపోకుండా చాలా గట్టిగా ఉండేటట్లు కట్టించాలి."

"ప్రకరణాలను (ధాన్యకోష్ఠాలను) మండలాకారంగా ఉండే కళ్లాల దగ్గరగా ఉండేటట్లు ఏర్పరచాలి. కళ్లాలలో పని చేసేవాళ్లు నిప్పు దగ్గరకు రానీయకూడదు; నీళ్లు దగ్గరగా ఉంచుకోవాలి (అగ్నిప్రమాదం నుంచి రక్షించుకొనడంకొరకు)".

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో సీతాధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైనాల్గవ అధ్యాయం సమాప్తం. ప్రారంభం నుంచి నలభైఐదవ అధ్యాయం సమాప్తం.



అథ పఞ్చింశోిధ్యాయః
ద్విచత్వారింశం ప్రకరణమ్ - సురాధ్యక్షః



మూ. 1. సురాధ్యక్షః సురాకిణ్వవ్యవహారాన్ దుర్గే జనపదే స్కన్ధావారే వా తజ్జాతసురాకిణ్వవ్యవహారిభిః కారయేదేకముఖమనేకముఖం వా, ిక్రయక్రయవశేన వా, షట్ఛతమత్యయమన్యత్ర కర్తృిక్రేతౄణాం స్థాపయేత్. గ్రామాదనిర్ణయన మసంపాతం చ సురాయాః, ప్రమాదభయాత్

కర్మసు నిర్దిష్టానామ్, మర్యా దాతిక్రమభయాదార్యాణామ్, ఉత్సాహనభయాచ్చ తీక్ష్ణానామ్.

2. లక్షితమల్పం వా చతుర్భాగమ్, అర్ధకుడుబం, కుడుబమ్, అర్ధప్రస్థం వేతి జ్ఞాతశౌచా నిర్హరేయుః.

3. పానాగారేషు వా పిబేయురసంచారిణః.

4. నిక్షేపోపనిధిప్రయోగాపహృతాదీనామ్, అనిష్టాపగతానామ చ ద్రవ్యాణాం జ్ఞానార్థమ్ అస్వాఁకం కుప్యం హిరణ్యం చోపలభ్య నిక్షేప్తారమన్యత్ర వ్యపదేశేన గ్రాహయేత్. అతివ్యయకర్తారమ్, అనాయతివ్యయం చ.

వ్యా. 1. సురాధ్యక్షుడు (The Controller of spirituous liquors) మద్యానికీ, కిణాలకి (Ferments) సంబంధించిన క్రయ ఁక్రయ వ్యవహారాలను, వాటియందు నేర్పు కలవాళ్లచేత (ఈ వ్యవహారంలోనే పుట్టి పెరిగిన వాళ్లచేత-తజ్జాత) దుర్గంలోను, జనపథంలోను (గ్రామ ప్రాంతంలోను) సైన్యావాసాలలోను, ఒక ప్రదేశంలో గాని, అనేకమైన స్థానాలలో గాని, క్రయ ఁక్రయాలకు ఁలు ఉండడాన్ని బట్టిగాని చేయించాలి.

ఈ ఁధంగా నిర్ణయించిన స్థానాలలో కాక ఇతర స్థానాలలో మద్యాదులు తయారుచేసిన వాళ్లకీ, కొనేవాళ్లకీ, అమ్మేవాళ్లకీ ఆరు వందలు పణాలు జుర్మానా నిర్ణయించాలి.

మద్యాదులను గ్రామనుండి బైటకు తీసికొని వెళ్లడం గాని, దానిని ఎక్కువ ప్రమాణంలో నిల్వచేయడం గాని జరగనివ్వకూడదు. అలా జరిగితే కర్మలలో నియుక్తులైనవాళ్లు తమ కర్తవ్యాల ఁషయంలో సోమరితనం వహిస్తారు. ఆర్యులు (పెద్ద మనిషి తరహాగా ఉండవలసినవాళ్లు) నియమాలను అతిక్రఁస్తారు. తీక్ష్ణస్వభావం గలవాళ్లు మద్యం తాగి క్రూర కృత్యాలు చేస్తారు.

2. అయితే పెద్ద మనుషులుగా గుర్తింపబడిన వ్యక్తులు ముద్ర వేసిన అల్ప ప్రమాణమైన సురను గాని, నాల్గవ వంతు కుడుబం గాని, అర్ధకుడుబం గాని, ఒక కుడుబం గాని, ప్రస్థంలో సగం గాని, ఒక ప్రస్థం కాని తీసికొని వెళ్లవచ్చును.

3. లేదా వాళ్లు మత్తుగా ఉన్న సమయంలో బైట తిరగకుండా పాన గృహాలలోనే మద్య పానం చేయవచ్చును.

4. మద్య పానం కోసం పానశాలకి వచ్చినవాళ్లు ఎవరైనా తమఁ కాని కుప్యాన్ని (ఖడ్గాదులకు) గాని, బంగారం కాని కుదువబెడితే, సందేహం కలిగిన సురాధ్యక్షుడు, నిక్షేపం ద్వారా గాని (దాచడానికి ఇవ్వడం నిక్షేపం) ఉపనిధిగా (ఒకరి దగ్గర ఉంచబడినది- డిపాజిట్)గాని, తాకట్టుగా గాని అపహరించడంవల్ల గాని వాళ్లకి లభించినఁ, లేదా ఏదైనా మరొక అపమార్గం ద్వారా వాళ్లకి లభించినఁ అయిన ఆ సొమ్ముల అసలు స్వాఁని తెలుసుకొనడం కోసం వాళ్లని ఏదో వంకఁద మద్యశాలలో కాక మరొక స్థానంలో రాజభటులచేత పట్టించాలి. ఎక్కువ ధనం ఖర్చు పెడుతున్నవానినీ, ఆదాయానికి ఁంచిన ఖర్చు చేస్తున్నవానినీ కూడా పట్టించాలి.

మూ. 1. న చానర్ఘేణ కాలికాం వా సురాం దద్యాత్ అన్యత్ర దుష్టసురాయాః. తామన్యత్ర ఁక్రాపయేత్. దాసకర్మకరేభ్యో వా వేతనం దద్యాత్. వాహనప్రతిపానం, సూకరపోషణం వా దద్యాత్.

2. పానాగారాణి అనేకకక్ష్యాణి ఁభక్తశయనాసనవన్తి పానోద్దేశాని గన్ధమాల్యోదకవన్తి ఋతుసుఖాని కారయేత్.

3. తత్రస్థాః ప్రకృత్యౌత్పత్తికౌ వ్యయౌ గూఢా ఁద్యుః ఆగన్తూంశ్చ.

4. క్రేతృాణాం మత్తసుప్తానామ్ అలఙ్కారాచ్ఛాదనహిరణ్యాని చ ఁద్యుః. తన్నాశే వణిజః తచ్చ తావచ్చ దణ్డం దద్యుః.

5. వణిజస్తు సంవృతేషు కక్షా ్యంభాగేషు స్వదాసీభిః పేశలరూపాభి రాగన్తూనాం వాస్తవ్యానాం చ ఆర్యరూపాణాం మత్తసుప్తానాం భావం ిద్యుః.


వ్యా. 1. సురకు వెంటనే ఖరీదు తీసుకొనకుండా కాలాంతరంలో దాని ఖరీదు చెల్లించే పద్ధతిలో దానిని అమ్మకూడదు. దుష్టమైన సుర అయితే మాత్రం దానిని అరువుకు అమ్మవచ్చును. అలాంటి దుష్టమైన (పాడైపోయిన, నిలవ ఉండిపోయిన) సురను మరొక చోటికి పంపి అక్కడ అ్ముంచాలి. లేదా దాన్ని దాసులకు, కర్మకారులకూ జీతానికి బదులు ఇవ్వాలి. లేదా దానిని ఎద్దులు, గుఱ్ఱాలు మొదలైన బళ్లులాగే పశువులకు మత్తు బలం కలిగించే పానంగా ఇవ్వాలి లేదా పందులకు పోషక పానీయంగా ఇవ్వాలి.

2. పానగృహాలలో చాలా గదులు, వాటిలో వేరు వేరు పక్కలు, ఆసనాలు ఏర్పరచాలి. మద్య పానం చేసే స్థానాలలో సువాసనలు, ద్రవ్యాలు, పుష్పమాలలు, ఉదకం ఉండేటట్లు చూడాలి. వేరు వేరు ఋతువులలో సుఖకరంగా ఉండే టట్లు ఏర్పరచాలి.

3. గూఢచారులు అక్కడ ఉపచారకుల వేషాలలో ఉండి మద్యపానం చేసేవాళ్లు మామూలుగా చేసే ఖర్చులూ, కొన్ని ిశిష్ట సమయాలలో చేసే ఖర్చులూ పరిశీలిస్తూ ఉండాలి. ిదేశాలనుంచి వచ్చేవాళ్లని గూర్చి తెలుసుకుంటూండాలి.

4. మత్తెక్కి నిద్రపోతూన్న క్రేతల (మద్యం కొనేవాళ్ల) శరీరాలుద ఏ అలంకారాలు, ఏ ిధమైన వస్త్రాలు ఉన్నాయో, ఎంత ధనం ఉందో తెలుసుకోవాలి. అం ఏమైనా పోతే వర్తకులు ఎంత సొమ్ము ఉంటుందో అదీ, దానికి మరంత సొమ్ము దండంగా వాళ్లకి (సొమ్ము పోయిన మద్యసేవకులకు) ఇవ్వాలి.





5. వర్తకులైతే రహస్యమైన కక్షా ్యంభాగాలలో (గదులలోని చిన్న ంభాగాలలో) మత్తెక్కి నిద్రపోతూన్న, ఆర్యుల వలె (పెద్దమనుష్యుల వలె) కనబడుతున్న ిదేశీయుల భావాలనూ, ఆ గ్రామ నగరాదులలోనే నివసించేవాళ్ల భావాలనూ సుకుమారమైన రూపం గల తమ దాసీస్త్రీల ద్వారా తెలుసుకుంటూ ఉండాలి.

మూ. 1. మేదకప్రసన్నాసవారిష్టమైరేయమధూనామ్.

2. ఉదకద్రోణం, తణ్డులానా మర్ధాఢకం, త్రయఃప్రస్థాఃకిణ్వస్యేతి మేదకయోగః.

3. ద్వాదశాఢకం పిష్టస్య, పఞ్చప్రస్థాఃకిణ్వస్య, పుత్రకత్వక్ఫలయుక్తో వా జాతిసంభారః ప్రసన్నాయోగః.

4. కపోత్థతులాఫాణితం పఞ్చతౌలికం ప్రస్థోమధునః ఇత్యాసవయోగః. పాదాధికో జ్యేష్ఠః, పాదహీనః కనిష్ఠః.

5. చికిత్సకప్రమాణాః ప్రత్యేకశో ికారాణామరిష్టాః.

6. మేషశృఙ్గీ త్వక్కా ్వథాభిషుతో గులప్రతీవాపః పిప్పలీమరిచసంభారః త్రిఫలాయుక్తో వా మైరేయః. గులయుక్తానాం వా సర్వేషాం త్రిఫలాసంభారః.

7. మృద్వీకారసో మధు. తస్య స్వదేశో వ్యాఖ్యానం కాపిశాయనం హారహూరక ఇతి.

వ్యా. 1. మేదకం, ప్రసన్న, ఆసవం, అరిష్టం, మైరేయం, మధు అనే ఆరు రకాలైన మద్యాలు తయారుచేసే విధానం చెప్పబడుతున్నది.

2. ఒక ద్రోణం నీళ్లు, ఆఢకంలో సగం బియ్యం, మూడు ప్రస్థాలు కిణ్వం ఇవి కలిపితే మేదకం అనే మద్యం తయారవుతుంది. కిణ్వం అనగా మద్య బీజం; కొన్ని వస్తువులు కలిపి వండి తయారు చేసిన ప్రధాన మాదక ద్రవ్యం.

3. పన్నెండు ఆఢకాల పిండి, ఐదు ప్రస్థాల కిణ్వం లేదా ఐదు ప్రస్థాల కిణ్వం వంటి సంభారం (మిక్శ్చర్) పుత్రకం అనే చెట్టు బెరడు, పండ్లు కలిపినది ప్రసన్న అనే మద్యం తయారు చేసే యోగం.

4. ఒక తుల (నూర ఫలాలు) వెలగ గుజ్జు, ఐదు తులల ఫాణితం, ఒక ప్రస్థం తేనె కలిపితే ఆసవం తయారవుతుంది. తేనె ప్రస్థానికి ఒక పావు హెచ్చిస్తే శ్రేష్ఠమైన ఆసవం తయారవుతుంది, ఒక పావు తగ్గిస్తే నాసిరకం ఆసవం తయారవుతుంది.

5. వాత ప్రకోపం వంటి రోగాలకు వైద్యులు చెప్పే వస్తువులను ఆయా ప్రమాణాలలో ఉపయోగించి వేరు వేరు అరిష్టాలు తయారు చెయ్యాలి.

6. మేష శృంగి అనే చెట్టు బెరడు ఉడికించి తయారుచేసిన క్వాథం (కషాయం) చిలికి, కొంత బెల్లం కలిపి పిప్పిళ్లు, మిరియాలు చూర్ణం చేసి తయారుచేసిన చూర్ణం గాని, త్రిఫలా చూర్ణం గాని కలిపినట్లయితే మైరేయం అనే మద్యం తయారవుతుంది. బెల్లం కలిసిన అన్ని విధాలైన మద్యాలలోను త్రిఫలా చూర్ణం కలపవచ్చును.

7. ద్రాక్ష పళ్ల రసంతో తయారుచేసినది 'మధు' అనే మద్యం. అది తయారు చేసే దేశాన్ని పట్టి దానికి 'కాపిశాయనం' (కపిశానదీ తీరస్థ దేశంలో తయారయినది) అనీ, 'హార హూరకం' (హార హూరం అనే నగరంలో తయారయినది) అనీ పేర్లు.

మూ. 1. మాషకలనీ ద్రోణమామం సిద్ధం వా త్రిభాగాధికతణ్డులం మోరటాదీనాం కార్షికభాగయుక్తం కిణ్వాబన్ధః.

2.పాఠాలోధ్రతేజోవత్యేలావాలుకమధుకమధురసాప్రియఙ్గు దారుహరిద్రామరిచపిప్పలీ- నాం చ పాఞ్చకర్షికః సంభారయోగః మేదకస్య ప్రసన్నాయాశ్చ. మధుకనిర్యూహయుక్తా కటశర్కరా వర్ణప్రసాదనీ చ.

3. చోచచిత్రకవిలఙ్గగజపిప్పలీనాం చ కార్షికః క్రముక మధుకముస్తాలోధ్రాణాం ద్వికార్షిక శ్చాసవసంభారః. దశభాగశ్చైషాం బీజబన్ధః.

4. ప్రసన్నాయోగః శ్వేతసురాయాః.

వ్యా. 1. ఉడికించనిది గాని ఉడికించినది గాని ఒక ద్రోణం మినుగుల చోవి, దానికి మూడవ వంతు అధికమైన (11/3) బియ్యం పిండి, ఒక్కొక్క కార్షికం మోరట మొదలైనవి ఇవి కిణ్వం (మాదక ద్రవ్యబీజం) తయారు చేసే యోగం.

2. పాఠ, లోధ్రం, తేజోవతి, ఏలక్కాయలు, మధుకం, మధురస, ప్రియంగువు కణ్ణ పిప్పలి, పసుపు, మిరియాలు, పిప్పళ్లు - వీటి చూర్ణం ఐదేసి కర్షాలు మేదకం, ప్రసన్న అనే మద్యం తయారుచేయడానికి కలపాలి. వీటికి మంచి రంగు రావడంకొరకు మధుకం కషాయంలో కటశర్కర చేర్చి వాటిలో కలపాలి.

3. చోచం, చిత్రకం, కంలంగం, గజపిప్పలి ంటి చూర్ణం ఒక్కొక్క కర్షం, క్రముకం, మధుకం, ముస్త, లోధ్రం-ంటి చూర్ణాలు రెండేసి కర్షాలు - ఇం ఆసవానికి ఉపయోగించే సంభారం. ంటిలో పదవ వంతు కిణ్వం చేర్చాలి.

4. తెల్లని మద్యం తయారు చేయడానికి కూడా ప్రసన్నకి చెప్పిన యోగమే.


మూ. 1. సహకారసురా, రసోత్తరా, బీజోత్తరా వా మహాసురా, సంభారికీ వా.

2. తాసాం మోరటాపలాశపత్తూరమేషశృఙ్గీ కరఞ్జక్షీరవృక్షకషాయ భాంతం దగ్ధకటశర్కరాచూర్ణం లోధ్రచిత్ర కంలఙ్గపాఠాముస్తా కలిఙ్గ యవదారుహరిద్రేన్దీవరశతపుష్పామార్గసప్తపర్ణ నిమ్బాస్ఫోతకల్కార్ధయుక్త మన్తర్నఖో ముష్టిః కుంభం రాజపేయాం ప్రసాదయతి. ఫాణితః పఞ్చపలికశ్చాత్ర రసవృద్ధిః దేయః.

3. కుటుంబినః కృత్యేషు శ్వేతసురామ్ ఔషధార్థం వా అన్యద్ వా కర్తుం లభేరన్.

4. ఉత్సవయాత్రాసు చతురహః సౌరికో దేయః. తేషు అననుజ్ఞాతానాం ప్రహవణాన్తం దైవసికమత్యయం గృహ్ణీయాత్.

140



వ్యా. సహకార (మాండి) తైలం లేదా రసం కలిపిన సుర సహకారసుర. బెల్లం పాలు ఎక్కువ కలిపినది రసోత్తర. దీనికే శీధువు అని కూడ పేరు. బీజ ద్రవ్యం పాలు ఎక్కువ కలిపినది మహాసుర. సంభారాల పాళ్లు ఎక్కువ కలిపినది సంభారికి. ఈ నాలుగూ సురా భేదాలు.

2. పైన చెప్పిన నాలుగు రకాల సురలలో ఒక కుంభికి (ఒక కుంభి ప్రమాణం గల సురకి) మోరట, మోదుగ, పత్తూరం మేషశృంగి, కరంజం, మఱ్ఱి మొదలైన పాలచెట్ల బెరడు - ంటి కషాయంతో, కాల్చిన కటశర్కర చూర్ణాన్ని భావనచేసి (శుద్ధిచేసి), దానితో లోధ్రం (లొద్దుగ) చిత్రకం, లంగం, పాఠ, ముస్త కలింగయవలు, కఱ్ఱపసుపు, కలవదుంప, శతపుష్ప, ఉత్తరేణి, ఏడాకుల అరటి, వేప, ఆస్ఫోతం ంటి కల్కం (నూరిన ముద్ద) ఆ చూర్ణంలో సగం పాలు ఉండే టట్లు చూచుకొని వ్రేళ్ల గోళ్లు కనబడ కుండా ఉండేటట్లు పట్టిన ఒక పిడికిలి. అది కలిపితే అది రాజపేయం అయిన సురను పరిశుభ్రం చేస్తుంది, రాజులు కూడా త్రాగడానికి ఉపయోగించే సుర తయారుచేస్తుంది. దీని రుచి పెంచడానికి ఐదు పలాల బెల్లం పాకం కలపాలి.

3. ఉత్సవాదులలో తెల్లని సురను, ఔషధంగా అరిష్టాన్ని గాని, మరి ఇతర పేయాన్ని గాని తయారుచేసుకొనడానికి కుటుంబవంతులకు అనుజ్ఞ ఇవ్వాలి.

4. ఉత్సవాలలోను, చాలమంది కలిసి ఆనందోత్సవాలు జరుపుకునేటప్పుడు, జాతరలలోను నాలుగు రోజులు సుర తయారుచేసికొనడానికి (పౌరులకు) అనుమతి ఇవ్వాలి. అనుమతి లేకుండా సుర తయారుచేసేవాళ్లని ఆనందోత్సవాలు జరిగిన అన్ని రోజులకూ దండం ధించాలి.


మూ. 1. సురాకిణ్వంచయం స్త్రియో బాలాశ్చ కుర్యుః.
2. అరాజపణ్యాః పఞ్చకం శతం శుల్కం దద్యుః, సురకామేదకారిష్ట మధుఫలామ్లామ్లశీధూనామ్.
3. శ్లో. అహ్నశ్చ క్రయం వ్యాజీం జ్ఞాత్వా మానహిరణ్యయోః,
తథా వైధరణం కుర్యాదుచితం చానువర్తయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్ష ప్రచారే ద్వితీయాధికరణే పఞ్చంశోధ్యాయః
సురాధ్యక్షః, ఆదితః షట్చత్వారింశః.

వ్యా. 1. సుర, కిణ్వం తయారుచేయడం (వాటి రుచి తెలియని) స్త్రీలకి, బాలురకూ అప్పచెప్పాలి.

2. ప్రభుత్వంతో సంబంధం లేకుండా మద్యం తయారు చేసి అమ్మేవాళ్లు సుర, మేదకం, అరిష్టం, మధువు, ఫలామ్లం (తాటికల్లు, కొబ్బరికల్లు మొదలైనది) అమ్లశీధువు (పులిసిన శీధువు) ంటింద నూటికి ఐదు వంతులు శుల్కం చెల్లించాలి.

141



3. పైన చెప్పిన శుల్కంతోపాటు వసూలు చేయవలసిన అదనపు పన్ను చెపుతున్నాడు -

"రోజుకు జరిగే అమ్మకాన్ని, ఎంత సరుకు అమ్ముడవుతుందో దాని ప్రమాణాన్ని నిర్ధారణ చేసి కొలిచిన సరుకుంద పదహారవ వంతు మానవ్యాజిని, అమ్మగా వచ్చిన ధనంలో ఇరవై వంతు హిరణ్యవ్యాజిని కూడ వాళ్లనుంచి వసూలు చెయ్యాలి. ఎల్లప్పుడూ వాళ్లతో సత్ప్రవర్తన ఉండేటట్లు చెయ్యాలి."

'బాలానందిని' అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే ద్వితీయాధికరణంలో సురాధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైఐదవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభై ఆరవ అధ్యాయం సమాప్తం.

అథ షడ్వింశోధ్యాయః
త్రిచత్వారింశత్తమం ప్రకరణమ్ - సూనాధ్యక్షః,

మూ. 1. సూనాధ్యక్షఃప్రదిష్టాభయానామ్, అభయవనవాసినాం చ మృగపశుపక్షిమత్స్యానాం బన్ధవధహింసాయామ్ ఉత్తమం దణ్డం కారయేత్. కుటుంబినామభయవనపరిగ్రహేషు మధ్యమమ్.

2. అప్రవృత్తవధానాం మత్స్యపక్షిణాం బన్ధవధహింసాయాం పాదోనసప్త ంశతిపణమ్ అత్యయం కుర్యాత్. మృగపశూనాం చ ద్విగుణమ్.

3. ప్రవృత్తహింసానామ్ అపరిగృహీతానాం షడ్భాగం గృహ్ణీయాత్. మత్స్యపక్షిణాం దశభాగం వాధికం, మృగపశూనాం శుల్కం బాధికమ్.

4. పక్షిమృగాణాం జీవత్‌షడ్భాగమభయవనేషు ప్రముఞ్చేత్.

వ్యా. 1. ఇవ్వబడిన అభయం కలం, అనగా వేటిని చంపకూడదు అని రాజు ఆజ్ఞాపిస్తాడో అం, అభయ వనాలలో అనగా ఆ వనంలో ఉన్న ఏ జంతువుల్నీ చంపకూడదు అని రాజాజ్ఞ ఉన్న వనాలలో నివసించే అయిన లేళ్లను, పశువులను, పక్షులను, మత్స్యాలను బంధించినా, చంపినా, హింసించినా అలా చేసిన వాళ్లకి సూనాధ్యక్షుడు (జంతువధశాలాధ్యక్షుడు) ఉత్తమ సాహస దండం ధించాలి. కుటుంబవంతులు ఏర్పరచుకొన్న అభయవనాలలో ఉన్న వాటిని హింసిస్తే మధ్యమ సాహస దండం ధించాలి.

2. చాలా కాలంనుంచి చంపే అలవాటు లేని మత్స్యాలనూ, పక్షులనూ బంధించినా, వధించినా, హింసించినా ఇరవైయారు ముప్పావు పణాల జుర్మానా వెయ్యాలి. అలాంటి లేళ్లనీ, పశువుల్నీ హింసిస్తే రెట్టింపు జుర్మానా.

3. చంపే అలవాటులో ఉన్నవి, అభయారణ్యాలలో ఉంచబడనివి అయిన మృగ పశువులలో ఆరవ వంతు పన్నుగా తీసుకోవాలి. మత్స్యాలకీ పశువులకీ పదవవంతు అధికంగా తీసికోవాలి. మృగాలవిందా పశువులవిందా వాటి ఖరీదును పట్టి పైన ఆరవ వంతు మాత్రమే కాకుండా శుల్కం (పన్ను) అధికంగా తీసుకోవాలి.

4. జీవించి ఉన్న మొత్తం పక్షి మృగాలలో ఆరవ వంతు అభయవనాలలో వదలాలి.

మూ. 1. సాముద్రహస్త్యశ్వపురుషవృషగర్దభాకృతయో మత్స్యా ః సారసాః నాదేయాః తటాకకుల్యోద్భవా వా, క్రౌఞ్చోత్కోశక దాత్యూహ హంస చక్రవాక జీవఞ్జీవక భృఙ్గల్యాశ్చాన్యేఽపి ప్రాణినః పక్షిమృగాః హింసాబాధేభ్యః రక్ష్యాః. రక్షాతిక్రమే పూర్వః సాహసదణ్డః.

2. మృగపశూనామ్ అస్థి మాంసం సద్యోహతం విక్రీణీరన్. అస్థిమతః ప్రతిపాతం దద్యుః. తులాహీన్ హీనాష్టగుణమ్.


3. వత్సో వృషో ధేనుశ్చైషామవధ్యాః. ఘ్నతః పఞ్చాశత్కో దణ్డః. క్లిష్టఘాతం ఘాతయతశ్చ.

4. పరిసూనమ్, అశిరఃపాదాస్థి, విగన్ధం, స్వయంమృతం చ న విక్రీణీరన్. అన్యథా ద్వాదశపణో దణ్డః.

వ్యా. 1. సముద్రంలో లభించే గజ-అశ్వ-పురుష-గర్దభాకారాలలో ఉండే మత్స్యాలను, నదులలోను, చెరువులలోను, కాలవలలోను లభించే సారసపక్షులను, క్రౌంచపక్షులను, గోరింకలను, దాత్యూహాలను, హంసలను, చక్రవాకాలను, జీవంజీవకాలను, భృంగరాజపక్షులను, చకోరాలను, మత్తకోకిలలను, నెమళ్లను, చిలకలను, మదనాలను, శారికలను, ఇంకా ఇలాంటి విహార పక్షులను (వినోదం కోసం ఉపయోగించే పక్షులను), మంగళకరాలైన ఇతర ప్రాణులను, పక్షి మృగాలను హింసనుండి, బాధనుండి రక్షించాలి. ఈ రక్షణకు ఏ మాత్రం విఘాతం కలిగించినా పూర్వ సాహసదండం విధించాలి.

2. లేళ్లని, ఇతర పశువులనీ చంపిన వెంటనే తీసిన, ఎముకలు లేని మాంసం అమ్మాలి. ఎముకలు ఉన్న మాంసానికి ప్రతిపాతం (ముదరా) ఇవ్వాలి. తూకంలో తగ్గినదానికి ఎనిమిది రెట్లు మాంసం కొన్నవాళ్లకి ఇప్పించాలి.

3. వధకు అనుజ్ఞ ఉన్న మృగపశువులలో కూడ పాలు త్రాగే చిన్న పిల్లల్నీ, పిల్లల్నీ పుట్టించగలిగిన మగ మృగపశువుల్నీ (వృష), పిల్లల్ని కనగలిగిన వయస్సులో ఉన్నవాటినీ చంపకూడదు. అలా చంపినవానికి యాభైపణాల దండం. మృగపశువులను చిత్రవధ చేసి చంపేవాళ్లకి కూడ యాభై పణాల దండం.



4. వధ గృహాల బైట చంపినవాటి మాంసాన్ని, తల ఎముకలు, పాదాల ఎముకలు లేని (అనగా) అరణ్యంలో ఏ వ్యాఘ్రాదులో చంపి, తిని విడిచివేసిన మాంసాన్ని), దుర్గంధం ఉన్న మాంసాన్ని అమ్మకూడదు. అలా అమ్మితే పన్నెండు పణాల దండం.



శ్లో. దుష్టాః పశుమృగవ్యాలాః మత్స్యాశ్చాభయచారిణః,

అన్యత్ర గుప్తిస్థానేభ్యో వధబన్ధమవాప్నుయుః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే షడ్వింశోఽధ్యాయః

సూనాధ్యక్షః, ఆదితః సప్తచత్వారింశః.

వ్యా. అభయవనాలలో ఉంచిన పశువులు, లేళ్లు, క్రూరజంతువులు, మత్స్యాలు దుష్టమైనంగా తయారైతే వాటిని ఆ అభయవనాల బైటకు తీసికొనివెళ్లి వాటి బంధన వధాలు చేయించాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో సూనాధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైఆరవ అధ్యాయం, ప్రారంభంనుంచి నలభై ఏడవ అధ్యాయం సమాప్తం.

అథ సప్తవింశోఽధ్యాయః

చతుశ్చత్వారింశం ప్రకరణమ్ - గణికాధ్యక్షః

మూ. 1. గణికాధ్యక్షో గణికాన్వయామ్ అగణికాన్వయాం వా రూపయౌవన శిల్పసంపన్నాం సహస్రేణ గణికాం కారయేత్. కుటుమ్బార్ధేన ప్రతిగణికామ్.

2. నిష్పతితాప్రేతయోః దుహితా భగినీ వా కుటుమ్బం భరేత. తన్మాతా వా ప్రతిగణికాం స్థాపయేత్. తాసామభావే రాజా హరేత్.

3. సౌభాగ్యాలఙ్కారవృద్ధ్యా సహస్రేణ వారం కనిష్ఠం మధ్యమ ముత్తమం వా ఆరోపయేత్. ఛత్రభృఙ్గారవ్యజనశిబికాపీఠికారథేషు చ విశేషార్థమ్.

వ్యా. 1. గణికాధ్యక్షుడు (Superintendent of Courtiers) రూప- యౌవన- కళా నైపుణ్యాలున్న వేశ్యల కుటుంబంలో పుట్టిన స్త్రీని గాని, వేశ్యాకుటుంబంలో పుట్టిన మరి యొక స్త్రీనిగాని వెయ్యి పణాలు పెట్టుబడి పెట్టి గణికనుగా నియమించాలి. సగం కుటుంబం ఖర్చు ఇచ్చి (ఐదువందల పణాలు ఇచ్చి) ప్రతిగణికను (గణికకు బదులుగా అవసరం వచ్చినప్పుడు పని చేయగలదానిని (Deputy Courtiers) నియమించాలి.

2. అలా నియమించిన గణిక పారిపోయినా మరణించినా ఆమె కూతురు గాని, సోదరి గాని కుటుంబాన్ని పోషించి వృత్తి నడిపించాలి. లేదా (అలాంటి) గణిక తల్లి ప్రతిగణికను ఏర్పరచాలి. ఇవేవీ కుదరనప్పుడు ఆ కుటుంబానికి సంబంధించిన ధనం రాజు వశం చేసుకోవాలి.

3. గణికలలో ఉన్న సౌభాగ్యంచేత అలంకరణచేత వృద్ధిని ఏర్పరుస్తూ వాళ్లకు కనిష్ఠం, మధ్యమం, ఉత్తమం అయిన వారాన్ని (రాజసేవావకాశాన్ని) కల్పించాలి. సాధారణ సౌందర్యాలంకారాదులున్న గణికకు వెయ్యి పణాల వేతనంతో కనిష్ఠ వారం, ఉత్తమ సౌందర్యాదులున్న గణికకు మూడు వేల పణాల వేతనంతో ఉత్తమవారం కల్పించాలి. తక్కువ సౌందర్యాదులున్న గణికరాజు దగ్గర ఛత్ర-పానపాత్రధారిణిగాను, మధ్యమురాలు పల్లకీ దగ్గర వింజామర వీచేదిగాను, ఉత్తమగణిక పీఠ-రథాదుల దగ్గర రాజుకు సన్నిహితురాలుగాను ఉండి సేవ చెయ్యాలి.

మూ. 1. సౌభాగ్యభఙ్గే మాతృకాం కుర్యాత్.

2. నిష్క్రయః చతుర్వింశతిసాహస్రో గణికాయాః. ద్వాదశసాహస్రో గణికాపుత్రస్య. అష్టవర్షాత్ ప్రభృతి రాజ్ఞః కుశీలవకర్మ కుర్యాత్.

3. గణికాదాసీ భగ్నభోగా కోష్ఠాగారే మహానసే వా కర్మ కుర్యాత్. అవిశన్తీ సపాదపణమవరుద్ధా మాసవేతనం దద్యాత్.

4. భోగం, దాయమ్, ఆయం, వ్యయమ్, ఆయతిం చ గణికాయా నిబన్ధయేత్. అతివ్యయకర్మ చ వారయేత్.

వ్యా. 1. వార్ధకాదులచేత సౌందర్యం తగ్గిపోయిన గణికను భోగయోగ్యురాలైన గణికకు మాతృ స్థానంలో ఉంచాలి. అనగా ఆమె యువతియైన గణిక తల్లిగా వ్యవహరించాలి.

2. గణిక రాజదాస్యంనుంచి ముక్తురాలు కావాలంటే ఇరవైయైదు వేల పణాలు చెల్లించాలి. గణికాపుత్రుడు దాస్యం నుంచి ిముక్తుడు కావాలంటే పన్నెండు వేల పణాలు చెల్లించాలి. రాజుసేవలోనే ఉండే పక్షంలో ఎనిిది సంవత్సరాల వయస్సునుంచి రాజు దగ్గర కుశీలవుని (పాటలు పాడేవాని) పని చెయ్యాలి.

3. గణిక దగ్గర దాసిగా ఉన్న స్త్రీ భోగయుక్తమైన వయస్సు దాటిపోతే కోషాగారం (కోశాగారం) లో కాని, వంట ఇంట్లో కాని పని చెయ్యాలి. అలా పనిచేయని గణికా దాసిని ఎవడైనా ఉంచుకొన్న పక్షంలో(అవరుద్ధా) గణికకు నెలకి ఒకటింపావు పణం వేతనం చెల్లించాలి.


4. గణికకు ఆమెను అనుభిించినవాళ్లనుండి వచ్చిన సొమ్మును (దాయం), తల్లినుంచి సంక్రిించిన ధనాన్నీ, ఇతర ిధాల వచ్చిన ఆదాయాన్నీ, ఖర్చును, ఇతర లాభాలను గణికాధ్యక్షుడు పుస్తకంలో (రిజిస్టర్‌లో) వ్రాయించాలి. ఆమె ఎక్కువ ఖర్చు పెట్టకుండా చూడాలి.

మూ. 1. మాతృహస్తాదన్యత్రాభరణన్యాసే సపాదచతుష్పణో దణ్డః. స్వాపతేయం, ిక్రయమ్, ఆధానం నయన్త్యాః సపాదపఞ్చాశత్పణో దణ్డః.

2. చతుర్వింశతిపణో వాక్పారుష్యే. ద్విగుణో దణ్డపారుష్యే. సపాదపఞ్చాశత్పణః, పణః, అర్ధపణశ్చ కర్ణచ్ఛేదనే.

3. అకామాయాఃకుమార్యావా సాహసే ఉత్తమో దణ్డః. సకామాయాః పూర్వః సాహసదణ్డః.





వ్యా. 1. గణిక తన ఆభరణాలను మాత (వేశ్యామాత) దగ్గర కాకుండా మరెవరివద్దనైనా దాచడానికి ఉంచితే నాలుగు పణాల పావు జరిమానా. తన సొత్తును (వస్త్రాభరణాదికాన్ని) అిమ్మ వేసినా, తాకట్టు (ఆధానం) పెట్టినా యాభై పణాల పావు దండం ిధించాలి.

2. గణిక ఎవరినైనా (తన కోసం వచ్చిన వాళ్లని) దూషిస్తే ఇరవైనాలుగు పణాల దండం. దండ పారుష్యానికి (ఎవనినైనా కఱ్ఱ మొదలైన వాటితో కొట్టిస్తే) యాభై పణాల దండం. ఎవరిదైనా చెి ఛేదిస్తే పావుతక్కువ యాభైరెండు పణాల దండం.

3. ఇష్టపడని గణికను గాని, చిన్న వయసులో ఉన్నదానిని గాని బలాత్కరించిన వానికి ఉత్తమ సాహసదండం ిధించాలి. ఇష్టపడిన చిన్నవయసు పిల్లను అనుభిించిన వానికి పూర్వ సాహసదండం ిధించాలి.

4. ఇష్టంలేని గణికను నిర్బంధించి ఇంట్లో ఉంచుకున్నా, ఆమె పారిపోవడానికి సహాయపడినా, ఆమె శరీరం ిద వ్రణాలు కల్పించి ఆమె రూపాన్ని చెడగొట్టినా వెయ్యి పణాల దండం. గాయపరచిన స్థానాన్ని పట్టి జుర్మానా పెంచాలి. చివరికి ిధించవలసిన పెద్ద జరిమానా నిష్కృయానికి (ఇరవై నాలుగువేల పణాలకి) రెట్టింపు దాకా ఉండవచ్చు. లేదా వెయ్యి పణాలు దండం. ఈ చివరి వాక్యం (పణసహస్రం వా దణ్డః) ఈ సందర్భంలో కుదరడం

లేదు. కొందరు దీనికి వ్యాఖ్యానం కూడా వ్రాయలేదు. అందుచేత ఇది ప్రక్షిప్తమైన వాక్యం అయి ఉంటుందని గణపతిశాస్త్రి.

మూ. 1. ప్రాప్తాధికారాం గణికాం ఘాతయతః నిష్క్రయత్రిగుణో దణ్డః. మాతృకాదుహితృకారూపదాసీనాం ఘాతే ఉత్తమః సాహసదణ్డః.

2. సర్వత్ర ప్రథమేఽపరాధే ప్రథమః, ద్వితీయే ద్విగుణః. తృతీయే త్రిగుణః. చతుర్థే యథాకామీ స్యాత్.

3. రాజాజ్ఞయా పురుషమనభిగచ్ఛన్తీ గణికా శిఫాసహస్రం లభేత. పఞ్చసహస్రం వా దణ్డః.

4. భోగం గృహీత్వా ద్విషత్యా భోగద్విగుణో దణ్డః. వసతిభోగాపహారే భోగమష్టగుణం దద్యాత్ అన్యత్ర వ్యాధిపురుషదోషేభ్యః.


వ్యా. 1. రాజాస్థానంలో అధికారం పొందిన గణికను చంపిన వానికి డెబ్బైరెండు వేల పణాల దండం. వేశ్యమాతను గాని, చిన్న గణికను (గణికయొక్క పుత్రికను)గాని, రూపదాసి (గణికను అలంకరించే దాసి)ని గాని చంపితే ఉత్తమ సాహసదండం.

2. పైన చెప్పిన అన్ని అపరాధాలలోనూ మొదటి అపరాధానికి మొదట చెప్పిన దండం. రెండవ అపరాధానికి రెట్టింపు దండం. మూడవ అపరాధానికి మూడు రెట్లు దండం. నాల్గవ మారు అపరాధానికి ఇష్టం వచ్చినంత దండం విధించవచ్చు.

3. రాజు ఆజ్ఞాపించినా ఒక పురుషుని దగ్గరికి వెళ్లని గణికకు వెయ్యి కొరడాదెబ్బలు, లేదా ఐదు వేల పణాల దండం.

4. భోగం (సంభోగ వేతనం) తీసికొని ఆ ఇచ్చినవానిని చేరడానికి ఇష్టపడని గణికకు భోగానికి రెట్టింపు దండం. ఆ కబుర్లూ ఈ కబుర్లూ చెప్పి రాత్రి సంభోగం జరగకుండా చేసిన గణికకు భోగవేతనానికి ఎనిమిది రెట్లు దండం. అయితే వచ్చిన పురుషుడు రోగియైనా, ఇతర దోషాలు ఏవైనా ఉన్నవాడైనా ఈ దండం ఉండదు.

144



మూ. 1. పురుషం ఘ్నత్యాః చితాప్రతాపః అప్సు ప్రవేశనం వా.

2. గణికాభరణమ్, అర్థం, భోగం వా అపహరతః అష్టగుణో దణ్డః. గణికాభోగమ్, ఆయతిం పురుషం చ నివేదయేత్.

3. ఏతేన నట నర్తక గాయక వాదక వాగ్జీవన కుశీలవ ప్లవక సౌభిక చారణ స్త్రీవ్యవహారిణాం స్త్రియో గూఢాజీవాశ్చ వ్యాఖ్యాతాః.

4. తేషాం తూర్యమ్ ఆగన్తుకం పఞ్చపణం ప్రేక్షావేతనం దద్యాత్.

5. రూపాజీవాః భోగద్వయగుణం మాసం దద్యుః.

6. గీత వాద్య పాఠ్య నృత్త నాట్యాక్షర చిత్ర వీణా వేణు మృదఙ్గ పరచిత్త జ్ఞాన గన్ధమాల్యసంయూహన సంపాదన సంవాహన వైశిక కలాజ్ఞానాని గణికాః దాసీరఙ్గోపజీవినీశ్చ గ్రాహయతో రాజమణ్డలాదాజీవం కుర్యాత్.

7. గణికాపుత్రాన్ రఙ్గోపజీ◌నాం చ ముఖ్యాన్ నిష్పాదయేయుః సర్వతాలావచరాణాం చ.

వ్యా. 1. తన దగ్గరికి వచ్చిన పురుషుణ్ణి చంపిన గణికను వాని చిత ◌ిదనే పడవేసి కాల్చివేయాలి, లేదా నీళ్లల్లో ముంచాలి.

2. గణిక ఆభరణాలను కాని, ఇతర ధనాన్ని గాని, సంభోగవేతనం గాని అపహరించిన వానికి అపహరించినదానికి ఎని◌ుది రెట్లు దండం. గణిక తాను ఎంత భోగ వేతనం తీసుకుంటుందో, ఎంత ఆదాయం వచ్చినదో, ఏ పురుషుడు తన దగ్గరికి వచ్చినాడో గణికాధ్యక్షునికి తెలపాలి.

3. ఇంత వరకు చెప్పిన దానిని పట్టి నటాదుల స్త్రీలను గూర్చిన నియమాలు, రహస్యంగా వ్యభిచార వృత్తిచేత జీ◌ంచే స్త్రీలకు సంబంధించిన నియమాలు చెప్పినట్లే; అనగా ఈ నియమాలు వాళ్లకి కూడా వర్తిస్తాయి. నర్తకుల్సుఅవయవాలు కదుపుతూ నృత్యం చేసేవాళ్లు. గాయకుల్సుపాటగాళ్లు, వాదకుల్సువాద్యాలు ప్రయోగించేవాళ్లు, వాగ్జీవనుల్సుకథకులు, బుఱ్ఱకథ వంటి◌ చెప్పేవాళ్లు, కుశీలవులు=నర్తకీస్త్రీలతో కూడా ఉండి లేదా స్వతంత్రంగా పాటలు పాడేవాళ్లు. ప్లవకులు=త్రాళ్ల◌ిద ఆడేవాళ్లు, దొమ్మరివాళ్లు, సౌభికులు=ఐంద్రజాలికులు. చారణులు=◌టులు మల్లులు మొదలైనవాళ్లు. స్త్రీ వ్యవహారులు=స్త్రీలతో వ్యవహరించే తార్పుడుగాళ్లు.

4. ◌దేశాలనుంచి వచ్చిన నటనర్తకాదులు తూర్యం (వాద్యసముదాయం, అనగా ట్రూపు) ప్రదర్శనం చేసినందుకు రాజుకు ఐదు పణాల పన్ను (ప్రదర్శనవేతనం) కట్టాలి.

5. గణికలు వాళ్లు రెండు రోజులలో సంపాదించిన భోగం (ప్రదర్శనశుల్కం) ఒక మాసానికి పన్నుగా కట్టాలి.

6. గణికలకు, గణికలు కాని వేశ్యలకు, నాట్యరంగం◌ిద జీ◌ంచే నటాదుల భార్యలకు గీతాదులు నేర్పినవారికి గ్రామ-నగరాదులవల్ల రాజుకు లభించిన ధనంనుంచి జీతం ఇవ్వాలి.

పాఠ్యం=అఖ్యాయికలు మొదలైన◌. నృత్తం=పదార్థాల అభినయం. నాట్యం=వాక్యార్థాల అభినయం, నాటకాదుల ప్రయోగం. అక్షరం్సలిపి. వ్రాత. చిత్రం=చిత్రించడం, పరచిత్తజ్ఞానం= ఎదుటివారి మనస్సు గ్రహించే ◌ధానం. గంధసం యూహనం=సుగంధద్రవ్యాలు తయారు చేయడం. మాల్యసంపాదనం=మాలికలు అల్లడం. సంవాహనం=ఒళ్లు పట్టడం. వైశికమ్=దత్తకాచార్యాదులు రచించిన వేశ్యాశాస్త్రం. కళలు=పైన చెప్పిన◌ కాక చతుష్షష్టికళలలో చేరిన ఇతర కళలు.


7. రంగం◌ిద జీ◌ంచే నటాదులలోను, ◌ుగిలిన సమస్తమైన సంగీతాదుల ◌ిద జీ◌ంచే వాళ్లలోను గణికాపుత్రులు ప్రధానులుగా ఉండేటట్లు(ఆ నాట్యాద్యాచారులు) చెయ్యాలి.

శ్లో. సంజ్ఞాభాషాన్తరజ్ఞాశ్చ స్త్రియస్తేషామనాత్మసు,
చారఘాతప్రమాదార్థం ప్రయోజ్యా బన్ధువాహనాః.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే సప్త◌ంశో◌ధ్యాయః

గణికాధ్యక్షః, ఆదితః అష్టచత్వారింశః.

వ్యా. ఆ యా సంజ్ఞలు (గుర్తులు) ◌◌ధభాషలు తెలిసిన ఆ నటాదుల స్త్రీలను, వాళ్ల బంధువుల సహాయంతో రాజ్యంలో దుష్టుల ◌షయంలో ప్రయోగించి వాళ్ల రహస్యాలు తెలుసుకోనడం కోసం, వాళ్లని చంపడంకోసం, వాళ్లని తప్పుడుదారి పట్టించడం కోసం ◌నియోగించాలి.

'బాలానందిని' అను కౌటిలీయార్థస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో గణికాధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైఏడవ అధ్యాయం, ప్రారంభం నుంచి నలభై ఎని◌ుదవ అధ్యాయం సమాప్తం.



అథ అష్టా౦శః అధ్యాయః
వఞ్చచత్వారింశత్తమం ప్రకరణమ్. నావధ్యక్షః
(ఓడల, పడవల అధ్యక్షుడు)

మూ. 1. నావధ్యక్షః సముద్రసంయాననదీముఖతరప్రచారాన్ దేవసరో ౦సరోనదీతరాంశ్చ స్థానీయాదిష్వవేక్షేత.

2. తద్వేలాకూలగ్రామాః క్లుప్తం దద్యుః.

3. మత్స్యబన్ధకాః నౌకాభాటకం షడ్భాగం దద్యుః. పత్తనానువృత్తం శుల్కభాగం వణిజో దద్యుః. యాత్రావేతనం రాజనౌభిః సంపతన్తః. శఙ్ఖముక్తా గ్రాహిణో నౌభాటకం దద్యుః. స్వనౌభిర్వాత రేయుః.

4. అధ్యక్షశ్చైషాం ఖన్యధ్యక్షేణ వ్యాఖ్యాతః.

వ్యా. 1. నావధ్యక్షుడు (ఓడల, పడవల అధ్యక్షుడు) స్థానీయాదులలో, అనగా స్థానీయద్రోణముఖ-ఖార్వటిక-సంగ్రహగ్రామాదులలో, సముద్రప్రయాణాలు, నదీముఖం (నది సముద్రంతో కలిసే స్థానం నదీముఖం) దాటే మార్గాలు, అక్కడికి వెళ్లే మార్గాలు, సహజంగా ఏర్పడిన పెద్ద సరస్సులు, చిన్న సరస్సులు, నదులు దాటే మార్గాలు, ౦టి నన్నింటినీ పర్యవేక్షిస్తూ ఉండాలి.

2. సముద్ర తీరాల దగ్గర, నదులు మొదలైన వాటి ఒడ్డుల౦ద ఉన్న గ్రామాలు నిర్ణీతమైన పన్ను రాజుకు చెల్లిస్తూండాలి.

3. చేపలు పట్టేవాళ్లు రాజనౌకలు ఉపయోగించినందుకు అద్దెగా పట్టిన మత్స్యాదులలో ఆరవ వంతు ఇవ్వాలి. పత్తనాలలో (ఓడ రేవులలో) నిర్ణీతమైన శుల్క భాగం వర్తకులు చెల్లించాలి. ప్రభుత్వం పడవల ౦ద ప్రయాణం చేసేవాళ్లు అందుకు వేతనం (పన్ను) చెల్లించాలి. శంఖాలు, ముత్యాలు పట్టేవాళ్లు పడవలకు అద్దె ఇవ్వాలి, లేదా తమ పడవల ౦ద ప్రయాణం చేయవచ్చు.

4. శంఖాదుల ౦షయం నావధ్యక్షుడు, ఖన్యధ్యక్షుడు చేసినట్లు, చెయ్యాలి. అనగా భాటకంగా లభించిన శంఖాదులను బాగుచేయడం వంటి పనులకొరకు కర్మాగారాలను నెలకొల్పి వాటి అమ్మకానికి తగిన ఏర్పాట్లు చెయ్యాలి.

మూ. 1. పత్తనాధ్యక్షనిబన్ధం పణ్యపత్తనచారిత్రం నావధ్యక్షః పాలయేత్.

2. మూఢవాతాహతాం తాం పితేవ అనుగృహ్ణీయాత్. ఉదకప్రాప్తం పణ్యమ్ అశుల్కమర్ధశుల్కం వా కుర్యాత్.

3. యథానిర్దిష్టాశ్చైతాః పణ్యపత్తనయాత్రాకాలేషు ప్రేషయేత్. సంయాన్తీః నావః క్షేత్రానుగతాః శుల్కం యాచేత. హిం౦స్రికాః నిర్ఘాతయేత్, అ౦త్ర౦షయాతిగాః పణ్యపత్తనచారిత్రోపఘాతికాశ్చ.

4. శాసకనియామక దాత్రరశ్మి గ్రాహకోత్సేచకాధిష్ఠితాశ్చ మహానావో హేమన్తగ్రీష్మతార్యాసు మహానదీషు ప్రయోజయేత్. క్షుద్రికాః క్షుద్రికాసు వర్షాస్రా౦ణీషు.

5. బద్ధతీర్థాశ్చైతాః కార్యాః రాజద్విష్టకారిణాం తరణభయాత్.

వ్యా. 1. నావధ్యక్షుడు పణ్యపత్తనాలలో (సరుకు ఎగుమతి దిగుమతులు చేసుకొనే ఓడ రేవులలో) పత్తనాధ్యక్షుడు ఏర్పరచిన నియమాలను అతిక్ర◌ంచకూడదు.

2. ఏదైనా ఓడ దిక్కులు తెలియకపోవడంచేత గాని, గాలి ప్రతికూలంగా ఉండడం చేతగాని తన రేవుకు వచ్చినట్లయితే ఆ ఓడను తండ్రి వలె అనుగ్రహించాలి. అది ముందుకు సాగడానికి సహాయం చెయ్యాలి. నీళ్లలో తడిసిన సరుకు◌ద పన్ను ◌ధించగూడదు; లేదా సగం పన్ను ◌ధించాలి.

3. పన్ను లేని◌ గాని, సగం పన్ను మాత్రమే ◌ధించిన◌ గాని అయిన ఇలాంటి ఓడలను సరియైన సమయంలో సరుకుతో రేవులకు వెళ్లే కాలాలలో ఆ యా రేవులకు పంపాలి. ప్రయాణం చేస్తూన్న ఓడలు తన అధికారపరిధిలోని ప్రాంతానికి వచ్చినప్పుడు శుల్కం తీసుకోవాలి. దొంగలు మొదలైన క్రూరుల్ని తీసికొనివచ్చిన ఓడలను, శత్రుదేశాలనుంచి వచ్చిన వాటినీ, పణ్య పత్తనం (ఓడల రేవు) నియమాలను ఉల్లంఘించినవాటిని నశింపచెయ్యాలి.

4. శాసకుడు (ఓడకు అధిపతి ఈశ్వాఞ) నియామకుడు (దానిని నడిపించే ◌ధానాన్ని నియ◌ంచేవాడు (పైలట్) కొడవళ్లు, రంపాలు, తాళ్లు మొదలైన◌ కావలసినప్పుడు ఉపయోగించగలిగినవాళ్లు, ఉత్సేచకులు (ఓడలో ప్రవేశించిన నీరు బైటకు తోడివేసే వాళ్లు) - ◌ళ్లు ఉన్న పెద్ద ఓడలను హేమంత గ్రీష్మర్తువులలో ప్రయాణం చేయదగిన మహానదులలో నడిపించాలి. వర్షాకాలంలో ప్రవహించే చిన్న నదులలో చిన్న పడవలు నడిపించాలి.

5. రాజుకు అపకారం చేసేవాళ్లు ఎవరూ దిగకుండా ఉండడం కోసం ఆ ఓడలు దాటవలసిన రేవులను నిర్ణయించాలి. అనగా అలా నిర్ణయించిన రేవులలోనే ఓడలు దిగాలి (కాంగ్లే) ఓడరేవులలో అంతటా రక్షకభటులను ఉంచి రక్షణ ఏర్పరచాలి.


మూ. 1. అకాలే అతీర్థే చైతన్య తరతః పూర్వః సాహసదణ్డః. కాలే తీర్థే చ అనిసృష్టతారిణః పాదోనసప్త◌ంశతిపణః తరాత్యయః.

2. కైవర్తకాష్ఠతృణభారపుష్పఫలవాటషణ్డగోపాలకానామ్ అనత్యయః, సంభావ్యదూతానుపాతినాం చ. సేనాభాణ్డచారప్రయోగాణాం చ స్వతరణైస్త రతాం బీజభక్త ద్రవ్యోపస్కరాంశ్చ అనూపగ్రామాణాం తారయేత్.

3. బ్రాహ్మణప్రవ్రజితబాలవృద్ధవ్యాధితశాసనహరగర్భిణ్యో నావధ్యక్ష ముద్రాభిః తరేయుః.

4. కృతప్రవేశాః పార◌షయికాః సార్థప్రమాణా వా ◌శేయుః.

5. పరస్య భార్యాం, కన్యాం, ◌త్తం వా అపహరన్తం శజ్కితమ్, ఆ◌గ్నమ్, ఉద్భాణ్డీకృతం, మహాభాణ్డేన మూర్ధ్ని భారేణ అవచ్ఛాదయన్తం, సద్యోగృహీతలిజ్గినం అలిజ్గినం వా ప్రవ్రజితమ్, అలక్ష్యవ్యాధితం, భయ◌కారిణం, గూఢ సారభాణ్డశాసనశస్త్రాగ్నియోగం, ◌షహస్తం, దీర్ఘపథికమ్ అముద్రం చ ఉపగ్రాహయేత్.





వ్యా. 1. కాలం కాని కాలంలోను, రేవు కానిచోటా దాటుతున్నవానికి పూర్వ సాహస దండం ◌ధించాలి. అనుమతి లేకుండా దాటుతున్న వానికి అలా దాటినందుకు పావు తక్కువ ఇరవైయేడు పణాలు జుర్మానా ◌ధించాలి.

2. పల్లె వాళ్లకు (చేపలు పట్టేవాళ్లకు), కట్టెలు, గడ్డిమోపు మోసేవాళ్లకు పూలతోటలూ, పండ్ల తోటలూ కాపలా కాసేవాళ్లకు, అరటితోటలు మొదలైనవాటిని కాపలా కాసేవాళ్లకు, గోపాలకులకు, దూతవలె

కనబడేవాని వెనుక వెళ్లేవారికీ, సైనికులకు సామగ్రిని తీసికొని వెళ్లేవారికి, గూఢచారుల కొరకు సామాను తీసికొని వెళ్లేవాళ్లకీ, ఈ జుర్మానా ఉండదు. తమ తరణ సాధనాలతో (ఈదడం, ఎండు ఆనపకాయ మొదలైనం ఉపయోగించడం ద్వారా) దాటేవాళ్లకి, ంత్తనాలు, అన్నం, పుష్పఫల శాఖాదిద్రవ్యాలు, ఊరగాయలు మొదలైనం దాటిస్తూన్న జలప్రాయ గ్రామాలలో నివసించేవారికి కూడా జుర్మానా లేదు.

3. బ్రాహ్మణులు, సన్యాసులు, బాలులు, వృద్ధులు, జబ్బుపడ్డవాళ్లు, రాజశాసనాలు తీసుకుని వెళ్లేవాళ్లు, గర్భిణీ స్త్రీలు నావాధ్యక్షుని ముద్ర (పర్మిట్-పాస్) తీసుకొని (శుల్కం చెల్లించకుండానే) దాటవచ్చు.

4. ందేశాలనుంచి వచ్చే వాళ్లు అనుమతి పొంది గాని, తాము ఏ వర్తకుల సార్థంతో (గుంపుతో) ఉన్నారో దానిని ప్రమాణంగా చూపి గాని రాజ్యంలో ప్రవేశించాలి.

5. పరుల భార్యను గాని, కన్యను గాని, ధనం గాని అపహరించి తీసికొని పోతూన్న వానిని, శంకించ తగినట్లుగా ఉన్నవానిని, దిగులుగా ఉన్నవానిని, పెద్ద బరువు మోసుకొని పోతున్న వానిని, పెద్ద బరువు క్రింద ముఖం కనబడకుండా చేసుకొన్నదానిని, అప్పుడే సన్యాసి చిహ్నాలు ధరించిన వానిని, సంన్యాసి చిహ్నాలు లేని సంన్యాసిని, రోగగ్రస్తుడనని పైకి చెపుతున్నా ఏ రోగం కనబడనివానిని, ముఖం వెలవెల బారడం మొదలైన భయంకారాలు ఉన్నవానిన్ని, శ్రేష్ఠమైన వస్తువులను, శాసనాన్నీ, ఆయుధాలనూ, అగ్నియోగాన్ని (ఔపనిషదప్రకరణంలో చెప్పబోయే అగ్ని ప్రయోగ సాధనాన్నీ) రహస్యంగా తీసుకునివెడుతున్న వాళ్లను, ంషం తీసికొని వెడుతున్నవానిని, దూరప్రయాణం చేసి వస్తూన్న వానిని, నావధ్యక్షుని ముద్ర లేని వానిని పట్టించాలి.

మూ. 1. క్షుద్రపశుః మనుష్యశ్చ సభారఃమాషకం దద్యాత్. శిరోభారః, కాయభారః గవాశ్వం చ ద్వౌ. ఉష్ట్రమహిషం చతురః. పఞ్చలఘుయానమ్. షడ్ గోలిఙ్గమ్. సప్త శకటమ్. పణ్యభారః పాదమ్.

2. తేన భాణ్డభారో వ్యాఖ్యాతః. ద్విగుణో మహానదీషు తరః.


3. క్లుప్తమనూపగ్రామా భక్తవేతనం దద్యుః.

4. ప్రత్యన్తేషు తరాః శుల్కమాతివాహికం వర్తనీం చ గృహ్ణీయుః. నిర్గచ్ఛతశ్చ

అముద్రస్య భాణ్డం హరేయుః, అతిభారేణ అవేలాయామ్ అతీర్థే తరతశ్చ.

5. పురుషోపకరణహీనాయామ్ అసంస్కృతాయాం వా నాం ంపన్నాయాం నావధ్యక్షః నష్టం ంనష్టం వా అభ్యావహేత్.

వ్యా. 1. మేకలు గొఱ్ఱెలు వంటి చిన్న పశువులకు, బరువుతో ఉన్న మనిషికి రేవు దాటడానికి పన్ను ఒక మాషం. నెత్తిందద బరువు పెట్టుకొన్నవానికి, నడ్డిందద బరువు పెట్టు కొన్నవానికి, గోవులకు (ఎద్దులు-ఆవులు) గుఱ్ఱాలకు రెండు మాషాల పన్ను. ఒంటెలకు దున్నపోతులకు నాలుగు మాషాలు పన్ను. చిన్న వాహనానికి ఐదు మాషాలు. ఒంటి ఎద్దు బండి దాటించడానికి ఆరు మాషాలు పెద్దబండి దాటించడానికి ఏడు మాషాలు. పణ్యభారానికి (ఇరవైతులల పణ్యానికి) మాషంలో నాల్గవ వంతు పన్ను.



2. దీనిని పట్టి భాండం (ఇతరమైన సరుకుల) భారానికి పన్ను కూడా చెప్పినట్లే (కాంగ్లే).

ఎద్దుల◌ీద ఒంటెల◌ీద ఎక్కించి తీసుకొని వెళ్లే సరుకు◌ీద ◌ధించవలసిన పన్ను కూడా చెప్పినట్లే. ఒక్కొక్క భారానికి ఒక్కొక్క మాషం చెల్లించాలి. మహానదుల ◌షయంలో ఈ తరం (దాటించడానికి వసూలు చేసే రేవు రెట్టింపు ఉంటుంది.).

3. జలమార్గాల స◌ీపంలోని గ్రామాలలో నివసించేవాళ్లు నావ దాటించేవానికి (ప్రభుత్వం నుండి లభించే జీతం కాకుండా అధికంగా) భోజనానికి ఖర్చులు ఏదో కొంత నిశ్చయించి ఇవ్వాలి.

4. రాజ్యం పొలిమార్లలో ఉండే నావ దాటించేవాళ్లు వర్తకులనుంచి, దాటించడానికి ప్రభుత్వానికి వెళ్లే పన్నూ, అంతపాలకునికి ఇవ్వవలసిన సొమ్మును వసూలు చెయ్యాలి. ఎవడైనా నావధ్యక్షుని ముద్ర (పాస్) లేకుండా బైటకు పోతుంటే వాని భాండాన్ని హరించాలి. సమయం కాని సమయంలో రేవు కాని చోటినుండి ఎక్కువ బరువుతో దాటుతున్నవాని భాండం కూడా హరించాలి.

5. ఏదైనా నావ ఉండవలసినంత మంది పురుషులు (నావ నడిపే సిబ్బంది), కావలసిన సాధనాలు లేక లేదా సంస్కరించబడక (అనగా తగిన బాగులు చేయక) ఆపదలో చిక్కుకొన్నట్లయితే నావధ్యక్షుడు అలా మునిగిపోయిన నావలో పూర్తిగా నశించిన దానికి చెడిపోయిన సరుకుకు బదులు అలాంటి సరుకు ఇవ్వాలి.

శ్లో. సప్తాహవృత్తామాషాఢీం కార్తికీం చాన్తరాతరః,

కార్మికః ప్రత్యయం దద్యాత్ నిత్యం చాహ్నిక మావహేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్ష ప్రచారే ద్వితీయాధికరణే అష్టా◌ంశోధ్యాయః నావధ్యక్షః, ఆదితః ఏకోనపఞ్చాః.

వ్యా. ఆషాఢమాసపూర్ణిమ తరవాత ఏడు దినాలు గడచి, కార్తిక పూర్ణిమ తరవాత ఏడు దినాలు గడిచిన మధ్యకాలంలో అనగా ఆషాఢబహుళ అష్ట◌ి మొదలు కార్తిక బహుళ అష్ట◌ి వరకు వర్షాకాలంలో, (చిన్న నదులలో) తరం (దాటే ఏర్పాటు) చెయ్యాలి. పెద్దనదులైతే ఎల్లప్పుడూ చెయ్యాలి అని అర్థం. పడవలో పని చేసే కార్మికుడు ప్రత్యయం(తాను జాగ్రర్తగా పనిచేస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చే న◌్మక) ఇచ్చి ప్రతిరోజూ వసూలైన సొమ్ము నావధ్యక్షుడికి ఇవ్వాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థస్త్రాంధ్రవ్యాఖ్యనంలో అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధికరణంలో నావధ్యక్షుని గూర్చిన ఇరవైయెని◌ందవ అధ్యాయం, ప్రారంభం నుంచి నలభైతొ◌్మదవ అధ్యాయం సమాప్తం.

అథ ఏకోనత్రింశో◌ధ్యాయః
షట్చత్వారింశత్తమం ప్రకరణమ్-గో◌ధ్యక్షః

మూ. 1. గో◌ధ్యక్షః వేతనోపగ్రాహికం కరప్రతికరం భగ్నోత్స◌ృష్టకం బాగానుప్ర◌ంష్టకం

వ్రజపర్యగ్రం నష్టం ◌నష్టం క్షీరఘృతసంజాతం చోపలభేత.

2. గోపాలకపిణ్డారకదోహకమన్థకలుబ్ధకాః శతం శతం ధేనూనాం హిరణ్యభృతాః పాలయేయుః. క్షీరఘృతభృతా హి వత్సానుపహన్యురితి వేతనోపగ్రాహికమ్. జరద్గుధేనుగర్భిణీప్రష్ఠౌహీవత్సతరీణాం సమంభాగం రూప శతమేకః పాలయేత్. ఘృతస్యాష్టౌ వారకాన్ పణికం పుచ్ఛం అఙ్కచర్మ చ వార్షికం దద్యాదితి కరప్రతికరః.


వ్యా. 1. గోధ్యక్షుడు (పశుగణాధ్యక్షుడు) వేతనోపగ్రాహికం, కరప్రతికరం, భగ్నోత్సృష్టకం, భాగా నుప్రంష్టకం, వ్రజపర్యగ్రం, నష్టం, వినష్టం, క్షీరఘృత సంజాతం అనే ఈ ఎనిమిది విషయాలూ జాగర్తగా పర్యవేక్షిస్తూ ఉండాలి.

2. గోపాలకుడు (గోవులు పాలించేవాడు), పిండారకుడు (గేదెలు కాసేవాడు), దోహకుడు (పాలు పితికేవాడు), మన్థకుడు (పెరుగు చిలికేవాడు), లుబ్ధకుడు (క్రూరమృగాల నుండి రక్షించేవాడు) - ఈ ఐదుగురు నెలసరి జీతాలమీద వందేసి ధేనువులను (గేదెలను కూడ) పాలించాలి. వచ్చిన పాలలోను, నెయ్యిలోను ఇంత భాగం అని నిర్ణయించి వాళ్లకిచ్చే పక్షంలో వాళ్లు లేగదూడలను చంపేస్తారు, అందుచేత వాళ్ల జీతాలు ధనరూపంలోనే ఇవ్వాలి. ఇది 'వేతనోపగ్రాహికం''.

3. ముసలి ఆవులు, పాలు ఇస్తూన్న ఆవులు, చూడు ఆవులు, ఆబోతును కోరే ఆవులు (ప్రష్ఠౌహి), అప్పుడే పాలు త్రాగడం మానేసిన దూడలు వీటిని సమంగా విభజించి అనగా ఇరవై చొప్పున విభజించి మొత్తం వంద ఆవుల్ని ఒకడు పాలించాలి. ఈ ఆవులను అప్పగించినందుకు ప్రతిగా అతడు రాజుకు సంవత్సరానికి ఎనభైనాలుగు కడవాల నెయ్యి, తోక ఒక్కంటికి, అనగా ఒక్కొక్క ఆవుకు, ఒక్కొక్క పణం, రాజచిహ్నం వేసిన ఒక చర్మ ఇవ్వాలి. ఇది ''కరప్రతికరం''.

మూ. 1. వ్యాధితాన్యఙ్గానన్యదోహీదుర్దోహాపుత్రఘ్నీనాం చ సమంభాగం రూపశతం పాలయన్తః తజ్జాతికం భాగం దద్యురితి భగ్నోత్సృష్టకమ్.

2. పరచక్రాటవీభయాదనుప్రంష్టానాం పశూనాం పాలనధర్మేణ దశ భాగం దద్యురితి భాగానుప్రంష్టకమ్.



3. వత్సాః, వత్సతరాః, దమ్యాః, వహినః, వృషాః, ఉక్షాణశ్చ పుఙ్గవాః. యుగవాహనశకటవహాః వృషభాః. సూనామహిషాః పృష్ఠస్కన్ధవాహినశ్చ మహిషాః. వత్సికా, వత్సతరీ, ప్రష్ఠౌహీ, గర్భిణీ, ధేనుశ్చ అప్రజాతా వన్ధ్యాశ్చ గావో మహిష్యశ్చ. మాసద్విమాసజాతాః తాసాముపజాః వత్సాః వత్సికాశ్చ. మాసద్విమాసజాతాన్ అఙ్కయేత్, మాసద్విమాసపర్యుషితమ్ అఙ్కయేత్. అఙ్గయేత్. అఙ్కం చిహ్నం వర్ణం, శృఙ్గాన్తరం చ లక్షణమ్. ఏవముపజాః నిబన్ధయేదితి ప్రజపర్యగ్రమ్.

వ్యా. 1. రోగాలున్న◌, అవయవ ◌కారం కల◌, ఒక్కనికే కాని మరెవరికీ పాలు పిదకనివ్వని◌, బందాలు మొదలైన◌ వేసి చాల శ్రమపడి పిదక తగిన◌, గర్భస్రావం పొందుతూ ఉండే◌ అయిన ఐదు రకాల ఆవులను ఇరవైయేసి చొప్పున ఒక వంద పాలించేవాళ్లు వెనుక చెప్పిన వస్తువులలో సగం లేదా మూడవ వంతు ఇత్యాది◌ధంగా రాజుకు ఇవ్వాలి. ఇది భగ్నోత్సృష్టకం.

2. శత్రువులు మోసగిస్తారనే భయంచేత, అడవులవల్ల (క్రూరమృగాదులవల్ల) భయంచేత తమ పశువులను రాజుయొక్క వ్రజంలో, ఆవుల గోష్ఠంలో, ఉంచినవాళ్లు వాటిని పాలించినందుకు ప్రతిఫలంగా పదవ వంతు ఇవ్వాలి. ఇది భాగానుప్ర◌ష్టకం.

3. వత్సలు (పాలు త్రాగే◌) వత్సతరాలు (అప్పుడే పాలు వదలిన◌) దమ్యాలు (బళ్లు నాగళ్లు మొదలైనవాటికి కట్టడానికి శిక్షణ ఇవ్వదగిన◌), బళ్లు మొదలైన◌ లాగే◌, వృషాలు (గర్భధారణం చేయించ గలిగిన◌), ముసలి◌ ఈ ఆరు ◌ధాలైన◌, కేవలం మాంసగృహాలకి మాత్రమే ఉపయోగించే◌, ◌పు◌ద భుజం◌ద భారం మోసే◌ అని దున్నపోతులు నాలుగు ◌ధాలు.

వత్సికలు (పాలు త్రాగుతున్న◌) వత్సతరులు, వృషభాపేక్ష గల◌, గర్భం ధరించిన◌, పాలు ఇచ్చే◌, చూడుకట్టే వయస్సు రాని◌ (అప్రజాత), గొడ్డు◌ అని ఆవులు, గేదెలు కూడ ఏడు ◌ధాలు. మాసం క్రితం రెండు మాసాల క్రితం పుట్టిన వాటి (ఆవుల గేదెల) వత్సలకు వత్సికలకు 'ఉపజలు' అని పేరు. పుట్టి మాసం లేదా రెండు మాసాలు అయిన దూడలకు (ఆవుదూడలకు గేదెదూడలకు) కాల్చిన ఇనుముతో ముద్రలు వెయ్యాలి.

రాజవ్రజంలో ఒకటి రెండు మాసాలు ఉండిపోయిన వాటికి కూడ ముద్రలు వెయ్యాలి. ఇనుము కాల్చి వేసిన స్వస్తికాదిముద్ర అంకం. నల్ల తోక, తెల్లతోక మొదలైన◌ చిహ్నాలు. నలుపు, తెలుపు, ఎరుపు మొదలైన◌ వర్ణాలు. కొమ్ముల ఆకారభేదాలు శృంగాంతరం ఇ◌ లక్షణాలు. ఉపజల కున్న ఈ లక్షణాలను రిజిష్టర్‌లో వ్రాయించాలి. ఇది "వ్రజపర్యగ్రం".

మూ. 1. చోరహృతమ్, అన్యయూథప్ర◌ష్టమ్, అవలీనం వా నష్టమ్.

2. పఙ్గ◌షమవ్యాధిజరాతోయాహారావసన్నం, వృక్షతటకాష్ఠ శిలాభిహతమ్, ఈశానవ్యాలసర్పగ్రాహదావాగ్ని◌పన్నం ◌నష్టమ్. ప్రమాదాదభ్యావహేయుః.

3. ఏవం రూపాగ్రం ◌ద్యాత్.

4. స్వయం హన్తా, ఘాతయితా, హర్తా, హారయితా వా వధ్యః.

వ్యా. 1. చోరులు హరించినది, మరొక గుంపులో చేరిపోయినది, కనబడకుండా పోయినది 'నష్టం'.

2. బురదలోను, ఎగుడు దిగుడు ప్రదేశాలలోను, వ్యాధిచేత, ముసలితనం చేత, ఉదకంచేత, చెడ్డ ఆహారంచేత మరణించినది, చెట్టు పడిగాని, ఒడ్డు కూలి గాని, కఱ్ఱదెబ్బ తగిలి గాని, ఱాయి పడిగాని, దైవవశంచేత (పిడుగు మొదలైన దానిచేత) గాని, క్రూరమృగం చేతగాని, సర్పం కరవడంచేత గాని, మొసలి పట్టుకొనడం చేత గాని, దావాగ్నిచేత గాని మరణించినది 'ినష్టం'. పాలకుని అజాగర్తచేత చచ్చిపోయినట్లయితే దాని ిలువ వానినుండి రాబట్టాలి.

3. ఈ ిధంగా గోవులు మొదలైని మొత్తం ఎన్ని ఉన్నాయో తెలుసుకుంటూ ఉండాలి.

4. ఎవడైనా స్వయంగా గోవును లేదా గేదెను చంపినా, ఇతరులచేత చంపించినా, హరించినా, హరింపజేసినా ఈ నాలుగు రకాల అపరాధానికి మరణదండం ిధించాలి.

మూ. 1. పరపశూనాం రాజాఙ్కేన పరివర్తయితా రూపస్య పూర్వం సాహసదణ్డం దద్యాత్.

2. స్వదేశీయానాం చోరహృతం ప్రత్యానీయ మణికం రూపం హరేత్. పరదేశీయానాం మోక్షయితా అర్ధం హరేత్.

3. బాలవృద్ధవ్యాధితానాం గోపాలకాః ప్రతికుర్యుః.

4. లుబ్ధకశ్వగణిభిః అపాస్తస్తేనవ్యాలపరబాధభయమ్ ఋతుిభక్తమ్ అరణ్యం చారయేయుః.


5. సర్పవ్యాలత్రాసనార్థం గోచరానుపాతజ్ఞానార్థం చ త్రస్నూనాం ఘణ్టాతూర్యం చ బధ్నీయుః.

6. సమవ్యూఢతీర్థమ్ అకర్దమగ్రాహమ్ ఉదకమ్ అవతారయేయుః పాలయేయుశ్చ.

వ్యా. 1. రాజతప్తముద్రాచిహ్నంచేత ఇతరుల పశువుల రూపాన్ని మార్చివేసిన వాడు పూర్వసాహసదండం చెల్లించాలి.

2. తన దేశంలోని పశువులలో దొంగలు హరించినదానిని లేదా హరించిన వాటిని పట్టుకొని తిరిగి తీసికొనివచ్చినవాడు నిర్ణీతమైన స్వరూపాన్ని అనగా పశువును (పారితోషికంగా) తీసుకోవాలి. పరదేశీయుల పశువులలో కలిసిపోయిన దానిని, దొంగలు హరించినదానిని తీసికొనివచ్చినవాడు పైన చెప్పినదానిలో సగం తీసుకొనవలెను.

3. చిన్నిి, ముసలిి, జబ్బుపడినిి అయిన పశువులను గోపాలకులు సంరక్షించాలి.



4. ఏ ఋతువులకు ఏ అరణ్యం అనుకూలంగా ఉంటుందో చూచుకొని ంభజించి, అక్కడ అడవులలో నివసించే బోయవాళ్లచేత, కుక్కలను పెంచే వాళ్లచేత దొంగల భయం, క్రూరమృగాల భయం, శత్రుభయం లేకుండా చేసి ఆ అరణ్యాలలో పశువులను మేపాలి.

5. సర్పాలను క్రూరమృగాలను భయపెట్టడంకోసం, ఏ బీళ్లలో మేస్తున్నాయో తెలియడం కోసం భయపడే స్వభావం గల గోవులు మొదలైన వాటి మెడలలో బాగా మ్రోగే గంటలు కట్టాలి.

6. ుట్టపల్లాలు లేకుండా బాగా కట్టిన రేవులలో బురద కాని మొసళ్లు కాని లేని నీటిలో పశువులను దింపుతూ పాలించాలి.

మూ. 1. స్తేనవ్యాలసర్పగ్రాహగృహీతం వ్యాధిజరావసన్నం చ ఆవేదయేయుః, అన్యథా రూపమూల్యం భజేరన్.

2. కారణమృతస్య అఙ్కచర్మ గోమహిషస్య, కర్ణలక్షణమజాంకానాం, పుచ్ఛమ్ అఙ్కచర్మ చ అశ్వఖరోష్ట్రాణాం, బాలచర్మవస్తిపిత్తస్నాయుదన్త ఖురశృఙ్గాస్థీని చ ఆహరేయుః.

3. మాంసమ్ ఆమమ్ ఆర్ద్రమ్ శుష్కం వా ంక్రీణీయుః.

4. ఉదశ్విత్ శ్వవరాహేభ్యో దద్యుః.

5. కూర్చికాం సేనాభక్తార్థమాహరేయుః.

6. కిలాటో ఘాణపిణ్యాకక్లేదార్థః.

7. పశుంక్రేతా పాదికం రూపం దద్యాత్.

8. వార్షాశరద్ధేమన్తానుభయతః కాలం దుహ్యుః. శిశిరవసన్తగ్రీష్మానేక కాలమ్.

వ్యా. 1. దొంగలు హరించినదానిని గూర్చి, క్రూరమృగాలచేత, సర్పాలచేత, మొసళ్లచేత గ్రహించబడిన దానిని (మరణించినదానిని) గూర్చి, వ్యాధిచేత ముసలితనంచేత మరణించినదానిని గూర్చి గవాధ్యక్షుడికి తెలపాలి. అలా తెలపకపోతే ఆ స్వరూపం ఖరీదు చెల్లించవలసి ఉంటుంది.

2. వ్యాధ్యాదికారణాలచేత మరణించిన ఎద్దులయొక్క దున్నపోతులయొక్క ముద్రాంకం ఉన్న చర్మను, మేకలయొక్క గొఱ్ఱెలయొక్క గుర్తులున్న చెవుల్ని, గుఱ్ఱాలు, గాడిదలు, ఒంటెలు - ంటి తోకలు, చిహ్నం ఉన్న చర్మ నమ్మకంకోసం తీసికొని వచ్చి చూపించాలి. వెంద్రుకలు (బొచ్చు మొ.) చర్మలు, మూత్రాశయం, పిత్తం, ప్రేగులు, దంతాలు, డెక్కలు, కొమ్ములు, ఎముకలు (కుప్యంగా) తీసికొనివచ్చి గవ్యాధ్యక్షునికి ఇవ్వాలి.

3. తడిగా ఉన్న పచ్చిమాంసం గాని, ఎండిన మాంసం గాని అంమ్మవేయాలి.

4. మజ్జిగ కుక్కలకీ వరాహాలకీ పొయ్యాలి.

5. గట్టి పెరుగును సైనికుల ఆహారం కోసం తీసికొని రావాలి.

6. పాలమడ్డిని పశువులకు ఆహారంగా ఇచ్చే గానుగలనుండి తెచ్చిన, తెలకపిండిని నానబెట్టడానికి ఉపయోగించాలి.


7. పశువులను అమ్మేవాడు ఒక్కొక్క పశువుకు నాల్గవ వంతు పణం చొప్పున గవాధ్యక్షుడికి చెల్లించాలి.

8. వర్షా-శరత్-హేమంత ఋతువులలో రెండు పూట్లా పాలు పిదకాలి. శిశిర- వసంత- గ్రీష్మఋతువులలో ఒక్క పూట మాత్రమే పిదకాలి.

మూ. 1. ద్వితీయకాలదోగ్ధుః అఙ్గుష్ఠచ్ఛేదో దణ్డః. దోహకాలమ్ అతిక్రామతః తత్ఫలహానం దణ్డః.

2. ఏతేన నస్యదమ్యయుగపిఙ్గనవర్తనకాలాః వ్యాఖ్యాతాః.

150



3. క్షీరద్రోణే గవాం ఘృతప్రస్థః. పఞ్చభాగాధికో మహిషీణామ్. ద్విభాగాధికోఙజాఁనామ్. మన్థో వా సర్వేషాం ప్రమాణమ్, భూఁఁతృణోదకఁ శేషాద్ధి క్షీరఘృతవృద్ధిర్భవతి.

4. యూథవృషం వృషేణావపాతయతః పూర్వః సాహసదణ్డః, ఘాతయతః ఉత్తమః, వర్ణావరోధేన దశతీరక్షా.

వ్యా. 1. శిశిరాదులలో రెండవ పూట కూడా పాలు పితికినవానికి శిక్ష బొటనవ్రేలు నరికివేయడం. పాలు పిదకవలసిన కాలం దాటబెట్టినవానికి ఆ రోజు జీతం తగ్గించివేయడం దండం.

2. పైన చెప్పిన దానిచేత- నస్యకాలం (ముక్కుకు రంధ్రం చేసేకాలం), దమ్యకాలం (ఎద్దులకు శిక్షణ ఇచ్చే కాలం), యుగపింగనకాలం (అలవాటున్న ఎద్దుతో అలవాటు లేని ఎద్దును కలిపి కాడికి కట్టి శిక్షణ ఇచ్చే కాలం), వర్తనకాలం (ఆహారం ఇవ్వవలసిన కాలం) దాటబెట్టినవానికి ఇచ్చే దండం కూడా చెప్పినట్లే. అనగా రోజు జీతం తగ్గించివేయాలి.

3. ఒక ద్రోణం పాలకు ఒక ప్రస్థం నెయ్యి లభిస్తుంది. గేదెల పాలలో ఐదవ వంతు నెయ్యి అధికంగా లభిస్తుంది. మేకపాలలోను, గొఱ్ఱెపాలలోను రెండవ వంతు అధికంగా లభిస్తుంది. లేదా అన్ని పాలకీ, మథించినప్పుడు లభించే నెయ్యిని పట్టి ఎంత వెన్న లభిస్తుందో తెలుసుకోవాలి. ఎందువల్లననగా భూఁఁ ఁశేషాన్ని పట్టి, తినే గడ్డిలోని ఁశేషాన్ని పట్టి, నీళ్ల ఁశేషాన్ని పట్టీ పాల పెరుగుదల, నెయ్యి పెరుగుదలా ఉంటాయి.

4. యూథవృషాన్ని (ఆవులు లేదా గేదెలు మొదలైన వాటి మందలో ఉండే ఆబోతు, దున్నబోతు మొదలైనవాటిని) మరొక వృషంతో యుద్ధం చేయించి క్రింద పడిపోయే టట్లు చేసినవానికి పూర్వసాహసదండం, చంపించినవానికి ఉత్తమసాహస దండం.

5. ఆ యా పశువుల రంగులను పట్టి పదేసి పశువులను ఒక గుంపుగా చేసి వాటి రక్షణం చెయ్యాలి. అనగా ఎఱ్ఱరంగుఁ పది, తెల్లరంగుఁ పది, ఈ ఁధంగా వేరు వేరు గుంపులు కట్టాలి.

మూ. 1. ఉపనివేశదిగ్విభాగో గోప్రచారాత్ బలాన్వయతో వా గవాం రక్షాసామర్థ్యాచ్చ.

2. అజాదీనామ్ షాణ్మాసికీమ్ ఊర్ణాం గ్రాహయేత్.

3. తేన అశ్వఖరోష్ట్రవరాహవ్రజా వ్యాఖ్యాతాః.

4. బలీవర్దానాం నస్యాశ్వభద్రగతివాహినాం యవసస్యార్ధభారః, తృణస్య ద్విగుణమ్, తులా ఘాణపిణ్యాకస్య. దశాఢకం కణకుణ్డకస్య, పఞ్చపలికం ముఖలవణమ్, తైలకుడుబో నస్యమ్, ప్రస్థః పానమ్, మాంస తులా, దధ్నాశ్చాఢకమ్, యవద్రోణం, మాషాణాం వా పులాకః, క్షీరద్రోణమ్, అర్ధాఢకమ్ వా సురాయాః, స్నేహప్రస్థః, క్షా రదశపలమ్, శృఙ్గివేరపలం చ ప్రతిపానమ్.

5. పాదోనమశ్వతరగోఖరాణాం, ద్విగుణం మహిషోష్ట్రాణాం, కర్మకరబలీవర్దానాం, పాయనార్థానాం చ ధేనూనామ్, కర్మ కాలతః ఫలతశ్చ ిధానమ్. సర్వేషాం తృణోదకప్రాకామ్యమ్. ఇతి గోమణ్డలం వ్యాఖ్యాతమ్.

వ్యా. 1. గోవుల ఉపనివేశం (వాటి నన్నింటినీ ఒక చోట చేర్చి ఉంచే ప్రదేశం) ఏ దిక్కున ఉండాలి అనే ిషయం (మేతకై) గోవుల సంచారానికి అనుగుణంగా ఉండడాన్ని, గోవుల సంఖ్యను, వాటిని రక్షించడానికి సౌకర్యం ఉండడాన్ని పట్టి నిర్ణయించాలి.

2. మేకలు గొఱ్ఱెలు మొదలైనవాటి ఉన్ని ఆరు మాసాల కొకసారి తీయించాలి. (కత్తిరించాలి).

3. గోవుల మందల ిషయంలో చెప్పిన అన్ని ిషయాలూ గుఱ్ఱాలు, గాడిదలు, ఒంటెలు, వరాహాలు - ిటి మందల ిషయంలో కూడా వర్తిస్తాయి.

4. ముక్కుకు తాడు వేసిన ఎద్దులకు మంచి అశ్వాల వంటి నడకతో బళ్లు మొదలైనిలాగే ఎద్దులకు మోపు (భారం)లో సగం పచ్చగడ్డి, దానికి రెట్టింపు గడ్డి, ఒక తుల గానుగ తెలకపిండి, బియ్యపునూకలున్న కడుగు పది అఢకాలు, పది పలాల పొయ్యాలి. ఒక ప్రస్థం తైలం పానంగా ఇవ్వాలి. లేదా ఒక తుల మాంసం ఒక ఆఢకం పెరుగు, ఒక ద్రోణం యవలు గాని, ినుముల పొట్టుగాని ఇవ్వాలి. ఒక ద్రోణం పాలు గాని సగం ఆఢకం సుర గాని, ఒక ప్రస్థం తైలం లేదా నెయ్యి, పది పలాల బెల్లం, ఒక పలం అల్లం ఇవన్నీ కలిపి ప్రతిపానంగా (జఠరాగ్నిని పెంపొందించే పానంగా) ఇవ్వాలి.

5. కంచరిగాడిదలకు, ఆవులకు, గాడిదలకు పైన చెప్పిన ఆహారంలో నాల్గవ వంతు తగ్గించి ఇవ్వాలి. దున్నపోతులకు, ఒంటెలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. పని చేసే ఎద్దులకు, దూడలకు పాలు ఇచ్చే ధేనువులకు పనిచేసే కాలాన్ని పట్టి, ఫలాన్ని పట్టి ఆహార ిధానం ఉండాలి. అన్ని పశువులకీ కూడ కావలసినంత గడ్డి, నీళ్లు ఇవ్వాలి. ఈ ిధంగా గోమండలానికి సంబంధించిన ిషయాలు చెప్పబడ్డాయి.


శ్లో. పఞ్చర్షభం ఖరాశ్వానామజాిానాం దశర్షభమ్,
శత్యం గోమహిషోష్ట్రాణాం యూథం కుర్యాచ్చతుర్వృషమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ఏకోనత్రింశోిధ్యాయః

గోిధ్యక్షః, ఆదితః పఞ్చాశః.

వ్యా. వందేసి గాడిదలు మొదలైనవాటిని ఒక యూథంగా (మందగా) ఏర్పరచాలి. ఒక గాడిదల యూథంలోను గుఱ్ఱాల యూథంలోను ఐదేసి వృషాలు (పిల్లలను పుట్టించకలిగిన పురుషఖరాశ్వాలు) ఉండాలి. మేకల మందలోను, గొఱ్ఱెల మందలోను పదేసి వృషాలు ఉండాలి. గోవుల మందలలోను, మహిష యూథంలోను, ఒంటెల మందలోను నాలుగేసి వృషాలు ఉండాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే రెండవ అధికరణంలో గోధ్యక్షుణ్ణి గూర్చిన ఇరవైతొిమ్మదవ అధ్యాయం, ప్రారంభంనుంచి యాభైయవ అధ్యాయం సమాప్తం.



అథ త్రింశో◌ధ్యాయః

సప్తచత్వారింశం ప్రకరణమ్ - అశ్వాధ్యక్షః

మూ. 1. అశ్వాధ్యక్షః పణ్యాగారికం, క్రయోపాగతమ్, ఆహవలబ్ధమ్, ఆజాతం, సాహాయ్యాగతకం, పణస్థితం, యావత్కాలికం వా అశ్వపర్యగ్రం కులవయోవర్ణచిహ్నకర్మవర్గాగమైః లేఖయేత్.

2. అప్రశస్తన్యఙ్గవ్యాధితాంశ్చ ఆవేదయేత్.

3. కోశకోష్ఠాగారాభ్యాం చ గృహీత్వా మాసలాభమశ్వవాహః చిన్తయేత్.

4. అశ్వ◌భవేన ఆయతామ్ అశ్వాయామద్విగుణ◌స్తారాం చతుర్ద్వారో పావర్తనమధ్యాం సప్రగ్రీవాం ప్రద్వారాసనఫలయుక్తాం వానరమయూర పృషతనకులచకోరశుకశారికాభిరాకీర్ణాం శాలాం నివేశయేత్.

వ్యా. 1. అశ్వాధ్యక్షుడు (Superintendent of Horses) పారితోషికంగా వచ్చిన◌, కొన్న◌, యుద్ధంలో లభించిన◌, సాహాయ్యం కొరకు ఇతరులనుండి వచ్చిన◌, తాకట్టు పెట్టిన◌, కొంత కాలం పని చేయించుకొనడం కోసం ఎరువు తెచ్చుకొన్న◌ అయిన మొత్తం అశ్వాల కులం, వయస్సు, రంగు, గుర్తులు, అ◌ చేయగలిగిన పనులు, ఏ ఏ వర్గానికి (పారసీక దేశీయములు ఇత్యాదివర్గానికి) చెందిన◌ అనే ◌షయం, అ◌ ఏ ◌ధంగా లభించాయి అనే ◌షయం - ఇవన్నీ పుస్తకంలో వ్రాయించాలి.

2. ప్రశస్తం కాని◌, అంగవైకల్యం కల◌, జబ్బుపడ్డ◌ - వాటినిగూర్చి చికిత్సాదులకోసం మార్చడంకోసం తెలపాలి.

3. అశ్వవాహుడు (అశ్వసంరక్షుడు) ఒక మాసానికి సరిపడిన ధనం, అశ్వాల ఆహారం ధనాగారంనుంచీ, కోష్ఠాగారంనుంచీ తీసికొని అశ్వాలను గూర్చిన ◌షయాలన్నీ చూచుకోవాలి.

4. అశ్వాధ్యక్షుడు ఒక అశ్వశాలను నిర్మింపచెయ్యాలి. అది అశ్వసంపదను పట్టి పొడవుగా ఉండాలి. దాని వెడల్పు అశ్వాయామానికి (అశ్వం పొడవుకు) రెట్టింపు ఉండాలి. దానికి నాలుగు ద్వారాలు ఉండాలి. దాని మధ్య గుఱ్ఱాలు పొరలడానికి చోటు ఉండాలి. దానికి ముందు ముఖప్రాసాదం (ప్రవేశద్వారం) ఉండాలి. ప్రధానద్వారం దగ్గర కూర్చొనడానికి బల్లలు ఉండాలి. ◌ష భయాదులు లేకుండా చూచుకోవడం కోసం ఆ శాలలో కోతులు, నెమళ్లు, చుక్కలలేళ్లు, ముంగిసలు, చకోరాలు, చిలకలు, గోరింకలు ఉండాలి.

మూ 1. అశ్వాయామచతురశ్లక్ష్ణఫలకాస్తారం సఖాదనకోష్ఠకం సమూత్ర పురీషోత్సర్గమ్, ఏకైకః ప్రాఙ్ముఖమ్ ఉదఙ్ముఖం వా స్థానం నివేశయేత్. శాలావశేన వా దిగ్విభాగం కల్పయేత్. వడబావృషకిశోరాణామ్ ఏకాన్తేషు.

2. అశ్వాయాః ప్రజాతాయాః త్రిరాత్రం ఘృతప్రస్థపానమ్. అత ఊర్ధ్వం సక్తుప్రస్థః, స్నేహభైషజ్యప్రతిపానం దశరాత్రం, తతఃపులాకో యవసమ్ ఆర్తవశ్చాహారః.

వ్యా. 1. ఒక్కొక్క అశ్వానికి అది ఎంత పొడవు ఉంటుందో దానికి చతురస్రంగా ఉండే స్థానం ఏర్పరచాలి. దాని నేల◌ద నున్నని ఫలకాలు పరిపించాలి. దాని ఆహారానికి ఒక కోష్ఠం, మూత్రపురీషాలు ఒక చోటకు చేరేటట్లు ఒక ప్రదేశం ఏర్పరచాలి. ఆ స్థానం

తూర్పుముఖంగా కాని, ఉత్తరముఖంగా గాని ఉండాలి. లేదా అశ్వశాలను పట్టి అశ్వస్థానాల దిక్కుల ◌భాగం ఏర్పరచాలి. ఆడగుఱ్ఱాలు, పిల్లలను పుట్టించగలిగిన వృషాశ్వాలు, పిల్ల గుఱ్ఱాలు-◌టికి ఒక దానికి ఒకటి కనబడకుండా ఏకాంతస్థానాలు ఏర్పరచాలి.

2. ఈనిన ఆడ గుఱ్ఱానికి మూడు రోజుల పాటు ఒక ప్రస్థం నెయ్యి తాగించాలి. తరువాత పది రోజులు ఒక ప్రస్థం జొన్న పేలాలపిండి, చమురుతో కూడిన ఔషధాలతో తయారుచేసిన ప్రతిపానం (ఆకలి పుట్టించే ద్రవపదార్థం) ఇవ్వాలి. తరవాత గింజల పొట్టు, పచ్చగడ్డి, ఆ యా ఋతువులకు అనుగుణమైన ఆహారం ఇవ్వాలి.


మూ. 1. దశరాత్రాదూర్ధ్వం కిశోరస్య ఘృతచతుర్భాగః సక్తుకుడుబః, క్షీరప్రస్థశ్చ ఆహారః ఆషణ్మాసాదితి. తతః పరం మాసోత్తరమ్ అర్ధవృద్ధిః యవప్రస్థః ఆత్రివర్షాత్, ద్రోణ ఆచతుర్వర్షా దితి. అత ఊర్ధ్వం చతుర్వర్షః పఞ్చవర్షో వా కర్మణ్యః పూర్ణప్రమాణః.

2. ద్వాత్రింశదఙ్గులం ముఖముత్తమాశ్వస్య, పఞ్చముఖాన్యాయామః, ంశత్యఙ్గులా జఙ్ఘా, చతుర్జ ఙ్ఘ ఉత్సేధః, త్ర్యఙ్గులావరం మధ్యమావరయోః. శతాఙ్గులః పరిణాహః పఞ్చభాగావరం మధ్యమావరయోః.

3. ఉత్తమాశ్వస్య ద్విద్రోణం శాలిౖహియవప్రియఙ్గూణామ్ అర్ధశుష్కమ్ అర్ధసిద్ధం వా, ముద్గమాషాణాం వా పులాకః, స్నేహప్రస్థశ్చ, పఞ్చపలం లవణస్య, మాంసం పఞ్చాశత్పలికమ్. రసస్యాఢకం ద్విగుణం వా దధ్నః పిణ్డక్లేదనార్థమ్. క్షారపఞ్చపలికః సురాయాః ప్రస్థః పయసో వా ద్విగుణః ప్రతిపానమ్. దీర్ఘపథభారక్లాన్తానాం చ ఖాదనార్థం స్నేహప్రస్థోఽనువాసనమ్. కుడుబో నస్యకర్మణః, యవసస్యార్ధభారః, తృణస్య త్రిగుణః, షడరత్నిపరిక్షేపః పుఞ్జీలగ్రహో వా.

వ్యా. గుఱ్ఱం పిల్లకి అది పుట్టిన పదిరోజుల తరవాత ఆరు మాసాల వరకు ఒక పావు కుడుబం నెయ్యి కలిపిన ఒక కుడుబం సక్తువు, ఒక ప్రస్థం పాలు ఆహారం ఇవ్వాలి. తరవాత మూడు సంవత్సరాలవరకు నెలకి ఒక ప్రస్థం యవలు ఇవ్వాలి. ఈ యవలు నెలకు అర్ధప్రస్థం పెంచుతూ ఇవ్వాలి. నాలుగు సంవత్సరాలవరకు ఒక ద్రోణం ఇవ్వాలి. అటుపైన నాలుగు లేదా ఐదు సంవత్సరాల వయస్సు వచ్చిన గుఱ్ఱం పనికి ఉపయోగిస్తుంది, పూర్ణప్రమాణం గల అశ్వంగా తయారవుతుంది.

152



2. ఉత్తమమైన అశ్వం ముఖం పొడవు ముప్పైరెండు అంగుళాలు ఉంటుంది. ఆ అశ్వం పొడవు ఐదు ముఖాలు, అనగా నూట అరవై అంగుళాలు ఉంటుంది. దాని పిక్క పొడవు ఇరవై అంగుళాలు ఉంటుంది. గుఱ్ఱం ఎత్తు నాలుగు పిక్కల పొడవు, అనగా ఎనభై అంగుళాలు.

మధ్యరకం గుఱ్ఱం ముఖాదుల ప్రమాణం ఉత్తమాశ్వముఖాదుల ప్రమాణం మధ్యమాశ్వముఖాదుల ప్రమాణంకంటే మూడు అంగుళాలు తక్కువ ఉంటుంది. ఉత్తమాశ్వం వంద అంగుళాల పరిణాహం (లావు) ఉంటుంది. మధ్యమాశ్వం పరిణాహం ఎనభై అంగుళాలు, అధమాశ్వపరిణాహం అరవై నాలుగు అంగుళాలు ఉంటుంది.

3. ఉత్తమాశ్వానికి ఆహారం - సగం ఎండిన లేదా సగం ఉడికిన రెండు ద్రోణాల శాలిధాన్యం గాని, యవలు గాని, ప్రియంగువులు గాని ఇవ్వాలి. లేదా రెండు ద్రోణాల ఉడికించిన పెసలు, ుినుములు ఇవ్వాలి. ఒక ప్రస్థం స్నేహం (నెయ్యి లేదా నూనె) ఐదు పలాల లవణం యాభై పలాల మాంసం ఇవ్వాలి. ఒక ప్రస్థం స్నేహం (నెయ్యి లేదా నూనె) ఐదు పలాల లవణం యాభై పలాల మాంసం ఇవ్వాలి.

తిన్న ఆహారం తడవడానికి ఒక ఆఢకం రసం (మాంస సంస్కృతమైన జలం) గాని, రెండు ఆఢకాల పెరుగు గాని ఇవ్వాలి. ఐదు పలాలు బెల్లం మొదలైనం కలిపిన ఒక ప్రస్థం సుర గాని, రెండు ప్రస్థాల పాలు గాని ప్రతిపానం

(అపరాహ్ణంలో త్రాగే పానీయం) ఇవ్వాలి. చాలా దూరం ప్రయాణం చేసి లేదా బరువు మోసి అలసిపోయిన అశ్వాలకి ఆకలి పుట్టి బాగా తినడం కోసం ఒక ప్రస్థం స్నేహం (నెయ్యి లేదా నూనె) అనువాసనంగా ఇవ్వాలి. (పొత్తికడుపు శుద్ధి చేసే పానీయం 'అనువాసనం'). నస్యకర్మకు (ముక్కులో పోయడానికి) ఒక కుడుబం స్నేహం ఇవ్వాలి. పచ్చగడ్డి సగం భారం (మోపు), లేదా గడ్డి ఒక భారం (భారం=ఇరవై తులలు) లేదా ఆరు హస్తాల లావు గల అనగా రెండు చేతులతో పట్టదగిన లావుగల పుంజీలగ్రహం, అనగా పొడవైన పచ్చగడ్డి మోపు గాని ఇవ్వాలి.

మూ. 1. పాదావరమేతన్మధ్యమావరయోః. ఉత్తమసమో రథ్యో వృషశ్చ మధ్యమః. మధ్యమసమశ్చ అవరఃపాదహీనం బడబానాం పారశమానాం చ. అతోఽర్ధం కిశోరాణామ్. ఇతి ౦ధాయోగః.

2. ౦ధాపాచకసూత్రగ్రాహకచికిత్సకాః ప్రతిస్వాదభాజః.


3. యుద్ధవ్యాధిజరాకర్మక్షీణాః పిణ్డగోచరికాః స్యుః. అసమర ప్రయోగ్యాః పౌరజానపదానామర్థేన వృషా వడవాస్వాయోజ్యాః.

4. ప్రయోగ్యానాముత్తమాః కామ్బోజసైన్ధవారట్టజవానాయుజాః. మధ్యమా బాడీక పాపేయక సౌ౦రక త్రైతలాః. శేషాః ప్రత్యవరాః.

5. తేషాం తీక్ష్ణభద్రమన్దవశేన సాన్నాహ్యమ్ ఔపవాహ్యకం వా కర్మ ప్రయోజయేత్.

6. చతురశ్రం కర్మ అశ్వస్య సాన్నాహ్యమ్.





వ్యా. 1. ఉత్తమాశ్వానికి చెప్పిన ద్విద్రోణాదిపరిమాణంలో నాల్గవ వంతు తగ్గించి మధ్యమాశ్వానికి, దానిలో నాల్గవ వంతు తగ్గించి అధమాశ్వానికి ఆహారాదులు ఇవ్వాలి. రథానికి కట్టే అశ్వం ఉత్తమాశ్వంతో సమానం. వృషాశ్వం (పిల్లలను పుట్టించే అశ్వం) మధ్యమం. రథం లాగే అధమాశ్వం కూడా మధ్యమాశ్వంతో సమానం. అధమ వృషాశ్వం కూడా మధ్యమాశ్వంతో సమానం. మూడు జాతులకు చెందిన ఆడ గుఱ్ఱాలకు,

కంచరిగాడిదలకు ఉత్తమాశ్వాదులకు చెప్పిన ఆహార౦ధానంలో సగం ఇవ్వాలి. పిల్ల గుఱ్ఱాలకి దానిలో సగం ఇవ్వాలి. ఇది ౦ధాయోగం. అనగా అశ్వాల ఆహారాది దానపద్ధతి.

2. అశ్వాహారం వండేవాళ్లకి, అశ్వపరిచారకులకి, అశ్వవైద్యులకి అశ్వాల ౦ధాయోగంలో భాగం ఇవ్వాలి. అనగా వాళ్లకి కూడా ఆహారం ఇవ్వాలి.

3. యుద్ధంలో దెబ్బలు తిన్నవాటికీ, వ్యాధిచేత, ముసలితనం చేత, పని చేసీ చేసి ఉండడంచేత క్షీణమైనవాటికి కేవలం అ౦ జీ౦చడానికి మాత్రం సరిపడే ఆహారం ఇవ్వాలి. యుద్ధాలలో ఉపయోగించడానికి తగనివాటిని పౌరులకు జానపదులకు ఉన్న అవసరాన్ని పట్టి వృషాశ్వాలనగా ఆడగుఱ్ఱాలతో కలవడానికి ౦నియోగించాలి.

4. యుద్ధంలో ఉపయోగించతగినవాటిలో కాంభోజ(కాబూల్) - సింధు - ఆరట్ట - వనాయు(అరబ్) దేశాలలో పుట్టిన౦ ఉత్తమమైన౦. బాహ్లీక - (బియాస్ - సతలజ్ నదుల మధ్య ఉన్న దేశం)-

పశ్చిమోత్తరసీమాప్రాంత(పాపేయ) - సౌ౦ర - (రాజస్థాన్) - త్రైతలదేశాలలో పుట్టిన౦ మధ్యమాశ్వాలు. ౦గిలిన దేశాలలో పుట్టిన౦ అధమాశ్వాలు.

5. ౦టిలో తీక్ష్ణాశ్వాలచేత (అత్యధికమైన తేజస్సు, సత్తువ కలది తీక్ష్ణం. అది ఏ మాత్రం దెబ్బ సహించదు) భద్రాశ్వంచేత (మంచి తేజఃసత్త్వా లున్నది భద్రాశ్వం. మెల్లిగా కొట్టి పని చేయించుకొనవచ్చు), మందాశ్వంచేత (బలసత్త్వాలు తక్కువ. బాగా కొడితేనే గాని పని చేయదు) వాటి వాటి స్వభావాన్ని అనుసరించి సాన్నాహ్యకార్యం (యుద్ధరంగంలో పని), ఔపవాహ్యకం (క్రీడాయానాలు లాగే పని) చేయించాలి.

6. శాలిహోత్రాదులు చెప్పిన ౦ధంగా గుఞ్జంచేత చక్కగా యుద్ధాదులు చేయించే పని సాన్నాహ్యం.

మూ. 1. వల్గనో నీచైర్గతః లఙ్ఘనః ధోరణో నారోష్ట్రశ్చ ఔపవాహ్యః.
2. తత్రౌపవేణుకో వర్ధమానకో యమకః ఆలీఢప్లుతః (పూర్వగః), పృథుగః, త్రికచాలీ చ వల్గనః.
3. స ఏవ శిరఃకర్ణ౦శుద్ధో నీచైర్గతః షోడశమార్గో వా. ప్రకీర్ణకః, ప్రకీర్ణోత్తరో, నిషణ్ణః, పార్శ్వానువృత్తః, ఊర్మిమార్గః, శరభక్రీడితః, శరభప్లుతః, త్రితాలో, బాహ్యానువృత్తః, పఞ్చపాణి, సింహాయతః, స్వాధూతః, క్లిష్టః, శ్లిఙ్గితః, బృంహితః, పుష్పాభికీర్ణశ్చేతి నీచైర్గతమార్గాః.
4. కపిప్లుతో, భేకప్లుతః, ఏణప్లుతః, కోకిలసంచారీ ఉరస్యః, బకసంచారీ లఙ్ఘనః.

వ్యా. 1. వల్గనం, నీచైర్గతం, లంఘనం, ధోరణం, నారోష్ట్రం అనే౦ ఔపవాహ్యాశ్వాల గతులు.
2. ఔపవేణుకం (ఒక హస్తం మాత్రం ప్రదేశంలో మండలాకారంలో తిరగడం), వర్ధమానకం (మూకుడు వలె మాటి మాటికి గుండ్రంగా తిరగడం), యమకం (పై రెండు ౦ధాల తిరగడం), ఆలీఢప్లుతం (ఒక కాలు వంచి రెండవ కాలు చాపి నడవడం) పూర్వగం (శరీరం యొక్క పూర్వార్ధం కదుపుతూ నడవడం), త్రికచాలీ (శరీరం వెనుక భాగాన్ని బలంగా కదుపుతూ నడవడం) ఇ౦ వల్గనగతిభేదాలు, 'పృథుగః' అనే పాఠంలో పెద్ద అంగలు వేసి నడవడం అని అర్థం.

3. శిరస్సునందు, చెవులలో కాని ౦కారం లేకుండా ఉండే వల్గనమే 'నీచైర్గతం'. దీనిలో పదహారు ౦ధాలైన, ప్రకీర్ణకం మొదలైన, మార్గాలు ఉంటాయి. అన్ని ౦ధాలైన గతుల సంకరం 'ప్రకీర్ణం'. వాటిలో ఒక రకమైన గతికి ప్రాధాన్యం ఉన్నది 'ప్రకీర్ణోత్తరం'. ౦పు కదపకుండా చేసే గతి 'నిషణ్ణం'. అడ్డంగా నడవడం 'పార్శ్వానువృత్త'గతి. పైకి ఎగురుతూ దిగుతూ చేసే గతి 'ఊర్మిమార్గం''. 'శరభక్రీడితం' అనగా యౌవనంలో ఉన్న ఏనుగు వలె ఆడుకుంటూన్నట్లు నడవడం.

అట్టి ఏనుగు వలె దుమకడం 'శరభప్లుతం'. మూడు కాళ్లమీద నడవడం 'త్రితాలం'. కుడి ప్రక్కకి ఎడమ ప్రక్కకి తిరుగుతూ నడవడం 'బాహ్యానువృత్తం'. మూడు కాళ్లు ఒక్క మాటు ఆన్చి నాల్గవ కాలు రెండు మాట్లు నేలమీద ఘట్టించడం 'పంచపాణి'. సింహం వలె నడక 'సింహాయతం'. పెద్ద పెద్ద అంగలు వేస్తూ నడవడం 'స్వాధూతం'. రథాదుల్ని ఒడుదుడుకులు లేకుండా లాగుతున్నప్పుడు గతి 'క్లిష్టం'. శరీరపూర్వభాగం ముందుకు వంచి నడవడం 'శ్లింగితం'. శరీరపూర్వభాగం పైకి ఎత్తి గమనం 'బృంహితం'. వంకరటింకరగా నడవడం 'పుష్పాభికీర్ణం'. ఇ౦ నీచైర్గతమార్గంలోని పదహారు భేదాలు.

4. కపిప్లుతం మొదలైన౦ లంఘనగతిభేదాలు. కోతి వలె దుమకడం 'కపిప్లుతం'. కప్ప వలె గంతులెయ్యడం 'భేకప్లుతం'. లేడి వలె దుమకడం 'ఏణప్లుతం'. మూడు కాళ్లు ముణిచి ఒక కాలిమీద ఎగరడం 'ఏకపాదప్లుతం'. కోకిల వలె సంచరించడం 'కోకిల సంచారి'. అన్ని కాళ్లూ ముణిచివేసి వక్ష స్థలం బలంమీద దుమకడం 'ఉరస్యం'. కొంగ వలె నడవడం 'బకచారి'.


మూ. 1. కాఙ్కో, వారికాఙ్కో, మాయూరః, అర్ధమాయూరః, నాకులః, అర్ధనాకులః, వారాహః, అర్ధవారాశ్చేతి ధోరణః.

2. సంజ్ఞాప్రతికారో నారోష్ట్రః ఇతి.

3. షణ్ణవ ద్వాదశేతి యోజనాన్యధ్వా రథ్వానామ్. పఞ్చయోజనాని అర్ధాష్టమాని, దశేతి పృష్ఠవాహ్యానామశ్వానామధ్వా.

4. ◌క్రమో భద్రాశ్వాసో భారవాహ్య ఇతి మార్గాః.

154



5. ◌క్రమో, వల్గితమ్, ఉపకణ్ఠమ్, ఉపజవః. జవశ్చ ధారాః.

6. తేషాం బన్ధనోపకరణం యోగ్యాచార్యాః ప్రతిదిశేయుః. సాంగ్రా◌కం రథాశ్వాలంకారం చ సూతాః. అశ్వానాం చికిత్సకాః శరీరహ్రాసవృద్ధి ప్రతీకారమ్ ఋతు◌భక్తం చాహారమ్.

వ్యా. 1. ధోరణ కాంకాదిభేదంచేత ఎని◌ది ◌ధాలు. గ్రద్ద వలె గతి 'కాంకం' నీటి పక్షుల వలె గతి వారికాంకం'. నెమలి వలె గతి 'మాయూరం'. సగం నెమలి గతిని పోలినది

'అర్ధమాయూరం'. ముంగిస వలె గతి 'నాకులం'. సగం ముంగిసగతిని పోలినది 'అర్ధనాకులం'. వరాహం నడకను పోలినది 'వారాహం'. సగం వరాహగతిని పోలినది 'అర్ధవారాహం'.

2. రౌతు చెప్పినట్లు నడవడం 'నారోష్ట్రం'.

3. రథం లాగే అధమ-మధ్యమ-ఉత్తమాశ్వాలలో అధమాశ్వం రోజుకు ఆరు యోజనాలు ప్రయాణం చేస్తుంది. మధ్యమం తొ◌్మది యోజనాలు, ఉత్తమం పన్నెండు యోజనాలు ప్రయాణం చేస్తాయి. రౌతు సవారీ చేసే గుఱ్ఱాలలోను, సామాను మోసే గుఱ్ఱాలలోను అధమాశ్వం రోజుకు ఐదు యోజనాలు, మధ్యమాశ్వం ఏడున్నర యోజనాలు, ఉత్తమాశ్వం పది యోజనాలు ప్రయాణం చేస్తాయి. (యోజనం అనగా ఎని◌ది లేదా పది మైళ్లు).

4. ◌క్రయం (మెల్లగా నడవడం), భద్రాశ్వాసం (ఆయాసం లేకుండా మధ్యరకం వేగంతో నడవడం), భారవాహ్యం (శీఘ్రంగా నడవడం) అనే◌ ఈ అధమ-మధ్యమ-ఉత్తమాశ్వాల గమనభేదాలు.

5. ◌క్రమం (మెల్లగా నడవడం) వల్గితం (దుమకడం), ఉపకంఠం (ఎగిరి ఎగిరి నడవడం), ఉపజవం (సామాన్యవేగం) జవం (అతివేగం) ఇ◌ అశ్వధారలు.

6. ఈ అశ్వాల ముఖాదులకు కట్టే బంధనాలు, కళ్లాలు మొదలైన ఉపకరణాలు ఎక్కడెక్కడ ఎలా ఉంచాలి అనే ◌షయం అశ్వశిక్షణ ఇచ్చే ఆచార్యులు బోధించాలి. యుద్ధానికి ఉపయోగించే రథాలంకారాదులను, అశ్వాలంకారాదులను సారథులు ఉపదేశించాలి. అశ్వవైద్యులు వాటి శరీరం చిక్కిపోయినా, లావెక్కినా దానికి ప్రతిక్రియ చెయ్యాలి. ఏ ఋతువులో ఏ ఆహారం ఇవ్వాలో నిర్ణయించి చెప్పాలి.

మూ. 1. సూత్రగ్రాహకాశ్వబన్ధక యావసిక◌ధాపాచకస్థానపాలకేశకార జాఙ్గలీ ◌దశ్చ స్వకర్మభిరశ్వానారాధయేయుః.

2. కర్మాతిక్రమే చైషాం దివసవేతనచ్ఛేదం కుర్యాత్. నీరాజనోపరుద్ధం వాహయతః, చికిత్సకోపరుద్ధం వా ద్వాదశపణో దణ్డః, క్రియాభైషజ్యసంగేన వ్యాధివృద్ధౌ ప్రతీకారద్విగుణో దణ్డః. తదపరాధేన వైలోమ్యే పత్రమూల్యం దణ్డః.

3. తేన గోమణ్డలం, ఖరోష్ట్రమహిషమ్, అజాంకం చ వ్యాఖ్యాతమ్.

వ్యా. 1. సూత్రవాహకుడు (అశ్వానికి త్రాడు కట్టి తీసికొనివెళ్లి నీళ్లు త్రాగించడం, దొర్లించడం, శరీరానికి మసాజు చేయడం వంటి పనులు చేసేవాడు), అశ్వబంధకుడు (కళ్లెం, జీను మొదలైనం కట్టడానికి నియుక్తుడు), యావసికుడు (పచ్చగడ్డి తెచ్చి మేసేవాడు) ఆహారం వండేవాడు, అశ్వస్థానసంరక్షుడు, కేశకారుడు (జూలు కత్తిరించేవాడు) ంషంద్యానిపుణుడు - ంళ్లందరూ గుఱ్ఱాల సేవ (తమ తమ ంధులు నిర్వ ర్తిస్తూ) చేస్తూండాలి.

2. వాళ్ల పనులు చేయకపోతే అలా చేయని రోజు జీతం తగ్గించాలి. నీరాజనంకోసం నిలపబడిన గుఱ్ఱాన్ని, వైద్యం కోసం నిలపబడిన అశ్వాన్ని పనిచేయించడం కోసం తీసికొనివెళ్లేవానికి పన్నెండు పణాల దండం ంధించాలి. చికిత్స చేయడంలోగాని, మందు ఇవ్వడంలో గాని ఆలస్యం చేయడంచేత గుఱ్ఱం వ్యాధి ముదిరిపోతే అలా చికిత్సచేయడానికి ఎంత ఖర్చు అవుతుందో దానికి రెట్టింపు దండం (అశ్వాధ్యక్షునికి) ంధించాలి. చికిత్సాదులలో ంపరీతఫలం కలిగితే ఆ గుఱ్ఱం ఖరీదు ఎంతో అది అశ్వాధ్యక్షునికి జరిమానా.

3. అశ్వాలకి చెప్పిన ఆరాధనాదులు గోమండలం, గాడిదలు, ఒంటెలు, మహిషాలు, మేకలు గొఱ్ఱెలు, మొదలైనవాటి ంషయంలో కూడా వర్తిస్తాయి.

శ్లో. ద్విరహః స్నానమశ్వానాం గన్ధమూల్యం చ దాపయేత్,
కృష్ణసంధిషు భూతేజ్యాః శుక్లేషు స్వస్తివాచకమ్.


వ్యా. అశ్వాలకు (గ్రీష్మశరత్కాలాలలో) రోజుకు రెండు సార్లు స్నానం చేయించాలి. ప్రతిరోజూ సుగంధద్రవ్యాలు, పుష్పమాలలూ ఇవ్వాలి. కృష్ణపక్షసంధులయందు (అమావాస్యలయందు) భూతపూజలు, పూర్ణిమలయందు బ్రాహ్మణులచేత స్వస్తివాచనమూ చేయించాలి.

శ్లో. నీరాజనాశ్వయుజే కారయేన్నవమేఽహని,
యాత్రాదావవసానే వా వ్యాధౌ వా శాన్తికే రతః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే త్రింశోఽధ్యాయః
అశ్వాధ్యక్షః, ఆదితః ఏకపఞ్చాశః.

వ్యా. ఆశ్వయుజమాసంలో నవంనాడు అశ్వాలకి నీరాజనం ఇప్పించాలి. యుద్ధయాత్ర ప్రారంభంలోను, యుద్ధరంగంనుంచి తిరిగి వచ్చిన తరవాతా కూడ నీరాజనం ఇప్పించాలి. అశ్వాలకు వ్యాధులు సోకినప్పుడు కూడ నీరాజనం ఇప్పించాలి. అశ్వాధ్యక్షుడు ఈ ంధమైన శాంతికర్మయందు శ్రద్ధకలవాడై ఉండాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో అశ్వాధ్యక్షుణ్ణి గూర్చిన ముప్పైయవ అధ్యాయం, ప్రారంభం నుంచి యాభైఒకటవ అధ్యాయం సమాప్తం.



అథ ఏకత్రింశోధ్యాయః

అష్టచత్వారింశత్తమం ప్రకరణమ్ -హస్త్యధ్యక్షః

(Superintendent of elephants)

మూ. 1. హస్త్యధ్యక్షో హస్తివనరక్షాం దమ్యకర్మక్షాన్తానాం హస్తిహస్తినీ కలభానాం శాలాస్థానశయ్యా కర్మ◌ధాయవసప్రమాణం, కర్మస్వాయోగం, బన్ధనోపకరణం, సాంగ్రా◌కమలంకారం చికిత్సకానీకస్థోపస్థాయుకవర్గం చానుతిష్ఠేత్.

2. హస్త్యాయామద్విగుణోత్సేధ◌ష్కమ్భాయామాం, హస్తినీస్థానాధికాం, సప్రగ్రీవాం, కుమారీసంగ్రహాం, ప్రాఙ్ముఖీమ్, ఉదఙ్ముఖీం వా శాలాం నివేశయేత్.


3. హస్త్యాయామచతురశ్రశ్లక్ష్ణాలానస్తమ్భఫలకాన్తరకం మూత్రపురీమ షోత్సర్గస్థానం నివేశయేత్. స్థానసమశయ్యామర్ధాపాశ్రయాం దుర్గే సాన్నాహ్యౌప వాహ్యానాం బహిర్దమ్యవ్యాలానామ్.

వ్యా. హస్త్యధ్యక్షుడు గజవనంయొక్క రక్షను, శిక్షణ ఇవ్వడానికి తగిన ఏనుగులు, ఆడ ఏనుగులు, ఏనుగ గున్నలు - ◌టి శాలలు, వాటిని కట్టే ప్రదేశం, శయ్య, సాంనాహ్యం మొదలైన కర్మ, ఆహారం, పచ్చగడ్డి మొదలైనవాటి ప్రమాణం. శిక్షణ ఇవ్వడం మొదలైన పనులలో ఆసక్తి, వాటిని బంధించే సాధనాలు, యుద్ధంలో వాటికి వేయవలసిన కవచాదులు, చిరుజండాలు మొదలైన అలంకారాలు చికిత్స చేసేవాళ్లు, అనీకస్థులు (గజశిక్షణయందు నేర్పు గలవాళ్లు), ఉపస్థాయుకులు (పని చేసేవాళ్లు) - ◌ళ్ల (చికిత్సకాదుల) సముదాయాన్ని పర్యవేక్షించాలి.

2. ఏనుగు పొడవు కంటే రెట్టింపు ఎత్తు, వెడల్పు, పొడవూ ఉన్న శాలను నిర్మించాలి. దాని దగ్గర ఆడ ఏనుగులకు స్థానం కూడ నిర్మించాలి. హస్తిశాలకు ముందు ఒకప్రగ్రీవం (ముఖశాల) ఉండాలి. దానిలో ఏనుగును కట్టడానికి ఆలానం (ఇనుపస్తంభం) ఆ స్తంభం చివర కుమారి (తక్కెడ ఆకారంలో చిన్న అడ్డఇనుపదూలం -స్తంభంలో భాగంగా) ఉండాలి. ఆ శాల తూర్పు దిక్కుకు అభిముఖంగా గాని, ఉత్తరాభిముఖంగా గాని ఉండాలి.

3. ఒక్కొక్క ఏనుగుకు ఆ ఏనుగ పొడవుకు చతురశ్రంగా (ఏనుగు పొడవు తొ◌్మది హస్తాలుంటే తొ◌్మది హస్తాల నలుచదరంగా ఉండే) ఒక స్థానం ఏర్పరచాలి. దానిలో నున్నగా ఉండే గజబంధనస్తంభం ఉండాలి. నేల◌ద నున్నని ఫలకాలు పరిచిన, వాలుగా ఉండే, మూత్రపురీషాలు ◌డిచే స్థానం ఏర్పరచాలి. అ◌ క్రిందకి జారిపోయేటట్లు వాటం పెట్టాలి. ఏనుగులు కూర్చొనడానికి, పండుకొనడానికీ నాలుగున్నర హస్తాల ఎత్తు ఉన్న చపటా ఏర్పరచాలి. యుద్ధానికి ఉపయోగించే ఏనుగులకు, సవారీచేయడానికి ఉపయోగించే వాటికీ దుర్గంలోనే స్థానం ఏర్పరచాలి. శిక్షణ ఇవ్వవలసిన ఏనుగులకు, పొగరమోతు ఏనుగులకు కోట బైటనే స్థానం ఏర్పరచాలి.

మూ. 1. ప్రథమసప్తమావష్టమభాగౌ అహ్నఃస్నానకాలౌ, తదనన్తరం ◌ధాయాః. పూర్వాహ్ణే వ్యాయామకాలః. పశ్చాహ్నఃప్రతిపానకాలః. రాత్రిభాగౌద్వౌ స్వప్నకాలౌ; త్రిభాగః సంవేశనోత్థానికః



2. గ్రీష్మే గ్రహణకాలః. ంశతివర్షో గ్రాహ్యః
3. క్కః మూఢః మత్కుణః, వ్యాధితః, గర్భిణీ, ధేనుకాహస్తినీ చాగ్రాహ్యాః.

4. సప్తారత్నిః ఉత్సేధః, నవాయామః, దశపరిణాహః, ప్రమాణతః చత్వారింశద్వర్షః. త్రింశద్వర్షో మధ్యమః. పఞ్చంశతివర్షః అవరః.

వ్యా. 1. పగటిని ఎనిమిది సమభాగాలుగా భజించగా మొదటి భాగం, ఏడవ భాగం ఏనుగులకు స్నానం చేయించవలసిన కాలాలు. స్నానానంతరం వండిన ఆహారం ఇచ్చే కాలం. పూర్వాహ్ణం వ్యాయామం చేయించే కాలం. అపరాహ్ణం బలం ఇచ్చే పానం త్రాగించే కాలం. రాత్రిని మూడు భాగాలు చేయగా రెండు త్రిభాగాలు నిద్రించే కాలం. ఒక త్రిభాగం పండుకొనడానికి లేవడానికీ కాలం.

2. ఏనుగులను పట్టే కాలం గ్రీష్మఋతువు, ఇరవై సంవత్సరాల ఏనుగును లేదా ఇరవై సంవత్సరాల వయస్సు దాటిన ఏనుగును పట్టించాలి.

3. క్కం (పాలుత్రాగేది), మూఢం (ఆడ ఏనుగ వంటి చిన్న దంతాలు గలది), మత్కుణం (దంతాలు లేనిది), వ్యాధి గలది అయిన ఏనుగునూ, గర్భిణి, పాలు ఇచ్చేది అయిన ఆడ ఏనుగునూ పట్టకూడదు.

4. ఏడు అరత్నుల (హస్తాల) ఎత్తు, తొమ్మిది అరత్నుల పొడవు, పది అరత్నుల చుట్టు కొలత ఉన్న నలభైసంవత్సరాల వయస్సు గల ఏనుగ ఉత్తమం. ముప్పై సంవత్సరాల వయస్సు గలది మధ్యమం. ఇరవై అయిదు సంవత్సరాల వయస్సు గలది అధమం.

మూ. 1. తయోః పాదావరో ధాధిః.

2. అరత్నౌ తణ్డులద్రోణః. అర్ధాఢకం తైలస్య. సర్పిషః త్రయఃప్రస్థాః. దశపలం లవణస్య. మాంసం పఞ్చాశత్పలికమ్. రసస్యాఢకం ద్విగుణం వా దధ్నః పిణ్డక్లేదనార్థమ్. క్షారం దశపలికమ్. మద్యస్య ఆఢకం ద్విగుణం వా దధ్నః ప్రతిపానమ్, గాత్రావసేకః తైలప్రస్థః, శిరసః అష్టభాగః ప్రాదీపికశ్చ. యవసస్య ద్వౌ భారౌ సపాదౌ, శష్పస్య శుష్కస్య అర్ధతృతీయో భారః. కడఙ్గరస్య అనియమః.

3. సప్తారత్నినా తుల్యభోజనః అష్టారత్నిః అత్యరాలః.

4. యథాహస్తమ్ అవశేషః షడరత్నిః పఞ్చారత్నిశ్చ.

వ్యా. 1. ఆ రెండింటికీ పక్వాహారం ఇచ్చే ధానం ఒక్కొక్క పావు తగ్గుతుంది. అనగా చెప్పబోయే ఆహార ధానం ఉత్తమగజంకంటే మధ్యమగజానికి నాల్గవవంతు తక్కువ, దానికంటె నాల్గవ వంతు తక్కువ అవరగజానికి.

2. ఏనుగులు ఎన్ని అరత్నుల ఎత్తు ఉంటాయో ఆ అరత్నులను బట్టి ఒక్కొక్క అరత్నికి ఒక ద్రోణం బియ్యం, సగం ఆఢకం తైలం, మూడు ప్రస్థాలు నెయ్యి, పది పలాలు లవణం, యాభై పలాల మాంసం ఇవ్వాలి. మాంసరసం ఒక ఆఢకం లేదా పెరుగు రెండు ఆఢకాలు

తిన్న ఆహారం తడవడానికి ఇవ్వాలి. గుడాదిక్షారం పది పలాలు, ఒక ఆఢకం మద్యం లేదా రెండు ఆఢకాలు పాలు ప్రతిపానం (సాయంకాలం బలంకోసం త్రాగించేది), శరీరానికి పట్టించడానికి ఒక ప్రస్థం తైలం, శిరస్సుకు పట్టించడానికి ప్రస్థంలో ఎనిమిదవ భాగం (అర్ధకుడుబం), దీపానికి తైలం కూడా అర్ధకుడుబం రెండు భారాల (నలభై

తులల) పచ్చగడ్డి, రెండు భారాలు ఒక పావు లేతపచ్చగడ్డి; రెండున్నర భారాల ఎండు గడ్డి, ఆకులు మొదలైనవాటి ిషయంలో నియమం లేదు.

పైన చెప్పిన లెక్కలు ఒక అరత్నికి చెప్పినం. ఏడు అరత్నుల ఎత్తు ఏనుగుకు పై కొలతలు ఏడు రెట్లు చేసి గ్రహించవలసి ఉంటుంది. ఒకరోజుకైతే ఇది చాలా అధికం అయిపోతుంది. అందుచేత ఇది (ఏడు రెట్లు చేసిన ఆహారాదికం) నెలకి అయి ఉంటుంది. (కాంగ్లే).

3. సప్తారత్నుల ఎత్తు గల ఏనుగుకు చెప్పిన ఆహారాదికమే ఎనిుది అరత్నుల ఎత్తైన అత్యరాలం అనే ఏనుగుకు కూడా ఇవ్వాలి.

4. ఆరు అరత్నుల ఎత్తు, ఐదు అరత్నుల ఎత్తు ఉన్న ఏనుగులకు అం ఎన్ని హస్తాల ఎత్తు ఉంటాయో దానిని పట్టి (ఆరు అరత్నుల ఏనుగకు ఆరు ద్రోణాలు తండూలాలు, ఐదు అరత్నుల ఏనుగకు ఐదు ద్రోణాల తండులాలు ఇత్యాదిధంగా) ఇవ్వాలి.

మూ. 1. క్షీరయావసికో క్కః క్రీడార్థం గ్రాహ్యః.

2. సంజాతలోహితా ప్రతిచ్ఛన్నా, సంలిప్తపక్షా, సమకక్ష్యా, వ్యతికీర్ణ మాంసా, సమతల్పతలా జాతద్రోణికేతి శోభాః.

వ్యా. 1. పాలు త్రాగే ఏనుగ పిల్లను కేవలం క్రీడ కోసం పట్టుకొన్నాదానికి పాలు, పచ్చగడ్డి మాత్రమే ఆహారం ఇవ్వాలి.

2. ఎరుపు కనబడుతున్నది, (మాంసం చేత) కప్పబడినది, పార్శ్వాలు నున్నగా ఏర్పడినది, లావు సమంగా ఉన్నది, మాంసం కండరాలు శరీరం అంతటా సమంగా ఉన్నదీ, మూపు సమతలంగా ఉన్నదీ, ీపు మధ్య వంపు ఏర్పడినది అని ఇం ఏనుగుయొక్క శోభా శేషాలు.


శ్లో. శోభావశేన వ్యాయామం భద్రం మన్దం చ కారయేత్.
మృగసంకీర్ణలిఙ్గుం చ కర్మస్వృతివశేన వా.

ఇతి కౌటలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ఏకత్రింశోఽధ్యాయః
హస్త్యధ్యక్షః, ఆదితో ద్విపఞ్చాశః.

వ్యా. భద్రం, మందం, మృగం, మృగాదిసంకీర్ణం అయిన ఏనుగుచేత, దానిలో కనబడే సోభావశంచేత (దేహస్వరూపాన్ని పట్టి) సాంనాహ్యౌపవాహాదికర్మల యందు, శరదాది ఋతువులను అనుసరించి వ్యాయామం చేయించాలి. శిక్షణ ఇవ్వాలి. (భద్రం, మందం, మృగం అనేి, ఈ మూడింటి సంకీర్ణలక్షణాలున్న భద్ర మందం, భద్ర మృగం మొదలైనం

ఏనుగులలో వేరు వేరు జాతులు) ఆయా జాతుల ఏనుగుల స్వరూపస్వభా - వాదులను పట్టి వాటికి శిక్షణ ఇవ్వాలి అని అర్థం.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో హస్త్యధ్యక్షుని గూర్చిన ముప్పై ఒకటవ అధ్యాయం. ప్రారంభంనుంచి యాభై రెండవ అధ్యాయం సమాప్తం.



అథ ద్వాత్రింశోఽధ్యాయః

అష్టాచత్వారింశం ప్రకరణమ్ - హస్త్యధ్యక్షః - హస్తిప్రచారః

(Activity of elephants)

మూ. 1. కర్మస్కన్ధాశ్చత్వారః - దమ్యః, సాంనావ్యః, వ్యాలశ్చ.

2. తత్ర దమ్యః పఞ్చ ంధః - స్కన్ధగతః, స్తమ్భగతః, వారిగతః, అవాపాతగతః, యూథగతశ్చేతి. తస్యోపంచారో ంక్కకర్మ.

3. సాంనాహ్యఃసప్తక్రియాపథః - ఉపస్థానం, సంవర్తనమ్, సంయానం, వధావధః, హస్తియుద్ధం, నాగరాయణం, సాంగ్రాంకం చ. తస్య ఉపంచారః కక్ష్యాకర్మ గ్రైవేయకర్మ యూథకర్మ చ.

4. ఔపవాహ్యః అష్టంధః - ఆచరణః, కుఞ్జరౌపవాహ్యః, ధోరణః, ఆధానగతికః, యష్ట్యుపవాహ్యః, తోత్రోపవాహ్యః, శుద్ధోపవాహ్యః, మార్గాయుకశ్చేతి. తస్యోపంచారః - శారదకర్మ, హీనకర్మ, నారోష్ట్రకర్మ చ.

వ్యా.1. ఏనుగులలో వాటి కర్మలను పట్టి దమ్యం, సాంనాహ్యం, ఔపవాహ్యం, వ్యాలం అని నాలుగు తరగతులుంటాయి. శిక్షణ ఇవ్వదగినది దమ్యం. యుద్ధానికి ఉపయోగించదగినది సాంనాహ్యం. వాహనాదులుగా ఉపయోగించదగినది ఔపవాహ్యం, చెప్పిన మాట ంనకుండా మొండిగా ప్రవర్తించేది వ్యాలం.

2. స్కంధ గతం (మూపుంద మనిషి కూర్చొనడానికి అలవాటు పడ్డది), స్తంభగతం (స్తంభానికి కట్టడానికి అలవాటు పడ్డది), వారి గతం (గజాలను బంధించే స్థానంలో ఉండేది), అనపాతగతం (ఏనుగులను బంధించడానికి తయారు చేసిన గోతికి అలవాటు పడ్డది), యూథ గతం (మందలో చేరేది) అని దమ్యం ఐదు ంధాలు. పాలు త్రాగే ఏనుగు పిల్లకు ఎలాంటి ఉపచారం చెయ్యాలో (ఆహారాదింధానం ద్వారా) అదే దీనికి కూడా.

3. సాంనాహ్యం ఏడు ంధాలైన కర్మలు చేస్తుంది. (1) ఉప స్థానం అనగా ముందు అవయవాలను వెనుక అవయవాలను కదుపుతూ వంగడం లేవడం, ధ్వజాలు, మండుతూన్న కట్టెలు, వెదుళ్లు, త్రాళ్లు మొదలైనవాటిని దాటడం, (2) సంవర్తనం, అనగా పండుకొనడం కూర్చొనడం, గీసిన రేఖలను, ఎగుడుదిగుడు ప్రదేశాలను, గోతులను దాటడం మొదలైనది, (3) సంయానం, అనగా ఋజువుగాను, వంకరగాను, గోమూత్రికాది ఆకారాలలోను మండలాకారాదులలోను నడవడం, (4) వధా వధ అనగా అశ్వరథాదులను ఢీకొని నశింపచేయడం, (5) శత్రు గజాలతో పోరాడడం, (6) నగర ద్వారాలు, గోపురాలు మొదలైనవాటిని పడకొట్టడం (7) సాంగ్రాంకం (యుద్ధరంగంలో పాల్గొనడం) అనేం ఈ కర్మలు, దీనికి కక్ష్యా కర్మ అనగా నడుముకు కవచాదులు బిగించడం, గ్రైవేయకర్మ (మెడకు గొలుసులు) మొదలైనం తగల్చడం, యూథకర్మ (ఏ ఏనుగు ఏ ఏనుగుల గుంపులో సుఖంగా ఉండగలుతుందో ఆ గుంపులో చేర్చడం) - ఇం సాన్నాహ్యగజానికి చేయవలసిన ఉపచారాలు.

ఔపవాహ్యం ఎనింది ంధాలు - (1)ఆచరణం (శరీరం పూర్వభాగాన్ని వంచడం పైకి లేపడం, ఉత్తర కాయాన్ని వంచడం లేపడం అనే ంంధగతులను అవలంబించేది), (2) కుంజరౌపవాహ్యం (మరొక ఏనుగుతో కలిసి పని చేసేది), (3) ధోరణం (ఒక పార్శ్వం చేతనే అన్ని పనులు చేసేది) (4) ఆధానగతికం (రెండు మూడు ంధాల గతులలో నడవగలిగినది) (5) యష్ట్యుపవాహ్యం (మామూలు కఱ్ఱతో తోలితేనే పనిచేసేది) (6) తోత్రోపవాహ్యం (ముల్లుకఱ్ఱ ఉపయోగిస్తేనే పనిచేసేది) (7) శుద్ధోపవాహ్యం (యష్టితోత్రాదుల అవసరం లేకుండా పాదాఘాతాదులచేతనే పని చేసేది) (8) మార్గాయుకం (వేటకి వెళ్లేటప్పుడు ఉపయోగించేది.

దీనికి ఇవ్వవలసిన ఉపచారాలు మూడు - శారదకర్మ (బాగా లావుగా ఉన్న దానిని చిక్కేటట్లు చేయడం, చిక్కిన దానిని బలిసేటట్లు చేయడం, ఆకలి మందగించినదాని ఆకలి పెంచే ఉపాయాలు చేయడం, మామూలుగా ఉన్నదాని స్వాస్థ్యాన్ని పరిరక్షించడం ఈ నాల్గింటికి 'శారదకర్మ' అని పేరు). హీనకర్మ (వ్యాయామం లేకుండా ఉన్నదానికి వ్యాయామం ఇవ్వడం), నారోష్ట్రకర్మ (మావటివాడు ఇచ్చిన సంజ్ఞలను పట్టి పనిచేసే తర్ఫీదు ఇవ్వడం).

మూ. 1. వ్యాల ఏకక్రియాపథః. తస్యోపం◌చారః ఆయమ్యైకరక్షః, కర్మశఙ్కితః, అవరుద్ధః, ◌షమః, ప్రభిన్నః, ప్రభిన్న◌నిశ్చయః, మదహేతు ◌నిహ్చయశ్చ.


2. క్రియా◌పన్నోవ్యాలః. శుద్ధః సువ్రతః. ◌షమః సర్వదోషప్రదుష్టశ్చ.

3. తేషాం బన్ధనోపకరణమనీకస్థప్రమాణమ్. ఆలానగ్రైవేయకక్ష్యా పరాయణపరిక్షేపోత్తరాదికం బన్ధనమ్. అఙ్కుశవేణుయన్త్రాదికముపకరణమ్. వైజయన్తీక్షురప్రమాలాస్తర కుథాదికం భూషణమ్. వర్మతోమరశరావాప యన్త్రాదికః సాంగ్రా◌కాలంకారః.

వ్యా. 1. వ్యాలానికి ఒకే ◌ధమైన క్రియామార్గం ఉంటుంది. దానిని గూర్చిన ఉపం◌చారం (◌శేష లక్షణాదికం) ఏమనగా- అది ఆయమ్యైకరక్షం, దానిని రక్షించడానికి ఒకే వ్యక్తిని నియ◌ంచాలి. అనగా మనుష్యులను మార్చకూడదు. లేదా దండనపూర్వకంగానే దానిని రక్షించాలి. అది కర్మశంకితం (శిక్షకాలంలో చెప్పినట్లు చేయదు).

అవరుద్ధం (ఏ పనికీ ఉపయోగించకపోవడం చేత ఉపేక్షించదగినది). ◌షమం (హటాత్తుగా ఇష్టం వచ్చినట్లు చేస్తుంది). ప్రభిన్నం (మదం స్ర◌ంచేది). ప్రభిన్న ◌నిశ్చయం (మదంవల్ల, ఆహారాది దోషం వల్ల వ్యాకులంగా ఉన్నది). మద హేతు ◌నిశ్చయం (ఎప్పుడూ మదంతోనే ఉంటుంది, ఆ మదానికి కారణం ఏ◌టో తెలియదు).





2. వ్యాలగజంయొక్క సామాన్య లక్షణాలు - దుష్టమైన కర్మచేత దూషితమైనది వ్యాలం. వాటి భేదాలు - శుద్ధం (పద్దెని◌ది దోషాలుండీ ఎవరినైనా చంపడానికి మాత్రం ఉపయోగిస్తుంది). సువ్రతం (పదిహేను దోషాలు ఉండి కేవలం ◌షమం నడిపిస్తే నడుస్తుంది). ◌షమం (శుద్ధానికీ సువ్రతానికీ ఉన్న లక్షణాలతో దోషాలతో ఘాతన చాలనాలకి ఉపయోగిస్తుంది).

సర్వ దోష దుష్టం (పైన చెప్పిన ముప్పైమూడు దోషాలు, తన ప్రత్యేకంగా ఉండే పందొ◌్మది దోషాలు ఉన్నది). శుద్ధాదుల లక్షణాలు, వాటి దోషాలు హస్తి శాస్త్రంలో చెప్పబడ్డాయి (గ.శా.).

3. ఏనుగుల బంధనాలను గూర్చి, వాటి◌ద ఉంచవలసిన ఉపకరణాలను (సాధనాలను) గూర్చి గజ శిక్షణ నిపుణులనుండి తెలుసుకొని ఆ ◌ధంగా చెయ్యాలి. అలానాదులు బంధనాలు. ఆలానం = ఏనుగులను కట్టే స్తంభం. గ్రైవేయం◌కంఠానికి కట్టే అలంకారాదులు. కక్ష్యా◌నడుమునకు బిగించే కవచాదులు, పరాయణం = ఏనుగుపైకి ఎక్కడానికి ఉపయోగించే త్రాడు. పరిక్షేపం = పాదాలకు కట్టే పాశాదులు. ఉత్తరం = రెండవ గ్రైవేయాదికం. అంకుశం, వెదురు కఱ్ఱ, యంత్రం మొదలైన◌ ఉపకరణం. (ఆయుధాగారాధ్యక్షంలో చెప్పిన పాంచాలిక మొదలైనది యంత్రం), వైజయంతి (గజపతాక - చిన్న జెండా), క్షుర

ప్రమాల (నక్షత్రమాల), ఆస్తరణం (పైన కప్పే గట్టి ఆచ్ఛాదనం) కుథ (రంగు రంగుల ఆస్తరణం) మొదలైనం భూషణం, కవచం, తోమరం, అంబులపొది, ంధ యంత్రాలు- ఇం యుద్ధ సమయంలో వేసే అలంకారాలు.

మూ. 1. చికిత్సకానీకస్థారోహకాధోరణహస్తిపకౌపచారికంధాపాచక యావసికపాదపాశికకుటీరక్షకౌపశాయికాదిః ఔపస్థాయికవర్గః.


2. చికిత్సక కుటీరక్షకంధాపాచకాః ప్రస్థౌదనం స్నేహప్రసృతిం క్షారలవణయోశ్చ ద్విపలికం హరేయుః. దశపలం మాంసస్యాన్యత్ర చికిత్సకేభ్యః.

3. పథివ్యాధికర్మమదజరాభితప్తానాం చికిత్సకాః ప్రతికుర్యుః,

4. స్థానస్యాశుద్ధిః, యవసస్యాగ్రహణం, స్థలే శాయనమ్, అభాగే ఘాతః, పరారోహణమ్, అకాలే యానమ్, అభూమౌ అతీర్థే అవతారణం, తరుషణ్డ ఇతి అత్యయస్థానాని. తమ్ ఏషాం భక్తవేతనా దాదదీత.

వ్యా. 1. వైద్యుడు, గజ శిక్షాదులలో ప్రంణుడు, ఏనుగుంద ఎక్కేవాడు, ఆధోరణుడు (ఏనుగుకు సంబంధించిన శాస్త్రోక్తంషయాలు తెలిసినవాడు), గజరక్షకుడు, ఏనుగుకు ఉపచారం చేసేవాడు, ఆహారం వండేవాడు, పచ్చగడ్డి తెచ్చేవాడు, కాళ్లకు బంధాలు వేసేవాడు, గజశాలను శుభ్రం చేస్తూ రక్షించేవాడు, ఏనుగుల శాల దగ్గర శయనించేవాడు- ళ్లందరూ ఔపస్థాయిక వర్గానికి (గజపరిచారకవర్గానికి) చెందినవాళ్లు.

159



2. చికిత్సక - కుటీరక్షక - ంధాపాచకులు ఒక్కొక్కరు ఏనుగుకిచ్చే ఆహారంలోనుంచి ఒక ప్రస్థం అన్నం, ఒక చారెడు చమురు, రెండేసి పలాల క్షార లవణాలు తీసికొనవచ్చును. వైద్యుడు తప్ప ంగిలిన వాళ్లిద్దరూ పదేసి పలాల మాంసం కూడా తీసికొనవచ్చును.

3. దూర ప్రయాణం చేత, వ్యాధిచేత, ఎక్కువ పనిచేయడంచేత, మదం చేత, ముసలితనం చేత పీడింపబడిన ఏనుగులకు చికిత్సకులు వైద్యం చెయ్యాలి.

4. ఏనుగులు ఉండే స్థానాన్ని శుభ్రం చేయకపోవడం, పచ్చగడ్డి తినిపించకపోవడం, ఆస్తరణ లేని నేలంద పండుకొనపెట్టడం, మర్మస్థలంలో కొట్టడం, ఏనుగును అధికారం లేనివాడు ఎక్కడం, సమయం కాని సమయంలో నడిపించడం, సరియైనది కాని నేలంద, రేవు లేనిచోట నద్యాదులలో దింపడం, చెట్లతోటలో ఏనుగును వదలివేయడం - ఇం ఔప స్థాయిక వర్గానికి చెందినవాళ్లని దండించదగిన పనులు. ఆ జుర్మానాను వాళ్ల బత్తెం (భక్తం) నుంచీ జీతంనుంచి కోసుకోవాలి.

శ్లో. తిస్రో నీరాజనాః కార్యాశ్చాతుర్మాస్యృతుసన్ధిషు,
భూతానాం కృష్ణసన్ధీజ్యాః సేనాన్యః శుక్లసంధిషు.
దన్తమూలపరీణాహద్విగుణం ప్రోజ్ఝ్య కల్పయేత్.
అబ్దే ద్వ్యర్ధే నదీజానాం పఞ్చాబ్దే పర్వతౌకసామ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే ద్వాత్రింశోధ్యాయః
హస్తిప్రచారః, ఆదితః త్రిపఞ్చాశః.

వ్యా. ఏనుగుల అభివృద్ధి, క్షేమం మొదలైనవాటికొరకు నాలుగేసి మాసాలకు ఒకసారి మూడు నీరాజనాలు ఇవ్వాలి. ఋతువుల సంధులలో కూడ నీరాజనాలు ఇవ్వాలి. కృష్ణ పక్ష సంధియందు (అమావాస్యయందు) భూత ప్రీతికై హోమాలు చేయించాలి. శుక్ల పక్ష సంధులయందు (పూర్ణిమలయందు) కుమారస్వామి ప్రీతికై హోమాలు చేయించాలి.

నదీ ప్రాంతాలలో సంచరించే ఏనుగులకు రెండున్నర సంవత్సరాల కొకసారి, పర్వతాల మీద సంచరించేవాటికి ఐదు సంవత్సరాల కొకసారి దంతమూలాల లావు ఎంత ఉంటుందో దానికి రెట్టింపు పొడవు దంతం విడిచిపెట్టి మిగిలిన దంతభాగాన్ని ఛేదింపచేయాలి.

"బాలానందిని" అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధికరణంలో హస్తిప్రచారం అనే ముప్పైరెండవ అధ్యాయం, ప్రారంభంనుంచి యాభైమూడవ అధ్యాయం సమాప్తం.

అథ త్రయస్త్రింశోఽధ్యాయః
ఏకోనపఞ్చాశత్ - పఞ్చాశత్ - ఏకపఞ్చాశత్తమప్రకరణాని. రథాధ్యక్షః, పత్త్యధ్యక్షః. సేనాపతిప్రచారః

(The Superintendent of chariots, The Superintendent of foot Soldiers, The Activity of the Commandent of the Army)

మూ. 1. అశ్వాధ్యక్షేణ రథాధ్యక్షో వ్యాఖ్యాతః.
2. స రథకర్మాన్తాన్ కారయేత్.
3. దశపురుషో ద్వాదశాన్తరో రథః. తస్మాదేకాన్తరావరా ఆషడన్తరాదితి సప్త రథాః.
4. దేవరథ పుష్యరథ సాంగ్రామిక పారియాణిక పరపురాభియానిక వైనయికాంశ్చ రథాన్ కారయేత్.

వ్యా. 1. అశ్వాధ్యక్షుడు చేయవలసిన పనులను బట్టి రథాధ్యక్షుని పనులు కూడా వివరించినట్లే.

2. రథాధ్యక్షుడు రథాల కర్మాగారాలను ఏర్పాటు చెయ్యాలి.

3. పది పురుషుల ఎత్తు అనగా పది వితస్తులు లేదా ఐదు హస్తాలు ఎత్తు, పన్నెండు పురుషులు అనగా ఆరు హస్తాలు విస్తారం ఉన్నది పెద్ద రథం. ఈ రథం కంటే విస్తారంలో ఒక్కొక్క వితస్తి తగ్గించుకుంటూ ఆరు వితస్తుల విస్తారం వరకూ వెళ్లగా, 11, 10, 9, 8, 7, 6, వితస్తుల విస్తారం గల ఆరు రథాలు, మొదటి పెద్ద రథం - మొత్తం ఏడు రకాల రథాలు.


4. దేవరథాదుల్ని తయారు చేయించాలి. దేవతల ప్రతిమలను ఊరేగింపు కొరకు తీసికొని వెళ్లే రథం దేవరథం. వివాహాది మంగళావసరాలలో ఉపయోగించేది 'పుష్య రథం'. యుద్ధ రంగంలో ఉపయోగించేది 'సాంగ్రామికరథం'. మార్గంలో ప్రయాణంకోసం ఉపయోగించేది 'పారియాణికరథం'. శత్రు పురాలను ముట్టడించేటప్పుడు ఉపయోగించేది 'వైనయికం'.

మూ. 1. ఇష్వస్త్రప్రహరణావరణోపకరణకల్పనాః సారథిరథికరథ్యానాం చ కర్మస్వాయోగం విద్యాత్. ఆకర్మభ్యశ్చ భక్తవేతనం భృతానామభృతానాం చ యోగ్యారక్షానుష్ఠానమర్థమానకర్మ చ.

2. ఏతేన పత్త్యధ్యక్షో వ్యాఖ్యాతః. స మౌలభృతశ్రేణిమిత్రామిత్రాటవీ బలానాం సారఫల్గుతాం విద్యాత్. నిమ్నస్థలప్రకాశకూటఖనకాకాశదివారాత్రి యుద్ధవ్యాయామం చ విద్యాత్. ఆయోగమయోగం చ కర్మసు.

వ్యా. 1. బాణాలు, ధనస్సులు, ఇతర ఆయుధాలు, కవచాలు, ఇతర సాధనాలు - ◌ిటి ఏర్పాట్లను, సారథులు, రథికులు, అశ్వాలు ఇ◌ి తమ తమ పనులలో సామర్థ్యంతో లగ్నత్వంతో ఉండడాన్ని రథాధ్యక్షుడు తెలుసుకోవాలి. స్థిరంగా ఉండే భృత్యులకు, ఒక పని అయ్యే వరకు మాత్రమే కుదర్చుకొన్న భృత్యులకు పనులు పూర్తి అయేవరకు ఆహారం, జీతాలు ఇస్తూ, వాళ్లకి తగిన శిక్షణ, రక్షణం ఇస్తూ, అధికంగా ధనం, ఇచ్చి వాళ్లయడల గౌరవంతో ప్రవర్తించాలి.

160



2. రథాధ్యక్షుని కర్తవ్యాలను చెప్పడంచేత కాలి బంటుల అధ్యక్షుని కర్తవ్యాలు కూడా చెప్పినట్లే. పత్త్యధ్యక్షుడు మౌల సైన్యం (వంశక్రమానుగతంగా వస్తూన్న స్థిరసైన్యం) భృత సైన్యం (జీతం◌ిద కుదర్చుకొన్న సైన్యం), శ్రేణిసైన్యం (జనపదంలో ఉండే ఆయుధధారుల సైన్యం), ◌ిత్రసైన్యం, శత్రుసైన్యం, ఆట◌ికసైన్యం వాటిలో ఏ సైన్యం సారవంతమో, ఏది కాదో తెలుసుకుంటూ ఉండాలి. నిమ్న యుద్ధం మొదలైన అష్ట◌ిధయుద్ధాల శిక్షణను తెలిసికొని ఉండాలి.

నిమ్నయుద్ధం = మెట్టప్రదేశాలలో చేసే యుద్ధం. ప్రకాశయుద్ధం = బహిరంగంగా చేసే యుద్ధం, కూటయుద్ధం = కపటయుద్ధం, ఖనకయుద్ధం = భూ◌ిలో సురంగాలు త◌్వ అక్కడినుండి చేసే యుద్ధం, ఆకాశయుద్ధం = ప్రాకారాదుల◌ిదనుండి చేసే యుద్ధం, దివారాత్రి యుద్ధాలు = రాత్రిపగలు చేసే యుద్ధాలు, కాలిబంటు లందరూ తమ కర్తవ్యాలు శ్రద్ధగా నిర్వ ర్తిస్తున్నారా లేదా అనే ◌ిషయం తెలుసుకోవాలి.

మూ. 1. తదేవ సేనాపతిః సర్వయుద్ధప్రహరణ◌ిద్యా◌ినీతః హస్త్య శ్వరథచర్యాసంఘుష్టః చతురఙ్గస్య బలస్య అనుష్ఠానం ◌ిద్యాత్.

2. స్వభూ◌ిం, యుద్ధకాలం, ప్రత్యనీకమ్, అభిన్నభేదనమ్, భిన్నసంధానం, సంహతభేదనం, భిన్నవధం, దుర్గవధం, యాత్రాకాలం చ పశ్యేత్.

వ్యా. 1. సేనాపతి అన్ని ◌ిధాలైన యుద్ధాలలోను, ఆయుధ ప్రయోగాలలోను, ◌ిద్యలలోను శిక్షణ పొంది, గజ-అశ్వ-రథాలపై ఎక్కి యుద్ధం చేయడంలో ప్రసిద్ధుడై ఉండాలి. అశ్వ-గజ-రథ-పదాతిరూపమైన సైన్యం యొక్క పని తీరును గూర్చి, అశ్వాధ్యక్షాదులు ఏ ◌ిషయాలు తెలుసుకొని ఉంటారో వాటి నన్నింటినీ తెలుసుకొని ఉండాలి.

2. తన భూ◌ి (దేశం), యుద్ధానికి తగిన కాలం, శత్రుసేన, కలిసి ఉన్న శత్రుసైన్యాన్ని చెల్లాచెదురు చేయడం, చెల్లాచెదరై ఉన్న తన సైన్యాన్ని స◌ికరించడం, పరస్పర రక్ష కొరకు కలిసి శత్రుసేనలను ◌ిడగొట్టడం, అలా ◌ిడగొట్టినవాటిని సంహరించడం, దుర్గాలను నశింపచేయడం, యుద్ధ యాత్రా కాలం - ఇవన్నీ చూచుకోవాలి.


శ్లో. తూర్యధ్వజపతాకాభిర్వ్యూహసంజ్ఞాః ప్రకల్పయేత్,
స్థానే యానే ప్రహరణే సైన్యానాం ◌ినయే రతః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే త్రయస్త్రింశో◌ిధ్యాయః రథాధ్యక్షః, పత్త్యధ్యక్షః, సేనాపతిప్రచారశ్చ, ఆదితః చతుష్పఞ్చాశః.

వ్యా. నిలబడడం విషయంలోను, ముందుకు సాగడం విషయంలోను, శత్రువులను ఆక్రమించడం విషయంలోను, తూర్యాలచేత, ధ్వజాలచేత, చిన్నజండాలచేత శత్రువులకు తెలియని, తన సైనికులకు మాత్రమే తెలిసిన కొన్ని రహస్యమైన గుర్తులు ఏర్పరచి ఆ గుర్తుల విషయంలో తన సైనికులకు శిక్షణ ఇవ్వడంలో శ్రద్ధ చూపాలి. అనగా ఈ విధమైన వాద్యం ప్రయోగిస్తే ముందుకు సాగవద్దనీ, ఈ విధంగా ప్రయోగిస్తే ముందుకు నడవమనీ, అదే విధంగా ఈ జండా చూపితే ఇలా చేయాలని కొన్ని రహస్య సంకేతాలు ఏర్పరచాలి అని భావం.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణలో రథాధ్యక్ష-పత్త్యధ్యక్ష- సేనాపతిప్రచారాలను గూర్చిన ముప్పైమూడవ అధ్యాయం, ప్రారంభంనుంచి యాభైనాల్గవ అధ్యాయం సమాప్తం.

161



అథ చతుస్త్రింశోఽధ్యాయః
ద్విపఞ్చాశత్త్రిపఞ్చాశత్తమప్రకరణే - ముద్రాధ్యక్షః, వివీతాధ్యక్షః
(The Superintendent of passports, The Superintendent of Pasture lands)

మూ. 1. ముద్రాధ్యక్షః ముద్రాం మాషకేణ దద్యాత్.

2. సముద్రో జనపదం ప్రవేష్టుం నిష్క్రమితుం వా లభేత.

3. ద్వాదశపణమ్ అముద్రో జానపదో దద్యాత్. కూటముద్రాయాం పూర్వః సాహసదణ్డః. తిరోజనపదస్య ఉత్తమః.

4. వివీతాధ్యక్షో ముద్రాం పశ్యేత్.

వ్యా. 1. ముద్ర అనగా రాజుగారి సీలు లేదా గుర్తు ఉన్న పత్రం. ముద్రాధ్యక్షుడు ఒక మాషకం (మాషకం ఒక నాణెం) తీసికొని ముద్ర (పాస్‌పోర్టు) ఇవ్వాలి.

2. ముద్ర ఉన్నవాడు మాత్రమే జనపదంలో (దేశంలో) ప్రవేశించడానికి గాని బైటకు వెళ్లడానికి గాని వీలుంటుంది.

3. ముద్ర లేకుండా ఉన్న జానపదుడు పన్నెండు పణాలు జరిమానా చెల్లించాలి. కూటముద్ర (మోసం చేయడానికి సృష్టించిన ముద్ర) చూపితే పూర్వసాహస దండం. మరొక దేశంవాడు ముద్ర లేకుండా ప్రవేశిస్తే ఉత్తమ సాహస దండం.

4. వివీతం అనగా పశువులు మేత మేసే పచ్చిక బయలు, వివీతాధ్యక్షుడు వివీతం లోనికి ప్రవేశించినవాని వద్ద ముద్ర ఉన్నదో లేదో పరీక్షించాలి.

మూ. 1. గ్రామాన్తరేషు చ వివీతం స్థాపయేత్. చోరవ్యాలభయాన్నిమ్నారణ్యాని.

2. అనుదకే కూపసేతుబన్ధోత్సాన్ స్థాపయేత్, పుష్పఫలవాటాంశ్చ.

3. లుబ్ధకశ్వగణినః పరివ్రజేయురరణ్యాని. తస్కరామిత్రాభ్యాగమే శఙ్ఖదున్దుభిశబ్దమగ్రాహ్యాః కుర్యుః; శైలవృక్షాధిరూఢా వా శీఘ్రవాహనా వా.

4. అంత్రాటంరసంచారం చ రాజ్ఞో గృహకపోతైర్ముద్రాయుక్తై ర్హార యేయుః, ధూమాగ్నిపరంపరయా వా.

వ్యా. 1. గ్రామాల మధ్య ంంతం స్థాపించాలి. పల్లాలలో ఉన్న అరణ్యాలను చోరులనుండి, క్రూరమృగాల నుండి భయం లేకుండా ఉండేటట్లు శోధించాలి.

2. ఉదకం లేని ప్రదేశాలలో నూతులు తంవ్వించాలి. ప్రవాహాలకి సేతువులు కట్టించి నీళ్లు మళ్లించాలి. ఊట బావులు (ఉత్స) తంవ్వించాలి. పుష్ప-ఫలవనాలు నాటించాలి.

3. లుబ్ధకులు (బోయ వాళ్లు) కుక్కలను పెంచేవాళ్లు అరణ్యాల చుట్టూ తిరుగుతూ ఉండాలి. దొంగలు, శత్రువులు వచ్చినప్పుడు వాళ్లకి పట్టుబడకుండా కొండలు చెట్లు ఎక్కిగాని, శీఘ్రంగా పరుగెత్తే వాహనాలంద ప్రయాణిస్తూ గాని శంఖధ్వని, దుందుభి ధ్వని చెయ్యాలి.

4. ముద్ర ఉన్న పెంపుడు పావురాల ద్వారా గాని, వరసగా ఒకదాని తరవాత ఒకటిగా ధూమాగ్నులను రగిల్చి గాని రాజుకు శత్రువులు అడంలో సంచరిస్తున్న ంషయం తెలపాలి.

శ్లో. ద్రవ్యహస్తివనాజీవం వర్తనీం చోరరక్షణమ్,
స్వార్థాతివాహ్యం గోరక్ష్యం వ్యవహారం చ కారయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే చతుస్త్రింశోధ్యాయః<br>ముద్రాధ్యక్షః, ంంతాధ్యక్షః, ఆదితః పఞ్చపఞ్చాశః

వ్యా. ంంతాధ్యక్షుడు ఆ యా వస్తువులు లభించే అడవులు, గజవనాలు పెంచినవాళ్లకి జీతం ఇవ్వాలి. మార్గం పన్ను వసూలు చెయ్యాలి. చోరులనుండి రక్షణ కల్పించాలి. సార్థాన్ని (వర్తకుల గుంపును) భద్రంగా దాటించాలి. గోవుల రక్షణ, వ్యవహారం (వర్తకం) చెయ్యాలి. ఇది కాంగ్లే చెప్పిన అర్థం. గణపతిశాస్త్రి చెప్పిన అర్థం ద్రవ్యవనాలలోను, హస్తివనాలలోను ఆ యా జీవనోపయోగి ద్రవ్యాలు పండించాలి లేదా సంపాదించాలి.

కోటకి వెళ్లే దారిలో పన్ను, చోరులనుండి రక్షించినందుకు, స్వార్థాలను భద్రంగా దాటించినందుకు, గోవులను రక్షించినందుకు పన్ను వసూలు చెయ్యాలి. ఆయా వనాలలో లభించే ద్రవ్యాల క్రయంక్రయవ్యవహారం చెయ్యాలి.

'బాలానందిని' అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానమునందు అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో ముద్రాధ్యక్ష - ంంతాధ్యక్షులను గూర్చిన ముప్పైనాల్గవ అధ్యాయం, ప్రారంభంనుంచి యాభైయైదవ అధ్యాయం సమాప్తం.

అథ పఞ్చత్రింశోధ్యాయః


చతుఃపఞ్చాశత్పఞ్చపఞ్చాశత్తమప్రకరణే - సమాహర్తృప్రచారః గృహపతి వైదేహక తాపసవ్యఞ్జనాః ప్రణిధయః (The Activities of the administrator) గృహస్థుల వేషాలలోను, వర్తకుల వేషాలలోను, సంన్యాసుల వేషాలలోను సంచరించే గూఢచారులు.

మూ. 1. సమాహర్తా చతుర్ధా జనపదం ంభజ్య జ్యేష్ఠమధ్యమకనిష్ఠ ంభాగేన గ్రామాగ్రం, పారిహారికమ్, ఆయుధీయం, ధాన్యపశుహిరణ్యకుప్య ంష్టిప్రతికరమ్ ఇదమేతావదితి నిబన్ధయేత్.

2. తత్ప్రదిష్టః పఞ్చగ్రాంం దశగ్రాంం వా గోపశ్చిన్తయేత్.

3. సీమావరోధేన గ్రామాగ్రం కృష్టాకృష్టస్థలకేదారారామషణ్డవాట వనవాస్తు చైత్యదేవగృహసేతుబన్ధశ్మశానసత్రప్రపాపుణ్యస్థాన ిితపథిసంఖ్యా నేన క్షేత్రాగ్రం, తేన సీమ్నాం క్షేత్రాణాం చ మర్యాదారణ్యపథిప్రమాణసంప్రదాన ిక్రయానుగ్రహపరిహారనిబన్ధాన్ కారయేత్. గృహాణాం చ కరదాకరద సంఖ్యానేన.

162



మూ. 1. ముద్రాధ్యక్షః ముద్రాం మాషకేణ దద్యాత్.

వ్యా. 1. సమాహర్త మొత్తం జనపదాన్ని నాలుగు ిభాగాలుగా చేసి వాటిలోని మొత్తం గ్రామాలను గూర్చి ఈ గ్రామాలు శ్రేష్ఠమైనిి, ఇి మధ్యరకమైనిి, ఇి మూడవ రకమైనిి అని ిభజించి పుస్తకంలో వ్రాయించాలి. ఈ గ్రామానికి పన్ను ఇవ్వకుండా అనుమతి (ిినహాయింపు) ఉంది, ఈ గ్రామం ఇంతమంది యుద్ధభటుల్ని ఇస్తుంది.

ఈ గ్రామంనుంచి ధాన్య రూపంలోను, పశువుల రూపంలోను, ధనరూపంలోను, అటిిసంపద రూపంలోను, పనిచేసేవాళ్ల రూపంలోను ఇంత పన్ను లభిస్తుంది, అనే ిషయం కూడా పుస్తకాలలో వ్రాయించాలి.

2. సమాహర్త పర్యవేక్షణలో గోపుడు (రెిన్యూ అధికారి) ఐదు గ్రామాల ిషయాలు గాని, పది గ్రామాల ిషయాలు గాని చూడాలి.

3. నది, పర్వతం మొదలైనవాటిని బట్టి గ్రామాల సరిహద్దులను ప్రమాణాన్ని నిర్ణయించాలి. దున్నే భూిి, దున్నని (సాగులోలేని) భూిి, కేదారం (ఊడ్పు భూిి), ఉద్యానం, అరటితోటలు మొదలైనిి, వాటం (చెరుకుతోట మొదలైనిి), వనం, వాస్తువు (ఇళ్లు కట్టిన ప్రదేశం), చైత్యాలు, (పిిత్రస్థానాలు లేదా భవనాలు (కాంగ్లే) మహావృక్షాలు గ.శా), దేవాలయాలు, ఆనకట్టలు, శ్మశానాలు, సత్రాలు (అన్నదానశాలలు), పానీయ శాలలు, పుణ్యస్థానాలు, పశువులు మేసే బీళ్లు, మార్గాలు (రోడ్లు) - ిిటి అన్నింటికీ సంబంధించిన ిషయాలు కూడ పుస్తకాలలో వ్రాయించాలి.

ిిటిని పట్టి సరిహద్దుల ప్రమాణాన్ని, అరణ్యాల ప్రమాణాన్ని, మార్గాల ప్రమాణాన్ని, సంప్రదానాన్ని (ఎవరు ఎవరికి ఏది ఇచ్చారో దానిని), అమ్మకాలను, ధాన్యాదులను, ఋణాలు ఇచ్చి కర్షకాదుల ిషయంలో చూపిన అనుగ్రహాన్నీ, పరిహారాన్ని (ిినహాయింపులను) పుస్తకాలలో వ్రాయించి జాగ్రత్త చేయాలి. ఎన్ని ఇళ్లు ఉన్నాయో, వాటిలో ఎన్ని పన్ను చెల్లిస్తాయో, ఎన్ని చెల్లించవో - ఆ ిషయం కూడా పుస్తకస్థం చేయించాలి (ఇవన్నీ గోపుడు చేయవలసిన పనులు).

మూ. 1. తేషు చ ఏతావత్ చాతుర్వర్ణ్యమ్, ఏతావన్తఃకర్షకగోరక్షకవైదేహ కారుకర్మకరదాసాశ్చ; ఏతావచ్చ ద్విపదచతుష్పదమ్, ఇదం చ హిరణ్య ిశిష్ట శుల్కదణ్డం సముత్తిష్ఠతీతి.

2. కులానాం చ స్త్రీపురుషాణాం చ బాలవృద్ధకర్మచరిత్రాజీవనవ్యయ పరిమాణం ిద్యాత్.

3. ఏవం చ జనపదచతుర్భాగం స్థానికః చిన్తయేత్.

4. గోపస్థానికస్థానేషు ప్రదేష్టారః కార్యకరణం బలిగ్రహణం చ కుర్యుః.

వ్యా. 1. ఆ గృహాలలో నాలుగు వర్ణాలకు చెందినవాళ్లు ఇంతమంది నివసిస్తున్నారు; ఇంత మంది వ్యవసాయదారులు, గోరక్షకులు, శిల్పులు, కర్మకరులు, దాసులు ఆ గ్రామంలో ఉన్నారు. మొత్తం ఇంతమంది మనుష్యులు, ఇన్ని పశువులు ఉన్నాయి. ఈ గ్రామంనుంచి ఇంత ధనం, ిశిష్టమైన పన్ను (ఘట్టాలు మొదలైనవాటిలో ఇచ్చే పన్ను), ఇంతమంది సైనికులు లభిస్తారు అనే ిషయాలు ప్రతి గ్రామం ిషయంలోను పుస్తకంలో వ్రాయాలి.

2 ఆ యా కులాలలో (కుటుంబాలలో) ఎంతమంది స్త్రీలు, పురుషులు, బాలులు, వృద్ధులు ఉన్నారో వాళ్లు ఏ ఏ పనులు చేస్తారో, వాళ్ల నడవడిక ఎలాంటిదో, వాళ్ల వృత్తి ఏదో, ఎంత ఖర్చు పెడుతూంటారో ఈ ిషయాలన్నీ తెలుసుకోవాలి.


3. ఈ ిధంగా జనపదంలోని నాల్గవ భాగాన్ని గూర్చిన అన్ని ిషయాలూ స్థానికుడు (జనపద చతుర్థభాగాధిపతి - Divisional officer) తెలుసుకొని ఉండాలి.

4. ప్రదేష్టలు (అపరాధులను దండించే అధికారులు- న్యాయమూర్తులు ) గోపుల యొక్క, స్థానికులయొక్క ప్రధాన కార్యాలయాలలో తమ కర్తవ్యాలను నిర్వహిస్తూ పాత బాకీలను (బలి) వసూలు చేస్తుండాలి.

మూ. 1. సమాహర్తృప్రదిష్టాశ్చ గృహపతివ్యఞ్జనాః యేషు గ్రామేషు ప్రణిహితాః తేషాం గ్రామాణాం క్షేత్ర-గృహ-కులాగ్రం ిద్యుః. మానసంజాతాభ్యాం క్షేత్రాణి, భోగపరిహారాభ్యాం గృహాణి, వర్ణకర్మభ్యాం కులాని చ. తేషాం జఙ్ఘాగ్రమ్, ఆయవ్యయౌ చ ిద్యుః. ప్రస్థితాగతానాం చ ప్రవాసావాసకారణమనర్థ్యానాం చ స్త్రీ పురుషాణాం చాచారప్రచారం ిద్యుః.

వ్యా. సమాహర్త చేత పంపబడిన గృహస్థుల వేషాలలో ఉన్న గూఢచారులు ఏ గ్రామాలకు గూఢచారులుగా పంపబడ్డారో ఆ గ్రామాలలో మొత్తం వ్యవసాయభూిు ఎంత ఉంది, ఎన్ని ఇళ్లు ఉన్నాయి, ఎన్ని కులాలు (కుటుంబాలు) ఉన్నాయి అనే ిషయాలు తెలుసుకోవాలి. వ్యవసాయం చేసే భూిు ఎంత ప్రమాణంలో ఉందో దానివల్ల ఎంత పంట లభిస్తుందో తెలుసుకోవాలి.

గృహాల ిషయంలో - ఏ గృహానికి ఎంత పన్ను ిధించబడిందో, దేనికి పన్ను లేదో తెలుసుకోవాలి. కులాల ిషయంలో ఏ కుటుంబం ఏ వర్ణానికి చెందినదో, ఏది ఏ పని (వృత్తిగా) చేస్తుందో తెలుసుకోవాలి. ఆ కులాలలో మొత్తం ఎంతమంది మనుష్యులు, పశువులు (జంఘాగ్రం = మొత్తం జంగమాలు, నడిచేి) ఉన్నాయో, వాటి ఆయం ఎంతో, వ్యయం ఎంతో తెలుసుకోవాలి.



గ్రామం వదలి మరొక గ్రామానికి (నివాసార్థం) తరలివెళ్లిన వాళ్లు, ఇతర గ్రామాలనుంచి వచ్చి ఈ గ్రామంలో నివసించే వాళ్లు, గ్రామం ిడిచి వెళ్లి తిరిగి వచ్చిన వాళ్లు అలా చేయడానికి (ప్రవాసం వెళ్లడానికి, తిరిగి రావడానికి) కారణం ఏమో తెలుసుకోవాలి. అనర్థానికి కారణభూతులైన నాట్యకత్తెలు, కులటలు మొదలైన స్త్రీలయొక్క, ిటులు జూదరులు మొదలైన పురుషులయొక్క రాకపోకలను, గూఢచారుల కార్యకలాపాలను తెలుసుకోవాలి.



మూ. 1. ఏవం వైదేహకవ్యఞ్జనాః స్వభూిజానాం రాజపణ్యానాం, ఖనిసేతువనకర్మాన్త క్షేత్రజానాం పరిమాణమర్ఘఞ్చిద్యుః. పరభూిజాతానాం వారిస్థలపథోపయాతానాం సారఫల్గుపణ్యానాం

కర్మసు చ. శుల్కవర్తన్యాతి వాహికగుల్మతరదేయభాగపణ్యాగారప్రమాణం ిద్యుః.

2. ఏవం సమాహర్తృప్రదిష్టాః తాపసవ్యఞ్జనాః కర్షకగోరక్షకవైదేహకా నామ్ అధ్యక్షాణాం చ శౌచాశౌచం ిద్యుః. పురాణచోరవ్యఞ్జనాశ్చ అన్తేవాసినః చైత్యచతుష్పథశూన్యపదోదపాన నదీనిపానతీర్థాయతనాశ్రమారణ్య శైలవనగహనేషు స్తేనా ిత్రప్రర పురుషాణాం చ ప్రవేశనస్థానగమనప్రయోజనాన్యుపలభేరన్.

వ్యా. 1. ఈ ిధంగానే సమాహర్త పంపిన వర్తకుల వేషంలో ఉన్న గూఢచారులు భూిలో (తమ రాజ్యంలో) పండిన రాజపణ్యాల పరిమాణాన్ని, వాటి ఖరీదును, గనులలోను, సేతువులలోను, వనాలలోను, కార్యాగారాలలోను, పొలాలలోను పుట్టిన (తయారైన పండిన) పణ్యాల ప్రమాణాన్నీ, వాటి ఖరీదులను తెలుసుకోవాలి.

పరరాష్ట్రాలలో పుట్టి (తయారై) జల మార్గ స్థల మార్గాల ద్వారా వచ్చిన శ్రేష్ఠమైన వస్తువుల యొక్క, సాధారణవస్తువుల యొక్క క్రయ ిక్రయాలను తెలుసుకోవాలి. శుల్కం (పన్ను) వర్తని (మార్గం పన్ను), వర్తకుల సరుకు చేరవేసేటప్పుడు కూడా వచ్చి రక్షించినందుకు పన్ను, గుల్మం (రాజ భట స్థానం) దగ్గర ఇవ్వవలసిన పన్ను, పడవ దాటడానికి పన్ను (కేవు) భాగాలు, బత్తెం, పణ్య గృహానికి ఇవ్వవలసిన అద్దె-ిటి ప్రమాణాన్ని (అనగా ిటివల్ల ఎంత ధనం వస్తున్నదో) తెలుసుకోవాలి.

2 అట్లే సమాహర్త పంపగా సంన్యాసుల వేషాలలో వచ్చిన గూఢచారులు వ్యవసాయ దారుల యొక్క, గోరక్షకుల యొక్క, వర్తకుల యొక్క ఆయా శాఖాధ్యక్షుల యొక్క శౌచా శౌచాలను (ధనం ిషయంలో నిజాయితీతో ఉండడం లేకపోవడం అనే ిషయాలను) తెలుసుకోవాలి. సమాహర్త యొక్క అంతేవాసులు (దగ్గరగా ఉండే అంతరంగికులు) పాతదొంగల వేషాలతో (అనగా తాము ఆ ప్రాంతాలలో పూర్వం చాలా సార్లు దొంగతనాలు చేశామనీ, తమకు అక్కడ అనుపానులన్నీ తెలుసుననీ చెప్పుకొని పరిచయం ఏర్పరచుకొని) చైత్యాలలోను, చతుష్పథాలలోను, జనశూన్యస్థానాలలోను, నూతులు చెరువులు మొదలైనవాటి దగ్గర, నదుల దగ్గర, పానాగారాల దగ్గర, రేవుల వద్ద, దేవాలయాల దగ్గర, ఆశ్రమ-అరణ్య-పర్వత-ఉద్యానాలలోను, ప్రవేశించడానికి కష్టమైన పొదలు మొదలైనవి ఉన్నచోట్ల తిరుగుతూ దొంగలు, శత్రువులు అధికరులైన పురుషులు మొదలైన వాళ్లు ఎందుకు వస్తున్నారో ఎక్కడ ఉంటున్నారో తెలుసుకోవాలి.

శ్లో. సమాహర్తా జనపదం చిన్తయేదేవముత్థితః,
చిన్తయేయుశ్చ సంస్థాస్తాః సంస్థాశ్చాన్యాః స్వయోనయః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే పఞ్చత్రింశోఽధ్యాయః సమాహర్తృప్రచారః గృహపతి వైదేహకతాపసవ్యఞ్జనప్రణిధయశ్చ, ఆదితః షట్పఞ్చాశః.

వ్యా. సమాహర్త ఎల్లప్పుడు జాగరూకుడై జనపదాన్ని చూచుకోవాలి. (పైన చెప్పిన) ఆ గూఢచారి సంస్థలు కూడా జనపదాన్ని చూచుకోవాలి. ఇతర కారణాలవల్ల ఏర్పరచబడిన ఇతర సంస్థలు కూడా జనపదానికి సంబంధించిన ిషయాలు చూచుకోవాలి.

బాలానందిని అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్షప్రచారం అనే ద్వితీయాధికరణంలో సమాహర్తృప్రచారం, గృహపతివైదేహకతాపసవ్యంజనప్రణిధులు అనే ముప్పైఐదవ అధ్యాయం, ప్రారంభంనుండి యాభై ఆరవ అధాయం సమాప్తం.

### అథ షట్త్రింశోఽధ్యాయః
### షట్పఞ్చాశత్తమం ప్రకరణమ్ - నాగరికప్రణిధిః
### (Rules for City Superintendent)

మూ. 1. సమాహర్తృవత్ నాగరికో నగరం చిన్తయేత్. దశకులీం గోపః; ంశతికులీం చత్వారింశత్కులీం వా. స తస్యాం స్త్రీపురుషాణాం జాతి గోత్రనామకర్మభిః జఙ్ఘాగ్రమాయవ్యయౌ చ ంద్యాత్.

2. ఏవం దుర్గచతుర్భాగం స్థానికః చిన్తయేత్.

3. ధర్మావసథినం ః పాషణ్డిపథికానావేద్య వాసయేయుః. స్వప్రత్యయాశ్చ తపస్వినః శ్రోత్రియాంశ్చ.

వ్యా. 1. సమాహర్త జనపదవ్యవహారా లన్నీ చూచుకొన్నట్లు నాగరికుడు నగరానికి సంబంధించిన అన్ని ంషయాలు చూచుకోవాలి. గోపుడు (సెక్షన్ ఆఫీసర్) పది లేదా ఇరవై లేదా నలభై కుటుంబాలు చూచుకోవాలి. అతడు తన పర్యవేక్షణాలో ఉన్న కుటుంబాలలో ఎంతమంది స్త్రీ పురుషులున్నారో, వాళ్ల జాతి, పేర్లు, గోత్రాలు, వాళ్లు చేసే పనులు తెలుసుకోవాలి.

2. అట్లే స్థానికుడు(డింజనల్ వార్డెన్) దుర్గంయొక్క నాల్గవభాగం చూచుకోవాలి.


3. ధర్మవసథులు (ధర్మ శాలాధికారులు) బాటసారులుగా వచ్చిన పాషండులకు (పాశుపతశాక్యభిక్షుకాదులకు) ముందుగా గోపునికి తెలిపి అతని అనుమతితో నివాసం ఇవ్వాలి. తపస్సు చేసుకొనేవాళ్లకు, వేదాధ్యయనం చేసినవాళ్లకు, తానే పరీక్షించి, తనకు సంతృప్తి కలిగితే వాసం ఇవ్వాలి.

మూ. 1. కారుశిల్పినః స్వకర్మస్థానేషు స్వజనం వాసయేయుః. వైదేహకాశ్చ అన్యోన్యం స్వకర్మస్థానేషు పణ్యానామదేశకాలంక్రేతారమ్, అస్వకరణం చ నివేదయేయుః.

2. శౌణ్డికపాక్వమాంసికౌదనికరూపాజీవాః పరిజ్ఞాతమావాసయేయుః.

అతివ్యయకర్తారమ్ అత్యాహితకర్మాణం చ నివేదయేయుః.





3. చికిత్సకః ప్రచ్ఛన్నవ్రణప్రతీకారకారయితారమ్, అపథ్యకారిణం చ గృహస్వాంు చ నివేద్య గోపస్థానికయోః ముచ్యతే అన్యథా తుల్యదోషః స్యాత్.

వ్యా. 1. చిన్న చిన్న పనులు చేసేవాళ్లు (కారు) శిల్పులు తమ మనుష్యుల్ని తమ కర్మ స్థానాలలోనే నివసింప చెయ్యాలి. వర్తకులు ఇతర వర్తకులను పరస్పరం తమ కర్మ స్థానాలలో నివసింపచెయ్యాలి. ఏ పణ్యం అమ్మేవాడు ఆ పణ్యం అమ్మేవానినే ఉంచుకోవాలి అనే నియమం లేకుండా ఏ వర్తకుని వద్దనైనా ఒక వర్తకుణ్ణి ఉంచుకొనవచ్చు అని భావం. పణ్యాలను దేశం కాని దేశంలో కాలం కాని కాలంలో అమ్మేవానిని, తనది కాని సరుకు అమ్మేవానిని గోప-స్థానికులకు తెలియపర్చాలి.

2. మద్యం అమ్మేవాళ్లు, పక్వమాంసం అమ్మేవాళ్లు, అన్నం అమ్మేవాళ్లు, వేశ్యలు తమకు పూర్వపరిచయం ఉన్నవానినే తమ ఇంట్లో ఉంచుకోవాలి. అధికంగా ఖర్చు పెట్టేవానిని, సాహస్యకృత్యాలు చేసేవానిని గోప-స్థానికులకు తెలియపర్చాలి.

3. వైద్యుడు రహస్యంగా వ్రణాలకి చికిత్స చేయించుకొనేవానినీ, ఇంటి యజమాని అపథ్య మైన పనులు (వ్రి- శౌచ) చేసే తన ఇంట్లో ఉన్నవానినీ గోపస్థానికులకు తెలిపినట్లయితే వాళ్ల బాధ్యతనుండి ిముక్తులౌతరు. అలా కాని పక్షంలో ీళ్లు కూడా వాళ్లతో సమానదోషం కలవాళ్లు అవుతారు.

మూ. 1. ప్రస్థితాగతౌ చ నివేదయేత్. అన్యథా రాత్రిదోషం భజేత. క్షేమరాత్రిషు త్రిపణం దద్యాత్.

2. పథికోత్పథికాశ్చ బహిరన్తశ్చ నగరస్య దేవగృహపుణ్యస్థానవన శ్మశానేషు సవ్రణమ్, అనిష్టోపకరణమ్, ఉద్భాణ్డీకృతమ్, ఆంగ్నమ్, అతి స్వప్నమ్, అధ్వక్లాన్తమ్ అపూర్వం వా గృహ్ణీయుః.


3. ఏవమభ్యన్తరే శూన్యనివేశావేశనశౌణ్డికౌదనిక పాక్వమాంసిక ద్యూతపాషణ్డవాసేషు ిచయం కుర్యుః

4. అగ్నిప్రతీకారం చ గ్రీష్మే. మధ్యమయోరహ్నః చతుర్భాగయోః అష్టభాగోఁగ్నిదణ్డః. బహిరధిశ్రయణం వ కుర్యుః.

వ్యా. 1. గృహస్వాు తన యింటిలోనుంచి ఎవరైనా బైటకు వెళ్లినా, వెళ్లి వచ్చినా గోపస్థానికులకు తెలపాలి. అలా తెలపకపోతే రాత్రి చౌర్యాపరాధం ఏదైనా జరిగితే అది ీనికి కూడా అంటుతుంది. అలాంటి దోషం ఏదీ జరగకపోయినా కూడ వాళ్లకి తెలపనందుకు మూడు పణాలు జుర్మానా చెల్లించాలి.

2. పథికులు (మహామార్గాలలో తిరిగే గూఢచారులు) ఉత్పథికులు (చిన్న మార్గాలలో తిరిగేవాళ్లు) నగరానికి బైటా లోపలా కూడ దేవాలయ - పంత్రస్థాన - అరణ్య - శ్మశానాలలో కనబడిన గాయపడినవానిని, ఉండకూడని ఉపకరణాలు ఉన్నవానిని, పెద్ద బరువుక్రింద దాగి ఉన్నవానిని, కంగారుపడుతున్నవానిని, అతిగా నిద్రపోతున్నవానిని, దూరప్రయాణం చేసి అలసిన వానిని, కొత్తవానిని పట్టుకోవాలి.





3 ఇట్లే స్థానీయంలోపల కూడా జన శూన్య స్థానంలోను, ఆవేశనంలోను (శిల్ప శాలలోను), మద్యం, అన్నం, పక్వ మాంసం అమ్మేవాళ్ల నివాసాలలోను, జూదరుల ఇళ్లలోను, కాపాలికాదిపాషండుల ఇళ్లల్లోను సవ్రణాదులను వెదకాలి.

4. గ్రీష్మంలో పౌరులు అగ్నిప్రమాదం జరగకుండా చూచుకోవాలి. పగటి మధ్యమములైన రెండు అష్టమభాగాలలో (అనగా పగటి కాలాన్ని నాలుగు భాగాలు చేయగా రెండు మూడు చతుర్థభాగాలలో) అగ్ని రగల్చినవానికి పణంలో ఎనిుదవ వంతు దండం. తప్పనిసరి అయితే ఆ సమయంలో వంట ఇంటి బైట చేసుకోవాలి.

మూ. 1. పాదః పఞ్చఘటీనామ్, కుమ్భద్రోణీ నిఃశ్రేణీపరశుశూర్పా ఙ్కుశకచగ్రహణీదృతీనాం చాకరణే.

2. తృణకటచ్ఛన్నాన్యపనయేత్. అగ్నిజీంన ఏకస్థాన్ వాసయేత్. స్వగృహప్రద్వారేషు గృహస్వాునః వసేయురసంపాతినో రాత్రౌ. రథ్యాసు కుటవ్రజాః సహస్రం తిష్ఠేయుః, చతుష్పథద్వారరాజపరిగ్రహేషు చ.

వ్యా. 1. నీళ్లు నింపిన ఐదు చిన్న కుండలు, కుంభం, పెద్ద కఱ్ఱతొట్టి, నిచ్చెన, గొడ్డలి, చేట, అంకుశం, కప్పుంద ఉన్న ఆకులు మొదలైనం లాగే సాధనం (కచగ్రహణి) - ంటిని గృహస్థులు ద్వారం ముందు సిద్ధంగా ఉంచకపోతే పావుపణం దండం.

2. నాగరికుడు గడ్డి, చాపలు కప్పిన వస్తువులు తొలగింపచెయ్యాలి. అగ్నితో జీంచేవాళ్ల నందరినీ ఒక చోట నివసింపచెయ్యాలి. రాత్రులందు గృహస్వాములందరూ ఒక చోట గుంకూడకుండా తమ తమ ఇళ్ల ముంగిళ్ల దగ్గర ఉండాలి. ంథులలో నీళ్లు నింపిన వెయ్యికుండలు బారులలో ఉండాలి. నాలుగు ంథుల మొగలలోను, నగరద్వారాదుల దగ్గర, రాజుకు సంబంధించిన కోశాగారకుప్యాగారాదుల దగ్గర కూడా ఈ ంధంగానే ఘటసహస్రం ఉంచాలి.

మూ. 1. ప్రదీప్తమనభిధావతః గృహస్వాంనో ద్వాదశపణో దణ్డః. షట్పణః అవక్రయిణః. ప్రమాదాత్ దీప్తేషు చతుష్పఞ్చాశత్పణో దణ్డః.

2. ప్రాదీపికోఙ్నినా వధ్యః.

3. పాంసున్యాసే రథ్యాయామష్టభాగో దణ్డః. పఙ్కోదకసంనిరోధే పాదః. రాజమార్గే ద్విగుణః.

4. పుణ్యస్థానోదకస్థానదేవగృహరాజపరిగ్రహేషు పణోత్తరా ంష్ఠాదణ్డాః, మూత్రేష్వర్ధదణ్డాః.

5. భైషజ్యవ్యాధిభయనింత్తమ్ అదణ్డ్యాః.

వ్యా. 1. ఏదైనా ఇంటికి అగ్నిప్రమాదం జరిగినప్పుడు అది ఆర్పడానికి వెళ్లని అక్కడ ఉన్న గృహస్వాంకి పన్నెండు పణాలు దండం. అద్దె ఇంట్లో ఉంటున్నవానికి ఆరు పణాలు దండం. అజాగ్రత్త చేత ఇళ్లు అంటుకుంటే అలా అజాగ్రత్తగా ఉన్నవానికి యాభైనాలుగు పణాల దండం.

2. ఎవరి ఇంటికైనా నిప్పు అంటించినవానిని ఆ నిప్పులోనే పడవేసి కాల్చివేయాలి.

3. ంథిలో బూడిద, చెత్త పోస్తే పణంలో ఎనిందవ వంతు దండం. బురదతో కూడిన నీళ్లు ంథిలో నిలిచే టట్లు చేసినట్లయితే పావుపణం దండం. రాజమార్గంలో బూడిద పోయడం, బురద నిలిచేటట్లు చేయడం - దీనికి పైన చెప్పిన దానికి రెట్టింపు దండం.

4. పుణ్య స్థానాలలోను, ఉదకస్థానాలలోను, దేవతాగృహాల దగ్గర, రాజగృహాల దగ్గర మలంసర్జన చేస్తే ఒక్కొక్క పణం పెంచుకుంటూ దండం ంధించాలి. అనగా పుణ్యస్థానాలలో ఒక పణం, ఉదకస్థానాలలో రెండు పణాలు ఇత్యాదింధంగా. మూత్రంసర్జన చేస్తే చెప్పిన దండాలలో సగం.

5. ముందు తీసికొనడంవల్ల, వ్యాధివల్ల, భయంవల్ల ఇది జరిగితే దండించకూడదు.

మూ. 1. మార్జాలశ్వనకులసర్పప్రేతానాం నగరస్యాన్తరుత్సర్గే త్రిపణో దణ్డః. ఖరోష్ట్రాశ్వతరాశ్వపశుప్రేతానాం షట్పణః, మనుష్యప్రేతానాం పఞ్చాశత్పణః.

2. మార్గంపర్యాసే శవద్వారాదన్యతః శవనిర్ణయనే పూర్వః సాహసదణ్డః. ద్వాఃస్థానాం ద్విశతమ్. శ్మశానాదన్యత్ర న్యాసే దహనే చ ద్వాదశపణో దణ్డః.

3. ంషణ్ణాలికముభయతోరాత్రం యామతూర్యమ్. తూర్యశబ్దే రాజ్ఞో గృహాభ్యాశే సపాదపణమక్షణతాడనం ప్రథమపశ్చిమయామంకమ్, మధ్యమయామంకం ద్విగుణమ్. బహిశ్చతుర్గుణమ్.


వ్యా. 1. పిల్లి, కుక్క, ముంగిస, సర్పం-ంటి మృతదేహాలు నగరమధ్యలో పడవేసినవానికి మూడు పణాలు దండం. గాడిద, ఒంటె, కంచరిగాడిద, గుఱ్ఱం, ఆవులు మొదలైన ఇతరపశువులు-ంటి మృతశరీరాలను పడవేసిన వానికి ఆరు పణాల దండం. మనుష్యశవం పడవేసిన వానికి యాభై పణాల దండం.

2. శవాలను తీసికొని వెళ్లవలసిన మార్గం కాక మరొక మార్గంలో తీసికొని వెళ్లినా, శవద్వారం కాక మరొక ద్వారం నుంచి తీసుకొని వెళ్లినా పూర్వసాహసదండం ◌ధించాలి. ద్వారపాలకులకి రెండు వందల పణాల దండం. శ్మశానం కాక మరొక చోట శవాన్ని నిలిపినా, కాల్చినా పన్నెండు పణాల దండం.

3. ఈ యామంలో రాజప్రాసాదం దగ్గర జనసంచారం జరగకూడదు అని సూచించే తూర్యం యామతూర్యం. రాత్రి రెండు చివర్ల ఉన్న యామాలలోను, అనగా మొదటి యామంలోను నాల్గవ యామంలోను యామతూర్యం మ్రోగించాలి. అయితే మొదటి యామంలో ఆరు గడియలు దాటిన తరవాత చివరి యామంలో ఇంకా ఆరు గడియలు ఉండగా మ్రోగించాలి. (◌షణ్నాలికం అనగా ఆరు నాలికలు, గడియలు ◌డిచిపెట్టి అని అర్థం.

యామం అనగా జాము- మూడు గంటలు). తూర్యశబ్దం చేసిన తరవాత మొదటి యామంలోను చివరి యామంలోను రాజప్రాసాదం దగ్గర సంచరిస్తే ఒకటింపావు పణాలు అసమయసంచారదండం. రెండు మూడు యామాలలో సంచరిస్తే రెండున్నర పణాలు దండం. రాజప్రాసాదానికి సంబంధించిన బైట ప్రదేశాలలో సంచరిస్తే దీనికి నాలుగు రెట్లు దండం.

166



మూ. 1. శఙ్కనీయే దేశే లిఙ్గే పూర్వాపదానే చ గృహీతమ్ అనుయుఞ్జన్తి.

2. రాజపరిగ్రహోపగమనే నగరరక్షారోహణే చ మధ్యమః సాహసదణ్డః.

3. సూతికాచికిత్సక ప్రేతప్రదీపయాననాగరికతూర్యప్రేక్షాగ్నిని◌త్తం ముద్రాభిశ్చ అగ్రాహ్యాః.

4. చారరాత్రిషు ప్రచ్ఛన్న◌పరీతవేషాః ప్రవ్రజితాః దణ్డశస్త్రహస్తాశ్చ మనుష్యాః దోషతో దణ్డ్యాః.

వ్యా. శంకించవలసిన ప్రదేశంలో ఉన్నప్పుడు శంకించతగిన గుర్తులతో (ముసుగు వేసుకొనడం, నీడలో నక్కి నిలబడడం మొదలైన◌) ఉన్నప్పుడు, పూర్వ అపరాధాలు చేసినవాడుగా పేరు ఉన్నప్పుడు, పట్టుబడినవానిని "ఇక్కడ ఎందుకు ఉన్నావు" ఇత్యాది ◌ధంగా ప్రశ్నించాలి.

2. రాజసంబంధి ఉద్యానాదులలో ప్రవేశించినా, నగరరక్షకోసం ఏర్పరచిన ప్రాకారాదులు ఎక్కినా మధ్యమసాహసదండం ◌ధించాలి.

3. స్త్రీ ప్రస◌ంచిన సందర్భంలోను, వైద్యునికొరకు, ఎవరైనా మరణించినప్పుడు, దీపంతోను, బండితోను, నాగరికుని తూర్యం మ్రోగినప్పుడు, నాటకాదులు చూడడంకొరకు, అగ్నిప్రమాదాదులు వచ్చినప్పుడు సంచరించేవాళ్లని, ముద్ర దగ్గర ఉంచుకొని సంచరించేవాళ్లని పట్టుకొనగూడదు.

4. స్వేచ్ఛగా సంచరించడానికి అనుమతి ఉన్న రాత్రులలో (ఉత్సవాదిసమయాలలో) రహస్యవేషాలలో ఉన్నవాళ్లనీ, ◌పరీతవేషాలలో (అనగా స్త్రీలు పురుషవేషంలో పురుషులు స్త్రీవేషంలో) ఉన్నవాళ్లనీ, తిరిగే సంన్యాసుల్నీ (సాధువుల వేషంలో ఉన్నవాళ్లనీ) కఱ్ఱలూ ఆయుధాలు చేతిలో ఉన్నవాళ్లనీ పట్టి వాళ్ల అపరాధాన్ని అనుసరించి దండించాలి.

మూ. 1. రక్షిణామవార్యం వారయతాం, వార్యం చావారయతామ్ అక్షణద్విగుణో దణ్డః. స్త్రియం దాసీమధిమేహయతాం పూర్వః సాహసదణ్డః; అదాసీం మధ్యమః, కృతావరోధామ్ ఉత్తమః, కులస్త్రియం వధః.

2. చేతనాచేతనికం రాత్రిదోషమశంసతః నాగరికస్య దోషానురూపః దణ్డః, ప్రమాదస్థానే చ.

3. నిత్యముదకస్థానమార్గభూఌచ్ఛన్నపథవప్రప్రాకారరక్షావేక్షణం నష్టప్రస్మృతానాం చ రక్షణమ్.

4. బన్ధనాగారే చ బాలవృద్ధవ్యాధితానాథానాం జాతనక్షత్రపౌర్ణమాసీషు ఌసర్గః. పుణ్యశీలాః సమయానుబద్ధా వా దోషనిష్క్రయం దద్యుః.

వ్యా. 1. రక్షకభటులు నివారించతగనివానిని నివారించినా, నివారించతగిన వానిని నివారించకపోయినా వాళ్లకి అక్షణాదండానికి రెట్టింపు దండం. (సమయం కాని సమయంలో సంచిరించినందుకు ఌధించే దండం "అక్షణదండం". వెనుక చెప్పబడిన ఒకటింపావు పణాల దండం. దానికి రెట్టింపు రెండున్నర పణాలు). దాసియైన స్త్రీని బలాత్కరించి మానభంగం చేసిన రాజభటులకు పూర్వసాహసదండం ఌధించాలి. దాసి కాని స్త్రీని బలాత్కరిస్తే మధ్యమసాహసదండం. ఒక పురుషునితో నిశ్చితంగా ఉన్న స్త్రీని బలాత్కరిస్తే ఉత్తమసాహస దండం. కులస్త్రీని బలాత్కరించినవానికి మరణదండం.

2. రక్షకభటుడు రాత్రియందు సచేతనవ్యక్తులవల్ల గాని, అచేతనవస్తువుల వల్లగాని జరిగిన దోషాన్ని నాగరికునికి చెప్పకపోయినా, తన కర్తవ్యంలో ఏమరిపాటుతో ఉన్నా ఆ దోషానికి దండం ఌధించాలి.

3. నదులు, నూతులు, చెరువులు మొదలైన ఉదకస్థానాలను, మార్గాలను, జలప్రవాహస్థానాలను, రహస్యమార్గాలను (సురంగాలు), ప్రాకారం మూలభాగాన్ని (వప్రం), ప్రాకారాన్ని రక్షించే ఏర్పాట్లను నాగరికుడు నిత్యమూ పర్యవేక్షిస్తూ ఉండాలి. నష్టమైన (స్వాఌ ఆసావధానంగా ఉండడంచేత పోయిన), మరచి ఌడిచివేసిన, తప్పించుకొని పోయిన (పశువులు మొదలైనఌ) వస్తువులను కూడా నాగరికుడు రక్షించి స్వాఌకి అందజేయాలి.

4. కారాగారంలో బద్ధులై ఉన్న బాలుల్ని, వృద్ధుల్నీ, వ్యాధిగ్రస్తుల్నీ, అనాథుల్నీ రాజుగారి జన్మనక్షత్రోత్సవసమయాలలోను, పౌర్ణమాసులయందు ఌడిచిపెట్టివేయాలి. ఉత్తమస్వభావం గలవారు గాని, "ఇతడు మళ్లీ ఇలాంటి అపరాధం చేయకుండా నేను చూచుకుంటాను" అని హాఌ ఇచ్చేవారు (సమయానుబద్ధాః) గాని కారాగారంనుంచి ఌడవలసినవాళ్ల అపరాధానికి నిష్క్రయం (జాఌను) ఇవ్వాలి.

శ్లో. దివసే పఞ్చరాత్రే వా బన్ధనస్థాన్ ఌశోధయేత్,

కర్మణా కాయదణ్డేన హిరణ్యానుగ్రహేణ వా.

వ్యా. ప్రతిరోజూ, లేదా ఐదు రోజుల కొకసారి ఖైదీలచేత పని చేయించి గాని, దెబ్బలు కొట్టించి గాని, వాళ్లదగ్గరనుండి ధనం తీసికొని గాని వాళ్లు చేసిన అపరాధం తగ్గేటట్లు చెయ్యాలి.

శ్లో. అపూర్వదేశాధిగమే యువరాజాభిషేచనే,

పుత్రజన్మని వా మోక్షో బన్ధనస్య ఌధీయతే.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే అధ్యక్షప్రచారే ద్వితీయాధికరణే షట్త్రింశోఽధ్యాయః

నాగరికప్రణిధిః; ఆదితః సప్తపఞ్చాశః.

ఏతావతా కౌటిలీయార్థశాస్త్రస్య అధ్యక్షప్రచారో ద్వితీయమధికరణం సమాప్తం.

వ్యా. క్రొత్త దేశం జయించినప్పుడు, యువరాజుకు అభిషేకం చేసినప్పుడు, పుత్రుడు జన్మించినప్పుడు రాజు ఖైదీలను ◌డిచిపెట్టాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధికరణంలో నాగరికప్రణిధి అనే ముప్పైఆరవ అధ్యాయం, ప్రారంభంనుంచి యాభైఏడవ అధ్యాయం సమాప్తం. దీనితో కౌటిలీయార్థశాస్త్రంలోని అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధ్యాయం సమాప్తం.

## ధర్మస్థీయం - తృతీయమధికరణమ్
### ప్రథమోఽధ్యాయః.
### సప్తపఞ్చాశ, అష్టపఞ్చాశే ప్రకరణే - వ్యవహారస్థాపనా, ◌వాదపదనిబన్ధః

(ధర్మస్థీయం = న్యాయాధికారులను గూర్చినది (Concerning Judges) వ్యవహారస్థాపన = ఏది సరియైన వ్యవహారమో, ఏది కాదో నిర్ణయించడం (Determination of valid and invalid transaction ). ◌వాదపదనిబంధం = ◌వాదాలను న్యాయస్థానానికి తీసికొనివెళ్లడం (Filling of Law-suits).

మూ. 1. ధర్మస్థాః త్రయస్త్రయోఽమాత్యాః జనపదసంధిసంగ్రహణ ద్రోణముఖస్థానీయేషు వ్యావహారికనర్థాన్ కుర్యుః.


2. తిరిహితాన్తరగారనక్తారణ్యోపధ్యుపహ్వరకృతాంశ్చ వ్యవహారాన్ ప్రతిషేధయేయుః. కర్తుః కారయితుశ్చ పూర్వః సాహసదణ్డః. శ్రోతౄణామేకైకం ప్రతి అర్ధదణ్డః. శ్రద్ధేయానాం తు ద్రవ్యవ్యపనయః

3. పరోక్షేణాధికర్ణగ్రహణమ్ అవక్తవ్యకరా వాతిరోహితాః సిధ్యేయుః.

4. దాయనిక్షేపోపనిధి ◌వాహసంయుక్తాః స్త్రీణామనిష్కాసినీనాం వ్యాధితానాం చ అమూఢసంజ్ఞానామ్ అన్తరాగారకృతాః సిధేయుః.

వ్యా. 1. ధర్మస్థులైన (న్యాయాధికారులైన ముగ్గురు అమాత్యులు కలిసి జనపదసంధి (అనగా సరిహద్దులలోని అంతపాలదుర్గం), లోను, సంగ్రహణం (పదిగ్రామాల ప్రధానాధిష్ఠానం) (Head quarters)లోను, ద్రోణముఖం (నాలుగు వందల గ్రామాల ప్రధానాధిష్ఠానం)లోను, స్థానీయం (ఎని◌ది వందల గ్రామాల ప్రధానాధిష్ఠానం)లోను ఆయా వ్యవహారాలకు (Litigations) సంబంధించిన ◌షయాలు చూడాలి.





వ్యా. క్రొత్త దేశం జయించినప్పుడు, యువరాజుకు అభిషేకం చేసినప్పుడు, పుత్రుడు జన్మించినప్పుడు రాజు ఖైదీలను ◌డిచిపెట్టాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధికరణంలో నాగరికప్రణిధి అనే ముప్పైఆరవ అధ్యాయం, ప్రారంభంనుంచి యాభైఏడవ అధ్యాయం సమాప్తం.

దీనితో కౌటిలీయార్థశాస్త్రంలోని అధ్యక్ష ప్రచారం అనే రెండవ అధ్యాయం సమాప్తం.

ధర్మస్థీయం - తృతీయమధికరణమ్
ప్రథమో◌ధ్యాయః

సప్తపఞ్చాశ, అష్టపఞ్చాశే ప్రకరణే - వ్యవహారస్థాపనా, ◌వాదపదనిబన్ధః

(ధర్మస్థీయం = న్యాయాధికారులను గూర్చినది (Concerning Judges) వ్యవహారస్థాపన = ఏది సరియైన వ్యవహారమో, ఏది కాదో నిర్ణయించడం (Determination of valid and invalid transactions). ◌వాదపదని బంధం = ◌వాదాలను న్యాయస్థానానికి తీసికొనివెళ్లడం (Filling of Law-suits).

మూ. 1. ధర్మస్థాః త్రయస్త్రయో◌మాత్యాః జనపదసంధిసంగ్రహణ ద్రోణముఖస్థానీయేషు వ్యావహారికనర్థాన్ కుర్యుః.


2. తిరిహితాన్తరగారనక్తారణ్యోపధ్యుపహ్వారకృతాంశ్చ వ్యవహారాన్ ప్రతిషేధయేయుః. కర్తుః కారయితుశ్చ పూర్వః సాహసదణ్డః. శ్రోతౄణామేకైకం ప్రతి అర్ధదణ్డః. శ్రద్ధేయానాం తు ద్రవ్యవ్యపనయః

3. పరోక్షేణాధికర్ణగ్రహణమ్ అవక్తవ్యకరా వాతిరోహితాః సిధ్యేయుః.

4. దాయనిక్షేపోపనిధి ◌వాహసంయుక్తాః స్త్రీణామనిష్కాసినీనాం వ్యాధితానాం చ అమూఢసంజ్ఞానామ్ అన్తరాగారకృతాః సిధ్యేయుః.

వ్యా. 1. ధర్మస్థులైన (న్యాయాధికారులైన ముగ్గురు అమాత్యులు కలిసి జనపదసంధి (అనగా సరిహద్దులలోని అంతపాలదుర్గం), లోను, సంగ్రహణం (పదిగ్రామాల ప్రధానాధిష్ఠానం) (Head quarters)లోను, ద్రోణముఖం (నాలుగు వందల గ్రామాల ప్రధానాధిష్ఠానం)లోను, స్థానీయం (ఎని◌ది వందల గ్రామాల ప్రధానాధిష్ఠానం)లోను ఆ యా వ్యవహారాలకు (Litigations) సంబంధించిన ◌షయాలు చూడాలి.

168



2. సంబంధించిన మనిషి లేని సమయంలోను (తిరోహిత- in absence), ఇంటిలోపల, రాత్రియందు, అరణ్యంలోను చేయబడిన◌ వంచనాపూర్వకంగా చేయబడిన◌, మూడోవానికి తెలియకుండా ఇద్దరి మధ్య మాత్రమే జరిగిన◌ అయిన వ్యవహారాలు (Transactions) చెల్ల వని నిషేధించాలి.

తిరోహితం స్వా◌-దేశ-కాల-క్రియా- ద్రవ్యాదిభేదాలచేత అనేక ◌ధమైనది. స్వా◌ అనుజ్ఞ లేకుండా ఇచ్చిన ధనాదికం స్వా◌తిరోహితం. సాక్షులు లేకుండా ఎక్కడో జరిగినది దేశతిరోహితం. చాలా కాలం పాటు ఉపేక్షితమైన ఋణాదికం కాలతిరోహితం. ప్రమాణపత్రం (ప్రా◌సరీ నోటు) ఎక్కడో ఉంచి ఋణాన్ని తీర్చమని అడగడం క్రియాతిరోహితం.

ద్విపాద-చతుష్పాదాదులను ఎదుట చూపకుండా వ్యవహరించడం ద్రవ్యతిరోహితం (గ.శా.). ఇలాంటి వ్యవహారం జరిపినవానికీ జరిపించినవానికీ కూడ పూర్వసాహసదండం ◌ధించాలి. సాక్షులకు ఒక్కొక్కరికి సగం పూర్వసాహసదండం, ఇలాంటి వ్యవహారం జరిపినవాళ్లు నమ్మకస్తులైతే ఆ ధనం మాత్రం తీసివేసుకొనాలి. దండం ఉండదు.

2. ఏదైనా ఒక వస్తువు అక్కడ లేకపోయినా దానిని తాకట్టు పెట్టి తీసికొన్న ఋణాలు, అక్కడ ఉండే ఆచారాన్ని పట్టి దోషం లేని◌ిగా భా◌ించబడే తిరోహితవ్యవహారాలు చెల్లుతాయి.

3. దాయ◌ిభాగం, (ఆస్తి పంపకాలు), దాచడానికి వస్తువులు ఇవ్వడం (నిక్షేపం), లోపల ఏమున్నాయో చూపకుండా సీలు వేసి కొన్ని వస్తువులు మరొకరి దగ్గర ఉంచడం (ఉపనిధి), ◌ివాహసంబంధమైన వ్యవహారాలు, బైటకు వెళ్లని స్త్రీలకు సంబంధించిన వ్యవహారాలు, స్మృతి తప్పని వ్యాధిగ్రస్తుల వ్యవహారాలు ఇంటి మధ్య జరిగినా అ◌ి చెల్లుతాయి.

మూ. 1. సాహసానుప్రవేశకలహ◌ివాహరాజనియోగయుక్తాః పూర్వ రాత్రవ్యవహారిణాం చ రాత్రికృతాః సిధ్యేయుః.

2. సార్థవ్రజాశ్రమవ్యాధచారణమధ్యేష్వరణ్యచరాణామరణ్యకృతాః సిధ్యేయుః.

3. గూఢాజీ◌ిషు చ ఉపధికృతాః సిధ్యేయుః.

4. ◌ిథఃసమవాయే చ ఉపహ్వరకృతాః సిధ్యేయుః.

5. అతోఽన్యథా న సిధ్యేయుః అపాశ్రయవద్భిశ్చ కృతాః, పితృమతా పుత్రేణ, పిత్రా పుత్రవతా, నిష్కులేనభ్రాత్రా, కనిష్ఠేనా◌িభక్తాంశేన, పతిమత్యా పుత్రవత్యా చ స్త్రియా, దాసాహితకాభ్యామ్, అప్రాప్తాతీతవ్యవహారాభ్యామ్, అభిశస్తప్రవ్రజితవ్యఙ్గవ్యసనిభిశ్చ అన్యత్ర నిసృష్టవ్యవహారేభ్యః.

వ్యా. 1. సాహసయుక్తమూ (బలాత్కారంగా లాగికొనడం మొదలైన పద్ధతులలో జరపబడినది), ఇతరుల ఇళ్లల్లో ప్రవేశించి చేయబడినది, కలహయుక్తం, (కలహించి చేసిన వ్యవహారం), ◌ివాహసంబంధమైన వ్యవహారం, రాజాజ్ఞవల్ల జరిగినదీ, రాత్రి పూర్వభాగంలో వ్యవహరించే వేశ్యలు, కల్లు దుకాణాలవాళ్లు మొదలైనవాళ్ల వ్యవహారం - ఇ◌ి రాత్రులయందు జరిగినా చెల్లుతాయి. అలాంటి వ్యవహారాలను చెల్లవని కొట్టి వేయకూడదు.

2 వర్తకుల సముదాయాలు, గోపాలకాదులు, ఆశ్రమవాసులు, బోయవాళ్లు (ఆట◌ికులు), చారణులు (గారడీవాళ్లు మొదలైనవాళ్లు), వనచరులు-◌ీళ్ల మధ్య జరిగిన వ్యవహారాలు అరణ్యాలలో జరిగినా కూడ చెల్లుతాయి.

3. గూఢమైన ఆజీవక కలవాళ్లు (నకిలీ బంగారం, నకిలీ నాణాలు మొదలైనవాటితో వ్యవహరించేవాళ్లు) చేసిన (మోసంతో చేసిన) వ్యవహారాలు చెల్లుతాయి. అనగా వాటిని న్యాయాధికారులు ◌ిచారణకు చేపట్టాలి.

4. స్త్రీపురుషులు రహస్యంగా చేసుకొన్న గాంధర్వ◌ివాహాదులు చెల్లుతాయి.

5. పైన చెప్పిన అపవాదులు (exceptions) తప్ప ◌ిగిలిన తిరోహితాదివ్యవహారాలు చెల్లవు. వాటిని ◌ిచారించవలసిన పని లేదు. అస్వతంత్రులు, తండ్రి ఉన్న కుమారుడు, కుమారుడున్న తండ్రి, కుటుంబంనుంచి బైటకు వెళ్లిపోయిన సోదరుడు, ఆస్తి పంచుకొనని చిన్నవాడు (చిన్న సోదరుడు), భర్త, పుత్రుడు ఉన్న స్త్రీ, దాసుడు, తాకట్టు ద్వారా పని చేసేవాడు, ప్రాప్తవ్యవహారుడు కానివాడు అనగా మైనార్టీ తీరనివాడు, వ్యవహారవయస్సు దాటిపోయినవాడు అనగా డెబ్బైఏళ్లవయస్సు దాటినవాడు (గ.శా) పండుముదుసలిరై వ్యవహరించజాలని స్థితిలో ఉన్నవాడు (కాంగ్లే) మహాపాతకాలు చేసి వెలివేయబడినవాడు, సంన్యాసం తీసుకొన్నవాడు, మూగ, చెముడూ మొదలైన దోషాలున్నవాడు, మద్యపానాదివ్యసనాలున్నవాడు తీసికొనివచ్చిన వ్యవహారాలు కూడ చెల్లవు. అయితే ◌ీటిలో ప్రత్యేకంగా అనుమతి పొంది చేసిన వ్యవహారాలు చెల్లుతాయి. అనగా తండ్రి కుమారునికి, కుమారుడు తండ్రికి, భర్తృపుత్రులు స్త్రీకి ఇత్యాది◌ిధంగా అనుమతి (Power of attorny) ఇస్తే చెల్లుతాయి.


మూ. 1. తత్రాపి క్రుద్ధేనార్తేన, మత్తేన, ఉన్మత్తేన, అవగృహీతేన వా కృతా వ్యవహారాః న సిధ్యేయుః. కర్తృకారయితృశ్రోతౄణాం పృథగ్యథోక్తాః దణ్డాః.

2. స్వే స్వే తు వర్గే దేశే కాలే చ స్వకరణకృతాః సంపూర్ణాచారాః శుద్ధ దేశాః దృష్టరూపలక్షణప్రమాణగుణాః సర్వవ్యవహారాః సిధ్యేయుః.

3. పశ్చిమం చైషాం కరణమాదేశాధివర్జం శ్రద్ధేయమ్.

వ్యా. 1. అయితే - అవసృష్టవ్యవహారులలో కూడ కోపంతో ఉన్నవాడు, మత్తులో ఉన్నవాడు, ఉన్మత్తుడు, ఇతరుల అధీనంలో ఉన్నవాడు చేసిన వ్యవహారాలు చెల్లవు. అలాంటివాళ్లు వ్యవహారం తీసికొనివచ్చి నప్పుడు చేసినవాళ్లని, చేయించినవాళ్లని, సాక్షులనూ వేరువేరుగా వెనుక చెప్పినట్లు దండించాలి.

169



2. సమాజంలోని ఆ యా వర్గాలకు చెందినవాళ్లు తగిన ప్రదేశంలో, తగిన కాలంలో, తమకు ఉన్న హక్కుప్రకారం (స్వకరణ) చేసిన, పూర్తి నియమానుసరణం గల (సంపూర్ణచారాః - done with all formalities duly observed), దోషం లేని సాక్ష్యాదిప్రమాణం గల (శుద్ధదేశాః - With admissible evidence), చూడబడిన స్వరూపాలు, లక్షణాలు, ప్రమాణాలు (బరువు ఎత్తు మొదలైనం) తెలుపు నలుపు మొదలైన గుణాలు గల సమస్తవ్యవహారాలు కూడ చెల్లుతాయి.

3. ఈ వ్యవహారాలలో రెండు కరణాలు (వ్రాసుకొన్న పత్రాలు - documents) ఉన్నప్పుడు చివరిదానిని నమ్మాలి. అయితే ఆదేశం (ఒక వస్తువును కొనడం ద్వారా గాని, దానంగా గాని తనదిగా చేసుకోవడం ఆదేశం), తాకట్టు-ఈ రెండింటి ంషయంలో మొదటి కరణమే ప్రమాణం.

మూ. 1. సంవత్సరమ్, ఋతుం, మాసం, దివసం, కరణమ్, అధికరణమ్, ఋణం వేదకావేదకయోః కృతసమర్థావస్థయోః దేశగ్రామజాతిగోత్రనామకర్మాణి చాభిలిఖ్య వాదిప్రతివాదిప్రశ్నాన్ అర్థాను పూర్వ్యా నివేశయేత్, నింష్టాంశ్చ అవేక్షేత.

2. నిబద్ధం పాదముత్సృజ్య అన్యం పాదం సంక్రామతి. పూర్వో క్తం పశ్చిమార్థేన నాభిసందత్తే. పరవాక్యమనభిగ్రాహ్యమభిగ్రాహ్య అవతిష్ఠతే. ప్రతిజ్ఞాయ దేశం నిర్దిశేత్యు క్తేన నిర్దిశతి. హీనదేశమదేశం వా నిర్దిశతి. నిర్ది ష్టా దన్యం దేశముపస్థాపయతి, ఉపస్థితే అర్థవచనే నైవమ్ ఇత్యపవ్యయతే. సాక్షిభిరవధృతం నేచ్ఛతి. అసంభాష్యే దేశే సాక్షిభిః ంథః సంభాషతే ఇతి పరోక్తహేతవః.

వ్యా. 1. ఎవరైనా అభియోగంతో (కేసు పెట్టడానికి) న్యాయస్థానానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న లేఖకుడు కలి-శకాదివర్షం, మాసం, పక్షం, దివసం (తిథి), బవ-బాలవ మొదలైనకరణం(గ.శా) కార్యస్థానం క్షౌా -। (కాంగ్లే) అధికరణం (స్థానీయం, ద్రోణముఖం మొదలైనది) ఋణం, ఋణం ఇచ్చినవాడు తీసుకొన్నవాడు అని నిర్ణయించబడిన (కృతసమర్థావస్థయోః) వేదకునియొక్క (వాదియొక్క) అవేదకునియొక్క (ప్రతివాదియొక్క) దేశ-గ్రామ-జాతి-గోత్ర-నామ వృత్తులు వ్రాసి వాదిప్రతివాదుల ప్రశ్నలను (సమాధానాలను) అర్థక్రమంలో వ్రాయాలి. అలా వ్రాసినం సరిగా ఉన్నాయా లేదా అని మళ్లీ చూచుకోవాలి. లేదా న్యాయాధికారి పరిశీలించాలి.

2. అభియోగంలో ఓడిపోవడానికి హేతువులను చెపుతున్నాడు - వాది ముందు వ్రాయించిన ిషయం ిడిచిపెట్టి మరొక ిషయంలోనికి వెడతాడు. ముందు చెప్పినదానిని తరవాత చెప్పినదానిచేత సమర్థించడు, (ముందు ఒకటి తరవాత మరొకటి చెపుతాడు). దూషించదగని ప్రతివాది చెప్పిన మాటలు దూషించి అందులో ఏిు దోషం ఉంది అని అడిగితే మౌనంగా ఉండిపోతాడు. దేశాన్ని అనగా సాక్షులను ప్రతిజ్ఞ చేసి అనగా నాకు

ముగ్గురు సాక్షులున్నారు అని చెప్పి, వాళ్లెవరో చెప్పమంటే చెప్పడు (గ.శా.) ఒక ిషయం గట్టిగా చెప్పి సాక్ష్యాధారాలు చూపమంటే చూపడు. ముగ్గురు సాక్షుల్ని చూపుతానని చెప్పి ఒకనినే చూపుతాడు. సాక్షులుగా ఉండకూడని దగ్గరబంధువుల్ని సాక్షులుగా చూపుతాడు. (గ.శా) బలం లేని సాక్ష్యాధారం (దేశం = Evidence చూపుతాడు; లేదా తప్పుడు సాక్ష్యాధారంగా (False evidence గా) చూపుతాడు (కాంగ్లే). ముందు చెప్పిన సాక్షిని కాక మరొక సాక్షిని తీసుకొనివస్తాడు (గ.శా) ముందు చూపుతానన్న సాక్ష్యాధారానికి బదులు మరొకటి చూపిస్తాడు (కాంగ్లే). వచ్చిన సాక్షి ిషయం చేపుతూండగా అది అలా కాదు అని నిరాకరిస్తాడు (గ.శా.) సాక్ష్యాధారం (Evidence) చూపినప్పుడు అది సరియైనది కాదు అని అంటాడు. సాక్షులు చెప్పినదానిని ఒప్పుకొనడు. సాక్షులతో మాటలాడకూడని ప్రదేశంలో వాళ్లతో మాట్లాడతాడు- ఇవన్నీ పరోక్తహేతువులు అనగా అభియోగంలో పరాజయం (పరోక్త) చెందడానికి హేతువులు.


మూ. 1. పరోక్తబన్ధః పఞ్చబన్ధః, స్వయంవాదిదణ్డః దశబన్ధః. పురుషభృతిరష్టాంశః, పథిభక్తమర్ఘ ంశేషతః, తదుభయం నియమ్యో దద్యాత్.

2. అభియుక్తో న ప్రత్యభియుఞ్జీత, అన్యత్ర కలహసాహసార్థసమ వాయేభ్యః. న చాభియుక్తే అభియోగోఽస్తి.

3. అభియోక్తాచేత్ ప్రత్యుక్తః తదహరేవ న ప్రతిబ్రూయాత్, పరోక్తఃస్యాత్. కృతకార్యంనిశ్చయో హ్యభియోక్తా, నాభియుక్తః.

4. తస్యాప్రతిబ్రువతః త్రిరాత్రం సప్తరాత్రంితి. అత ఊర్ధ్వం త్రిపణావరార్ధ్యం ద్వాదశపణపరం దణ్డం కుర్యాత్. త్రిపక్షాదూర్ధ్వమ్ అప్రతిబ్రువతః పరోక్తదణ్డం కృత్యా యాన్యస్య ద్రవ్యాణి స్యుః తతోఽభియోక్తారం ప్రతిపాదయేత్ అన్యత్రవృత్త్యుపకరణేభ్యః. తదేవ నిష్పతతః అభియుక్తస్య కుర్యాత్. అభియోక్తుః నిష్పాతసమకాలః పరోక్తభావః. ప్రేతస్య వ్యసనినో వా సాక్షివచనాః సారమ్. అభియోక్తా దణ్డం దత్త్వా కర్మ కారయేత్. ఆధిం వా స కామం ప్రవేశయేత్. రక్షోఘ్నరక్షితం వా కర్మణా ప్రతిపాదయేత్, అన్యత్ర బ్రాహ్మణాత్ ఇతి.

వ్యా. 1. అభియోగంలో పరాజయం పొందినవానికి (ివాదాస్పదమైన ధనంలో) ఐదవ వంతు జుర్మానా. సాక్షులు లేకుండా తనే వాదించుకొన్నవానికి (గ.శా), స్వయంగా తన తప్పు అంగీకరించినవానికి పదవ వంతు దండం.



నౌకరుకు పణంలో ఎనిిదవ భాగం ఇవ్వాలి. దారిబత్తెం (సాక్షుల్ని తీసుకొనిరావడం వంటి పనులంద వెళ్లినందుకు) అప్పుడున్న ఖరీదులను పట్టి ఇవ్వాలి. ఈ రెండు ఖర్చులూ పరాజితుడు ఇవ్వాలి.



2. అభియుక్తుడు (ఎవనింద కేసు పెట్టబడిందో అతడు) అభియోక్త ంద అభియోగం తీసుకొనిరాకూడదు. అయితే కలహం, బలాత్కారంగా ధనాపహారం మొదలైన సాహసం, వర్తకుల సముదాయం ంటికి సంబంధించిన అభియోగాలు నడుస్తున్నప్పుడు అభియుక్తుడు అభియోక్తంద అభియోగం తీసికొనిరావచ్చు, ఒకనిపై ఒక అభియోగం

ిచారణ జరుగుతున్నప్పుడు ఆ అభియుక్తుని ీద మరొకడు క్రొత్త అభియోగం తీసికొనిరాకూడదు.

3. అభియోక్త (Plaintiff) తన వాదానికి అభియుక్తుడు (Defendent) సమాధానం చెప్పి నప్పుడు వెంటనే ఆ రోజునే, దానికి ప్రతిసమాధానం చెప్పకపోతే అతడు (అభియోక్త) పరాజితుడు అవుతాడు. ఎందువల్ల ననగా ముందుగా ఒక కార్యాన్ని (తనకు ఇంత రావాలి, ఇలాంటి అన్యాయం జరిగింది ఇత్యాదిిధంగా) నిర్ణయించుకొనే అభియోక్త న్యాయాలయానికి వస్తాడు కదా? అభియుక్తుడు ఆ ిధంగా రాడు.

4. అభియుక్తుడు తనపైన వచ్చిన అభియోగానికి సమాధానం చెప్పడానికి (న్యాయాధికారి) మూడు రోజులు గాని ఏడు రోజులు గాని సమయం ఇవ్వాలి. ఆ సమయం దాటిన తరవాత కూడా సమాధానం రాకపోతే కనీసం మూడు పణాలు, గరిష్ఠం పన్నెండు పణాలు జుర్మానా వెయ్యాలి. మూడు పక్షాల తరవాత కూడా సమాధానం చెప్పకపోతే

అభియోగంలో పరాజయం పొందినందుకు ిధించవలసిన జరిమానా వేసి ఆతని ద్రవ్యాలను అభియోక్తకు వశం చెయ్యాలి. వాని వృత్తికి ఉపయోగించే సాధనాలు మాత్రం జప్తు చేయకూడదు, అభియుక్తుడు చెప్పకుండా పారిపోయినప్పుడు (పరారీ అయినప్పుడు) కూడ ఇట్లే చెయ్యాలి. అభియుక్తుడు పారిపోతే వెంటనే అతడు పరాజయం పొందినట్లే. అభియోక్తగాని, అభియుక్తుడు గాని మరణించినా, ఆపదలో చిక్కుకొన్నా వాళ్ల ధనం సాక్షులు చూపిన వాళ్ల బంధువులకు చెందుతుంది.(గ.శా.)


అయితే కాంగ్లే "సాక్షివచనమసారమ్" సాక్ష్యం చెప్పిన తరవాత ఆ సాక్షి మరణించినా, ఆపదలో చిక్కుకొన్నా అతడు అంతకు ముందు చెప్పిన సాక్ష్యానికి ిలువ లేదు అని అర్థం చెప్పాడు. ఈ పాఠం గ్రహించినా కూడ "ప్రేతాసయ వ్యసనినో వా" అనే వాటిని వెనుకటి వాక్యంలో ఉన్న "అభియోక్తుః"కు అన్వయించి - "అభియోక్త మరణించినా, ఆపద చెందినా సాక్షుల సాక్ష్యానికి ిలువ ఉండదు" అని అర్థం చెపుతే బాగుంటుంది.

అభియుక్తుడు నిర్ధనుడైన పక్షంలో అభియోక్త అభియుక్తుడు చెల్లించవలసిన జుర్మానా తానే న్యాయాలయానికి చెల్లించి అందుకు ప్రతిగా వానిచేత పని చేయించుకోవాలి. లేదా వానిచేత తన దగ్గర ఏదైన తాకట్టు పెట్టించాలి (కాంగ్లే). అభియుక్తుడు తనకు బదులు మరొకనిని పంపి (ఆధి)పనిచేయించాలి (గ.శా) లేదా బ్రాహ్మణుడు తప్ప ఇతరుడైన అభియోక్త అభియుక్తుణ్ణి రక్షోఘ్నమంత్రాలచేత రక్షించి (వానికి ఏ దుర్బుద్ధీ కలగకుండా చేసి) పని చేయించుకోవాలి. (లేదా బ్రాహ్మణుడు తప్ప ఇతర అభియుక్తుల ిషయంలో ఇలా చెయ్యాలి అని కూడా అర్థం చెప్పవచ్చును.

శ్లో. చతుర్వర్ణాశ్రమస్యాయం లోకస్యాచారరక్షణాత్,
నశ్యతాం సర్వధర్మాణాం రాజధర్మః ప్రవర్తకః.

వ్యా. న్యాయమైన రీతిలో వ్యవహారాలను పర్యవేక్షించడం అనే ఈ రాజధర్మం నాలుగు వర్ణాలు, నాలుగు ఆశ్రమాలు(బ్రహ్మచర్యాద్యాశ్రమాలు) అనే లోకం యొక్క ఆచారాన్ని (ప్రవర్తనను) రక్షించడం ద్వారా రక్షణ లేకపోతే నశింపపోయే సర్వధర్మాలను చక్కగా ప్రవర్తింపచేస్తుంది.

శ్లో. ధర్మశ్చ వ్యవహారశ్చ చరిత్రం రాజశాసనమ్,
ివాదార్థశ్చతుష్పాదః పశ్చిమః పూర్వసాధకః.



వ్యా. ప్రజలలో వచ్చే ివాద ిషయాలకు (ివాదాల పరిష్కారానికి) ధర్మం, వ్యవహారం (ఇచ్చి పుచ్చుకోవడాలు = transactions), ప్రజలలోని ఆచారాలు, రాజశాసనం అని నాలుగు పాదాలు ఉంటాయి. తరువాతది పూర్వాన్ని బాధిస్తుంది. అనగా ధర్మంకంటే వ్యవహారం, ధర్మవ్యవహారాల కంటే చరిత్రం, ధర్మ-వ్యవహార-చరిత్రాలకంటే రాజశాసనం బలవత్తరం.

శ్లో. అత్ర సత్యే స్థితో ధర్మో వ్యవహారస్తు సాక్షిషు,
చరిత్రం సంగ్రహే పుంసాం రాజ్ఞామాజ్ఞా తు శాసనమ్.

వ్యా. ఈ నాల్గింటిలో ధర్మం సత్యంీద ఆధారపడి ఉన్నది. ఉన్నది ఉన్నట్లుగా చూడడం ధర్మం అని అర్థం. వ్యవహారం సాక్షులీద ఆధారపడి ఉంటుంది. చారిత్రం సమాజంలోని పదిమందీ అనుకొని నిర్ణయించిన దానిీద ఆధారపడి ఉంటుంది. శాసనం అనగా రాజుల ఆజ్ఞ.

శ్లో. రాజ్ఞః స్వధర్మః స్వర్గాయ ప్రజా ధర్మేణ రక్షితుః,
అరక్షితుర్వా క్షేప్తుర్వా ిథ్యాదణ్డమతోఽన్యథా.

వ్యా. ప్రజలను ధర్మానుసారం రక్షించడం అనేది రాజుయొక్క స్వధర్మం. అది రాజుకు స్వర్గం లభింపచేస్తుంది. రక్షించనివానికి గాని, అన్యాయమైన దండాన్ని ిధించేవానికి గాని కలిగే ఫలం దీనికి ిరుద్ధంగా (నరక రూపంలో) ఉంటుంది.

శ్లో. దణ్డో హి కేవలో లోకం పరం చేమం చ రక్షతఇ,
రాజ్ఞా పుత్రే చ శత్రౌ చ యథాదోషం సమం ధృతః.

వ్యా. శత్రువు ిషయంలోను, పుత్రుని ిషయంలోను భేదం లేకుండా, దోషానుసారం రాజు ిధించే దండం మాత్రమే ఈ లోకాన్నీ, పరలోకాన్నీ రక్షిస్తుంది.

శ్లో. అనుశాసద్ధి ధర్మేణ వ్యవహారేణ సంస్థయా,
న్యాయేన చ చతుర్థేన చతురన్తాం మహీం జయేత్.

వ్యా. ధర్మాన్నీ, వ్యవహారాన్నీ, లోకాచారాన్నీ, నాల్గవదైన న్యాయాన్నీ అనుసరించి పాలన కొనసాగించే రాజు నాలుగు ఎల్లలున్న భూినంతా జయించకలుగుతాడు.

శ్లో. సంస్థయా (స్థా వా) ధర్మశాస్త్రేణ శాస్త్రం వా వ్యావహారికమ్,
యస్మి న్నర్థే ిరుధ్యేత ధర్మేణార్థం ివిర్ణయేత్.

వ్యా. ఏ ిషయంలో లోకాచారం గాని, వ్యవహారం కోసం కల్పితమైన శాస్త్రంగాని ధర్మశాస్త్రానికి ిరుద్ధంగా ఉంటుందో అక్కడ ఆ ిషయాన్ని ధర్మశాస్త్రానుసారం నిర్ణయించాలి. (బ్రాకెట్సులో ఇచ్చిన పాఠం తీసికొనబడింది).

శ్లో. శాస్త్రం ిప్రతిపద్యేత ధర్మన్యాయేన కేన చిత్,
న్యాయస్తత్ర ప్రమాణం స్యాత్ తత్ర పాఠో హి నశ్యతి.

వ్యా. ఏదైనా ఒక ధర్మానికి సంబంధించిన న్యాయంతో ధర్మశాస్త్రానికి ిరోధం వస్తే అక్కడ న్యాయమే ప్రమాణం. అలాంటి ిషయంలో ధర్మశాస్త్రవచనం ిఫలం అవుతుంది. న్యాయం అనగా లోకాచారం అని గ.శా. రాజశాసనం అని కాంగ్లే.

శ్లో. దృష్టదోషః స్వయంవాదః స్వపక్షపరపక్షయోః,
అనుయోగార్జవం హేతుః శపథశ్చార్థసాధకః.

వ్యా. ఒక అభియోగాన్ని నిర్ణయించడానికి సాక్షులే కాకుండా మరి కొన్ని ఉపాయాలు చెపుతున్నాడు - ప్రత్యక్షంగా చూచిన దోషం (అపరాధం), చేసినవాడు స్వయంగా ఒప్పుకొనడం, తన పక్షం వాళ్లనీ, పరపక్షంవాళ్లనీ ప్రశ్నించడం ఆర్జవం (మోసం లేకపోవడం), యుక్తి, ఒట్టు పెట్టించడం ఇి కూడా ిషయాన్ని నిర్ధారణచేయడానికి సాధనాలు.

శ్లో. పూర్వోత్తరార్థవ్యాఘాతే సాక్షివక్తవ్యకారణే,
చారహస్తాచ్చ నిష్పాతే ప్రదేష్టవ్యః పరాజయః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మసంస్థీయే తృతీయాధికరణె ప్రథమోఽధ్యాయః
ివాదపదనిబన్ధః ఆదితోఽష్టపఞ్చాశః


వ్యా. ముందు చెప్పినదానికీ తరవాత చెప్పినదానికీ ిరోధం ఉన్నా, సాక్షుల సాక్ష్యంలో దోషం ఉన్నా, కారాగారరక్షకులనుండి తప్పించుకొని పారిపోయినా ఆ అభియోగం కొట్టివెయ్యాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో, ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో ివాద పద నిబంధాన్ని గూర్చిన మొదటి అధ్యాయం, ప్రారంభంనుంచి యాభై ఎనిిదవ అధ్యాయం సమాప్తం.

అథ ద్వితీయోఽధ్యాయః ఏకోనషష్టితమం ప్రకరణం - ివాహసంయుక్తం - ివాహధర్మః స్త్రీధనకల్పః, ఆధివేదనికమ్ (భార్య ఉండగా పురుషుడు మరొకివాహం చేసికొనడం ఆధివేదనికం)

మూ. 1. ివాహపూర్వో వ్యవహారః, 2. కన్యాదానం కన్యామలంకృత్య బ్రాహ్మో ివాహః, 3. సహధర్మచర్యా ప్రాజాపత్యః, 4. గోిథునాదానాదార్షః, 5. అన్తర్వేద్యామృత్విజే దానాత్ దైవః. 6. ిథఃసమవాయత్ గాన్ధర్వః, 7. శుల్కాదానాదాసురః. 8. ప్రసహ్యాదానాద్రాక్షాసః. 9. సుప్తాదానాత్ పైశాచః. 10. పితృప్రమాణాః చత్వారః పూర్వే ధర్మ్యాః. మాతాపితృప్రమాణాః శేషాః. తౌ హి శుల్కహరౌ దుహితుః. అన్యతరాభావే అన్యతరో వా. 11. ద్వితీయం శుల్కం స్త్రీ హరేత. సర్వేషాం ప్రీత్యారోపణ మప్రతిషిద్ధమ్.

వ్యా. 1. అన్ని వ్యవహారాలు (లావాదేిలు) ివాహంతోనే ప్రారంభం అవుతాయి. 2. కన్యని అలంకరించి వరునికి ఇవ్వడం 'బ్రాహ్మంివాహం'. 3. ఇద్దరూ కలిసి ధర్మం ఆచరించండి అని చెప్పి కన్యను ఇస్తే అది 'ప్రాజాపత్యంివాహం', 4. వరునినుంచి గోిథునం (ఆవు, ఎద్దు) తీసికొని కన్యనిస్తే అది 'ఆర్షంివాహం' , 5. యజ్ఞవేది దగ్గర ఋత్విక్కుకి కన్యను ఇస్తే అది 'దైవంివాహం', 6. స్త్రీ పురుషులు ఒండొరుల ఒప్పందంతో చేసికొన్న ివాహం 'గాంధర్వంివాహం', 7. వరుని దగ్గరనుంచి శుల్కం తీసికొని కన్యనిస్తే అది 'ఆసురంివాహం', 8. బలాత్కరించిన కన్యను హరించి తీసికొనిపోతే అది "రాక్షసంివాహం", 9. నిద్రపోతూన్న కన్యను తీసికొనిపోతే 'పైశాచంివాహం'.



10. మొదటి నాలుగు ిధాల ివాహాలు తండ్రి అనుమతితో జరిగితే ధర్మసమ్మతమైని. ిగిలిని తల్లిదండ్రులిద్దరి అనుమతితో జరిగితే ధర్మసంమతమైని. ఎందువల్ల ననగా కుమార్తెకు వాళ్లిద్దరే శుల్కం తీసుకుంటారు. వాళ్లిద్దరిలో ఒకరు లేకపోతే ఉన్నవారు తీసుకుంటారు.

11. ద్వితీయశుల్కం, అనగా వరునితో నిర్ణయించినది కాక ప్రీతివశంచేత ఇచ్చిన శుల్కం, స్త్రీయే (కన్యయే) తీసుకోవాలి. కేవలం వరుడే కాదు వరబంధువులు మొదలైనవాళ్లు అందరూ కూడ ప్రీతిపూర్వకంగా భూషణాదులు కన్యకు ఇవ్వడంలో దోషం ఏిు లేదు. అది కన్యకే చెందుతుంది అని అర్థం.

మూ. 1. వృత్తిః ఆబన్ధ్యం వాస్త్రీధనమ్, పరద్విసాహస్రా స్థాప్యా వృత్తిః. ఆబన్ధ్యానియమః.

2. తదాత్మపుత్రస్నుషాభర్మణి ప్రవాసాప్రతిిధానే చ భార్యాయా భోక్తుమదోషః. ప్రతిరోధకవ్యాధిదుర్భిక్షభయప్రతీకారే ధర్మకార్యే చ పత్యుః. సంభూయ వా దమ్పత్యోర్మిథునం ప్రజాతయోస్త్రివర్షోపభుక్తం చ ధర్మిష్ఠేషు ివాహేషు నానుయుఞ్జీత. గాన్ధర్వాసురోపభుక్తం సవృద్ధికముభయం దాప్యేత. రాక్షసపైశాచోపభుక్తం స్తేయం దద్యాత్. ఇతి ివాహధర్మః.

వ్యా. 1. స్త్రీయొక్క వృత్తికోసం ఏర్పరచిన భూిు ధనం మొదలైని, ఆమెకు బంధువు లిచ్చిన అలంకారాదికమూ ఈ రెండూ స్త్రీధనం. ఆమెకు జీవనోపాధినిిత్తం రెండువేల పణాలు (కాంగ్లే) (రెండువేల కార్షాపణాలు గ.శా.) ిుంచకుండా ధనం ఏర్పరచాలి. ఆబన్ధ్యం అనగా అలంకారాదుల ిషయంలో ఇంత అని నియమం లేదు.

2. భార్య (స్త్రీ) తనయొక్క పుత్రులయొక్క కోడళ్లయొక్క పోషణం నిిత్తం, ప్రవాసం వెళ్లిన భర్త జీవనానికి తగిన ఏర్పాట్లు చేయనప్పుడు ఆ స్త్రీధనాన్ని ఖర్చుపెట్టినా తప్పులేదు. అట్లే భర్త దొంగలు, వ్యాధి, దుర్భిక్షం, ఇతర భయాలు ిటికి ప్రతిక్రియ చేయడంకొరకు గాని, ధర్మకార్యాలకు గాని స్త్రీధనాన్ని ఖర్చు పెట్టినా తప్పులేదు.

సంతానం కలిగిన తరవాత దంపతులిద్దరూ ఆ ధనాన్ని కలిసి అనుభించినా తప్పులేదు. అట్లే పూర్తిగా ధర్మసంమతమైన బ్రాహ్మ-ప్రాజాపత్య-ఆర్ష-దైవివాహాలు చేసికొన్న దంపతులు మూడు సంవత్సరాల పాటు ఆ స్త్రీ ధనం అనుభించినా స్త్రీ భర్తను తిరిగి ఇమ్మని అడగకూడదు (కాంగ్లే). (ధర్మిష్ఠివాహాలు చేసికొన్న దంపతులు పిల్లలు పుట్టిన తరవాత మూడు సంవత్సరాలు అనుభించినా అని గ.శా.)

గాంధర్వాసురివాహాలు చేసికొన్నవాళ్లు ఆ ధనం అనుభిస్తే భర్త దానిని వడ్డీతో సహా స్త్రీకి తిరిగి ఇచ్చివేయాలి. రాక్షస-పైశాచిివాహాలు చేసికొన్నవాళ్లు అనుభిస్తే దొంగ సొమ్మును దండంతో కలిపి ఇచ్చినట్లు స్త్రీకి ఇచ్చివేయాలి. ఇది ివాహధర్మం.

మూ. మృతేభర్తరి ధర్మకామా తదానీమేవావస్థాప్యాభరణం శుల్కశేషం చ లభేత. లబ్ధ్వా వా ిన్దమానా సవృద్ధికముభయం దాప్యేత. కుటుమ్బకామా తు శ్వశురపతిదత్తం నివేశకాలే లభేత. నివేశకాలం హి దీర్ఘప్రవాసే వ్యాఖ్యాస్యామః.

2. శ్వశురప్రాతిలోమ్యేన వా నిిష్టా శ్వశురప్రతిదత్తం జీయేత. జ్ఞాతిహస్తాదభిమృష్టాయా జ్ఞాతయో యథాగృహీతం దద్యుః.


3. న్యాయోపగతాయాః ప్రతిపత్తా స్త్రీధనం గోపాయేత్. 4. పతిదాయం ందమానా జీయేత. ధర్మకామా భుఞ్జీత. 5. పుత్రవతీ ందమానా స్త్రీధనం జీయేత. తత్తు స్త్రీధనం పుత్రా హరేయుః. 6. పుత్రభరణార్థం వా ందమానా పుత్రార్థం స్వాతీకుర్యాత్.

వ్యా. 1. భర్త మరణించినప్పుడు ధర్మాచరణమునందు అభిలాష గల స్త్రీకి వెంటనే ఆమె వృత్తికోసం ఉంచిన ధనాన్నీ, ఆభరణాలనూ, అనుభంచగా ుగిలిన శుల్కాన్నీ ఇచ్చివేయాలి. ఇవన్నీ తీసుకొన్న తరవాత ఆమె మళ్లీ వాహం చేసుకున్నట్లయితే ఆమె చేత ఆ రెండు ధాలైన ధనాలూ కూడ వడ్డీతో సహా తిరిగి ఇప్పించివేయాలి. కుటుంబం (సంతానం) కావాలని కోరిక గల స్త్రీ మళ్లీ వాహం చేసుకున్నట్లయితే (కాంగ్లే) (దేవరాదులవల్ల నియోగం చేత పుత్రులను కనినట్లయితే గ.శా.) నివేశకాలంలో, పూర్వం శ్వశురుడు (మామ) (మరణించిన) భర్త ఇచ్చిన ధనాన్ని మళ్లీ పొందాలి. (నివేశకాలం) అనగా ఏమో దీర్ఘప్రవాసాన్ని గూర్చి చెప్పే సందర్భంలో వరిస్తాం.

2. శ్వశురుని అంగీకారం లేకుండా మరొక వాహం చేసికొన్న స్త్రీ శ్వశురుని నుండి మరణించిన భర్తనుండీ లభించిన ధనం శ్వశురునికి ఇచ్చివేయాలి. బంధువులనుండి బలాత్కారంగా తీసుకొనిపోయిన స్త్రీయొక్క, ఆ ధంగా వెళ్లిపోయి మరొక వాహం చేసికొన్న స్త్రీ యొక్క, కొత్త బంధువులు (రెండవ భర్త మొదలైనవాళ్లు) పూర్వవాహంలో శ్వశుర-భర్తలనుండి లభించిన ధనం తిరిగి వాళ్లకి ఇచ్చివేయాలి.

3. స్త్రీ న్యాయసంమతంగా (మరది మొదలైనవాళ్లని గ.శా.) వాహ మాడితే ఆమెను స్వీకరించినవాడు ఆమె ధనాన్ని జాగర్తగా రక్షించాలి; (తాను అనుభంచగూడదు), 4. రెండవ వాహం చేసికొన్న స్త్రీచేత భర్త ద్వారా లభించిన ఆస్తిని తిరిగి శ్వశురకులానికి ఇప్పించివేయాలి. ధర్మం ఆచరించాలనే కోరికతో మళ్లీ వాహం చేసికొనని స్త్రీ ఆ ఆస్తిని అనుభంచవచ్చును. 5. పుత్రులు కలిగిన తరవాత కూడ ద్వితీయ వాహం చేసికొన్న స్త్రీనుంచి స్త్రీధనాన్ని తీసివేసికోవాలి. ఆ స్త్రీధనం (ప్రథమ భర్త వల్ల పుట్టిన) పుత్రులకు చెందుతుంది. 6. పుత్రుల్ని పోషించుకొనడం కోసం మళ్లీ వాహం చేసుకొన్న స్త్రీ తన స్త్రీ ధనాన్ని వృద్ధి పొందించాలి.

173



మూ. 1. బహు పురుష ప్రజాతానాం పుత్రాణాం యథాపితృదత్తం స్త్రీధనమవస్థాపయేత్.

2. కామకారణీయమపి స్త్రీధనం ందమానా పుత్రసంస్థం కుర్యాత్.

3. అపుత్రా పతిశయనం పాలయన్తీ గురుసంపే స్త్రీధనం ఆ ఆయుఃక్షయత్ భుఞ్జీత. ఆపదర్థం హి స్త్రీధనమ్, ఊర్ధ్వం దాయాదం గచ్ఛేత్.

4. జీవతి భర్తరి మృతాయాః పుత్రా దుహితరశ్చ స్త్రీధనం భజేరన్. అపుత్రాయాః దుహితరః. తదభావే భర్తా, శుల్కమన్వాధేయమన్యద్వా బన్ధుభిర్దత్తం బాన్ధవా హరేయుః ఇతి స్త్రీధనకల్పః.

5. వర్షాణ్యష్టావప్రజాయమానామ్ అపుత్రాం వన్ధ్యాం చాకాఙ్క్షేత్ర; దశ న్దుమ్; ద్వాదశ కన్యాప్రసనీమ్.

6. తతః పుత్రార్థీ ద్వితీయాం న్దేత. తస్యాతిక్రమే శుల్కం స్త్రీధనమర్ధం చాధివేదనికం దద్యాత్. చతుర్వింశతిపణపరం చ దణ్డమ్.

వ్యా. 1. చాలమంది పురుషులవల్ల పుట్టిన పుత్రులలో ఏ పుత్రులు ఏ పురుషుని వల్ల పుట్టారో ఆ పురుషుల ద్వారా లభించిన స్త్రీధనం ఆ పుత్రులకు ఇవ్వాలి.


2. మరొక పురుషుణ్ణి ివాహమాడే స్త్రీ తన ఇష్టం ప్రకారం ినియోగించదగిన స్త్రీ ధనాన్ని కూడా పుత్రులకు ఇవ్వాలి.

3. (పతి మరణించిన) పుత్రులు లేని స్త్రీ పతిశయనాన్ని పాలిస్తూ (పతివ్రతగా) ఉంటూ పెద్దవాళ్ల దగ్గర (అత్త-మామ-మొదలైన వాళ్ల వద్ద) ఉంటూ జీించి నంతవరకు స్త్రీధనాన్ని అనుభించవచ్చును. స్త్రీధనం అనేది ఆపత్సమయాలలో ఉపయోగించడానికే కదా? ఆమె అనంతరం ఆ ధనం దాయాదులకు చెందుతుంది.

4. భర్త జీించి ఉండగా మరణించిన స్త్రీయొక్క ధనాన్ని పుత్రులు, పుత్రికలు పంచుకోవాలి. పుత్రులు లేనిదైతే కుమార్తెలు పంచుకోవాలి. వాళ్లూ లేకపోతే భర్త తీసికోవాలి. భర్తకంటె ముందుగా స్త్రీ మరణించినట్లయితే ివాహ సమయంలో ఇచ్చిన శుల్కాన్నీ, ఆమె తండ్రి ఇంటినుండి తెచ్చుకొన్న ధనాన్నీ ఇతరబాంధవులు ఆమెకు ఇచ్చిన ధనాన్నీ ఆమె బంధువులు (తండ్రి కుటుంబానికి చెందిన వాళ్లు) తీసికోవాలి. ఇంతవరకు స్త్రీధనానికి సంబంధించిన ిషయం చెప్పబడింది.

5. పురుషుడు తన భార్య సంతానం కననిదైనా (కాంగ్లే) (ఒక బిడ్డను కని తిరిగి మరొక బిడ్డను కనకపోయినా) గ.శా.). పుత్రులు లేనిదైనా, గొడ్రాలైనా ఎనిిది సంవత్సరాలు నిరీక్షించాలి. బిందువును (అనగా పుట్టిన పిల్ల లందరూ చచ్చిపోతూన్న స్త్రీని) పది సంవత్సరాలు నిరీక్షించాలి. ఆడపిల్లలను మాత్రమే కనే స్త్రీని పన్నెండు సంవత్సరాలు నిరీక్షించాలి.





6. పుత్రులు కావాలనుకొనేవాడు ఆ కాలం దాటిన తరువాత రెండవ భార్యను ివాహం చేసుకొనవచ్చును. పైన చెప్పిన కాలాన్ని అతిక్రించి నట్లయితే అనగా ముందుగానే రెండవ ివాహం చేసుకుంటే, అతడు శుల్కమూ, స్త్రీధనమూ, అధివేదనం (రెండవ ివాహం) చేసుకున్నందుకు ఆ స్త్రీ ధనంతో పాటు దానిలో సగమూ ఆమెకు ఇవ్వాలి. (గరిష్ఠప్రమాణంగా) ఇరవైనాలుగు పణాల వరకు దండం రాజుకు చెల్లించాలి.

మూ. 1. శుల్కం, స్త్రీ ధనమ్, అశుల్కస్త్రీధనాయాః తత్ప్రమాణమాధివేదనికమ్, అనురూపాం చ వృత్తిం దత్త్వా బహ్వీరపి ిన్దేత. పుత్రార్థా హి స్త్రియః

2. తీర్థసమవాయే చాసాం యథాివాహం పూర్వోఢాం జీవత్పుత్రకాం వా పూర్వం గచ్ఛేత్.

3. తీర్థగూహనాగమనే షణ్ణవతిర్దణ్డః. పుత్రవతీం ధర్మకామాం, వన్ధ్యాం, బిన్దుం, నీరజస్కాం వా నాకామాముపేయాత్; న చాకామః పురుషః కుష్ఠినీమున్మత్తాం వా గచ్ఛేత్. స్త్రీ తు పుత్రార్థమేవంభూతం వోపగచ్ఛేత్.

వ్యా. 1. శుల్కం స్త్రీధనమూ లేని పూర్వం ివాహం చేసికొన్న స్త్రీకి శుల్కము, స్త్రీధనమూ అంతే ప్రమాణం గల ఆధివేదనికమూ (పునర్వివాహం చేసుకొంటున్న పురుషుడు పూర్వం ఉన్న భార్యకు ఇవ్వవలసిన ధనం

ఆధివేదనికం), తగిన వృత్తినీ ఇచ్చి చాలామంది స్త్రీలను కూడ ివాహ మాడవచ్చును. ఎందువల్ల ననగా స్త్రీల ముఖ్యప్రయోజనం పుత్రసంతానం కనడమే కదా?

2. స్త్రీల ఋతుకాలం ఒకే సమయంలో వచ్చినప్పుడు ివాహక్రమానుసారం పూర్వం ివాహం చేసుకొన్న భార్యను గాని, పుత్రులు జీంచి ఉన్న భార్యను గాని ముందు కలవాలి.

3. ఋతుకాలాన్ని దాచినా, భర్తను చేరకపోయినా స్త్రీకి తొంబైఆరు పణాల దండం ిధించాలి. కామంలేని పుత్రవతి యైన భార్యను గాని, వ్రతాదులు ఆచరిస్తూన్న గొడ్రాలిని గాని బిందువును గాని, రజస్సు ఆగిపోయిన దానిని గాని కలవగూడదు. ఇష్టం లేని పురుషుడు కుష్ఠరోగం గల దానిని గాని, ఉన్మత్తురాలిని గాని కలవగూడదు. స్త్రీ మాత్రం ఈ ిధమైన భర్తను కూడా పుత్రులను కనడంకోసం కలిస్తే కలియవచ్చును.

శ్లో. నీచత్వం పరదేశం వా ప్రస్థితో రాజకిల్బిషీ,
ప్రాణాభిహన్తా పతితస్త్యాజ్యః క్లీబోఽపి వా పతిః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే ద్వితీయోఽధ్యాయః,
ివాహసంయుక్తే ివాహధర్మః, స్త్రీధనకల్పః, ఆధివేదనికమ్, ఆదితః ఏకోనషష్టితమః.

వ్యా. ఒక స్త్రీ, తన భర్త నీచత్వాన్ని పొందినా, పరదేశానికి వెళ్లిపోయినా, రాజద్రోహం చేసినా, తన ప్రాణాలకి ముప్పు తెచ్చేవాడయినా, మహాపాతకాదులు చేసి పతితుడైనా, నపుంసకుడైనా వానిని ిడిచివెయ్యాలి.

"బాలానందిని"అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో "ివాహసంయుక్తంలో ివాహధర్మం. స్త్రీధనకల్పం, ఆధివేదనికం" అనే ద్వితీయాధ్యాయం, ప్రారంభంనుంచి యాభైతొ్మదవ అధ్యాయం సమాప్తం.

అథ తృతీయోఽధ్యాయః
ఏకోనషష్టితమం ప్రకరణమ్, ివహసంయుక్తమ్ -
శుశ్రూషాభర్మపారుష్యద్వేషాతిచారోపకారవ్యవహారప్రతిషేధాశ్చ.

మూ. 1. ద్వాదశవర్షా స్త్రీ ప్రాప్తవ్యవహారా భవతి. షోడశవర్షః పుమాన్. అత ఊర్ధ్వమ్ అశుశ్రూషాయాం ద్వాదశపణః స్త్రియా దణ్డః పుంసో ద్విగుణః.

2. భర్మణ్యాయామనిర్దిష్టకాలాయాం గ్రాసాచ్ఛాదనం వాధికం యథాపురుషపరివాపం సంశేషం దద్యాత్. నిర్దిష్టకాలాయాం తదేవ సంఖ్యాయ బన్ధం చ దద్యాత్. శుల్కస్త్రీధనాధివేదనికానామ్ అనాదానే చ.

3. శ్వశురకులప్రంష్టాయాం ిభక్తాయాం వా నాభియోజ్యః పతిః ఇతి భర్మ.


వ్యా. 1. పన్నెండు సంవత్సరాల వయస్సు నిండిన స్త్రీ, పదహారు సంవత్సరాల వయస్సునిండిన పురుషుడు ప్రాప్తవ్యవహారులు, అనగా వ్యవహారయోగ్యులు (మేజరిటీ వచ్చినవాళ్లు) అవుతారు. అటుపైన అనగా (మేజరిటీ వచ్చిన తరవాత) శుశ్రూష, అనగా గృహస్థులు చేయవలసిన కర్తవ్యాలు, చేయని స్త్రీకి పన్నెండు పణాల దండం; పురుషునికి రెట్టింపు (ఇరవైనాలుగు పణాల దండం).

2. భర్మణ్యం (భరణం maintenance) ఇంతకాలానికి ఇంత అని నిర్ణయించనప్పుడు భర్త తనను ిడిచివేసిన భార్యకు ఆహారం, వస్త్రం మొదలైనం కుటుంబంలో ఉన్న ఇతర సభ్యులను అనగా ప్రతికుటుంబసభ్యునిఁద ఎంత ఖర్చు అవుతుంది అనే ిషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇవ్వాలి. గ్రాసాచ్ఛాదనాదికం కంటె అధికంగా కూడ మంచిం ఇవ్వవచ్చు. ఈ కాలానికి ఇంత అని నిర్ణయించినట్లయితే గ్రాసాచ్ఛాదనాదికం ఆ లెక్క ప్రకారమే ఆ యా

కాలాలలో (Installments , వాయిదాల◌ీద) ఇవ్వాలి. బంధం కూడా ఇవ్వాలి. అనగా ఆమె ఇచ్చినదానికి అంగీకరించకపోతే ఇవ్వవలసిన ధనంలో ఐదవ భాగాన్ని లేదా పదవభాగాన్ని కూడా అధికంగా ఇవ్వాలి. ఆమెకు శుల్కం, స్త్రీధనం, ఆధివేదనికం (ఇతడు మరొక ◌ివాహం చేసుకొన్నందుకు ఇచ్చిన కొంతధనం (compensation) ఇవ్వకపోయినా కూడ ఆమెకు ఈ ◌ిధంగానే ఇవ్వాలి.

3. ఆమె (తనను ◌ిడచి) (ఆమె) మామగారి ఇంట ఉన్నా, ఆస్తి పంచుకొని వెళ్లిపోయినా భర్త◌ీద అభియోగం తీసికొనిరాకూడదు. ఇది భర్మకు (భరణానికి) సంబంధించిన ◌ిషయం.

175



మూ. 1. నష్టే! ◌ినష్టే! న్యఙ్గే! అపితృకే! అమాతృకే! ఇత్యనిర్దేశేన ◌ినయగ్రాహణమ్, వేణుదలరజ్జుహస్తానామ్ అన్యతమేన వా పృష్ఠే త్రిరాఘాతః. తస్యాతిక్రమే వాగ్దణ్డపరుష్యదణ్డాభ్యామర్ధదణ్డాః.

2. తదేవ స్త్రియా భర్తరి ప్రసిద్ధదోషాయాః. ఈర్ష్యయా బాహ్య◌ిహారేషు ద్వారేషు అత్యయో యథానిర్దిష్టః. ఇతి పారుష్యమ్.

3. భర్తారం ద్విషతీ స్త్రీ సప్తార్తవాన్యమణ్డయమానా తదానీమేవ స్థాప్యాభరణం నిధాయ భర్తారమ్ అన్యయా సహ యానమనుశయీత.

4. భిక్షుక్యన్వాధిజ్ఞాతికులానామ్ అన్యతమే వా భర్తాద్విషన్ స్త్రియమ్ ఏకామ్ అనుశయీత.

వ్యా. 1. “నష్టురాలా! ◌ినష్టురాలా! ◌ికృతశరీరం కలదానా! తండ్రి లేనిదానా! తల్లి లేనిదానా!” ఇత్యాది ◌ిధంగా తిట్లు తిట్టకుండా భార్యకు ◌ినయం నేర్పాలి. ◌ినకపోతే వెదురుబద్ద, త్రాడు, చెయ్యి ◌ిటిలో ఏదో ఒకదానిచేత ఆమె ◌ీపు◌ీద మూడుసార్లు కొట్టాలి. ఈ ◌ిధంగా కాక మరొక ◌ిధంగా ఆమెకు ◌ినయం నేర్పడానికి ప్రయత్నిస్తే వాక్పారుష్య దండపారుష్యాలకు ◌ిధించే దండంలో సగం దండం అతనికి ◌ిధించాలి.

2. భర్త ◌ిషయంలో చెడ్డగా ప్రవర్తిస్తున్నట్లు ప్రసిద్ధురాలైన స్త్రీకి కూడ అదే దండం ◌ిధించాలి. కోపంతో ఇంటిబైట స్వేచ్ఛగా ◌ిహరిస్తూన్న స్త్రీకి భర్త మరొక స్త్రీతో సంబంధం పెట్టుకున్నా అంగీకరించాలి.

4. స్త్రీయందు ద్వేషం గల భర్త ఆమె ఒంటరిగా బౌద్ధసంన్యాసిని ఇంట్లో గాని, అన్వాధి (ఆమె స్త్రీధనం రక్షించేవాని ఇంటి) ఇంట్లో గాని, ఆమె పుట్టింట గాని ఉండడానికి అనుమతించాలి.

మూ. 1. దృష్టలిఙ్గేమైథునాపహారే సవర్ణాపసర్పోపగమే వా ◌ిథ్యావాదీ ద్వాదశపణం దద్యాత్.

2. అమోక్షా ్య భర్తురకామస్య ద్విషతీ భార్యా భార్యాయా శ్చ భర్తా. పరస్పరం ద్వేషాన్మోక్షః.

3. స్త్రీ◌ిప్రకారాద్వా పురుషశ్చేన్మోక్ష◌ిచ్ఛేత్ యథాగృహీతమస్మై దద్యాత్. పురుష◌ిప్రకారాద్వా స్త్రీ చేన్మోక్ష◌ిచ్ఛేత్ నాస్యై యథాగృహీతం దద్యాత్. అమోక్షో ధర్మ◌ివాహానామ్. ఇతి ద్వేషః.

వ్యా. 1. పరస్త్రీతో సంగమం చేసినట్లు ఆధారాలు ఉన్నా కూడ చేయనట్లు అసత్యం పలికేవాడు, ఒక సవర్ణస్త్రీకి దూతి మొదలైనవాళ్లచేత రహస్యంగా తనను కలవవలిసింది అని వార్త పంపినవాడు పన్నెండు పణాల దండం చెల్లించాలి.

2. భర్త దాంపత్యఁచ్ఛేదానికి అంగీకరించనప్పుడు ఆ భర్తను ద్వేషిస్తున్నా స్త్రీకి

మోక్షం (దాంపత్యచ్ఛేదానుజ్ఞ) ఇవ్వకూడదు. అదే ఁధంగా భర్త స్త్రీని ద్వేషిస్తున్నా భార్య మోక్షానికి అంగీకరించనప్పుడు కూడ వాళ్లకు మోక్షం అనుమతించకూడదు. మోక్షం కావాలని ఇద్దరూ అంగీకరిస్తేనే అనుమతించాలి.

3. స్త్రీయందు దోషం ఉండడంవల్ల పురుషుడు మోక్షం కోరితే అతడు ఆమె నుంచి తీసుకొన్న ధనాదికం అంతా ఆమెకు తిరిగి ఇచ్చివేయాలి. పురుషుని దోషంవల్ల స్త్రీ మోక్షం కోరితే అతడు ఆమెనుండి తీసుకొన్నదానిని ఇవ్వవలసిన పని లేదు. ఈ ఁడాకులు ఇవ్వడం అనేది బ్రాహ్మం మొదలైన నాలుగు ధర్మఁవాహాలలో ఉండదు. ఆసురాదిఁవాహాలు చేసుకొన్నవాళ్లు మాత్రమే ఇలా ఁడిపోవచ్చును. ఇది ద్వేషాన్ని గూర్చిన నియమం.

మూ. 1. ప్రతిషిద్ధా స్త్రీ దర్పమద్యక్రీడాయాం త్రిపణం దణ్డం దద్యాత్. దివాస్త్రీప్రేక్షాఁహారగమనే షట్పణో దణ్డః, పురుషప్రేక్షాఁహారగమనే ద్వాదశపణః, రాత్రౌ నిష్కాసనే ద్విగుణః.

2. సుప్తమత్తప్రవ్రజనే భర్తురదానే చ ద్వారస్య ద్వాదశపణః. రాత్రౌ నిష్కాసనే ద్విగుణః.

3. స్త్రీపుంసయోర్మైథునార్థే అనఙ్గచేష్టాయాం రహోశ్లీలసంభాషాయాం వా చతుర్వింశతిపణః స్త్రియా దణ్డః, పుంసో ద్విగుణః.

4. కేశనీఁదన్తనఖావలమ్బనేషు పూర్వః సాహసదణ్డః, పుంసో ద్విగుణః.


5. శఙ్కితస్థానే సంభాషాయాం చ పణస్థానే శిఫాదణ్డః. స్త్రీణాం గ్రామమధ్యే చణ్డాలః పక్షాన్తరే పఞ్చశిఫా దద్యాత్ పణికం వా ప్రహారం మోక్షయేత్. ఇత్యతిచారః.

వ్యా. 1. ఎవరైనా స్త్రీ భర్త వల దన్నా కూడ దర్పమద్యక్రీడయందు (దర్పక్రీడ అనగా దర్పంతో చేసే ఆట, మద్యపానక్రీడ-గ.శా. దర్పంతో మద్యక్రీడ-కాంగ్లే) ప్రవర్తిస్తే మూడు పణాలు జుర్మానా చెల్లించాలి. పగలు స్త్రీలు చేసే నాటకాది ప్రదర్శనలకు గాని, ఉద్యానాదిఁహారాదులకు కాని వెడితే ఆరు పణాల దండం. పురుషులు చేసే ప్రేక్ష (నాటకాదిప్రదర్శన)కు గాని, పురుషులతో ఁహారానికి ( -. -) గాని వెడితే పన్నెండు పణాల దండం. ఈ పనులు రాత్రి చేస్తే రెట్టింపు దండం. (స్త్రీ ప్రేక్షాదులకు రాత్రి వెడితే పన్నెండు పణాలు, పురుషప్రేక్షాదులకు రాత్రి వెడితే ఇరవైనాలుగు పణాలు దండం).

2. భర్త నిద్రపోతున్నప్పుడు, మత్తులో ఉన్నప్పుడూ స్త్రీ ఇంటినుంచి బైటకు వెళ్లినా, భర్తవచ్చినప్పుడు తలుపు తీయకపోయినా పన్నెండు పణాల దండం. రాత్రి భర్తను ఇంట్లోనికి రాకుండా చేస్తే, లేదా బైటకు గెంటివేస్తే, ఇరవై పణాల దండం.

3. స్త్రీ పురుషులు జుట్టు, వస్త్రబంధం స్పృశించినా, రహస్యంగా అశ్లీలమైన మాటలు మాటలాడినా స్త్రీకి ఇరవైనాలుగు పణాల దండం, పురుషునికి నలభైఎనిఁది పణాల దండం.

4. స్త్రీ పురుషుని జుట్టు, వస్త్రబంధం స్పృశించినా, దంతక్షతనఖక్షతాలు చేసినా ఆమెకు పూర్వసాహసదండం ఁధించాలి. పురుషుడు స్త్రీని ఆ ఁధంగా చేస్తే దానికి రెట్టింపు, అనగా ఐదు వందల పణాల దండం ఁధించాలి.



5. సందేహించవలసిన స్థానంలో మాటలాడినట్లయితే పణాలు జుర్మానా వేయడానికి బదులు కొరడా దెబ్బల దండం ిధించాలి. గ్రామమధ్యంలో అందరూ చూస్తుండగా, ఆ పనికోసం నియుక్తుడైన చండాలుడు స్త్రీలకు శరీరపార్శ్వభాగాలలో ఐదు కొరడా దెబ్బలు కొట్టాలి. లేదా పణరూపంలో దండం చెల్లిస్తే ఈ కొరడా దెబ్బల ినహాయింపు పొందవచ్చును. ఇది అతిచారానికి (వ్యభిచారానికి) సంబంధించిన ిషయం.

మూ. 1. ప్రతిషిద్ధయోః స్త్రీపుంసయోః అన్యోన్యోపకారే క్షుద్రక ద్రవ్యాణాం ద్వాదశపణో దణ్డః, స్థూలద్రవ్యాణాం చతుర్వింశతిపణః, హిరణ్య సువర్ణయోః చతుష్పఞ్చాశత్పణః స్త్రియాః. దణ్డః పుంసో ద్విగుణః త ఏవ అగమ్యయోః అర్ధదణ్డాః.

2. తథా ప్రతిషిద్ధపురుషవ్యవహారేషు చ. ఇతి ప్రతిషేధః.

వ్యా. 1. ఏ స్త్రీ పురుషుల మధ్య వ్యవహారం నిషిద్ధమో వాళ్లిద్దరూ చిన్న చిన్న వస్తువులు పరస్పరమూ పారితోషకంగా ఇచ్చిపుచ్చుకొనడాలు చేసినట్లయితే పన్నెండు పణాలు దండం; పెద్ద వస్తువు లయితే ఇరవైనాలుగు పణాల దండం; ధనం (హిరణ్యం) బంగారం మొదలైనవైతే యాభైనాలుగు పణాల దండం. ఈ దండం స్త్రీకి. పురుషుని కయితే రెట్టింపు దండం. అగమ్యులైన (లైంగిక సంబంధం ఉండకూడని) స్త్రీపురుషుల మధ్య ఇలాంటి వ్యవహారం జరిగితే పైన చెప్పిన దండంలో సగం దండం ిధించాలి.


2. పరస్పరమూ ఇలాంటి వ్యవహారం చేసికొనకూడదని నిషేధించబడిన ఇద్దరు పురుషులు ఈ ిధంగా వ్యవహరించినా కూడ ఈ దండం ిధించాలి. ఇది ప్రతిషేధానికి సంబంధించినది.

శ్లో. రాజద్విష్టాతిచారాభ్యామాత్మాపక్రమణేన చ,
స్త్రీధనానీతశుల్కానామస్వామ్యం జాయతే స్త్రియాః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే తృతీయోఽధ్యాయః;
ివాహసంయుక్తే శుశ్రూషాభర్మపరుష్యద్వేషాతిచారోపకారవ్యవహార ప్రతిషేధాశ్చ, ఆదితః పఞ్చషష్టిః.

వ్యా. స్త్రీ రాజద్వేషానికి పాత్రురాలైనా, అతిచారం చేసినా, భర్తను ిడిచి వెళ్లిపోయినా ఆమె స్త్రీధనంపైదా, పుట్టింటినుంచి తీసికొని వచ్చిన ధనాదులపైదా, శుల్కంపైదా ఉన్న హక్కును కోల్పోతుంది.

"బాలానందిని" అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే మూడవ అధికరణంలో, ివాహసంయుక్తానికి సంబంధించిన శుశ్రూష-భర్మ-పారుష్య-ద్వేష-అతిచార- ఉపచార వ్యవహారప్రతిషేధాలను గూర్చిన మూడవ అధ్యాయం, ప్రారంభం నుంచి అరవైయైదవ అధ్యాయం సమాప్తం.



2. ప్రాతివేశిభిక్షుకవైదేహకానామ్ అవకాశభిక్షా పణ్యాదానే ద్వాదశపణో దణ్డః. ప్రతిషిద్ధానాం పూర్వః సాహసదణ్డః. పరగృహాతిగతాయాః చతుర్వింశతిపణః.

3. పరభార్యావకాశదానే శత్యో దణ్డః అన్యత్రాపద్భ్యః. వారణా జ్ఞానయోః నిర్దోషః.

4. పతిప్రకారాత్ పతిజ్ఞాతిసుఖావస్థగ్రాకాన్వాధిభిక్షుకీజ్ఞాతి కులానామ్ అన్యతమపురుషమ్ గన్తుమదోష ఇత్యాచార్యాః.

వ్యా. 1. స్త్రీ భర్త కుటుంబం డిచి లేచిపోతే ఆరు పణాలు దండం ధించాలి. అయితే భర్త అపరాధంచేసినప్పుడు లేచిపోతే దోషం లేదు. వెళ్లవద్దని నిషేధించినా కూడ లేచిపోతే పన్నెండు పణాలు దండం. పొరుగింటివాళ్ల ఇంటికి వెళ్లిపోతే ఆరు పణాలు జుర్మానా.

2. స్త్రీ ఇరుగుపొరుగువాళ్లు ఉండడానికి చోటు ఇచ్చినా, పతితులైన సంన్యాసులకు భిక్ష పెట్టినా, చెడ్డ వర్తకులనుంచి వస్తువులు కొన్నా, పన్నెండు పణాల జుర్మానా(గ.శా.) (ఇరుగుపొరుగువారు ఆమెకు తమ ఇంట్లో చోటు ఇచ్చినా, భిక్షుకులు ఆహారం ఇచ్చినా, వర్తకులు వస్తువులు ఇచ్చినా వాళ్లకు పన్నెండు పణాల జుర్మానా. కాంగ్లే). నిషేధించినా కూడ ఆ స్త్రీ ఆ ధంగా చేస్తే పూర్వసాహసదండం (గ.శా.) నిషేధించినా కూడ ప్రాతివేశికాదులు ఆమెకు ఆశ్రయాదులు ఇస్తే పూర్వసాహసదండం. (కాంగ్లే). స్త్రీ అపరిచితుల ఇళ్లకి వెడితే ఇరవైనాలుగు పణాల జుర్మానా.

3. పరభార్యకు ఆవాసం ఇచ్చినవానికి నూరు పణాలు జుర్మానా. ఆపత్సమయంలో ఆవాసం ఇచ్చినా దోషంలేదు. ఆమెను "మాయింటికి రావద్దు" అని నివారించినా కూడ ఆమె వచ్చినా, తనకు తెలియకుండా వచ్చినా గృహస్తు దోషి కాడు.

4. ఎవరైనా ఒక స్త్రీ, భర్త దుష్టుడవడంవలన, పురుషులు లేని భర్త జ్ఞాతుల ఇంటికీ, సుఖావస్థుని ఇంటికీ, గ్రామపాలకుని ఇంటికీ, అన్వాధి (అనగా స్త్రీ ధనసంరక్షకుని) ఇంటికీ, బౌద్ధసంన్యాసిని ఇంటికీ, పుట్టింటికీ వెళ్లినా కూడ దోషం లేదు అని ఆచార్యులు చెపుతున్నారు (సుఖావస్థుడు అనగా తన వాహం కుదిర్చినవాడు, లేదా సంరక్షుడు).

మూ. 1. సపురుషం వా జ్ఞాతికులమ్. కుతో హి సాధ్వీజనస్య చ్ఛలం; సుఖమేతదవబోద్ధుమ్ ఇతి కౌటిల్యః.

2. ప్రేతవ్యాధివ్యసనగర్భనిత్తమప్రతిషిద్ధమేవ జ్ఞాతికులగమనమ్.

3. తన్నిత్తం వారయతో ద్వాదశపణో దణ్డః. తత్రాపి స్త్రీధనం జీయేత; జ్ఞాతయో వా గూహన్తః శుల్క శేషమ్. ఇతి నిష్పతనమ్.

4. పతికులా న్నిష్పత్య గ్రామాన్తరగమనే ద్వాదశపణో దణ్డః, స్థాప్యాభరణలోపశ్చ. గమ్యేన వా పుంసా సహ ప్రస్థానే చతుర్వింశతిపణః, సర్వధర్మలోపశ్చాన్యత్ర భర్మదానతీర్థగమనాభ్యామ్. పుంసః పూర్వః సాహసదణ్డః తుల్యశ్రేయసః, పాపీయసో మధ్యమః. బన్ధురదణ్డ్యః. ప్రతిషేధే అర్ధదణ్డః.

5. పథివ్యన్తరే గూఢదేశాభిగమనే మైథునార్థేన శఙ్కితప్రతిషిద్ధాభ్యాం వా పథ్యనుసారేణ సంగ్రహణం ద్యాత్.

6. తాలావచరణమత్స్యబన్ధలుబ్ధకగోపాలకశౌణ్డికానామన్యేషాం చ ప్రసృష్టస్త్రీకాణాం పథ్యనుసరణమదోషః. ప్రతిషిద్ధే వా నయతః పుంసః స్త్రియా వా గచ్ఛన్త్యాః త ఏవార్ధదణ్డాః. ఇతి పథ్యనుసరణమ్.

వ్యా. 1. భర్త బంధువుల ఇంటిలోను, పుట్టింటిలోను పురుషులు ఉన్నా కూడ అక్కడికి వెళ్లవచ్చును. సాధ్వులైన (మంచి నడవడిక గల) స్త్రీలు మోసం ఎందుకు చేస్తారు? వాళ్లు ఏమైనా పొరబాట్లు చేసినా వెంటనే తెలిసిపోతుంది కూడ అని కౌటిల్యుడు.

2. ఎవరైనా మరణించినా, వ్యాధిగ్రస్తులైనా, ఆపద వచ్చినా లేదా ప్రసవంకోసమైనా, పుట్టింటికి వెళ్లడంలో దోషం లేదు.


3. ఆ కారణాలచేత వెదుతూన్న స్త్రీని నివారిస్తున్న భర్తకు పన్నెండు పణాల జుర్మానా. అలాంటి సమయాలలో వెళ్లినా కూడ అక్కడ రహస్యంగా ఆగిపోయిన స్త్రీ నుంచి స్త్రీ ధనం రాబట్టాలి. ఆమెను దాచినట్లయితే జ్ఞాతుల నుంచి శేషించిన శుల్కాన్ని లాగికొనాలి. ఇది నిష్పతనానికి (భర్త యొక్క ఇల్లు ిడిచి వెళ్లిపోవడానికి) సంబంధించినది.

4. భర్త గృహం ిడిచి గ్రామాంతరానికి వెళ్లిన స్త్రీకి పన్నెండు పణాల దండం. ఆమెకు సంబంధించిన స్థాప్యం (ఆమె పేర ఉంచిన ధనం Endowment) అలంకారాలు కూడా కోల్పోతుంది. గమ్యుడైన (సంయోగం చేయకూడదనే నిషేధం లేని అనగా సోదరాదిభిన్నుడైన) పురుషునితో కలిసి వెళ్లిపోయినట్లయితే ఇరవైనాలుగు పణాలు దండం. సర్వధర్మాలు కూడా లోపిస్తాయి. అనగా భర్త చేసే యజ్ఞాదులలో పాల్గొనే అధికారం పోతుంది. (గ.శా.) అన్ని హక్కులూ కోల్పోతుంది. (కాంగ్లే).

అయితే తన పోషణకొరకు గాని ఋతుకాలగమనంకొరకు భర్తదగ్గరికి గాని వెళ్లినట్లయితే దోషం లేదు (గ.శా.) ఆమెకు భరణం మాత్రం ఇవ్వాలి, ఋతుకాలసంగమం చెయ్యాలి (కాంగ్లే). ఆమెను తనతో తీసికొని వెళ్లిన పురుషుడు వర్ణాదులలో ఆమెతో సమానుడైనా లేదా అధికుడైనా పూర్వసాహసదండం (250 పణాలు); ఆమెకంటె తక్కువ వాడైతే మధ్యమసాహసదండం (500 పణాలు). కాని ఆ పురుషుడు బంధువైతే అతనికి దండం ఉండదు. భర్త నిరాకరించినా ఆమెను తీసికొనివెడితే మాత్రం బంధువైనా ఆతనికి సగం దండం ిధించాలి.

5. మార్గానికి (రోడ్డుకి) దూరంగా ఉన్న రహస్యప్రదేశానికి వెళ్లినా, శంకించతగిన పురుషునితోను, భర్త నిషేధించిన పురుషునితోను మైథునాభిలాషతో దారిలో కలిసి వెళ్లినా అట్టి స్త్రీకి స్త్రీసంగ్రహణంలో చెప్పబోవు దండం ిధించాలి.

178



6. తాలావచరులు (నటులు), చారణులు (పాటలు పాడుతూ దేశసంచారం చేసేవాళ్లు), పల్లెవాళ్లు, అడవులలో పక్ష్యాదులను పట్టే లుబ్ధకులు, గోపాలకులు, శౌండికులు (కల్లు అమ్మేవాళ్లు) - ిళ్ల స్త్రీలు, అనుజ్ఞ ఇవ్వబడిన తాంబూలిక - మాలాకారాదుల స్త్రీలు, పరపురుషులలో పథ్యనుసరణం (మార్గంలో వెంట వెళ్లడం) చేసినా కూడ దోషం లేదు.

అయితే ఆ స్త్రీలే అయినా, భర్త నిషేధించినా కూడ, వాళ్లను తీసికొని వెళ్లిన పురుషునికీ, వానితో కలిసి వెళ్లిన స్త్రీకి పైన చెప్పిన అర్ధదండాలు ిధించాలి. ఇది పథ్యనుసరణానికి సంబంధించినది.

మూ. 1. హ్రస్వప్రవాసినాం శూద్రవైశ్యక్షత్రియబ్రాహ్మణానాం భార్యాః సంవత్సరోత్తరం కాలమాకాఙ్క్షేరన్ అప్రజాతాః; సంవత్సరాధికం ప్రజాతాః, ప్రతింహితాః ద్విగుణం కాలమ్. అప్రతింహితాః సుఖావస్థాః బిభృయుః; పరం చత్వారి వర్షాణి అష్టౌ వా జ్ఞాతయః. తతో యథాదత్తమాదాయ ప్రముఞ్చేయుః.

2. బ్రాహ్మణమధీయానం దశవర్షాణ్యప్రజాతా, ద్వాదశ ప్రజాతా. రాజపురుషమ్ ఆఆయుఃక్షయాత్ ఆకాఙ్క్షేత. సవర్ణతశ్చ ప్రజాతా నాపవాదం లభేత. కుటుమ్బర్ధిలోపే వా సుఖావస్థైః ంముక్తా యథేష్టం ంన్దేత జీంతార్థమ్ ఆపద్గతా వా.

వ్యా. 1. చిన్న ప్రవాసం ఁద వెళ్లిన శూద్ర - వైశ్య- క్షత్రియ- బ్రాహ్మణుల, పిల్లలు లేని భార్యలు ఒక సంవత్సరం గరిష్ఠకాలం (సంవత్సరోత్తరం = one year maximum ) భర్త రాకకై నిరీక్షించాలి. పిల్లలున్నవాళ్లు సంవత్సరంకంటె అధికకాలం నిరీక్షించాలి. ప్రవాసానికి వెళ్లే ముందు భర్త వాళ్ల జీంకకు ఏర్పాట్లు చేసి ఉన్నట్లయితే రెట్టింపు కాలం నిరీక్షించాలి.

అలాంటి ఏర్పాట్లు ఏఁ చేయని స్త్రీలను (అప్రతింహితాః) సుఖావస్థులు (వాళ్ల ంవాహాలు కుదర్చిన స్త్రీధనరక్షకులైన పెద్దలు) పోషించాలి. అటు తర్వాత నాలుగు లేదా ఎనిఁది సంవత్సరాలు పుట్టింటివారు పోషించాలి. తరవాత వాళ్లు ఎంత ఇస్తే అంత తీసుకొని వాళ్లను ండిచిపెట్టాలి - అనగా భర్తకొరకు నిరీక్షించే అవసరం లేకుండా స్వతంత్రురాళ్లనుగా చెయ్యాలి.

2. ంద్యాధ్యయనంకొరకు ప్రవాసం వెళ్లిన బ్రాహ్మణునికోసం పిల్లలులేని స్త్రీ పది సంవత్సరాలు, పిల్లలున్న స్త్రీ పన్నెండు సంవత్సరాలు నిరీక్షించాలి. ప్రవాసం వెళ్లిన రాజపురుషుడి (రాజకీయోద్యోగస్థుడి) కోసం ఆతని భార్య ఆజీంతాంతం నిరీక్షించాలి. నిరీక్షించవలసిన కాలం నిరీక్షించిన తరవాత సమానవర్ణంవాడైన పురుషునివలన పిల్లలను కన్న స్త్రీ దండించదగినది కాదు. కుటుంబంలో (పుట్టింటిలో గాని భర్త కుటుంబంలో గాని) ధనం తరిగిపోయి, సుఖస్థులచేత కూడ ండవబడిన స్త్రీ, మరొక మార్గం ఏదీ లేకపోయినా (ఆపద్గతా) జీవననిర్వాహంకొరకైనా తన కిష్టం వచ్చిన వానిని ంవాహం చేసుకొనవచ్చును.

మూ. 1. ధర్మంవాహాత్ కుమారీ పరిగ్రహీతారమనాఖ్యాయ ప్రోషితమ్, అశ్రూయమాణం సప్తతీర్థాన్యాకాఙ్క్షేత్ర; సంవత్సరం శ్రూయమాణమ్ ఆఖ్యాయ ప్రోషితమ్. అశ్రూయమాణం

పఞ్చ తీర్థాన్యాకాఙ్క్షేత, దశ శ్రూయమాణమ్, ఏకదేశదత్తశుల్కం త్రీణి తీర్థాని అశ్రూయమాణం, శ్రూయమాణం సప్త తీర్థాన్యాకాఙ్క్షేత. దత్తశుల్కం పఞ్చ తీర్థాని అశ్రూయమాణం, దశ శ్రూయమాణమ్. తతః పరం ధర్మస్థైర్విసృష్టా యథేష్టం ంన్దేత. తీర్థోపరోధో హి ధర్మవధ ఇతి కౌటిల్యః. ఇతి హ్రస్వప్రవాసః.

2. దీర్ఘప్రవాసినః, ప్రవ్రజితస్య, ప్రేతస్య వా భార్యా సప్తతీర్థాన్యా కాఙ్క్షేత; సంవత్సరం ప్రజాతా. తతః పతిసోదర్యం గచ్ఛేత్. బహుషు ప్రత్యాసన్నం, ధార్మికం, భర్మసమర్థం, కనిష్ఠమ్, అభార్యం వా. తదభావేఽప్యసోదర్యం సపిణ్డం కుల్యం వా ఆసన్నమ్. ఏతేషామ్ ఏష ఏవ క్రమః.

వ్యా. 1. బ్రాహ్మాదిధర్మంవాహాలు చేసుకొన్న, కుమారి, అనగా భర్తృసంగమం చేయని యువతి, తనకు చెప్పకుండా దూరప్రవాసానికి వెళ్లిన, ంనపడని (ఎక్కడున్నాడో తెలియని) భర్తకోసం ఏడు ఋతుకాలాలు నిరీక్షించాలి. ంనబడినవానికోసం (ఎక్కడున్నాడో తెలిసిన ట్లయితే వాని కోసం) ఒక సంవత్సరం నిరీక్షించాలి. చెప్పి ప్రవాసం వెళ్లిన, ంనబడని భర్తకోసం ఐదు ఋతువుల కాలాలు నిరీక్షించాలి.

ంనబడుతున్నవానికోసం పది ఋతుకాలాలు నిరీక్షించాలి. శుల్కంలో కొంత భాగం ఇచ్చి ప్రవాసం వెళ్లిన, ంనబడని భర్తకోసం మూడు ఋతుకాలాలు, ంనబడుతున్నవానికోసం ఏడు ఋతుకాలాలు నిరీక్షించాలి. శుల్కం ఇచ్చి

ప్రవాసానికి వెళ్లిన ◌నబడని వానికోసం ఐదు ఋతుకాలాలు, ◌నబడుతున్న వానికోసం పది ఋతుకాలాలు నిరీక్షించాలి.

అటు పైన ధర్మస్థుల (ధర్మాధికారుల) అనుమతి పొంది తన ఇష్టం వచ్చిన వానిని ◌వాహం చేసుకొనవచ్చును, తీర్థోపరోధం (ఋతుకాలాన్ని వ్యర్థం చేయడం) ధర్మవధ అని కౌటిల్యుని అభిప్రాయం. ఇది హ్రస్వప్రవాసం ◌షయం.

2. దీర్ఘప్రవాసం వెళ్లినవాని భార్య, సంన్యాసం తీసుకొన్నవాని భార్య. మరణించినవాని భార్య సంతానం లేనిదైతే ఏడు తీర్థాలు (ఋతుకాలాలు) నిరీక్షించాలి. సంతానవంతురాలు ఒక సంవత్సరం నిరీక్షించాలి. అటుపైన భర్త సోదరుణ్ణి ◌వాహం చేసుకోవాలి. భర్త సోదరులు చాలా మంది ఉంటే భర్తకు దగ్గరి సోదరుణ్ణి, ధార్మికుణ్ణి, తనను భరించే సామర్థ్యం ఉన్నవానిని, లేదా భార్యలేని అందరికంటె చిన్నవానిని ◌వాహం చేసుకోవాలి.

భర్త సోదరు లెవరూ లేకపోతే వాని సవతితమ్ముని లేదా అన్నను, లేదా సపిండుణ్ణి లేదా భర్త కులంలో (వంశంలో) పుట్టినవానిని ◌వాహం చేసుకోవాలి. పైన చెప్పిన వాళ్లలో ఎవళ్లు బాంధవ్యాన్ని పట్టి దగ్గరవాళ్లో వాళ్లను చేసుకోవాలి. ◌ళ్లలో పాటించవలసిన క్రమం ఇదే.


మూ. ఏతానుత్క్రమ్య దాయాదాన్ వేదనే జారకర్మణి,
జారస్త్రీ దాతృవేత్తారః సంప్రాప్తాః సంగ్రహాత్యయమ్.

ఇతి కౌటిలీయే అర్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే చతుర్థో◌ధ్యాయః
◌వాహసంయుక్తే నిష్పతనం, పథ్యనుసరణం, హ్రస్వప్రవాసః దీర్ఘప్రవాసశ్చ- ◌వాహసంయుక్తం సమాప్తమ్ ఆదిత ఏకషష్టితమః.

వ్యా. ఈ దాయాదులను కాదని మరి ఇతరులను ఎవరినైనా ◌వాహం చేసుకొన్నా, వ్యభిచారం చేసినా ఆ జారుడు, స్త్రీ, స్త్రీని జారునికి కూర్చినవాడు, ఆమెను ◌వాహం చేసికొన్నవాడు ◌ళ్లందరూ స్త్రీసంగ్రహణానికి ◌ధించే దండానికి పాత్రులు.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో, ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో, ◌వాహసంయుక్తంలో నిష్పతనం, పథ్యనుసరణం, హ్రస్వప్రవాసం, దీర్ఘప్రవాసం అనే చతుర్థాధ్యాయం సమాప్తం. ప్రారంభంనుంచి అరవైఒకటవ అధ్యాయం సమాప్తం.





అథ పఞ్చమో◌ధ్యాయః
షష్టితమం ప్రకరణమ్. దాయ◌భాగః - తత్ర దాయక్రమః

మూ. 1. అనీశ్వరాః పితృమన్తః స్థితపితృమాతృకాః పుత్రాః. తేషామ్ ఊర్ధ్వం పితృతోదాయ◌భాగః పితృద్రవ్యాణామ్. స్వయమార్జితమ్ అ◌భాజ్యమ్ అన్యత్ర పితృద్రవ్యాదుత్థితేభ్యః.

2. పితృద్రవ్యాద◌భక్తోపగతానాం పుత్రాః పౌత్రా వా ఆచతుర్థా దిత్యంశభాజః. తావద◌చ్ఛిన్నః పిణ్డో భవతి. ◌చ్ఛిన్నపిణ్డాః సర్వే సమం ◌భజేరన్.


3. అపితృద్రవ్యాః ిభక్తపితృద్రవ్యా వా సహజీవన్తః పునర్విభజేరన్. యతశ్చ ఉత్తిష్ఠేత స ద్వ్యంశం లభేత.

వ్యా. 1. తండ్రి గల-తల్లిదండ్రులు జీించి ఉన్న - పుత్రులకు ఆస్తిపైద హక్కులేదు. తండ్రి చనిపోయిన తరవాతనే వాళ్లు తండ్రి ఆస్తులను పంచుకోవాలి. ఆ పుత్రులలో ఎవరైనా స్వయంగా సంపాదించుకొన్న ఆస్తిని పంచగూడదు. అది అతనికి మాత్రమే చెందుతుంది. అయితే తండ్రినుంచి ధనం తీసికొని దాని సహాయంతో ఆ పుత్రుడు ఆస్తి సంపాదించిన ట్లయితే దానిని పుత్రులందరూ పంచుకోవాలి.

2. తండ్రి ద్రవ్యంనుంచి పంచకుండా వచ్చిన వస్తువులలో పుత్రులు, పౌత్రులు, ప్రపౌత్రులు- ఈ ిధంగా నాల్గవతరం వరకు తమ తమ అంశాలను పొందుతారు. అనగా సమష్టి కుటుంబాలలో తండ్రి ఆస్తిని పుత్రులు పంచుకొనకుండా కలిసి ఉండి ఆతని ప్రపౌత్రులకాలంలో పంచుకొనడం జరుగుతే పౌత్రులకు, ప్రపౌత్రులకు వాటా సమంగా కాక వాళ్ల సంఖ్యను పట్టి కొంతభాగమే లభిస్తుంది. పుత్రులకు ఎక్కువ అంశం, అంతకంటె తక్కువ అంశం పౌత్రులకు, అంతకంటె తక్కువ అంశం ప్రపౌత్రులకు లభిస్తుంది అని అర్థం. ఎందువల్ల

ననగా నాల్గవ తరం వరకు పిండచ్ఛేదం ఉండదు. (నాల్గవతరంవాడు శ్రాద్ధాదులలో పితృదేవతలకు పిండం ఇచ్చేటప్పుడు మూడు తరాల వెనకటి వారివరకు, తండ్రికి, తాతకు, ముత్తాతకు ఇస్తాడు. ఐదవ తరం వాడు వచ్చేటప్పటికి నాల్గవతరం వాని ముత్తాతకు పిండం ఉండదు). నాల్గవ తరం తరవాత ఐదవ తరంలోనివాళ్లు ిచ్ఛిన్నపిండులైపోతారు. అనగా ఆ అనేవాడు, ఇ కుమారుడు, ఈ పౌత్రుడు, ఉ ప్రపౌత్రుడు. ఉకి ఆ,ఇ,ఈ లు సపిండులు. ఊ ప్రపౌత్రుని పుత్రుడు. ఊ మొదలైనవాళ్లు ఆ ఆస్తి పంచుకొనవలసివచ్చినపుడు అందరూ సమంగా పంచుకోవాలి.

180



3. తండ్రి ఆస్తి లేనివాళ్లు గాని లేదా తండ్రి ఆస్తి పంచుకొన్నవాళ్లు గాని (సమష్టికుటుంబంగా) కలిసి ఉన్నట్లయితే వాళ్లు మళ్లీ పంచుకోవాలి. ఆ పుత్రులలో ఏ పుత్రుడు ధనం వృద్ధిపొందిస్తాడో అతడు రెండు వాటాలు తీసుకోవాలి.

మూ. 1. ద్రవ్యమపుత్రస్య సోదర్యాః భ్రాతరః సహజీినో వా హరేయుః కన్యాశ్చ.

2. రిక్థం పుత్రవతః పుత్రా దుహితరో వా ధర్మిష్ఠేషు ివాహేషు జాతాః, తదభావే పితా ధరమాణః, పిత్రభావే భ్రాతరో భ్రాతృపుత్రాశ్చ.

3. అపితృకా బహవోఽపి చ భ్రాతరః భ్రాతృపుత్రాశ్చ పితురేకమంశం హరేయుః.

4. సోదర్యాణామనేకపితృకాణాం పితృతో దాయిభాగః.

వ్యా. 1. పుత్రులు లేనివాని ద్రవ్యం ఆతనితో కలిసి ఉన్న సమానోదరులైన సోదరులు, కన్యలు పంచుకోవాలి. (లేదా ఆతని సోదరులు, ఆతనితో కలిసి జీించినవాళ్లు, కన్యలు పంచుకోవాలి. కాంగ్లే).

2. పుత్రులున్నవాడు మరణించినపుడు, ఆతని దాయాన్ని బ్రాహ్మం మొదలైన ధర్మసంమతమైన ివాహాలవల్ల పుట్టిన పుత్రులు, పుత్రులు లేకపోతే కుమార్తెలు, వాళ్లు కూడా లేకపోతే జీించి ఉన్న ఆతని తండ్రి, తండ్రి లేకపోతే సోదరులు, సోదరుల పుత్రులు తీసికోవాలి.

3. తండ్రి ఆస్తి పంచుకోవలసిన సోదరులలో ఒక సోదరుని పుత్రులు చాలా మంది ఉండి పంపకాల సమయానికి వాళ్ల తండ్రి మరణించినప్పుడు, వాళ్లు ఆతనికి రావలసిన ద్రవ్యం మాత్రమే వాటాలు చేసికొని పంచుకోవాలి. అనగా తమ తండ్రి సోదరులతో సమంగా వాళ్లకు వాటాలు రావు అని అర్థం.

4. ఒకే తల్లి గర్భాన పుట్టినవాళ్లు చాలామంది ఉండి వాళ్ల తండ్రులు వేరు వేరైతే ఎవరి తండ్రి ఆస్తి ఆ పుత్రులు

పంచుకోవాలి.

మూ. 1. పితృ భ్రాతృపుత్రాణాం పూర్వే ంద్యమానే నాపరమవలమ్బన్తే; జ్యేష్ఠే చ కనిష్ఠమర్థగ్రాహిణః.

2. జీవద్విభాగే పితా నైకం ంశేషయేత్. న చైకమకారణాన్నిర్విభజేత. పితురసత్యర్థే జ్యేష్ఠాః కనిష్ఠాననుగృహ్ణీయుః, అన్యత్ర ంథ్యావృత్తేభ్యః.

3. ప్రాప్తవ్యవహారాణాం ంభాగః. అప్రాప్తవ్యవహారాణాం దేయంశుద్ధిం మాతృబన్ధుషు గ్రామవృద్ధేషు వా స్థాపయేయుః ఆ వ్యవహారప్రాపణాత్. ప్రోషితస్య వా.

4. సంనింష్టసమసంనింష్టేభ్యో నైవేశికం దద్యుః కన్యాభ్యశ్చ ప్రాదానికమ్.

వ్యా. గ.శా. "అర్థగ్రాహిణః" అనే పాఠం అంగీకరించి దానికి ఈ ంధంగా వ్యాఖ్యానించారు- సమష్టి కుటుంబానికి ఋణం ఇచ్చి దానిని వసూలు చేసికొనదలచినవాళ్లు (అర్థగ్రాహిణః) ఆ కుటుంబంలో తండ్రి, సోదరులు, వాళ్ల పుత్రులూ ంళ్లలో పూర్వులు జీంంచి

ఉండగా తరవాత వాళ్లంద అభియోగం చేయరాదు. జ్యేష్ఠుడు ఉండగా చిన్నవానింద అభియోగం చెయ్యాలి. అతడు లేకపోతే ఆతని పుత్రులంద, వాళ్లులేకపోతే వాళ్ల పుత్రుల ంద; అదే ంధంగా సోదరులలో జ్యేష్ఠునిందనే అభియోగం చెయ్యాలి. కాని కనిష్ఠుని ంద

చేయగూడదు, అర్థగ్రాహిణమ్ అనే పాఠం గ్రహించి కాంగ్లే ఈ ంధంగా వ్యాఖ్యానించారు - సమష్టికుటుంబంలోని సభ్యులు, తండ్రి-సోదరులు-వాళ్ల పుత్రులు-ంళ్లలో పైవాళ్లు జీంంచి ఉండగా తరవాతివాళ్లంద ఆధారపడకూడదు. జ్యేష్ఠుడు ఉండగా, అర్థగ్రాహి అయినా, అనగా ధనం సంపాదించినవాడైనా కనిష్ఠునింద ఆధారపడకూడదు.

2. తండ్రి జీంంచి ఉండగానే ఆస్తి పంచేటప్పుడు తండ్రి పుత్రులలో ఏ ఒక్కని ంషయంలోను భేదం చూపకూడదు. అందరికీ సమంగా పంచాలి. సరియైన కారణం ఏదీ లేకుండా ఒక పుత్రుడికి వాటా లేకుండా చేయగూడదు. తండ్రి సంపాదించిన ధనం లేకపోతే పెద్దవాళ్లు చిన్న సోదరులను అనుగ్రహించాలి - ఆదుకోవాలి. అయితే వాళ్లు దుష్ప్రవర్తన కలవాళ్లైతే మాత్రం అనుగ్రహించవలసిన పని లేదు.


3. ఆస్తిపంపకం ప్రాప్తవ్యవహారులకే, అనగా మైనారిటీ తీరి మెజారిటీ వచ్చినవాళ్లకే. అప్రాప్తవ్యవహారుల (మెజారిటీ రానివాళ్ల) ధనం, దానింద ఏ ఋణ భారాదికమూ లేకుండా చేసి మేనమామలు మొదలైన తల్లి బంధువుల వద్దగాని, గ్రామం పెద్దల వద్ద గాని, మేజరిటీ వచ్చేవరకు, సంరక్షణంకోసం ఉంచాలి. అదే ంధంగా పంపకాల సమయంలో ప్రవాసంలో ఉన్న వాని ధనం కూడ అతడు తిరిగి వచ్చే వరకు వాళ్ల దగ్గర ఉంచాలి.

4. సోదరులలో కొంతమంది ంవాహాదులు కాక జీంతంలో స్థిరపడనప్పుడు వాళ్లకు, ంవాహాదులు చేసికొని స్థిరపడినవాళ్లు ంవాహాదులకోసం ఎంత ధనం వ్యయం అవుతుందో అంత ధనం అధికంగా ఇవ్వాలి. కన్యలకు ంవాహం కోసం అవసరమైన ధనం వేరుగా తీసి ఇవ్వాలి.

మూ. 1. ఋణరిక్థయోః సమో ంభాగః.

2. ఉదకపాత్రాణ్యపి నిష్కించనా ంభజేయురిత్యాచార్యాః, ఛలమేతదితి కౌటిల్యః. సతోఽర్థస్య ంభాగః నాసతః.

3. ఏతావానర్థః సామాన్యః. తస్యైతావాన్ ప్రత్యంశః ఇత్యనుభాష్యబ్రువన్ సాక్షిషు ంభాగం కారయేత్. దుర్విభక్తమ్, అన్యోన్యాపహృతమ్, అన్తర్హితమ్, అంజ్ఞాతోత్పన్నం వా పునర్విభజేరన్.



4. ఆదాయకం రాజా హరేత్ స్త్రీవృత్తిప్రేతకార్యవర్జమ్, అన్యత్ర శ్రోత్రియద్రవ్యాత్. తత్ త్రైంద్యేభ్యః ప్రయచ్ఛేత్.



వ్యా. 1. పుత్రులు తండ్రి ఆస్తినీ, అప్పులనూ కూడా సమంగా పంచుకోవాలి.

2. ఆస్తి ఏం లేనివాళ్లు నీళ్ల గిన్నెలు కూడ పంచుకోవాలని ఆచార్యులు చెప్పారు. ఇది ఏదో చెప్పాలని చెప్పినదే కాని అంత ప్రధానమైన ంషయం కాదు అని కౌటిల్యుని అభిప్రాయం; ఆస్తి ఉంటే కదా పంచుకునేది; లేనిదానికి పంపకం ఏంటి? అనగా ఏది ఉంటే అది

(ఉదకపాత్రలతో సహా) పంచుకొనవలసిందే, ిశేషించి ఈ మాట చెప్ప పనిలేదు అని భావం.

3. "అందరూ పంచుకోవలసిన మొత్తం ఆస్తి ఇది; దీనిలో ఒక్కొక్కరికి ఇంత వాటా వస్తుంది." అని ఆస్తిని స్పష్టంగా నిర్దేశిస్తూ చెప్పి సాక్షుల ఎదుట ిభాగం చెయ్యాలి. తప్పుగా ిభజించినా, ఒకరి ఆస్తి ఒకరు అపహరించినా, దాచిపెట్టినా, కాలాంతరంలో తెలియకుండా బైటపడినా అలాంటి ఆస్తి మళ్లీ పంచాలి.

4. ఒక ఆస్తికి దాయాదులు (వారసులు) ఎవరూ లేనప్పుడు ఆ ఆస్తిలో స్త్రీల జీిక కొరకు, ప్రేతకార్యాలకొరకు అవసరమైన ధనం ిునహాయించి, ిుగిలినది అంతా రాజు తీసికొనాలి. అయితే శ్రోత్రియద్రవ్యం మాత్రం తీసికొనకూడదు. దానిని మూడువేదాలు అధ్యయనం చేసిన వాళ్లకి ఇచ్చివేయాలి.

మూ. 1. పతితః, పతితాత్ జాతః, క్లీబశ్చ అనంశాః, జడోన్మత్తాన్ధకుష్ఠినశ్చ. సతి భార్యార్థే తేషామపత్యమతద్విధం భాగం హరేత్. గ్రాసాచ్ఛాదనిుతరే పతితవర్జాః.

2. శ్లో. తేషాం చ కృత దారాణాం లుప్తే ప్రజననే సతి,
మృజేయుర్బాన్ధవాః పుత్రాం స్తేషామంశాన్ ప్రకల్పయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే పఞ్చమోఽధ్యాయః దాయిభాగే దాయక్రమః, ఆదితో ద్విషష్టితమః.

వ్యా. 1. పతితునికి, పతితునివల్ల పుట్టినవానికి, నపుంసకునికి, తెలిితక్కువవానికి, పిచ్చివానికి, గ్రుడ్డివానికి, కుష్ఠరోగికి ఆస్తిలో వాటా ఉండదు. వాళ్లకి ివాహం అయితే వాళ్లకి పుట్టిన పుత్రులు, జడులు, పిచ్చివాళ్లు, గ్రుడ్డివాళ్లు, కుష్ఠురోగులు కాని పక్షంలో వాటా తీసికోవాలి. పతితులకు తప్ప జడోన్మత్తాదులకు ఆహారం, వస్త్రం ఇవ్వాలి.

2. ివాహం చేసికొన్న జడోన్మత్తాదులు పుత్రోత్పత్తిశక్తిని కోల్పోయినట్లయితే వాళ్ల భార్యలయందు (జడోన్మత్తాదుల) బంధువులు పుత్రులను పుట్టించినప్పుడు అలా పుట్టిన పుత్రులకు వాటాలు ఏర్పరచాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే మూడవ అధికరణంలో, దాయిభాగంలో దాయక్రమం అనే ఐదవ అధ్యాయం, ప్రారంభం నుంచి

అరవైరెండవ అధ్యాయం సమాప్తం.

అథ షష్ఠోఽధ్యాయః

షష్టితమం ప్రకరణమ్ దాయిభాగః - అంశిభాగః

మూ. 1. ఏకస్త్రీపుత్రాణాం జ్యేష్ఠాంశః బ్రాహ్మణానామ్ అజాః, క్షత్రియాణామ్ అశ్వాః, వైశ్యానాం గావః, శూద్రాణామ్ అవయః.

2. మానుషహీనోజ్యేష్ఠః తృతీయమంశం జ్యేష్ఠాంశాల్లభేత. చతుర్థమ్ అన్యాయవృత్తిః, నివృత్తధర్మకార్యో వా. కామచారః సర్వం జీయేత్. 3. తేన మధ్యమకనిష్ఠౌ వ్యాఖ్యాతౌ. తయోర్మానుషోపేతః జ్యేష్ఠోంశాదర్ధమ లభేత.

4. నానాస్త్రీపుత్రాణాం తు సంస్కృతాసంస్కృతయోః కన్యాకృత క్రియయో రభావే చ ఏకస్యాః పుత్రయోర్యమయోర్వాపూర్వజన్మనా జ్యేష్ఠభావః.

వ్యా. 1. భగినులకు (ఆడపిల్లలకు) తండ్రి ఆస్తిలో వాటా ఉండదు. తల్లికి సంబంధించిన పరివాపంలో (స్వవస్తువులలో) భోజనాదులకు ఉపయోగించే కంచు పాత్రలు, అలంకారాలు వాళ్లు తీసుకోవాలి.


2. పౌరుషం లేని, అనగా ఒక పురుషుడుగా చేయవలసిన పనులు చేయని, పాటుపడని, జ్యేష్ఠునికి జ్యేష్ఠాంశంలో మూడవ వంతు మాత్రమే లభిస్తుంది. ఆ జ్యేష్ఠుడు అన్యాయమైన ప్రవర్తనకలవాడైనా, ధర్మకార్యాలు చేయకపోయినా, వానికి జ్యేష్ఠభాగంలో సగం మాత్రమే లభిస్తుంది. అదుపు ఆజ్ఞలు లేక స్వేచ్ఛగా సంచరించేవానికి జ్యేష్ఠభాగం ఇవ్వవలసిన పనిలేదు.

3. దీనిని పట్టి మధ్యమ-కనిష్ఠులను గూర్చి కూడ చెప్పినట్లే. మధ్యమకనిష్ఠులలో పౌరుషప్రవృత్తికలవాడు జ్యేష్ఠాంశంలో సగం తీసుకోవాలి.

4. చాలా మంది భార్యల పుత్రులలో ఎవడు ముందు జన్మించాడో అతడు జ్యేష్ఠుడు. అయితే ఆ భార్యలలో ఒకతే బ్రాహ్మాదిధర్మవివాహంచేత సంస్కృతురాలై, మరొకతె గాంధర్వాదివిధానం ద్వారా పరిణీత అవడంచేత అసంస్కృతయై ఉన్నా, ఒక భార్య కన్యగానే అనగా ఇతరపురుషసంబంధంలేకుండా పరిణీతయై, రెండవది పూర్వం పురుషాంతరసంబంధం ఉండి, పిమ్మట విధిచేత పరిణీతయైనా జ్యేష్ఠత్వం పుట్టుకచేత కాదు; సంస్కృతభార్య పుత్రులలో ఎవడు పెద్దవాడో అతడే జ్యేష్ఠుడు. అట్లే కన్యగా ఉండగా వివాహం చేసుకొన్న భార్య పుత్రులలో ఎవడు పెద్దవాడో అతడే జ్యేష్ఠుడు. ఒక స్త్రీ కవలలను కన్నట్లయితే ముందు పుట్టినవాడు జ్యేష్ఠుడు.

మూ. 1. సూతమాగధవ్రాత్యరథకారాణామైశ్వర్యతో విభాగః. శేషాః తముపజీవేయుః. అనీశ్వరాః సమవిభాగా ఇతి.





2. చాతుర్వర్ణ్యపుత్రాణాం బ్రాహ్మణీపుత్రః చతురోంశాన్;
క్షత్రియాపుత్రస్త్రీన్ అంశాన్, వైశ్యాపుత్రో ద్వావంశౌ, ఏకం శూద్రాపుత్రః.

3. తేన త్రివర్ణద్వివర్ణపుత్రవిభాగః క్షత్రియవైశ్యయోర్వ్యాఖ్యాతః.

4. బ్రాహ్మణస్యానన్తరాపుత్రస్తుల్యాంశః, క్షత్రియవైశ్యయోః అర్ధాంశః.
తుల్యాంశో వా మానుషోపేతః.

వ్యా. 1. సూత-మాగధ-వ్రాత్య-రథకారులలో వృత్తులలో నైపుణ్యాన్ని పట్టి దాయవిభాగం చేసుకోవాలి. అయితే ఎవనికి తన వృత్తిలో అధికమైన నైపుణ్యం, సామర్థ్యం (ఐశ్వర్యతః) ఉంటాయో ఆతనికే తండ్రి ఆస్తి సంక్రమిస్తుంది. మిగిలినవాళ్లందరూ ఆతనిని ఆశ్రయించి జీవించాలి. వారిలో ఏ ఒక్కరికీ విశిష్టసామర్థ్యం లేకపోతే వాళ్లందరూ సమంగా పంచుకోవాలి.

2. ఒక బ్రాహ్మణునికి నాలుగువర్ణాలకు చెందిన స్త్రీలయందు పుత్రులు పుట్టినప్పుడు బ్రాహ్మణస్త్రీపుత్రునికి నాలుగు అంశాలు (భాగాలు) క్షత్రియస్త్రీ పుత్రునికి మూడు అంశాలు, వైశ్యస్త్రీ పుత్రునికి రెండు అంశాలు, శూద్రస్త్రీపుత్రునికి ఒక అంశం దాయభాగంగా లభిస్తుంది.

3. దీనినిపట్టి క్షత్రియ-వైశ్యులకు మూడు వర్ణాల స్త్రీలయందు, రెండు వర్ణాల స్త్రీలయందు పుట్టిన పుత్రుల అంశాలు చెప్పినట్లే. అనగా క్షత్రియునికి క్షత్రియస్త్రీయందు పుట్టిన పుత్రునికి మూడు అంశాలు, వైశ్యాపుత్రునికి రెండు అంశాలు, శూద్రాపుత్రునికి ఒక అంశం. అట్లే వైశ్యునకు వైశ్యస్త్రీయందు పుట్టిన పుత్రునికి రెండు అంశాలు, శూద్రస్త్రీయందు పుట్టినవానికి ఒక అంశం. వీటి అన్నింటిలోనూ కూడ జ్యేష్ఠుని అంశం ముందు వేరుగా ఉంచి మిగిలినదానినే పంచాలి.

4. బ్రాహ్మణుడు తన వర్ణానికి చెందిన స్త్రీని, క్షత్రియస్త్రీని ◌వాహమాడినప్పుడు వాళ్లిద్దరికీ పుట్టిన పుత్రులకు సమంగానే దాయ◌భాగం చెయ్యాలి. క్షత్రియునికి క్షత్రియభార్య, వైశ్యభార్య ఉన్నప్పుడు వాళ్ల పుత్రులలో వైశ్యాపుత్రునికి సగం అంశమే లభిస్తుంది. వైశ్యునకు వైశ్యభార్య శూద్రభార్య ఉన్నప్పుడు శూద్రాపుత్రునకు సగం అంశమే లభిస్తుంది. అయితే పైన చెప్పిన రెండు ◌ధాలైనవాళ్లలో వైశ్యస్త్రీపుత్రుడు శూద్రస్త్రీపుత్రుడు పౌరుషవంతులైతే వాళ్లకి కూడ క్షత్రియా-వైశ్యాపుత్రులతో సమంగా దాయభాగం ఇవ్వాలి.

మూ. 1. తుల్యాతుల్యయోః ఏకపుత్రః సర్వం హరేత్, బన్ధూంశ్చ బిభృయాత్.

2. బ్రాహ్మణానాం తు పారశవః తృతీయమంశం లభేత. ద్వావంశౌ సపిణ్డః కుల్యో వా ఆసన్నః స్వధాదానహేతోః. తదభావే పితురాచార్యః అన్తేవాసీ వా.


3. శ్లో. క్షేత్రే వా జనయేదస్య నియుక్తః క్షేత్రజం సుతమ్,
మాతృబన్ధుః సగోత్రో వా తస్మై తత్ ప్రదిశేత్ ధనమ్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే షష్ఠోఽధ్యాయః. దాయ◌భాగే అంశ◌భాగః ఆదితః త్రిషష్టితమః.

వ్యా. 1. సవర్ణస్త్రీ, అసవర్ణస్త్రీ - ◌ళ్లలో ఒకతెకు మాత్రమే ఒక పుత్రుడు పుట్టినట్లయితే అతడే ఆస్తి అంతా తీసికొని తండ్రి పోషించవలసినవాళ్ల నందరినీ పోషించాలి.

2. అయితే - బ్రాహ్మణుల ◌షయంలో - పారశవుడు మాత్రమే (శూద్రస్త్రీ యందుపుట్టిన కుమారుడు మాత్రమే) ఉన్నట్లయితే అతనికి మూడు భాగాలలో ఒక భాగమే లభిస్తుంది. ◌గిలిన రెండు భాగాలు ఆ బ్రాహ్మణుని సపిండునికి గాని, దగ్గరవాడైన సకులీనునికి గాని, (ఆ బ్రాహ్మణునికి) శ్రాద్ధాదులు చేయడంకొరకు ఇవ్వాలి. అలాంటివాళ్లు లేకపోతే ఆ బ్రాహ్మణుని ఆచార్యునికి గాని, శిష్యునికి గాని ఇవ్వాలి.





3. లేదా - తల్లి బంధువు గాని, సమానగోత్రం కలవాడు గాని ఆతని (మరణించినవాని) భార్యయందు నియుక్తుడై క్షేత్రజపుత్రుణ్ణి పుట్టించాలి. ఆ ధనం అంతా (రెండు వాటాలు) వానికి ఇవ్వాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో "దాయ◌భాగంలో అంశ◌భాగం" అనే ఆరవ అధ్యాయం, ప్రారంభంనుంచి అరవైమూడవ అధ్యాయం సమాప్తం.

అథ సప్తమోఽధ్యాయః

షష్టితమం ప్రకరణమ్ - దాయ◌భాగః - పుత్ర◌భాగః

మూ. 1. పరపరిగ్రహే బీజముత్సృష్టం క్షేత్రిణ ఇత్యాచార్యాః, 2. మాతా భస్త్రా; యస్య రేతస్తస్య అపత్యమ్ ఇత్యపరే. 3. ◌ద్యమానమ్ ఉభయమ్ ఇతి కౌటిల్యః.

4. స్వయం జాతః కృతక్రియాయామ్ ఔరసః. తేన తుల్యః పుత్రికాపుత్రః. సగోత్రేణాన్యగోత్రేణ వా నియుక్తే క్షేత్రజాతః క్షేత్రజః పుత్రః. జనయితుః అసతి అన్యస్మిన్ పుత్రే స ఏవ ద్విపత్రుకోద్విగోత్రో వా ద్వయోరపి

స్వధారిక్థభాక్ భవతి. తత్సధర్మా బన్ధూరాం గృహే గూఢజాతస్తు గూఢజః. బన్ధునా ఉస్పృష్టః అపిద్ధః. సంస్కర్తుః పుత్రః. కన్యాగర్భః కానీనః. సగర్భోఢాయాః సహోఢః. పునర్భూతాయాః పౌనర్భవః.

వ్యా. 1. పరభార్యయందు బీజం ిడచినప్పుడు దానివల్ల పుట్టినవాడు ఆ క్షేత్రం కలవానికే (ఆమె భర్తకే) చెందుతాడని ఆచార్యుల అభిప్రాయం. 2. తల్లి చర్మభస్త్రిక మాత్రమే; రేతస్సు ఎవనిదో పుత్రుడు వానికే చెందుతాడు అని మరికొందరు అంటారు. 3. రెండు పద్ధతులూ ఉన్నాయని కౌటిల్యుని మతం.

4. తాను ివాహం చేసికొన్న స్త్రీయందు తనవల్ల పుట్టినవాడు ఔరసపుత్రుడు. పుత్రికాపుత్రుడు ఔరసునితో సమానుడు (పుత్రులు లేనివాడు తన కుమార్తెను "అస్యాం యో జాయతే గర్భః స మే పుత్రో భిష్యతి", "ఈమెయందు పుట్టినవాడు నా పుత్రుడౌతాడు" అని ివాహసమయంలో చెప్పి దానం చేసిన కుమార్తెకు 'పుత్రిక' అని పేరు).

సమానగోత్రం గలవాడుగాని, వేరుగోత్రం కలవాడుగాని నియుితుడై (నీవు ఈమెయందు పుత్రుణ్ణి పుట్టించవలెను అని నియుక్తుడై) మరొకని భార్యయందు పుట్టించిన పుత్రుడు ఆ ిధంగా నియోగించిన భర్తకు "క్షేత్రజపుత్రుడు". ఈ ిధంగా నియోగించబడి పరక్షేత్రంలో పుత్రుణ్ణి పుట్టించినవానికి స్వభార్యయందు పుత్రుడు కలగకపోతే ఆ క్షేత్రజపుత్రుడే ఇద్దరు తండ్రులు కలవాడు, రెండు గోత్రాలు కలవాడు అవుతాడు.

ఆ ఇద్దరు తండ్రులకు శ్రాద్ధాదులు చెయ్యాలి, ఆ ఇద్దరి ఆస్తులూ తీసికొనాలి. నియోగం లేకుండా బంధువుల ఇంట్లో రహస్యంగా పుట్టినవాడు క్షేత్రజపుత్రునివంటివాడే; ీనికి "గూఢజపుత్రుడు" అని పేరు. తల్లిదండ్రులు ిడిచిపెట్టివేసినవాడు "అపిద్ధపుత్రుడు". వానికి ఎవడు ఉపనయనాదిసంస్కారాలు చెస్తాడో అతడే వాని తండ్రి. ివాహం కాని కన్య గర్భంలో జనించినవాడు "కానీనపుత్రుడు". గర్భవతియైన స్త్రీని ివాహం చేసికొన్న పిమ్మట పుట్టినవాడు "సహోఢపుత్రుడు". (మొదటి భర్తను కాక మరొకనిని) రెండవ ివాహం చేసికొన్న స్త్రీకి పుట్టినవాడు 'పౌనర్భవపుత్రుడు".

మూ. 1. స్వయంజాతః పితృబన్ధూనాం చ దాయాదః; పరజాతః సంస్కర్తురేవ, న బన్ధూనామ్, 2. తత్సధర్మా మాతాపితృభ్యామ్ అద్భిః దత్తః. 3. స్వయం బన్ధుభిర్వా పుత్రభావోపగతః ఉపగతః, 4. పుత్రత్వే అధికృతః కృతకః, పరిక్రీతః, క్రీతః ఇతి.

5. ఔరసే తూత్పన్నే సవర్ణాః తృతీయాంశహరాః అసవర్ణాః గ్రాసాచ్ఛాదనభాగినః.

6. బ్రాహ్మణక్షత్రియయోః అనన్తరాపుత్రాః సవర్ణాః; ఏకాన్తరాః అసవర్ణాః.

వ్యా. 1. ఔరసపుత్రుడు తండ్రి ఆస్తికీ, (అవసరాన్ని పట్టి) ఇతరబంధువుల ఆస్తికీ దాయాదుడు (వారసుడు) అవుతాడు. పరుని వల్ల పుట్టినవాడు (క్షేత్రజాదిపుత్రుడు) ఉపనయనాదిసంస్కారం చేసినవానికి మాత్రమే దాయాదుడౌతాడు. 2. తలిదండ్రులు ఉదకిసర్జనపూర్వకంగా మరొకరికి ఇచ్చినవాడు "దత్తపుత్రుడు". ఇతడు ఔరసపుత్రునితో సమానుడు. 3. స్వయంగా గాని, బంధువుల ద్వారా గాని మరొకనికి పుత్రత్వం పొంది వాళ్ల కుటుంబంలో కలిసినవాడు "ఉపగతపుత్రుడు" 4. "నువ్వు మా కుమారుడవు" అని అధికారం ఇవ్వబడినవాడు "కృతకపుత్రుడు". ధనం ఇచ్చి కొన్నవాడు "క్రీతపుత్రుడు". 5. ఇలాంటి పుత్రులు ఉన్నవానికి కాలాంతరంలో ఔరసపుత్రుడు కలిగితే సవర్ణులైన ఇతర ిధాలైన పుత్రులు ఆస్తిలో మూడవవంతు మాత్రమే పంచుకోవాలి. వాళ్లు అసమర్థులైతే వాళ్లకి తిండి, బట్ట మాత్రమే ఇవ్వాలి.


6. బ్రాహ్మణక్షత్రియులకు అనంతరవర్ణానికి చెందిన స్త్రీలయందు పుట్టినవాళ్లు సవర్ణులు. ఒక వర్ణం వ్యవధానం ఉంటే అసవర్ణులు. అనగా బ్రాహ్మణునికి క్షత్రియస్త్రీయందు పుట్టినవాడు, క్షత్రియునికి వైశ్యస్త్రీయందు

పుట్టినవాడు సవర్ణులు. బ్రాహ్మణునికి వైశ్యశూద్రస్త్రీలయందు పుట్టినవాడు, క్షత్రియునికి శూద్రస్త్రీయందు పుట్టినవాడు అసవర్ణులు.

మూ. 1. బ్రాహ్మణస్య వైశ్యాయామమ్బష్ఠః; శూద్రాయాం నిషాదః పారశవో వా. క్షత్రియస్య శూద్రాయాముగ్రః, 2. శూద్ర ఏవ వైశ్యస్య, 3. సవర్ణాసు చైషామ్ అచరితవ్రతేభ్యో జాతాః వ్రాత్యాః. ఇత్యనులోమాః. 4. శూద్రాదాయోగవక్షత్తచాణ్డాలాః, 5. వైశ్యాన్మాగధవైదేహకౌ, 6. క్షత్రియాత్ సూతః.

వ్యా. 1. బ్రాహ్మణునికి వైశ్యస్త్రీయందు పుట్టినవాడు అంబష్ఠుడు; శూద్రస్త్రీయందు పుట్టినవాడు నిషాదుడు లేదా పారశవుడు. క్షత్రియునికి శూద్రస్త్రీయందు పుట్టినవాడు ఉగ్రుడు.

184



2. వైశ్యునికి శూద్రస్త్రీ యందు పుట్టినవాడు శూద్రుడే. 3. ఈ మూడు వర్ణాల (బ్రహ్మక్షత్రియవైశ్యవర్ణాల) వాళ్లు ఉపనయనాది సంస్కారాలు వ్రతాలు లేకుండా తమ సవర్ణస్త్రీలనే ◌ివాహమాడగా వాళ్లకు ఆ సవర్ణస్త్రీయందు పుట్టినవాళ్లు "వ్రాత్యులు". ఇంతవరకు చెప్పిన జాతులు అనులోమజాతులు - పురుషులు పై వర్ణాలవాళ్లు స్త్రీలు క్రింది వర్ణాలవాళ్లు అయిన జాతులు.

4. శూద్రునికి వైశ్యస్త్రీయందు పుట్టినవాడు "ఆయోగవుడు". క్షత్రియస్త్రీయందు పుట్టినవాడు 'క్షత్త'. బ్రాహ్మణస్త్రీయందు పుట్టినవాడు "చండాలుడు", 5. వైశ్యునికి క్షత్రియస్త్రీయందు పుట్టినవాడు మాగధుడు; బ్రాహ్మణస్త్రీయందు పుట్టినవాడు వైదేహకుడు. క్షత్రియునికి బ్రాహ్మణస్త్రీయందు పుట్టినవాడు సూతుడు.

మూ. 1. పౌరాణికస్త్వన్యః సూతో మాగధశ్చ బ్రహ్మక్షత్రాత్ ◌ిశేషతః.

2. త ఏతే ప్రతిలోమాః స్వధర్మాతిక్రమాత్ రాజ్ఞః సంభవన్తి.

3. ఉగ్రాన్నైషాద్యాం కుక్కుటకః, ◌ిపర్యయే పుల్కసః. వైదేహికాదమ్బష్ఠాద్ వైణః; ◌ిపర్యయే కుశీలవః, క్షత్తాయామ ఉగ్రాత్ శ్వపాకః. ఇత్యేతే అన్యే చ అన్తరాలాః, కర్మణా వైణ్యో రథకారః. (వైశ్యో రథకారః అని కాంగ్లే ఇచ్చిన పాఠం).

4. తేషాం స్వయోనౌ ◌ివాహః పూర్వావరగా◌ిత్వం వృత్తానువృత్తం చ స్వధర్మాన్ స్థాపయేత్. శూద్రసధర్మాణో వా అన్యత్ర చణ్డాలేభ్యః, 5. కేవలమేవం వర్తమానః స్వర్గమాప్నోతి రాజా నరకమన్యథా, 6. సర్వేషామన్తరాలానాం సమో ◌ిభాగః.

వ్యా. 1. పురాణాలలో చెప్పిన సూతుడు ఆతనితో పాటు చెప్పిన మాగధుడు వేరు. వాళ్లు ఈ సూతమాగధులుకారు, ఆ సూతుడు బ్రాహ్మణునికంటె గొప్పవాడు, ఆ మాగధుడు క్షత్రియునికంటె గొప్పవాడు.

2. రాజు వర్ణాశ్రమపరిరక్షణం అనే స్వధర్మం ఆచరించకపోతే ఇలాంటి ప్రతిలోమజాతులు (తల్లి పై వర్ణాలకి చెంది తండ్రి క్రింది వర్ణానికి చెందిన జాతులు) ఏర్పడతాయి.

3. ఉగ్రునికి నైషాదియందు పుట్టినవాడు "కుక్కుటకుడు". నిషాదునికి ఉగ్రయందు పుట్టినవాడు పుల్కసుడు. అంబష్ఠునికి వైదేహికయందు పుట్టినవాడు వైణుడు; వైదేహికునికి అంబష్ఠయందు పుట్టినవాడు కుశీలవుడు.

ఉగ్రునికి క్షత్తయందు పుట్టినవాడు శ్వపాకుడు. ఇం ఇంకా ఇలాంటి అంతరాలజాతులు (వర్ణాల మధ్య ఏర్పడిన జాతులు), వైణ్యుడే (వైశ్యుడే కాంగ్లే) వఙ్రంగం, తాపీపని మొదలైనం చెపట్టడంవల్ల రథకారుడు అవుతాడు.

4. ంళ్లందరూ తమ తమ జాతులలోనే ంవాహం చేసుకోవాలి. ఈ జాతులలో కూడ పై జాతివాళ్లు క్రింది జాతి స్త్రీతో సంబంధం పెట్టుకొనడం, వంశక్రమాగతమైన వృత్తులు చేపట్టడం ఈ మొదలైన స్వధర్మాలు పాటించే టట్లు రాజు చెయ్యాలి. లేదా చండాలులు తప్ప ంగిలిన అవాంతరజాతుల వాళ్లందరూ, శూద్రసమానులుగా ప్రవర్తించేటట్లు, శూద్రులు ఏ ధర్మాలు ఆచరించాలో ఆ ధర్మాలు ఆచరించే టట్లు చెయ్యాలి.

5. ఈ ంధంగా ధర్మపాలనం చేసే రాజు మాత్రమే స్వర్గం పొందుతాడు. అలా కాకపోతే నరకంలో పడతాడు, 6. ఈ అంతరాల జాతులలోని అన్నదమ్ములు తండ్రి ఆస్తి సమంగా పంచుకోవాలి.

శ్లో. దేశస్య జాత్యాః సంఘస్య ధర్మో గ్రామస్య వాపి యః,
ఉచితస్తస్య తేనైవ దాయధర్మం ప్రకల్పయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే సప్తమోఃధ్యాయః, దాయంభాగే పుత్రంభాగః, దాయంభాగః సమాప్తః. ఆదితః చతుః షష్టితమోఃధ్యాయః.

వ్యా. ఏ దేశంలో ఏ జాతిలో, ఏ సంఘంలో, లేదా ఏ గ్రామంలో ఏ ధర్మం పరంపరాగతంగా వస్తూన్నదో దాని ప్రకారమే ఆ యా దేశ-జాతి-సంఘ-గ్రామాలలో దాయధర్మం ఏర్పరచాలి.


"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో, "దాయంభాగంలో పుత్రంభాగం" అనే సప్తమాధ్యాయం సమాప్తం. ప్రారంభంనుంచి అరవైనాల్గవ అధ్యాయం సమాప్తం.

అథ అష్టమోఃధ్యాయః
ఏకషష్టితమం ప్రకరణమ్ - వాస్తుకమ్ - గృహవాస్తుకమ్

మూ. 1. సామన్తప్రత్యయాః వాస్తుంవాదాః. 2. గృహం, క్షేత్రమ్, ఆరామః. సేతుబన్ధః, తటాకమ్, ఆధారోవా వాస్తుః. 3. కర్ణకీలాయససమ్బన్ధోంనుగృహంసేతుః. యథాసేతుభోగం వేశ్మ కారయేత్. 4. అభూతం వా పరకుడ్యాదపక్రమ్య ద్వావరత్నీత్రిపదీం పాదే బన్ధం కారయేత్. 5. అవస్కరం, భ్రమమ్, ఉపాదానం వా న గృహోచితాదన్యత్రః; అన్యత్ర సూతికాకూపాదానిర్దశాహాదితి. తస్యాతిక్రమే పూర్వః సాహసదణ్డః.

వ్యా. 1. వాస్తువుకు సంబంధించిన ంవాదాలను ఇరుగు పొరుగున ఉన్నవాళ్ల మాటలను ఆధారంగా తీసికొని పరిష్కరించాలి. 2. గృహం, పొలం, ఉద్యానం, సేతుబంధం (పెద్దగట్టు), చెరువు, ఇతరజలాధారం - ఇం వాస్తువు, 3. ఇంటిని అనుసరించి మూలలలో ఇనుపస్తంభాలు పాతిన ఇనుపతీగతో సరిహద్దు (సేతు) ఏర్పరచాలి. ఆ సరిహద్దు గుండా ఇల్లు నిర్మించే టట్లు చెయ్యాలి.

4. లేదా ఇతరుల గోడనుంచి రెండు అరత్నులు లేదా మూడు పదాలు ఇవతల తన ఇంటి గోడ మొదట క్రొత్త సరిహద్దుగా తేనె (బంధం) కట్టించాలి. చెత్త పోసే కుండీ, వాడే నీళ్లు ప్రవహించే స్థానం(భ్రమ) నుయ్యి ంటిని తన గృహానికి తగిన ప్రదేశం కంటె భిన్న మైన స్థలాలలో ఏర్పరచకూడదు. అయితే పురిటింటికి సంబంధించిన నీళ్లు వెళ్లే గొయ్యి మాత్రం, పురిటిరోజులు పది రోజులు దాటేవరకు మాత్రమే ఎక్కడైనా తవ్వించవచ్చును. పైన చెప్పిన దానికి ంరుద్ధంగా చేసిన వానికి పూర్వసాహసదండం ంధించాలి.



మూ. 1. తేనేన్ధనావఘాతనకృతం కల్యాణకృత్యేష్వాచామోదకమార్గాశ్చ వ్యాఖ్యాతాః.

2. త్రిపదీప్రతిక్రాన్తమధ్యర్ధమరత్నిం వా ప్రవేశ్య గాఢప్రస్సృతముదక మార్గం ప్రస్రవణప్రపాతం వా కారయేత్. తస్యాతిక్రమే చతుష్పాత్పణో దణ్డః.

3. ఏకపదీప్రతిక్రాన్తమరత్నిం వా చక్రి చతుష్పదస్థానమ్ అగ్నిష్ఠమ్ ఉదఞ్జరస్థానం, రోచనీం కుట్టనీం వా కారయేత్. తస్యాతిక్రమే చతుర్వింశతిపణో దణ్డః.

4. సర్వవాస్తుకయోః ప్రాక్షిప్తకయోర్వా శాలయోః కిష్కుః అన్తరికా త్రిపదీ వా. తయోశ్చతురఙ్గులం నీప్రాన్తరం సమారూఢకం వా. కిష్కు మాత్రమ్ ఆణిద్వారమ్ అన్తరికాయాం ఖణ్డఫుల్లార్థమ్ అసంపాతం కారయేత్. ప్రకాశార్థమ్ అల్పమూర్ధ్వం వాతాయనం కారయేత్. తదవసితే వేశ్మని చ్ఛాదయేత్. సంభూయ వా గృహస్వాఁనః యథేష్టం కారయేయుః; అనిష్టం వారయేయుః.


వ్యా.1. సూతికాకూపాన్ని పట్టి, ఁవాహాద్యుత్సవాలలో కట్టెలు బ్రద్దలు కొట్టించే స్థానాలు, బట్టలు మొదలైనఁ శుభ్రం చేయడానికి కల్పించిన ఉదకమార్గాలు చెప్పినట్లే. అనగా వాటిని కూడ గృహప్రాంగణంలో ఁలున్నచోట ఏర్పరచుకొని ఆ ఉత్సవాదులు పూర్తి అయిపోయిన వెంటనే తొలగించాలి అని అర్థం.

2. ఇతరుల ఇళ్ల గోడనుంచి మూడు పదాలు లేదా ఒకటిన్నర అరత్నుల దూరం ఉండే టట్లు చూచుకొని లోతుగా ప్రవహించే ఉదకమార్గం (మంచినీళ్లు ప్రవహించే మార్గం) గాని, నీళ్లు వచ్చి పడే స్థానం గాని (ా్ఘ్రా)ఎ-శ-శ) నిర్మింపచేసుకోవాలి. ఈ నియమాన్ని అతిక్రఁస్తే యాభైనాలుగు పణాల దండం (ఉదకమార్గం అనగా మంచి నీళ్లు వచ్చే మార్గం అనీ, భ్రమం అనగా మురికినీళ్ల మార్గం అనీ కాంగ్లే. ఉదకమార్గ మనగా మురికి నీళ్ల మార్గం అని గ.శా.).

3. పొరిగింటివాళ్ల గోడనుంచి ఒక పదం లేదా ఒక అరత్ని దూరం ఁడిచిపెట్టి బళ్లకు, నాలుగు కాళ్ల పశువులకు స్థానాన్ని, లేదా ధ్యానం దంచే స్థానాన్ని ఏర్పరచాలి. ఇందుకు ఁరుద్ధంగా ఏర్పరుస్తే ఇరవై పణాల దండం.

4. పైన చెప్పిన వాస్తువులలో (గృహం, బండి, పశువులు మొదలైనవాటి స్థానాలలో) ప్రతి రెండు స్థానాలకీ లేదా ముందుకు పొడుచుకొని వచ్చే ప్రతి రెండు స్థానాలకీ మధ్య ఒక కిష్కువు, లేదా మూడు పదాల వెడల్పు సందు ఉండాలి. ఆ రెండు శాలల చూరల మధ్య నాలుగు అంగుళాల అవకాశం ఉండాలి. లేదా రెండు చూర్లూ ఒకదానితో ఒకటి కలిసి ఉండవచ్చును. రెండు శాలల మధ్యనున్న సందులో ఏమైనా పాడైపోయినప్పుడు

బాగుచేయించడం ఒక కిష్కువు ప్రమాణం గల చిన్న ద్వారం ఏర్పరచాలి. ఆ ద్వారం గుండా ఎక్కువ రాకపోకలు ఉండగూడదు. వెలుతురు కొరకు పైన ఒక చిన్న కిటికీ ఏర్పరచాలి. ఇంట్లో నివసిస్తున్నప్పుడు దాని పైన కప్పు వేయించాలి. లేదా ఆ యా గృహాల యజమానులు కలిసి పరస్పరాంగీకారంతో సందు మొదలు కిటికీ వరకు పైన చెప్పిన ఇతరమైనవాటిని తమకు ఇష్టం వచ్చిన ప్రకారంగా ఏర్పరచుకొనవచ్చు. ఏఁు అనిష్టం కలగకుండా మాత్రం వాళ్లు చూచుకోవాలి.



మూ. 1. వానలట్యాశ్చోర్ధ్వమావార్యభాగం కటప్రచ్ఛన్నమ్, అవమర్శ భిత్తిం వా కారయేద్ వర్షబాధభయాత్. తస్యాతిక్రమే పూర్వః సాహసదణ్డః.

2. ప్రతిలోమద్వార వాతాయనబాధాయాం చ అన్యత్ర రాజమార్గరథ్యాభ్యః.

3. ఖాతసోపానప్రణాలీనిశ్రేణ్యవస్కరభాగైర్బహిర్బాధాయాం భోగనిగ్రహే చ.

4. పరకుడ్యముదకేనోపఘ్నతః ద్వాదశపణో దణ్డః. మూత్రపురీషోప ఘాతే ద్విగుణః.

5. ప్రణాలీమోక్షో వర్షతి, అన్యథా ద్వాదశపణో దణ్డః.

వ్యా. 1. వరండా పైభాగాన్ని వర్షానికి తడవకుండా ఉండేటట్లు గట్టి చాపలతో కప్పించాలి. లేదా దానిుంద పైకప్పుకు తగిలేటట్లు దాపుగా ఉండే గోడ కట్టించాలి. ఇలా చేయకపోతే పూర్వసాహసదండం.

2. రాజమార్గం వైపు, ిథివైపు కాక ఇతర పార్శ్వాలలో పొరుగింటివాళ్లకు అసౌకర్యం కలిగించే ద్వారం గాని కిటికీ గాని ఏర్పరచినా కూడ పూర్వసాహసదండం ిధించాలి.

3. గొయ్యి, మెట్లు, నీటికాలవ, నిచ్చెన, చెత్తకుండీ - ిటి భాగాలు బైటకు చొచ్చుకొని వచ్చేటట్లు చేసి ఇతరులకు బాధ కలిగించినా, వాళ్లకు అధికారం ఉన్నచోట మసలడానికి అవరోధం కలిగించినా కూడ పూర్వసాహసదండం ిధించాలి.

4. నీళ్లచేత ప్రక్కవాళ్ల ఇంటి గోడను పాడుచేసేవానికి పన్నెండు పణాల దండం. మూత్రపురీషాల ద్వారా ఇతరుల గోడలు చెడగొట్టినవానికి ఇరవైనాలుగు పణాల దండం, వర్షం కురుస్తున్నప్పుడు తూముకాలువలు తెరిచివెయ్యాలి. అలా చేయకపోతే, అనగా వర్షిస్తున్నప్పుడు తెరవకపోయినా, వర్షించనప్పుడు తెరిచినా పన్నెండు పణాల దండం.

మూ. 1. ప్రతిషిద్ధస్య చ వసతః, నిరస్యతశ్చ అవక్రయణమ్; అన్యత్ర పారుష్యస్తేయసాహససంగ్రహణిథ్యాభోగేభ్యః. స్వయమభిప్రస్థితో వర్షా వక్రయశేషం దద్యాత్.

2. సామాన్యే వేశ్మని సాహాయ్యమప్రయచ్ఛతః, సామాన్యముపరున్ధతో భోగం చ గృహే ద్వాదశపణో దణ్డః, ినాశయతః తద్ద్విగుణః.

3.శ్లో. కోష్ఠకాఙ్గవర్ఛానామగ్ని కుట్టనశాలయోః,

ివృతానాం చ సర్వేషాం సామాన్యో భోగ ఇష్యతే.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే అష్టమోఽధ్యాయః, వాస్తుకే గృహవాస్తుకమ్, ఆదితః పఞ్చషష్టితమోఽధ్యాయః.

వ్యా. 1. ఇంట్లో అద్దెకు ఉన్నవాడు (కాంగ్లే), ఇంత కాలానికి ఇంత జీతం ఇస్తాను అని కుదుర్చుకొనిన సేవకుడు(గ.శా.) నిర్ణయించుకొన్న కాలం దాటిన తరవాత "ఇంక నివసించవచ్చు" అని చెప్పినా కూడ నివసించినా, ఇంకా నిర్ణయించుకున్న కాలం పూర్తికాకముందే వానిని వెళ్లగొట్టినా పన్నెండు పణాల దండం. అయితే పారుష్యం, దొంగతనం, సాహసకృత్యం, స్త్రీసంబంధం, అనుభించే అధికారం లేనిదానిని అనుభించడం అనే

దోషాలు చేసినవానిని వెళ్లగొట్టినా దండం లేదు. తనంతట తానే మధ్యలో వెళ్లిపోయేవాడు సంవత్సరానికి ఇవ్వవలసిన దానిలో ంగిలిన సొమ్మును ఇచ్చివేయాలి.

2. ఒకే ఇంట్లో ఉంటున్నా కూడ అవసరం వచ్చినప్పుడు సహాయం చెయ్యని వానికి ఇంట్లో అందరూ సమంగా ఉపయోగించవలసిన దానికి (సామాన్యభోగం) అవరోధం కల్పించినవానికీ పన్నెండు పణాల దండం. అలాంటి సామాన్యభోగాన్ని నశింపచేస్తే ఇరవైనాలుగు పణాలు దండం.

3. కోష్ఠాలు (sheds) ముందు వాకిళ్లు, మలమూత్రంసర్జన స్థానాలు, అగ్నిస్థానం, ధాన్యం దంపే స్థానం, ఆచ్ఛాదనం లేని ఇతరప్రదేశాలు ఇంట్లో ఉన్న వాళ్లందరికీ (ఇంటియజమానులకు, అద్దెకు ఉన్నవాళ్లకీ) సామాన్యభోగంగా చెప్పబడ్డాయి.


"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో, "వాస్తుకంలో గృహవాస్తుకం" అనే ఎనిందవ అధ్యాయం, ప్రారంభం నుంచి అరవైఐదవ అధ్యాయం సమాప్తం.

అథ నవమోధ్యాయః
ఏకషష్ఠితమం ప్రకరణమ్ - వాస్తుకం, వాస్తుంక్రయః

మూ. 1. జ్ఞాతిసామన్తధనికాః క్రమేణ భూంపరిగ్రహాన్ క్రేతుమభ్యా భవేయుః. తతోన్యే బాహ్యాః. 2. సామన్తచత్వారింశత్కుల్యా గృహప్రతిముఖే వేశ్మ శ్రావయేయుః. సామన్తగ్రామవృద్ధేషు క్షేత్రమ్, ఆరామమ్, సేతుబన్ధం తటాకమ్, ఆధారం వా మర్యాదాసు యథాసేతుయోగమ్. "అనేనార్ఘేణ కః క్రేతా" ఇతి త్రిః ఆఘుషితమ్ అవ్యాహతం క్రేతా క్రేతుం లభేత. 3. స్పర్ధయా వా మూల్యవర్ధనే మూల్యవృద్ధిః సశుల్కా కోశం గచ్ఛేత్. ంక్రయప్రతిక్రోష్టా శుల్కం దద్యాత్.

వ్యా. 1. గృహాదులు అమ్మకానికి పెట్టినప్పుడు ఆ గృహాదిస్థిరాస్తులను (భూంపరిగ్రహాన్) కొనడానికి క్రమంగా జ్ఞాతులు (దాయాదులు), దాయాదులు లేకపోతే ఇరుగుపొరుగువాళ్లు, వాళ్లు లేకపోతే ఋణం ఇచ్చినవాళ్లు (ధనిక) అర్హత కలవాళ్లు. ఈ మూడు రకాలవాళ్లూ కూడ లేకపోతే బైటవాళ్లు కొనవచ్చును.

2. ఇరుగుపొరుగు కుటుంబాలకు చెందిన నలభైమంది అమ్మదలచిన ఇంటి ఎదుట నిలబడి (ఈ ఇల్లు అమ్మబడును అని తెలియపర్చాలి. పొలాలు, ఉద్యానాలు, సేతుబంధం (గట్టు) చెరువు, ఇతరజలాధారాలు అమ్మేటప్పుడు ఇరుగుపొరుగువారిని, గ్రామపెద్దలను పిలిపించి, వాటి సరిహద్దుల దగ్గర నిలబడి, సరిహద్దు గుర్తులను చూపుతూ వాటిని గూర్చి ంనిపింపచేయాలి. "దీనిని ఇంత మూల్యం ఇచ్చి ఎవరు కొంటారు" అని మూడుసార్లు బిగ్గరగా ఘోషణ చేసిన తరవాత, జ్ఞాతులు మొదలైన వాళ్లెవరూ అభ్యంతరం చెప్పకపోతే దానిని కొనదలచుకొన్నవాడు కొనవచ్చును.





3. పోటీపడి మూల్యం పెంచినట్లయితే ఆ పెంచిన మూల్యం పన్నుతో సహా రాజుగారి ఖజానాలో చేరాలి. అ్మినప్పుడు ఎక్కువ పాట పాడి కొన్నవాడు (ంక్రయప్రతిక్రోష్ట) పన్ను చెల్లించాలి.

మూ. 1. అస్వాంప్రతిక్రోశే చతుర్వింశతిపణో దణ్డః. సప్తరాత్రాదూర్ధ్వమ్ అనభిసరతః ప్రతిక్రుష్టో ంక్రీణీత. ప్రతిక్రుష్టాతిక్రమే వాస్తుని ద్విశతో దణ్డః, అన్యత్ర చతుర్వింశతిపణో దణ్డః. ఇతి వాస్తుంక్రయః.

2. సీమా◌ంవాదం గ్రామయోరుభయోఃసామన్తా పఞ్చగ్రా◌ం దశగ్రా◌ం వా సేతుభిః స్థావరైః కృత్రిమైర్వా కుర్యాత్.

3. కర్షకగోపాలవృద్ధకాః పూర్వభుక్తికా వా, అబాహ్యాః సేతూనామ్ అభిజ్ఞాః బహవః ఏకో వా నిర్దిష్య సీమాసేతూన్ ◌పరీతవేషాః సీమానం నయేయుః. ఉద్దిష్టానాం సేతూనామ్ అదర్శనే సహస్రదణ్డః. తదేవ నీతే సీమాపహారిణాం సేతుచ్ఛిదాం చ కుర్యాత్.

వ్యా. 1. గృహాదులయందు అధికారం లేనివాడు వాటి అమ్మకానికై వేలం పాట పెడితే ఇరవైనాలుగు పణాల దండం. పాటపాడినవాడు ఏడు రోజుల దాకా ఆ కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకొనడానికి రాకపోతే, ఏడు రోజుల తరవాత ఆ వాస్తువును మరొకరికి అ◌్మనట్లయితే రెండు వందల పణాల దండం. వాస్తువు కాక పశువులు మొదలైనవాటిని అ◌్మతే ఇరవైనాలుగు పణాల దండం. ఇది వాస్తు◌క్రయానికి సంబంధించిన ◌షయం.

2. రెండు గ్రామాల మధ్య సీమా◌ంవాదం (పొలిమేరలను గూర్చిన ◌వాదం) ఏర్పడినప్పుడు చుట్టు ప్రక్కల ఐదు గ్రామాలవాళ్లు గాని, పది గ్రామాలవాళ్లు గాని, అనగా ఆ గ్రామాలలో ఉన్న వ్యవహారజ్ఞులైన పెద్దమనుషులు స్థిరమైన (పర్వతాలు, నదులు, అరణ్యాలు మొదలైన సేతువులను) (సరిహద్దు గుర్తులను) పట్టి గాని, కృత్రిమములైన, (మనుష్యులు ఏర్పరచిన భూ◌ంలో కప్పిన) ఊక, బొగ్గులు, బూడిద మొదలైన సేతువులను పట్టిగాని నిర్ణయం చెయ్యాలి.

3. పూర్వం ఆ ప్రాంతాలను అనుభ◌ంచిన కర్షకులలో వృద్ధులు గాని, గోపాలులలో వృద్ధులు గాని, ఆ సేతువులను గూర్చి బాగా తెలిసిన అక్కడనే నివసించేవాళ్లు చాలమంది గాని, ఒక్కడే గాని స్త్రీవేషం ధరించి సరిహద్దులలోని సేతువులను వ్రేళ్లతో చూపి సరిహద్దులు నిర్ణయించాలి (వాళ్లు స్త్రీవేషం ధరించడం ఒక ఆచారం). వాళ్లు చెప్పిన సేతువులు కనబడకపోతే చూపినవానికి వెయ్యి పణాలు దండం. వాళ్లు చెప్పిన ప్రకారం సీమ నిర్ణయించినట్లయితే అక్కడ సరిహద్దు చిహ్నాలైన వృక్షాదులను కొట్టివేసి సరిహద్దులు కనబడకుండా చేయడానికి ప్రయత్నించినవాళ్లకి కూడా అదే దండం ◌ధించాలి.

మూ. 1. ప్రనష్ట సేతుభోగం వా సీమానం రాజా యథోపకారం ◌భజేత్.

2. క్షేత్ర◌ంవాదం సామన్తగ్రామవృద్ధాః కుర్యుః. తేషాం ద్వైధీభావేయతో బహవః శుచయః, అనుమతా వా తతో నియచ్ఛేయుః. మధ్యం వా గృహ్ణీయుః. తదుభయపరోక్తం వాస్తు రాజా హరేత్ ప్రనష్టస్వా◌కం చ. యథోపకారం వా ◌భజేత్.

3. ప్రసహ్యాదానే వాస్తుని స్తేయదణ్డః, కారణాదానే ప్రయాసమ్ ఆజీవం చ పరిసంఖ్యాయ బన్ధం దద్యాత్. మర్యాదాపహరణే పూర్వః సాహసదణ్డః. మర్యాదాభేదే చతుర్వింశతిపణః.

4. తేన తపోవన◌ంతమహాపథశ్మశానదేవకులయజనపుణ్యస్థాన ◌వాదా వ్యాఖ్యాతాః. ఇతి మర్యాదాస్థాపనమ్.


వ్యా. 1. సరిహద్దుల గుర్తులు పూర్తిగా పోయి, ఎవరి భోగంలో (ఎవరి చేతి క్రింద) ఉన్నదో కూడ తెలియని సరిహద్దును రాజు ఉపకారానికి అనుగుణంగా (అందరికీ ఉపయోగించే ◌ధంగా) ◌భజించాలి. (నిర్ణయించాలి).

2. పొలాలకి సంబంధించిన ◌వాదాలను చుట్టు ప్రక్కల ఉన్న గ్రామవృద్ధులు పరిష్కరించాలి. వాళ్లలో అభిప్రాయభేదం ఉంటే చాలామంది ఏ పక్షంలో ఉంటారో ఆ పక్షానికి గాని, పరిశుద్ధమైన చరిత్ర కలవాళ్లు చెప్పిన ◌ధంగా గాని, ◌వాదం వచ్చిన రెండు పక్షాలవాళ్లకు అంగీకారయోగ్యమైన ◌ధంగా గాని నిర్ణయించాలి. లేదా మధ్యమార్గం అవలంబించి నిర్ణయించాలి (తునితగవు). ఏ పక్షంవాళ్లకీ చెందనిదిగా చెప్పబడిన వాస్తువును, స్వా◌ లేని వాస్తువును రాజు తీసుకోవాలి. లేదా ఆ ప్రాంతంలో అందరికీ ఉపయోగించే ◌ధంగా ◌భజించాలి.

3. వాస్తువును బలాత్కారంగా ఆక్ర◌ుస్తే దొంగతనం చేసినందుకు ఎలాంటి దండమో అలాంటి దండం ◌ధించాలి. ఒకడు మరి యొకని వాస్తువును (ఋణం ఇవ్వడంవంటి) తగిన హేతువుచేత ఆక్ర◌ుంచినట్లయితే వెనుకటి యజమాని శరీరకష్టాన్నీ, ఆతనికి కావలసిన జీవనోపాధినీ లెక్కచూచి వానికి ఆ బంధం (సొమ్ము) ఇవ్వాలి. సరిహద్దు గుర్తులను తీసివేసినవానికి పూర్వసాహసదండం ◌ధించాలి. సరిహద్దు గుర్తులు కొంతవరకు లేకుండా చేసినవానికి ఇరవైనాలుగు పణాల దండం.

4. ఇంతవరకు చెప్పిన గృహాదిసీమల ◌వాదాన్ని పట్టి తపోవనాలు, ◌◌తాలు (పశుసంచారభూములు), మహామార్గాలు (ఐ ఊూశా ), శ్మశానాలు, దేవాలయాలు, యజ్ఞస్థానాలు, పుణ్యస్థానాలు- ◌టికి సంబంధించిన ◌వాదాలు వ్యాఖ్యానించబడిన◌. అనగా ఆ నియమాలే ◌టికి కూడా వర్తిస్తాయి అని అర్థం. ఇది మర్యాదాస్థాపనానికి (సరిహద్దుల నిర్ణయానికి) సంబంధించిన ◌షయం.

188



మూ. 1. సర్వ ఏవ ◌వాదాః సామన్తప్రత్యయాః. ◌◌తస్థల కేదారషణ్డఖలవేశ్మ వాహనకోష్ఠానాం పూర్వం పూర్వమబాధం సహేత.

2. బ్రహ్మసోమారణ్యదేవయజనపుణ్యస్థానవర్జాః స్థలప్రదేశాః. 3. ఆధారపరివాహకేదారో పభోగైః పరక్షేత్రకృష్టబీజహింసాయాం యథోపఘాతం మూల్యం దద్యుః. కేదారారామసేతుబన్ధానాం పరస్పరహింసాయాం హింసాద్విగుణో దణ్డః.

3. పశ్చాన్ని◌ష్టమధరతటాకం నోపరితటాకస్య కేదారముదకేనా ప్లావయేత్. ఉపరిని◌ష్టం నధరతటాకస్య పూరాస్రావం వారయేత్ అన్యత్ర త్రివర్షోపరతకర్మణః. తస్యాతిక్రమే పూర్వః సాహసదణ్డః తటాకవామనం చ.

వ్యా. 1. అన్ని ◌వాదాలు ఇరుగుపొరుగువాళ్లు ఇచ్చే సాక్షా ్యధారాలను పట్టి నిర్ణయించాలి. ◌◌తం(పశుసంచారభూ◌), మెట్టభూములు, వరి మొదలైనవాటి స్థానాలు - ◌టిలో పూర్వపూర్వం ఉత్తరోత్తరంవల్ల కలిగే శ్రమను సహించాలి. అనగా స్థలంవల్ల ◌◌తానికి ఆక్రమణాదికం జరిగినా, కేదారంవల్ల ◌◌తస్థలాలకి ఆక్రమణం జరిగినా ఈ తరువాతివాటిచేత పూర్వం చెప్పినవాటికి ఆ బాధం కలిగినా అది అంతగా ◌వాదస్థానం కాకూడదు అని అర్థం.

2. పైనచెప్పిన స్థలాల్లో (మెట్టప్రదేశాలలో) వేదాధ్యయనం జరిగే అరణ్యాలు, యజ్ఞం చేసే అరణ్యాలు, దేవపూజాస్థానాలు, పుణ్యస్థానాలు చేరవు. ◌టిని సామాన్య స్థలాలుగా పరిగణించకూడదు అని అర్థం. 3. జలాధారం (ɾ ।ఎు ౨) త్రవ్వడంచేత గాని, నీళ్లు ప్రవహింపచేయడంచేత గాని, చేలకు నీళ్లు పెట్టడంచేత గాని ప్రక్కవాళ్లు దున్నుకొన్న భూ◌కి, బీజాలకీ హింస కలిగితే నష్టం అంచనా వేసి అది చెల్లించాలి. కేదారాలు, ఆరామాలు, సేతుబంధాలు - ◌టికి ఒకదానివల్ల ఒకదానికి బాధ కలిగితే ఎంత నష్టం కలిగినదో దానికి రెట్టింపు దండం.

3. పల్లంలో తరవాత త◌్వంచిన చెరువునీటిలో అంతకు ముందే ఎత్తు◌ద నున్న చెరువు నీటితో సాగు చేసే చేలను నింపకూడదు, ఎత్తు◌ద నున్న చెరువునుంచి పల్లంలో ఉన్న చెరువులోనికి వెడుతున్న నీటి ప్రవాహాన్ని అడ్డుపెట్టగూడదు. అయితే పల్లంలో ఉన్న చెరువు మూడు సంవత్సరాలపాటు ఎండిపోయి దాని ద్వారా సాగు జరగనప్పుడు దానిలోనికి నీరు రాకుండా చేసినా దోషం లేదు. దీనిని అతిక్ర◌ుస్తే పూర్వసాహసదండం ◌ధించాలి, ఆ తటాకాన్ని జలశూన్యం చెయ్యాలి.

మూ. 1. పఞ్చవర్షోపరతకర్మణః సేతుబన్ధస్య స్వామ్యం లుప్యేత అన్యత్ర ఆపద్భ్యః.


2. తటాకసేతుబన్ధానాం నవప్రవర్తనే పాఞ్చవర్షికః పరిహారః. భగ్నోత్సృష్టానాం చాతుర్వర్షికః. సముపారూఢానాం త్రైవర్షికః. స్థలస్య ద్వైవర్షికః. స్వాత్మాధానే విక్రయే చ.

3. ఖాతప్రావృత్తిమనదీనిబన్ధాయతనతటాకకేదారారామషణ్డవాపానాం సస్యవర్ణభాగోత్త

రికమ్, అన్యేభ్యో వా యథోపకారం దద్యుః.

4. ప్రక్రయావక్రయాధిభాగభోగనిసృష్టోపభోక్తారశ్చైషాం ప్రతికుర్యుః. అప్రతీకారే హీనద్విగుణో దణ్డః.

189



వ్యా. 1. ఐదు సంవత్సరాల పాటు ఉపయోగించని సేతుబంధం (ఆనకట్ట = Water work ) మీద దాని స్వామికి (యజమానికి) స్వామిత్వం (Ownership) తొలగిపోతుంది.
అయితే- ఏదైన ఆపదచేత దానిని ఉపయోగించజాలకపోతే తొలగదు.
2. చెరువులు, సేతుబంధాలు క్రొత్తగా ఏర్పరిస్తే అలా ఏర్పరచినవాళ్లకి ఐదు సంవత్సరాల పాటు పన్ను పరిహారం (మినహాయింపు) ఉంటుంది. పాడైపోయినవాటిని, విడిచిపెట్టివేసినవాటిని మరమ్మత్తుచేసి పునరుద్ధరిస్తే నాలుగు సంవత్సరాల పాటు పన్ను మినహాయింపు. గడ్డి, మొక్కలు మొలిచి పాడైపోయిన వాటిని పునరుద్ధరిస్తే మూడు సంవత్సరాలు పన్ను మినహాయింపు, మెట్టభూమిని సేద్యంలోనికి తీసికొనివస్తే రెండు సంవత్సరాలు పన్ను మినహాయింపు. ఇలాంటివాటిని పునరుద్ధరించినవానికి వాటిని తాకట్టుపెట్టడానికి, అమ్మడానికీ కూడ అధికారం ఉంటుంది.
3. ఈ వాక్యంలో 'తటాక' తరవాత 'ఉదకమ్' అని ఉంటే బాగుంటుందని కాంగ్లే. తవ్విన బావులనుండి, నదులనుండి, నదులకు ఆనకట్ట కట్టగా దానినుండి, చెరువులనుండి లభించే జలాన్ని వాటి స్వాములు వరిచేలు, తోటలు, ఆరటితోపులు మొదలైనవాటిని పెంచేవారికి మంచి సస్యంలో కొంతభాగం తీసికొని ఇవ్వాలి. ఇతరులకు కూడా, వాళ్లు తమ కిచ్చే ప్రతిఫలానుసారం ఇవ్వవచ్చు.
4. క్షేత్రాదులను కొనుక్కొని అనుభవించే వాళ్లు, కౌలుకి అనుభవించేవాళ్లు, అద్దెకు అనుభవించేవాళ్లు తాకట్టు తీసికొని అనుభవించేవాళ్లు, అనుమతి తీసికొని అనుభవించేవాళ్లు ఈ నూతులు మొదలైనవాటికి అవసరం వచ్చినప్పుడు మరమ్మత్తు చేస్తూ ఉండాలి. చేయకపోతే, చేయకపోవడంవల్ల కలిగిన నష్టానికి రెట్టింపు దండం.
శ్లో. సేతుభ్యో ముఞ్చతస్తోయమవారే షట్పణో దమః,
వారే వా తోయమన్యేషాం ప్రమాదేనోపరున్ధతః.
ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే నవమోఽధ్యాయః, వాస్తుకే వాస్తువిక్రయః, సీమావివాదః, క్షేత్రవివాదః, మర్యాదాస్థాపనమ్, బాధాబాధికమ్; ఆదితః షట్షష్టితమోఽధ్యాయః.
వ్యా. తన వంతు కానప్పుడు సేతువునుండి నీళ్లు తన చేనులోనికి విడిచేవానికి ఆరు పణాల దండం. ఇతరుల వంతు అయినప్పుడు, తెలియక, నీరు వెళ్లకుండా చేసినవానికి కూడ ఆరు పణాల దండం.
"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో, వాస్తుకంలో వాస్తువిక్రయం, సీమావివాదం, క్షేత్రవివాదం, మర్యాదాస్థాపనం, బాధాబాధికం" అనే నవమాధ్యాయం, ప్రారంభంనుంచి అరవైఆరవ అధ్యాయం సమాప్తం.
అథ దశమోఽధ్యాయః
ఏకషష్టతమ - ద్విషష్టితమప్రకరణే - వాస్తుకం, వివీతక్షేత్రపథహింసా,

సమయస్థానపాకర్మ చ. (వాస్తుకం పశుసంచారస్థానాలకి, పొలాలకి, మార్గాలకి నష్టం కలిగించడం. అలవాటుగా వస్తూన్న నియమాలను పాటించకపోవడం).

మూ. 1. కర్మోదకమార్గముచితం రున్ధతః కుర్వతః అనుచితం వా పూర్వః సాహసదణ్డః.

2. సేతుకూపపుణ్యస్థానచైత్యదేవాయతనాని చ పరభూమౌ నివేశయతః పూర్వానువృత్తం ధర్మసేతుమాధానం, ంక్రయం వా నయతో నాయయతో వా మధ్యమః సాహసదణ్డః, శ్రోతౄణాముత్తమః అన్యత్ర భగ్నోత్సృష్టాత్.

3. స్వామ్యభావే గ్రామాః పుణ్యశీలా వా ప్రతికుర్యుః.

4. పథిప్రమాణం దుర్గనివేశనే వ్యాఖ్యాతమ్. క్షుద్రపశుమనుష్య పథంరున్ధతః ద్వాదశపణో దణ్డః. మహాపశుపథం చతుర్వింశతిపణః. హస్తి క్షేత్ర పథం చతుష్పఞ్చాశత్పణః. సేతువనపథం షట్ఛతః. శ్మశానగ్రామపథం ద్విశతః. ద్రోణముఖపథం పఞ్చశతః. స్థానీయరాష్ట్రంంతపథం సాహస్రః. అతికర్షణే చైషాం దణ్డచతుర్థా దణ్డాః. కర్షణే పూర్వోక్తాః.


వ్యా. 1. చాలా కాలంనుంచి ఉంటూన్న సాగుకు ఉపయోగించే జలమార్గానికి (కాలువలు మొదలైనవాటికి) అడ్డుపెట్టినా, పూర్వంనుంచీ లేని దానిని కొత్తగా ఏర్పాటు చేసినా అలా చేసినవానికి పూర్వసాహసదండం.

2. ఇతరుల స్థలాలలో సేతువులు, కూపాలు, పుణ్యస్థానాలు, చైత్యాలు, దేవాలయాలు ఏర్పాటు చేసినవానికి (కట్టినవానికి), పూర్వంనుంచీ వస్తూన్న ధర్మసేతువును (ధర్మార్థం ప్రాచీనులెవరో నెలకొల్పిన సేతుకూపతటాకాదికాన్ని ాణుమ్రానీ తాకట్టు పెట్టినా లేక అంమ్మవేసినా, అలా చేసిన వానికి, చేయించినవానికి మధ్యమసాహసదండం. అయితే ఆ ధర్మసేతువు మొదలైనం పాడుపడిపోయినా, ఉపయోగంలో లేకపోయినా ఈ దండం ఉండదు.

3. ఈ ధర్మసేతువును స్థాపించిన స్వాు వాని పుత్రపౌత్రాదులు లేకపోతే పుణ్యస్వభావం గల వారు గాని గ్రామస్థులు గాని వాటిని పునరుద్ధరించాలి.

4. మార్గాల (రోడ్ల) ప్రమాణం ఎలా ఉండాలో దుర్గనివేశంలో చెప్పబడింది. మేకలు గొఱ్ఱెలు మొదలైన చిన్న పశువులు, మనుష్యులు నడిచే మార్గానికి అవరోధం కలిగించినవానికి పన్నెండు పణాల దండం. గోవులు, అశ్వాలు మొదలైన పెద్ద పశువుల మార్గానికి అవరోధం కల్పించినవానికి ఇరవైనాలుగు పణాల దండం. గజసంచారమార్గానికి అవరోధం కల్పించినవానికి యాభైనాలుగు పణాల దండం. సేతువుల దగ్గరికీ, అరణ్యాలకీ వెళ్లే మార్గానికి అవరోధం కలిగించేవానికి ఆరు వందల పణాల దండం. శ్మశానమార్గానికి, గ్రామమార్గానికి అవరోధం కల్పించినవానికి ఐదు వందల పణాల దండం. ద్రోణముఖమార్గానికి, రాష్ట్రమార్గానికి, ంంతమార్గానికి అడ్డు కల్పించేవానికి వెయ్యి పణాల దండం. ఈ మార్గాలకు పూర్తిగా అవరోధం కలిగించకుండా ంటి వైశాల్యం తగ్గించినవానికి పైన చెప్పిన దండాలలో నాల్గవ వంతు దండం. ఆ మార్గాలు దున్ని వ్యవసాయం చేస్తే పైన చెప్పిన దండమే ంధించాలి.





మూ. 1. క్షేత్రికస్య ఆక్షిపతః క్షేత్రమ్ ఉపవాసస్య వా త్యజతః బీజకాలే ద్వాదశపణో దణ్డః అన్యత్ర దోషోపనిపాతాంషహ్యేభ్యః.

2. కరదాః కరదేషు ఆధానం ంక్రయం వా కుర్యుః, బ్రహ్మదేయికా బ్రహ్మదేయికేషు. అన్యథా పూర్వః సాహసదణ్డః, కరదస్య వాఃకరదగ్రామం ప్రంశతః.

3. కరదం తు ప్రంశతః సర్వద్రవ్యేషు ప్రాకామ్యం స్యాత్ అన్యత్ర అగారాత్. తదప్యస్మై దద్యాత్.

4. అనాదేయమ్ అకృషతః అన్యః పఞ్చ వర్షాణి ఉపభుజ్య ప్రయాసనిష్క్రయేణ దద్యాత్.

5. అకరదాః పరత్ర వ్రజన్తః భోగముపజీవేయుః.

వ్యా. 1. విత్తనాలు చల్లే కాలంలో భూస్వామి కౌలుదారునుండి భూమి వెనుకకు తీసుకొన్నా, కౌలుదారు విత్తనాలు నాటకపోయినా పన్నెండు పణాల దండం. అయితే క్షేత్రంలో దోషం ఉన్నా, ఆకస్మికమైన ఆపద ఏదైనా వచ్చినా, సహింపశక్యంకాని రోగాదులు కలిగినా దండం లేదు.

2. రాజుకు పన్ను చెల్లించేవాళ్లు తమ ఆస్తులను పన్ను చెల్లించేవాళ్లకే తాకట్టు పెట్టడం కాని, అమ్మడం కాని చెయ్యాలి. పన్నులు లేకుండా దానం చేసిన భూముల స్వాములైన బ్రాహ్మణులు (బ్రహ్మదేయికులు) తమ భూములను అలాంటి బ్రహ్మదేయులకే తాకట్టు పెట్టడం గాని, అమ్మడం గాని చెయ్యాలి.

3. పన్ను ఇచ్చే గ్రామంలో ఉండేవాడు పన్ను ఇచ్చే మరొక గ్రామానికి నివాసార్థం వెడితే ఆతడు గృహం తప్ప తనకు కావలసినవన్నీ పొందవచ్చును. కాని (గ్రామాధికారికి ఇష్టం అయితే) ఆతనికి గృహం కూడా ఇవ్వవచ్చును.

4. ఒక భూస్వామి వ్యవసాయం చేయడానికి శక్యంకాని భూమిని దున్నజాలకపోతే ఆ భూమిని మరొకడు ఆతనినుండి తీసికొని, ఐదు సంవత్సరాలు అనుభవించి, నూతులు చెరువులు తవ్వడం వంటి తాను చేసిన పరిశ్రమకు ప్రతిఫలం (నిష్క్రయం=Compensation) తీసికొని తిరిగి ఆ భూస్వామికి ఇచ్చివేయాలి.

5. మరొక ప్రదేశంలో నివసించే పన్ను ఇవ్వని భూస్వాములు భూములనుండి వచ్చేదాన్ని అనుభవించవచ్చు. పన్ను చెల్లించేవాళ్లు మాత్రం కౌలుకు ఇవ్వకూడదు అని భావం అయిఉంటుందని కాంగ్లే.

మూ. 1. గ్రామార్థేన గ్రామికం వ్రజన్తం ఉపవాసాః పర్యాయేణ అను గచ్ఛేయుః. అననుగచ్ఛన్తః పణార్ధపణికం యోజనం దద్యుః.

2. గ్రామికస్య గ్రామాదస్తేనపారదారికం నిరస్యతః చతుర్వింశతిపణో దణ్డః, గ్రామస్యోత్తమః.

3. నిరస్తస్య ప్రవేశో హ్యధిగమేన వ్యాఖ్యాతః.

4. స్తమ్భైః సమన్తతో గ్రామాత్ ధనుఃశతాపకృష్టముపసాలం కారయేత్.

5. పశుప్రచారార్థం వివీతమాలవనేన ఉపజీవేయుః.

వ్యా. 1. గ్రామముఖ్యుడు గ్రామం పనిమీద బైటకు వెడుతున్నప్పుడు కౌలుదారులు వంతుల ప్రకారం ఆతనితో కూడా వెళ్లాలి. అలా వెళ్లనివాళ్లు యోజనం దూరానికి ఒకటిన్నర పణాల చొప్పున (ఆతనికి లేదా రాజుకు) జుర్మానా చెల్లించాలి.

2. గ్రామముఖ్యుడు దొంగకానివానిని కాని, పరభార్యాగామి కాని వానిని గాని గ్రామంనుంచి బైటకు గెంటించి వేస్తే ఆ గ్రామముఖ్యునికి ఇరవైనాలుగు పణాల దండం. గ్రామానికి ఉమ్మడిగా ఉత్తమసాహసదండం.

3. గ్రామంనుంచి బహిష్కరించబడినవాడు (చోరుడు, పరభార్యాగామి మొదలైనవాడు) తిరిగి గ్రామంలో ప్రవేశిస్తే ఎంత దండం విధించాలి అనేది అధిగమంచేత (నిషేధించబడిన స్థానానికి వెడితే ఏ దండం చెప్పబడిందో దానిచేత) విశదీకరించబడినట్లే, అనగా అధిగమానికి (Tresspass) ఏ దండమో అదే.

4. గ్రామం చుట్టూ నూరు ధనుస్సుల దూరంలో శిలాస్తంభాలతో గాని కఱ్ఱ స్తంభాలతో గాని ఉపప్రాకారం (ప్రాకారం లోపల చిన్న ప్రాకారం) నిర్మింప చెయ్యాలి.

5. గ్రామంలో ఉన్న కొంతమంది పశుసంచారభూమిలో ఉన్న గడ్డి కోసికొని జీవనోపాధి కల్పించుకోవాలి.


మూ. 1. ంంతం భక్షయిత్వా అపసృతానామ్ ఉష్ట్రమహిషాణాం పారికం రూపం గృహ్ణీయుః. గవాశ్వఖరాణాం చార్ధపాదికమ్. క్షుద్రపశూనాం షోడశభాగికమ్.

2. భక్షయిత్వా నిషణ్ణానామేత ఏవ ద్విగుణా దణ్డాః. పరివసతాం చతుర్గుణాః. గ్రామదేవవృషా వా అనిర్దశాహా వా ధేనుః ఉక్షాణః, గోవృషాశ్చ అదణ్డ్యాః.

3. సస్యభక్షణే సస్యోపఘాతం నిష్పత్తితః పరిసంఖ్యాయ ద్విగుణం దాపయేత్.

4. స్వాంనశ్చా అనివేద్య చారయతోః ద్వాదశపణో దణ్డః. ప్రముఞ్చ తశ్చతుః ర్వింశతిపణః పాలినామర్ధదణ్డః. తదేవ షణ్డభక్షణే కుర్యాత్. వాటభేదే ద్విగుణః. వేశ్మఖలవలయగతానాం చ ధాన్యానాం భక్షణే హింసాప్రతీకారం కుర్యాత్.

191



వ్యా. 1. ఒంటెలు, దున్నపోతులు ంంతంలో (పచ్చికబీడులో) మేసి వెళ్లిపోతే పణంలో నాల్గవ వంతు వసూలు చెయ్యాలి. గోవులు, గుఱ్ఱాలు, గాడిదలు మేసి వెళ్లిపోతే పణంలో ఎనిందవ వంతు, మేకలు మొదలైన చిన్న పశువులకు పణంలో పదహారవవంతు వసూలు చెయ్యాలి.

2. అం మేసి అక్కడనే కూర్చుంటే పైన చెప్పిన దండాలకు రెట్టింపు వసూలు చెయ్యాలి. రాత్రికూడా అక్కడనే ఉండిపోతే నాలుగు రెట్లు దండం. గ్రామదేవాలయానికి సంబంధించిన ఆబోతు, ఈని పదిరోజులు పూర్తికాని ఆవు, పిల్లలను పుట్టించకలిగిన ఎద్దులు మేసినా దండం లేదు.

3. పశువులు ఎవరి చేనిలో నైనా పడి భక్షించి సస్యానికి నష్టం కలిగిస్తే ఎంత నష్టం కలిగి ఉంటుందో అంచనా వేసి దానికి రెట్టింపు ఆ భూస్వాంకి ఇప్పించాలి.

4. భూస్వాంకి తెలపకుండా అతని భూంలో తన పశువుల్ని మేపినవానికి పన్నెండు పణాల దండం. ఆ భూంలో తన పశువులను వదలివేస్తే ఇరవైనాలుగు పణాల దండం. క్షేత్రపాలకుడు (పాలేరు) ఆ ంధంగా చేస్తే సగం దండం. షండాలు (అరటితోటలు మొదలైనం) తిన్నా కూడ అంతే దండం, కంచెను భేదించి పశువులను మేపడం మొదలైనది చేస్తే పైన చెప్పినదానికి రెట్టింపు దండం. ఇంట్లోను, కళ్లంలోను, రాసిలోను ఉన్న ధాన్యం తిన్నా కూడ అంతే దండం. పైన చెప్పిన అన్ని ంధాలా కలిగిన నష్టానికి ప్రతీకారం (పరిహారం ఈుప్రా! ఞ్తు) కూడా చెయ్యాలి. (ఇప్పించాలి).

మూ. 1. అభయవనమృగాః పరిగృహీతా వా భక్షయన్తః స్వాంనో నివేద్య యథావధ్యాః తథా ప్రతిషేద్ధవ్యాః.


2. పశవో రశ్మిప్రతోదాభ్యాం వారయితవ్యాః. తేషామ్ అన్యథా హింసాయాం దణ్డపారుష్యదణ్డాః. ప్రార్థయమానాః దృష్టాపరాధా వా సర్వోపాయైః నియన్తవ్యాః. ఇతి క్షేత్రపథహింసా.

3. కర్షకస్య గామమభ్యుపేత్య అకుర్వతః గ్రామ ఏవ అత్యయం హరేత్, కర్మాకరణే కర్మవేతనాద్ద్విగుణమ్, హిరణ్యాదానే ప్రత్యంశద్విగుణమ్; భక్ష్యపేయాదానే చ ప్రహవణేషు ద్విగుణమంశం దద్యాత్.

వ్యా. 1. సస్యాదులను అభయవనంలోని మృగాలు గాని, రక్షించబడిన మృగాలుగాని భక్షిస్తూన్నప్పుడు వాటి స్వాములకు తెలిపి, ఆ పశువులకు దెబ్బతగలకుండా వాటిని నివారించాలి.

2. పశువులను త్రాళ్లతోను, కొరడాతోను కొట్టి నివారించాలి. అంతకంటె గట్టిగా కొట్టి నివారిస్తే దండపారుష్యానికి ఏ దండమో ఆ దండం (కొట్టినవానికి) ిధించాలి. ఎదిరించి ీద పడే పశువుల్నీ, పూర్వం ఎవరినైనా పొడిచి హింసించినట్లు ప్రసిద్ధమైన పశువుల్ని అన్ని ిధాలైన ఉపాయాలచేత అదుపుచెయ్యాలి. ఇది క్షేత్రపథహింస.

192



3. ఎవరైనా కర్షకుడు వ్యవసాయం పని చేస్తానని అంగీకరించి గ్రామానికి వచ్చి అక్కడ నివసిస్తూ ఆ పని చేయకపోయినట్లయితే వానినుండి వసూలు చేసే జుర్మానా గ్రామంవాళ్లే తీసుకోవాలి. (రాజు తీసుకొనకూడదు), అందరూ కలిసి చేసే పనిలో అతడు తనవంతు పని చేయనందుకు దండం అతడు పని చేస్తే ఎంత వేతనమో దానికి రెట్టింపు ిధించాలి.

అందరూ కలిసి జరుపుకొనే ఉత్సవాదులలో తన వంతుచందా ఇవ్వనివాడు ప్రతి ఒక్క అంశానికీ రెట్టింపు చెల్లించాలి. ఇతరులతో పాటు ఇవ్వవలసిన తినే వస్తువులు, పానీయాలు ఇవ్వనివాడు రెట్టింపు అంశం (hare) ఇవ్వాలి.

మూ. 1. ప్రేక్షాయామనంశదః సస్వజనో న ప్రేక్షేత. ప్రచ్ఛన్నశ్రవణేక్షణే చ సర్వహితే చ కర్మణి నిగ్రహేణ ద్విగుణం దద్యాత్.

2. సర్వహితమేకస్య బ్రువతః కుర్యురాజ్ఞామ్. అకరణే ద్వాదశపణో దణ్డః. తం చేత్ సంభూయ వా హన్యుః పృథగేషామపరాధాత్ ద్విగుణో దణ్డః. ఉపహన్తృషు ిశిష్టః.

3. బ్రాహ్మణతశ్చైషాం జ్యైష్ఠం నియమ్యేత. ప్రహవణేషు చైషాం బ్రాహ్మణే నాకామాః కుర్యుః, అంశం చ లభేరన్.

4. తేన దేశజాతికులసంఘానాం సమయస్యానపాకర్మ వ్యాఖ్యాతమ్.

5. శ్లో. రాజా దేశహితాన్ సేతూన్ కుర్వతాం పథి సంక్రమాన్, గ్రామశోభాశ్చ రక్షాశ్చ తేషాం ప్రియహితం చరేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే దశమోఽధ్యాయః, వాస్తుకే ివీతక్షేత్రపథహింసా; వాస్తుకం సమాప్తం సమయస్యానపాకర్మ చ. ఆదితః సప్తషష్టితమోఽధ్యాయః.

వ్యా. 1. గ్రామంలో నాటక- నృత్యసంగీతాదిప్రదర్శనలు ఏర్పాటు చేసినప్పుడు తాను ఇవ్వవలసిన చందా ఇవ్వనివాడు తాను చూడకూడదు, తనవాళ్లని చూడ నివ్వకూడదు. రహస్యంగా ిన్నా చూచినా, గ్రామస్థు లందరికీ హితకరమైన పనిలో పాల్గొనకపోయినా వానినుంచి అతడు ఇవ్వవలసిన చందాకు రెట్టింపు బలవంతంగా వసూలు చెయ్యాలి (కాంగ్లే). అందరికీ హితమైన పనిలో అడ్డు తగిలితే రెట్టింపు చందా వసూలు చేయాలి (గ. శా).

2. ఒక వ్యక్తి అందరికీ హితమైన పనిని ఉపదేశించినప్పుడు అందరూ ఆతని ఆజ్ఞ పాటించాలి. పాటించనివానికి పన్నెండు పణాల దండం. అందరూ కుమ్మక్కయి అలా ఉపదేశించినవానిని కొడితే కొట్టిన వాళ్లందరికీ ఒక్కొక్కనికి అలాంటి అపరాధం చేస్తే ఎంత దండమో దానికి రెట్టింపు దండం ిధించాలి. అనగా ఇరవైనాలుగు పణాల చొప్పున దండం ిధించాలి. ఆతనికి గాయం తగిలేటట్లు కొడితే అధికమైన దండం ిధించాలి. ఎవరిచేతనైనా కొట్టిస్తే మొదట చెప్పిన దండం, స్వయంగా కొడితే అధికమైన దండం అని గ.శా.

3. గ్రామస్థులలో బ్రాహ్మణాదివర్ణాల క్రమాన్ని పట్టి జ్యేష్ఠత్వాన్ని (పెద్దమనిషితనాన్ని) నిర్ణయించాలి. అందరూ కలిసి ఏర్పాటు చేసికొన్న ప్రీతిభోజనాదులలో (ప్రహవణేషు) ఇష్టంలేక పోతే బ్రాహ్మణులు చేరనవసరం లేదు. తమకు రావలసిన భాగం మాత్రం పొందవచ్చు (కాంగ్లే).

4. పైన చెప్పిన దానిచేత ఒక దేశంలోను, జాతిలోను, కులంలోను, సంఘంలోను ఉన్న కట్టుబాట్లను (సమయ) అతిక్రమించకూడదు అనే విషయం, అతిక్రమించినందుకు దండం మొదలైనవి విశదీకరించినట్లే.

5. రాజు దేశానికి హితం చేకూర్చేవాళ్లకీ, సేతువులు (ఆనకట్టలు) నిర్మించేవాళ్లకీ, మార్గాలమీద వంతెనలు నిర్మించేవాళ్లకీ, గ్రామాన్ని అందంగా ఉంచేవాళ్లకీ, గ్రామరక్షణ ఏర్పరచేవాళ్లకీ ప్రియములు, హితములు అయిన పనులు చేస్తూ ఉండాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో దశమాధ్యాయం సమాప్తం. వాస్తుకంలో వివీతక్షేత్రపథహింస సమాప్తం. వాస్తుకం, సమయస్థానపాకర్మకూడ సమాప్తం. ప్రారంభంనుంచి అరవైఏడవ అధ్యాయం సమాప్తం.

అథైకాదశోऽధ్యాయః. త్రిషష్టితమం ప్రకరణమ్ - ఋణాదానమ్ (అప్పు తీసికొనడం)

మూ. 1. సపాదపణా ధర్మ్యా మాసవృద్ధిః పణశతస్య, పఞ్చపణా వ్యావహారికీ, దశపణా కాన్తారగాణామ్, వింశతిపణా సాముద్రాణామ్.


2. తతఃపరం కర్తుః కారయితుశ్చ పూర్వః సాహసదణ్డః. శ్రోతౄణామేకైకం ప్రత్యర్థదణ్డః.

3. రాజన్యయోగక్షేమవహే తు ధనికధారణికయోః చరిత్రమవేక్షేత.

4. ధాన్యవృద్ధిః సస్యనిష్పత్తౌ ఉపార్ధా. పరం మూల్యకృతా వర్ధేత. ప్రక్షేపవృద్ధిః ఉదయాదర్ధం సన్నిధానసన్నా వార్షికీ దేయా.

వ్యా. 1. నూరు పణాలకు నెలకు ఒకటింపావు పణాల వడ్డీ ధర్మసంమతమైనది. వ్యాపారం నిమిత్తం ఇచ్చే ఋణానికి నూటికి ఐదు పణాలు వడ్డీ. అరణ్యాలమీదుగా ప్రయాణం చేసేవాళ్లు నూటికి పది పణాలు వడ్డీ ఇవ్వాలి. సముద్రప్రయాణం చేసే వర్తకులు నూటికి ఇరవై పణాలు వడ్డీ ఇవ్వాలి.

2. ఇందుకు మించి వడ్డీ విధిస్తే ఇచ్చినవానికి, విధించినవానికీ కూడ పూర్వసాహసదండం, ప్రతి సాక్షికీ పూర్వసాహసదండంలో సగం దండం విధించాలి.



3. రాజు అప్పు ఇచ్చినవాని, తీసికొన్నవాని యోగక్షేమాలు చూచే పరిస్థితిలో లేకపోతే (న్యాయాధికారి) ధనిక-ధారణికుల(అప్పిచ్చినవాని - తీసికొన్నవానియొక్క) చరిత్ర ఎట్టిదో పరీక్షించి నిర్ణయం చెయ్యాలి.



4. ధాన్యాలపై (ధాన్యాలపై ధాన్యరూపంలో వసూలు చేసే) వడ్డీ పంటరోజులలో ఇచ్చినదానిమీద సగం ఉండాలి. అనగా ఒక బస్తా ధాన్యం అప్పిస్తే వడ్డీగా అర బస్తా ధాన్యం ఇవ్వాలి. పంటరోజులు కానప్పుడు దానిని ధనరూపంలో మార్చి నెలకి ఇంత అని వడ్డీ ఇవ్వాలి. అసలు మీద

(capital) వడ్డీ లాభంలో సగం ఇవ్వాలి. ధాన్యాన్ని ఒక కోష్ఠంలో నిలవ ఉంచి పైన చెప్పిన ప్రకారం వడ్డీ ఒక సంవత్సరానికి ఇవ్వాలి.

మూ. 1. చిరప్రవాసః సంస్తమ్భప్రవిష్టో వా మూల్యద్విగుణం దద్యాత్. అకృత్వా వృద్ధిం సాధయతో వర్ధయతో వా మూల్యం వా వృద్ధిమారోప్య శ్రావయతో బన్ధశ్చతుర్గుణో దణ్డః. తుచ్ఛశ్రావణాయామభూతశ్చతుర్గుణః. తస్య త్రిభాగమాదాతా దద్యాత్; శేషం ప్రదాతా.

2. దీర్ఘసత్రవ్యాధిగురుకులోపరుద్ధం బాలమసారం వా నర్ణమను వర్ధేత. ముచ్యమానమ్ ఋణం అప్రతిగృహ్ణతో ద్వాదశపణో దణ్డః. కారణాపదేశేన నివృత్తశుద్ధికమ్ అన్యత్ర తిష్ఠేత్.

వ్యా. 1. చాలకాలం దేశాంతరంలో ఉండిపోయినవాడు, మొండితనంతో ఎన్ని మాట్లు అడిగినా ఇవ్వనివాడు అసలుకి రెట్టింపు ఇవ్వాలి. ఇంత వడ్డీ అని ముందు నిర్ణయించుకొనకుండా అప్పిచ్చిన సొమ్ము వసూలు చేసినా, వడ్డీ పెంచి వసూలు చేసినా, ఇచ్చినదానికంటె ఎక్కువ అసలు చెప్పినా, బంధంకంటె(ఐదవ వంతు లేదా పదవ వంతుకంటె) నాలుగు రెట్లు జుర్మానా విధించాలి. ఏమి అప్పు ఇవ్వకుండానే ఇంత అప్పు ఇచ్చానని చెప్పేవానికి అలా చెప్పిన సొమ్ముకు నాలుగురెట్లు దండం. ఈ దండంలో మూడవ వంతు అప్పిచ్చానని చెప్పి వసూలు చేసినవాడు చెల్లించాలి; మిగిలిన రెండు వంతులు వానికి సహాయం చేసినవాడు చెల్లించాలి.

2. అప్పు తీసుకొన్నవాడు దీర్ఘకాలయజ్ఞంలో ఉండడంచేత గాని, వ్యాధిచేతగాని, గురుకులంలో ఉండిపోవడంచేతగాని సమయానికి ఇవ్వలేకపోయినా, బాలుడైనా, దివాళా తీసినవాడైనా వాని ఋణం వృద్ధి పొందదు అనగా వడ్డీ పెరగదు. అప్పు తీరుస్తానని వచ్చినవానినుంచి అప్పు ఇచ్చినవాడు తీసికొనకపోతే పన్నెండు పణాల దండం. ఋణం ఇచ్చినవాడు తగిన కారణం చెప్పి తీసికొన్నవాడు తిరిగి ఇస్తున్నా తీసికొనకపోతే అప్పుడు దానికి వడ్డీ ఉండదు; ఆ సొమ్ము ఎవరైనా మధ్యవర్తి దగ్గర ఉంచాలి.

మూ. 1. దశవర్షోపేక్షితమ్ ఋణమ్ అప్రతిగ్రాహ్యమ్ అన్యత్ర బాలవృద్ధవ్యాధితవ్యసని ప్రోషితదేశత్యాగరాజవిభ్రమేభ్యః.

2. ప్రేతస్య పుత్రాః కుసీదం దద్యుః. దాయాదా వా రిక్థహరాః సహగ్రాహిణః ప్రతిభువో వా. న ప్రాతిభావ్యమన్యత్. అసారం బాలప్రాతి భావ్యమ్. ఆసంఖ్యాతదేశకాలం తు పుత్రాః పౌత్రాః దాయాదా వా రిక్థం హరమాణా దద్యుః.

3. జీవితవివాహభూమిప్రాతిభావ్యమ్ అసంఖ్యాతదేశకాలం తు పుత్రాః పౌత్రా వా వహేయుః.

4. నానర్ణసమవాయే తు నైకం ద్వౌ యుగపదభివదేయాతామ్ అన్యత్ర ప్రతిష్ఠమానాత్. తత్రాపి గృహీతానుపూర్వ్యా రాజశ్రోత్రియద్రవ్యం వా పూర్వం ప్రతిపాదయేత్.

వ్యా. 1. ఋణం ఇచ్చిన తరవాత పది సంవత్సరాలు దాటి నష్టయితే ఋణదాత దానిని మళ్లీ తీసికొనకూడదు అనగా ఆ ధనంమీద హక్కు కోల్పోతాడు. అయితే ఋణం ఇచ్చినవాడు బాలుడు గాని, వృద్ధుడు గాని, రోగగ్రస్తుడు గాని, వ్యసనాలు కలవాడు గాని, దూరదేశానికి ప్రవాసం వెళ్లినవాడు కాని, ఆపత్సమయంలో దేశాన్ని విడిచి వెళ్లిపోయినవాడుగాని అయినా, రాజ్యోపద్రవాదులు కలిగినా పది సంవత్సరాలు దాటినా కూడ ఆ ఋణం ఇచ్చిన సొమ్ము తిరిగి తీసికొనవచ్చు. కాలదోషం లేదు.

2. ఋణం తీసికొన్నవాడు మరణిస్తే ఆతని పుత్రులు గాని, దాయాదులు గాని, ఆస్తి పంచుకొనేవాళ్లు గాని, అతనితో కలిసి (ఋణం) తీసుకొన్నవాళ్లుగాని, జామీను ఉన్నవాళ్లుగాని(ప్రతిభువః), ఆ ఋణం వడ్డీతో సహా చెల్లించాలి. జామీను ఉండడం అంటే ఇదే, మరొక రకం జామీను ఉండడం అనేది లేదు. బాలుడు (మైనారిటీ తీరనివాడు)

జామీను ఉన్నా అది చెల్లదు. ఫలానా స్థానంలో ఇవ్వాలని కాని, ఫలానా కాలంలో ఇవ్వాలని కాని నిర్ధారణ చేయకుండా తీసుకొన్న ఋణాన్ని పుత్రులు, పౌత్రులు, దాయాదులు లేదా వారసులు చెల్లించాలి.

3. జీవితం విషయంలో గాని, వివాహం విషయంలో గాని (స్త్రీధనాదుల విషయంలో గాని), భూమికి గాని జామీను ఇచ్చినవాడు మరణించినట్లయితే, దేశకాలాదులతో సంబంధం లేకుండా ఆ బాధ్యతను పుత్రులు, పౌత్రులు వహించాలి.

4. ఒక వ్యక్తి చాలామందికి అప్పుపడినప్పుడు ఒకే సమయంలో అతనిమీద ఇద్దరు ధనికులు అభియోగం తీసికొనిరాకూడదు. అయితే ధనికుడు (ఋణదాత) ఊరు వదిలి వెళ్లిపోతూన్నప్పుడు మాత్రం అంతకు ముందు ఒకని అభియోగం నడుస్తున్నా కూడ అప్పు తీసుకొన్నదానిమీద అభియోగం చేయవచ్చును. చాలమంది దగ్గర అప్పు తీసికొన్నవాడు ఎవరినుండి ముందుగా అప్పు తీసుకుంటాడో వానికి ముందుగా ఇవ్వాలి. వాళ్లలో కూడ రాజద్రవ్యం, శ్రోత్రియద్రవ్యం ముందు తీర్చాలి.


మూ. 1. దమ్పత్యోః, పితాపుత్రయోః, భ్రాతౄణాం చావిభక్తానాం పరస్పరకృతమ్ ఋణమసాధ్యమ్.

2. అగ్రాహ్యాః కర్మకాలేషు కర్షకా రాజపురుషాశ్చ స్త్రీ వా ప్రతిశ్రావిణీ పతికృతమ్ ఋణమ్, అన్యత్ర గోపాలకార్ధసీతికేభ్యః.

3. పతిస్తుగ్రాహ్యః స్త్రీకృతమ్ ఋణమ్ అప్రతివిధాయ ప్రోషిత ఇతి.

4. సంప్రతిపత్తావుత్తమః. అసంప్రతిపత్తౌ తు సాక్షిణః ప్రమాణం ప్రాత్యయికాః శుచయః అనుమతా వా త్రయః అవరార్ధ్యాః. పక్షానుమతౌ వా ద్వౌ ఋణం ప్రతి, న త్వేవైకః.





5. ప్రతిషిద్ధాః స్యాలసహాయాన్వర్థిధనికధారణికవైరిన్య ఙ్గధృత దణ్డాః. పూర్వే చావ్యవహార్యాః రాజశ్రోత్రియగ్రా మభృతకకుష్ఠివ్రణినః పతితచణ్డాల కుత్సితకర్మాణః అన్ధబధిర మూకాహంవాదినః స్త్రీరాజపురుషాశ్చ. అన్యత్ర స్వవర్ణేభ్యః.

వ్యా. 1. భార్యాభర్తలు, తండ్రి-కుమారులు, ఆస్తి పంచుకొనని సోదరులు ఒకరి దగ్గర మరొకరు చేసిన అప్పును గూర్చి న్యాయస్థానానికి వెళ్లగూడదు.

2. వ్యవసాయదారుల్ని, రాజపురుషుల్ని (గవర్నమెంటు సర్వీసులో ఉన్నవాళ్లని) వాళ్లు తమ తమ పనులలో ఉన్నప్పుడు అప్పు ఇవ్వమని పట్టుకొనగూడదు. భర్త చేసిన ఋణానికి అనుమతి ఇవ్వని భార్య బాధ్యురాలు కాదు. అయితే గోపాలుడు, సగం పాలుకు భూమి కౌలుకి దున్నేవాళ్లు చేసే అప్పులకు వాళ్ల భార్యలకు బాధ్యత ఉంటుంది.

3. భార్య జీవికకు ఏర్పాటు చేయకుండా ప్రవాసం వెళ్లిన భర్త ఆమె చేసిన అప్పులకు బాధ్యుడవుతాడు.

4. ఋణికుడు ధనికుడు ఇవ్వాలని అంటూన్న ధనాన్ని అంగీకరిస్తే అది ఉత్తమపక్షం. అతడు అంగీకరించని పక్షంలో నమ్మదగినవాళ్లు, సచ్చరిత్ర కలవాళ్లు, మంచివాళ్లని అందరూ అంగీకరించినవాళ్లూ అయిన ముగ్గురికి తక్కువ

కాకుండా సాక్షులు ఏ౦ు చెపితే అది ప్రమాణం. ఋణం ౦షయంలో వాదిప్రతివాదులిద్దరూ అంగీకరిస్తే ఇద్దరు సాక్షులున్నా చాలు. ఎట్టి పరిస్థితులోనూ ఒక్క సాక్షి చాలదు.


5. స్యాలుడు (భార్య సోదరుడు), సహాయుడు, ఆధారపడినవాడు, ధనికుడు (ఋణదాత), ధారణికుడు (ఋణ స్వీకర్త), శత్రువు, అవయవవైకల్యం ఉన్నవాడు, రాజదండం అనుభ౦ంచినవాడు సాక్షులుగా ఉండకూడదు. అట్లే వెనక చెప్పిన అవ్యవహార్యులు (అనగా దంపతులు, తండ్రి - కుమారులు, అ౦భక్తసోదరులు అని అర్థం), రాజు, శ్రోత్రియుడు, గ్రామనౌకరు, కుష్ఠరోగి, వ్రణాలతో బాధపడుతున్నవాడు, పతితుడు, చండాలుడు, నీచకర్మ చేసేవాళ్లు, గ్రుడ్డివాడు, చె౦టివాడు, మూగవాడు, అహంకారి (నేను సాక్ష్యం చెపుతానని అంటూ ముందుకు వచ్చేవాడు), స్త్రీ, రాజపురుషుడు - ౦ళ్లని కూడా సాక్షులుగా చూపగూడదు. అయితే పైన చెప్పినవాళ్లలో తమ తమ సంఘాల మధ్య ౦వాదం ఏర్పడినప్పుడు వాళ్లను కూడ సాక్షులనుగా చూపవచ్చును.

మూ. 1. పారుష్యస్తేయసంగ్రహణేషు తు వైరిస్యాలసహాయవర్జాః. రహస్యవ్యవహారేషు ఏకా స్త్రీ, పురుషః, ఉపశ్రోతా, ఉపద్రష్టా వా సాక్షీ స్యాత్ రాజతాపసవర్జమ్.

2. స్వా౦నో భృత్యానామ్, ఋత్విగాచార్యాఃశిష్యాణాం, మాతాపితరౌ పుత్రాణాం చానిగ్రహేణ సాక్ష్యం కుర్యుః. తేషా౦తరే వా. పరస్పరాభియోగే చైషామ్ ఉత్తమాః పరోక్తాః దశబన్ధం దద్యుః; అవరాః పఞ్చబన్ధమ్. ఇతి సాక్ష్యధికారః.

వ్యా. 1. వాక్పారుష్యదండపారుష్యాలలోను, దొంగతనంలోను, వ్యభిచారంలోను (సంగ్రహణం) శత్రువులు, బావమరిది, పై పనులలో సహాయపడినవాడు తప్ప అందరూ సాక్షులుగా ఉండవచ్చును. రహస్యవ్యవహారాలలో ఒక స్త్రీ గాని, ఒక పురుషుడు గాని, ఒక ఉపశ్రోత (యాదృచ్ఛికంగా అక్కడ ఉండి ౦న్నవాడు) గాని, ఉపద్రష్ట (యాదృచ్ఛికంగా చూచినవాడు) గాని సాక్షిగా ఉండవచ్చును. రాజును, మునిని మాత్రం సాక్షిగా చూపగూడదు.





2. భృత్యుల ౦షయంలో స్వాములు (యజమానులు), శిష్యుల ౦షయంలో ఋత్విక్కులు, ఆచార్యులు, పుత్రుల ౦షయంలో తల్లిదండ్రులు సాక్షులుగా ఉండవచ్చును, కాని వాళ్లని బలాత్కారం చేయగూడదు.

స్వాములు మొదలైనవాళ్లకు భృత్యులు మొదలైనవాళ్లు సాక్షులుగా ఉండవచ్చు, ౦ళ్లలో పరస్పరం అభియోగం వచ్చినప్పుడు ఉత్తములు, అనగా స్వా౦ ఋత్విగాచార్యాదులు, అభియోగంలో పరాజితులైతే పదవ వంతు జుర్మానా చెల్లించాలి. తక్కువవాళ్లు అనగా భృత్యాదులు పరాజితులైతే ఐదవ వంతు జుర్మానా చెల్లించాలి. ఇది సాక్షులను గూర్చిన ౦షయం.

మూ. 1. బ్రాహ్మణోదకుమ్భాగ్నిసకాశే సాక్షిణః పరిగృహ్ణీయాత్. తత్ర బ్రాహ్మణం బ్రూయాత్ "సత్యం బ్రూహి" ఇతి. రాజన్యం వైశ్యం వా - "మా తవేష్టాపూర్తఫలమ్, కపాలహస్తః శత్రుకులం భిక్షార్థీ గచ్ఛేః" ఇతి. శూద్రమ్ - "జన్మమరణాన్తరే యద్వః పుణ్యఫలం తత్ రాజానాం గచ్ఛేత్. రాజ్ఞశ్చ కిల్బిషం యుష్మాన్ అన్యథావాదే. దణ్డశ్చానుబన్ధః. పశ్చాదపి జ్ఞాయేత యథాదృష్టశ్రుతమ్. ఏకమన్త్రాః సత్యమవహరత" ఇతి.

2. అనవహరతాం సప్తరాత్రాదూర్ధ్వం ద్వాదశపణో దణ్డః, త్రిపక్షా దూర్ధ్వమ్ అభియోగం దద్యుః.

3. సాక్షిభేదే యతో బహవః శుచయః అనుమతాః వా తతో నియచ్ఛేయుః మధ్యం వా గృహ్ణీయుః. తద్వా ద్రవ్యం రాజా హరేత్. సాక్షిణశ్చేదభియోగాదూనం బ్రూయుః అతిరిక్తస్యాభియోక్తా బన్ధం దద్యాత్. అతిరిక్తం వా బ్రూయుః తదతిరిక్తం రాజా హరేత్. బాలిశ్యాదభియోక్తుర్వా దుఃశ్రుతం దుర్లిఖితం ప్రేతాభినివేశం వా సమీక్ష్య సాక్షిప్రత్యయమేవ స్యాత్.

వ్యా. 1. న్యాయాధిపతి సాక్షుల్ని, బ్రాహ్మణుడు, జలపూర్ణకలశం, అగ్ని - వీటి దగ్గర ప్రశ్నించాలి. సాక్షిగా వచ్చిన బ్రాహ్మణునితో "సత్యమే చెప్పు" అనాలి. క్షత్రియ- వైశ్యులతో - "మీరసత్యం చెపితే యాగాదుపలఫలం, కూపతటాకాదులు నిర్మించడంవల్ల కలిగిన పుణ్యమూ నశించిపోతుంది. చిప్ప చేతితో పట్టుకొని శత్రువుల ఇళ్లముందు బిచ్చం అడుక్కుంటారు" అని అనాలి.

శూద్రునితో - "మీరు తప్పుడు సాక్ష్యం చెపితే జన్మ-మరణాలమధ్య మీరు సంపాదించిన పుణ్యం రాజుకు వెళ్లిపోతుంది. రాజు పాపం మీకు అంటుకుంటుంది. శిక్ష కూడా పడుతుంది. ఇప్పుడు మీరు కప్పిపుచ్చినా పూర్వం ఏది వినబడిందో, ఏది చూడబడిందో అది కాలాంతరంలోనైనా మాకు తెలుస్తుంది. ఒకే విధమైన ఆలోచన కలవారై నిజం చెప్పండి" అని అనాలి.

2. వాళ్లు సాక్ష్యం ఏడు రోజులలో చెప్పకపోతే, తరవాత పన్నెండు పణాల దండం, మూడు పక్షాలు దాటితే ఎంత ధనకోసం అభియోగం చెయ్యబడిందో అదంతా వాళ్లు ఇవ్వాలి.

3. ఒక సాక్షీ మరొక సాక్షీ చెప్పిన దానిలో తేడా ఉంటే చాలమంది సాక్షులు, సచ్చరిత్ర గల సాక్షులు, అందరికి ఆమోదయోగ్యులైన సాక్షులు ఏ పక్షం వైపు చెపుతారో ఆ పక్షానికి అనుగుణంగా న్యాయాధిపతులు నిర్ణయించాలి, లేదా మధ్యేమార్గం అవలంబించాలి. అది కూడా కుదరకపోతే వివాదాస్పదమైన ధనాన్ని రాజు తీసివేసుకోనాలి. సాక్షులు అభియోగం చేసిన సొమ్ముకంటె తక్కువ చెపితే ఆ ఎక్కువ సొమ్ములో ఐదవ వంతు అభియోక్త (అభియోగం చేసినవాడు) జుర్మానాగా చెల్లించాలి.

సాక్షులు అధికమైన సొమ్ము చెప్పితే అధికమైనదానిని రాజు తీసుకోవాలి. అయితే అభియోక్తయొక్క మూర్ఖత్వంవల్ల (పొరబాటువల్ల) తప్పుగా విన్నా, తప్పుగా వ్రాసుకొన్నా, మరణించినవాడు అంతకు ముందు ఏదైనా అభినివేశం వ్రాసి ఇచ్చినా (అభినివేశం=వీలునామా) పరీక్షించి సాక్షులు చెప్పిన ప్రకారమే నిర్ణయించాలి.

మూ. 1. సాక్షిబాలిశే ష్వేవ పృథగనుయోగే దేశకాలకార్యాణాం పూర్వమధ్యమోత్తమాధమదణ్డాః ఇత్యౌశనసాః.

2. కూటసాక్షిణో యమర్థమభూతం వా కుర్యుః భూతం వా నాశయేయుః తద్దశగుణం దణ్డం దద్యుః ఇతి మానవాః.

3. బాలిశ్యాత్ వా విసంవదతాం చిత్రో ఘాత ఇతి బార్హస్పత్యాః.

4. నేతి కౌటిల్యః. ధ్రువా హి సాక్షిణః శ్రోతవ్యాః. అశృణ్వతాం చతుర్వింశతిపణో దణ్డః, తతోఽర్ధమధ్రువాణామ్.

5. శ్లో. దేశకాలావిదూరస్థాన్ సాక్షిణః ప్రతిపాదయేత్,
దూరస్థానప్రసారాన్వా స్వామివాక్యేన సాధయేత్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే ఏకాదశోఽధ్యాయః, ఋణాదానమ్, ఆదితః అష్టషష్టితమః.

వ్యా. 1. సాక్షులను వేరు వేరుగా ప్రశ్నించినప్పుడు వాళ్ల మూర్ఖత్వంవల్ల దేశం విషయంలోను, కాలం విషయంలోను, కార్యం విషయంలోను (వాళ్ల మాటలలో) తేడాలు వచ్చినప్పుడు దేశం విషయంలో అయితే పూర్వసాహసదండం, కాలం విషయంలో అయితే మధ్యమసాహసదండం, కార్యం విషయంలో అయితే ఉత్తమసాహసదండం ఆ సాక్షులకు విధించాలి అని ఔశనసుల అభిప్రాయం.

2. కూటసాక్షులు (అసత్య సాక్ష్యం చెప్పేవాళ్లు) జరిగిన ిషయాన్ని జరగనట్లు లేదా జరగని దానిని జరిగినట్లు చెప్పి ఆ కార్యాన్ని నశింపచేసినట్లయితే చెడిపోయినదానికి పది రెట్లు (ఆ సాక్షులు) ఇవ్వాలి అని మనుశాస్త్రానుసారుల అభిప్రాయం.

3. మూర్ఖత్వం వల్ల వేరు వేరు ిధాలుగా సాక్ష్యం చెప్పేవాళ్లకి చిత్రవధయే దండం అని బృహస్పతిశాస్త్రానుసారుల అభిప్రాయం.

196

4. అట్లు కాదు అని కౌటిల్యుని అభిప్రాయం. ధ్రువసాక్షులు (అనగా చుట్టుప్రక్కల నున్న నలభై కుటుంబాలకు సంబంధించిన సాక్షులు) చెప్పే సాక్ష్యం మాత్రమే ినాలి. వాళ్లు వచ్చి సాక్ష్యం సరిగా చెప్పకపోతే ఇరవైనాలుగు పణాల దండం. (ధ్రువసాక్షులు లేనప్పుడు అధ్రువసాక్షులు సాక్ష్యం ఇవ్వవలసి ఉంటుంది). వాళ్లు సాక్ష్యం ఇవ్వకపోతే పన్నెండు పణాల దండం.

5. వాది దేశంచేత కాలంచేత దగ్గరగా ఉన్న సాక్షులను స్వయంగా తీసికొని రావాలి. దూరదేశాలలో ఉన్నవాళ్లని, దగ్గర ఉండి కూడా రాని వాళ్లనీ న్యాయాధిపతి ఆజ్ఞ ప్రకారం రప్పించాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో ఋణాదానం అనే ఏకాదశాధ్యాయం ప్రారంభంనుంచి అరవై ఎనిిదవ అధ్యాయం సమాప్తం.

అథ ద్వాదశోఽధ్యాయః

చతుఃషష్టితమం ప్రకరణమ్ - ఔపనిధికమ్

(ఈశ్ర-।ఏ్గడు్రా ఖ)

మూ. ఉపనిధిః ఋణేన వ్యాఖ్యాతః. పరచక్రాటిికాభ్యాం దుర్గా రామిలోపే వా, ప్రతిరోధకైర్వా గ్రామసార్థవ్రజిలోపే, చక్రయుక్తనాశే వా, గ్రామమధ్యాగ్న్యుదకాబాధే వా కించిదమోక్షయమాణౌ కుప్యమనిర్హార్యవర్జమేక దేశముక్తద్రవ్యేవా, జ్వాలావేగోపరుద్ధే వా నాిి నిమగ్నాయాం ముషితాయాం వా స్వయముపరూఢో నోపధిమభ్యాభవేత్.

వ్యా. ఉపనిధి అనగా మరొకరివద్ద ఉంచబడిన వస్తువు (ౖా ఖ. ఋణంచేత ఉపనిధిని కూడ వ్యాఖ్యానించినట్లే. అనగా ఋణం తీసికొన్నవాడు, వాని పుత్రపాత్రాదులు ఏ ిధంగా ఋణం తీర్చాలో, ఇవ్వనిపక్షంలో సాక్ష్యాదుల సహాయంతో ివాదం పరిష్కరించాలో అట్లే ఉపనిధి ిషయంలో కూడ అని అర్థం. ఇది అంతా ఉపనిధికే కాకుండా ఆధి (తాకట్టు), ఆదేశం (ఆజ్ఞానుసారం ఒక వస్తువును ఇవ్వడం), అన్వాధి (మరొకని కివ్వమని చెప్పి ఒకనికి అప్పగించిన వస్తువు) మొదలైనవాటికి కూడ వర్తిస్తుంది. ఉపనిధినిగూర్చి ివాదం చెయ్యకూడని పరిస్థితులు చెపుతున్నాడు - శత్రుసైన్యం చేత, ఆటిికులచేత దుర్గం, రాష్ట్రం బాధించబడినప్పుడు, దోపిడి దొంగలు గ్రామాన్ని వర్తకుల గుంపును, వ్రజాన్ని కొల్లగొట్టినప్పుడు, బండి నశించినప్పుడు, గ్రామ మధ్యలో అగ్నిబాధ గాని, వరదలవల్ల బాధగాని కలిగినా, కాల్చడానికిగాని, నీటిలో కొట్టుకొనిపోవడానికి గాని శక్యం కాని ఆటిిక వస్తువులు తప్ప మరి ఇతర వస్తువులను వేటినీ ఆ అగ్నిజలబాధ ిగల్చకపోయినా, లేదా వస్తువులలో (ఉపనిధిలో) కొంత భాగం మాత్రమే ిగిలినా, లేదా ఉపనిధిమాత్రమే

అగ్నిజ్వాలలో ఆహుతి అయిపోయినా, ఓడ మునిగిపోయినా, దొంగలు దోచివేసినా దానిలో చిక్కుకొన్నవాడు ఉపనిధిని తిరిగి ఇచ్చే పని లేదు.

మూ. 1. ఉపనిధిభోక్తా దేశకాలానురూపం భోగవేతనం దద్యాత్. ద్వాదశపణం చ దణ్డమ్. ఉపభోగని◌ిత్తం నష్టం, ◌నష్టం వాభ్యావహేత్; చతుర్వింశతిపణశ్చ దణ్డః అన్యథా వా నిష్పతనే. ప్రేతం వ్యసనగతం వా న ఉపనిధి మభ్యావహేత్.

2. ఆధాన◌క్రయాపవ్యయనేషు చాస్య చతుర్గుణపఞ్చబన్ధో దణ్డః. పరివర్తనే, నిష్పాతనే వా మూల్యసమః.

3. తేన ఆధిప్రణాశోపభోగ◌క్రయాధానాపహారాః వ్యాఖ్యాతాః.

4. నాధిః సోపకారః సీదేత్. న చాస్య మూల్యం వర్ధేత అన్యత్ర నిసర్గాత్. నిరుపకారః సీదేన్మూల్యం చాస్య వర్ధేత.

వ్యా. 1. తన దగ్గర ఇతరులు ఉంచిన ఉపనిధిని అనుభ◌ంచినవాడు దేశకాలాను గుణంగా భోగవేతనం (అనుభ◌ంచినందుకు ఇచ్చే ప్రతిఫలం) దాని స్వా◌ుకి ఇవ్వాలి. అలా అనుభ◌ంచినందుకు రాజుకు పన్నెండు పణాల జుర్మానా చెల్లించాలి. అనుభ◌ంచడంకోసం తీసుకున్నది నశించినా, పాడైనా దానికి ముదరాయింపు ఇవ్వాలి. ఇరవైనాలుగుపణాల దండం రాజుకు చెల్లించాలి. ఆ ఉపనిధి అనుభ◌ంచకపోయినా, మరొకచోటికి వెళ్లిపోయినా కూడ వానికి ముదరాయింపు ఇవ్వాలి. రాజుకు పై జుర్మానా చెల్లించాలి. ఉపనిధి తీసుకొన్న వ్యక్తి మరణించినా, కష్టాలలో చిక్కుకొన్నా, ఆపదలలో చిక్కుకొన్నాదానిని ఇప్పించవలసిన పనిలేదు (గ.శా.). ఉపనిధి(అశ్వగవాదికం) మరణించినా, ఆపదలలో చిక్కుకొన్నా దానిని ఇప్పించనవసరం లేదు (కాంగ్లే).

2. ఉపనిధిగా ఉంచినదానిని మరెవరికైనా తాకట్టు పెట్టినా, అ◌్మవేసినా, చెడ్డగా ఖర్చుచేసినా (గ.శా.) నాకు ఇవ్వలేదని అసత్యం పలికినా (కాంగ్లే) దాని ◌లువలో ఐదవ వంతుకు నాలుగు రెట్లు జుర్మానా. ఒకదానికి బదులు మరొకటి మార్చినా, మరొకచోటికి పంపివేసినా దాని ◌లువ ఎంత ఉంటుందో అంత దండం.

3. ఉపనిధిని గూర్చిపైన చెప్పిన దండాదులు ఆధి (తాకట్టు వస్తువు) నశించినా, అనుభ◌ంచినా, అ◌్మనా, మరొకరికి తాకట్టు పెట్టినా, అపహరించినా కూడ వర్తిస్తాయి.

4. పాలు ఇవ్వడం, పనికి ఉపయోగించడం మొదలైనవాటికి ఉపకరించే (ఆవులు ఎద్దులు వంటి) ఆధి (తాకట్టుపెట్టినది) కొంతకాలానికి ఋణం ఇచ్చినవానికి చెందిపోతుంది అనే మాట ఉండదు. అసలు సొమ్ము◌ద వడ్డీ కూడ ఉండదు. ఋణం తీసుకొన్నవాడు ముందుగానే అంగీకరిస్తే మాత్రం పైన చెప్పినది ఉండదు. ఆ ◌ధంగా ఉపకరించని తాకట్టు వస్తువు కొంతకాలానికి ఋణదాత సొత్తు అయిపోతుంది. దాని ఖరీదు కూడ (వడ్డీ కూడ) పెరుగుతుంది.

197

మూ. 1. ఉపస్థితస్య ఆధిమప్రయచ్ఛతః ద్వాదశపణో దణ్డః. ప్రయోజకాసన్నిధానే వా గ్రామవృద్ధేషు స్థాపయిత్వా నిష్క్రయమాధిం ప్రతి పద్యేత. నివృత్తవృద్ధికో వా ఆధిః తత్కాలకృతమూల్యః తత్రైవ అవతిష్ఠేత; అనాశ◌నాశకరణాధిష్ఠితో వా . ధారకసంనిధానే వా ◌నాశభయాదుద్గతార్ఘం ధర్మస్థానుజ్ఞాతో ◌క్రీణీత. అధిపాలప్రత్యయోవా.

2. స్థావరన్తు ప్రయానభోగ్యః ఫలభోగ్యో వా ప్రక్షేపవృద్ధిమూల్యశుద్ధమ్ ఆజీవమ్ అమూల్యక్షయేణోపనయేత్.

వ్యా. తాకట్టు ◌డిపించుకొనడానికై వచ్చినవాని తాకట్టు పెట్టిన వస్తువు ఇవ్వనివానికి పన్నెండు పణాల దండం. లేదా అప్పిచ్చినవాడు గ్రామంలో లేకపోతే అప్పు తీసుకొన్నవాడు (తాకట్టు పెట్టినవాడు) తాను ఇవ్వవలసిన సొమ్ము గ్రామంలోని పెద్దల వద్ద ఉంచి ఆధిని తీసికొనవచ్చును. లేదా ఆ వస్తువు ◌లువ ఆ నాడు ఎంత ఉంటుందో నిర్ధారణ చేయించి, ఆ రోజు మొదలు వడ్డీ లేకుండా (ఋణదాత తిరిగి వచ్చేవరకు) అక్కడనే ఉంచవచ్చు. లేదా అది పోకుండా, దానిని ఎవరూ పాడుచేయకుండా సంరక్షించే అధికారి దగ్గర ఉంచాలి. తాకట్టు తీసికొన్న

ఋణదాత, అప్పుతీసుకొన్నవాడు గ్రామాంతరాదులకు వెళ్లడంచేత అక్కడ లేనప్పుడు, ఆ వస్తువు చెదిపోతుంది అనే భయం ఉన్నప్పుడు, న్యాయాధికారి అనుమతి తీసికొని దానికి ఎంత అధికంగా మూల్యం వస్తుందో అంత మూల్యానికి దానిని అ్మివేయాలి. లేదా అధిపాలుడు (తాకట్టులను సంరక్షించే అధికారి) ఏ ిధంగా చెపితే అలా చేయాలి. (లేదా అధిపాలునికి నమ్మకం కుదిరినంత మూల్యానికి అ్మివేయాలి).

2. శ్రమపడి గాని, శ్రమపడకుండా కాని అనుభించదగినది కాని అయిన తాకట్టు పెట్టిన స్థిరాస్తిీద, మూలధనం ీద ఎంత వడ్డీ ఇవ్వవలసి ఉన్నదో అంతకంటె అధికమైన లాభం వచ్చినప్పుడు, (అలా వచ్చిన లాభాన్ని తాకట్టు పట్టినవాడు అనుభించినా కూడ) ఆ వచ్చిన లాభాన్ని అసలునుంచి తగ్గించవలసిన పని లేదు.

మూ. 1. అనిసృష్టోపభోక్తా మూల్యశుద్ధమాజీవం బన్ధం చ దద్యాత్. శేషముపనిధినా వ్యాఖ్యాతమ్.

2. ఏతేన ఆదేశః అన్వాధిశ్చ వ్యాఖ్యాతౌ. సార్థేన అన్వాధిహస్తో వా పరిష్టాం భూిమప్రాప్తఃచోరైః భగ్నోత్సృష్టో వా నాన్వాధిమభ్యావహేత్. అన్తరే వా మృతస్య దాయాదోఽపి నాభ్యావహేత్. శేషముపనిధినా వ్యాఖ్యాతమ్.

3. యాచితకమ్, అవక్రీతకం వా యథాిధం గృహ్ణీయుః తథా ిధమేవ అర్పయేయుః. భ్రేషోపనిపాతాభ్యాం దేశకాలోపరోధి దత్తం, నష్టం, ినష్టం వా నాభ్యాభవేయుః. శేషముపనిధినా వ్యాఖ్యాతమ్.

4. వైయాపృత్యిక్రయస్తు - వైయాపృత్యకరాః యథాదేశకాలం ిక్రీణానాః పణ్యం యథాజాతం మూల్యముదయం చ దద్యుః.

వ్యా. 1. తాకట్టుపెట్టినవాని అనుమతి లేకుండా అనుభించినవాడు వడ్డీ పోగా ిగిలిన లాభాన్ని అప్పుతీసుకొన్నవానికి ఇవ్వాలి. అలా అనుభించి నందుకు కొంతభాగం (ఐదవభాగం లేదా పడవ భాగం) రాజుకు జుర్మానాగా చెల్లించాలి. ఆధికి సంబంధించిన ిగిలిన ిషయాలన్నీ ఉపనిధిిషయంలో చెప్పిన ిధంగానే గ్రహించాలి.

198

2. దీనిని పట్టి ఆదేశం, అన్వాదేశం కూడా ివరించబడినట్లే. ఆదేశం అనగా "ఈ వస్తువును లేదా సొమ్మును ఫలానావారికి ఇమ్మి" అని మరొకని ద్వారా పంపినది". అదే ిధంగా ఎక్కడో దూరంగా ఉన్నవాళ్లకి మరొకరి ద్వారా పంపినది "అన్వాధి" సార్థంతో (వర్తకుల గుంపుతో) కలిసి అన్వాధి తీసుకొని వెడుతున్నవాడు అనుకున్న ప్రదేశానికి చేరే లోగానే దొంగలు ఆక్రిమించి సొమ్ము లాగికొని ిడిచి నప్పుడు ఆ అన్వాధిని ఇవ్వవలసిన పని లేదు.

అతడు మార్గమధ్యంలో మరణించినా ఆతని దాయాదులు ఆ అన్వాధిని ఇవ్వవలసిన పని లేదు. అన్వాధికి సంబంధించిన ఇతరిషయాలన్నీ ఉపనిధిని గూర్చి చెప్పినట్లుగానే వర్తిస్తాయి.

3. యాచితకాన్ని (ఎరువు తీసుకొన్న వస్తువును), అవక్రీతకాన్ని (అద్దెకు తీసుకొన్నదానిని) ఎలా తీసుకున్నారో అలాగే తిరిగి ఇవ్వాలి. ఫలానా ప్రదేశంలో, ఫలానా కాలంలో ఇవ్వాలి అని షరతు పెట్టి ఇచ్చిన వస్తువు భ్రేషచేత 'ఏనుగులు గుఱ్ఱాలు మొదలైన వాటివల్ల కలిగిన ఆపద, (గ.శా.) దానంతట అదే జీర్ణం అయిపోవడరో గాని అకస్మికమైన చోరాద్యుపద్రవం చేత గాని పాడైపోయినా, నశించినా దానిని తిరిగి ఇవ్వనవసరం లేదు. ిగిలిన ిశయాలన్నీ ఉపనిధికి చెప్పినవే దీనికి కూడా వర్తిస్తాయి.

4. వైయాపృత్యిక్రయం (ఏజంట్ల ద్వారా అమ్మడం) ఎట్లనగా - దేశకాలానుసారంగా పణ్యాన్ని అమ్మే వైయాపృత్యకరులు (ఏజంట్లు) లభించిన మూల్యాన్నీ, లాభాన్నీ వచ్చినిం వచ్చినట్లు (పణ్యస్వాికి) ఇవ్వాలి.

మూ. 1. దేశకాలాతిపాతనే వా పరిహీణం సంప్రదానకాలికేన అర్ఘేణ మూల్యమ్ ఉదయం చ దద్యుః.

2. యథాసంభాషితం వా విక్రీణానాః నోభయమధిగచ్ఛేయుః, మూల్యమేవ దద్యుః. అర్ఘపతనే వా పరిహీణం యథాపరిహీణం మూల్య మూనం దద్యుః.

3. సాంవ్యవహారికేషు వా ప్రాత్యయికేష్వరాజవాచ్యేషు భ్రేషోపనిపాతాభ్యాం నష్టం వినష్టమపి వా మూల్యమపి న దద్యుః. దేశకాలాన్తరితానాం తు పణ్యానాం క్షయవ్యయవిశుద్ధం మూల్యముదయం చ దద్యుః. పణ్యసమవాయానాం చ ప్రత్యంశమ్, శేషముపనిధినా వ్యాఖ్యాతమ్. ఏవం వైయాపృత్య విక్రయో వ్యాఖ్యాతః.

వ్యా. 1. వైయాపృత్యకరుడు నిర్ణయించిన ప్రదేశాన్ని, కాలాన్ని దాటపెట్టడంచేత సరుకు ఖరీదు తగ్గిపోయినా కూడా తాను ఆ సరుకు స్వామినుంచి తీసుకొనిన సమయానికి ఉన్న మూల్యాన్ని, లాభాన్నీ కూడా స్వామికి చెల్లించాలి.

2. ఇంత ధరకి అమ్మాలి అని ముందుగానే నిర్ణయించుకొన్నవాళ్లు నిర్ణయించిన మూల్యం మాత్రం సరుకు యజమానికి ఇస్తే చాలు; లాభం తామే ఉంచుకొనవచ్చును. అమ్మే సమయానికి ఖరీదు పడిపోతే, ఎంత పడిపోయిందో అది తగ్గించి మూల్యం స్వామికి చెల్లించాలి.


3. నమ్మకస్తులు, రాజసంబంధమైన దోషారోపణాదులు (ప్రభుత్వంలో కేసులు) ఏమీ లేనివాళ్లు అయిన సాంవ్యవహారికులు (ఒకరినుండి వస్తువులు తీసుకొని అమ్మకాలు జరిపేవాళ్లు) అయితే, ఆ వస్తువులు భ్రేషచేత (తరుగుదల మొదలైనవాటిచేత), ఆకస్మికప్రమాదాలచేత పాడైనా, నశించినా వాటి మూల్యం కూడా ఇచ్చే పని లేదు.

దేశంచేత, కాలంచేత వ్యవధానం ఏర్పడడంచేత అనగా మరొక ప్రదేశంలోను, మరొక కాలంలోను అమ్మవలసి రావడంచేత సరుకుకు వచ్చిన తరుగు, బత్తాలు, పన్నులు మొదలైన ఖర్చులూ తగ్గించుకొని మిగిలిన మూల్యం, లాభం ఇవ్వాలి. వేరు వేరు పణ్యాలు ఉన్నప్పుడు ఒక్కొక్కదానికి సంబంధించిన వాటాలు ఇవ్వాలి. మిగిలిన విషయాలన్నీ ఉపనిధిలో చెప్పినట్లే. ఈ విధంగా వైయాపృత్యవిక్రయం వివరించబడింది.

మూ. 1. నిక్షేపశ్చోపనిధినా. తమన్యేన నిక్షిప్తమ్ అన్యస్య అర్పయతః హీయేత. నిక్షేపాపహారే పూర్వాపదానం నిక్షేప్తారశ్చ ప్రమాణమ్. అశుచయో హి కారవః, నైషాం కరణపూర్వో నిక్షేపధర్మః. కరణహీనం నిక్షేపమపవ్యయమానం గూఢభిత్తిన్యస్తాన్ సాక్షిణో నిక్షేప్తా రహస్యప్రణిపాతేన ప్రజ్ఞాపయేత్; వనాన్తే వా మద్యప్రహవణవిశ్వాసేన.

2. రహసి వృద్ధో వ్యాధితో వా వైదేహకః కశ్చిత్ కృతలక్షణం ద్రవ్యమస్య హస్తే నిక్షిప్యాపగచ్ఛేత్. తస్య ప్రతిదేశేన పుత్రో భ్రాతా వా అభిగమ్య నిక్షేపం యాచేత. దానే శుద్ధిః. అన్యథా నిక్షేపం స్తేయదణ్డం చ దద్యాత్.

వ్యా. 1. నిక్షేపానికి సంబంధించిన నియమాలను (దాచ మని ఇచ్చిన వస్తువు నిక్షేపం) (ఇక్కడ శిల్పుల కిచ్చిన బంగారం మొదలైనది నిక్షేపం అని గ.శా.) ఉపనిధిచేత వివరించినట్లే. ఒకడు తనవద్ద ఉంచిన నిక్షేపాన్ని మరొకనికి ఇచ్చినట్లయితే అది నశించినట్లే (పోయినట్లే). నిక్షేపాన్ని అపహరించినప్పుడు ఎవనివద్ద నిక్షేపం ఉంచబడిందో వాని పూర్వచరిత్ర, ఆ నిక్షేపం ఉంచినవాళ్లు ఈ రెండింటినీ పట్టి నిర్ణయం చెయ్యాలి. శిల్పులు సాధారణంగా మోసం చేసే స్వభావం కలవాళ్లు, వాళ్లు ఒకళ్ల దగ్గర ఒకళ్లు నిక్షేపం ఉంచుకొనేటప్పుడు కరణాలు (వ్రాయించుకోవడం, సాక్షులు మొదలైన ప్రమాణాలు) ఉండవు. కరణం లేని నిక్షేపాన్ని గూర్చి దానిని తీసుకొన్నవాడు నాకు ఇవ్వలేదు అని బొంకినప్పుడు నిక్షేప్త (నిక్షేపం ఉంచినవాడు) కొందరు సాక్షుల్ని గోడల వెనక దాచి వాళ్లకు వినబడేటట్లు, అలా బొంకే వాని కాళ్లమీదపడి (రహస్య ప్రదేశంలో) ప్రార్థించాలి. లేదా ఏ ఉద్యానవనంలోనో మద్యపానగోష్ఠి ఏర్పాటుచేసి, విశ్వాసం ఏర్పడిన ఆ సమయంలో వానిని ప్రార్థించాలి.



2. వృద్ధుడూ లేదా వ్యాధితో బాధపడుతున్నవాడు అయిన ఎవరైనా ఒక వర్తకుడు ఒక ద్రవ్యానికి కొన్ని గుర్తులు ఉంచి దానిని వాని చేతిలో (శిల్పి చేతిలో గ.శా.) నిక్షేపంగా ఉంచి వెళ్లిపోవాలి. అతడు పంపగా ఆతని పుత్రుడు గాని, సోదరుడుగాని వాని దగ్గరకు వెళ్లి నిక్షేపం ఇవ్వమని అడగాలి.

తిరిగి ఇచ్చివేసినట్లయితే అతడు శుద్ధుడు (నిజాయితీ ఉన్నవాడు) అని అర్థం. ఇవ్వకపోతే ఆ నిక్షేపాన్ని తిరిగి ఇచ్చివేసి దొంగతనం చేసినందుకు జుర్మానా కూడ ప్రభుత్వానికి చెల్లించాలి.

మూ. 1. ప్రవ్రజ్యాభిముఖో వా శ్రద్ధేయః కశ్చిత్ కృతలక్షణం ద్రవ్యమస్య హస్తే నిక్షిప్య ప్రతిష్ఠేత. తతః కాలాన్తరాగతో యాచేత; దానే శుచిః; అన్యథా నిక్షేపం స్తేయదణ్డం చ దద్యాత్. కృతలక్షణేన వా ద్రవ్యేణ ప్రత్యానయేదేనమ్. బాలిశజాతీయో వా రాత్రౌ రాజదాయికాక్షణభీతః సారమస్య హస్తే నిక్షిప్య అపగచ్ఛేత్. స ఏనం బన్ధనాగారగతో యాచేత. దానే శుచిః. అన్యథా నిక్షేపం స్తేయదణ్డం చ దద్యాత్.

2. అభిజ్ఞానేన చాస్యగృహే జనముభయం యాచేత. అన్యతరాదానే యథోక్తం పురస్తాత్.

3. ద్రవ్యభోగానామాగమం చాస్యానుయుఞ్జీత. తస్య చార్థస్య వ్యవహారోపలిఙ్గనమ్ అభియోక్తుశ్చార్థసామర్థ్యమ్.

4. ఏతేన ిథఃసమవాయో వ్యాఖ్యాతః.

వ్యా. 1. గ్రామాంతరాదులకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న, ిశ్వసించదగిన (పెద్దమనిషిగా పేరు పొందిన) ఎవరైనా ఒక వ్యక్తి గుర్తులు ఉంచిన ద్రవ్యాన్ని వానిచేతిలో (శిల్పి చేతిలో) పెట్టి వెళ్లిపోవాలి. కాలాంతరంలో వచ్చి నా వస్తువు నా కిమ్మని అడగాలి. ఇస్తే అతడు నిజాయితీ కలవాడని అర్థం. ఇవ్వకపోతే అతడు (ఇవ్వనివాడు) ఆ నిక్షేపాన్ని స్వాిికి ఇచ్చి దానితో పాటు దొంగతనానికి చెల్లించవలసిన జుర్మానా రాజుకు చెల్లించాలి.

లేదా (వాని ఇల్లు సోదా చేసి) గుర్తులు ఉంచిన ఆ వస్తువుతో సహా వానిని పట్టి (పెద్దమనుష్యుల దగ్గరికి) తీసికొని రావాలి. లేదా అమాయకుడువలె కనబడేవాడు రాజుకు ఆ వస్తువు ఇవ్వవలసివస్తుందని గాని, సమయంకాని సమయంలో తిరుగుతున్నందుకుగాని భయపడి (భయపడినట్లు నటిస్తూ) అమూల్యమైన ఏదైన ఒక వస్తువును, రాత్రి, ఆ శిల్పి దగ్గర ఉంచాలి. తరవాత అతడు కైదులో నిర్బంధితుడై వానిని (నా వస్తువు నా కిమ్మని - తనను కైదునుంచి ిడిపించు కొనడంకోసం అన్నట్లు) అడగాలి. తిరిగి ఆ వస్తువు అతనికి ఇస్తే అతడు శుద్ధుడని అర్థం. ఇవ్వకపోతే ఆ నిక్షేపాన్ని ఇచ్చి దానితో పాటు దొంగకు ిధించే జుర్మానా రాజుకు చెల్లించాలి.

2. (నిక్షేపం తీసికొన్నవాడు మరణించినట్లయితే) ఆతని ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్నవాళ్లని గుర్తులున్న వస్తువును, గుర్తులేని రత్నాల వంటి శ్రేష్ఠవస్తువుల్నీ అడగాలి. ఆ రెండింటిలో ఏ ఒక్క దానిని ఇవ్వకపోయినా పైన చెప్పినట్లు చెయ్యాలి.

3. ధర్మాధికారి తాకట్టులు పట్టేవాని ఇంట్లో ఉండే ఆతడనుభిస్తూన్న ఆ యా సామానులు ఆతనికి ఎలా వచ్చాయో అడగాలి. అతడు చెప్పిన ిధంగా ఆ వస్తువులు రావడానికి అవకాశం ఉన్నదా లేదా అిన అనుమానప్రమాణంచేత

(ఊహచేత) తెలుసుకోవాలి. అభియోగం చేసినవాని ధనసామర్థ్యాన్ని కూడా తెలుసుకోవాలి. అనగా అతడు తాకట్టు పెట్టినట్లు చెపుతున్న వస్తువులు వాని దగ్గర ఉండడానికి అవకాశం ఉన్నదా లేదా అనే ◌షయం తెలుసుకోవాలి.

4. నిక్షేపాన్ని నిరాకరించినందుకు చెప్పిన వ్యవహారం◌ధానాన్ని పట్టి రహస్యంగా ఏర్పరరచుకొన్న ఒప్పందాలు కూడా (రహస్యంగా తీసుకొన్న అప్పులు, గాంధర్వ◌వాహాదులు) ◌వరించినట్లే.


శ్లో. తస్మాత్ సాక్షిమదచ్ఛన్నం కుర్వాత్సమ్యగ్విభాషితమ్,
స్వే పరే వా జనే కార్యం దేశకాలాగ్రవర్ణతః

ఇతి కౌటిలీయార్థశస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే ద్వాదశో◌ధ్యాయః ఔపనిధికమ్;
ఆదితః ఏకోనసప్తతితమః.

వ్యా. అందువల్ల (ఒక వస్తువును తీసుకొనలేదని అపలాపం చేయడానికి అవకాశం ఉండడంవల్ల) తనవాళ్ల దగ్గరనే అయినా, ఇతరుల దగ్గర నైనా, ఒక వస్తువును ఉంచేటప్పుడు సాక్షుల సమక్షంలో, రహస్యంగా కాకుండా (బహిరంగంగా) దేశం, కాలం, వస్తువుల మొత్తం సంఖ్య, వాటి స్వరూపం (వర్ణం) మొదలైన ◌షయాలన్నీ స్పష్టంగా మాట్లాడుకొని ఆ పని చెయ్యాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో, ఔపనిధికం అనే పన్నెండవ అధ్యాయం, ప్రారంభంనుంచి అరవైతొ◌్మదవ అధ్యాయం సమాప్తం.

200



అథ త్రయోదశో◌ధ్యాయః.

పఞ్చషష్టితమం ప్రకరణమ్, దాసకర్మకరకల్పః

(Law Concerning slaves and labourers)

మూ. 1. ఉదరదాసవర్జమ్ ఆర్యప్రాప్తమ్ అప్రాప్తవ్యవహారం శూద్రం ◌క్రయాధానం నయతః స్వజనస్య ద్వాదశపణో దణ్డః. వైశ్యం ద్విగుణః. క్షత్రియం త్రిగుణః. బ్రాహ్మణం చతుర్గుణః. పరజనస్య పూర్వమధ్యమోత్తమవధా దణ్డాః క్రేతృశ్రోతౄణాం చ.

2. మ్లేచ్ఛానామదోషః ప్రజాం ◌క్రేతుమాధాతుం వా. న త్వేవార్యస్య దాసభావః.

3. అథ వా ఆర్యమాధాయ కులబన్ధనే ఆర్యాణామాపది నిష్క్రయం చాధిగమ్య బాలం సాహాయ్యదాతారం వా పూర్వం నిష్క్రీణీరన్.

వ్యా. 1. పొట్టకోసం దాసుడైనవానిని తప్ప ఆర్యుడు, మైనారిటీ తీరనివాడూ అయిన (అప్రాప్తవ్యవహారం) శూద్రుణ్ని అ◌్మనా, తాకట్టు పెట్టినా, అలా చేసినవాడు బంధువైతే పన్నెండు పణాల దండం, వైశ్యుణ్ని అలా చేసినవానికి ఇరవైనాలుగు పణాలు; క్షత్రియుణ్ణి చేసినవానికి ముప్పై ఆరు పణాలు దండం. బ్రాహ్మణుని అలా చేసినవానికి నలభైఎని◌ది పణాలు దండం.

బంధుజనులు కాక ఇతరులు శూద్రాదులను అ◌మ్మనా, తాకట్టుపెట్టినా, అలా చేయబడినవాడు శూద్రుడైతే పూర్వసాహసదండం, వైశ్యుడైతే మధ్యమసాహసదండం, క్షత్రియుడైతే ఉత్తమసాహసదండం, బ్రాహ్మణుడైతే మరణదండం ◌ధించాలి. ఈ దండాలు కొన్నవాళ్లకీ, సాక్షులకీ కూడ ◌ధించాలి.

2. మ్లేచ్ఛులు సంతానాన్ని అ◌మ్మనా, తాకట్టు పెట్టినా అపరాధం కాదు. ఎట్టి పరిస్థితిలోనూ ఆర్యునికి దాసత్వం ఉండకూడదు.

3. లేదా కుటుంబానికి చాలా క్లిష్టపరిస్థితులు ఏర్పడినప్పుడూ, చాలమంది ఆర్యులకు ఆపద సంభ◌ంచినప్పుడు కొంతధనం తీసుకొని (ఆర్య) బాలుణ్ణి తాకట్టు పెట్టవచ్చును. తాకట్టు ◌డిపించుకొనడానికి సరిపడినంత ధనం కూర్చుకొన్న వెంటనే ముందుగా బాలుణ్ణి ◌డిపించాలి. ఎవరైనా (బాలుడు కానివాడు) తనంత తానుగా సహాయంచేయడానికి వచ్చి తాకట్టుకు లోనైతే వానిని ముందు ◌డిపించాలి.

మూ. 1. సకృదాత్మాధాతా నిష్పతితః సీదేత్. ద్విరన్యే నాహితకః. సకృదుభౌ పర◌షయాభిముఖౌ.

2. ◌త్తాపహారిణో వా దాసస్య ఆర్యభావమపహరతః అర్ధదణ్డః. నిష్పతితప్రేతవ్యసనినామాధాతా మూల్యం భజేత.


3. ప్రేత◌ణ్మూత్రోచ్ఛిష్టగ్రహణ మాహితస్య నగ్నస్నాపనం, దణ్డప్రేషణమ్, అతిక్రమణం చ స్త్రీణాం మూల్యనాశకరమ్. ధాత్రీపరిచారికార్థసీతికోపచారికాణాం చ మోక్షకరమ్. సిద్ధముపచారకస్యాభిప్రజాతస్య అపక్రమణమ్.

4. ధాత్రీమాహితికాం వా అకామాం స్వవశామధిగచ్ఛేతః పూర్వః సాహసదణ్డః. పరవశాం మధ్యమః. కన్యామాహితికాం వా స్వయమన్యేన వా దూషయతః మూల్యనాశః.

శుల్కం తద్ద్విగుణశ్చ దణ్డః.

వ్యా. 1. తనను తానే తాకట్టు పెట్టుకొన్నవాడు పారిపోయినట్లయితే అతడు తరవాత తాకట్టుగా పరిగణింపబడడు, జీ◌తాంతం దాసుడైపోవాలి. మరొకరు తాకట్టు పెట్టినవాడు రెండు పర్యాయాలు పారిపోతే తాకట్టుగా పరిగణింపబడక దాసుడైపోతాడు. పైన రెండు రకాలవాళ్లూ కూడ ఒక్కసారి మాత్రమే శత్రుదేశం వైపు పారిపోయినా పైన చెప్పినట్లు అవుతారు.

2. దాసుడుగా ఉన్నవాడు యజమాని ధనాన్ని అపహరిస్తే వానికి ఆర్యుని ధనం అపహరిస్తే ఎంత దండమో దానిలో సగం దండం ◌ధించాలి. (గ.శా.) (ఆర్యుణ్ణి దాసునిగా ఉంచుకొన్నవానికి అర్ధదండం) తాకట్టుగా ఉంచబడినవాడు పారిపోయినా, మరణించినా, ఆపదలలో చిక్కుకొన్నా తాకట్టు పెట్టినవాడు ఋణం చెల్లించాలి.





3. తాకట్టు పెట్టిన స్త్రీచేత గాని పురుషునిచేత గాని శవాలను, మలమూత్రాలను, ఎంగిళ్లను తీయించినా, తాకట్టు పెట్టిన స్త్రీచేత నగ్నపురుషునికి స్నానం చేయించినా, ఆమెను శిక్షించినా, ఆమెను అనుభ◌ంచినా అప్పు తీసుకొన్న ధనం నశిస్తుంది. అనగా అలాంటి తాకట్టులో ఉన్నవాళ్లు అప్పు తీర్చవలసిన పనిలేదు.

ధాత్రి (పిల్లలను పెంచడంకోసం కుదర్చుకొన్నస్త్రీ), పరిచారిక (ఇంటి బైట పని చేసేది) సగం కౌలుకు వ్యవసాయం చేసే స్త్రీ, ఉపచారిక

(పక్కలువేయడం, చామరం పట్టడం మొదలైన ఇంట్లోని పనులుచేసే స్త్రీ) ిళ్లచేత ఇలాంటి పనులు చేయిస్తే వాళ్లు మోక్షం పొందవచ్చు, అనగా ఆ యజమానిని ిడిచి వెళ్లిపోవచ్చును.

ఉపచారం చేయడానికి కుదిరినవాడు లేదా కుదిరిన స్త్రీ సంతానం కన్నట్లయితే ిడిచి వెళ్లిపోవడంలో దోషం లేదు అని గ.శా. ఈ అర్థం కూడా అంతగా కుదరడం లేదు. 'అభిప్రజాతస్య' అనే పదానికి ఉత్తమకులంలో పుట్టినవాడు అని అర్థం చెపితే - "ఉత్తమకులంలో పుట్టినవాడు ఏ కారణంచేతనైనా ఉపచారకుడుగా చేరితే అతడు ఆ జీితాంతం అలాగే ఉండకుండా మధ్యయందు ఉపచారం చేయించుకొంటున్నవానిని ిడిచి వెళ్లిపోవచ్చును" అని ఈ వ్యాక్యానికి అర్థం చెప్పవచ్చును.

ఇష్టం లేని స్వతంత్రురాలైన (అనగా భర్త సంరక్షణలో లేని) ధాత్రిని కాని, తాకట్టు పెట్టబడిన స్త్రీని గాని చెరచిన వానికి పూర్వసాహసదండం. పరాధీనురాలైన దానిని చెరచివానికి మధ్యమసాహసదండం. ఆహితిక (తాకట్టు పెట్టిన) కన్యను స్వయంగా చెరచినా, ఇతరులచేత చెరిపింపచేసినా అప్పిచ్చిన సొమ్ము నశిస్తుంది (పోతుంది), ఆమెకు కన్య కివ్వవలసిన శుల్కం ఇవ్వాలి; దానికి రెట్టింపు రాజుకు జుర్మానా చెల్లించాలి.

మూ. 1. ఆత్మిక్రయిణః ప్రజామ్ ఆర్యాం ిద్యాత్. ఆత్మాధిగతం స్వాికర్మాిరుద్ధం లభేత, పిత్ర్యం చ దాయమ్. మూల్యేన చార్యత్వం గచ్ఛేత్. తేన ఉదరదాసాహితకౌ వ్యాఖ్యాతౌ.

2. ప్రక్షేపానురూపశ్చాస్య నిష్క్రయః. దణ్డప్రణీతః కర్మణా దణ్డముపనయేత్.

3. ఆర్యప్రాణో ధ్వజాహృతః కర్మకాలానురూపేణ మూల్యేనార్ధే వా ిముచ్యేత.

4. గృహజాతదాయాగతలబ్ధక్రీతానామన్యతమం దాసమూనాష్టవర్షం ిబన్ధుమ్ అకామం నీచే కర్మణి ిదేశే దాసీం వా సగర్భామ్ అప్రతిిహిత గర్భ భర్మణ్యాం ిక్రయాధానం నయతఃపూర్వః సాహసదణ్డః, క్రేతృశ్రోతౄణాఞ్చ.

వ్యా. 1. తనను తాను అమ్ముకొన్న దాసుడైనా వాని సంతానం మాత్రం ఆర్యత్వం కలదిగానే ఉంటుంది. అనగా వాని పుత్రాదులు ఆర్యులే కాని దాసులు కారు. ఆత్మిక్రయి, స్వాికార్యాలకు ిరుద్ధం కాకుండా, తాను సంపాదించుకొన్న ధనాన్ని, తండ్రి ఆస్తినీ కూడ పొందవచ్చును. తాను అప్పు తీసికొన్న ధనం తిరిగి ఇచ్చివేసి ఆర్యత్వాన్ని పొందవచ్చును. ఈ చెప్పినదంతా ఉదరదాసుని (భుక్తికోసం దాసుడైనవాని) ిషయంలోను, తాకట్టు పెట్టబడిన వాని ిషయంలోనూ కూడా వర్తిస్తుంది.

2. ఆత్మిక్రయి తనను ిడిపించుకొనడం కోసం కొన్నవానికి ఇచ్చే సొమ్ము ఆతడు ఎంత సొమ్ము పెట్టి తనను కొన్నాడో దానికి అనుగుణంగా ఉండాలి.

3. జరిమానా చెల్లించవలసినవాడు ధనం లేకపోతే జరిమానాకు బదులు పని చేసి ిడుదల పొందవచ్చును.

4. యుద్ధంలో పట్టుబడ్డ ఆర్యుడు ఇంతకాలం పాటు పనిచేస్తాను అని నిర్ణయించుకొని ఆ ిధంగా పని చేసి గాని, ఏదో వెల కట్టించి దానిలో సగం ఇచ్చి గాని ిముక్తి పొందవచ్చును.

5. ఇంట్లో పుట్టినవాడు, దాయం ద్వారా లభించినవాడు, ఎక్కడనో దొరికినవాడు, కొనబడినవాడు అని నాలుగు ిధాలైన దాసులలో ఎనిిది సంవత్సరాల లోపువాడు, బంధువులు లేనివాడు, ఇష్టం లేనివాడూ అయిన దాసుణ్ణి, నీచకర్మ చేయడానికి నియోగించినా, ిదేశంలో అిమ్మవేసినా, తాకట్టు పెట్టినా, అట్లే గర్భవతియైన దాసిని ప్రసవానికి కావలసిన ఖర్చులకు ఏర్పట్లు ఏి చేయకుండా ిదేశంలో అిమ్మవేసినా, తాకట్టుపెట్టినా అిమ్మనవానికి, కొన్నవానికి, సాక్షులకూ కూడ పూర్వసాహసదండం.

మూ. 1. దాసమనురూపేణ నిష్క్రయేణ ఆర్యమకుర్వతః ద్వాదశపణో దణ్డః. సంరోధశ్చాకరణాత్. దాసద్రవ్యస్య జ్ఞాతయో దాయాదాః. తేషామ్ అభావే స్వా◌ి.

2. స్వా◌ినః స్వస్యాం దాస్యాం జాతం సమాతృకమ దాసం ◌ద్యాత్. గృహ్యా చేత్ కుటుమ్బార్థచిన్తనీ మాతా, భ్రాతా, భగినీ చాస్యా ఆదాసాః స్యుః.


3. దాసం దాసీం వా నిష్క్రియ పునర్విక్రయాధానం నయతః ద్వాదశపణో దణ్డః అన్యత్ర స్వయంవాదిభ్యః. ఇతి దాసకల్పః.

4. కర్మకరస్య కర్మసంబన్ధమాసన్నాః ◌ద్యుః. యథాసంభాషితం వేతనం లభేత. కర్మకాలానురూపమ్ అసంభాషితవేతనమ్. కర్షకః సస్యానాం, గోపాలకః సర్పిషాం, వైదేహకః పణ్యానామాత్మనా వ్యవహృతానాం, దశభాగమసంభాషితవేతనో లభేత. సంభాషితవేతనస్తు యథాసంభాషితమ్.

వ్యా. 1. దాసుడుగా ఉన్నవాడు తనను ◌డిపించుకొనడానికి కావలసిన ధనం (నిష్క్రయం) ఇచ్చి ◌డవవలసిందని అడిగినప్పుడు ఆ ◌ధంగా ఆతనికి దాసత్వంనుంచి ◌డుదల ఇచ్చి ఆర్యుణ్ణిగా చేయని వానికి పన్నెండు పణాల జుర్మానా. దాసుణ్ణి ఆర్యునిగా చేసే వరకు చేయనివానిని బంధించాలి. దాసుని ద్రవ్యానికి ఆతని బంధువులే దాయాదులు. జ్ఞాతులెవరూ లేని పక్షంలో ఆ ధనం స్వా◌ికి చెందుతుంది.

2. దాసిగా ఉన్న స్త్రీయందు స్వా◌ికి సంతానం కలిగితే ఆ సంతానానికీ, తల్లికీ కూడ (దాసీకి కూడ) దాసత్వం ఉండదు. ఆ దాసిగా ఉన్న స్త్రీ గృహ్యగా (ఇల్లాలుగా) అయి కుటుంబ◌షయాలన్నీ చూచుకుంటుంటే ఆమె తల్లికీ, సోదరులకూ, సోదరీలకు దాసత్వం తొలిగిపోతుంది.

202



3. దాసుణ్ని గాని, దాసీని గాని నిష్క్రయం చేసిన తరవాత (వాళ్లివ్వవలసిన ధనం రాబట్టుకొని ◌డుదల ఇచ్చిన తరవాత) మళ్లీ వాళ్లను అ◌్మినా, తాకట్టు పెట్టినా పన్నెండు పణాల జుర్మానా. అయితే నిష్క్రయం పొందినవాళ్లే అందుకు అంగీకరిస్తే దోషం లేదు. ఇది దాస◌ధానం.

4. కర్మకరులు తాము చేయవలసిన పనులు శ్రద్ధగా చేస్తున్నారా లేదా అనే ◌షయంలో దగ్గరగా ఉండి (అధికారులు) పరిశీలిస్తూండాలి. ఆ కర్మకరులకు మాట్లాడుకున్నట్లుగా జీతం లభించాలి. ముందుగా మాట్లాడుకొనకపోతే ఎంత సేపు కర్మ చేశారో దానిని పట్టి వాళ్లకు జీతాలు ఇవ్వాలి. ఇంత జీతం అని మాట్లాడుకొనని వ్యవసాయం చేసేవానికి సస్యాలలో పదవవంతు, గోపాలకునికి నేతిలో పదవ వంతు వర్తకునికి ఆతడు వ్యవహరించే (కొనడం అమ్మకం చేసే) సరుకులో పదవ వంతు ఇవ్వాలి. జీతం గూర్చి ముందుగానే మాట్లాడుకొని ఉన్నట్లయితే మాట్లాడుకొన్నంత జీతం మాత్రమే ఆతనికి ఇవ్వాలి.

మూ. 1. కారు శిల్పి కుశీలవ చికిత్సక వాగ్జీవన పరిచారకాదిః ఆశాకారకవర్గస్తు యథాన్యః తద్విధః కుర్యాత్. యథా వా కుశలాః కల్పయే యుః తథా వేతనం లభేత. సాక్షి ప్రత్యయమేవ స్యాత్. సాక్షిణామభావే యతః కర్మ తతో◌నుయుఞ్జీత.

2. వేతనాదానే దశబన్ధో దణ్డః, షట్పణో వా. అపవ్యయమానే ద్వాదశపణో దణ్డః. పఞ్చబన్ధో వా.

3. నదీవేగ జ్వాలా స్తేన వ్యాలోపరుద్ధః సర్వస్వపుత్రదారాత్మదానేన ఆర్తః త్రాతారమాహూయ నిస్తీర్ణః కుశలప్రదిష్టం వేతనం దద్యాత్. తేన సర్వత్రార్తదానానుశయాః వ్యాఖ్యాతాః.

వ్యా. 1. కారువులు (వడ్రంగులు మొ.), శిల్పులు, పాటలు పాడేవాళ్లు, వైద్యులు, మాటలతో జీ ంచేవాళ్లు (వాగ్జీవుల్సుహరికథలు బుఱ్ఱకథలు మొదలైన చెప్పేవాళ్లు), పరిచారకులు మొదలైన ఆశాకారికుల (ప్రజలవల్ల మనకేమైనా లభిస్తుంది అనే ఆశతో పని చేసేవాళ్ల) వర్గాలకు చెందినవాళ్లు- ఆ రకం మనుష్యులు తమ పనులు ఎలా చేస్తారో అలా చెయ్యాలి. లేదా ఈ పనులలో నేర్పు గలవాళ్లు ఏ ధంగా నిర్ణయిస్తే ఆ ధంగా జీతం తీసుకోవాలి. ఏవైనా వాదాలు వస్తే వాటి నిర్ణయం సాక్షులను పట్టి మాత్రమే చెయ్యాలి. సాక్షులెవరూ లేకపోతే పూర్వం ఇలాంటి పని చేసి నప్పుడు మరొకరు వానికి ఎంత జీతం ఇచ్చారో అది తెలుసుకొని (న్యాయాధికారి) నిర్ణయించాలి.


2. జీతం ఇవ్వకపోతే ఇవ్వవలసిన జీతంలో పదవ వంతు లేదా ఆరు పణాల జుర్మానా. జీతం తీసికొని తీసికొనలేదని అసత్యం పలికే కారువులు మొదలైనవాళ్లకి పన్నెండు పణాలు లేదా జీతంలో ఐదవ వంతు జుర్మానా.

3. నదీవేగం, అగ్నిజ్వాలలు, దొంగలు, క్రూరమృగాలు ఆక్రమణం ఈ ఆపదలలో చిక్కుకొని నన్ను రక్షించినవాళ్లకి నా సర్వస్వం ఇస్తాను, నా పుత్రుల్ని ఇస్తాను, నా భార్యను ఇస్తాను, నన్నే ఇచ్చేస్తానంటూ ఆర్తనాదాలు చేసినవాడు ఎవరిచేతనైనా రక్షించబడి నప్పుడు ఈ షయాలు బాగా తెలిసినవాళ్లు నిర్ణయించిన సొమ్ము ఆ రక్షించబడి నప్పుడు ఈ షయాలు బాగా తెలిసినవాళ్లు నిర్ణయించిన సొమ్ము ఆ రక్షించినవానికి ఇవ్వాలి. (తాను ఇస్తానని అన్న ఇవ్వని పక్షంలో అని గ.శా.) దీనిని పట్టి ఆర్తుడు ఇవ్వవలసిన దానిని ఇవ్వని (అనుశయం) సంఘటనల నన్నింటినీ వరించినట్లే. అనగా పైన చెప్పిన ఆపదలే కాక ఇతర ఆపదలనుండి రక్షణ పొంది అనుశయం (మాట ద నిలబడకపోవడం) జరిగిన చోట్ల అన్నింటిలో ఈ నియమమే వర్తిస్తుంది.

శ్లో. లభేత పుంశ్చలీ భోగం సంగమస్యోపలిఙ్గనాత్,
అతియాఞ్చా తు జీయేత దౌర్మత్యా నయేన వా.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే త్రయోదశోఽధ్యాయః, దాసకర్మ కర్మకల్పో, దాసకల్పః, కర్మకరకల్పే స్వామ్యధికారః, ఆదితః సప్తతితమోఽధ్యాయః.

వ్యా. పుంశ్చలి (జారిణి యైన స్త్రీ)కి సంగమం చేసినట్లు గుర్తులు తెలిసిన తరవాతనే భోగం (భోగానికి జీతం) ఇవ్వాలి. ఎక్కువగా అడిగినా, పురుషుని షయంలో చెడ్డ అభిప్రాయంతోను, పొగరుమోతుతనంతోను ప్రవర్తించినా శిక్షించాలి.



"బాలానందిని అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో దాసకర్మకరకల్పం, దాసకల్పం, కర్మకరకల్పం, స్వామ్యధికారం అనే పదమూడవ అధ్యాయం, ప్రారంభంనుంచి డెబ్బైయవ అధ్యాయం సమాప్తం.

203

అథ చతుర్దశోఽధ్యాయః
షట్షష్టితమం ప్రకరణమ్ - కర్మకరకల్పః సంభూయసముత్థానమ్
(undertaking a partnership)

మూ. 1. గృహీత్వా వేతనం కర్మ అకుర్వతః భృతకస్య ద్వాదశపణో దణ్డః సంరోధశ్చాకరణాత్.
2. అశక్తః కుత్సితే కర్మణి వ్యాధౌ వ్యసనే వా అనుశయం లభేత, పరేణ వా కారయితుమ్. తస్య వ్యయకర్మణా లభేత భర్తా వా కారయితుమ్.
3. నాన్యస్త్వయా కారయితవ్యః మయా వా నాన్యస్య కర్తవ్యమ్ ఇత్యవరోధే భర్తుః అకారయతః భృతకస్య అకుర్వతః వా ద్వాదశపణః దణ్డః. కర్మనిష్ఠాపనే భర్తురన్యత్ర
గృహీతవేతనో నాపకామః కుర్యాత్.
4. ఉపస్థితమకారయతః కృతమేవ ిద్యాదిత్యాచార్యాః.
వ్యా. 1. జీతం తీసికొని పని చెయ్యని భృత్యునికి పన్నెండు పణాల దండం. ఆ పని పూర్తిచేసేవరకు వానిని బంధించాలి.

2. చేయవలసిన పని నీచమైనా, వ్యాధి వచ్చినా, ఆపదలలో నున్నా చేస్తానన్న పని చేయజాలని భృత్యునికి ిడుదల ఇవ్వాలి, లేదా మరొకరిచేత ఆ పని చేయించడానికి అనుమతించాలి. లేదా భర్త(యజమాని) అలాంటి భృత్యుని ఖర్చుతో తన పని చేయించుకొనడానికి అనుమతి పొందాలి (న్యాయాధికారినుంచి).

3. "నువ్వు మరొకరిచేత ఎవరిచేతా పనిచేయించుకొనకూడదు; నేను కూడ మరెవ్వరికీ పని చేయకూడదు" అని అంగీకారం కుదుర్చుకొన్న తరవాత పని చేయించుకొనకపోతే, భర్తకు, పనిచేయకపోతే భృతకునికీ పన్నెండు పణాల దండం. తనను పనికి కుదుర్చుకొన్న భర్త ప్రభువుకు చేయవలిసిన పని చేసివేసిన తరవాత మరొకని దగ్గర జీతం తీసికొన్న కర్మకరుడు, తనకు ఇష్టం లేకపోతే మొదటివాని దగ్గర పని చేయవలసిన పని లేదు.


4. పని చేయడానికి వచ్చిన కర్మకరునిచేత పని చేయించుకొనకపోతే అతడు పని చేసినట్లే భాించాలి (అనగా అతడు తీసికొన్న జీతం తిరిగి ఇవ్వవలసిన పని లేదని భావం) అని ఆచార్యుల అభిప్రాయం.
మూ. 1. నేతి కౌటిల్యః. కృతస్య వేతనం, నాకృతస్య ఆస్తి. స చేదల్పమపి కారయిత్వా న కారయేత్, కృతమేవ అస్య ిద్యాత్. దేశకాలాతి పాతేన కర్మణామన్యథాకరణే వా నాసకామః కృతమనుమన్యేత సంభాషితా దధికక్రియాయాం ప్రయాసం న మోఘం కుర్యాత్.

2. తేన సంఘభృతా వ్యాఖ్యాతాః- తేషామాధిః సప్తరాత్రమాసీత. తతోఽన్యముపస్థాపయేత్ కర్మనిష్పాకం చ. న చానివేద్య భర్తుః సంఘః కంచిత్ పరిహరేత్ ఉపనయేద్వా. తస్యాతిక్రమే చతుర్వింశతిపణో దణ్డః. సంఘేన పరిహృతస్య అర్ధదణ్డః. ఇతి భృతకాధికారః.

వ్యా. 1. అది యుక్తం కాదని కౌటిల్యుడు అంటాడు. జీతం చేసిన పనికే కాని చేయనిదానికి కాదు. అయితే ఆ యజమాని కొంచెమైనా పని చేయించుకొని తరవాత చేయించుకొనకపోతే అప్పుడు ఆ భృత్యుడు అంత పనీ చేసినట్లే భాించాలి. పని చేసే భృత్యుడు తగిన దేశాన్నీ కాలాన్నీ దాటపెట్టినా, చెప్పినదానికి ిరుద్ధంగా చేసినా యజమాని ఇష్టపడకపోతే ఆ పనిని అనుమతించవలసిన పని లేదు మాటలాడు కొన్నదానికంటె ఎక్కువ పని చేసినట్లయితే భృత్యుని శ్రమను వ్యర్థం చేయకూడదు.

2. ఇంతవరకూ చెప్పినది సంఘభృతుల ( సంఘంగా ఏర్పడిన కర్మకరుల - labour unions) ిషయంలో కూడా వర్తిస్తుంది. సంఘానికి చెందినవాళ్ల ఆధి (పనిలో నియిుంచడం) ఏడు రోజులు (ఒక వారం) అమలులో ఉంటుంది. తరవాత ఆ సంఘం ఆ పనికి మరొకరిని లేదా మరి కొంతమందిని పంపాలి. వెనుకటి సంఘంవాళ్లు చేసిన పనిని కొత్తవాళ్లకి తెలపాలి.

భర్తకు (పనిచేయించుకొనే యజమానికి) తెలపకుండా, ఉన్నవాళ్లనెవరినీ తొలగించకూడదు. క్రొత్తవాళ్లని తీసికొని రాగూడదు. ఈ నియమాన్ని అతిక్రిుంచినవాళ్లకి ఇరవైనాలుగు పణాల దండం. సంఘంచేత తొలగించబడినవానికి పన్నెండు పణాల దండం. ఇది భృతకాధికారం - కర్మకరులకు సంబంధించిన ిషయాలు చెప్పే ప్రకరణం.



మూ. 1. సంఘభృతాః సంభూయసముత్థాతారో వా యథాసంభాషితం వేతనం సమం వా ుభజేరన్.

2. కర్షకవైదేహకా వా సస్యపణ్యారమ్భపర్యవసానాన్తరే సన్నస్య యథాకృతస్య కర్మణః ప్రత్యంశం దద్యుః. పురుషోపస్థానే సమగ్రమంశం దద్యుః. సంసిద్ధే తూద్ధృతపణ్యే సన్నస్య తదానీమేవ ప్రత్యంశం దద్యుః. సామాన్యా హి పథి సిద్ధిరసిద్ధిశ్చ.

3. ప్రక్రాన్తే తు కర్మణి స్వస్థస్య అపక్రామతః ద్వాదశపణో దణ్డః. న చ ప్రాకామ్యమపక్రమణే.

4. చోరం త్వభయపూర్వం కర్మణః ప్రత్యంశకేన గ్రాహయేత్; దద్యాత్ ప్రత్యంశమభయం చ. పునఃస్తేయే ప్రవాసనమ్ అన్యత్ర గమనే చ. మహాపరాధే తు దూష్యవదాచరేత్.

వ్యా. 1. సంఘభృతులు (సంఘంగా ఏర్పడి పని చేసే భృత్యులు), సంభూయసముత్థానం చేసేవాళ్లు (ఒక సంఘంగా ఏర్పడి వర్తకం చేసేవాళ్లు) వచ్చిన వేతనాన్ని లేదా లాభాన్ని ముందుగా మాట్లాడుకొన్న ప్రకారం పంచుకోవాలి. లేదా సమంగా పంచుకోవాలి.

2. కర్షకసంఘంలోను, వర్తకుల సంఘంలోనూ, సస్యం ప్రారంభించి పర్యవసానం చెందేలోగా లేదా వస్తువుల అమ్మకం ప్రారంభం అయి పూర్తి అయేలోగా, ఎవడైనా ఒకడు వ్యాధిగ్రస్తుడైతే, అతడు ఎంత పని చేసి ఉన్నాడో దానిని పట్టి వాని వాటా ఇవ్వాలి. ఆతడు తనకు బదులు మరొక పురుషుణ్ణి పంపినట్లయితే ఆతనికి పూర్తి వాటా ఇవ్వాలి. అందరూ కలిసి తీసికొనివచ్చిన సరుకు సంసిద్ధమైతే (అమ్మకం మొదలైనం పూర్తి అయితే) జబ్బు పడ్డవాని వాటా అక్కడి కక్కడనే ఇచ్చివేయాలి. మార్గంలో సరుకు జాగర్తగా ఉండడం ఉండకపోవడం రెండూ కూడ జరగవచ్చును కదా?

3. పని ప్రారంభం అయిన తరవాత భాగస్థుడు ఆరోగ్యంగా ఉండి కూడా వ్యవసాయం, వర్తకం మొదలైన ఆ పనులనుంచి తప్పుకుంటే వానికి పన్నెండు పణాల దండం. జరిమానా కట్టాను కదా అని అతడు వెళ్లిపోవడానికి కూడా ీలులేదు.

4. వర్తకసంఘాదులలో ఎవడైనా దొంగతనం చేసినట్లు అనుమానం ఉంటే వానికి అభయం ఇచ్చి, పనిలో వానికి రావలసిన వాటా కూడా ఇచ్చి వానిని పట్టించాలి. అనగా 'నిన్నేః చెయ్యము; నీ వాటా కూడా నీకిస్తాం, నిజం చెప్పు' అని వానిచేత చేసిన చౌర్యం ఒప్పించాలి. చెప్పిన ప్రకారం అభయం ఇచ్చి వాని వాటా కూడా వానికి ఇచ్చివేయాలి. మళ్లీ మరొక మాటు చౌర్యం చేసినా, సంఘాన్ని ుడిచి వెళ్లిపోయినా వానిని దేశాంతరం పంపివేయాలి. పెద్ద అపరాధం చేస్తే మాత్రం దూష్యుణ్ణి (దేశద్రోహాదులు చేసినవాణ్ణి) శిక్షించినట్లు శిక్షించాలి.

మూ. 1. యాజకాః స్వప్రచారద్రవ్య వర్జం యథాసంభాషితం వేతనం సమం ుభజేరన్.

2. అగ్నిష్టోమాదిషు చ క్రతుషు దీక్షణాదూర్ధ్వం యాజకః సన్నః పఞ్చమమంశం లభేత. సోమంక్రయాదూర్ధ్వం చతుర్థమంశమ్. మధ్యమోప సదః ప్రవర్గ్యోద్వాసనాదూర్ధ్వం తృతీయమంశమ్. మధ్యాదూర్ధ్వమర్ధమంశమ్. సుత్యే ప్రాతఃసవనాదూర్ధ్వం పాదోనమం శమ్. మాధ్యన్దినాత్ సవనాదూర్ధ్వం

సమగ్రమంశం లభేత, నీతా హి దక్షిణా భవన్తి. బృహస్పతిసవనవర్జం ప్రతిసవనం హి దక్షిణా దీయన్తే, తేనాహర్గణదక్షిణా వ్యాఖ్యాతాః.

3. పని ప్రారంభం అయిన తరవాత భాగస్థుడు ఆరోగ్యంగా ఉండి కూడా వ్యవసాయం, వర్తకం మొదలైన ఆ పనులనుంచి తప్పుకుంటే వానికి పన్నెండు పణాల దండం. జరిమానా కట్టాను కదా అని అతడు వెళ్లిపోవడానికి కూడా ీలులేదు.

4. వర్తకసంఘాదులలో ఎవడైనా దొంగతనం చేసినట్లు అనుమానం ఉంటే వానికి అభయం ఇచ్చి, పనిలో వానికి రావలసిన వాటా కూడా ఇచ్చి వానిని పట్టించాలి. అనగా 'నిన్నేంఁ చెయ్యము; నీ వాటా కూడా నీకిస్తాం, నిజం చెప్పు' అని వానిచేత చేసిన చౌర్యం ఒప్పించాలి. చెప్పిన ప్రకారం అభయం ఇచ్చి వాని వాటా కూడా వానికి ఇచ్చివేయాలి. మళ్లీ మరొక మాటు చౌర్యం చేసినా, సంఘాన్ని ిడిచి వెళ్లిపోయినా వానిని దేశాంతరం పంపివేయాలి. పెద్ద అపరాధం చేస్తే మాత్రం దూష్యుణ్ణి (దేశద్రోహాదులు చేసినవాణ్ణి) శిక్షించినట్లు శిక్షించాలి.


మూ. 1. యాజకాః స్వప్రచారద్రవ్యవర్జం యథాసంభాషితం వేతనం సమం ిభజేరన్.

2. అగ్నిష్టోమాదిషు చ క్రతుషు దీక్షణాదూర్ధ్వం యాజకః సన్నః పఞ్చమమంశం లభేత. సోమిక్రయాదూర్ధ్వం చతుర్థమంశమ్. మధ్యమోప సదః ప్రవర్గ్యోద్వాసనాదూర్ధ్వం తృతీయమంశమ్. మధ్యాదూర్ధ్వమర్ధమంశమ్. సుత్యే ప్రాతఃసవనాదూర్ధ్వం పాదోనమం శమ్. మాధ్యన్దినాత్ సవనాదూర్ధ్వం సమగ్రమంశం లభేత, నీతా హి దక్షిణా భవన్తి. బృహస్పతిసవనవర్జం ప్రతిసవనం హి దక్షిణా దీయన్తే, తేనాహర్గణదక్షిణా వ్యాఖ్యాతాః.

3. సన్నానామ్ ఆదశాహోరాత్రాత్ శేషభృతాః కర్మ కుర్యుః. అన్యే వా స్వప్రత్యయాః.

వ్యా. 1. యజ్ఞంలో పాల్గొనే ఋత్విక్కులు తమ పనులను పట్టి వేరు వేరుగా లభించే ద్రవ్యాలను తప్ప ిగిలిన వేతనాన్ని ముందుగా మాట్లాడుకొన్న ప్రకారం సమంగా పంచుకొని తీసుకోవాలి.

2. అగ్నిష్టోమం మొదలైన క్రతువులలో (యజమానుడు) దీక్ష తీసికొన్న తరవాత రోగగ్రస్తుడైన ఋత్విక్కుకు రావలసిన దక్షిణంలో ఐదవ వంతు లభిస్తుంది. సోమలత అమ్మడం అయిన తరవాత నాల్గవ వంతు లభిస్తుంది. మధ్యమోపసత్తుకు సంబంధించిన ప్రవర్గ్యోద్వాసనం తరవాత సగం లభిస్తుంది. సుత్యాహంతో ప్రాతఃసవనం తరవాత నాల్గవ వంతు తగ్గించిన భాగం లభిస్తుంది. మాధ్యందినసవనం తరవాత దక్షిణలు ఇస్తారు కదా? ఇక్కడ చెప్పిన దానిని పట్టి చాలా రోజుల పాటు చేయవలసిన యాగాల దక్షిణలను గూర్చి కూడ చెప్పినట్లే.



# అథ పఞ్చదశోఽధ్యాయః

సప్తషష్టితమం ప్రకరణమ్ - విక్రీతక్రీతానుశయం ః
(అమ్మకానికి కొనడానికీ సంబంధించిన వివాదాలు)

మూ. 1. విక్రీయ పణ్యమ్ అప్రయచ్ఛతః ద్వాదశపణో దణ్డః; అన్యత్ర దోషోపనిపాతావిషహ్యేభ్యః.

2. పణ్యదోషః దోషః. రాజచోరాగ్న్యుదకబాధ ఉపనిపాతః. బహుగుణహీనమార్తకృతం వా అవిషహ్యమ్.

3. వైదేహకానామేకరాత్రావనుశయః. కర్షకాణాం త్రిరాత్రమ్. గోరక్షకాణాం పఞ్చరాత్రమ్. వ్యామిశ్రాణాముత్తమానాం చ వర్ణానాం వృత్తివిక్రయే సప్తరాత్రమ్.

4. ఆతిపాతికానాం పణ్యానామన్యత్రావిక్రేయమిత్యవరోధేనా నుశయోః దేయః. తస్యాతిక్రమణే చతుర్వింశతిపణో దణ్డః, పణ్యదశ భాగోవా.

5. క్రీత్వా పణ్యమప్రతిగృహ్ణతః ద్వాదశపణో దణ్డః, అన్యత్ర దోషాపనిపాతావిషహ్యేభ్యః. సమానశ్చానుశయః విక్రేతురనుశయేన.

వ్యా. 1. సరుకు అమ్మిన తరవాత దానిని (కొన్నవానికి) ఇవ్వనివానికి పన్నెండు పణాలు దండం. దోషం, ఉపనిపాతం అవిషహ్యం - వీటిలో మాత్రం దండం ఉండదు.

2. సరుకు మంచిది కాకపోవడం 'దోషం'. హటాత్తుగా రాజువల్ల, చోరులవల్ల, అగ్నివల్ల, ఉదకంవల్ల కలిగిన ఆపద 'ఉపనిపాత'. చాలా రెట్లు తక్కువ అయినది (అనగా చాలా ఖరీదైన వస్తువును అతిస్వల్పమైన మూల్యానికి అమ్మినా), ఆర్తుడు (చాలా కష్టపరిస్థితిలో ఉన్నవాడు) అమ్మినా అది 'అవిషహ్యం'.

3. వర్తకులకు ఒక రోజు మాత్రమే అనుశయం. (అమ్మిన సరుకు ఇవ్వకుండా ఉండడానికి అనుమతించ దగిన కాలం. అనుశయం అనగా అనుకున్న బేరం మొదలైనదానిని వెనుకకు తీసుకోవడం) కర్షకులకు మూడు రోజులు అనుశయం. గోరక్షకులకు ఐదు రోజులు అనుశయం, మిశ్ర వర్ణాలవాళ్లు, ఉత్తమవర్ణాలవాళ్లు తమ వృత్తికి సాధనమైన వాటిని అమ్మినప్పుడు ఏడు రోజులు అనుశయం.

4. వెంటనే అమ్మదగిన (నిలవ ఉండని) సామానుల విషయంలో 'వీటిని మరొకరికి అమ్మగూడదు' అని షరతు (అవరోధం) పెట్టి అనుశయం ఇవ్వాలి. ఆ షరతును పాటించకపోతే ఇరవైనాలుగు పణాలు లేదా ఆ సరుకులో పదవవంతు దండం.

5. పణ్యాన్ని కొన్న తరవాత దానిని తీసికొననివానికి పన్నెండు పణాల దండం. దోష- ఉపనిపాత-అవిషహ్యాలు కారణంగా తీసికొనకపోతే అపరాధం లేదు. అమ్మిన వానికి ఎంత అనుశయమో కూడా అంతే అనుశయం.

మూ. వివాహానాం తుత్రయాణాం పూర్వేషాం వర్ణానాం పాణిగ్రహణా సిద్ధముపావర్తనమ్. శూద్రాణాం చ ప్రకర్మణః. వృత్తపాణిగ్రహణయోరపి దోషమౌపశాయికం దృష్ట్వా సిద్ధముపావర్తనమ్, న త్వేవాభిప్రజాతయోః.

2. కన్యాదోషమ్ ఔపశాయికమనాఖ్యాయ ప్రయచ్ఛతః షణ్ణవతిర్దణ్డః. శుల్కస్త్రీధనప్రతిపాదనం చ.

3. వరయితుర్వా వరదోషమానాఖ్యాయ ంన్దతో ద్విగుణః, శుల్కస్త్రీధన నాశశ్చ.

4. ద్విపదచతుష్పదానాం తు కుష్ఠవ్యాధితాశుచీనామ్ ఉత్సాహస్వాస్థ్య శుచీనామాఖ్యానే ద్వాదశపణో దణ్డః.

5. ఆత్రిపక్షా దితి చతుష్పదానాముపావర్తనమ; ఆ సంవత్సరాదితి మనుష్యాణామ్. తావతా హి కాలేన శక్యం శౌచాశౌచే జ్ఞాతుంంతి.

వ్యా. 1. పై మూడు వర్ణాలకు చెందినవాళ్ల ంవాహాలలో పాణిగ్రహణం (వధూవరు లిరువురు ఒకరి చేయి ఒకరు పట్టుకొనడం) జరిగితే ఉపావర్తనం (ఆ ంవాహం రద్దవడం) ఉండదు. శూద్రుల ంవాహం సంయోగానంతరం రద్దు కాదు. పాణిగ్రహణం జరిగిన తరవాత కూడ లైంగిక దోషం బైటపడితే ఉపావర్తనం జరగవచ్చు. పిల్లలు పుట్టిన తరవాత మాత్రం ఉపావర్తనం జరగడానికి ంలులేదు.

2. కన్యలో ఉన్న లైంగికదోషాన్ని చెప్పకుండా ఆ కన్యను ఇచ్చినవానికి తొంభైఆరు పణాలు దండం. అతడు కన్యకు తీసికొన్న శుల్కయూ, స్త్రీధనమూ కూడ తిరిగి ఇచ్చివేయాలి.

3. తన లైంగిక దోషం చెప్పకుండా ంవాహం చేసికొన్న కన్యావరునికి నూటతొంభై రెండు పణాల దండం, అతడు కన్యకు ఇచ్చిన శుల్కం స్త్రీధనం కూడ పోతాయి.


4. మందమతియైన మనిషిని ఉత్సాహవంతుడనీ, వ్యాధి ఉన్న చతుష్పాజ్జంతువును ఆరోగ్యం కలదనీ, ఆపంత్రమైనవాటిని పంత్రమైన వనీ చెప్పి ఇచ్చినందుకు పన్నెండు పణాల దండం.

5. మూడు పక్షాలవరకు చూచి చతుష్పాజ్జంతువులను, ఒక సంవత్సరం చూచి మనుష్యులను తిరిగి ఇచ్చివేయాలి. వాటి లేదా వాళ్ల మంచి చెడ్డలు అంత కాలానికి తెలిసిపోతాయి కదా?

శ్లో. దాతా ప్రతిగ్రహీతా చ స్యాతాం నోపహతౌ యథా
దానే క్రయోవానుశయం తథా కుర్యుః సభావదః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే పఞ్చదశోధ్యాయః
ంక్రీతక్రీతానుశయః, ఆదితో ద్విసప్తతితమః.

వ్యా. దానం ంషయంలోను, క్రయం ంషయంలోను ఇచ్చేవానికీ తీసికొనే వానికీ నష్టం కలగకుండా ఉండే ంధంగా సభాసదులు (ధర్మనిర్ణయసభాసభ్యులు) అనుశయం నిర్ణయించాలి.



"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో, ధర్మస్థీయమ అనే తృతీయాధికరణంలో ంక్రీతక్రీతానుశయమనే పదిహేనవ అధ్యాయం, ప్రారంభంనుంచి డెబ్బైరెండవ అధ్యాయం సమాప్తం.

206

## అథ షోడశోధ్యాయః

అష్టషష్టితమైకోనసప్తతితమసప్తతితమప్రకరణాని- దత్తస్యానపాకర్మ, అస్వాంం ంక్రయః, స్వస్వాంంసంబన్ధః (ఇస్తానని ఇవ్వకపోవడం, స్వాంం కానివాడు అమ్మడం, సొత్తుకు సొత్తు కలవానికి సంబంధం)

మూ. 1. దత్తస్యాప్రదానమ్ ఋణాదానేన వ్యాఖ్యాతమ్.

2. దత్తమవ్యవహార్యమ్ ఏకత్ర అనుశయే వర్తేత. సర్వస్వం, పుత్రదారం, ఆత్మానం ప్రదాయ అనుశయనః ప్రయచ్ఛేత్. ధర్మదానమసాధుషు, కర్మసు చౌపఘాతికేషు వా అర్థదానమ్. అనుపకారిషు అపకారిషు వా. కామదానమ నర్హేషు చ. యథా చ దాతా ప్రతిగ్రహీతా నోపహతౌ స్యాతాం తథానుశయం కుశలాః కల్పయేయుః.

3. దణ్డభయాత్, ఆక్రోశభయాత్, అనర్థభయాద్వా భయదానం ప్రతిగృహ్ణతః స్తేయదణ్డః ప్రయచ్ఛతశ్చ రోషదానం పరహింసాయామ్. రాజ్ఞాముపరి దర్పదానం చ. తత్రోత్తమో దణ్డః.

వ్యా. 1. దత్తం అనగా బహుమతిగా ఇచ్చిన వస్తువు - దానిని ఇవ్వకపోవడం అనగా ఇస్తానని ఇవ్వకపోవడం, ఋణం తీర్చకపోవడం అనే ిషయం చేతనే వ్యాఖ్యానించబడింది. తీసుకొన్న ఋణం తీర్చకపోతే చేయవలసిన వ్యవహారమే దీని ిషయంలో కూడ వర్తిస్తుంది.

2. వ్యవహరించడానికి శక్యం కాని అనగా ధర్మస్థానానికి తీసికొని వెళ్లడానికి శక్యం కాని, దత్తం అనుశయంలో ఒక్కని దగ్గరనే ఉండాలి (అనగా యజమాని దగ్గరనే ఉండాలి). అనుశయే అనగా మాట వెనుకకు తీసికొన్న స్థితిలో అని అర్థం. సర్వస్వాన్ని, పుత్రదారలను, తనను ఇతరులకు ఇస్తానని చెప్పినా వాటిని అనుశయికే ఇచ్చివేయాలి.

అనగా అలా అన్నంత మాత్రంచేత ఇతరులకు ఇప్పించకూడదు. అసాధువులకు, ినాశకరమైన కర్మలయందు ఉపయోగించేవారికి ధర్మదృష్టితో ఇచ్చినదానిని, ఉపకారం చేయనివాళ్లకి, అపకారం చేసే వాళ్లకీ, ఆ ిషయం తెలియక చేసిన అర్థదానాన్నీ, తగనివాళ్లకి ఇచ్చిన కామదానాన్నీ (వాళ్ల కోరికలు తీరుస్తాం అనే మాటను) న్యాయాధిపతి చెల్లనిదానినిగా కొట్టివెయ్యాలి. నేర్పరులైన న్యాయాధిపతులు దాతకు, ప్రతిగ్రహీతకు కూడ నష్టం కలగని ిధంగా అనుశయాన్ని ఏర్పరచాలి.

3. దండ భయంవల్ల గాని, నిందిస్తాడనే భయంవల్ల గాని, రోగాద్యనర్థాలు కలుగుతాయి అనే భయం వల్లగాని భయదానం (రోగాదులవల్ల తమకు కలిగే భయం నివర్తించడంకోసం ఇచ్చిన దానం) తీసుకొన్నవానికి దొంగకు ఇచ్చిన దండం ఇవ్వాలి. ఆ దానం ఇచ్చిన వానికి కూడా అదే దండం ఇవ్వాలి.


పరులను హింసించడం కోసం రోషదానం చేసినా, అనగా ఒకనికి రోషం కలిగించి ప్రేరేపించి తద్ద్వారా పరులకు హింస కలిగించినా, అలా ప్రేరేపించబడినవానికి ప్రేరేపించినవానికీ కూడ స్తేయదండమే. గర్వంచేత ఎవడైనా నృత్య గీతాదినిపుణులకు రాజు ఇచ్చేదానికంటె అధికంగా ఇస్తే వానికి ఉత్తమ సాహసదండం ిధించాలి.

మూ. 1. ప్రాతిభావ్యం దణ్డశుల్కశేషమాక్షికం సౌరికం కామదానం చ నాకామః పుత్రో దాయాదో వా రిక్థహరో దద్యాత్. ఇతి దత్తస్యానపాకర్మ.

2. అస్వాిిక్రయస్తు - నష్టాపహృతమాసాద్య స్వాిు ధర్మస్థేన గ్రాహయేత్.

దేశకాలాతిపత్తౌ వా స్వయం గృహీత్వోపహరేత్, ధర్మస్థశ్చ స్వాినమనుయుఞ్జీత- కుతస్తే లబ్ధిితి. స చేదాచారక్రమం దర్శయేత, న ిక్రేతారం, తస్య ద్రవ్యస్య అతిసర్గేణ ముచ్యేత. ిక్రేతా చేత్ దృశ్యేత మూల్యం స్తేయదణ్డం చ. స చేదపసారమధిగచ్ఛేత్ అపసరేదపసారక్షయా దితి. క్షయే మూల్యం స్తేయదణ్డం చ దద్యాత్.

వ్యా. 1. ఆస్తిని పంచుకొనే దాయాదుడు గాని(తండ్రి ఇవ్వవలసిన) జాిునుకు సంబంధించిన సొమ్ము గాని, దండశేషం గాని, శుల్కం గాని, జూదంలో ఇవ్వవలసిన దానిలోని శేషం గాని, మద్యం కోసం ఇవ్వవలసినదానిలోని శేషం గాని, నటనర్తకాదులకు ఇచ్ఛాపూర్వకంగా ఇవ్వవలసినదానిలోని శేషం గాని, తన కిష్టం లేకపోతే ఇవ్వవలసిన పనిలేదు.



2. స్వా◌ు కాని వాడు చేసే అమ్మకం:- నష్టమైన, లేదా అపహరించబడిన ద్రవ్యం మరొకని దగ్గర ఉండడం చూచి దాని అసలు స్వా◌ు, ఆ ద్రవ్యం ఉన్న వ్యక్తిని ధర్మస్థునిచేత (న్యాయాధికారిచేత) పట్టించాలి. లేదా దేశం, కాలం దాటిపోతాయి అనుకుంటే తానే పట్టి వానిని న్యాయాధిపతి దగ్గరికి తీసికొని రావాలి.

ధర్మస్థుడు ఆ ద్రవ్యం యొక్క స్వా◌ిని "నీకు ఇది ఎక్కడ దొరికింది?" అని ప్రశ్నించాలి. అతడు అది తన దగ్గరికి ఎలా వచ్చిందో చెప్పినట్లయితే, ఫలానావాడు అమ్మాడు అని చెప్పకపోతే, ఆ ద్రవ్యాన్ని అసలు స్వా◌ికి ఇచ్చివేయడంలో ◌ుడుదల పొందుతాడు. అ◌్మినవాడు పట్టుబడితే, ఆ ద్రవ్యం యొక్క స్వా◌ికి దాని మూల్యం దొంగతనం చేయడం అనే అపరాధంనుంచి ◌ుముక్తి పొందే ఉపాయం (అపసారం) చూపగలిగితే ఆ అపసారం క్షీణించేవరకూ, ◌ుడుదల పొందాలి.

ఆ అపసారం క్షీణిస్తే (అనగా పరీక్షించగా పరీక్షించగా అసలు దొంగతనం చేసినవాడు చివరికి పట్టుబడితే) ఆ చివరివాడు దొంగతనానికి ఎంత దండమో అంత దండం రాజుకు చెల్లించాలి.

మూ. 1. నాష్టికం చ స్వకరణం కృత్వా నష్టప్రత్యాహృతం లభేత. స్వకరణాభావే పఞ్చబన్ధో దణ్డః. తత్ర ద్రవ్యం రాజధర్మం స్యాత్.

2. నష్టాపహృతమ్ అనివేద్య ఉత్కర్షతః స్వా◌ినః పూర్వః సాహసదణ్డః.

3. శుల్కస్థానే నష్టాపహృతోత్పన్నం తిష్ఠేత్. త్రిపక్షాదూర్ధ్వమ్ అనభిసారం రాజా హరేత్. స్వా◌ు స్వకరణేన.

4. పఞ్చపణికం ద్విపదరూపస్య నిష్క్రయం దద్యాత్. చతుష్పణికమ్ ఏకఖురస్య. ద్విపణికం గోమహిషస్య. పాదికం క్షుద్రపశూనామ్. రత్నసారఫల్గుకు ప్యానాం పఞ్చకం శతం దద్యాత్.

5. పరచక్రాట◌ిహృతం తు ప్రత్యానీయ రాజా యథాస్వం ప్రయచ్ఛేత్. చోరహృతమ◌ిద్యమానం స్వద్రవ్యేభ్యః ప్రయచ్ఛేత్. ప్రత్యానేతుమశక్తో వా. స్వయంగ్రాహేణాహృతం ప్రత్యానీయ తన్నిష్క్రయం వా ప్రయచ్ఛేత్.

వ్యా. 1. ఇది నా సొత్తే అని నిరూపించడానికి ఉపకరించే కరణం (సాక్షి-లేఖాదులను) చూపి నష్టమైనదానిని అపహరించబడినదానిని స్వా◌ు తీసుకోవాలి. అలాంటి కరణాలు లేకపోతే ఆ ద్రవ్యం యొక్క మూల్యంలో ఐదవ వంతు దండం. ఆ ద్రవ్యం కూడా రాజుకు చెందుతుంది.

2. నష్టమూ,అపహృతమూ అయిన ద్రవ్యాన్ని అధికారులకు తెలుపకుండా తానే తీసుకొన్న స్వా◌ికి పూర్వ సాహస దండం ◌ిధించాలి.


3. నష్టం అయి లేదా అపహరించబడి (అధికారులకు) లభించిన ద్రవ్యం శుల్క స్థానంలోనే ఉండాలి. దాని స్వా◌ు ఎవరో తెలియకపోతే మూడు పక్షాల తరవాత ఆ ద్రవ్యం రాజు తీసుకోవాలి, లేదా అసలు స్వా◌ు తన దగ్గర ఉన్న కరణం (సాక్ష్యాదులు) చూపి తీసికోవాలి.

4. ఆ ◌ిధంగా అధికారులు పట్టుకొన్నది మనుష్యులైతే (దాసదాస్యాదులు) ఆ వ్యక్తుల్ని ◌ిడిపించుకొనడానికి అసలు స్వా◌ు ప్రభుత్వానికి ఐదు పణాలు చెల్లించాలి. ఒక డెక్క ఉన్న అశ్వాదుల్ని ◌ిడిపించుకొనడానికి నాలుగు పణాలు,

గోవులకు, దున్నపోతులకు రెండు పణాలు, మేకలు గొఱ్ఱెలు మొదలైన చిన్న పశువులకు పణంలో నాల్గవ వంతు, రత్నాలకు, శ్రేష్ఠ వస్తువులకు, సామాన్యమైన వస్తువులకు, అడ◌నుంచి లభించేవాటికీ నూటిలో ఐదవ వంతు చెల్లించాలి.

5. శత్రువులు, ఆట◌కులు అపహరించిన ద్రవ్యాన్ని తిరిగి తీసికొని వచ్చి, రాజు, ఏ ద్రవ్యం ఎవరిదో అది వాళ్లకి ఇచ్చివేయాలి. చోరులు అపహరించిన, లుప్తం అయిపోయిన ద్రవ్యాన్ని రాజు తన ద్రవ్యంలోనుంచి స్వా◌ికి ఇవ్వాలి. ఆ దొంగను పట్టి తీసుకొని రాజాలనప్పుడు కూడా రాజు ఆ ◌ధంగానే చెయ్యాలి. స్వయంగా పట్టుకొన్న చోరుని దగ్గరనుండి లభించిన వస్తువును, లేదా దానికి సరిపడినంత మూల్యాన్ని స్వా◌ికి (రాజు) ఇవ్వాలి.

208



మూ. 1. పర◌షయా ద్వా ◌క్రమేణానీతం యథాప్రదిష్టం రాజ్ఞా భుఞ్జీత అన్యత్ర ఆర్యప్రాణద్రవ్యేభ్యః, దేవబ్రాహ్మణతపస్విద్రవ్యేభ్యశ్చ. ఇత్యస్వా◌◌క్రయః.

2. స్వస్వా◌సంబన్ధస్తు - భోగానువృత్తిః ఉచ్ఛిన్నదేశానాం యథాస్వం ద్రవ్యాణామ్.

3. యత్ స్వమన్యైర్భుజ్యమానం దశవర్షాణ్యుపేక్షేత హీయేతాస్య అన్యత్ర బాలవృద్ధవ్యాధితవ్యసని ప్రోషితదేశత్యాగరాజ్య◌భ్రమేభ్యః.

4. ◌ంశతివర్షోపేక్షితమ్ అనువసితం వాస్తు నానుయుఞ్జీత.

5. జ్ఞాతయః శ్రోత్రియాః పాషణ్డా వా రాజ్ఞామసన్నిధౌ పరవాస్తుషు ◌వసన్తః న భోగేన హరేయుః, ఉపనిధిమాధిం నిధిం నిక్షేపం స్త్రియం సీమానం రాజశ్రోత్రియద్రవ్యాణి చ.

వ్యా. శత్రురాజ్యంనుండి పరాక్రమం చేత తీసుకొని వచ్చిన ద్రవ్యాన్ని రాజు ఆజ్ఞాపించిన ◌ధంగా ఆయా సైనికాదులు అనుభ◌ంచాలి. అయితే ఆర్యజీ◌తాన్ని గడిపేవాళ్లు దేవతలు (దేవాలయాదులు), బ్రాహ్మణులు, మునులు-◌ళ్ల ద్రవ్యాలు మాత్రం అనుభ◌ంచకూడదు. (వాళ్లకి తిరిగి ఇచ్చివేయాలి). ఇది అస్వా◌ ◌క్రయం.

2. సర్వం అనగా సొత్తు. స్వా◌ అనగా దాని ప్రభువు. స్వస్వా◌ సంబంధం ఎట్లనగా - వాళ్ల◌ కావు అని చెప్పడానికి తగిన ఏ సాక్షులూ లేని ద్రవ్యాలను ఎవరు ముందునుంచీ అనుభ◌స్తూంటారో వాళ్లే తమ తమ ఆధీనంలో ఉన్నవాటిని అనుభ◌స్తూ ఉండవచ్చు.

3. ఒకడు తన ద్రవ్యాన్ని మరొకడు అనుభ◌స్తూండగా పది సంవత్సరాలపాటు ఉపేక్షించినట్లయితే దాని◌ద వాని స్వంతం పోతుంది. అయితే బాలురు, వృద్ధులు, రోగగ్రస్తులు, ఆపదలలో ఉన్నవాళ్లు, ప్రవాసం వెళ్లినవాళ్లు, దేశాన్ని ◌డిచి వెళ్లినవాళ్లు రాజ్యోపద్రవంలో చిక్కుకొన్నవాళ్లు - ◌ళ్లకి సంబంధించిన ద్రవ్యం ◌షయంలో ఈ నియమం వర్తించదు.

4. ఇరవై సంవత్సరాల పాటు మరొకరు అ◌చ్ఛిన్నంగా నివసించిన గృహాన్ని వాళ్లను ఇమ్మని అడగకూడదు.

5. రాజుకు దూరంగా ఉన్న ఇతరుల గృహాలలో నివసిస్తున్న ఇంటి స్వాముల బంధువులకు, శ్రోత్రియులకు, పాషండులకు (వేదాదులయందు ◌శ్వాసం లేని వ్రతోపవాసాదులు చేసే బౌద్ధజైనాదులు) ఆ ఇళ్ల◌ద అధికారం

లభించదు. అట్లే ఉపనిధి, ఆధి, నిధి, నిక్షేపం, స్త్రీలు, సరిహద్దులు, రాజద్రవ్యం, శ్రోత్రియద్రవ్యం - ిటిిద కూడా ఎవరికీ అధికారం లభించదు.

మూ. 1. ఆశ్రిణః పాషణ్డా వా అమహత్యవకాశే పరస్పరమ బాధమానాః వసేయుః. అల్పాం బాధాం సహేరన్. పూర్వాగతో వా వాసపర్యాయం దద్యాత్. అప్రదాతా నిరస్యేత.

2. వానప్రస్థయతి బ్రహ్మచారిణా మాచార్యశిష్యభ్రాతృసమానతీర్థ్యాః రిక్థభాజః క్రమేణ.

3. ివాదపదేషు చైషాం యావన్తః పణాః దణ్డాః తావతీ రాత్రీః క్షపణాభిషేకాగ్ని

కార్యమహాకృచ్ఛ్రవర్ధనాని రాజ్ఞశ్చరేయుః. అహిరణ్యసువర్ణాః పాషణ్డాః సాధవః. తే యథాస్వమ్ ఉపవాసవ్రతైరారాధయేయుః అన్యత్ర పారుష్యస్తేయసాహససంగ్రహణేభ్యః. తేషు యథోక్తాః దణ్డాః కార్యాః.

వ్యా. 1. చిన్న ప్రదేశాలలో నివసించే ఆశ్రమవాసులు, పాషండులు ఒకరి నొకరు పీడించకుండగా నివసించాలి. చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినా సహించుకోవాలి. ముందుగా వచ్చి అక్కడ ఉన్నవాడు తరవాత వచ్చినవానికి వంతు ప్రకారం నివాసం ఇవ్వాలి. అలా ఇవ్వనివానిని అక్కడినుంచి పంపివేయాలి.

2. వాన ప్రస్థులు, సంన్యాసులు, బ్రహ్మచారులు- ిళ్లఆస్తులకు ఆచార్యుడు, శిష్యుడు, ధర్మభ్రాత (ధర్మాచరణంలో సోదరుడు) సహాధ్యాయి-ిళ్లు క్రమంగా (మొదటివాడు లేకపోతే రెండవవాడు ఇత్యాదిక్రమంలో) వారసులు. పైన చెప్పిన ఆచార్యాదుల మధ్య ఆస్తి ిషయంలో ివాదం ఏర్పడినప్పుడు ివాదంలో పరాజితులైనవాళ్లకి ఎన్ని పణాల దండం ిధించబడుతుందో అన్ని రోజులపాటు వాళ్ళు రాజు శ్రేయస్సు కొరకు క్షపణం (ఉపవాసం), అభిషేకాలు, అగ్నిహోమాలు, చాంద్రాయణం, ప్రాజాపత్యం మొదలైన కృచ్ఛ్రవ్రతాలు చెయ్యాలి.


ధనము, బంగారమూ లేని పాషండులు సాధువులు (సత్పురుషులు) కూడ తమ తమ పద్ధతుల ప్రకారం ఉపవాసాలచేత వ్రతాలచేత రాజును ఆరాధించాలి (రాజశ్రేయస్సుకొరకు ప్రయత్నించాలి). అయితే పైన చెప్పినవాళ్లు పారుష్యం, దొంగతనం, సాహసం, స్త్రీదూషణం చేస్తే మాత్రం ఆ అపరాధాలకి ఏ ఏ దండాలు ిధింపబడతాయో అి అనుభించాలి.

శ్లో. ప్రవ్రజ్యాసు వృథాచారాన్ రాజా దణ్డేన వారయేత్,
ధర్మో హ్యధర్మోపహతః శాస్తారం హన్త్యు పేక్షితః.

ఇతి కౌటలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే షోడశోఽధ్యాయః, దత్తస్యానపాకర్మ, అస్వాిక్రయః, స్వస్వాిసంబన్ధః ఆదితస్త్రిసప్తతితమః.

వ్యా. ఎవరైనా, నిజమైన అర్హత (వైరాగ్యాదులు) లేకుండా ఊరికే సంన్యాసం తీసుకొని తిరుగుతూంటే అలాంటి దొంగ సన్యాసులను దండించి రాజు అలా చేయకుండా నివారించాలి. అధర్మం ధర్మాన్ని పీడిస్తూన్నప్పుడు రాజు చూస్తూ ఊరుకుంటే అది ఆ రాజునే దెబ్బతీస్తుంది.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో, దానాన్ని తీర్చకపోవడం, అస్వ్రిక్రయం, స్వస్వాిసంబంధం అనే పదహారవ అధ్యాయం. ప్రారంభంనుంచి డెబ్బైమూడవ అధ్యాయం సమాప్తం.



## అథ సప్తదశో౽ధ్యాయః

ఏకసప్తతితమం ప్రకరణమ్ - సాహసమ్

బలాత్కారంగా ఆక్ర◌ంచడం

మూ. 1. సాహసమ్ అన్వయవత్ ప్రసభకర్మ. నిరన్వయే స్తేయమపవ్యయనే చ.

2. రత్నసారఫల్గుకుప్యానాం సాహసే మూల్యసమో దణ్డ ఇతి మానవాః. మూల్యద్విగుణ ఇత్యౌశనసాః. యథాపరాధ ఇతి కౌటిల్యః.

3. పుష్పఫలశాకమూలకన్దపక్వాన్నచర్మవేణుమృద్భాణ్డాదీనాం క్షుద్రకద్రవ్యాణాం ద్వాదశపణావరః చతుర్వింశతిపణపరో దణ్డః.

4. కాలాయసకాష్ఠరజ్జుద్రవ్యక్షుద్రపశుఘటాదీనాం స్థూలకద్రవ్యాణాం చతుర్వింశతిపణావరో౽ష్టచత్వారింశత్పణపరో దణ్డః. తామ్రవృత్తకంసకాచదన్త భాణ్డాదీనాం స్థూలకద్రవ్యాణామ్ అష్టచత్వారింశత్పణావరః షణ్ణవతిపరః పూర్వః సాహసదణ్డః. మహాపశుమనుష్యక్షేత్రగృహహిరణ్య సువర్ణభూ◌ సూక్ష్మవస్త్రాదీనాం స్థూలకద్రవ్యాణాం ద్విశతావరః పఞ్చశతపరః మధ్యమః సాహసదణ్డః.

వ్యా. 1. చాలామందికి సంబంధించిన ద్రవ్యాన్ని వాళ్లల్లో చేరిన ఒకడు అపహరించడం సాహసం. ఒకనికి (పరునికి) సంబంధించిన ద్రవ్యాన్ని హరించడం దొంగతనం. అలా తీసుకొని లేదని చెప్పడం కూడ స్తేయమే (గ.శా.) ఆ ద్రవ్యాల స్వా◌ మొదలైనవాళ్లు చూస్తూండగానే బలాత్కారంగా ద్రవ్యాన్ని అపహరించడం సాహసం. స్వా◌కి తెలియకుండా హరించడం స్తేయం. అలా హరించి హరించలేదని చెప్పినా కూడ స్తేయమే (కాంగ్లే).

2. రత్నాలు, శ్రేష్ఠమైన వస్తువులు, మామూలు వస్తువులు, అడ◌లో, లభించే వస్తువులు ◌టి ◌షయంలో సాహసం చేసిన వానికి వాటి మూల్యం ఎంత ఉంటుందో అంత జుర్మానా అని మనుధర్మశాస్త్రం అనుసరించేవాళ్లు. మూల్యానికి రెట్టింపు జుర్మానా ◌ధించాలని శుక్రనీతిశాస్త్రానుసారులు. అపరాధాన్ని పట్టి నిర్ణయించాలి అని కౌటిల్యుడు.

3. పువ్వులు, పండ్లు, కూరలు, మూలాలు, దుంపలు, సిద్ధమైన ఆహారద్రవ్యాలు, చర్మంతోను, వెదురుతోను, మట్టితోను చేసిన సామాన్లు - ఈ ◌ధమైన క్షుద్ర వస్తువుల సాహసానికి కనీసం పన్నెండు పణాలు, గరిష్ఠం ఇరవైనాలుగు పణాలు దండం ◌ధించాలి.


4. ఇనుముతోను కఱ్ఱతోను త్రాళ్లతోను తయారైన వస్తువులు, మేకలవంటి క్షుద్ర పశువులు, వస్త్రాలు మొదలైన స్థూలద్రవ్యాల సాహసానికి కనిష్ఠం ఇరవైనాలుగు పణాలు, గరిష్ఠం తొంభైయారు పణాల పూర్వసాహసదండం ◌ధించాలి. పెద్ద పశువులు, మనుష్యులు, పొలాలు, ఇళ్లు, ధనం, బంగారం, సన్నని బట్టలు మొదలైన స్థూలద్రవ్యాల సాహసానికి కనిష్ఠం రెండు వందల పణాల దండం, గరిష్ఠం ఐదు వందల పణాల మధ్యమ సాహసదండం ◌ధించాలి.

మూ. 1. స్త్రియం పురుషం వా అభిషహ్య బధ్నతః బన్ధయతో వా మోక్షయతః పఞ్చశతావరః సహస్రపరః ఉత్తమః సాహసదణ్డః.

2. యః సాహసం ప్రతిపత్తేతి కారయతి స ద్విగుణం దద్యాత్. యావద్ధిరణ్యమ్ ఉపయోక్ష్యతే తావత్ దాస్యామీతి స చతుర్గుణం దణ్డం దద్యాత్. య ఏతావద్ధిరణ్యం దాస్యామీతి ప్రమాణముద్ధిశ్య కారయతి సయథోక్తం హిరణ్యం దణ్డం చ దద్యాత్ ఇతి బార్హస్పత్యాః.

3. స చేత్ కోపం మదం మోహం వాపదిశేత్ యథోక్తవత్ దణ్డామేనం కుర్యాదితి కౌటిల్యః. .

210



వ్యా. 1. బలవంతంగా స్త్రీనిగాని పురుషుణ్ని గాని బంధించినా, బంధించబడిన వానిని విడిపించినా కనిష్ఠం ఐదువందల పణాల దండం, గరిష్ఠం వెయ్యి పణాల సాహసదండం అని ఆచార్యుల అభిప్రాయం.

2. 'నువ్వు సాహసం చెయ్యి; నేను నీ వెనకనే ఉంటాను' అని చెప్పి సాహసం చేయించినవాడు రెట్టింపు దండం చెల్లించాలి. "ఈ సాహసం చేయడానికి ఎంత ధనం కావాలో అంతా నేను ఇస్తాను" అని చెప్పి సాహసం చేయించిన వానికి నాలుగురెట్లు దండం. "నీకు ఇంత ధనం ఇస్తాను" అని ధనప్రమాణం చెప్పి సాహసం చేయించినవాడు అలా నిర్ణయించిన ధనంతోపాటు పైన చెప్పిన విధంగా దండం కూడా రాజుకు చెల్లించాలి. అని బృహస్పతి మతానుయాయులు చెపుతున్నారు.

3. సాహసం చేయించినవాడు "నేను ఆ సమయంలో కోపావేశంచేత, మత్తుచేత, అజ్ఞానంచేత అలా చేయించాను" అని అన్నట్లయితే వానికి కూడ సాహసం చేసిన వానికి ఎంత దండమో అంత దండమే విధించాలని కౌటిల్యుని అభిప్రాయం.

శ్లో. దణ్డకర్మసు సర్వేషు రూపమష్టపణం శతమ్,

శతాత్పరేషు వ్యాజీం చ విద్యాత్ పఞ్చపణం శతమ్.

ప్రజానాం దోషబాహుల్యాద్రాజ్ఞాం వా భావదోషతః,

రూపవ్యాజ్యావధర్మిష్ఠే ధర్మ్యా తు ప్రకృతిః స్మృతా.

ఇతి కౌటలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే సప్తదశోఽధ్యాయః సాహసమ్, ఆదితశ్చతుఃసప్తతితమః.

వ్యా. 1. అన్ని విధాలైన జుర్మానాలలోను నూటికి ఎనిమిది పణాలు రూపంగా వసూలు చెయ్యాలి. ఒక వందకు మించి జుర్మానాలలో నూటికి ఐదు పణాల చొప్పున వ్యాజీని వసూలు చెయ్యాలి. అనగా పైగా వేసే పన్ను. వ్యాజీ అనగా చెప్పిన దానికంటె అధికంగా తీసుకొనేది (సర్ ఛార్జి).

"ప్రజలలో అపరాధాలు చేసేవాళ్ల సంఖ్య పెరిగిపోవడంవల్ల, లేదా రాజుల భావదోషం (దురాశ మొదలైనవి) వల్ల రూప-వ్యాజీలను వసూలు చేయడం అలవాటులోనికి వచ్చినది. అవి ధర్మసంమతాలు కావు. మామూలుగా విధించబడిన దండం మాత్రమే న్యాయసంమతమైనది.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో సాహసం అనే పదిహేడవ అధ్యాయం, ప్రారంభంనుంచి డెబ్బైనాల్గవ అధ్యాయం సమాప్తం.

అథ అష్టాదశో౽ధ్యాయః

ద్విసప్తతితమం ప్రకరణమ్. వాక్పారుష్యమ్ (ూ॥ుౠ౯ూూ)

మూ. 1. వాక్పారుష్యముపవాదః, కుత్సనమ్, అభిభర్త్సనమితి.

2. శరీరప్రకృతిశ్రుతవృత్తిజనపదానాం శరీరోపవాదేన కాణాఖఞ్జాదిభిః సత్యే త్రిపణో దణ్డః. మిథ్యోపవాదే షట్పణో దణ్డః.

3. శోభనాక్షిమన్త ఇతి కాణఖఞ్జాదీనాం స్తుతినిన్దాయాం ద్వాదశపణో దణ్డః.


4. కుష్ఠోన్మాదక్లైబ్యాదిభిః కుత్సాయాం చ. సత్యమిథ్యాస్తుతినిన్దాసు ద్వాదశపణోత్తరాః దణ్డాః తుల్యేషు. విశిష్టేషు ద్విగుణః. హీనేష్వర్ధదణ్డః. పరస్త్రీషు ద్విగుణః. ప్రమాదమదమోహాదిభిః అర్ధదణ్డాః.

వ్యా. 1. తిట్టడం, నిందించడం, భయపెట్టడం - ఇవి వాక్పారుష్యం.

2. శరీరం, స్వభావం, చదువు, వృత్తి, దేశం - వీటిలో శరీరంలో ఉన్న దోషాలను ఉటంకిస్తూ గుడ్డివాడు, కుంటివాడు ఇత్యాది రీతులలో తిట్టినప్పుడు, నిజంగా ఆ దోషాలు ఉంటే మూడుపణాలు దండం. లేని దోషాలు ఆరోపించి తిడితే ఆరు పణాలు దండం.

3. గుడ్డివాళ్లను, కుంటివాళ్లను పట్టుకొని 'చాలా అందమైన నేత్రాలు కలవాడు', ఇత్యాదివిధంగా స్తుతిస్తూన్నట్లు నిందిస్తే పన్నెండు పణాల దండం.





4. కుష్ఠరోగం, పిచ్చి, నపుంసకత్వం మొదలైనవాటిని ఉదాహరిస్తూ నిందిస్తే - ఆ దోషాలు నిజంగా ఉంటే పన్నెండు పణాలు, నిజంగా లేకపోతే ఇరవైనాలుగు పణాలు, స్తుతిస్తున్నట్లు నిందిస్తే నలభైఎనిమిది పణాలు దండం. తనకంటె ఉత్తములైనవాళ్లని నిందిస్తే రెట్టింపు దండం. పొరబాటుచేత, మత్తులో ఉన్నప్పుడు, అజ్ఞానం చేత నిందిస్తే సగం దండం.

మూ. 1. కుష్ఠోన్మాదయోః సంనికృష్టాః, చికిత్సకాః, పుమాంసశ్చ ప్రమాణమ్. క్లీబభావే స్త్రియః. మూత్రఫేనః, అప్సు విష్ఠానిమజ్జనం చ.

2. ప్రకృత్యుపవాదే బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రాన్తావసాయినామ్ అపరేణ పూర్వస్య త్రిపణోత్తరాః దణ్డాః. పూర్వేణాపరస్య ద్విపణాధరాః. కుబ్రాహ్మణాదిభిశ్చ కుత్సాయామ్.

3. తేన శ్రుతోపవాదో వాగ్జీవనానాం, కారుకుశీలవానాం వృత్త్యుపవాదః, ప్రాఘ్ఘూణకగాన్ధారాదీనాం చ జనపదోపవాదాః వ్యాఖ్యాతాః.

4. యః పరమ్ ఏవం త్వాం కరిష్యామి ఇతి కరణేన అభిభర్త్సయేత్ అకరణే, యస్తస్య కరణే దణ్డః తతః అర్ధదణ్డం దద్యాత్.

వ్యా. 1. కుష్ఠం, ఉన్మాదం - ిటి ిషయంలో వైద్యులు, దగ్గర నివసించే పురుషులు ప్రమాణం. నపుంసకత్వం ిషయంలో స్త్రీలు, మూత్రంలో నురుగు (నురుగు లేకపోతే నపుంసకుడని గుర్తు) నీళ్లలో మలం మునిగిపోవడం ఇ౦ ప్రమాణాలు.

2. ప్రకృత్యుపవాదంలో (స్వభావాన్ని నిందించడంలో) అంత్యజుడు శూద్రుణ్ణి, శూద్రుడు వైశ్యుణ్ణి, వైశ్యుడు క్షత్రియుణ్ణి, క్షత్రియుడు బ్రాహ్మణాన్ని నిందిస్తే మూడు పణాల దండం. పై వాళ్లని నిందిస్తే మూడేసి పణాలు పెరుగుతుంది. ఉదాహరణకి అంత్యజుడు శూద్రుణ్ణి నిందిస్తే మూడు పణాలు, వైశ్యుణ్ణి నిందిస్తే ఆరు పణాలు, క్షత్రియుణ్ణి నిందిస్తే తొ్మది పణాలు, బ్రాహ్మణుణ్ణి నిందిస్తే తొ్మది పణాలు. వైశ్యుడు బ్రాహ్మణుని నిందిస్తే ఆరు పణాలు.

పై జాతివాడు క్రింది జాతివాణ్ణి నిందిస్తే క్రమంగా రెండేసి పణాలు తగ్గుతుంది. అనగా బ్రాహ్మణుడు క్షత్రియుణ్ణి నిందిస్తే ఎనిది పణాలు. వైశ్యుణ్ణి నిందిస్తే ఆరు పణాలు, శూద్రుణ్ణి నిందిస్తే నాలుగు పణాలు, అంత్యజుణ్ణి నిందిస్తే రెండు పణాలు. చెడ్డ బ్రాహ్మణుడా, చెడ్డ క్షత్రియుడా ఇత్యాదిరీతులలో నిందించినా ఇదే దండం.

3. పైన చెప్పిన దానిచేత వాగ్జీవనుల (మాటలతో కథలు చెప్పి జీంచేవాళ్లు) ద్యను ఉట్టంకిస్తూ ఆక్షేపించడం, చేతిపనివాళ్లయొక్క, నటనకర్తకగాయకాదుల యొక్క వృత్తిని ఉట్టంకిస్తూ ఆక్షేపించడం, తూర్పుదేశాలవాళ్లు అని, హూణ దేశం వాళ్లనీ, గాంధార దేశం వాళ్లనీ అంటూ దేశాలను పట్టి నిందించడం వరించబడినట్లే. ఈ అపరాధాలకు కూడా పైన చెప్పిన ధంగానే దండం ధించాలి అని అర్థం.

4. ఇతరుణ్ణి "నిన్ను ఇలా చేస్తాను, అలా చేస్తాను" అని అంటూ భయపెట్టినవాడు అలా ఏి చేయకపోయినా, వానికి అలా చేస్తే ఏి దండమో దానిలో సగం దండం ఇవ్వాలి.

మూ. 1. అశక్తః కోపం, మదం, మోహం వా అపదిశేత్, ద్వాదశపణం దద్యాత్.

2. జాతవైరాశయః శక్తశ్చాపకర్తుం యావజ్జీకావస్థం దద్యాత్.

3.శ్లో. స్వదేశగ్రామయోః పూర్వం మధ్యమం జాతిసంఘయోః,

ఆక్రోశాద్ దేవచైత్యానాముత్తమం దణ్డమర్హతి.


ఇతి కౌటిలీయార్థశాస్త్రే, ధర్మస్థీయే తృతీయాధికరణే అష్టాదశోఽధ్యాయః వాక్పారుష్యమ్, ఆదితః పఞ్చసప్తతితమః.

వ్యా. 1. పై ధంగా కొడతాను, చంపుతాను అని బెదిరించినా అలాంటి పనులు చేయజాలనివాడు "నేనేదో కోపంలో, మత్తులో, అజ్ఞానంచేత అలా అన్నాను" అని బ్రతిమాలితే వానికి పన్నెండు పణాల జుర్మానా ధించాలి.

2. నిజంగానే వైరం ఉండి, అలా అపకారం చేయడానికి సామర్థ్యం కూడా ఉన్నవాడు అలా బెదిరిస్తే జీతాంతం వరకూ ధర్మాధికారుల వద్ద జాను ఇవ్వాలి.

3. తన దేశాన్ని నిందించినవానికి పూర్వసాహసదండం. తన జాతిని, సంఘాన్నీ నిందించిన వానికి మధ్యమ సాహస దండం ధించాలి. దేవతలనూ, చైత్యాలను (పంత్రవృక్షాలు, పంత్రస్థానాలు, నాలుగు ధుల మొగలు, బౌద్ధంహారాదులు ిటి కన్నింటికీ చైత్యం అనే పేరు ఉన్నట్లు కనబడుతుంది) నిందించినవానికి ఉత్తమ సాహసదండం ధించాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో వాక్పారుష్యం అనే పద్దెనిదవ అధ్యాయం, ప్రారంభంనుంచి డెబ్బైఐదవ అధ్యాయం సమాప్తం.



## అథ ఏకోనంశోధ్యాయః
## త్రిసప్తతితమం ప్రకరణమ్. దణ్డపారుష్యమ్

మూ. 1. దణ్డపారుష్యం స్పర్శనమ్, అవగూర్ణం, ప్రహతంతి.

2. నాభేరధఃకాయం హస్తపఙ్కభస్మపాంశుభిః ఇతి స్పృశతః త్రిపణో దణ్డః.

3. తైరేవ అమేధ్యైః పాదష్ఠీకాభ్యాం చ షట్పణః. ఛర్దిమూత్రపురీ షాదిభిః ద్వాదశపణః. నాభేరుపరి ద్విగుణః. శిరసి చతుర్గుణాః సమేషు.

4. శిష్టేషు ద్విగుణాః. హీనేషు అర్ధదణ్డాః. పరస్త్రీషు ద్విగుణాః. ప్రమాదమదమోహాదిభిః అర్ధదణ్డాః.

5. పాదవస్త్రహస్తకేశావలమ్బనేషు షట్పణోత్తరా దణ్డాః.

6. పీడనావేష్టనాఞ్చనప్రకర్షణాధ్యాసనేషు పూర్వః సాహసదణ్డః. పాతయిత్వా అపక్రమతః అర్ధదణ్డః.

7. శూద్రో యేనాఙ్గేన బ్రాహ్మణమభిహన్యాత్ తదస్య ఛేదయేత్. అవగూర్ణే నిష్క్రయః, స్పర్శే అర్ధదణ్డః. తేన చణ్డాలాశుచయో వ్యాఖ్యాతాః.

వ్యా. 1. ఇతరుని శరీరం స్పృశించడం, కొట్టడానికి చెయ్యి ఎత్తడం లేదా కొట్టడం, గాయం కలిగించడం - ఇం దండపారుష్యం.

2. ఇతరుల శరీరం నాభి క్రింది భాగం చేతితో స్పృశించినా, ఆ శరీరభాగం ంద బురద, కాలిన బూడిద, పరాగం చల్లినా మూడు పణాల దండం.

3. అపంత్రాలైన ఆ హస్తాదులచేత, పాదంచేత, ఉమ్మచేత స్పృశిస్తే ఆరు పణాల దండం. వాటిచేత, మూత్రపురీషాల చేత స్పృశిస్తే పన్నెండు పణాల దండం. నాభిపైభాగంలో స్పృశిస్తే పై చెప్పిన దండాలన్నీ రెట్టింపు ధించాలి. శిరస్సుంద స్పృశిస్తే అన్నింటికీ కూడా నాలుగు రెట్లు దండం ధించాలి.


4. ఇం తనకంటే శిష్టులైన వారి షయంలో చేస్తే రెట్టింపు దండాలు. తక్కువవాళ్ల షయంలో చేస్తే సగం దండాలు. పర స్త్రీల షయంలో రెట్టింపు, పొరబాటుచేత, మదం చేత, అజ్ఞానం చేత ఈ అపరాధాలు చేస్తే చెప్పిన దండాలు సగానికి తగ్గించాలి.

5. ఇతరుల పాదాలు, వస్త్రాలు, చేతులు, జుట్టూ పట్టుకుంటే వరసగా ఆరేసి పణాలు పెంచుతూ దండం ధించాలి. అనగా పాదాలు పట్టుకున్నందుకు ఆరు, వస్త్రాలకు పన్నెండు, చేతులకు పద్దెనింది, జుట్టుకు ఇరవైనాలుగు పణాల దండం.

6. ఇతరుల కాళ్లు చేతులు మొదలైన అవయవాలు పీడించినా, మెలిపెట్టినా, వంచినా, నేలంద మనిషిని పడవేసి లాగినా, వానింద కూర్చున్నా పూర్వసాహసదండం. మనిషిని నేలంద పడద్రోసి వెళ్లిపోతే పూర్వసాహసదండంలో సగం దండం ధించాలి.

7. శూద్రుడు ఏ అవయవం ఉపయోగించి బ్రాహ్మణుణ్ణి కొడతాడో వాని ఆ అవయవాన్ని ఛేదింప చేయించాలి. కొట్టడానికి చెయ్యి మొదలైనది ఎత్తితే నిష్క్రియం చెయ్యి ఛేదించడానికి బదులు జరిమానా చెల్లించాలి. స్పృశిస్తే దండంలో సగం. శూద్రుని ిషయంలో చెప్పినది చండాలుని ిషయంలో, అపిత్రుని ిషయంలో కూడా వర్తిస్తుంది.

213



మూ. 1. హస్తేనావగూర్ణే త్రిపణావరో ద్వాదశపణపరో దణ్డః. పాదేన ద్విగుణః. దుఃఖోత్పాదనేన ద్రవ్యేణ పూర్వః సాహసదణ్డః ప్రాణాబాధికేన మధ్యమః.

2. కాష్ఠలోష్ఠపాషాణలోహదణ్డరజ్జుద్రవ్యాణామన్యతమేన దుఃఖమశోణితముత్పాదయతః చతుర్వింశతిపణో దణ్డః. శోణితోత్పాదనే ద్విగుణః అన్యత్ర దుష్టశోణితాత్.

3. మృతకల్పమ్ అశోణితం ఘ్నతః హస్తపాదపారఞ్చికం వా కుర్వతః పూర్వః సాహసదణ్డః. పాణిపాదదన్తభఙ్గే, కర్ణనాసాచ్ఛేదనే వ్రణాిదారణే చ అన్యత్ర దుష్టవ్రణేభ్య.

4. సక్థిగ్రీవాభఞ్జనే నేత్రభేదనే వా వాక్యచేష్టాభోజనోపరోధేషు చ మధ్యమః సాహసదణ్డః., సముత్థానవ్యయశ్చ, ిపత్తౌకణ్టకశోధనాయ నీయేత.

వ్యా. 1. చెయ్యి ఎత్తి ిదికి వస్తే (కొడితే) కనిష్ఠం మూడు పణాలు, గరిష్ఠం పన్నెండు పణాలు దండం. తన్నుతానని పాదం ఎత్తితే (తన్నుతే) రెట్టింపు దండం. దుఃఖం కలిగించే వస్తువు చేత బాధిస్తే పూర్వసాహసదండం. ప్రాణానికి బాధ కలిగే వాటిచేత పీడిస్తే మధ్యమ సాహసదండం.

2. కఱ్ఱ, మట్టిబెడ్డ, ఱాయి, లోహదండం(ఊచ), త్రాళ్లు ఈ వస్తువులలో ఏదైన ఒకదానితో, రక్తం మాత్రం రాకుండా, బాధ కలిగిస్తే ఇరవైనాలుగు పణాల దండం. దుష్టరక్తం (ముందే ఉన్న వ్రణాలవంటి వాటినుండి వచ్చే రక్తం) కారితే మాత్రం ఈ దండం లేదు; పైన చెప్పిన దండమే.

3. చచ్చినట్లు పడిపోయేటట్లు (రక్తం మాత్రం రాకుండా) కొట్టినా, హస్తపాదాదుల యందు పారంచికం (కీళ్లు జారిపోవడం-ఎముకల డిస్‌లొకేషన్) - కలిగేటట్లు చేసినా పూర్వ సాహసదండం. చేతులు, కాళ్లు, దంతాలు ిరిగినా, చెవులు ముక్కు ఛేదించినా, గాయం పడేటట్లు చేసినా - (పూర్వమే ఉన్న దుష్టవ్రణాలు బైటపడితే దోషం లేదు) పూర్వ సాహసదండం.

4. తొడ, మెడ ిరిచివేసినా, నేత్రం పొడిచినా, మాటలకు, చేష్టలకు, భోజనం చేయడానికి అవరోధం కలిగేటట్లు చేసినా మధ్యమ సాహసదండం. అి మానడానికి చేయించుకొనే చికిత్సకు అయే ఖర్చుకూడా భరించాలి. మనిషి మరణిస్తే కంటక శోధనంలో చెప్పిన ప్రకారం శిక్షించడానికి అపరాధిని పంపాలి.

మూ. 1. మహాజనస్య ఏకం ఘ్నతః ప్రత్యేకం ద్విగుణో దణ్డః. 2. పర్యుషితః కలహః అనుప్రవేశో వా నాభియోజ్య ఇత్యాచార్యాః. 3. నాస్త్యపకారిణో మోక్ష ఇతి కౌటల్యః.

4. కలహే పూర్వగతో జయతి, అక్షమమాణో హి ప్రధావతి ఇత్యాచార్యాః. 5. నేతి కౌటిల్యః. పూర్వం పశ్చాద్వా ఆగతస్య సాక్షిణః ప్రమాణమ్. అసాక్షికే ఘాతః కలహోపలిఙ్గనం వా.

5. ఘాతాభియోగమ్ అప్రతిబ్రువతః తదహరేవ పశ్చాత్కారః.

6. కలహే ద్రవ్యమపహరతో దశపణో దణ్డః.

7. క్షుద్రకద్రవ్యహింసాయాం తచ్చ తావచ్చ దణ్డః.

వ్యా. 1. చాలా మంది కలిసి ఒకణ్ణి కొట్టినట్లయితే వాళ్లందరికీ ఒక్కొకరికి, ఒకడు మరొకనిని కొట్టినప్పుడు ఎంత దండమో దానికి రెట్టింపు దండం ిధించాలి.


2. చాలాకాలం క్రితం జరిగిన కలహం కాని, ఇతరుల ఇళ్లల్లోనికి చొరపడడం అనే అపరాధం గాని న్యాయాలయంలో ిచారించదగినది కాదు అని కొందరు ఆచార్యుల అభిప్రాయం.

3. ఎంతకాలం అయినా అపకారం చేసినవానిని ిడిచిపెట్టగూడదు అని కౌటిల్యుడు.

4. "కలహంలో ముందు న్యాయస్థానానికి వెళ్లినవాడు గెలుస్తాడు; న్యాయాలయానికి వెళ్లజాలనివాడు - దెబ్బలవల్ల బాధపడుతున్నవాడు - పారిపోతాడు; న్యాయాలయం నుంచి దూరంగా ఉంటాడు" అని ఆచార్యుల అభిప్రాయం.

5. ఇది యుక్తం కాదంటాడు కౌటిల్యుడు. న్యాయాలయానికి ముందు వచ్చినా తరవాత వచ్చినా న్యాయం నిర్ణయించడానికి ప్రమాణం సాక్షులే. సాక్షులు లేనప్పుడు తగిలిన దెబ్బలు, ఇతరమైన కలహచిహ్నాలు ప్రమాణంగా గ్రహించబడతాయి.





6. కొట్టినట్లు వచ్చిన అభియోగానికి సమాధానం చెప్పని వానిని ఆ రోజునే శిక్షించాలి.

7. కలహంలో, ఏదైన వస్తువును అపహరించినవానికి పది పణాలు దండం.

8. కలహం మూలాన చిన్న వస్తువులకు (పుష్పఫలాదులకు) హింస కలుగుతే (అం నలిగిపోతే) వాటి ఖరీదు ఇవ్వాలి; అంతే జుర్మానా రాజుకు చెల్లించాలి.

మూ. 1. స్థూలకద్రవ్యహింసాయాం తచ్చ ద్విగుణశ్చ దణ్డః.

2. వస్త్రాభరణహిరణ్యసువర్ణభాణ్డహింసాయాం తచ్చ పూర్వశ్చ సాహసదణ్డః.

3. పరకుడ్యమభిఘాతేన క్షోభయతః త్రిపణో దణ్డః. ఛేదనభేదనే షట్పణః. పాతనభఞ్జనే ద్వాదశపణః ప్రతీకారశ్చ.

4. దుఃఖోత్పాదనం ద్రవ్యమ్ అన్యవేశ్మని ప్రక్షిపతః ద్వాదశపణో దణ్డః. ప్రాణాబాధికం పూర్వః సాహసదణ్డః.

5. క్షుద్రపశూనాం కాష్ఠాదిభిర్దుఃఖోత్పాదనే పణో, ద్విపణో వా దణ్డః. శోణితోత్పాదనే ద్విగుణః.

6. మహాపశూనామ్ ఏతేష్వేవ స్థానేషు ద్విగుణో దణ్డః; సముత్థాన వ్యయశ్చ.

7. పురోపవనవస్పతీనాం పుష్పఫలచ్ఛాయావతాం ప్రరోహచ్ఛేదనే షట్పణః. క్షుద్రశాఖాఛేదనే ద్వాదశపణః. పీనశాఖాచ్ఛేదనే చతుర్వింశతిపణః. స్కన్ధవధే పూర్వః సాహసదణ్డః. సముచ్ఛిత్తౌ మధ్యమః.

8. పుష్పఫలచ్ఛాయావద్గుల్మలతానామ్ అర్ధదణ్డః, పుణ్యస్థానతపోవన శ్మశానద్రుమేషు చ.

వ్యా. 1. కలహంలో పెద్ద వస్తువులకు నష్టం వాటిల్లితే రెట్టింపు దండం.

2. వస్త్రాలకీ, ఆభరణాలకీ, ధనానికీ, బంగారపు వస్తువులకీ నష్టం వాటిల్లితే వాటి

మూల్యం ఇప్పించాలి. పూర్వసాహసదండం ిధించాలి.

3. ఇతరుల గోడకు అభిఘాతంచేత (దేనితో నైనా ఢీకొట్టించడంచేత) క్షోభింపచేసినవానికి మూడు పణాల దండం. ఆ గోడను తెగగొట్టినా (కన్నం త్వినా) బ్రద్దలుకొట్టినా ఆరు పణాలు దండం. పడగొట్టినా ిరగగొట్టినా పన్నెండు పణాల దండం; ఆ గోడ బాగుచేయించి ఇవ్వాలి.

4. దుఃఖం కలిగించే వస్తువును ఇతరుల ఇంట్లో పడవేసినవానికి పన్నెండు పణాల దండం. ప్రాణాలకు అపాయం కలిగించే వస్తువును పడవేసినవానికి పూర్వ సాహసదండం.

5. కఱ్ఱ మొదలైనవాటితో చిన్న జంతువులకు దుఃఖం కలిగిస్తే ఒక పణం లేదా రెండు పణాలు దండం. రక్తం వచ్చేటట్లు కొడితే రెట్టింపు దండం.

6. ఈ పనులే పెద్ద పశువుల ిషయంలో చేస్తే రెట్టింపు దండం. వాటి చికిత్సకు అయ్యే ఖర్చు కూడా భరించాలి.

7. పువ్వులూ, పండ్లూ, నీడా ఇచ్చే నగరోద్యానవృక్షాల చిగుళ్లు కోసినట్లయితే ఆరు పణాల దండం. చిన్న కొమ్మలు ఛేదిస్తే పన్నెండు పణాల దండం. లావైన కొమ్మలు నరికితే ఇరవైనాలుగు పణాల దండం. మ్రాను ఛేదిస్తే పూర్వ సాహసదండం. పూర్తిగా పెకలించివేస్తే మధ్యమ సాహసదండం.

8. పువ్వులు, పండ్లు, నీడా ఇచ్చే పొదలు, తీగలు చిగుళ్లు మొదలైనం ఛేదిస్తే పూర్వ సాహసదండం. పూర్తిగా పెకలించివేస్తే మధ్యమ సాహసదండం. పుణ్యస్థానాలలోను, తపోవనాలలోను, శ్మశానాలలోను ఉన్న చెట్ల ిషయంలో దండాలు ఈ ిధంగానే ఉండాలి.


శ్లో. సీమవృక్షేషు చైత్యేషు ద్రుమేష్వాలక్షితేషు చ,

త ఏవ ద్విగుణా దణ్డాః కార్యా రాజవనేషు చ.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే ఏకోనంశోధ్యాయః దణ్డపారుష్యమ్, ఆదితః షట్సప్తతితమః.

వ్యా. సరిహద్దులలో పాతిన వృక్షాలు, పంత్రస్థానాలలోని వృక్షాలు, బాగా పెరిగి పెద్దంగా కనబడుతున్న వృక్షాలు, రాజోద్యానాలలోని వృక్షాలు-ంటి ిషయంలో పైన చెప్పిన అంకురచ్ఛేదనాదులు జరిగితే రెట్టింపు జుర్మానాలు ిధించాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో దండపారుష్యం అనే పందొంమ్మదవ అధ్యాయం ప్రారంభంనుంచి డెబ్బై ఆరవ అధ్యాయం సమాప్తం.



అథ ◌ంశో◌ధ్యాయః

చతుఃసప్తతితమపఞ్చసప్తతితమప్రకరణే-ద్యూతసమాహ్వాయమ్,
ప్రకీర్ణకాని ద్యూతం- జూదం - సమాహ్వాయం (పందాలు - బెట్టింగ్),
ప్రకీర్ణకాలు (◌◌ధ◌షయాలు - ఇతర ◌షయాలు).

మూ. 1. ద్యూతాధ్యక్షః ద్యూతమ్ ఏకముఖం కారయేత్ అన్యత్ర దీవ్యతో ద్వాదశపణో దణ్డః గూఢాజీ◌జ్ఞాపనార్థమ్.

2. ద్యూతాభియోగేజేతుః పూర్వఃసాహసదణ్డః. పరాజితస్య మధ్యమః. బాలిశజాతీయో హ్యేష జేతుకామః పరాజయం న క్షమత ఇత్యాచార్యాః. నేతి కౌటిల్యః. పరాజితశ్చేత్ ద్విగుణదణ్డఃక్రియేత. న కశ్చన రాజానమ్ అభిసరిష్యతి. ప్రాయశో హి కితవాః కూటవేదినః.

వ్యా. 1. ద్యూతాధ్యక్షుడు ద్యూతం ఒకే ప్రదేశంలో జరిగేటట్లు చూడాలి. నిర్ణీత స్థానంలోకాక మరొక చోట జూదం ఆడేవానికి పన్నెండు పణాల దండం. ద్యూతశాలను ఏర్పరచడం రహస్యజీవనం జరిపే దొంగలు మొదలైనవాళ్లని పట్టడానికి ఉపయోగిస్తుంది. ఎక్కువగా జూదం ఆడేవాళ్లు అలాంటి వాళ్లే ఉంటారు. వాళ్లని పట్టడానికి ఒక చోట వాళ్లు కలిసేటట్లు చేస్తే అనుకూలంగా ఉంటుంది అని భావం.

2. "ద్యూతం ◌షయంలో అభియోగం వచ్చినప్పుడు జూదంలో నెగ్గినవానికి పూర్వ సాహసదండం. ఓడిపోయిన వానికి మధ్యమ సాహసదండం. ఎందువల్లననగా జయించాలని అనుకొనే ఈ ఓడిపోయినవాడు సాధారణంగా మూర్ఖుని వంటివాడై ఉంటాడు. అందువల్ల ఓట◌ని సహించడు" అని ఆచార్యుల అభిప్రాయం. అది యుక్తం కాదు అని కౌటిల్యుడు. ఓడిపోయినవానికి రెట్టింపు శిక్ష ◌ధిస్తే న్యాయంకోసం ఎవ్వడూ రాజు దగ్గరికి రాడు. సాధారణంగా జూదరులు ఆటలో మోసాలే చేస్తూంటారు కదా?

మూ. 1. తేషామధ్యక్షాః శుద్ధాః కాకణీరక్షాంశ్చ స్థాపయేయుః.

2. కాకణ్యక్షాణాన్యోపధానే ద్వాదశపణో దణ్డః. కూటకర్మణి పూర్వః సాహసదణ్డః, జితప్రత్యాదానమ్, ఉపధౌ స్తేయదణ్డశ్చ.

3. జితద్రవ్యాదధ్యక్షః పఞ్చకం శతమాదదీత, కాకణ్యక్షారలాశలాకా వక్రయముదకభూ◌కర్మక్రయం చ. ద్రవ్యాణామాధానం ◌క్రయం చ కుర్యాత్. అక్షభూ◌హస్తదోషాణాం చాప్రతిషేధనే ద్విగుణో దణ్డః.

4. తేన సాహసో వ్యాఖ్యాతః, అన్యత్ర ◌ద్యాశిల్పసమాహ్వాయాదితి.

వ్యా. 1. ద్యూతగృహాల అధ్యక్షులు మేలి రకం కాకణీలను (గవ్వలను) పాచికలను అక్కడ సిద్ధంగా ఉంచాలి.

2. ఉంచిన కాకణీల స్థానంలోను, పాచికల స్థానంలోను వేరైన కాకణ్యక్షాలు

ఉంచినట్లయితే అలా ఉంచినవాళ్లకి పూర్వ సాహసదండం. ఆటలో మోసం చేస్తే పూర్వ సాహసదండం. అలా చేసినవానినుండి జయించిన సొమ్మును తీసివేసికోవాలి. పాచికల ◌షయంలో (గుర్తులు మార్చడంవంటి) ఏమైనా మోసం చేస్తే దొంగతనానికి ◌ధించే దండం కూడా ◌ధించాలి.


3. ద్యూత్యాధ్య క్షుడు జూదరులు నెగ్గిన ధనంలో నూటికి ఐదు తీసికోవాలి. గవ్వలకి, పాచికలకి, అరలలకు (చర్మపట్టిక వంటిం), శలాకలకి (దంతాదులతో తయారుచేసిన

దీర్ఘచతురశ్రంగా ఉండే ద్యూతక్రీడాసాధనాలు) అవక్రయం(అద్దె), నీళ్లు, చోట్లు, ఆట ంటికి ఖర్చులనూ కూడ జూదరులనుండి వసూలు చెయ్యాలి. పాచికలలోను, జూదం ఆడే స్థలంలోను, ఉండే దోషాలను, జూదరుల హస్తదోషాలను (ఆడే ంధానంలో వాళ్లు చేసే చేతి ంసుర్లను) నిషేధించకపోతే (ద్యూతాధ్యక్షునికి) పైన జూదరులకు చెప్పిన దండానికి రెట్టింపు దండం.

4. దీనిచేత ంద్యల ంషయంలోను, శిల్పాల ంషయంలోనూ చేసే సమాహ్వయం (పందెం) తప్ప ంగిలిన సమాహ్వయాలు (కోడిపందెం, గొఱ్ఱెపందెం మొదలైనం) కూడా వ్యాఖ్యానించినట్లే. జూదంలో చెప్పిన దండంధానం వాటికి కూడా వర్తిస్తుంది.

మూ. 1. ప్రకీర్ణకం తు-యాచితకావక్రీతకాహితకనిక్షేపకాణాం యథా దేశకాలమదానే, యామచ్ఛాయాసముపవేశసంస్థితీనాం వా దేశకాలాతిపాతనే, గుల్మతరదేయం బ్రాహ్మణం సాధయతః ప్రతివేశానువేశయోరుపరి నిమన్త్రణే చ ద్వాదశపణో దణ్డః.






2. సన్దిష్టమర్థమప్రయచ్ఛతః, భ్రాతృభార్యాం హస్తేన లఙ్ఘయతః, రూపాజీవామ్ అన్యోపరుద్ధాం గచ్ఛతః, పరవక్తవ్యం పణ్యం క్రీణానస్య, సముద్రం గృహముద్భిన్దతః, సామన్తచత్వారింశత్కుల్యా బాధామాచరతశ్చ అష్టచత్వారింశత్పణో దణ్డః.

వ్యా. 1. ప్రకీర్ణకం, అనగా ంంధ ంషయాలు, చెప్పబడుతున్నాయి-యాచితకాన్ని (ఎరువు తీసుకొన్నదానిని) అవక్రీతకాన్ని (అద్దెకు తీసికొన్నదానిని), ఆహితకాన్ని (తాకట్టు పెట్టినదానిని), నిక్షేపకాన్ని (ఉంచమని ఇచ్చినదానిని), అనుకొన్న ప్రదేశంలో, కాలంలో తిరిగి ఇవ్వకపోయినా, “రాత్రి ఫలానా యామంలో (జాములో), పగలు ఫలానా సమయంలో మనం అందరం కలుద్దాం లేదా కూర్చుందాం” అని నిర్ణయించుకొన్న తరవాత దానిని పాటించకపోయినా, బ్రాహ్మణునివద్దనుంచి గుల్మం (రక్షకభటస్థానం) దగ్గర ఇవ్వవలసిన శుల్కాన్నీ, నది దాటడానికి ఇచ్చే శుల్కాన్నీ బలాత్కారంగా వసూలుచేసినా, ఇంటికి ఎదురుగాను, ఇంటి ప్రక్కా ఉన్న శ్రోత్రియుణ్ణి కాదని మరొకనిని (పౌరోహిత్యాదులు చేయించడంకొరకు) పిలిచినా పన్నెండు పణాల దండం.

2. ఒకరికి ఇమ్మని పంపిన వస్తువు ఇవ్వని వానికీ, సోదరుని భార్యను చేతితో స్పృశించినవానికీ, మరొకడు ఉంచుకొన్న వేశ్యతో సంగమం చేసినవానికి, ఇతరులకు చెందినది అని చెప్పిన పణ్యాన్ని (సరుకును) కొన్నవానికీ, సీలువేసిన ఇంట్లో సీలు బ్రద్దలు కొట్టి ప్రవేశించినవానికీ, చుట్టుప్రక్కలనున్న నలభై కుటుంబాలకి చెందినవారికి ఎవరికైనా బాధకలిగించేవానికీ, నలభైఎనింది పణాల దండం.

మూ. 1. కులనీంగ్రాహకస్య అపవ్యయనే, ంధవాం ఛన్దవాసినీం ప్రసహ్యాధిచరతః చణ్డాలస్య ఆర్యాం స్పృశతః, ప్రత్యాసన్నమ్ ఆపద్యన భిధావతః, నిష్కారణమ్ అభిధావనం కుర్వతః, శాక్యజీవకాదీన్ వృషలప్రవ్రజితాన్ దేవపితృకార్యేషు భోజయతః శత్యో దణ్డః.



2. శపథవాక్యానుయోగమనిసృష్టం కుర్వతః, యుక్తకర్మ చాయుక్తస్య, క్షుద్రపశువృషాణాం పుంస్త్వోపఘాతినః, దాస్యా గర్భమ్ ఔషధేన పాతయతశ్చ పూర్వః సాహసదణ్డః.

3. పితాపుత్రయోః, దమ్పత్యోః, భ్రాతృభగిన్యోః, మాతులభాగినే యయోః, శిష్యాచార్యయోరా పరస్పరమపతితం త్యజతః, సర్థాభిప్రయాతం గ్రామమధ్యే వా త్యజతః పూర్వః సాహసదణ్డః. కాన్తారే మధ్యమః. తన్ని◌త్తం భ్రేషయతః ఉత్తమః. సహప్రస్థాయిష్వన్యేష్వర్ధదణ్డః.

4. పురుషమబన్ధనీయం బధ్నతః, బన్ధయతః, బన్ధం వా మోక్షయతః, బాలమప్రాప్తవ్యవహారం బధ్నతః బన్ధయతో వా సహస్రం దణ్డః. పురుషాపరాధ ◌శేషేణ దణ్డ◌శేషః కార్యాః.

వ్యా. 1. కుటుంబానికి సంబంధించిన ఉమ్మడి ధనం తీసికొన్నవాడు తీసికోలేదని చెప్పినవానికీ, స్వతంత్రంగా ఉంటూన్న ఇష్టం లేని ◌ధవను బలాత్కరించి సంగమం చేసినవానికీ, ఆర్య స్త్రీని స్పృశించిన చండాలునికీ, ఆపత్సమయంలో ఇరుగుపొరుగువానికి సహాయం చేయడంకోసం తొందరగా పరుగెత్తనివానికీ, ఏ కారణమూ లేకుండా పరుగెత్తుతున్నవానికీ, దేవ పితృ కార్యాలలో బౌద్ధులకు, జైనులకు, ఇతరులైన అవైదిక సంన్యాసులకు భోజనాలు పెట్టినవానికి నూరు పణాల దండం.

2. శంకించినవానిచేత శపథం చేయించి వానిని ప్రశ్నించే అధికారం లేకపోయినా అలా చేసినవానికీ, అధికారి కాకపోయినా అధికారి చేసే పనులు చేస్తూన్న వానికీ, పిల్లను పుట్టించే యోగ్యత గల చిన్న పశువుల పురుషత్వానికి ఆఘాతం కలిగించినవానికీ, ఔషధాలిచ్చి దాసీకి గర్భస్రావం చేయించినవానికి పూర్వ సాహసదండం ◌ధించాలి.

3. తండ్రీ-కొడుకులలోను, భార్యాభర్తలలోను, సోదరీసోదరులలోను, మేనమామ- మేనల్లుళ్లలోను, శిష్య-ఆచార్యులలోను పతితుడు కాని ఒకనిని మరొకరు ◌డిచిపెట్టినా, వర్తకుల గుంపు నాయకుడు తమతో వస్తూన్నవానిని (రోగగ్రస్తుడైనప్పుడు) గ్రామమధ్యంలో ◌డిచి వెళ్లిపోయినా పూర్వసాహసదండం ◌ధించాలి.

వానిని అడ◌లో ◌డిచిపెట్టి వెళ్లిపోతే మధ్యసాహసదండం. ఆ ◌ధంగా చేయడంచేత వానికి అపాయం కలిగించినట్లయితే ఉత్తమ సాహసదండం. ఆ వర్తకసంఘంలో ఉన్న ◌గిలిన సహస్రస్థాయులకు (కలిసి వెళ్లేవాళ్లకి) ఒక్కొక్కరికి చెప్పిన దండాలలో సగం ◌ధించాలి.

4. బంధించకూడని బంధించినవానికీ, బంధింపచేసినవానికీ, బంధంలో ఉన్నవానిని ◌డిపించినవానికి, మైనారిటీ తీరని (అప్రాప్తవ్యవహారుడు) బాలుణ్ణి బంధించినవానికి, బంధింపచేసినవానికి వెయ్యేసి పణాలు జుర్మానా. ఆ యా పురుషుల అపరాధ◌శేషాన్ని పట్టి దండ◌శేషం ◌ధించాలి.

మూ. 1. తీర్థకరస్తపస్వీ, వ్యాధితః, క్షుత్పిపాసాధ్వక్లాన్తః, తిరోజనపదః, దణ్డఖేదీ,

నిష్కిఞ్చనశ్చ అనుగ్రాహ్యః.

2. దేవబ్రాహ్మణతపస్విస్త్రీబాలవృద్ధవ్యాధితానామ్ అనాథానామ్, అభిసరతాం ధర్మస్థాఃకార్యాణి కుర్యుః. న చ దేశకాలభోగచ్ఛలేన అతిహరేయుః.


3. పూజ్యా ిద్యాబుద్ధిపౌరుషాభిజనకర్మాతిశయతశ్చ పురుషాః.

4. శ్లో. ఏవం కర్మాణి ధర్మస్థాః కుర్యురచ్ఛలదర్శినః,
సమాః సర్వేషు భావేషు ిశ్వాస్యా లోకసంప్రియాః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే ధర్మస్థీయే తృతీయాధికరణే ింశోఽధ్యాయః ద్యూతసమాహ్వయం, ప్రకీర్ణకాని. ఆదితః సప్తసప్తతితమోఽధ్యాయః. ఏతావతా కౌటిలీయార్థశాస్త్రస్య ధర్మస్థీయం తృతీయమధికరణం సమాప్తమ్.

వ్యా. 1. తీర్థకరుడు (ఏదైన ఒక మతానికి సంబంధించిన సంఘానికి అధిపతి), తపస్సు చేసికొనేవాడు, జబ్బుపడ్డవాడు, ఆకలిదప్పికలతోను దీర్ఘప్రయాణంచేత అలసిపోయినవాడు, ిదేశంనుంచి వచ్చినవాడు, శిక్షలు అనుభంించి కష్టపడుతున్నవాడు, ఏిు లేనివాడు-ిళ్ల ిషయంలో ధర్మాధికారులు అనుగ్రహం చూపాలి. కఠినంగా ప్రవర్తించగూడదు.





2. అనాథలైన (రక్షించేవాళ్లు ఎవరూ లేని) దేవతలు (దేవాలయాదులు), బ్రాహ్మణులు, తపస్సు చేసుకొనేవాళ్లు, స్త్రీలు, బాలురు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు - ిళ్లు న్యాయాలయానికి వెళ్లలేని స్థితిలో ఉన్నప్పుడు న్యాయాధికారులే స్వయంగా వాళ్లకు సంబంధించిన అభియోగాలు ిచారణకు చేబట్టి వాళ్లకు న్యాయం చేకూర్చాలి.

అంతే కాని "ఇది దేశం కాదు, ఇది కాలం కాదు, ఈ ఆస్తి ఎవరి అనుభవంలో ఉందో తెలియదు" ఇలాంటి సాకులు చెప్పకూడదు.

3. ిద్యా, బుద్ధి, పౌరుషం, ఉన్నత వంశం, చేసే పని ిటి అతిశయాన్ని పట్టి మనుష్యులకు మర్యాద ఇవ్వాలి.

4. న్యాయాధికారులందరూ ఏ మాత్రం కపటం లేనివారై అందరి ిషయంలోను సమంగా ప్రవర్తిస్తూ అందరి ిశ్వాసాన్ని చూరగొంటూ, అందరికీ ప్రేమపాత్రులై తమ ిధులు నిర్వర్తించాలి.

"బాలానందిని" అను కౌటలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో ధర్మస్థీయం అనే తృతీయాధికరణంలో ద్యూతసమాహ్వయం, ప్రకీర్ణకాలు అనే ఇరవైయవ అధ్యాయం, ప్రారంభంనుంచి డెబ్బైఏడవ అధ్యాయం సమాప్తం.

ధర్మస్థీయం అనే మూడవ అధికరణం సమాప్తం.

కణ్టకశోధనమ్ (Suppression of Criminals) అథచతుర్థమధికరణమ్

షట్సప్తతితమ ప్రకరణమ్ - ప్రథమోఽధ్యాయః

కారురక్షణమ్కారువుల (చేతిపనులు చేసేవాళ్లు) నుండి రక్షించడం

మూ. 1. ప్రదేష్టారః త్రయస్త్రయః అమాత్యాః కణ్టకశోధనం కుర్యుః.

2. అర్థ్యప్రతీకారాః కారుశాసితారః సంనిక్షేప్తారః స్వంిత్తకారవః, శ్రేణీ ప్రమాణాః నిక్షేపం గృహ్ణీయుః. ిపత్తౌ శ్రేణీనిక్షేపం భజేత. నిర్దిష్టదేశకాలకార్యం చ కర్మ కుర్యుః. అనిర్దిష్టదేశకాలం కార్యాపదేశమ్.

వ్యా. 1. అమాత్యుల స్థాయి గల ముగ్గురేసి ప్రదేష్టలు (కంటకశోధనాధికారులు న్యాయమూర్తులు) కంటక శోధనం చెయ్యాలి. కంటకశోధనం ముళ్లు తొలగించడం అనగా సంఘ ద్రోహుల్ని ఏరివేయడం.

2. వస్తువులను తయారు చేయడంలో సమర్థులు, ముడి సరుకును తీసికొనడం విషయంలో నమ్మకస్తులు అయిన కారుశాసితలు (తమ క్రింద కొంతమంది కారువులను అనగా వడ్రంగులు కమ్మరులు మొదలైనవాళ్లని నియమించుకొని వాళ్లచేత పనులు చేయించేవాళ్లు), తామే పెట్టుబడి పెట్టి స్వతంత్రంగా పనులు చేయగలిగిన కారువులు, శ్రేణుల (సంఘాల guilds) పూచీకత్తుమీద నిక్షేపాన్ని (తాము తయారు చేయవలసిన వస్తువులకు కావలసిన సరుకును) ప్రజలనుంచి తీసికొనాలి. అలా తీసికొన్నవాటికి ఏదైనా ఆపద వస్తే ఆ నిక్షేపాన్ని శ్రేణి భరించాలి.

ఆ కారుశాసితలు, కారువులూ కూడ నిర్ణయించుకొన్న దేశం, కాలం, వస్తువులననుసరించి పనులుచెయ్యాలి. చేయవలసిన పనియొక్క స్వరూపాన్ని ముందుగానే చేయించుకొనేవాళ్లకి తెలిపి దేశ కాలనియమం లేకుండా వస్తువులు తయారుచేసి ఇవ్వాలి. అనగా ఈ విధమైనపనిని ఇన్నాళ్లలో పూర్తిచేస్తాం అని చెప్పడం కష్టం అని ముందుగానే చెప్పి ఆ పని చేపట్టాలి.


మూ. 1. కాలాతిపాతనే పాదహీనం వేతనం తద్ద్విగుణశ్చ దణ్డః. అన్యత్ర భ్రేషోపనిపాతాభ్యాం నష్టం వినష్టం వాభ్యావహేయుః. కార్యస్యాన్య థాకరణే వేతననాశః తద్ద్విగుణశ్చ దణ్డః.

2. తన్తువాయాః దశైకాదశికం సూత్రం వర్ధయేయుః వృద్ధిచ్ఛేదే ఛేదద్విగుణో దణ్డః.

3. సూత్రమూల్యవానవేతనమ్. క్షౌమకౌశేయానామ్ అధ్యర్ధగుణమ్ పత్రోర్ణాకమ్బలదుకూలానాం ద్విగుణమ్.

4. మానహీనే హీనావహీనం వేతనం తద్ద్విగుణశ్చ దణ్డః తులాహీనే హీనచతుర్గుణో దణ్డః. సూత్రపరివర్తనే మూల్యద్విగుణః. తేన ద్విపటవానం వ్యాఖ్యాతమ్.





వ్యా. 1. అనుకొన్న కాలానికి ఇవ్వకపోతే జీతంలో నాల్గవ వంతు తగ్గించాలి; దానికి రెట్టింపు జుర్మానా విధించాలి. తీసుకొన్న సరుకులో కొంత భాగం పోయినా, పూర్తిగా పోయినా దానికి ముదరా ఇవ్వాలి.

అయితే ఆ సరుకులోనే సహజంగా తరుగు వచ్చినా, ఆకస్మికాపదలచేత సరుకు నశించినా ఇవ్వవలసిన పని లేదు. చెప్పినట్లు కాకుండా మరొక విధంగా చేస్తే వేతనం ఇవ్వకూడదు; దానికి రెట్టింపు జుర్మానా విధించాలి.

2. సాలివాళ్లు పది పలాల నూలుకు పదకొండు పలాల వృద్ధి చూపించాలి. అలా చూపవలసిన వృద్ధిలో లోపం వస్తే ఎంత తగ్గిందో దానికి రెట్టింపు జుర్మానా. (నూలును శుభ్రం చేసి గంజి మొదలైనవి పెట్టడం వల్ల బరువులో పెరుగుదల రావాలి అని భావం అయి ఉంటుంది).

నేసినందుకు వేతనం నూలు ఖరీదుకు ఒకటిన్నర రెట్లు. పత్రోర్ణ, కంబళి, దుకూలం నేసినందుకు నూలు ఖరీదుకి రెట్టింపు వేతనం.

4. చెప్పిన కొలతలు తగ్గినట్లయితే తగ్గినదానిని పట్టి జీతం తగ్గించాలి. దానికి రెట్టింపు జుర్మానా ిధించాలి. బరువులో తగ్గుదల ఉంటే ఎంత తగ్గినదో దానికి నాలుగు రెట్లు జుర్మానా, ఇచ్చిన నూలు మారిస్తే దాని ఖరీదుకు రెట్టింపు దండం. ఇంతవరకు చెప్పినదానిని పట్టి ద్విపటం (దుప్పటీ) నేయడం ిషయం కూడా చెపినట్లే.

మూ. 1. ఊర్ణాతులాయాః పఞ్చపలికో ిహననచ్ఛేదో రోమచ్ఛేదశ్చ.

2. రజకాః కాష్ఠఫలకశ్లక్ష్ణశిలాసు వస్త్రాణి నేనిజ్యుః. అన్యత్ర నేనిజతః వస్త్రోపఘాతం షట్పణం చ దణ్డం దద్యుః.

3. ముద్గరాఙ్కాదన్యద్వాసః పరిదధానాః త్రిపణం దణ్డం దద్యుః. పరవస్త్రవిక్రయావక్రయాధానేషు చ ద్వాదశపణో దణ్డః. పరివర్తనే మూల్య ద్విగుణో వస్త్రదానం చ.

4. ముకులావదాతం శిలాపట్టశుద్ధం ధౌతసూత్రవర్ణం ప్రమృష్టశ్వేతం చ ఏకరాత్రోత్తర దద్యుః.

5. పఞ్చరాత్రికం తనురాగం, షడ్రాత్రికం నీలం, పుష్పలాక్షా మఞ్జిష్ఠా రక్తం, గురుపరికర్మ, యత్నో పచార్యం జాత్యం వాసః సప్తరాత్రికమ్. తతః పరం వేతనహానిం ప్రాప్నుయుః.


వ్యా. 1. ఒక తుల (నూరు పలాల) ఉన్ని (శుద్ధి చేయడం మొదలైనవాటిలో) ఐదు పలాల తరుగు, కొంత రోమాల తరుగు అంగీకరించాలి.

2. చాకళ్లు బట్టలు కఱ్ఱబల్లల ీద, నున్నని రాళ్లీద ఉతకాలి. అం కాక మరి వేటిీద ఉతికినా వస్త్రం దెబ్బతిన్నందుకు ముదరా, ఆరు పణాల దండం ఇవ్వాలి.

3. ముద్గరం అనే ఆయుధం బొమ్మ ఉన్న వస్త్రం తప్ప మరి ఏ ఇతరమైన వస్త్రం ధరించినా వాళ్లు మూడు పణాల దండం ఇవ్వాలి. (ఇది ఇతరుల వస్త్రాలు ధరించకుండా ఉండడానికి చేసిన నియమం). ఇతరుల వస్త్రాలు అ్మనా, అద్దెకు ఇచ్చినా, తాకట్టు పెట్టినా పన్నెండు పణాల దండం. ఒక వస్త్రానికి బదులు మరొక వస్త్రం ఇస్తే అసలు వస్త్రం ఇచ్చి దాని మూల్యానికి రెట్టింపు దండం చెల్లించాలి.

4. మొగ్గ వలె తెల్లగా ఉన్న వస్త్రం, రాతిబండీద ఉతికిన వస్త్రం, తెల్లని దారం రంగు గల వస్త్రం, బాగా తెల్లగా చేయబడిన వస్త్రం - ిటిని ఒక్కొక్క రోజు పొడిగిస్తూ ఇవ్వాలి. అనగా ముకులావదాతం ఒక రోజున, శిలాపట్టశుద్ధం రెండు రోజులలోను - ఈిధంగా ఇవ్వాలి.

5. లేతరంగు బట్టలు ఐదు రోజులకు, నీలిమందు పెట్టిన బట్టలు ఆరు రోజులకు, పుష్పాలతోను లక్కతోను, మంజిష్ఠతోను రంగువేసిన వాటిని, చాలా నగిషీలు (పరికర్మ) ఉండడంచేత జాగర్తగా ఉతకతగిన ఉత్తమజాతికి చెందిన వస్త్రాలను ఏడు రోజులకు తిరిగి ఇవ్వాలి. (ఈ ిధంగా బట్టలకు చాకళ్లు రంగులు వేసేవారని తోస్తుంది). అంతకంటే ఆలస్యం చేస్తే వేతనంలో కోత ిధించాలి.



మూ. 1. శ్రద్ధేయాః రాగ◌వాదేషు వేతనం కుశలాః కల్పయేయుః.

2. పరార్థ్యానాం పణోవేతనం, మధ్యమానామర్ధపణః, ప్రత్యవరాణాం పాదః.

3. స్థూలకానాం మాషద్విమాషకం ద్విగుణం రక్తకానామ్. ప్రథమనేజనే చతుర్భాగః క్షయః. ద్వితీయే పఞ్చభాగః. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.

4. రజకైః తున్నవాయాః వ్యాఖ్యాతాః.


5. సువర్ణకారాణామ్ - అశుచిహస్తాద్రూప్యం సువర్ణమనాఖ్యాయ సరూపం క్రీణతాం ద్వాదశపణో దణ్డః. ◌రూపం చతుర్వింశతిపణః; చోరహస్తాదష్టచత్వారింశత్పణః. ప్రచ్ఛన్న ◌రూపమూల్యహీనేషు స్తేయదణ్డః, కృతభాణ్డోపధౌ చ.

వ్యా. 1. రంగులను గూర్చి ◌వాదాలు వచ్చినప్పుడు నమ్మదగిన నేర్పరులు వేతనాన్ని నిర్ణయించాలి.

2. ఖరీదైన మంచి రంగులు వేసినందుకు ఒక పణం వేతనం. మధ్యరకం రంగులకు అర్ధపణం, తక్కువరకం రంగులకు పణంలో పావు.

3. ముతకబట్టలు ఉతికినందుకు ఒకటి రెండు మాషాలు, రంగు బట్టలకు రెట్టింపు అనగా రెండు లేదా నాలుగు మాషాలు. మొదటి ఉతుకుకి బట్ట ◌లవలో నాల్గవవంతు తరుగుతుంది. రెండవ ఉతుకుకి, ఐదవ భాగం తరుగుతుంది. ఈ ◌ధంగానే ◌గిలిన ఉతుకులకి చూచుకోవాలి.





4. రజకుల ◌షయంలో చెప్పిన నియమాలు తున్నవాయులకు (కుట్టుపనివారికి) కూడా వర్తిస్తాయి.

5. ఇప్పుడింక సువర్ణకారుల ◌షయం - అలంకారాల రూపంలో ఉన్న (సరూపం) వెండి గాని, బంగారం గాని, సువర్ణాధ్యక్షునికి తెలపకుండా, దాసుడు, పరిచారకుడు మొదలైన అశుచివ్యక్తులనుండి కొన్న సువర్ణకారునికి పన్నెండు పణాల దండం.

వాటి రూపం మార్చి అ◌్మన◌ కొన్నవానికి ఇరవైనాలుగు పణాల దండం. దొంగలనుండి కొన్నవానికి నలభై ఎని◌ది పణాలదండం. రహస్యంగా తీసికొని వచ్చిన రజతసువర్ణాలను రూపం మార్చిన వాటిని తక్కువ ఖరీదుకు కొన్నవానికి దొంగతనానికి ◌ధించే దండం ◌ధించాలి. చేసిన వస్తువులను (అలంకారాలను) మార్చినా కూడ స్తేయదండం.

మూ. 1. సువర్ణాన్మాషకమపహరతః ద్విశతోదణ్డః. రూప్యధరణాన్మాషకమపహరతః ద్వాదశపణః. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.

2. వర్ణోత్కర్షమసారాణాం యోగం వా సాధయతః పఞ్చశతో దణ్డః. తయోరపచరణే రాగస్యాపహారం ద్యాత్. మాషకో వేతనం రూప్యధరణస్య సువర్ణస్యాష్టభాగః. శిక్షా శేషేణ ద్విగుణావేతనవృద్ధిః. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.

3. తామ్రవృత్తకంసవైకృన్తకారకూటానాం పఞ్చకం శతం వేతనమ్. తామ్రపిణ్డో దశభాగక్షయః. పలహీనే హీనద్విగుణోదణ్డః. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.

వ్యా. 1. సువర్ణం ఎత్తు బంగారంనుంచి మాషకం బంగారం అపహరించిన స్వర్ణకారునికి రెండు వందల పణాల దండం. ఒక ధరణం ఎత్తు వెండినుంచి ఒక మాషకం వెండి అపహరించిన వానికి పన్నెండు పణాల దండం. దీనిని పట్టి రెండు మాషాలు, మూడు మాషాలు ఇత్యాదిధంగా హరించినప్పుడు ఎంత దండమో చెప్పినట్లే.

2. నాసిరకం బంగారం మొదలైనవాటిని మంచివాటినిగా చూపడానికి మంచి రంగు ఉండేటట్లు చేసినా, మంచి బంగారం తీసివేయడం చెడ్డది కలపడం వంటి చేసినా ఐదువందల పణాల దండం. వెండి బంగారాల షయంలో మోసం చేసినట్లయితే వాటి రంగు తగ్గించినట్లు పరిగణించాలి.

3. ఒక ధరణం ప్రమాణం గల వెండితో వస్తువులు చేసినందుకు ఒక మాషం వెండి వేతనం. పదహారు మాషాల ఎత్తు బంగారానికి సువర్ణమాషంలో ఎనిదవ వంతు వేతనం (గ.శా.) పణంలో ఎనిదవ వంతు అని కాంగ్లే. స్వర్ణకారుని పనితనంలో ఉన్న శేషాన్ని పట్టి వేతన వృద్ధి రెట్టింపు. దీనిని పట్టి ఎక్కువ తూకాల షయంలో కూడా చూచుకోవాలి.

4. రాగి, ఉక్కు, కంచు, వైకృతకం, ఇత్తడి టికి నూరు పలాలకు ఐదు పణాలు వేతనం. రాగి ముద్దతో పనిచేసినప్పుడు పదవ వంతు తరుగు ఉంటుంది. అంతకు ంచి ఒక పలం తగ్గితే తగ్గినదానికి రెట్టింపు దండం. దీనిచేత రెండు పలాలు మొదలైనవాటిని గూర్చి చెప్పినట్లే.

మూ. 1. సీసత్రపుపిణ్డో ంశతిభాగక్షయః. కాకణీ చాస్య పలవేతనమ్. కాలాయసపిణ్డః

పఞ్చభాగక్షయః. కాకణీద్వయం చాస్య పలవేతనమ్. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.


2. రూపదర్శకస్య స్థితాం పణయాత్రామ్ అకోప్యాం కోపయతః, కోప్యామకోయతః ద్వాదశపణో దణ్డః.

3. వ్యాజీపరిశుద్ధాపణయాత్రా. పణాన్మాషకముపజీవతో ద్వాదశపణో దణ్డః. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.

4. కూటరూపం కారయతఃప్రతిగృహ్ణతో, నిర్యాపయతః వా సహస్రం దణ్డః. తేనోత్తరం వ్యాఖ్యాతమ్.

5. సరకపాంసుధావకాః సారత్రిభాగం లభేరన్. ద్వౌ రాజా రత్నం చ. రత్నాపహారే ఉత్తమో దణ్డః.

వ్యా. 1. సీసం ముద్దతోను తగరంముద్దతోను వస్తువులు తయారు చేసినప్పుడు ఇరవై యవ భాగం తరుగు. ఇనపముద్దలో ఐదవ భాగం తరుగు. టితో వస్తువులు తయారు చేసినందుకు ఒక పలానికి రెండు కాకణీలు వేతనం. దీనిని పట్టి సరుకు పెరిగినకొలదీ వేతనం పెంపు చూచుకోవాలి.



2. పణాల నాణాలు పరీక్షించే అధికారి అమలులో ఉన్న దూషింపరాని పణాల చలామణీని ఈ నాణాలు మంచి కావని దూషించినా, దూషించదగినవాటిని దూషించకపోయినా పన్నెండు పణాల దండం.

3. రాజుకు చెల్లించవలసిన వ్యాజీని (నూటికి ఐదవవంతును) చెల్లించిన తరవాతనే పణాలు చలామణిలోకి తీసికొని రావాలి. చలామణికోసం పంపిన పణానికి మాషం చొప్పున తీసికొన్న పరీక్షాధికారికి పన్నెండు పణాల దండం. దీనిని పట్టి దానిని ుంచిన దానిని గూర్చి చెప్పినట్లే; అనగా పణానికి రెండు మాషాలు తీసుకుంటే ఇరవైనాలుగు పణాల దండం ఇత్యాది ుధంగా చూచుకోవాలి అని అర్థం.

4. నకిలీ నాణాలు చేయించినవానికి, తీసికొన్నవానికీ, చలామణిలోనికి తీసికొని వచ్చినవానికి వెయ్యి పణాల దండం. రాజకోశంలోనికి చేర్చినవానికి మరణశిక్ష.

5. సరకం అనగా రత్నం. గనిలో లభించిన రత్నాలకు పట్టి ఉన్న మట్టిని పరిశుభ్రం చేసిన వాళ్లు అలాంటి రత్నాలలో మూడవ వంతు తీసికొనవచ్చును(గ.శా.) కాంగ్లే 'సరకు'కు బదులు 'చరక' అనే పాఠం గ్రహించి "ఏవైన శ్రేష్ఠవస్తువులను కనుగొని వాటిని పరిశుద్ధం చేసినవాళ్లు ఆ శ్రేష్ఠ వస్తువులో మూడవ వంతు తీసికొనవచ్చును" అని అర్థం చెప్పారు. రాజు

ఆ సారవస్తువులలో రెండు వంతులు, రత్నాలు దొరికితే వాటినీ తీసికోవాలి. రత్నాలను అపహరించినవానికి ఉత్తమ సాహసదండం.

మూ. 1. ఖనిరత్ననిధినివేదనేషు షష్ఠమంశం నివేత్తా లభేత ద్వాదశమంశం భృతకః.

2. శతసహస్రాదూర్ధ్వం రాజగాుి నిధిః. ఊనే షష్ఠమంశం దద్యాత్.

3. పూర్వపౌరుషికం నిధిం జానపదః శుచిః స్వకరణేన సమగ్రం లభేత. స్వకరణాభావే పఞ్చశతో దణ్డః. ప్రచ్ఛన్నాదానే సహస్రమ్.

4. భిషజః ప్రాణాబాధికమ్ అనాఖ్యాయ ఉపక్రమమాణస్య ుపత్తౌ పూర్వః సాహసదణ్డః. కర్మాపరాధేన ుపత్తౌ మధ్యమః. మర్మవేధవైగుణ్యకరణే దణ్డపారుష్యం ుద్యాత్.

5. కుశీలవాః వర్షారాత్రిమ్ ఏకస్థా వసేయుః. కామదానమతిమాత్రమ్ ఏకస్య అతివాదం చ వర్జయేయుః. తస్యాతిక్రమే ద్వాదశపణో దణ్డః. కామం దేశజాతిగోత్రచరణమైథునాపహాసే నర్మయేయుః.

వ్యా. 1. గనులు, రత్నాలు, నిధులు - ుటిని గూర్చి తెలియపరచినవానికి వాటిలోని ఆరవ వంతు ఇవ్వాలి. అలా తెలిసినవాడు రాజభృత్యుడైతే వానికి పన్నెండవ వంతు ఇవ్వాలి.

2. నిధి లక్ష పణాలకంటే ఎక్కువ ఉంటే అది రాజుకు చెందుతుంది. తక్కువ ఉంటే దానిలో ఆరవవంతు ఆ నిధిని గూర్చి చెప్పినవానికి (రాజు) ఇవ్వాలి.


3. న్యాయప్రవృత్తి గల (శుచిః) పౌరుడు తన పూర్వవంశీకులకు చెందిన నిధిని, ప్రమాణాలు చూపించి, పూర్తిగా తానే పొందవచ్చును. తనది అని చెప్పగలిగే ప్రమాణాలు లేకపోతే ఐదు వందల పణాల దండం. రహస్యంగా ఆ నిధిని తీసివేసుకుంటే వెయ్యి పణాల దండం.

4. రోగికి ప్రాణాపాయం కలగవచ్చును అనే ిషయం అధికారులకు తెలుపకుండా చికిత్స చేయడం ప్రారంభించిన వైద్యునికి, ఆ రోగి మరణిస్తే, పూర్వసాహసదండం ిధించాలి. వైద్యంలో పొరబాటుచేత రోగి మరణిస్తే మధ్యమ సాహసదండం. మర్మస్థానానికి బాధ కలిగించి రోగికి అవయవవైకల్యం కలిగిస్తే దానిని దండపారుష్యంగా పరిగణించి వైద్యుణ్ణి శిక్షించాలి.

5. నట నర్తక గాయకాదులు వర్షకాలం అంతా ఒకే చోట నివసించాలి. వాళ్లు గ్రామాలలోనికి వెళ్లి వాళ్ల ిద్యలు ప్రదర్శించడం ప్రారంభిస్తే వ్యవసాయం పనులకు భంగం వాటిల్లుతుంది గాన వాళ్లు దేశ సంచారం చేయకూడదు అని భావం. వాళ్లు ఎవరిదగ్గరినుంచీ అత్యధికంగా కామదానం (సంతోషపూర్వకంగా ఇచ్చే ధనాదికం) తీసికొనగూడదు.

ఎవనినీ అతిగా పొగడగూడదు. ఈ నియమాన్ని అతిక్రమించినవాళ్లకి పన్నెండు పణాల దండం. అయితే ఆ యా దేశాలలోను, జాతులలోను, కుటుంబాలలోను, అధ్యయన కేంద్రాలలోను, ఉన్న కొన్ని అలవాట్లను, ప్రేమకలాపాలను పరిహాసపూర్వకంగా వర్ణిస్తూ ినోదం కలిగించడానికి ఏ మాత్రం అభ్యంతరం ఉండగూడదు.

**223**



మూ. 1. కుశీలవైః చారణాః భిక్షుకాశ్చ వ్యాఖ్యాతాః. తేషామ్ అయః శూలేన యావతః పణనమ్ అభివదేయుః తావన్తః శిఫాప్రహారాః దణ్డాః.

2. శేషాణాం కర్మణాం నిష్పత్తివేతనం శిల్పినాం కల్పయేత్.

3. శ్లో. ఏవం చోరానచోరాఖ్యాన్ వణిక్కారుకుశీలవాన్,

భిక్షుకాన్ కుహకాంశ్చాన్యాన్ వారయేత్ దేశపీడనాత్.

ఇతి కౌటలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే ప్రథమోఽధ్యాయః కారుకరక్షణామ్, ఆదితః అష్టసప్తతితమః.

వ్యా. 1. కుశీలవులచేత చారణులు, (దేశసంచారం చేస్తూ పాటలు పాడేవాళ్లు), భిక్షుకులు వ్యాఖ్యానించబడినారు ఆ నియమాలు ీళ్లకి కూడా వర్తిస్తాయి. వాళ్లు అయఃశూలం, అనగా ఇతరులకు చాల బాధలు కలిగించే పనులు చేస్తే, న్యాయనిర్ణేతలు ఎన్ని పణాల దండం ిధిస్తారో వాటికి బదులు (వాళ్లు నిర్ధనులైతే) అన్ని కొరడా దెబ్బలు కొట్టించాలి.

2. శిల్పులు ఇతరమైన పనులు చేసినందుకు, చేసిన పనులకు అనుగుణంగా వేతనం ఏర్పాటు చేయించాలి.

3. ఈ ిధంగా దొంగలనే పేరు లేని దొంగలైన వర్తకులు, చేతిపనులు చేసేవాళ్లు, శిల్పులు, భిక్షుకులు, ఇతరులైన వంచకులు దేశాన్ని పీడించకుండా రాజు నివారించాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే నాల్గవ అధికరణంలో కారురక్షణం అనే ప్రథమాధ్యాయం, ప్రారంభంనుంచి డెబ్బైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

### అథ ద్వితీయోఽధ్యాయః

### సప్తసప్తతితమం ప్రకరణమ్ - వైదేహకరక్షణమ్

(వర్తకులనుంచి ప్రజలను రక్షించడం)

మూ. 1. సంస్థాధ్యక్షఃపణ్యసంస్థాయాం పురాణభాణ్డానాం స్వకరణం శుద్ధానామ్ ఆధానం విక్రయం వా స్థాపయేత్. తులామానభాణ్డాని చావేక్షేత, పౌతవాపచారాత్.

2. పరిమాణీద్రోణయోరర్ధపలహీనాతిరిక్తమదోషః. పలహీనాతిరిక్తే ద్వాదశపణో దణ్డః. తేన పలోత్తరా దణ్డవృద్ధిర్వ్యాఖ్యాతా.

3. తులాయాః కర్షహీనాతిరిక్తమదోషః. ద్వికర్షహీనాతిరిక్తే షట్పణో దణ్డః. తేన కర్షోత్తరా దణ్డవృద్ధిర్వ్యాఖ్యాతా.

4. ఆఢకస్య అర్ధకర్షహీనాతిరిక్తమదోషః. కర్షహీనాతిరిక్తే త్రిపణో దణ్డః. తేన కర్మోత్తరా దణ్డవృద్ధిర్వ్యాఖ్యాతా.


5. తులామానం శేషాణామతోఽన్యేషామనుమానం కుర్యాత్.

వ్యా. 1. సంస్థాధ్యక్షుడు (పణిమార్గాధ్యక్షుడు Superintendent of markets) పణ్యసంస్థలో (వ్యాపారం చేసే స్థానంలో market) వాటి స్వామి ఎవరో నిశ్చితంగా నిర్ణయించబడిన పురాణ భాండాలను (పాత సరుకులను, అనగా ధాన్యాదులైన పాత పణ్య వస్తువులను) (అమ్మ చూపడానికి గ.శా. తాకట్టు పెట్టడానికి కాంగ్లే) అమ్మడానికి ఏర్పాట్లు చేయవలెను. పౌతంలో ఏమి దోషం లేకుండా ఉండడానికి తూకాలు, కొలతలు చేసే వస్తువులను పరీక్షించాలి.

2. పరిమాణి, ద్రోణం అనే కొలతలలో (ఇవి ఒక్కొక్కటి రెండేసి వందల పలాలు) అర్ధ పలం తగ్గినా హెచ్చినా దోషం లేదు. పలం తగ్గినా, పెరిగినా పన్నెండు పణాల దండం. దీనిని పట్టి పలాల సంఖ్య పెరిగినకొలదీ దండం ఎలా పెంచాలో ఊహించుకోవాలి.

3. ఒక తులలో ఒక కర్షం తగ్గినా హెచ్చినా దోషం లేదు. రెండు కర్షాలు తగ్గినా హెచ్చినా ఆరు పణాల దండం. దీనిని పట్టి కర్షాల సంఖ్య పెరిగినకొలదీ దండం ఎలా పెంచాలో ఊహించవచ్చును.





4. ఆఢకంలో అర్ధ కర్షం తగ్గినా పెరిగినా దోషం లేదు. కర్షం తరిగినా, పెరిగినా మూడు పణాల దండం. దీనిని పట్టి కర్షాలు పెరిగినకొలదీ దండం ఎలా పెరుగుతుందో ఊహించవచ్చును.

5. పైన చెప్పిన దానిని పట్టి మిగిలిన ఆ యా తులా-మానాలను గూర్చి ఊహించుకోవాలి.

మూ. 1. తులామానాభ్యామతిరిక్తాభ్యాం క్రీత్వాహీనాభ్యాం విక్రీణా నస్య త ఏవ ద్విగుణా దణ్డాః.

2. గణ్యపణ్యేష్వష్టభాగం పణ్యమూల్యేష్వపహరతః షణ్ణవతిర్దణ్డః.

3. కాష్ఠలోహమణిమయం రజ్జుచర్మమృన్మయం, సూత్రవల్కరోమమయం వా జాత్యమిత్యజాత్యం విక్రయాధానం నయతో మూల్యాష్టగుణో దణ్డః.


4. సారభాణ్డమిత్యసారభాణ్డం, తజ్జాతమిత్యతజ్జాతమ్, రాఢాయుక్తమ్, ఉపధియుక్తమ్, సముద్గపరివృత్తం వా విక్రయాధానం నయతః హీనమూల్యం చతుష్పఞ్చాశత్పణో దణ్డః; పణమూల్యం ద్విగుణః. ద్విపణమూల్యం ద్విశతః తేనార్ఘవృద్ధౌ దణ్డవృద్ధిః వ్యాఖ్యాతా. తేనార్ఘవృద్ధౌ దణ్డవృద్ధిః వ్యాఖ్యాతా.

5. కారుశిల్పినాం కర్మగుణాపకర్షమ్, ఆజీవం, విక్రయక్రయోపఘాతం వా సంభూయ సముత్థాపయతాం సహస్రం దణ్డః.

వ్యా. 1. తాను సరుకు కొనేటప్పుడు ఎక్కువ తూగే తక్కెడలు మొదలైనవాటిని, భాజని మొదలైన కొలిచే సాధనాలను ఉపయోగించి ఆ సరుకు అమ్మేటప్పుడు తక్కువ తూగేవాటితోను, తక్కువ కొలిచేవాటితోను అమ్మినవానికి పైన చెప్పిన ద్వాదశపణం మొదలైన దండాలు రెట్టింపు విధించాలి.

2. లెక్కపెట్టి అమ్మే వస్తువుల మూల్యాలలో ఎనిమిదవ వంతు అపహరించినవానికి తొంభై ఆరు పణాలు దండం.

225



3. కఱ్ఱతోను, లోహాలతోను మణులతోను తయారు చేసిన వస్తువులను గాని, త్రాళ్లతోను, చర్మతోను, మట్టితోను చేసిన వస్తువులను గాని, దారంతోను, నారతోను, రోమాలతోను తయారుచేసినవాటిని గాని, నాసిసరుకు చూపి మంచిదని చెప్పి అమ్మినవానికి, తాకట్టు పెట్టినవానికి దాని మూల్యానికి ఎనిమిది రెట్లు దండం.

4. నాసిరకం వస్తువును చాలా మంచిదని చెప్పి, ఆ దేశానికి సంబంధించని దానిని అక్కడిదని చెప్పి, అమ్మినా తాకట్టు పెట్టినా, పై పై మెరుగు పెట్టినదానిని (రాధాయుక్తం), మోసంతో కూడినదానిని, పెట్టెలు మార్చినదానిని అమ్మినా తాకట్టు పెట్టినా, ఇవన్ని తక్కువ ఖరీదు గలవైతే యాభైనాలుగు పణాల దండం. ఒక పణం ఖరీదు గలవైతే నూటఎనిమిది పణాల దండం; రెండు పణాల మూల్యం కలవైతే రెండు వందల పణాల దండం. ఈ విధంగా ఖరీదును పెంచినకొలదీ దండం కూడా పెంచుతూ విధించాలి.

5. కారువులు, శిల్పులు ఒకళ్లతో ఒకళ్లు కుమ్మక్కయి కావాలని వస్తువులోని నాణ్యతను తగ్గించినా, అందరూ కలిసి లాభం పెంచుకొన్నా, వ్యాపారానికి (అమ్మకానికి కొనడానికి) వ్యాఘాతం కలిగించినా వెయ్యి పణాల దండం.

మూ. 1. వైదేహకానాం వా సంభూయ పణ్యమవరున్ధతామనర్ఘేణ విక్రీణతాం క్రీణతాం వా సహస్రం దణ్డః.

2. తులామానాన్తరమ్ అర్ఘవర్ణాన్తరం వా. ధరకస్య మాయకస్య వా పణమూల్యాదష్టభాగం హస్తదోషాదాచరతః ద్విగుణో దణ్డః. తేన ద్విశతోత్తరా దణ్డవృద్ధిః వ్యాఖ్యాతా.

3. ధాన్య స్నేహక్షారలవణగన్ధభైషజ్యద్రవ్యాణాం సమవర్ణోపధానే ద్వాదశపణో దణ్డః.

4. యన్ని సృష్టముపజీవేయుః, తదేషాం దివససంజాతం సంఖ్యాయ వణిక్ స్థాపయేత్. క్రేతృవిక్రేత్రోః అన్యతరపతితమాదాయాదన్యం భవతి. తేన ధాన్యపణ్యనిచయాంశ్చ అనుజ్ఞాతాః కుర్యుః. అన్యథా నిచితమేషాం పణ్యాధ్యక్షో గృహ్ణీయాత్. తేన ధాన్యపణ్యవిక్రయే వ్యవహరేత అనుగ్రహేణ ప్రజానామ్.

వ్యా. 1. వర్తకులు అందరూ కట్టుకట్టి పణ్యాన్ని దాచివేసినా , ఎక్కువ ఖరీదుకు అమ్మినా, కొన్నా వెయ్యి పణాలు దండం.

2. తూకంలోను, కొలతలోను తేడా వచ్చినా, ఖరీదులోను, సరుకు రూపం (క్వాలిటీ)లోను తేడా వచ్చినా, తూచేవాడు గాని కొలిచేవాడు గాని ఒక పణం ఖరీదు గల వస్తువులో ఎనిమిదవ వంతు ఇటూ అటూ అయేటట్లు,


హస్తలాఘవం చేత చేసినా రెండువందల పణాలు దండం. దీనిని పట్టి రెండువందల పణాల ుంచి దండం ఏ పరిస్థితిలో ుధించాలో చెప్పినట్లే.

3. ధాన్యాలు, తైలాలు, క్షారాలు (బెల్లం మొదలైనం), ఉప్పు, గంధద్రవ్యాలు, ఔషధాలు-ంటిలో సమానమైన వర్ణం గల (సమానజాతికి చెందిన) నాసిరకం ధాన్యాదులు కలిపితే పన్నెండు పణాల దండం.

4. వర్తకుడు రోజుకు వచ్చే లాభాన్ని లెక్క పెట్టి తన క్రింద పనిచేసే అమ్మేవాళ్లు ఎంత తీసికొనవచ్చునో నిర్ణయించి వాళ్లు అది తీసికొనేటట్లు అనుమతించాలి. క్రేతకి ుక్రేతకీ అనగా క్రయుక్రయాలకి మధ్య రాని సరుకు, అనగా ుగిలిపోయిన సరుకు, ఆదాయంగా (లాభంగా) పరిగణించబడదు. (తన క్రింద పనిచేసేవాళ్లకి భృతిని ఇవ్వడంలో దానిని పరిగణలోనికి తీసికొనవలసిన పని లేదు అని అర్థం).

ఆ సరుకుతో వర్తకులు పణ్యాధ్యక్షుని అనుమతి పొంది ధాన్యాలు ఇతర పణ్యాలు నిలవ చేయవచ్చును. మరొక ుధంగా నిలవచేసిన సరుకును పణ్యాధ్యక్షుడు తీసివేసుకొనాలి. అలా తీసుకొన్న ధాన్య పణ్యాలతో ప్రజలకు ఉపకారం జరిగే ుధంగా పణ్యాధ్యక్షుడు ధాన్యపణ్య ుక్రయం చెయ్యాలి.

226



మూ. 1. అనుజ్ఞాతక్రయాదుపరి చైషాం స్వదేశీయానాం పణ్యానాం పఞ్చకం శతమాజీవం స్థాపయేత్. పరదేశీయానాం దశకమ్. తతః పరమర్ఘం వర్ధయతాం క్రయే ుక్రయే వా భావయతాం పణశతే పఞ్చపణాత్ ద్విశతో.

2. సంభూయక్రయే చైషాం అుక్రీతే నాన్యం సంభూయక్రయం దద్యాత్. పణ్యోపఘాతే చైషామ్ అనుగ్రహం కుర్యాత్.

3. పణ్యబాహుల్యాత్పణ్యాధ్యక్షః సర్వపణ్యాన్యేకముఖాని ుక్రీణీత. తేష్వుక్రీతేషు నాన్యే ుక్రీణీరన్. తాని దివసవేతనేన ుక్రీణీరన్ అనుగ్రహేణ ప్రజానామ్.

వ్యా. 1. స్వదేశంలోని వస్తువులుంద, అనుమతించిన వెలకంటే, నూటికి ఐదు వంతులు వర్తకులకు ఆజీవం (జీవనోపాధి అనగా లాభం) అనుమతించాలి. పరదేశం నుంచి తెచ్చిన వస్తువుల ుంద నూటికి పది వంతులు (పదిశాతం) అనుమతించాలి. అంతకు ుంచి ఖరీదులు పెంచినవాళ్లకీ, కొనేటప్పుడు గాని, అమ్మేటప్పుడు గాని లాభం సంపాదించినవాళ్లకీ, నూరు పణాలకి ఐదు పణాలు అధికలాభం సంపాదిస్తే రెండువందల పణాలు దండం. దీనిని పట్టి ఎంత ఖరీదు పెంచినందుకు ఎంత దండం పెంచాలో ఊహించుకోవాలి.

2. వర్తకులు కొంతమంది సంఘంగా ఏర్పడి కొన్న సరుకు అమ్ముడవకుండా ఉండిపోతే మళ్లీ వాళ్లు ఆ ుధంగా కొనడానికి అనుమతించకూడదు. అగ్నిజలాద్యుపద్రవాలచేత వర్తకుల సరుకు నశించిపోయినప్పుడు పణ్యాధ్యక్షుడు వాళ్లకి సహాయం చెయ్యాలి.

3. పణ్యాలు చాలా ఉన్నప్పుడు పణ్యాధ్యక్షుడు అన్ని పణ్యాలను ఒకే స్థానం నుంచి అుమ్మంచాలి. అమ్మజూపినం అమ్ముడయేవరకు పూర్వం అనుమతి పొందినవాళ్లు తప్ప ఇతరులెవరూ ఆ సరుకు అమ్మకూడదు. ఆ పణ్యాలను ప్రజలకు ఉపకారం జరిగే రీతిలో మనుష్యుల్ని రోజు కూలీకి నియుంచి అుమ్మంచాలి.

మూ. దేశకాలాన్తరితానాం తు పణ్యానామ్ -

శ్లో. ప్రక్షేపం పణ్యనిష్పత్తిం శుల్కం వృద్ధిమవక్రయమ్,
వ్యయానన్యాంశ్చ సంఖ్యాయ స్థాపయేదర్ఘమర్ఘ◌త్.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే ద్వితీయోఽధ్యాయః వైదేహకరక్షణమ్, ఆదితః ఏకోనాశీతితమః.

వ్యా. దూర దేశాలకి దూరకాలాలకీ సంబంధించిన పణ్యాల ◌షయంలో, ధరలు నిర్ణయించడంలో నేర్పుగల పణ్యాధ్యక్షుడు ప్రక్షేపాన్నీ (పెట్టుబడినీ), పన్నునూ, వడ్డీని, అవక్రయాన్నీ (రవాణాఖర్చులను గ.శా. అద్దెను కాంగ్లే) ఇతరమైన ఖర్చులను పరిగణలోనికి తీసికొని ఖరీదులు నిర్ణయించాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే నాల్గవ అధికరణంలో వైదేహకరక్షణాన్ని గూర్చిన రెండవ అధ్యాయం, ప్రారంభంనుంచి ఎనభైయవ అధ్యాయం సమాప్తం.

## అథ తృతీయోధ్యాయః
## అష్టసప్తతితమం ప్రకరణమ్ - ఉపనిపాతప్రతీకారః
## (ఆకస్మికోపద్రవాలకు ప్రతిక్రియ)

మూ. 1. దైవాన్యష్టౌ మహాభయాని - అగ్నిః, ఉదకం, వ్యాధిః. దుర్భిక్షమ్, మూషికాః, వ్యాలాః, సర్పాః, రక్షాంసీతి. తేభ్యో జనపదం రక్షేత్.


2. గ్రీష్మే బహిరధిశ్రయణం గ్రామాః కుర్యుః. దశకులీసంగ్రహేణ అధిష్ఠితా వా. నాగరికప్రణిధౌ అగ్నిప్రతిషేధో వ్యాఖ్యాతః. నిశాన్తప్రణిధౌ రాజపరిగ్రహే చ.

3. బలిహోమస్వస్తివాచనైః పర్వసు చాగ్నిపూజాః కారయేత్.

4. వర్షారాత్రమ్ అనూపగ్రామాః పూరవేలాముత్సృజ్య వసేయుః కాష్ఠవేణునావశ్చ అవగృహ్ణీయుః.

వ్యా. 1. అగ్ని, ఉదకం, వ్యాధులు, కరువు, ఎలుకలు, క్రూరజంతువులు, సర్పాలు, రాక్షసులు - ఇ◌ దైవంవల్ల కలిగే ఎని◌ది మహాభయాలు. రాజు వాటినుండి దేశాన్ని రక్షించాలి.

2. గ్రామాలు (గ్రామాలలోని వాళ్లు) గ్రీష్మఋతువులో వంటలు ఇంటి బయట చెయ్యాలి లేదా గోపుడనే పదికుటుంబాల రక్షకుడు "◌రు వంటలు ఇక్కడ చేసికొనండి" అని ఆజ్ఞాపించిన చోట చేసికొనాలి. "నాగరిక ప్రణిధి" అధ్యాయంలో అగ్ని భయ నివారణోపాయం ◌వరించబడింది. నిశాంతప్రణిధిలోను, రాజపరిగ్రహంలోనూ కూడా ◌వరించబడింది.



3. పర్వదినాలలో బలుల (పూజా◌ధాన◌శేషాల) చేత, హోమాలచేత, స్వస్తి వాచనాల చేత అగ్ని పూజలు చేయించాలి.



4. జల ప్రాయ ప్రదేశాలలోని గ్రామాలలో ఉండేవాళ్లు వర్షాకాలంలో వరదలు వచ్చే నదుల ఒడ్డులను ◌డచి దూరంగా నివసించాలి. కఱ్ఱ, వెదురు కఱ్ఱలు, నావలు సంగ్రహించుకొని ఉంచుకోవాలి.

మూ. 1. ఉహ్యమానమ్ అలాబూద్రుతిప్లవగణ్డికావేణికాభిః తారయేయుః. అనభిసరతాం ద్వాదశపణో దణ్డః అన్యత్ర ప్లవహీనేభ్యః.

2. పర్వసు నదీపూజాః కారయేత్.

3. మాయాయోగ౦దో వేద౦దో వర్షమభిచరేయుః.

4. వర్షావగ్రహే శచీనాథగఙ్గాపర్వతమహాకచ్ఛపూజాః కారయేత్.

5. వ్యాధిభయమ్ ఔపనిషదైః ప్రతీకారైః ప్రతికుర్యుః. ఔషధైః చికిత్సకాః, శాన్తిప్రాయశ్చిత్తైర్వా సిద్ధతాపసాః.

6. తేన మరకో వ్యాఖ్యాతః. తీర్థాభిషేచనం, మహాకచ్ఛవర్ధనం, గవాం శ్మశానావదోహనం, కబన్ధదహనం, దేవరాత్రిం చ కారయేత్.

వ్యా. 1. నీటి ప్రవాహంలో కొట్టుకొని పోతున్నవానిన్ని ఎండు ఆనపకాయల చేత, తోలు తిత్తులచేత, చెట్టు ప్రమానులచేత, పేనిన త్రాళ్ల చేత రక్షించాలి. ఇలాంటి నీళ్ల౦ద తేలే సాధనాలు లేని వాళ్లైతే తప్ప ఉన్నవాళ్లు కొట్టుకొనిపోతున్నవాణ్ణి రక్షించడానికి వెళ్లకపోతే పన్నెండు పణాల దండం.

2. పర్వదినాలలో నదుల పూజలు చేయించాలి.

3. మాయా యోగం తెలిసినవాళ్లు, అథర్వవేదవేత్తలు జప హోమాదులచేత వర్షాన్ని తగ్గించాలి.

4. అనావృష్టి ఏర్పడినప్పుడు దేవేంద్రునికి, పర్వతాలకి, సముద్రానికి పూజలు చేయించాలి.

5. వ్యాధులవల్ల కలిగిన భయాన్ని ఔషధ ప్రకరణంలో చెప్పబోయే నివారణోపాయాలచేత నివారించాలి. వైద్యులు ఔషధాలచేత, సిద్ధులు తాపసులు కూడా శాంతుల చేత ప్రాయశ్చిత్తాలచేత నివారింపచేయాలి.

6. మహా మారి అనే వ్యాధి ౦షయంలో కూడా పై ప్రతిక్రియలు చేయించాలి. గంగాదిప౦త్ర తీర్థాలలో స్నానం, సముద్రపూజ, ఆవులను శ్మశానాలలో పాలు పిదకడం, బియ్యం పిండితో చేసిన దిష్టిబొమ్మలను కాల్చడం, రాత్రులయందు దేవతాపూజలు చేయించాలి. దేవరాత్రి పూజ అనగా ఏదైన ఒక స్థానంలో దేవతను పూజించి రాత్రి జాగరణం చేయడం. గ.శా.


మూ. 1. పశువ్యాధిమరకే స్థాన్యార్థనీరాజనమ్, స్వదైవతపూజనం చ కారయేత్.

2. దుర్భిక్షే రాజా బీజభక్తోపగ్రహం కృత్వా అనుగ్రహం కుర్యాత్. దుర్గ సేతుకర్మ వా భక్తానుగ్రహేణ. భక్తసం౦భాగం వా. దేశనిక్షేపం వా. ౦త్రాణి వా వ్యపాశ్రయేత. కర్శనం వమనం వా కుర్యాత్.

3. నిష్పన్నసస్యమన్య౦షయం వా సజనపదో యాయాత్. సముద్రసరస్తటాకాని వా సంశ్రయేత. ధాన్యమూలఫలావాపాన్ సేతుషు కుర్వీత. మృగపశుపక్షివ్యాలమత్స్యారమ్భాన్ వా.

4. మూషికభయే మార్జారనకులయోరుత్సర్గః. తేషాం గ్రహణ హింసాయాం ద్వాదశపణో దణ్డః. శునామనిగ్రహే చ అన్యత్ర అరణ్యచరేభ్యః.

వ్యా. 1. పశువులకు వ్యాధులు, అంటు వ్యాధులు వచ్చినప్పుడు వాటి నివాసస్థానాలకీ, వాటికి సంబంధించిన ఇతరవస్తువులకు నీరాజనం ఇప్పించాలి. ఆయా పశువుల దేవతలను పూజించాలి. ఏనుగుల స్వదేవత సుబ్రహ్మణ్యస్వా౦, గుఱ్ఱాలకి అశ్వినీదేవతలు, గోవుకు శివుడు, దున్నపోతులకు గేదెలకు వరుణుడు, గాడిదలకు కంచరగాడిదలకు వాయువు; మేకకు అగ్ని (గ.శా.).



2. దుర్భిక్ష సమయంలో రాజు ిత్తనాలు, ఆహారం సరఫరా చేయించి ప్రజలను ఆదుకోవాలి. అన్నం కూలీగా పెడుతూ దుర్గానికి సంబంధించిన పనులు, సేతువులకు సంబంధించిన పనులు చేయించుకోవాలి. లేదా ఆహారం పంచిపెట్టాలి.

"కొంతకాలం నా ప్రజలను కాపాడుము" అని చెప్పి మరొక దేశంలో ప్రజలను ఉంచాలి. లేదా ిత్రులను ఆశ్రయించి ధాన్యాదులు సంపాదించాలి. లేదా కొంతమందిని దేశాంతరం పంపివేయాలి. లేదా సుభిక్షంగా ఉన్నచోటికి తరలించాలి.

3. లేదా ప్రజలందరినీ కూడా తీసికొని సస్యం పండిన మరొక దేశానికి వెళ్లిపోవాలి. సముద్ర తీరం, సరస్సులు, చెరువులు ఆశ్రయించాలి (మత్స్యాదులను తిని జీించడంకోసం). సేతువుల దగ్గర ధాన్యాలకి, కూరలకీ, మూలాలకీ, ఫలాలకీ బీజాలు నాటాలి. లేదా లేళ్లు, పశువులు, పక్షులు, క్రూరమృగాలు, మత్స్యాలు - ిటిని వేటాడి చంపాలి.

4. ఎలుకల బాధ కలిగినప్పుడు పిల్లుల్ని, ముంగిసలనీ ిడిచిపెట్టాలి. వాటిని ఎవరైనా పట్టినా హింసించినా పన్నెండు పణాల దండం. అడి కుక్కలను తప్ప ఇతరమైన (పిల్లుల్ని ముంగిసలను చంపే) కుక్కల్ని బంధించకపోతే బంధించనివాళ్లకి కూడ పన్నెండు పణాల దండం.

మూ. 1. స్నుహిక్షీరలిప్తాని ధాన్యాని ిస్సృజేత్. ఉపనిషద్యోగయుక్తాని వా. మూషికకరం వా ప్రయుఞ్జీత. శాన్తిం వా సిద్ధతాపసాః కుర్యుః. పర్వసు చ మూషికపూజాః కారయేత్.


2. తేన శలభపక్షి క్రిిభయప్రతీకారాః వ్యాఖ్యాతాః.

3. వ్యాలభయే మదనరసయుక్తాని పశుశవాని ప్రస్సృజేత్. మదనకోద్రవపూర్ణాని ఔదర్యాణి వా.

4. లుబ్ధకాః శ్వగణినో వా కూటపఞ్జరావపాతైశ్చరేయుః. ఆవరణినః శస్త్రపాణయో వ్యాలానభిహన్యుః. అనభిసర్తుః ద్వాదశపణో దణ్డః స ఏవలాభో వ్యాలఘాతినః.

5. పర్వసు చ పర్వతపూజాః కారయేత్. తేన మృగపక్షిసంగ్రాహప్రతీకారా వ్యాఖ్యాతాః.





వ్యా. 1. "స్నుహి" అనే మొక్క పాలు పూసిన ధాన్యపు గింజలు అక్కడక్కడ చల్లాలి. (అి తిన్న ఎలుకలు చచ్చిపోతాయి). లేదా ఉపనిషద్యోగంలో చెప్పనున్న వస్తువులతో కూడిన కూడిన ధాన్యపు గింజలు చల్లాలి. లేదా ఎలకలిుద పన్ను ిధించాలి. సిద్ధులు తాపసులు శాంతి చెయ్యాలి. పర్వదినాలలో ఎలుకల పూజ చేయించాలి.

2. దీనిచేత ిడతలు, పక్షులు, పురుగులు - ిటివల్ల కలిగే భయాన్ని వ్యాఖ్యానించినట్లే.

3. క్రూరమృగాలనుంచి భయం కలిగినప్పుడు ఉపనిషద్యోగంలో చెప్పబోయే మదనరసంతో కూడిన పశువుల శవాలను (వాటిని తిని

క్రూరమృగాలు చావడం కోసం) అక్కడక్కడ ఉంచాలి. పశువుల ప్రేగులలో మదనకోద్రవాలు (మదనం అనే ిషం కలిపిన కొఱ్ఱలు) నింపి అక్కడక్కడ ఉంచాలి.

4. కుక్కల గుంపులతో కూడిన లుబ్ధకులు (బోయవాళ్ళు)మోసగించే (పైకి కనబడని) పంజరాలలోను, గోతులలోను వాటిని పట్టడానికి ప్రయత్నించాలి. కవచాలు ధరించిన ఆయుధధారులు వాటిని ఎదిరించి చంపాలి. క్రూరమృగం బారిన పడినవానిని రక్షించడానికి వెళ్లనివానికి పన్నెండు పణాల దండం. క్రూరమృగాన్ని చంపినవానికి పన్నెండు పణాల పారోతోషకం ఇవ్వాలి.

5. పర్వ కాలాలలో పర్వతాలకి పూజలు చేయించాలి. దీనిచేత లేళ్ల గుంపులు, పక్షి సముదాయాలు, మొసళ్లు - ిటికి ప్రతిక్రియలు చెప్పినట్లే.

మూ. 1. సర్పభయే మన్త్రైః ఔషధిభిశ్చ జాఙ్గలీిదశ్చరేయుః, సంభూయ వా ఉపసర్పాన్ హన్యుః. అథర్వవేదిదో వా అభిచరేయుః. పర్వసు చ నాగపూజాః కారయేత్. తేన ఉదకప్రాణిభయప్రతీకారాః వ్యాఖ్యాతాః.

2. రక్షోభయే రక్షోఘ్నాని అథర్విదః మాయాయోగిదో వా కర్మాణి కుర్యుః. పర్వసు చ ితర్దిచ్ఛత్రోల్లేపికాహస్తపతాకాచ్ఛాగోపహారైః చైత్యపూజాః కారయేత్. చరుం వశ్చరామః ఇత్యేవం సర్వభయేషు అహోరాత్రం చరేయుః.

3. సర్వత్ర చోపహతాన్ పితేవానుగృహ్ణీయాత్.

4. శ్లో. మాయాయోగిదస్తస్మాద్విషయే సిద్ధతాపసాః,
వసేయుః పూజితా రాజ్ఞా దైవాపత్ప్రతికారిణః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే తృతీయోఽధ్యాయః ఉపనిపాతప్రతీకారః ఆదితః అశీతితమః.

వ్యా. 1. సర్పభయం కలిగినపుడు ిషభయం తొలగించే ిధానం తెలిసినవాళ్లు మంత్రాలతోను, ఓషధులతోను సర్పబాధా నివారణకొరకు ప్రవర్తించాలి. పౌరులందరూ కలిసి కనబడిన సర్పాలన్నన్నింటినీ చంపాలి. అధర్వవేదం తెలిసినవాళ్లు వాటికి ప్రతిక్రియ చెయ్యాలి. పర్వదినాలలో నాగపూజలు చేయించాలి. దీనిచేత ఉదకంలో ఉండే ప్రాణులవల్ల కలిగే భయాలకి ప్రతిక్రియలు చెప్పినట్లే.


2. రాక్షసులవల్ల భయం కలిగినప్పుడు అథర్వవేదవేత్తలు, మాయాయోగాలు తెలిసినవాళ్లూ రాక్షస ినాశకాలైన కర్మలు చెయ్యాలి. పర్వదినాలలో చుట్టూ పడి కట్టించడం, ఛత్రం, ఆహారవస్తువులు, చిన్న జండాలు, మేకబలులు - ిటితో చైత్యవృక్షాలకి పూజలు చేయించాలి.

అన్ని ిధాలైన భయాలలోను "చరుం వశ్చరామః" (ికు హిస్సు ఇస్తున్నాము) అని అంటూ రాత్రింబగళ్లు సంచరించాలి. ("చరుం వశ్చరామః" అనేది ఏదైన మంత్రానికి ప్రారంభం అయి ఉంటుంది).

2. రాజు ఏలాంటి కష్టాలచేత బాధితులైనవాళ్లనైనా తండ్రివలె ఆదుకోవాలి.

3. "అందువల్ల దైవంవల్ల కలిగే ఆపదలకు ప్రతిక్రియలు చేయకలిగిన, మాయాయోగాలు తెలిసిన సిద్ధతాపనులు, రాజునుండి గౌరవం పొందుతూ, రాజ్యంలో నివసించాలి".

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే చతుర్థాధికరణంలో ఉపనిపాత ప్రతీకారం అనే మూడవ అధ్యాయం, ప్రారంభంనుంచి ఎనభైయవ అధ్యాయం సమాప్తం.



## అథ చతుర్థోఽధ్యాయః

### ఏకోనాశీతితమోఽధ్యాయః - గూఢాజీవినాం రక్షా
### (రహస్యంగా లంచాలు మొదలైనవి తీసికొని జీవించేవాళ్లకు ప్రతిక్రియ, అలాంటివాళ్లనుండి ప్రజలను రక్షించడం)

మూ. 1. సమాహర్తృప్రణిధౌ జనపదరక్షణముక్తమ్, తస్య కణ్టకశోధనం వక్ష్యామః.

2. సమాహర్తా జనపదే సిద్ధతాపసప్రవ్రజితచక్రచరచారణకుహక ప్రచ్ఛన్దకకార్తాంతికనైమిత్తిక మౌహూర్తికచికిత్సకోన్మత్తమూకబధిరజడాన్ధవైదేహ కారుశిల్పి కుశీలవవేశశౌణ్డికాపూపిక పాక్వమాంసికౌదనికవ్యఞ్జనాన్ ప్రణిదధ్యాత్. తే గ్రామాణామధ్యక్షాణాం చ శౌచాశౌచం విద్యుః. యం చాత్ర గూఢ జీవినం శఙ్కేత తం సత్రిణా అపసర్పయేత్. ధర్మస్థం విశ్వాసోపగతం సత్రీబ్రూయాత్ - అసౌ మే బన్ధురభియుక్తః; తస్యాయమనర్థః ప్రతిక్రియతామ్. అయం చార్థః ప్రతిగృహ్యతామ్ ఇతి. స చేత్ తథా కుర్యాత్ ఉపధాగ్రాహక ఇతి ప్రవాస్యేత. 3. తేన ప్రదేష్టారః వ్యాఖ్యాతాః.

వ్యా.1. "సమాహర్తృప్రణిధి"లో (సమాహర్తృ ప్రచారం అనే ప్రకరణంలో) వెనక దేశరక్షణ విషయం చెప్పబడింది. ఇప్పుడు జనపదంలో చేయవలసిన కంటకశోధనాన్ని గూర్చి చెప్పబోతున్నాం.

2. సమాహర్త దేశంలో సిద్ధతాపసులు (తపస్సు చేసుకొనేవాళ్లు), సంన్యాసులు చక్రచరులు (దేశసంచారం చేసేవాళ్లు. గ.శా. బళ్లు నడిపేవాళ్లు. కాంగ్లే) పాటలు పాడుతూ తిరిగేవాళ్లు, కుహకులు (మాయలు చేసేవాళ్లు), ప్రచ్ఛందకులు (స్వేచ్ఛగా తిరిగేవాళ్లు), జ్యోతిష్కులు, శకునాలు చెప్పేవాళ్లు, ముహూర్తాలు పెట్టే వాళ్లు, వైద్యులు, పిచ్చివాళ్లు, చెవిటివాళ్లు, తెలివితక్కువవాళ్లు, ముహూర్తాలు పెట్టే వాళ్లు, వైద్యులు, పిచ్చివాళ్లు, గ్రుడ్డివాళ్లు, వర్తకులు, చేతిపనులు చేసే కారువులు, శిల్పులు, నటననర్తకగాయకాదులు, వేశులు (వ్యభిచారగృహాలు నడిపేవాళ్లు), మద్యగృహాలు నడిపేవాళ్లు, తియ్యని పదార్థాలు అమ్మేవాళ్లు, వండిన మాంసం అమ్మేవాళ్లు, అన్నం అమ్మేవాళ్లు - ఈ వేషాలలో ఉండే గూఢచారులను దేశంలో అక్కడక్కడ ఉంచి పౌరుల నడవడిక, అధికారుల ప్రవర్తన పరీక్షిస్తూ ఉండాలి. వాళ్ల మంచితనాన్ని, చెడ్డతనాన్ని, పరీక్షించాలి. రహస్యంగా ధనం సంపాదిస్తున్నాడని ఎవనిమీద శంక కలుగుతుందో వాని విషయంలో గూఢచారి ద్వారా గూఢచారిచర్య చేయించాలి.

ఒక సత్త్రి(గూఢచారి) తనమీద నమ్మకం కుదిరిన న్యాయాధికారివద్దకు వెళ్లి - "ఫలానావానిమీద అభియోగం వచ్చింది. అతడు నా బంధువు వానికి అపకారం ఏదీ జరగకుండా ప్రతిక్రియ నువ్వు చెయ్యాలి. ఇంత ధనం తీసికో" అని చెప్పాలి. అతడు ఆ విధంగా చేస్తే వానిని లంచగొండి అని నిశ్చయించి దేశంనుంచి వెళ్లగొట్టాలి. 3. దీనిచేత ప్రదేష్టల (మెజిస్ట్రేట్) విషయం కూడా చెప్పినట్లే.

మూ. 1. గ్రామకూటమ్ అధ్యక్షం వా సత్రీ బ్రూయాత్ - అసౌ జాల్మః ప్రభూతద్రవ్యః; తస్యాయమనర్థః. తేన ఏనమ్ ఆహారయస్వేతి. స చేత్ తథాకుర్యాత్ ఉత్కోచకః ఇతి ప్రవాస్యేత.


2. కృతకాభియుక్తో వా కూటసాక్షిణః అభిజ్ఞాతాన్ అర్థవైపుల్యేన ఆరభేత. తే చేత్ తథా కుర్యుః కూటసాక్షిణ ఇతి ప్రవాస్యేరన్. మన్యేత తం సత్రీ బ్రూయాత్ - అముష్య భార్యాం స్నుషాం దుహితరం వా కామయే, సా మాం ప్రతి కామయతామ్; అయం చార్థః ప్రతిగృహ్యతామ్ ఇతి. స చేత్తథా కుర్యాత్ సంవననకారక ఇతి ప్రవాస్యేత.

3. తేన కృత్యాభిచారశీలౌ వ్యాఖ్యాతౌ.

4. యం వా రసస్య వక్తారం, క్రేతారం, ిక్రేతారం, భైషజ్యాహార వ్యవహారిణం వా రసదం మన్యేత తం సత్రీ బ్రూయాత్ - "అసౌ మే శత్రుః, తస్యోపఘాతః క్రియతామ్; అయం చార్థః ప్రతిగృహ్యతామ్" ఇతి. స చేత్తథా కుర్యాత్ రసద ఇతి ప్రవాస్యేత. తేన మదనయోగవ్యవహారీ వ్యాఖ్యాతః.

వ్యా. 1. సత్రి గ్రామముఖ్యునివద్దకు గాని, ఏదైన శాఖకు అధ్యక్షుడైనవానివద్దకు గాని వెళ్లి "ఫలానా దుష్టుని దగ్గర చాల ధనం ఉంది. వాడిప్పుడు ఈ కష్టంలో ఉన్నాడు. అందుచేత వాని దగ్గరనుంచి ధనం అంతా లాగికో" అని చెప్పాలి. అతడు ఆ ిధంగా చేస్తే అతడు బలాత్కరించి ధనం లాగేవాడు అని నిశ్చయించి దేశంనుంచి బహిష్కరించాలి.

231



2. తనఁిద ఏ అభియోగమూ రాకపోయినా వచ్చినట్లు చెపుతూ గూఢచారి శంకాస్పదులైన అబద్ధం సాక్ష్యం చెప్పేవాళ్లదగ్గరికి వెళ్లి "నాఁిద ఈ అభియోగం వచ్చింది. ఁిరు అత్యధికమైన ధనం తీసికొని సాక్ష్యం చెప్పాలి" అని వాళ్లని ఒప్పించాలి. అందుకు వాళ్లు అంగీకరిస్తే ఁిళ్లు కూటసాక్ష్యం చెప్పేవాళ్లు అని నిశ్చయించి దేశంనుంచి వెళ్లగొట్టాలి.

3. దీనిచేత తమకు అనుకూలంగా కూటసాక్ష్యం చెప్పించేవాళ్ల ిషయం కూడ చెప్పబడినట్లే.

4. మంత్రోపాయాలచేత, ఔషధప్రయోగాలచేత వశీకరణం చేస్తాడు అని అనుమానించినవాని దగ్గరకు వెళ్లి సత్రి- "నాకు ఫలానావాని భార్యను లేదా కోడలిని, లేదా కుమార్తెను పొందాలనే కోరిక ఉంది. ఆమెకు కూడా నా ఁిద ప్రేమ కలిగేటట్లు చెయ్యాలి. ఈ ధనం తీసుకో" అని చెప్పాలి. అతడు ఆ ిధంగా చేస్తే ఇతడు వశీకరణం చేసేవాడు అని నిశ్చయించి దేశంనుంచి బహిష్కరించాలి.

5. దీనిచేత దయ్యాలు ఆవహింపచేసేవాళ్ల ిషయం, అభిచార ప్రయోగంచేత చంపేవాళ్ల ిషయం కూడా చెప్పినట్లే.

6. "ఇతడు రసదుడు, రసాన్ని (ిషాన్ని గూర్చి) చెపుతాడు, కొంటాడు, అమ్ముతాడు, వైద్యం చేస్తూ మందులలోను, ఆహారంలోను ిషం కలుపుతాడు" అని అనుమానం ఉన్నవాని దగ్గరికి సత్రి వెళ్ళి "ఫలానావాడు నా శత్రువు. నువ్వు వానిని చంపివేయాలి, అందుకు ప్రతిఫలంగా ఈ ధనం తీసికో" అని చెప్పాలి. అతడు అలా చేస్తే ఇతడు "రసదుడు" అని నిర్ణయించి దేశంనుంచి వెడలగొట్టాలి. దీనిచేత మదన యోగ వ్యవహారి (మత్తుమందులతో వ్యవహరించేవాని) ిషయం కూడ చెప్పబడినట్లే.

మూ. 1. యం వా నానాలోహక్షారాణామ్ అఙ్గారభస్త్రాసందంశముష్టి కాధికరణీబిమ్బటఙ్కమూషాణామ్ అభీక్ష్ణం క్రేతారం మషీభస్మధూమదిగ్ధ హస్తవస్త్రలిఙ్గం కర్మారోపకరణసంవర్గం కూటరూపకారకం మన్యేత తం సత్రీ

శిష్యత్వేన సంవ్యవహారేణ చ అనుప్రవిశ్య ప్రజ్ఞాపయేత్. ప్రజ్ఞాతః కూటరూపకారక ఇతి ప్రవాస్యేత. తేన రాగస్యాపహర్తా కూటసువర్ణవ్యవహారీ చ వ్యాఖ్యాతః.

2. శ్లో. ఆరబ్ధారస్తు హింసాయా గూఢాజీవాస్త్రయోదశ,

ప్రవాస్యా నిష్క్రయార్థం వా దద్యుర్దోషవిశేషతః.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే చతుర్థోధ్యాయః

గూఢాజీవినాం రక్షా, ఆదితః ఏకాశీతితమః.

వ్యా. 1. ఎవడైనా అనేకవిధాలైన లోహాలు, క్షారాలు (యాసిడ్స్) బొగ్గులు, కుంపటి ఊదే తోలుతిత్తి, పట్టకారు, ముష్టిక (పిడికిలి తొడుగు), అధికరణి (సుత్తితో లోహాలు కొట్టడానికి ఉపయోగించే ఇనుప దిమ్మ) బింబం (ముద్రలు), టంకం, మూసలు - వీటిని ఎక్కువగా కొంటూ చేతులూ వస్త్రాలు మసి పట్టిన గుర్తులున్న వాడుగా కనబడితే సత్రి వానివద్ద శిష్యుడుగా చేరి, దగ్గర సంబంధం ఏర్పరచుకొని రాజుకు తెలపాలి.

అతడు దొంగ నాణాలు తయారుచేస్తాడనే విషయం తెలిసిన తరవాత వానిని దేశంనుంచి బహిష్కరించాలి. దీని చేత సువర్ణాదుల రంగు, నాణ్యత తగ్గించేవాని విషయం, కూటసువర్ణం (నకిలీ బంగారం) అమ్మేవాని విషయం కూడా చెప్పినట్లే.

ఈ విధంగా హింసకు, లోకోపద్రవానికి పాల్పడితే - ధర్మస్థుడు, ప్రదేష్ట, గ్రామముఖ్యుడు, అధ్యక్షుడు, కూటసాక్షి, కూటశ్రావకుడు, సంవననకర్త, కృత్యాశీలుడు, అభిచారశీలుడు, రసదుడు, మదనయోగ వ్యవహర్త, కూటరూపకర్త, కూటసువర్ణవ్యవహారి అనే పదమూడురకాలైన గూఢజీవుల్ని దేశంనుంచి బహిష్కరించాలి. లేదా వాళ్ల అపరాధం స్వభావాన్ని అనుసరించి జుర్మానాలు చెల్లించి వాళ్లు విడుదల పొందాలి.


"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే నాల్గవ అధికరణంలో "గూఢాజీవిరక్ష" అనే చతుర్థాధ్యాయం, ప్రారంభంనుంచి ఎనభైఒకటవ అధ్యాయం సమాప్తం.

అథ పఞ్చమోధ్యాయః<br>అశీతితమం ప్రకరణమ్. సిద్ధవ్యఞ్జనైర్మాణవప్రకాశనమ్<br>(యోగులు తాపసులు మొదలైన పవిత్రపురుషుల వేషాలలో ఉన్న గూఢచారుల ద్వారా చోరాదులైన దుష్టులను నిగ్రహించడం)

మూ. 1. సత్త్రిప్రయోగాదూర్ధ్వం సిద్ధవ్యఞ్జనాః మాణవాన్ మాణవ విద్యాభిఃప్రలోభయేయుః. ప్రస్వాపనాన్తర్ధాన ద్వారాపోహమన్త్రేణ ప్రతిరోధకన్, సంవననమన్త్రేణ పారతల్పికాన్.

2. తేషాం కృతోత్సాహానాం మహాన్తం సంఘమాదాయ రాత్రావన్యం గ్రామముద్దిశ్య అన్యం గ్రామం కృతకస్త్రీపురుషం గత్వా బ్రూయుః - "ఇహైవ విద్యాప్రభావో దృశ్యతామ్. కృచ్ఛ్రః పరగ్రామో గన్తుమ్" ఇతి. తతః ద్వారాపోహమన్త్రేణ ద్వారాణ్యపోహ్య "ప్రవిశ్యతామ్" ఇతి బ్రూయుః. అన్తర్ధానమన్త్రేణ జాగ్రతామారక్షిణాం మధ్యేన మాణవానతిక్రామయేయుః. ప్రస్వాపనమన్త్రేణ ప్రస్వాపయిత్వా రక్షిణఃశయ్యాభిః మాణవైః సంచారయేయుః. సంవననమన్త్రేణ భార్యావ్యఞ్జనాః పరేషాం మాణవైః సంమోదయేయుః.

వ్యా. 1. సత్రుల ప్రయోగం తరవాత మంత్రసిద్ధుల వేషంలో ఉన్న గూఢచారులు చోరాది దుష్టులను వాళ్లకు ఇష్టమైన క్షుద్రవిద్యలచేత లోభపెట్టాలి. నిద్రను కలిగించే మంత్రాల చేత, అంతర్ధాన మంత్రాలచేత, ద్వారాలు తెరిపించే మంత్రాలచేత దొంగలను, వశీకరణ మంత్రాల చేత పర భార్యాసక్తులను లోభపెట్టాలి.



2. ఉత్సాహం పెరిగిన అలాంటి మానవుల పెద్ద సంఘాన్ని రాత్రి వెంటబెట్టుకొని, ఒక గ్రామానికి వెడదామని చెప్పి ముందుగానే సంకేతాలు ఇవ్వబడిన స్త్రీపురుషులు గల (అనగా ఈ ిధంగా కొంతమందిని తీసికొని వస్తాం, ీరు మేం చెప్పిన ిధంగా ప్రవర్తించబడి అని ముందుగానే ఆ గ్రామంలోని స్త్రీపురుషులకు చెప్పి) మరొక గ్రామానికి తీసికొని వెళ్లి "మనం ముందు అనుకున్న గ్రామంలో ప్రవేశించడం కష్టం; మా ిద్యల ప్రభావం ఇక్కడనే చూడండి" అని చెప్పి ద్వారాలు తెరిచే మంత్రం చది ద్వారాలు తెరిపించి "లోపలికి ప్రవేశించండి" అని చెప్పాలి. అంతర్ధానమంత్రం చది ద్వారాలు తెరిపించి "లోపలికి ప్రవేశించండి" అని చెప్పాలి.

అంతర్ధానమంత్రం చది రక్షకభటులు మెలకువగా ఉండగానే వాళ్ల మధ్యనుంచి మాణవుల్ని ముందుకు తీసికొని వెళ్లాలి. నిద్రింపచేసే మంత్రంచేత రక్షకభటులను నిద్రిస్తున్నట్లు చేసి వాళ్ల శయనాల ీదుగా మాణవులను నడిపించాలి. వశీకరణమంత్రంచేత పరభార్యల వేషాలలో ఉన్న ముందే మాట్లాడి ఉంచిన వనితలను ఆ మాణవులతో కలిసి ఆనందించేటట్లు చెయ్యాలి.

మూ. 1. ఉపలబ్ధ ిద్యాప్రభావానాం పురశ్చరణాద్యాదిశేయుః అభిజ్ఞానార్థమ్.

2. కృతలక్షణద్రవ్యేషు వా వేశ్మసు కర్మ కారయేయుః. అనుప్ర ిష్టాన్వా ఏకత్ర గ్రాహయేయుః

3. కృతలక్షణద్రవ్యక్రయ ిక్రయాధానేషు యోగసురామత్తాన్ వా గ్రాహయేయుః. గృహీతాన్ పూర్వాపదానసహాయాననుయుఞ్జీత.

4. పురణచోరవ్యఞ్జనా వా చోరాననుప్ర ిష్టాః తథైవ కర్మ కారయేయుః గ్రాహయేయుశ్చ.

5. గృహీతాన్ సమాహర్తా పౌరజానపదానాం దర్శయేత్ - చోరగ్రహణీం ిద్యామధీతే రాజా; తస్యోపదేశాదిమే చోరా గృహీతాః; భూయశ్చ గ్రహీష్యా ిు. వారయితవ్యో వః స్వజనః పాపాచారః ఇతి.

వ్యా. 1. తమ ిద్యాప్రభావం ీద వాళ్లకు నమ్మకం కుదిరిన తరవాత, వాళ్లని గుర్తించడానికి ీలుగా ఉండడానికి, మంత్ర పునశ్చరణం మొదలైన ిషయాలు వాళ్లకి ఉపదేశించాలి.

2. వస్తువులకు గుర్తులు పెట్టిన ఇళ్లల్లో వాళ్లచేత దొంగతనం చేయించాలి. లేదా వాళ్లందరూ ఒక ఇంట్లో ప్రవేశించగానే వాళ్లని పట్టించాలి.

3. గుర్తులున్న వస్తువులను కొనడం, అమ్మడం, తాకట్టు పెట్టడం - ఈ పనులు జరుగుతున్నప్పుడు మందులచేత సురచేత మత్తులో ఉన్నవాళ్లను పట్టించాలి. అలా పట్టుబడ్డవాళ్లని వాళ్లు అంతకు ముందు చేసిన పనులను గూర్చి, వాళ్లకు సహాయపడ్డవాళ్లను గూర్చి ప్రశ్నించాలి.

4. లేదా కొందరు గూఢచారులు పాత దొంగతనం నేరస్తుల వేషాలతో దొంగలలో చేరి పైన చెప్పిన ిధంగా వాళ్లచేత దొంగతనం చేయించి పట్టించాలి.

5. అలా పట్టుబడ్డ దొంగలను సమాహర్త పౌరులకు జానపదులకు చూపించి -"రాజు దొంగలను పట్టే ిద్య నేర్చుకుంటున్నాడు. ఆయన చెప్పడంవల్లనే ఈ దొంగలు పట్టుబడ్డారు. ఇంకా పట్టుకుంటాను. ీరు ఇలాంటి పాపకృత్యాలు చేసే ీవాళ్లను నివారించండి" అని చెప్పాలి.


మూ. 1. యం చాత్ర ఉపసర్పోపదేశేన శమ్యాప్రతోదాదీనామపహర్తారం జానీయాత్ తమేషాం ప్రత్యాదిశేత్ - "ఏష రాజ్ఞః ప్రభావః" ఇతి.

2. పురాణచోరగోపాలవ్యాధశ్వగణినశ్చ వనచోరాటంకాననుప్రంష్టాః ప్రభూతకూటహిరణ్యకుప్యభాణ్డేషు సార్థవ్రజగ్రామేషు ఏనాన్ అభియోజయేయుః. అభియోగే గూఢబలైర్ఘాతయేయుః, మదనరసయుక్తేన వా పథ్యాదనేన. అనుగృహీతలోప్త్రభారాన్ ఆయతగతపరిశ్రాన్తాన్ ప్రస్వపతః ప్రహవణేషు యోగసురామత్తాన్ వా గ్రాహయేయుః.

3.శ్లో. పూర్వవచ్చ గృహీత్వైనాన్ సమాహర్తా ప్రరూపయేత్,
సర్వజ్ఞఖ్యాపనం రాజ్ఞః కారయన్ రాష్ట్రవాసిషు.

ఇతి కౌటిలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే పఞ్చమోఽధ్యాయః సిద్ధవ్యఞ్జనైః మాణవప్రకాశనమ్, ఆదితః త్ర్యశీతితమః.

233



వ్యా. 1. కాడిసీల, కొరడా మొదలైన చిన్న చిన్న వస్తువులను అపహరించినవానిని గూర్చి గూఢచారుల ద్వారా తెలిసినప్పుడు వానిని పౌరజానపదుల ముందు నిలబెట్టి "ఇదే రాజుగారి ప్రభావం" అని వాళ్లకి చెప్పాలి.

2. ప్రస్తుతం రాజసేవలో ఉన్న పాత దొంగలు, గోపాలకులు, బోయవాళ్లు, కుక్కలు పెంచేవాళ్లు. వనంలో దొంగతనాలు చేసేవాళ్లల్లోను, అటంకులలోను కలిసిపోయి వాళ్లచేత నకిలీ బంగారం, వన్య వస్తు సంపద అధికంగా ఉన్న వర్తకుల గుంపులను, గొల్లపల్లెలను, గ్రామాలను దోచుకొనేటట్లు చెయ్యాలి.

వాళ్లు దోచుకుంటున్న సమయంలో రహస్య సేనలచేత వాళ్లని చంపించాలి. లేదా ిషరసం కలిపిన మార్గమధ్యలో తినే ఆహారంచేత చంపించాలి. బరువైన దోచుకొన్న వస్తువులను మోసుకుంటూ వచ్చి దూరప్రయాణంచేత అలసిపోయి నిద్రిస్తున్నప్పుడు, లేదా ఆనందంతో జరుపుకునే మద్యపానోత్సవాలలో మందు కలిపిన సుర త్రాగిన మత్తులో ఉన్నప్పుడు వాళ్లను పట్టించాలి.

3. సమాహర్త ీళ్లందరినీ పట్టించి రాష్ట్రంలో నిింసించేవాళ్లముందు "రాజుకు తెలియని దంటూ లేదు" అని వెనుక చెప్పినట్లు నిరూపించాలి.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే నాల్గవ అధికరణంలో "మంత్రసిద్ధుల వేషాలలో ఉన్నవాళ్లచేత దుష్టులను పట్టించడం" అనే పంచమాధ్యాయం, ప్రారంభంనుంచి ఎనభైరెండవ అధ్యాయం సమాప్తం.


అథ షష్ఠోऽధ్యాయః
ఏకాశీతితమం ప్రకరణమ్ - శఙ్కారూపకర్మాభిగ్రహః.
(శంకించడం చేత, దొంగిలించిన వస్తువులు దగ్గరుండడంచేత, దొంగతనం చేశాడనే సూచనలచేత దొంగలను పట్టడం)

మూ. 1. సిద్ధప్రయోగాదూర్ధ్వం శఙ్కారూపకర్మాభిగ్రహః.

2. క్షీణాదాయకుటుమ్బమ్, అల్పనిర్వేశమ్, విపరీతదేశజాతిగోత్రనామ కర్మాపదేశమ్, ప్రచ్ఛన్నవృత్తికర్మాణమ్, మాంససురాభక్ష్యభోజనగన్ధమాల్యవస్త్ర విభూషణేషు ప్రసక్తమ్, అతివ్యయకర్తారామ్, పుంశ్చలీద్యూతశౌణ్డికేషు ప్రసక్తమ్, అభీక్ష్ణప్రవాసినమ్, అవిజ్ఞాతస్థానగమనమ్, ఏకాన్తారణ్యనిష్కుటవికాలచారిణమ్, ప్రచ్ఛన్నే సామిషే వా దేశే బహుమన్త్రసంనిపాతం, సద్యఃక్షతవ్రణానాం గూఢప్రతికారయితారం అన్తర్గృహనిత్యమ్, అభ్యధిగన్తారమ్, కాన్తాపరం, పరపరిగ్రహాణాం, పరస్త్రీద్రవ్యవేశ్మనామభీక్ష్ణప్రష్టారం, కుత్సితకర్మశస్త్రోపకరణ సంసర్గం, విరాత్రే ఛన్నకుడ్యచ్ఛాయాసంచారిణమ్, విరూపద్రవ్యాణామ్ అదేశకాలవిక్రేతారం, జాతవైరాశయం, హీనకర్మజాతిం, విగూహ్యమాన రూపమ్, లిఙ్గేన అలిఙ్గినం లిఙ్గినం వా భిన్నాచారం పూర్వకృతాపదానం, స్వకర్మభిరపదిష్టం, నాగరికమహామాత్రదర్శనే గూహమానమ్, అపసరన్తమ్, అనుచ్ఛ్వాసోపవేశినమ్, ఆవిగ్నం, శుష్కభిన్నస్వరముఖవర్ణం, శస్త్రహస్త మనుష్యసంపాతత్రాసినం, హింస్రస్తేననిధినిక్షేపాపహారపర ప్రయోగ గూఢాజీవినామ్ అన్యతమం శఙ్కేత ఇతి శఙ్కాభిగ్రహః.

వ్యా. 1. మంత్రసిద్ధుల ప్రయోగం తరవాత శంకించడంచేత నిగ్రహం, దొంగిలించిన వస్తువులు ఉండడంచేత నిగ్రహించడం, దొంగతనం చేస్తూండగా చూడడంచేత నిగ్రహించడమూ చెప్పబడుతున్నాయి.

2. వారసత్వంగా వచ్చిన ఆదాయమూ, కుటుంబ ఆదాయమూ తగ్గిపోయినవానినీ, తిండికి బట్టకీ సరిపడని జీతం కలవానినీ, తన దేశ-జాతి-గోత్రాల, పేరు, తను చేసే పనీ వీటి విషయంలో అసత్యాలు పలికేవానిని, రహస్యమైన వృత్తి, పనులు చేసేవానిని, మాంసం, మద్యం, తినుబండారాలు, భోజనాలు, సుగంధద్రవ్యాలు, మాలలు, వస్త్రాలు, అలంకారాలు వీటియందు అత్యాసక్తి కలవానిని, ఎక్కువ ధనం ఖర్చుపెడుతున్నవానిని, జారిణీస్త్రీలతోను, జూదం ఆడేవాళ్లతోను, మద్యపానాసక్తులతోను ఎక్కువగా సంబంధం ఉన్నవానిని, ఎక్కువగా ప్రవాసాలకి వెడుతూండేవానిని, ఎక్కడుంటాడో ఎక్కడికి వెడుతుంటాడో తెలియనివానిని, జనశూన్య ప్రదేశాలలోను, అరణ్యాలలోను, గృహోద్యానాలలోను సమయం కాని సమయంలో సంచరిస్తూ ఉండేవానిని, రహస్య ప్రదేశాలలో గాని, సామిషమైన అనగా ఎక్కడ దొంగతనం మొదలైనవి చేస్తే ధనాదికం దొరుకుతుందో అలాంటి ధనికగృహాదుల దగ్గరకు మాటిమాటికీ వెడుతూ సాటివాళ్లతో మంతనాలు జరిపేవానినీ, కొత్తగా తగిలిన దెబ్బలకీ గాయాలకీ రహస్యంగా చికిత్స చేయించుకొనేవానిని, నిత్యమూ ఇంటిలోనే ఉండేవానిని, ఇతరులకు హటాత్తుగా ఎదురువెళ్లేవానిని, స్త్రీలోలునీ, ఇతరుల ఆస్తులను గూర్చి, పరుల స్త్రీలను గూర్చి, ద్రవ్యాలను గూర్చి, ఇళ్లను గూర్చీ, పేర్లను గూర్చీ ఎక్కువగా చుట్టుప్రక్కలవాళ్లను ప్రశ్నించేవానిని, నింద్యమైన పనులు చేయడానికి ఉపయోగించే ఆయుధాలు సాధనాలు దగ్గర ఉన్నవానిని, అర్ధరాత్రియందు నక్కుతూ నక్కుతూ గోడల నీడల వెంట నడిచేవానిని, తన ఆకారాన్ని కప్పుకొనేవానిని అనగా మారువేషాలతో తిరిగేవానిని, సన్న్యాసి కాకపోయినా సన్న్యాసివేషంలో ఉన్నవానిని, సన్న్యాసి అయి ఉండి సన్యాసి ఆచారానికి భిన్నంగా ప్రవర్తించే వానిని, పూర్వం చౌర్యాదులు చేసినవానిని, తాను ముందు చేసిన పరభార్యాపహరణం వంటి పనులచేత ప్రసిద్ధి చెందినవానినీ, నాగరికుణ్ణి మహామాత్రుణ్ణి చూడగానే దాగికొనేవానిని, అక్కడినుంచి దూరంగా వెళ్లిపోయేవానిని, (వాళ్లఎదుట) ఊపిరి బిగపట్టి కూర్చుండేవానిని, కంగారు పడుతున్నవానిని, ముఖం ఎండిపోయి స్వరం మారిపోయినవానిని, ఆయుధాలు చేతిలో ఉన్న మనుష్యుల రాకను చూడగానే భయపడేవానిని - ఘాతకునిగానో (హత్య చేసిన వాడు) దొంగగానో, నిధినిక్షేపాలు అపహరించినవానినిగానో, శత్రువులు పంపగా వచ్చినవానినిగానో, గూఢమైన వృత్తి కలవానినిగానో శంకించాలి. ఇది శంకాభిగ్రహానికి సంబంధించిన విషయం.



మూ. 1. రూపాభిగ్రహస్తు - నష్టాపహృతమిద్యమానం తజ్జాతవ్యవహారిషు నివేదయేత్. తచ్చేన్నివేదితమాసాద్య ప్రచ్ఛాదయేయుః సాచివ్యకరదోష మాప్నుయుః. అజానన్తోఽస్య ద్రవ్యస్యాతిసర్గేణ ముచ్యేరన్. న చానివేద్య సంస్థాధ్యక్షస్య పురాణభాణ్డానామాధానం ిక్రయం వా కుర్యుః.

2. తచ్చేన్నివేదితమాసాద్యేత రూపాభిగృహీతమాగమం పృచ్ఛేత్ - "కుతస్తే లబ్ధమ్" ఇతి. స చేత్ బ్రూయాత్ - "దాయాద్యాదవాప్తమముష్మాల్లబ్ధమ్, క్రీతమ్, కారితమాధిప్రచ్ఛన్నమ్, అయమస్య దేశఃకాలశ్చోపసంప్రాప్తః, అయమస్యార్ఘః, ప్రమాణం, లక్షణం, మూల్యం చ" ఇతి తస్యాగమసమాధౌ ముచ్యేత.

3. నాష్టికశ్చేత్ తదేవ ప్రతిసన్దధ్యాత్, యస్య పూర్వో దీర్ఘశ్చ పరిభోగః శుచిర్వా దేశః తస్య ద్రవ్యమితి ిద్యాత్. చతుష్పదద్విపదానామపి హి రూపలిఙ్గసామాన్యం భవతి, కిమఙ్గ పునః ఏకయోనిద్రవ్యకర్తృప్రసూతానాం కుప్యాభరణభాణ్డానామ్ ఇతి.

వ్యా. 1. రూపాభిగ్రహం ఎట్లనగా - నష్టం అవడంచేత గాని, అపహరించబడి గాని

కనబడకుండా పోయిన వస్తువును గూర్చి, అలాంటి వస్తువులతో వ్యవహరించేవాళ్లకి తెలియపర్చాలి. అలా తెలిపిన వస్తువు తమ దగ్గరకు వచ్చినా కూడ రాలేదని వాళ్లు కప్పిపుచ్చినట్లయితే దొంగతనానికి సహాయపడ్డ అపరాధం చేసినవాళ్లవుతారు. అది దొంగ వస్తువని తెలియక తీసికొన్నవాళ్లు దానిని తిరిగి ఇచ్చివేస్తే నిరపరాధులు అవుతారు. సంస్థాధ్యక్షునికి తెలపకుండా వాళ్లు పాతవస్తువులను తాకట్టు పెట్టడంగాని, అమ్మడంగాని చేయగూడదు.

2. వాళ్లకి తెలియపరచిన ఆ వస్తువు (పోయిన వస్తువు) దొరికినట్లయితే సంస్థాధ్యక్షుడు ఆ వస్తువుతో పట్టుబడినవానిని - "ఇది నీకెక్కడినుంచి వచ్చినది?" అని అడగాలి.

"నాకు ఆస్తి పంపకంలో లభించింది; ఫలానావాని నుండి లభించింది. నేను కొన్నాను, నేను చేయించాను; ఇంత కాలం ఇది తాకట్టులో ఉండడంచేత బైటకు రాలేదు. ఇప్పుడు ఇది రావడానికి తగిన ఈ దేశం, ఈ కాలం వచ్చాయి. దీని ఖరీదు ఇంత; తూకం ఇంత; ఇది దీని గుర్తు; నేను దీని కిచ్చిన మూల్యం ఇంత" అని అతడు చెప్పగా ఆ వస్తువు ఆతని దగ్గర ఉండడం యుక్తమే అని తోచితే వానిని ిడిచివేయవచ్చును.

3. నాష్టికుడు (వస్తువు పోయిందని అభియోగం చేసినవాడు) కూడ అవే గుర్తులు చెపితే ఆ ఇద్దరిలో ఆ వస్తువును, ఎవడు చాల కాలం అనుభించి ఉన్నాడో, ఎవని సాక్షి(దేశం) నమ్మదగినవాడో, ఆ ద్రవ్యం ఆతనిది అని నిర్ణయించాలి. చతుష్పాజ్జంతువులలోను, మనుష్యులలోను కూడా రూపాలు, గుర్తులు ఒకే ిధంగా ఉంటాయి. అలాంటప్పుడు ఒకే రకమైన సరుకుతో ఒకే వ్యక్తి తయారుచేసిన అరణ్యవస్తువులు, అభరణాదులు ఒకే ిధంగా ఉంటాయనగా దీనిలో అసంభావ్యం ఏముంది? (అందుచేత ఇద్దరు వ్యక్తులు ఒకే ిధమైన గుర్తులు చెప్పడానికి అవకాశం లేకపోలేదు అని అర్థం).

మూ. 1. స చేద్బ్రూయాత్ - యాచితకమ్ అవక్రీతమ్, ఆపాతికం, నిక్షేపమ్, ఉపనిధిం, వైయాపృత్యభర్మ వా అముష్య ఇతి తస్య అపసారప్రతి సంధానేన ముచ్యేత.


2. నైవమ్ ఇత్యపసారో వా బ్రూయాత్. రూపాభిగృహీతః పరస్య దానకారణమాత్మనః ప్రీతిగ్రహకారణమ్ ఉపలిఙ్గనం వా దాయకదాపకని బన్ధకప్రతిగ్రాహకోపదేష్టృభిః ఉపశ్రోతృభిర్వా ప్రతిసమానయేత్.

3. ఉజ్ఝితప్రనష్టనిష్పతితోపలబ్ధస్య దేశకాలలాభోపలిఙ్గనేన శుద్ధిః అశుద్ధస్తచ్చ తావచ్చ దణ్డం దద్యాత్. అన్యథా స్తేయదణ్డం భజేత ఇతి రూపాభిగ్రహః.

వ్యా. 1. "ఈ వస్తువు ఫలానా వారిది, నేను ఎరువు తీసుకొన్నాను, అద్దెకు తీసుకున్నాను, తాకట్టు పెట్టబడింది; దాచడానికి ఇవ్వబడింది. నా దగ్గర ఉంచబడింది. లేదా క్రయ ్రయాది వ్యాపారం కోసం ఇవ్వబడింది" అని తన ఆ వస్తువు దగ్గర ఉంచుకొన్నవాడు చెప్పినట్లయితే ఆతడు చెప్పిన ిధంగా వచ్చినదా కాదా అని అపసరుని మాటలను పట్టి పరీక్షించి అది యుక్తమే అని తోచినచో వానిని వదిలివేయవచ్చును. (అపసరుడు అనగా పట్టుబడ్డవాని మంచి చెడ్డలను గూర్చి చెప్పేవాడు).

2. అపసరుడు "అతడు చెప్పినది నిజం కాదు" అని అన్నట్లయితే, వస్తువుతో పట్టుబడ్డవాడు, ఇతరుడు ఆ వస్తువును తనకు ఎందుకు ఇచ్చినాడో తాను ఎందుకు తీసుకున్నాడో తగిన గుర్తులు చెప్పాలి, తాను చెప్పినది సత్యమేనని ఇచ్చినవానిచేత, ఇప్పించినవానిచేత, పత్రం వ్రాసినవానిచేత, తీసుకొన్నవానిచేత, వ్రాతగాడు వ్రాయగా ఇలా వ్రాయాలి అని చెప్పినవానిచేత, సాక్షులచేత రుజువు చేయించాలి.

235



3. మరచి పారవేసికొన్న వస్త్రాభరణాదికాన్ని, మందలోనుంచి బైటకు పోయిన పశువులు మొదలైనవాటిని, పారిపోయిన దాసాదుల్ని అం ఏ దేశంలో, ఏ కాలంలో లభించాయో తగిన గుర్తులు చెప్పి శుద్ధి (అభియోగంనుంచి ిముక్తి) పొందాలి. అశుద్ధుడైతే ఆ వస్తువును తిరిగి ఇచ్చివేసి దాని ఖరీదును దండంగా చెల్లించాలి. అట్లు కాకపోతే దొంగతనం చేసిన దండాన్ని పొందాలి. ఇది రూపాభిగ్రహం (దొంగసొత్తుతో పట్టుబడడం).

మూ. 1. కర్మాభిగ్రహస్తు - ముషితవేశ్మనః ప్రవేశనిష్క్రమణమద్వారేణ, ద్వారస్య సంధినా బీజేన వా వేధమ్, ఉత్తమాగారస్య జాలవాతాయననీవ్రవేధమ్, ఆరోహణావతరణే చ కుడ్యస్యవేధమ్, ఉపఖననం వా గూఢద్రవ్యనిక్షేపగ్రహణోపాయమ్ ఉపదేశోపలభ్యమ్, అభ్యన్తరచ్ఛేదోత్కరపరిమర్దోపకరణమ్ అభ్యన్తరకృతం ిద్యాత్. ిపర్యయే బాహ్యకృతమ్; ఉభయతః ఉభయకృతమ్.

2. అభ్యన్తరకృతే వా పురుషమాసన్నం వ్యసనినం క్రూరసహాయం తస్కరోపకరణసంసర్గం, స్త్రియం వా దరిద్రకులా మన్యప్రసక్తాం, పరిచారకజనం వా తద్విధాచార మతిస్వప్నం నిద్రాక్రాన్తమ్, ఆధిక్లాన్తమ్, ఆ ిగ్నం, శుష్కభిన్న స్వరముఖవర్ణమ్, అనవస్థితమ్, అతిప్రలాపినమ్, ఉచ్చా రోహణసంరబ్ధగాత్రం, ిలూననిఘృష్టభిన్నపాటితశరీరవస్త్రం, జాతకిణసంరబ్ధగాత్రం, ిలూననిఘృష్టభిన్నపాటిత శరీరవస్త్రం, జాతకిణసంరబ్ధహస్తపాదం, పాంసుపూర్ణకేశనఖం, ిలూనభుగ్నకేశనఖం వా, సమ్యక్ స్నాతానులిప్తం, తైలప్రమృష్టగాత్రం, సద్యోధౌతహస్తపాదం వా పాంసుపిచ్ఛిలేషు తుల్య పాదపద నిక్షేపం, ప్రవేశనిష్కసనయోర్వా తుల్యమాల్యమద్యగన్ధవస్త్రచ్ఛేద ిలేపన స్వేదం పరీక్షేత. చోరం పారదారికం వా ిద్యాత్.

వ్యా. 1. చేసిన పనిని పట్టి నిర్బంధించడం ఎట్లనగా - (ఇంట్లోనివాళ్ళు చేసినది, పై వాళ్లు చేసినది, ఇద్దరూ కలిసి చేసినది అని దొంగతనం మూడు ిధాలు. ఇంట్లోని వాళ్లు (ఆనూ పానూ తెలిసినవాళ్లు) చేసినదానికి గుర్తులు

చెపుతున్నాడు- దొంగతనం చేసిన ఇంట్లోకి ద్వారం నుంచి కాకుండా మరొక ◌ిధంగా ప్రవేశించడం (కాంగ్లే), వెనుకటి ద్వారం నుంచి ప్రవేశించడం (గ.శా), ద్వారం సంధుల్ని గాని, గడియలు గాని పగలు కొట్టడం, మేడ◌ీద జాలీని గాని, కిటికీ గాని, చూరు గాని ◌ిరగగొట్టడం ఎక్కడానికీ దిగడానికీ గోడకు రంధ్రాలు కొట్టడం, గోడలలోను, భూ◌ిలోను దాచిన ధనం అపహరించడంకొరకు, చెపితేనే కాని తెలియని వాటి ప్రక్కల త్రవ్వడం, లోపల తవ్వడంవల్ల వచ్చే మట్టి మొదలైన◌ి, తవ్వడానికి పగలకొట్టడానికి ఉపయోగించే సాధనాలు దొరకడం - ఇలాంటి వన్నీ ఉంటే ఇంటి దొంగ దొంగతనం చేసినట్లు గ్రహించాలి. దీనికి భిన్నంగా ఉంటే బైట దొంగ దొంగతనం చేసినట్లు, రెండు ◌ిధాలైన గుర్తులూ కనబడితే ఇద్దరూ చేసినట్లూ గ్రహించాలి.

2. ఇంటివాడే దొంగతనం చేసినట్లయితే దుర్వ్యసనాలున్నవాడు, క్రూరులతో స్నేహం చేసేవాడు, దొంగల సాధనాలు ఉన్నవాడు అయిన దగ్గర పురుషుణ్ణి గాని, దారిద్ర్యంతో బాధ పడుతూన్న కుటుంబంనుంచి వచ్చిన లేదా ఇతర పురుషాసక్తురాలైన దగ్గరి స్త్రీని గాని పరీక్షించాలి. అలాంటివాళ్లైన పరిచారకులను, ఎక్కువ నిద్రపోతూన్నవానిని, నిద్రలేక అలసిపోయినవానిని, దిగులుతో ఉన్నవానిని, ఎండిన స్వరం మారిపోయిన ముఖవర్ణం కలవానిని, నిలకడలేనివానిని, ఎక్కువగా మాటలాడేవానిని, పైకి ఎక్కడంచేత ఆయాసపడుతూన్న శరీరం కలవానిని, నలిగిన, రాసికొనిపోయిన, దెబ్బతగిలిన, చీరుకొనిపోయిన శరీరమూ వస్త్రాలు కలవానిని, కాయలు కాచిన ఎక్కువగా కదిలిపోతూన్న- ట్లున్న చేతులు పాదాలు కలవానిని, బాగా స్నానం చేసి సుగంధద్రవ్యాలు శరీరానికి పూసికొన్నవానిని, శరీరానికి తైలం రాసుకొన్నవానిని, అప్పుడే చేతులూ కాళ్లూ కడిగికొన్నవానిని, బూడిద కప్పిన నేల◌ీద తన పాదాలతో సమానమైన అడుగుల ఆనవాళ్లు ఉన్న వానిని, ప్రవేశించినచోట బైటకు వెళ్లిన చోట ఒకే ◌ిధమైన పుష్పమాలలు, మద్యగంధం, వస్త్రఖండాలు, ◌ిలేపనాలు, చెమటా కలవానిని పరీక్షించాలి. అలాంటివాడు దొంగ లేదా పర భార్యాసక్తుడు అని గ్రహించాలి.

శ్లో. సగోపస్థానికో బాహ్యం ప్రదేష్టా చోరమార్గణమ్,
కుర్యాన్నాగరికశ్చాన్తదుర్గే నిర్దిష్టహేతుభిః.
ఇతి కౌటలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే షష్ఠోఽధ్యాయః
శఙ్కారూపకర్మాభిగ్రహః, ఆదితస్త్యశీతితమః.

వ్యా. ప్రదేష్ట (కంటకశోధనాధికారి) గోపునితోను (ఐదు కుటుంబాలను, పది కుటుంబాలను రక్షించే అధికారితోను), స్థానికునితోను (దుర్గాన్ని జనపదంలో నాల్గవ భాగాన్ని రక్షించే అధికారితోను) కలిసి, పైన చెప్పిన గుర్తులను పట్టి చోరులను వెదకాలి. నాగరికుడు పై గుర్తులను పట్టి దుర్గం లోపల దొంగలను వెదకి పట్టాలి.

"బాలానందిని" అను కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే చతుర్థాధికరణంలో శంకారూపకర్మాభిగ్రహం అనే ఆరవ అధ్యాయం సమాప్తం, ప్రారంభంనుంచి ఎనభైమూడవ అధ్యాయం సమాప్తం.



అథ షష్ఠోఽధ్యాయః
ద్వ్యశీతితమం ప్రకరణమ్ - ఆశుమృతకపరీక్షా
(ఆకస్మిక మరణం పొందితే పరీక్ష)

మూ. 1. తైలాభ్యక్తమాశుమృతకం పరీక్షేత.

2. నిష్కీర్ణమూత్రపురీషం వాతపూర్ణకోష్ఠత్వక్కం, శూనపాదపాణిమ్, ఉన్మీలితాక్షం సవ్యఞ్జనకణ్ఠం పీడననిరుద్ధోచ్ఛ్వాసహతం ◌ిద్యాత్.

3. తమేవ సంకుతబాహుసక్థిముద్బన్ధనహతం ◌ిద్యాత్.

4. శూనపాణిపాదోదరమ్, అపగతాక్షమ్, ఉద్వృత్తనాభిమ్ అవరోహితం ◌ద్యాత్.

5. నిస్తబ్ధగుదాక్షం, సన్దష్టజిహ్వమ్, ఆధ్మాతోదరమ్ ఉదకహతం ◌ద్యాత్.

6. సంభగ్నస్ఫుటితగాత్రమ్ అవక్షిప్తం ◌ద్యాత్.

వ్యా. 1. అపుడే మరణించిన వానిని, వాని శరీరానికి తైలం పూసి పరీక్షించాలి.

2. మూత్ర పురీషాలు ◌డిచినవాడు, గాలితో నిండిన పొట్ట, చర్మం కలవాడు, పాదాలు చేతులు వాచినవాడు, కళ్లు తేలేసినవాడు, కంఠం◌ద గుర్తులున్నవాడు, కంఠం నులి◌వేసి చంపబడినట్లుగా గ్రహించాలి.

3. అవే లక్షణాలు ఉంటూ చేతులూ తొడలూ వంకర తిరిగితే అతడు ఉరి పోసికొనడంచేత చంపబడ్డాడని గ్రహించాలి.

4. చేతులూ పాదాలూ పొట్టా వాచి, కళ్లు లోతుకు పోయి, బొడ్డు పైకి వచ్చినవాడు శూలం◌ద ఎక్కించి చంపబడ్డాడని తెలుసుకోవాలి.

5. గుద స్థానం, కళ్లు మూసికొనిపోయి, నాలుక కరచుకొని, పొట్ట ఉబ్బి ఉన్నవాడు నీటిలో మునిగి మరణించినాడని గ్రహించాలి.

6. రక్తంతో తడిసి ◌రిగి బ్రద్దలైన శరీరం కలవాడు కఱ్ఱలచేత గాని, కొరడాలచేత గాని కొట్టి చంపబడ్డాడని గ్రహించాలి.

7. ◌రిగి చిట్లిన శరీరం కలవాడు పైనుంచి క్రిందికి పడద్రోయబడినాడని గ్రహించాలి.

మూ. 1. శ్యావపాణిపాదదన్తనఖం శిథిలమాంసరోమచర్మాణం ఫేనోపదిగ్ధముఖం ◌షహతం ◌ద్యాత్.

2. తమేవ సశోణితదంశం సర్పకీటహతం ◌ద్యాత్.

3. ◌క్షిప్తవస్త్రగాత్రమ్, అతివాన్త◌రిక్తం మదనయోగహతం ◌ద్యాత్.

4. అతో◌న్యతమేన కారణేన హతం హత్వా వా దణ్డభయాదుద్బన్ధ నికృత్తకణ్ఠం ◌ద్యాత్.

5. ◌షహతస్య భోజనశేషం వయోభిః పరీక్షేత. హృదయాదుద్ధృత్య అగ్నౌ ప్రక్షిప్తం చిటచిటాయదిన్ద్రధనుర్వర్ణం ◌షయుక్తం ◌ద్యాత్. దగ్ధస్య హృదయమదగ్ధం దృష్ట్వా వా.

6. తస్య పరిచారకజనం వాగ్దణ్డపాడుష్యాతిలబ్ధం మార్గేత దుఃఖోప హతమన్యప్రసక్తం వా స్త్రీజనం, దాయనివృత్తిస్త్రీజనాభిమన్తారం వా బన్ధుమ్, తదేవ హతోద్బద్ధస్య పరీక్షేత.

వ్యా. 1. చేతులు, పాదాలు, దంతాలు, గోళ్లు నీలిరంగుగా ఉండి, మాంసం, రోమాలు, చర్మ శిథిలంగా ఉండి ముఖం నురుగుచేత పూయబడి ఉన్నట్లయితే ◌షంచేత చంపబడ్డాడని గ్రహించాలి.

2. అవే లక్షణాలుండి రక్తంతో కూడిన కాటు ఉన్నవానిని సర్పంచేత గాని, పురుగుచేత గాని చంపబడినవానినిగా తెలుసుకోవాలి.

3. వస్త్రాలు అవయవాలు అటూ ఇటూ పడి ఉండి వాంతులు ిరేచనాలు ఎక్కువగా వెళ్లినవాడు మత్తు కలిగించే రసాయనం ఇచ్చి చంపబడినాడని గ్రహించాలి.

4. పైన చెప్పిన కారణాలలో ఏదో ఒక కారణంచేత మరణించాడనీ లేదా ఎవరో చంపివేసి దండన భయంవల్ల ఉరితీసి కంఠం ఛేదించారనీ తెలుసుకోవాలి.

5. ిషం చేత చంపబడినవాడు తినగా ిగిలిన అన్నాన్ని పక్షులకు వేసి పరీక్షించాలి. గుండెనుంచి చిన్న ముక్కతీసి నిప్పులో పడవేసినప్పుడు అది చిటచిట చప్పుడు చేసినా, ఇంద్రధనస్సు రంగు గలది అయినా అది ిషంతో కూడినదని తెలుసుకోవాలి. లేదా శరీరం కాల్చినప్పుడు గుండె కాలకపోతే కూడా ిషంవల్ల మరణించినట్లు గ్రహించాలి.

6. మరణించినవాడు అంతకు ముందు ఏ పరిచారకుల్ని వాక్పారుష్యంచేత, దండపారుష్యంచేత పీడించి ఉంటాడో వాళ్లని పరీక్షించాలి. ఎక్కువ దుఃఖంతో పీడింపబడిన లేదా పరపు రుషాసక్తురాళ్లైన స్త్రీలను పరీక్షించాలి. ఇతడు చనిపోతే నాకు దాయం (ఆస్తి) వస్తుంది, లేదా నివృత్తి (జీవనాధారం) లభిస్తుంది, లేదా వాని స్త్రీలు లభిస్తారు అని ఎదురుచూచే బంధువును పరీక్షించాలి. చంపి తరవాత ఉరిదీసినవాని ిషయంలో కూడ ఇట్లే పరీక్షించాలి.

మూ. 1. స్వయముద్బద్ధస్య వా ిప్రకారమ్ అయుక్తం మార్గేత.

2. సర్వేషాం హి స్త్రీదాయాద్యదోషః, కర్మస్పర్ధా, ప్రతిపక్షద్వేషః, పణ్యసంస్థా, సమవాయో వా ివాదపదానామ్ అన్యతమం వా రోషస్థానమ్. రోషనిిత్తో ఘాతః.

3. స్వయమాదిష్టపురు షైర్వా చోరైరర్థనిిత్తం సాదృశ్యాదన్యవైరిభిర్వా హతస్య ఘాతమాసన్నేభ్యః పరీక్షేత. యేనాహూతః సహస్థితః ప్రస్థితో హతభూిమానీతో వా, త మనుయుఞ్జీత. యే చాస్య హతభూమావాసన్నదరాః తానేకైకశః పృచ్ఛేత్ - "కేనాయిహానీతః, హతో వా; కః సశస్త్రః సంగూహమానః ఉద్విగ్నో వా యుష్మాభిర్ద ష్ట ఇతి, తే యథా బ్రూయుస్తథానుయుఞ్జీత.

వ్యా. 1. స్వయంగా ఉరిపోసికొని చనిపోయినవాడు అలా చేయడానికి కారణమైన తీవ్రమైన పీడనం ఏిటో పరీక్షించాలి.

2. సాధారణంగా అందరికీ కూడా స్త్రీ నిిత్తమైన దోషమూ, ఆస్తులకు సంబంధించిన తగాదాలు, చేసే వృత్తుల ిషయంలో పోటీ, శత్రువుీద ద్వేషం, లేదా పణ్యస్థానాలలో (మార్కెట్లలో కలవడం) (కలిసి వ్యాపారం పెట్టడం) - ఇి ివాదాలు రావడానికి కారణాలవుతుంటాయి. కోపం కలగడానికి హేతువులుగా ఉంటాయి. ఆ రోషంవల్ల చంపడం జరుగుతుంది.



3. స్వయంగా చంపినా, మరొకరిని పురిగొల్పి చంపించినా, దొంగలు ధనంకోసం చంపినా, ఇతరుల శత్రువులు పోలికను బట్టి పొరబాటున చంపదలచినవానిని కాక మరొకనిని చంపినా, ఆ హత్యను గూర్చి దగ్గర ఉన్నవారినుండి పరీక్షించాలి.

చంపబడినవాడు ఎవనిచేత పిలవబడ్డాడు, ఎవనితో కూడా ఉన్నాడు, ఎవనితో కలిసి వెళ్లాడు, ఎవనిచేత చంపినస్థానానికి తీసికొని రాబడ్డాడు అనే ిషయం ఆ దగ్గరవాళ్లని ప్రశ్నించాలి.

వానిని చంపిన స్థానంలో ఎవళ్ళు ఆ చంపబడినవాని దగ్గర ఉన్నారో వాళ్లని ఒక్కొక్కనిని వేరు వేరుగా పిలిచి - "ఇతనిని ఇక్కడికి ఎవడు తీసికొనివచ్చాడు, ఎవడు చంపాడు, ఎవడు ఆయుధం చేతిలో పట్టుకొని దాగుతూ, కంగారుపడుతూ మీకు కనబడ్డాడు?" అని అడగాలి. వాళ్లు చెప్పినదాని ప్రకారం సోదా చెయ్యాలి.

శ్లో. అనాథస్య శరీరస్థముపభోగం పరిచ్ఛదమ,

వస్త్రం వేషం విభూషాం వా దృష్ట్వా తద్వ్యవహారిణః.

అనుయుఞ్జీత సంయోగం నివాసం వాసకారణమ్,

కర్మ చ వ్యవహారం చ తతో మార్గణమాచరేత్.

వ్యా. 1. నాథుడు లేని మృతశరీరంమీద ఉన్న మాలలు మొదలైన ఉపభోగాన్ని, గొడుగు చెప్పులు మొదలైన పరిచ్ఛదాన్ని, వస్త్రాన్ని, వేషాన్ని, అలంకారాలను చూచి ఆ వస్తువులతో వ్యవహరించేవాళ్లను (అలాంటివస్తువులు అమ్మేవాళ్లను) మరణించినవానితో వాళ్ల కున్న సంబంధాన్ని, అతని నివాసాన్ని, అక్కడ నివసించడానికి కారణాన్నీ, అతడు చేసే పనిని, ఇచ్చి పుచ్చుకోవడం మొదలైన వ్యవహారాన్నీ గూర్చి ప్రశ్నించాలి. తరవాత అన్వేషణం ప్రారంభించాలి.

శ్లో. రజ్జుశస్త్రవిషైర్వాపి కామక్రోధవశేన యః,

ఘాతయేత్ స్వయమాత్మానం స్త్రీ వా పాపేన మోహితా.

రజ్జునా రాజమార్గే తాం చణ్డాలేనాపకర్షయేత్,

న శ్మశానవిధిస్తేషాం న సమ్బన్ధిక్రియాస్తథా.

వ్యా. ఏ వ్యక్తి (స్త్రీ గాని పురుషుడు కాని) కామానికీ, క్రోధానికీ వశం అయిపోవడంచేత, మహాపాపం ఏదో చేయడంచేత, ఉరిత్రాడు, ఆయుధం, విషం ఉపయోగించి ఆత్మహత్య చేసుకుంటాడో (చేసుకుంటుందో) ఆ వ్యక్తిని త్రాడు కట్టి రాజమార్గం మీదుగా ఈడ్పించాలి. అలాంటివాళ్లకి శ్మశానంలో దహనం చేయకూడదు. బంధువు లెవరూ ప్రేతకార్యాలు చేయకూడదు.

శ్లో. బన్ధుస్తేషాం తు యః కుర్యాత్ ప్రేతకార్యక్రియావిధిమ్,

తద్గతిం స చరేత్పశ్చాత్ స్వజనాద్వా ప్రముచ్యతే.

వ్యా. వాళ్లకి ప్రేతకార్యాలు చేసే బంధువు కూడా అదే గతిని పొందాలి. లేదా వానిని ఇతర బంధువులు వెలివెయ్యాలి.

శ్లో. సంవత్సరేణ పతతి పతితేన సమాచరన్,

యాజనాధ్యాపనాద్యౌనాత్ తైశ్చాన్యోఽపి సమాచరన్.

ఇతి కౌటలీయార్థశాస్త్రే కణ్టకశోధనే చతుర్థాధికరణే సప్తమోఽధ్యాయః ఆశుమృతకపరీక్షా, ఆదితశ్చతురశీతితమః.
వ్యా. పతితునితో యాజనం (యజ్ఞం చేయించడం) అధ్యాపనం, వివాహసం బంధం మొదలైన సంబంధాలు పెట్టుకొన్నవాడు, ఒక సంవత్సరంపాటు సంబంధం పెట్టుకొన్నవాడు పతితుడౌతాడు. అలాంటివాళ్లతో (పతితునితో సంబంధం పెట్టుకొని పతితుడైనవానితో) సంబంధం పెట్టుకొన్నవాడు కూడ పతితుడౌతాడు.

"బాలానందిని" అనే కౌటిలీయార్థశాస్త్రాంధ్రవ్యాఖ్యానంలో కంటకశోధనం అనే నాల్గవ అధికరణంలో ఆశుమృతకపరీక్ష అనే ఏడవ అధ్యాయం, ప్రారంభంనుంచి ఎనభైనాల్గవ అధ్యాయం సమాప్తం..

## 238

### అథ అష్టమోऽధ్యాయః

త్య్రశీతితమం ప్రకరణమ్ - వాక్యకర్మానుయోగః

(ప్రశ్నించడంద్వారా, పీడించడంద్వారా పరీక్షించడం - Investigation through interrogation and torture)

మూ. 1. ముషితసంనిధౌ బాహ్యానామాభ్యన్తరాణాం చ సాక్షిణామభి శస్తస్య దేశజాతిగోత్రనామకర్మసారసహాయనివాసాననుయుఞ్జీత. తాంశ్చాపదేశైః ప్రతిసమానయేత్. తతః పూర్వస్యాహ్నః ప్రచారం రాత్రౌ నివాసం చ ఆగ్రహణాదితి అనుయుఞ్జీత; తస్యాపసారప్రతిసంధానే శుద్ధః స్యాత్. అన్యథా కర్మప్రాప్తః.

2. త్రిరాత్రాదూర్ధ్వమ్ అగ్రాహ్యః శఙ్కితకః, పృచ్ఛాభావాదన్యత్రోపకరణ దర్శనాత్.

3. అచోరం చోరఇత్యభివ్యాహరతః చోరసమో దణ్డః, చోరం ప్రచ్ఛాదయతశ్చ.

వ్యా. 1. ఎవని సొత్తు హరించబడినదో వాని దగ్గర (ఎదుట) కంటకశోధనాధికారి నిందితుని దేశం, జాతి, గోత్రం (కుటుంబం) పేరు, వృత్తి, బలం, సహాయులు, నివాసం - ఈ ిషయాలను గూర్చి బైటసాక్షులను, ఆంతర సాక్షులనూ ప్రశ్నించాలి. వాళ్లు చెప్పిన దేశాదులను ఉపపత్తులచేత (గ.శా.) ఇతరులు చెప్పిన వాటితో (కాంగ్లే) సరి చూచుకోవాలి. తరవాత ఆ పట్టుబడినవాడు వెనుకటి రోజున ఎక్కడ తిరిగాడో, పట్టుబడేవరకు రాత్రి ఎక్కడ ఉన్నాడో అడిగి తెలుసుకోవాలి. అతడు అపరాధం నుంచి ిముక్తుడవడానికి తగిన ప్రమాణాలు ఉంటే అతడు శుద్ధుడని నిశ్చయించాలి.

2. అపరాధిగా శంకించబడినవానిని మూడు రోజుల తరవాత నిగ్రహించకూడదు. ఎందువల్లననగా ప్రశ్నించడానికి ీలుండదు. అయితే దొంగతనం చేసిన సాధనాలు వానిదగ్గర ఉంటే మాత్రం నిగ్రహించవచ్చును.

3. దొంగ కానివానిని దొంగ అన్నవానికి దొంగకిచ్చే శిక్ష ిధించాలి. దొంగను దాచినవానికి కూడ అదే శిక్ష.

మూ. 1. చోరేణాభిశస్తో వైరద్వేషాభ్యామపదిష్టకః శుద్ధః స్యాత్. శుద్ధం పరివాసయతః పూర్వః సాహసదణ్డః.

2. శఙ్కానిష్పన్నమ్, ఉపకరణమన్త్రిసహాయరూపవైయాపృత్యకరాన్ నిష్పాదయేత్.

కర్మణశ్చ ప్రవేశాదానాంశిభాగైః ప్రతిసమానయేత్.

3. ఏతేషాం కారణానామ్ అనభిసంధానే ిప్రలపన్తమ్ అచోరం ిద్యాత్. దృశ్యతే హ్యచోరోऽపి చోరమార్గే యదృచ్ఛయా సన్నిపాతే చోరవేషశస్త్రభాణ్డసామాన్యేన గృహ్యమాణః, చోరభాణ్డస్యోపవాసేన వా, యథా హి మాణ్డవ్యః కర్మక్లేశభయాదచోరః "చోరోऽస్మి" ఇతి బ్రువాణః.

4. తస్మాత్ సమాప్తకరణం నియమయేత్.

5. మన్దాపరాధం, బాలం, వృద్ధం, వ్యాధితమ్, ఉన్మత్తం, క్షుత్పి పాసాధ్వక్లాన్తమ్, అత్యాశితమ్, ఆమకాశితం, దుర్బలం వా న కర్మ కారయేత్.

వ్యా. 1. ఒక దొంగచేత దొంగ అని నిందితుడైనవాడు, కేవలం వైరద్వేషాలచేతనే అలా నిందించబడుతున్నాడు అని తెలిసిన తరవాత వానిని ిడిచివేయాలి. నిరపరాధిని నిర్బంధంలో ఉంచిన ప్రదేష్టకు పూర్వసాహసదండం ిధించాలి.

2. శంకించి బంధించి వాని నుంచి ఆతడు ఉపయోగించిన సాధనాలు, వాని సలహాదారులు, సహాయకులు, హరించిన ద్రవ్యం, వాని తరపున పని చేసినవాళ్లు ిళ్లను గూర్చిన సమాచారం రాబట్టాలి. లోపల ఎవరు ప్రవేశించారు, ఎంత ద్రవ్యం హరించారు, ఎంతెంత వాటాలు పంచుకొన్నారు అనే ిషయాల్ని సరి పోల్చి చూచుకొని దొంగతనాన్ని గూర్చి నిర్ణయించాలి.

3. ఈ కారణాలన్నీ (చోరత్వాన్ని ధ్రువపరిచే అంశాలన్నీ) సరిగా కుదరకపోతే పట్టుబడ్డవాడు అసంబద్ధంగా మాటలాడుతున్నా కూడ అతడు చోరుడు కాడని నిర్ణయించాలి. ఎందుచేతననగా యాదృచ్ఛికంగా చోరుడు వెళ్లిన దారిలో వెడుతుండే చోరుడు కానివానిని కూడ చోరుని వేషం వేషం వంటి వేషం, ఆయుధాలు, ద్రవ్యం ఉండడంచేత గాని లేదా దొంగిలించబడిన ద్రవ్యం వాని ప్రక్కన ఉండడంచేత గాని పట్టుకొనడం కనబడుతుంది కదా?

ఉదాహరణకి రాజభటులు పీడిస్తారేమో అనే భయంచేత మాండవ్యుడనే మహర్షి తాను దొంగ కాకపోయినా "నేను దొంగను" అని పలికినాడు. (అప్పుడు అతనికి చోరులకి ిధించే శూలంిద గ్రుచ్చడం అనే శిక్ష ిధించినట్లు మహాభారతకథ.)

4. అందువల్ల అన్ని ిధాల పరీక్షలు పూర్తి అయినవానినే బంధింపచేయ్యాలి.

5. చాల చిన్న అపరాధం చేసినవానిని, బాలుని, వృద్ధుని, రోగగ్రస్తుణ్ణి, మద్యపానమత్తుణ్ణి, పిచ్చివానిని, ఆకలిదప్పికలతో, దూరప్రయాణంచేత అలసినవానిని, ఎక్కువగా తిని ఉన్నవానిని, తిన్నది జీర్ణంకాని వానిని, దుర్బలుణ్ణి శరీరకదండం ఇచ్చి పీడించగూడదు.



మూ. 1. తుల్యశీలపుంశ్చలీప్రావాదికకథావకాశభోజనదాతృభిరప సర్పయేత్. ఏవమ్ అతిసందధ్యాత్. యథా వా నిక్షేపాపహారే వ్యాఖ్యాతమ్.

2. ఆత్తదోషం కర్మ కారయేత్, నత్వేవ స్త్రియం గర్భిణీం సూతికాం వా మాసావరప్రజాతామ్, స్త్రియాస్త్వర్ధకర్మ; వాక్యానుయోగో వా.

3. బ్రాహ్మణస్య సత్రిపరిగ్రహః శ్రుతవతస్తపస్వినశ్చ. తస్యాతిక్రమే ఉత్తమో దణ్డః కర్తుః కారయితుశ్చ కర్మణా వ్యాపాదనేన చ.

4. వ్యావహారికం కర్మచతుష్కం - షడ్ దణ్డాః, సప్త కశాః, ద్వావుపరినిబన్ధౌ, ఉదకనాలికా చ.

వ్యా. 1. సమానమైన స్వభావం కలవాళ్లని, జారిణీస్త్రీలను ప్రావాదికులను (మాటలు బాగా మాట్లాడేవాళ్లను), కథలు చెప్పేవాళ్లను, నివాసం ఇచ్చేవాళ్లను, భోజనం పెట్టేవాళ్లను, గూఢ చారులనుగా ప్రయోగించి దొంగలను పట్టాలి. ఈ ిధంగా దొంగలను మోసగించాలి. లేదా నిక్షేపాపహారంలో చెప్పిన ిధానాలు అవలంబించి దొంగలను పట్టాలి.

2. అపరాధిగా నిశ్చయించడానికి ీలున్న దొంగచేత (నిజం రాబట్టడానికి) కఠినమైన పనులు చేయించాలి. గర్భిణీస్త్రీచేత, పురుడు వచ్చి నెలపూర్తి కాని స్త్రీచేత చేయించకూడదు. స్త్రీచేత పురుషుడు చేసే పనిలో సగం పని చేయించాలి. లేదా స్త్రీచేత పనిచేయించకుండా కేవలం ప్రశ్నించి నిజం రాబట్టాలి.

3. ిద్యావంతుడైన బ్రాహ్మణుని ిషయంలోను తపఃశాలియైన బ్రాహ్మణుని ిషయంలోను అపరాధం చేశాడా లేదా అని సందేహం వచ్చినప్పుడు కేవలం గూఢచారుల ప్రయోగం మాత్రమే చెయ్యాలి. శరీర పీడాదుల (హింసల) చేత నిజం రాబట్టడానికి ప్రయత్నించకూడదు. ఈ నియమాల్ని అతిక్రిస్తే అతిక్రించినవానికి, అతిక్రింపచేసినవానికీ కూడ ఉత్తమసాహస దండం, శరీరపీడాకర మైన కర్మచేత ఆతనిని చంపినా ఇదే దండం.

4. మామూలుగా అలవాటులో ఉన్న పీడనిధానాలు (methods of torture) నాలుగున్నాయి. కఱ్ఱతో ఆరు దెబ్బలు కొట్టడం, ఏడు కొరడా దెబ్బలు కొట్టడం, రెండు చేతులూ వెనకకి కట్టి వాటిని మళ్లీ మెడకి కట్టడం, ముక్కులో గొట్టంతో ఉప్పు కలిపిన నీళ్లు పోయడం.

మూ. 1. పరం పాపకర్మణాం నవవేత్రలతాద్వాదశకమ్, ద్వావూరువేష్టౌ,

ింశతిర్నక్తమాలలతాః, ద్వాత్రింశత్ తలాః, ద్వౌ వృశ్చికబన్ధౌ, ఉల్లమ్బనే చ ద్వే, సూచీహస్తస్య, యవాగూపీతస్య ఏకపర్వదహనమఙ్గుల్యాః, స్నేహపీతస్య ప్రతాపనమేకమహః, శిశిరరాత్రౌ బల్బజాగ్రశయ్యా, చేత్యష్టాదశకం కర్మ.

2. తస్యోపకరణం ప్రమాణం, ప్రహరణం, ప్రధారణమ్, అవధారణం చ ఖరపట్టాదాగమయేత్.

3. దివసాన్తరమేకైకం కర్మ కారయేత్.

4. పూర్వకృతాపదానం, ప్రతిజ్ఞాయాపహరన్తమ్, ఏకదేశదృష్టద్రవ్యమ్, కర్మణా రూపేణ వా గృహీతమ్, రాజకోశమవస్తృణాన్తం, కర్మవధ్యం వా రాజవచనాత్ సమస్తం వ్యస్తమభ్యస్తం వ కర్మ కారయేత్.

వ్యా. 1. పాపకర్మలు చేసినవాళ్ల కైతే కొత్త పేపబెత్తంతో పన్నెండు దెబ్బలు, రెండు త్రాళ్లచేత కాళ్లు బిగించి ఆ కాళ్లతో శిరస్సును కూడా కలిపి బిగించడం అనే రెండు రకాల ఊరువేష్టనాలు, నక్తమాల తీగతో ఇరవై దెబ్బలు, ముప్పైరెండు చెంపదెబ్బలు, రెండు చేతులు, రెండు పాదాలు కలిపి వెనక్కి ిరిచి కట్టడం అనే రెండు వృశ్చికబంధాలు, రెండు చేతులు కట్టి మనిషిని పైకి వ్రేళ్లాడదీయడం, రెండు పాదాలూ కట్టి పైకి వ్రేళ్లాడదీయడం అనే రెండు అల్లంబనాలు, చేతి గోళ్ల మొదట్లో సూదితో గుచ్చడం, ఎక్కువగా గంజి త్రాగించడం, వేలి ఒక కణుపు కాల్చడం, బాగా చమురు తాగించి నిప్పు దగ్గర గాని ఒక రోజు ఎండలో గాని కూర్చోపెట్టడం, శిశిరరాత్రియందు బల్బజం అనే గడ్డి కొనలంద పడుకో పెట్టడం అనేి పైన చెప్పిన నాలుగు కలపగా, పద్దెనిిది ిధాలైన కర్మలు (పీడనిధానాలు).

2. ఈ పీడనాలకి ఉపయోగించే త్రాళ్లు మొదలైన సాధనాలను, వాటి ప్రమాణాలను (కొలతలను), బెత్తం మొదలైన కొట్టే సాధనాలను, మనిషిని నిలబెట్టే ిధానాన్ని, శరీరానికి అనుగుణమైన దండం నిర్ణయించడాన్ని ఖరపట్టం అనే గ్రంథం నుంచి గ్రహించాలి.

3. ఒక్కొక్క కర్మ రోజు ిడిచి రోజు చేయించాలి.

4. పూర్వం చౌర్యం చేసి ఉన్నవానిని, చేశానని అంగీకరించి తరవాత చేయలేదని బొంకేవానిని(కాంగ్లే), దొంగతనం చేస్తానని చెప్పి చేసేవానిని, కొంత దొంగ సొత్తు దగ్గర ఉన్నవానిని, చౌర్యం చేస్తున్నప్పుడు గాని, వస్తువుతో కాని పట్టుబడ్డవానిని, రాజకోశాన్ని (రాజు సొమ్మును) కప్పిపుచ్చుతున్న అధికారిని, రాజాజ్ఞ ప్రకారం పీడించి చంపదగినవానిని, ేళ్లందరినీ ఒక చోట కలిపి గాని, వేరువేరుగా గాని, మాటిమాటికీ కాని పీడించాలి.

మూ. 1. సర్వాపధేషు అపీడనీయో బ్రాహ్మణ: తస్యాభిశస్తాఙ్కో లలాటే స్యాత్ వ్యవహారపతనాయ స్తేయే స్వా, మనుష్యవధే కబన్ధ: గురుతల్పే భగత్ సురాపానే మద్యధ్వజ:

2 శ్లో. బ్రాహ్మణం పాపకర్మాణముద్ఘుష్యాఙ్కకృతవ్రణమ్.

కుర్యాన్నిర్విషయం రాజా వాసయేదాకరేషు వా.